ఆశ్చర్య రామాయణము

బాలకాండ - ద్వితీయ భాగము

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ఆశ్చర్య రామాయణము

బాలకాండ - ద్వితీయ భాగము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

రామాయణకేసరి, రామాయణతీర్థ

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2005

ASCHARYA RAMAYANAMU
Bala Kanda - Part - II

Author
Lakkavajjhala Venkata Krishna Sastry

T.T.D. Religious Publications Series No.676
T.T.D. First Edition : 2005
Copies : 1,000

© All Rights Reserved

Published by
Sri A.P.V.N. Sharma, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 501.

D.T.P. By
Keerthi Offset,
Tirupati.

Printed at
VIJAYAVANI PRINTERS,
Chowdepalle - 517 257,
Chittoor Dt. A.P.

✆ : 08581 - 25623

ముందు మాట

హైందవ సంస్కృతీ సాహిత్యంలో ఇతిహాస పురాణాల్లో రామాయణ భారత, భాగవతాలు ముఖ్యమైనవి. అందు రామాయణ మెంత మొదటిదో ప్రాచీనమైందో అంతగా మార్గదర్శకమైంది కూడ. మానవజీవితంలో ఆదరింపవలసిన ఆచరింపదగిన అనేక ధర్మాలలో ఉత్తమోత్తమ ధర్మాన్ని నిరూపించింది రామాయణ మొక్కటే. అందుకే రామోవిగ్రహవాన్ ధర్మః అన్నారు పెద్దలు. అట్లే రామునివలె నడుచుకో, రావణునివలె నడుచుకోవద్దు అని కూడా నీతిని బోధించారు మనకు.

కాగా అట్టి రామాయణాన్ని ఆనాటి ఆదికవి వాల్మీకి మొదలు నేటి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణవరకు అనేకులు అనేక భాషల్లో అనేకకాలాల్లో అనేక పద్య గద్య ద్విపద నాటక యక్షగాన జానపద బుఱ్ఱకథ గేయకథ పాటలు మొదలుగా అనేక ప్రక్రియల్లో రచించిన వారున్నారు. అట్లే సంపూర్ణ కథనేగాక ఆయా ముఖ్య రసవత్తర సన్నివేశాల ప్రధానంగా కూడా రచనలు చేసిన వారున్నారు. ఇంకా రచింపబడవచ్చును కూడా. అంతటి ఆదరణ, మహిమ, అవకాశం వున్న కథాభాగం రామాయణమని చెప్పక తప్పదు. పైగా వుపాసకులకు వుపయోగపడే గాయత్రీ మొదలగు అనేక మంత్రాలలో రామతారకమంత్రంవలె అందివచ్చిన చిన్నమంత్రం మరొక్కటి లేదు. కాబట్టి వాల్మీకి ఆ రామనామ జపంతోనే మునియై రామాయణ రచయిత అంతటివాడు కాగలిగినాడు.

ఇక గ్రంథం రచననుబట్టి ఒక్క సంస్కృతంలోనే సుమారు నలభైవరకు రామాయణాలున్నట్లు తెలుపబడింది. అయితే మూలకథ వొకటే యైనా కొన్ని సన్నివేశాలతో భావాలతో అంతో యింతో భేదాలుండవచ్చుగాక. ప్రధానమైన మూలకథలో ధర్మబోధనలోమాత్రం ఏమాత్రం మార్పు లేకపోవడంతో ఆ అన్ని రామాయణాలూ నేటికి నిలిచివున్నాయి. లేకుంటే భారతీయ సంస్కృతిలో వాటికి మనుగడయే వుండే అవకాశమే లేదు.

ప్రస్తుతం ఈ ఆశ్చర్య రామాయణ గ్రంథకర్త సంస్కృత భాషాధ్యాపకులేగాక బహుముఖంగా బహుపురాణ శాస్త్ర పండితులు కూడా.

రామాయణ కేసరి, రామాయణ తీర్థ మొదలగు బిరుదాంకితులు శ్రీమాన్ లక్కావఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రి గారు, విజయవాడ వాస్తవ్యులు. సరళమైన సంస్కృతభాషలో శ్లోకరూపంగా సుమారు పై చెప్పబడిన నలుబది రామాయణాల సంగ్రహ స్వరూపాన్ని ఆశ్చర్యరామాయణమనే పేరుతో లోకానికందించి ఎంతో మేలు చేశారు. మూలం సంస్కృతంలో వున్నా దానికి తెలుగు వచనంలో తాత్పర్యం కూడా తానే రచించి సాధారణ పాఠకులకుకూడా దీన్ని చదివి ఆనందించడంలో ఎంతో అనుకూలం కల్పించారు. కాకుంటే ఈ గ్రంథ రచనా కాలం బహుశః గడచిన 3వ దశాబ్దం కావడంతో తెలుగు కూడా గ్రాంథిక భాషలో సాగింది. అయినా అది కూడా సరళంగానే ఉందనడంలో సందేహం లేదు. రచయితా పాఠకులూ ఇద్దరూ లాభపడ్డారు. ధన్యులయ్యారు మరి.

ఇక ఈ ముద్రణ ప్రచార విషయంలో రచయితచే యిప్పటికే రెండు మూడు సార్లు ముద్రింపబడి లోకంలో బహుళ ప్రచారంలో వున్న గ్రంథమిది. వారి అనంతరం వారి కుమారులు లక్కావఝ్ఝల రామచంద్రరావు గారు దీని ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానంవారికి అందజేశారు. రామాయణ ప్రాశస్త్యాన్ని బట్టి దానియొక్క బహుముఖ ప్రయోజనాన్ని ఆదరించి పౌరాణిక గ్రంథంగా దీన్ని ప్రస్తుతం ప్రచురించడం జరిగింది. ఈ సంస్థయొక్క ధార్మిక ప్రచార ప్రణాళికలో యిది కూడా ఒక భాగమే కాన దీనిని కూడా ప్రజలు ఆదరించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రులగుదురుగాక యని ఆశిస్తున్నాం.

కార్యనిర్వహణాధికారి,
తి.తి. దేవస్థానములు, తిరుపతి.

కృతిసమర్పణము



శ్లో॥ శ్రీభద్రాచలరామచంద్ర! చరణద్వంద్వే త్వదీయే మయా
లక్కావఝ్ఝల కృష్ణనామక భవద్దాసేన సంగుంభితమ్।
భక్త్యాచాంకితరూపతో ఒర్పిత మిదం త్వాశ్చర్య రామాయణం
జీయా దారవిచంద్రతారకమలం మచ్ఛ్రేయసే భూయసే॥

తొలిపలుకు

ప్రాచీన మహాకవులచేఁ బరిగృహీతములగు కథాసందర్భ వైచిత్ర్యములతోఁగూడినదియు, నపూర్వవిషయ నిరూపణమునఁ బ్రమాణపదవి నధిష్ఠించినదియు, ననేక రామాయణముల యందలి కథావిశేషములచే మృదుమధురశయ్యచే, నాచే సమకూర్పఁబడినదియు నగు నీయాశ్చర్య రామాయణ మను గ్రంథము శ్రోతలకును నధ్యేతలకు హృదయంగమమై విద్వాంసులకు సంతోషదాయక మగునని నే నభిప్రాయపడుచున్నాను.

ఈగ్రంథనిర్మాణమునకు ముఖ్యోద్దేశములు నాలుగై యున్నవి-

1. అనేక రామాయణముల యందలి కథావైచిత్ర్యములను దెల్పుట,
2. వాల్మీకిరామాయణ శ్లోకములు ధర్మబోధనమునందుఁ దాత్పర్యము కలవని నిరూపించుట;
3. రామాయణమునం దచ్చటచ్చట నుండెడి సందేహముల నివారించుట;
4. రామాయణములోని పాత్రల పూర్వజన్మవృత్తాంతములను దెల్పుట యనునవి.

ఇట్టి యీగ్రంథము మహాశయుల యాదరాభిమానములను జవిచూడ గలదను సాహసముచేతను, ఈ గ్రంథములోని కథావిశేషములను చదివిన వారలకును వినినవారలకును బరమశ్రేయస్సు కలుగునను విశ్వాసము చేతను నే నీ గ్రంథమును సాధువులని చెప్పుటకాని, నవీనములైనంత మాత్రమున నింద్యములని చెప్పుట కాని తగదు" అను కవికులగురువుచనమును బాగుగ నాలోచించి నాగ్రంథము నవీనమైనదని యుపేక్షింపక నాచే సమకూర్పఁబడిన ఈ గ్రంథము నామూలాగ్రముగఁ జదివి నాశ్రమను సఫలము చేయుదురుగాకయని ప్రార్థించుచున్నాఁడను.

ఇట్లు

గ్రంథరచయిత,

లక్కావఝల వేంకటకృష్ణశాస్త్రి.

విజ్ఞప్తి.

ఓ మహాశయులారా! నా విజ్ఞప్తిని సావధానముగ వినుడని ప్రార్థించుచున్నాఁడను. ఆద్యంతరహితు డగు నే పరమేశ్వరుడు నిజేచ్ఛచే జగత్తును బుట్టించి యాజగచ్ఛిక్షణమునకై వేదశాస్త్రాదులను ప్రవర్తింప జేసెనో, ఎవని శాసనమును యథావిధిగ ననుసరించి ప్రజలు తమ జన్మములను సార్థకములనుఁగా జేసికొనిరో యా పరమేశ్వరుని శాసనరూపమగు వైదికధర్మము యుగములు గతించినకొలది క్రమముగ నశింపఁగలదనియుఁ గలిదోషముచే మందబుద్ధిగల జనులు పుట్టగలరనియుఁ దలచి కలిమలాప నోదనమునకై పరమకృపాళుడగు వాల్మీకిమహర్షి యే రామాయణమును సేవించుటచే జనుల కందఱకు నైహికాముష్మిక సుఖప్రాప్తి కరతలామలకము కాగలదో, ఏ రామాయణమునందు రామకథపరంపర మిక్కిలి విస్తృతముగా నున్నదో, ఏ కథాపరంపర యనెడి నిచ్చెనయొక్క సహాయముచే మోక్షసౌధమును జను లెక్కఁగలరో యా రామాయణమును రచించెననియు, నివ్విధముగనే మార్కండేయాగస్త్యదుర్వాసాది మహర్షులు తమ నామములచేఁ బ్రసిద్ధములగు నవాంతరకథావైచిత్ర్యములు గల రామాయణములను రచించిరనియు మీ కెల్లరకుఁ దెలిసిన విషయమే.

ఆ రామాయణములన్నియు నుండగ నీక్రొత్త యుద్యమ మేలయని యాశంక కలుగును. అందులకు సమాధానము చెప్పఁబడుచున్నది. - క్రొత్త క్రొత్త వానియందుఁ బ్రీతికల యాధునికుల కాంగ్ల విద్యాబలముచేఁ బూరాతనములగు పురాణరామాయణాదులం దనాదరము కలుగుచుండుట వలనను, ఒక రామాయణమును గూడ సాంగముగ జూచుటకు నసమర్థులగు జనులకు సర్వరామాయణములనుఁ జూచుభాగ్యము లభింపదను కారణము వలనను గాలానుసారముచే రామాయణాదులయందును మార్పుచేయుట సమంజసమనియు నాయా రామాయణాంతర్గత కథావిశేషముల నొక్కచో సంగ్రహముగఁ గూర్చి ప్రకటనచేయుట భక్తజనోపయుక్తమనియుఁ దలచి నలుబది రామకథానకముల సారమైన యీ యాశ్చర్యరామాయణము నాచే నిర్మింపబడెను. ఈగ్రంథమునందుఁ గొన్ని స్థలములలో నితర రామాయణములలో సంక్షిప్తముగ వర్ణింపఁబడిన కథాభాగములను విస్తరింపఁజేసియు. ఇతర రామాయణములయందు విస్తృతముగ వర్ణింపఁబడిన

కథాభాగములను నీరామాయణమున సంగ్రహింపఁజేసియు, మఱికొన్ని స్థలములందు రసపోషణార్థమై మహాకవులచే రచింపబడిన శ్లోకముల నుపనిబంధించియుఁ గొన్నిస్థలములయందు స్వతంత్రాశయములను జూపియు, నొక్కొకస్థలమున వాల్మీకిరామాయణ శ్లోకములకు ధర్మతాత్పర్యమును బ్రకటనచేసియు, మఱికొన్ని స్థలములయందుఁ బరాక్షేపములను బరిహరించియు, నెక్కుడుగ స్వయముగ శ్లోకములను రచించియు, నాగ్రంథనామము నిరర్థకము కాకుండ నుండునటుల నాశ్చర్యకథలను సమకూర్చియు, గొప్ప ప్రయాసముచే నే నీ గ్రంథము నాంధ్రతాత్పర్యముతముగ నిర్మించితి నను విషయ మీగ్రంథము నామూలాగ్రముఁ జూచినవారలకు స్పష్టము కాగలదు కాని నేను విశేషముగఁ జెప్పవలసిన యవసరము లేదు.

ప్రథమముద్రిత ప్రతు లయిపోయి చాలకాలమైనను తిరిగి ముద్రింపించుటలో అనివార్యమగు కారణములవలన గొంచెము కాలవిలంబము కలిగెను. ఈ బాలకాండ ద్వితీయభాగము పండితులకు నూతన బహువిషయములను సమర్పించునది యగుటచేఁ బ్రమోదకర మగునని విశ్వసించుచుంటిని. ఈభాగమున సీతాపూర్వజన్మవృత్తాంతవర్ణనము, సీతా లీలావర్ణనము, సీత కన్యాతులసీవ్రతము నాచరించుటయు, నరుంధతి సీతను శపించుటయుఁ దిరిగి యనుగ్రహించుటయు మొదలగు వర్ణనములు, రామరావణులకుఁ గలహబీజమును స్థాపింపఁజేయుటకు దేవతలు పరస్పర మాలోచించుటయు నారదుని బంపుటయు నారదుడు లంక కేగి రావణుని బ్రేరేపింప రావణుడు విశ్వామిత్ర యాగవిఘాతమునకై సుబాహుమారీచాదులఁ బంపుటయు - మొదలగు వర్ణనలు, తాటకాపూర్వజన్మవృత్తాంతవర్ణనము, కరాళమారీచుల సంవాదవర్ణనము, అహల్యోత్పత్తి, తద్వివాహ వర్ణనము, గుహపూర్వజన్మ వృత్తాంత వర్ణనము మొదలగునవేకములగు నూతనాంశములు ప్రకృత గ్రంథమునం దుండుటవలనఁ బూర్వరామ కథానకములకంటె దీని యందు విశేష మున్నదని నా విన్నపము.

రచయిత,

లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రి.

బ్రహ్మశ్రీ లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రిగారి
ఆశ్చర్యరామాయణప్రశంస
శ్రీమత్పరదేవతాయై నమః

దృష్టం మయా కృష్ణబుధప్రణీత
మాశ్చర్యరామాయణకావ్య మేతత్
సంపాదితం లోకవిధే ర్వి వార్థం
స్థాలీపులాకా దిహ తత్ర తత్ర॥

ఈ మెయి మీరు బుద్ధిబల మెంతయు వర్థిలఁ గూర్చినట్టి శ్రీ
రామకథాచరిత్రను గరం బనురక్తి మందంబు గాంచినా
మే మల గ్రీష్మవాయులకు నీఁగిన మానవజివ్వాకున్ రసం
బో; మఱి హాయినో; యొసఁగనోపు హిమోదకభంగి గ్రాలుటన్.

ఇట్లు,
సత్యదుర్గేశ్వరకవులు,
శతావధానులు, కడియం.

కర మాశ్చర్యముఁ గూర్చు సంగతు లెసంగన్, సార్థకాఖ్యం గొనం
గ రచింపంబడె మీసుకావ్యము సుధీగణ్యాంబు, మాన్యంబు భా
స్కరచంద్రంబుగ డంబు గాంచుతను, విశ్వస్తోత్రపాత్రంబునౌ
గరిమం గాంచియుఁ గృష్ణశాస్త్రికవి! శక్యంబే నిను న్మెచ్చఁగన్

చదివిన విన్న యంతకును సంతస మెక్కుడు గూర్చుచుండెఁ బ్రాఁ
జదువులమెప్పుఁ గొన్న బుధస త్తము రాము గణించుచుంట ని
య్యది యిహముం బరంబును రయంబున నిచ్చుతఁ బాఠకాళికిన్
ముదమిడె మాకు, నిట్లె యశముం గొనుమా కృతకార్యదీక్షతన్.

ఇట్లు
ఆశుకవిసమ్రాట్టులు, శతావధానులు,
కొప్పరపు సోదరకవులు.

బెజవాడ,
17-10-36

పండితాభిప్రాయాః

శ్రీ సనాతనమతప్రచారణీపత్రికాప్రచారం కుర్వతో
మమ హస్తే కశ్చన గ్రంథరాజః ప్రవిష్ట స్తం తు దృష్ట్వా
కోఽయం గ్రన్థరాజ ఇతి సవిమర్శం దృష్టవా నస్మి

త ద్దర్శనమాత్రేణాశ్చర్యప్రవాహ స్సంజాత స్తదను
కిం వాఽస్య నామ? కో వా రచయితేతి ముఖపత్రసందర్శనేన
విశయో నివృత్తః. ఏత ద్గ్రన్థాన్తర్గతకల్పనాచాతుర్యం కస్య
చేతసి తోషాకరం న భవతి వినావశుఘ్నాత్.

పూర్వస్మిన్ వాల్మీకి రేవ రామచరితవర్ణనే సమర్థ ఆసీ
ద్వైర్వాణ్యా వాణ్యా తదాతితాదృశగ్రంథరచయితా తత్రా ప్యే
తాదృశవిశేషసంయోజయితా న ప్యేతావద్దృష్టః, అహో!
ఏత ద్గ్రంథమాధుర్యం రసపోషణ మానందయితృత్వం చ.

కిము వర్ణనీయ మేత ద్గ్రంథపాఠకానా మవశ్యం పురు
షార్థచతుష్టయసంబన్ధో భవిష్యతీతి.

గ్రంథ స్యాస్యాశ్చర్య రామాయణస్య రచయితారో
రామాయణ కేసరీ రామాయణతీర్థేత్యాది బిరుదావళీ విరాజ
మానాః బ్ర. వే. లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రిణః నవీన
వాల్మీకిన ఇత్యపి వక్తవ్యాః. ఏవ మేవ పరాక్షేప పరిహార
పూర్వకం విరోధాభాసా న్పరిహరంతో ప్యేతాదృశగ్రంథ
రాజా న్విరచయన్త స్సనాతనమతప్రచారం కుర్వన్త శ్చిరం
జీయాసు రితి శ్రీ రామచంద్రం సప్రణామ మభ్యర్థయే.

ఇతి సనాతన మతప్రచారిణీ
ప్రతికాసంపాదకః,
న్యాయవేదాన్తవిద్యాపారీణః,
బులుసు అప్పన్న శాస్త్రీ

భట్నవిల్లి,
అమలాపురం తాలుకా
గో॥ జిల్లా, 28-12-35.

పండితాభిప్రాయములు. (అనువాదము)

శ్రీసనాతనమతప్రచారిణీపత్రికాప్రచారమును జేయుచున్న నా యొక్క హస్తమున నొక గ్రంథరాజము ప్రవేశించెను. ఆ గ్రంథమును జూచి యీ గ్రంథరాజ మేమి యని సవిమర్శముగా జూచితిని.

దానిని జూచినమాత్రముననే యాశ్చర్యప్రవాహము కలిగినది. ఈ గ్రంథము పేరేమి? ఈ గ్రంథరాజమును రచించినవారెవరు? అను సంశయము ముఖపత్రమును జూచుటచేతనే నివర్తించెను. ఈగ్రంథములోని కల్పనాచాతుర్యము కటికివానికిఁ దప్ప నితరున కెవనికి సంతోషకరము కాకుండ నుండును?

పూర్వము వాల్మీకియే సంస్కృతమున రామచరిత్రను వర్ణింపసమర్థుఁడయ్యెను. తదాదిగ నట్టిగ్రంథమును రచించువారును, నందునను నిట్టి విశేషములను సమకూర్చినవారును నింతదనుక కన్పడి యుండలేదు. ఈ గ్రంథమాధుర్యము, రసపోషణము ఆనందజనకమై యాశ్చర్యకర మైనది.

ఈగ్రంథపాఠకుల కవశ్యము పురుషార్థచతుష్టయము కలుగు నని వేఱుగఁ జెప్పున దేమి?

రామాయణకేసరీత్యాది బిరుదాంకితులును నీ గ్రంథరాజమును రచించినవారు నగు బ్రహ్మశ్రీ లక్కావఝల వేంకటకృష్ణశాస్త్రిగారు నవీనవాల్మీకు లనియుఁ జెప్పఁ దగియున్నారు శ్రీశాస్త్రులవారు ఈప్రకారముగఁ బరాక్షేపములను బరిహరించుచు, విరోధాభాసములను బరిహరించుచు నిట్టిగ్రంథరాజములను రచించుచు సనాతన మతప్రచారమును చేయుచు చిరకాలము సర్వోత్కర్షముచే నుందురుగాత యని నమస్కార పూర్వకముగ శ్రీరామచంద్రమూర్తిని బ్రార్థించుచున్నాడను

ఇట్లు
సనాతనమతప్రచారిణీ సంపాదకులును
న్యాయవేదాంత విద్యాపారీణులునునగు
బులుసు అప్పన్నశాస్త్రి.

భట్నవిల్లి
అమలాపురంతాలూకా
గోదావరిజిల్లా,
28-12-35.

రామాయణకేసరీత్యాది బిరుదభూషితబ్రహ్మశ్రీలక్కా వఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రిభి రుపనిబద్ధ మాశ్చర్యరామాయణం కార్యవశా ద్విజయవాటికా ముపగతేన మయా ఐశవీయ 1936 ఆగష్టుమాసే ఏకవింశే దివసే గ్రంథకర్తు ర్ముఖాదేవాశ్రౌషి కేషుచిద్భాగేషు, బహుధా పరిశోధనేన పురాణానా ముపనిబద్ధత్వేన గ్రంథ స్యాస్య పామరాణాం పండితానా మపి అనాయాసేన బహువిషయసమర్ప త్వేన ఉపయుక్త తేతి విశ్వసిమి. కథాసంవిధానాదిప్రమాణిం సోపపత్తికం చ దృశ్యతే. గ్రంథానా మేతాదృశా మాదరః దేశాభ్యుదయ మభిలషతాం సర్వేషా మావశ్యక మిత్యభిప్రైమి.

నెల్లూరు,
21-8-36.

గాజులపల్లి హనుమచ్ఛాస్త్రి,
ప్రిన్సిపాల్, వేదసంస్కృత కళాశాలా.

(అనువాదము)

రామాయణ కేసరీత్యాది బిరుద భూషితులగు బ్రహ్మశ్రీ లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రిగారిచే నుపనిబద్ధమయిన యాశ్చర్యరామాయణమును కార్యవశముచే బెజవాడ పురమునకు వచ్చిన నేను 1936 ఆగస్టు మాసమున నిరువదియొకటవ దినమున గ్రంథకర్త ముఖమునుండియే కొన్నిభాగములను వినియుంటిని.

ఈగ్రంథము అనేక విధములుగ బురాణములును బరిశోధించి కూర్పబడినది యగుటచేతను ననాయాసముగ బహువిషయములను బరిశోధించి కూర్పబడినది యగుటచేతను ననాయాసముగ బహువిషయములను సమర్పించునది యగుటచేతను బండితులకును, బామరులకును నుపయుక్తమని విశ్వసించుచున్నాను. కథాసంవిధానాదికము సప్రమాణముగను, సోపపత్తికము గను గన్పడుచున్నది. దేశాభ్యుదయమును గోరు జనులందరకును నిట్టి గ్రంథములయం దాదరణ మావశ్యకమని యభిప్రాయపడుచున్నాను.

నెల్లూరు,
21-8-36.

గాజులపల్లిహనుమచ్ఛాస్త్రి,
ప్రిన్సిపాల్, వేదసంస్కృతకలాశాల.

రామాయణ కేసరీత్యాది బిరుదావళీ విరాజమానైర్లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రిభిర్విరచిత మాశ్చర్యరామాయణ మిద మామూలచూడం సమద్రాక్షం. ప్రబంధేఽస్మిన్ శాస్త్రిచరణై శ్శ్రవణమా త్రేణ భక్త్యుద్బోధకానాం నానా విధాఖ్యాయికానాం గ్రథనేన మహీయా న్విచ్ఛిత్తి విశేష స్సమదర్శి. శ్రీ శాస్త్రిణాం ప్రబోధమహిమ్నా కలిమలా దజ్ఞా స్సంతరిష్యం త్యేవేతివిశ్వసిమి. ఏతేషాం సముద్యమస్య భగవానంబికానాథః మహాయోబో భవీత్వితిపరం ప్రార్థయామి.

పైడిమఱ్ఱి చంద్రశేఖరశాస్త్రి,
శ్రీ జగద్గురు విరూపాక్ష సంస్థాన విద్వాన్.

(అనువాదము)

రామాయణకేసరీత్యాది బిరుదావళీవిరాజమానులగు లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రులవారిచే రచింపబడిన యీ యాశ్చర్యరామాయణమును నామూలాగ్రముగ జూచితిని. శ్రవణమాత్రముచేతనే భక్త్యుద్బోధకము లగు నాఖ్యాయికల నీ గ్రంథమునందు శాస్త్రులవారు సమకూర్చుట చేతను, గొప్ప యాశ్చర్య విశేషమును జూపించిరి. శ్రీ శాస్త్రులవారి ప్రబోధముచే నజ్ఞానులు కలిమలమునుండి విముక్తులు కాగలరని విశ్వసించెదను. శ్రీ శాస్త్రులవారి యుద్యమమునకు భగవంతుడగు సంబికానాథుడు సహాయుడగు గాక యని మిక్కిలి ప్రార్థించుచున్నాను.

పైడిమఱ్ఱి చంద్రశేఖరశాస్త్రి,
శ్రీజగద్గురు విరూపాక్ష సంస్థాన విద్వాంసులు.

విషయసూచిక

సర్గ. విషయము. పుట.

1. సీతాపూర్వజన్మవర్ణనము, లక్ష్మీదేవి పద్మాక్షునకుఁ గూతురుగా నగుట, తనను రాక్షసులపహరించుటకుఁ బ్రయత్నింప నగ్నికుండములో దాగి తిరిగి కుశధ్వజమహర్షికిఁగూతురుగా జన్మించి వేదవతి యను పేరుతోఁ దపముచేయుచుండ రావణుఁడు బలాత్కరింప నతనిని శపించి యోగాగ్నిచే దగ్ధయై లంకలోఁ దిరిగి పుట్టగా, ఆ కన్యను రావణుఁడు దూతలచేఁ బేటికలోఁ బెట్టించి మిథిలాపురప్రాంతమున భూస్థాపితము చేయించుట. 1-10

2. నారదుఁడు జనకునితో యజ్ఞమును జేయుమని ప్రోత్సాహింప జనకుఁడు నాగలితో యజ్ఞభూమిని దున్నుచుండఁగా నొకపేటిక కన్పడుటయు, దానిని దెరచి చూడ నొకకన్యక యందుండుటయు, ఆ కన్యకకు సీత యని నామమిడి భార్య కప్పగించుటయు; సీతాబాల్యక్రీడావర్ణనము. 11-25

3. దేవతలు నారదుని బ్రోత్సహించి రామరావణులకుఁ గలహబీజమును నాటి రమ్మని బ్భంపుట, నారదుఁడు లంక కేగి రావణునితో రాముఁడు పరాత్పరుఁడని జెప్పి యారాముని బరీక్షించుటకై కౌశికాధ్వర విఘాతమునకు రాక్షసులఁబంపు మని రావణునితోఁ చెప్పి, కౌశికునియొద్దకు వచ్చి యాగమును జేయ మని చెప్పి, జనకునియొద్ద కేగి సీతాస్వయంవరము నేర్పరపు మని చెప్పి స్వర్గమున కేగుట. 26-31

4. రాముని తీర్థయాత్రావర్ణనము. 32-38

5. విశ్వామిత్రుఁడు యజ్ఞమును జేయ సమకట్టగా రావణునిచేఁ బంపఁబడిన రాక్షసులవలనఁ దనయాగమునకు విఘాతము కలుగఁగా రామచంద్రమూర్తిని దీసికొని వచ్చుటకు నయోధ్యకు వచ్చుట, దశరథవిశ్వామిత్రుల సంభాషణము, రాముని బంపు మని విశ్వామిత్రుఁడు దశరథుని గోరుట. 39-53

6. దశరథుఁడు పుత్రమోహముచే రాముని బంపుట కిష్టపడకుండుట. 54-64

7. వసిష్ఠవామదేవాదులు రాముని బంపు మని దశరథునితోఁ జెప్పుట, దశరథుఁడంగీకరించుట. 65-83

8. దశరథుఁడు రామలక్ష్మణులను విశ్వామిత్రున కప్పగించుట, విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను దీసికొని పోవుచు బలాతిబలలను విద్యలను రామున కుపదేశించుట, తాటకాపూర్వజన్మ వృత్తాంతమును, దానిస్వభావమును జెప్పి దుష్టస్త్రీవధవలన దోషములే దను విషయమున రామునకు నిదర్శనములను జూపుట. 84-101

9. తాటకాసంహారము, విశ్వామిత్రుఁడు రామునకు దివ్యాస్త్రముల నిచ్చుట. 102-111

10. విశ్వామిత్రుఁడు సిద్ధాశ్రమవృత్తాంతమును రామలక్ష్మణులకుఁ జెప్పుట, విశ్వామిత్రుఁడు యాగదీక్షలోఁబ్రవేశించి యుండ సుబాహుమారీచాదులు యాగవిఘాతమును జేయ రాఁగా వారలను రాముఁడు నిగ్రహించుట, కరాళుఁడు మారీచుని వెదకుచు వెళ్ళుట, మారీచకరాళుల సంభాషణము, మారీచుఁడు తపస్సును జేయ నారంభించుట. 112-120

11. జనకుఁడు ధనుర్యాగము నారంభింప సుధన్వుఁడను రాజు సీతను దన కిమ్మని జనకు నడుగఁగా నతఁడు సమ్మతింపనందున జనకునితో యుద్ధముచేయుట, జనకుఁడు శంకరుని బ్రార్థింపగా దేవసైన్యమును శంకరుఁడు జనకునకు సహాయముగా నంపుట, తత్సహాయముచే జనకుఁడు సుధన్వుని సంహరించి యతని రాజధాని యగు సాంకాశ్యపట్టణమునఁ దనతమ్ముని బట్టాభిషిక్తుని జేయుట, జనకుఁడు విశ్వామిత్రునకు శుభప్రతిక నంపుట, విశ్వామిత్రుఁడు మహర్షులతోడను, రామలక్ష్మణుల తోడను మిథిలాపురమునకు వచ్చుచుఁ దనవంశవృత్తాంతమును రామునకుఁ జెప్పుట, గంగాతీరమునఁ బ్రవేశించుట, గంగామాహాత్మ్యమును రామునకుఁ జెప్పుట. 121-137

12. విశ్వామిత్రుఁడు రామున కహల్యాదేవి యుత్పత్తి వివాహముల వర్ణించి చెప్పుట, ఆహల్యాశాప వృత్తాం తమును జెప్పుట, అహల్యాశాపమోక్షణము. 138-162

13. రాముఁడు గంగను దాటుటకు నావ నెక్కఁబోవ గుహుఁడు నిరోధించుట, గుహరామచంద్రులసంభాషణము, గుహుఁడు రాముని పాదప్రక్షాళనముఁ జేసి తనను ధన్యునిగాఁదలఁచుకొనుట, గుహుఁడు రాముని స్తవముచేయుట, గుహుని పూర్వజన్మవృత్తాంతము. 163-175

14. విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులతోఁగూడ మిథిలకు వచ్చుట, జనకుఁడు వారలను సగౌరవముగాఁ దీసికొని వెళ్ళి యొకగృహమునందు నివసింపఁజేయుట. 176-185

15. మిథిలాపురవర్ణనము, రామలక్ష్మణుల వనవిహారము, ఆవనమునందలి యాలయములోని దుర్గను బూజించుటకు సీత వచ్చుట, సీతారాములు పరస్పరము నొకరినొకరు చూచుకొని తదేకాయత్తచిత్తు లగుట, లక్ష్మణుఁడు రాముని విశ్వామిత్రుని సమీపమునకుఁదీసికొని పోవుట, రావణుఁడు శూర్పణఖావిరాధులతో మిథిలకు వచ్చుట. 186-199

16. శివధనువు నెత్తలేక రాజులందఱు పరాభవ మొందుట, రావణుఁడు ధనువును బలాత్కారముగ నెత్తగా నాధనువు రావణుని రొమ్ముమీదఁ బడి చావసిద్ధ మగుట, జనకుని యానతిచే దూతలు రావణుని రొమ్ముమీఁదఁ బడిన ధనువును దొలఁగించుట, రావణుఁడు పరాభవము నొంది లంక కేగుచుండ నారదుని కుశలప్రశ్నము, రావణనారదుల సంభాషణము, రావణుఁడు లంక కేగుట, జనకమంత్రి ప్రత్యేకముగ రాజులను ధనువు నెత్తుటకుఁ బిలుచుట, వారల సమాధానము, విశ్వామిత్రుని ప్రేరణముచే రాముఁడు ధనుర్భంగము చేయుట, సీత జయమాలికను రాముని కంఠమునం దుంచుట. 200-225

17. జనకుఁడు దూతలను దశరథుని యొద్దకుఁ బంపుట, దశరథుఁడు సపరివారముగా మిథిలకు వచ్చుట. 226-230

18. కల్యాణమణ్డపవర్ణనము, సీతకు సఖురాం డ్రలంకారములఁ జేయుట, రామాదులకుఁ దల్లు లలంకరించుట, రామాదులను గల్యాణ మండపమునకు వసిష్ఠాదులు తీసికొని వెళ్ళుట. 236-241

19. సీతాకల్యాణఘట్టము, దేవతలు బ్రాహ్మణవేషములతోఁ గల్యాణ మండపమునఁ గూర్చుండి చూచి యానందించుట, దేవతాస్త్రీలు బ్రాహ్మణముత్తైదువుల వేషములతో గౌరీకల్యాణ పుపాటలను బాడుట, ఊర్మిళాదుల పూర్వజన్మ వృత్తాంతము. 242-254

20. రామాదులు నూతనవధువులతో బంధుమిత్రాదులతో నయోధ్య కేగుతఱి పరశురాముఁడు రాము నడ్డగించుట, రామపరశురాముల సంభాషణము, పరశురామ గర్వభంగము. 255-276

21. రామాదుల గృహప్రవేశవర్ణనము, కోసలుఁడు మొదలగు రాజులు తమపుత్రికలను రామున కిచ్చి వివాహముచేయుటకు రాఁగా రాముఁడు తనయేకపత్నీ వ్రతమును వారలకుఁ దెలియఁజేసి రాజపుత్రికలను సేవార్థమై గ్రహించుట, జనకుఁడు రామాదులను మిథిలాపురమునకు మూఁడునిద్రలకుఁ దీసికొని వెళ్ళి గౌరవించుట. 277-284

22. రామాదులు దశరథుఁడు మొదలగు వారితో నయోధ్యకు వచ్చుచుండగా మార్గమధ్యమున ధనుర్భంగసమయమునఁ బరాభవము నొందిన రాజులందరు గుమికూడి రామాదుల నడ్డగించుట, శత్రురాజులు భరతుని మూర్ఛితునిగాఁ జేయుట, రాముఁడు లక్ష్మణుని ముద్గలాశ్రమమునకుఁ బంపి సంజీవని మొదలగు నోషధులను దెప్పించి భరతుని మూర్ఛనుండి విముక్తుని జేయుట, ముద్గలుఁడు శిష్యసమేతుఁడై రామదర్శనమునకు వచ్చి వారలను దనయాశ్రమమునకుఁ దీసికొని వెళ్ళుట, ముద్గలుఁడు దశరథునకు రాముని భావిఫలములను జెప్పుట, రాముఁడు మొదలగు వారలు తమపురమును జేరుట. 285-294

23. రాముఁడు ప్రతిదినము చేయునట్టి దినచర్యాక్రమము, సీతతోఁ గూడ నయోధ్యయందు నిజగృహమున సుఖముగాఁ బండ్రెండు సంవత్సరములు కాలమును గడపుట. 295-300

ఆశ్చర్య రామాయణే

బాలకాండే ద్వితీయభాగః

ధ్యానశ్లోకాః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥

సంసారతాప యుక్తానాం జంతూనాం హతచేతసామ్।
శ్రీమద్రామాయణాఖ్యాన పీయూషం భేషజం స్మృతమ్॥

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్।
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥

మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి॥

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్।
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

మాతా రామో మత్పితా రామభద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః।
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే॥

శ్రీరామచంద్ర శ్రితపారిజాత
స్సమస్తకల్యాణ గుణాభిరామః।
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు॥

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్య రామాయణే

బాలకాండే ద్వితీయభాగే ప్రథమస్సర్గః

బాలకాండ ద్వితీయ భాగ ప్రథమసర్గ

ఋషయః :

రోమహర్షణ! సర్వజ్ఞ! శ్రుత్వా తవ ముఖాంబుజాత్,
ధన్యా వయ మభూమ శ్రీరామ జన్మాది సత్కథాః. 1

శౌనకాది మహర్షులు సూతునిచేఁ జెప్పఁబడిన శ్రీరామ జననము మొదలగు కథలను విని సూతునితో నిట్లనిరి. (ఏమన)ఓ రోమ హర్షణుఁడా! శ్రీరామ జననము, శ్రీరామ లీలలు మొదలగు సత్కథలను నీవలన మేము విని ధన్యులమైతిమి అని, (సూతునకే రోమహర్షణుఁడని నామాంతరము)

శ్రోత్రాంజలిభ్యాం పీత్వాఽపి శ్రీరామ జననామృతమ్,
న తృప్తిం యాంతి చిత్తాని సీతాజన్మశ్రుతిం వినా, 2
కించ శ్రీరామ చరితే యత్సీతా మూలకారణమ్,
తత్సీతాజన్మ కర్మాణి ప్రోక్త్వాఽదౌ రోమహర్షణ,
పశ్చాద్రామ కథాం బ్రూహి పూర్వోక్తానంతరీం శుభామ్. 3½

మహర్షులు మఱియు నిట్లనిరి - ఓసూతుఁడా! శ్రీరామ జనన కథయను నమృతమును శ్రోత్రము లనెడు దోసిళ్ళతో ఁబానముఁ జేసినను సీతా జనన వృత్తాంతమునుఁగూడ విననిదే మామనస్సులకుం దృప్తిలేదు మఱియు రామచరితమునకు సీత మూలకారణము కాన మొదట సీతాజన్మ వృత్తాంతమునుఁజెప్పి పిమ్మట శుభ ప్రదమగు రామకథనుఁ జెప్పుమని మహర్షులు సూతునిఁ బ్రార్థించిరి.

సూతః :

ధన్యా యూయం హి విప్రేంద్రాః యేషాం వో మతిరీదృశీ 4
పురైవం పార్వతీ ప్రశ్న మకరో త్పరమేశ్వరమ్,
శివేన కథితం దేవ్యై వచామ్యహం శృణుత ద్విజాః. 5

ఓ బ్రాహ్మణ శ్రేష్ఠులారా!సీతాజననాది వృత్తాంతమును గూడ వినవలయు నసెడి బుద్ధి మీకు కలిగినందులకు మీరలు ధన్యాత్ములు. మీరు ప్రశ్నించిన విధముననే పూర్వము పార్వతి పరమేశ్వరుని బ్రశ్నింపగా శంకరుడు పార్వతికి జెప్పి యుండెను.దానినే మీకు జెప్పెదను.వినుడని సూతుడు చెప్పనారంభించెను.

[1] పద్మాక్షనామా నృపతిః పురా కశ్చి దభూద్ద్విజాః,
స దృష్ట్వా సకలా న్లోకా న్లక్ష్మీకామైక తత్పరాన్,
చింతయామాస మనసి లక్ష్మీం కన్యాం కరోమ్యహమ్,
ఇతి నిశ్చిత్య మనసి తప స్తీవ్రం చకార సః. 6-7

ఓ మహర్షులారా! పూర్వకాలమునందు పద్మాక్షుడను రాజు సంపత్కాములగు జనుల నందఱను జూచి తానుకూడ నైశ్వర్యకాముడై సాక్షాల్లక్ష్మీదేవినే తనకు బుత్రికనుగా బొందదలచి యా లక్ష్మిని గూర్చి తీవ్రమైన తపమును జేసెను.

తతః ప్రసన్నా కమలా సాక్షాత్కృత్యేద మబ్రవీత్,
పరతంత్రా స్మ్యహం రాజన్ శ్రీహరిం ప్రార్థయాధునా.
స చే ద్దాస్యతి తే మాం హి భవేయం దుహితా తవ,
ఇత్యుక్త్వాఽంతర్దధే రాజా తపస్తీవ్రం చకార తమ్. 8-9

పిదప గొంతకాలమునకు పద్మాక్ష మహారాజునకు లక్ష్మీదేవి ప్రత్యక్షమై యీ క్రింది విధముగ బలికెను. ఓ పద్మాక్ష మహారాజా! నన్ను బుత్రికనుగా గోరి నీవు తపము చేయుచుంటివి యని యెఱుగుదును. కాని నేను పరాధీనురాలును. కాన నీవు శ్రీహరిని బ్రార్థింపుము. ఆ శ్రీహరి నన్ను నీ కిచ్చినచో నీకు బుత్రికనుగా నగుదునని చెప్పి లక్ష్మీదేవి యంతర్ధానము కాగా బిదప పద్మాక్ష మహారాజును శ్రీహరిని గూర్చి తీవ్రమైన తపము జేసెను.

తతః ప్రసన్నం వరదం నత్వా ప్రాహ హరిం నృపః,
దేహి కన్యాం రమాం త్వం మే ప్రసన్నశ్చే ద్భవాన్మయి. 10

పిమ్మట శ్రీహరి ప్రత్యక్షము కాగా బద్మాక్షమహారాజు శ్రీహరికి నమస్కరించి యివ్విధముగ బలికెను. ఓ భగవానుడా! నా విషయమై నీవు ప్రసన్నుడ వైనచో లక్ష్మీదేవిని నాకు బుత్రికనుగా నిమ్మనెను.

1.ఆ॥రా.

పద్మాక్షాయ వితీర్యాథ మాతులుంగఫలం హరిః,
స్వయ మంతర్దదే పశ్చాత్ఫలం భిత్వా నృపాలకః,
కన్యాం దదర్శ స్వర్ణాభాం మేనే తాం నృపతి స్సుతాం. 11½

అనంతరము శ్రీహరియును పద్మాక్షమహారాజున కొక మాదీ ఫలము నిచ్చి తా నంతర్ధానము కాగా మహారాజు మాదీ ఫలమును విచ్చదీసి చూడ నందులో సువర్ణచ్ఛాయగల యొక కన్యక యుండెను.ఆ కన్యకను తన కొమరితనుగా భావించుకొనెను.

సా ఽవర్ధత నృపస్యాంకే యథా చంద్రకలా శుభా,
శుక్లపక్షే చ తాం దృష్ట్వా పద్మాక్షో ఽచింతయద్ధృది. 12½

శుక్లపక్షమునందు ఁజంద్రకల యభివృద్ధి యగునటుల నా కన్యక పద్మాక్షుని యంక తలమునఁ బెరుగుచుండగా నా పద్మాక్షుఁడును మనస్సునందిటుల నాలోచించెను.

కస్మై దేయా మయా కన్యా హ్యస్యై యోగ్యో వరస్తు కః,
ఇతి సంమంత్ర్య నృపతి స్స్వయంవర మథా ఽదిశత్. 13½

(ఏమనఁగా) నేనీ కన్య నెవనికిత్తును. ఈ చిన్న దానికిఁ దగిన వరుఁడెవఁడు! అని విచారించి పద్మాక్షుఁడు స్వయంవరము నేర్పాటు చేసెను.

స్వయంవరాయ పద్మాక్షః పత్రైరాకారయన్నృపాన్,
యయు శ్శృంగార సంయుక్తాః నృపాలా స్తే స్వయంవరమ్. 14½
యయుర్దేవా స్సగంధర్వా దానవా మానవాః ఖగాః,
సర్వాన్స మాగతాన్దృష్ట్వా పద్మాక్షః ప్రాహ తాన్నృతి. 15½

ఆ స్వయం వరమునకుఁ బద్మాక్షమహారాజు శుభలగ్న పత్రికలచే రాజుల నందఱను నాహ్వానింపఁగా నారాజులందఱును, అలంకారములనుఁ జేసికొని స్వయంవర మండపమున కేగిరి. మఱియు నచ్చటికి దేవతలు, గంధర్వులు, దానవులు, మానవులు మొదలగు వారందరును వచ్చిరి. ఇట్లు స్వయంవరమునకు వచ్చిన వారందరితో పద్మాక్షుఁడిటులఁ బల్కెను

ఆకాశ నీలవర్ణేన య స్స్వాంగం పరిలేపయత్,
దదామి తస్మై కన్యాం మే సత్యం జ్ఞేయం వచో మమ. 16½

ఓ సభ్యులారా! మీలో నెవఁడు నీల మేఘచ్ఛాయతో సమానమగు శరీరకాంతి కలిగియుండునో వానికి నాకన్యక నిచ్చెదను. నా వాక్యమును సత్యముగా నమ్ముఁడని పద్మాక్షుఁడు పలికెను.

తద్రాజవచనం శ్రుత్వా పద్మా సౌందర్యమోహితాః,
తాం హర్తుం తే సముద్యుక్తాః దానవా దుష్టబుద్ధయ. 17½

దుష్ట బుద్ధి గల దానవులు,ఆ పద్మాక్ష మహారాజు చెప్పిన వాక్యమును విని యా కన్యకయొక్కసౌందర్యముచే మోహితులై యా కన్యకను హరింప నుద్యుక్తులైరి.

చకార సంగరం తైస్తు పద్మాక్షో రోమహర్షణః,
తదా వినిహతో దైత్యైః పద్మాక్షో సమరే నృపః. 18½

అప్పుడు పద్మాక్ష మహారాజు దానవులతో యుద్ధమునుఁజేసి యా యుద్ధములో దైత్యులచే సంహరింపఁబడెను.

తత స్తే మిళితా స్సర్వే తాం ధర్తుం దుద్రువు ర్జవాత్,
సా దృష్ట్వా ధర్తు ముద్యుక్తా న్జుహావాఽగ్నౌ కళేబరమ్. 19½

అనంతరము వారలందఱు నేకమై యా పద్మాక్షుని కన్యకను బట్టుకొనుటకుఁ బరుగిడగాఁ దననుఁ బట్టుకొనుటకు నుద్యుక్తులగు నాదానవులను నా కన్యక చూచి వారి వశమగుటకు నిష్టములేక వెంటనే తా నగ్నిలో బ్రవేశించెను.

పద్మాక్షనృపతే ర్లక్ష్మీసంగా జ్జాతేదృశీ దశా,
తస్మాన్న మునయో లక్ష్మీం కామయంతి కదాచన. 20½

పద్మాక్ష మహారాజు లక్ష్మిని కోరినందుననే యతనికి నిట్టి యవస్థ సంభవించెను. కావుననే మహర్షు లెప్పుడును లక్ష్మినిఁగోరరని యెఱుఁగనగును.

లక్ష్మ్యా చిత్తస్య చాంచల్యం భయం శోకో వధోఽపి చ,
భవత్యేవ మహద్దుఃఖం తస్మాత్తాం పరివర్జయేత్. 21½

లక్ష్మినిఁ గోరువారికి చిత్తచాంచల్యము, భయము,శోకము, మహాదుఃఖము, మృతియును కలుగును. కాన లక్ష్మినిఁ బరిత్యజింప వలయును.

కదాచి త్సా మాతులుంగీ కుశధ్వజ తపస్వినః,
వేదపాఠం కుర్వత శ్చ ప్రాదుర్భూతా పురస్తతః. 22½

పద్మాక్షుని పుత్రికయును లక్ష్మ్యంశ సంభూతురాలు నగు మాతులుంగి యను నా కన్యక యగ్నిలోఁ గొంతకాలము దాగియుండి యొకప్పుడు బృహస్పతి కుమారుఁడగు కుశధ్వజ మహర్షి వేదపాఠమునుఁ జేసికొనుచుండ నా మహర్షి ముందట శిశురూపముతోఁ బ్రాదుర్భవించెను.

తాం పుత్రికాభావనయా ప్రేమ్ణా రక్షతి వై ముని,
నామ్నా వేదవతీ సాఽపి వవృధే తస్య వేశ్మని. 23½

ఆ కుశధ్వజ మహర్షి తనకు సంతానము లేనందున నా కన్యకనుఁ బుత్రికా భావనతోఁ బెంచుకొనుచుండెను. ఆ కుశధ్వజుఁడు వేదపాఠమునుఁ జేయు సమయమున నా కన్యక యావిర్భవించినందున వేదవతియని యా కన్యకకు నామకరణము చేసెను.

ఆ వేదవతి యను కన్యక కుశధ్వజ మహర్షి గృహమునందుఁ బెఱుగు చుండెను.

సాఽప్యాశ్రమం కల్పయిత్వా కామయంతీ హరిం పతిమ్,
తప శ్చరంతీ తీవ్రం వై తస్థౌ వేదవతీ ద్విజాః. 24½

ఆ వేదవతియును నొక యాశ్రమమును గల్పించుకొని శ్రీహరిని బతినిగాఁ గోరి తీవ్రమగు తపమును జేయుచుండెను.

ఏతస్మిన్నంతరే తత్ర సమాగత్య దశాననః,
తపశ్చరంతీం తాం దృష్ట్వా ప్రాహ తాం కామమోహితః.25½

ఈ సమయమున రావణుఁడెచ్చట నుండియో యచ్చటకు వచ్చి తపస్సును జేయుచున్న యా వేదవతిని జూచి కామమోహితుఁడై యామెతో నిటులఁ బలికెను.

[1]న హి రూపోపమా త్వన్యా దృశ్యతే భువి సువ్రతే,
సంపూర్ణ కాంతిమ ద్భద్రే వదనం తే వరాననే,
సకలంకేన చంద్రేణ కథ మౌపమ్య మర్హతి. 26-17

1.విష్ణు||ధ||పు.

జటామాలాజినధరా కిమర్థం త్వం తపస్యసి,
వృణుష్వ మాం వరారోహే పతిత్వే వరవర్ణిని,
ఆక్రమ్యాఽక్రమ్య లోకాంస్తు ప్రధానా యా మయాహృతాః,
స్త్రియః కురుష్వ సర్వాసాం తాసాం స్వామ్య మనిందితే,
విక్రమే త్రిషు లోకేషు సమోమమ న విద్యతే. 28-29½

ఓ వ్రతపరురాలా! భూలోకమున నీతో సమానయగు సౌందర్యవతిని నెచ్చటను జూచియుండలేదు. ఓ మంగళ ప్రదురాలా!నీ ముఖము సంపూర్ణ కాంతి గలిగి యున్నది. కలంక సహితమగు చంద్రునితో నీ ముఖమెటులఁ బోల్పఁదగును? (అనఁగా బోల్పఁదగదని భావము)

నీవు జడలను లేడి చర్మమును ధరించి యేల తపము చేయుచుంటివి? ఓశ్రేష్ఠురాలా! నన్ను భర్తగాఁ గోరుము.నేను లోకముల నన్నిటిని జయించి ప్రధానలుగా నుండెడి స్త్రీలనుఁ దీసికొని వచ్చితిని. వారలందరకు నీ వధ్యక్షురాలవుగా నుండుము. మఱియు పరాక్రమములో నాతో సమానుఁడు ముల్లోకములయందును లేఁడని యెఱుంగుము. (అని రావణుఁడు బలికెను)

వేదవతీ :

పతిం కామయమానాఽహం శ్రీహరిం రజనీచర,
నాన్యం వృణోమి గచ్ఛ త్వం వ్యర్థాలాపాంశ్చ వర్జయ. 30½

వేదవతి రావణునితోఁ దిరిగి యీ విధముగఁ బలికెను. ఓ రావణా! నేను శ్రీహరిని బతిగా గోరి తపమును చేయుచుంటిని. నేనితరుని వరింపను. వ్యర్థ ప్రసంగములను మానుము.

రావణః :

సర్వథా మే వరారోహే న సమో హి జనార్దనః
జన్మ తస్య న జానంతి వరేభ్యో యే పరే జనాః,
తేనత్వ మకులీనేన కిం కరిష్యసి సుందరి. 31-32

రావణుఁడావాక్యములను విని వేదవతితోఁదిరిగి యిటులఁ బలికెను. ఓ యుత్తమురాలా? నీచేఁ గోరఁబడిన జనార్దనుఁడు సర్వవిధముల నాతో సమానుఁడు కానేరఁడు. పూర్వులలో (బూర్వులు సైతము) శ్రీహరి జన్మవృత్తాంతమును నెఱుఁగరు. కులగోత్రములు లేని యా శ్రీహరితో నీకేమి ప్రయోజనము.

విశ్వరూపధర శ్చేతి కథయంతి బుధా స్తుతమ్,
శేషాహిభోగపర్యంకే తేన త్వం శయితా సహ,
సవిషై ర్భోగనిఃశ్వాసైః పరాం గ్లాని ముపైష్యసి. 32½

మఱియు నా శ్రీహరిని విశ్వరూపధరునిగాఁ దెలిసిన వారు చెప్పుదురు (అనఁగా వేషములు వేయువాడని బాహ్యార్థము, అంతరార్థమేమన, ప్రపంచ స్వరూపుఁడని) మఱియు నతఁడు సర్పపు పాన్పుమీద శయనించును. వానితోఁగూడి శేషశయ్యయందు శయనించినచో విషజ్వాలలచే గొప్ప కష్టమునుఁ బొందఁగలవు.

కంఠగ్రాహేణ నిహతౌ యేన వై మధుకైటభౌ,
కథం కంఠగ్రహం తస్య సముపైష్యసి సుందరి,
హిరణ్యకశిపు ర్యేన నఖై రుత్క్రాంత జీవితః.
కథం రత్యంతరే తస్య నఖాఘాతం సహిష్యసి,
తస్మాద్భావం సముత్సృజ్య చారుగాత్రి జనార్దనే.
భజస్వ భజమానం మాం చిరం ప్రీతి మవాప్నుహి. 33 - 35½

ఓ వేదవతీ! ఎవని కంఠగ్రహణము చేత మధుకైటభులను రాక్షసులు హతులయిరో వాని కంఠము నెటుల నాలింగమును జేసికొనెదవు? (అనఁగా కఠినమైన కంఠము గలవాఁడని భావము) మఱియు నెవని గోళ్ళచేత హిరణ్యకశిపుఁడు హతము చేయఁబడెనో అట్టివాని నఖక్షతములను రతికాలమున నీ వెటుల సహింపగలవు? కావున జనార్దునుని యందలి భావమును మార్చుకొని నిన్ను సేవించుచున్న నా యందుఁబ్రేమ భావమును జూపుమని.

వేదవతీ :

గుణా ఏవ సురేశస్య దోషా స్తే రజనీచర,
జగత్ప్రకాశకా భానో రులూకస్యేవ రశ్మయః,
కిం త్వయాసహ వాదేన వరణీయ స్స మే ప్రభుః. 36-37

వేదవతి రావణునితో నిటులఁ జెప్పనారంభించెను ఓ రావణుఁడా! సకల దేవాధిపతియగు విష్ణుమూర్తియందు నీచేతఁ జెప్పఁబడిన దోషము లన్నియు బాగుగా విచారించిన గుణములేగాని దోషములు కానేరవు జగత్తును బ్రకాశింపఁజేయు సూర్యకిరణములు గ్రుడ్ల గూబకు సరిపడనట్లు సర్వలోకేశ్వరుని యొక్క గుణములు నీకొకనికి దోషముగాఁ గనఁబడుచున్నవి. నీతోడ నాకు

వివాదమేల? ప్రభువగు శ్రీహరియే నాచే వరింపదగిన వాఁడు కాని యన్యుఁడు కాఁడని స్పష్టముగ వేదవతి రావణునితో జెప్పెను.

ఇతి వేదవతీ వాక్యం శ్రుత్వా కోపసమన్వితః,
కామేన రాక్షసేంద్ర స్తాం కేశపాశే పరామృశత్. 38

రావణుఁడు వేదవతి చెప్పిన వాక్యములను విని కామ క్రోధములతో వేదవతి కేశపాశమును బట్టుకొనెను.

వేదవతీ :
త్వయా సంఘర్షితా పాప! ప్రవేక్ష్యామి హుతాశనమ్,
అయోనిజా భవిష్యామి వధార్థం చ తథా తవ,
ఇత్యుక్త్వా సా ఒగ్ని కుండే తు ముమోచ స్వకళేబరమ్. 39½

వేదవతి రావణునితో నిటులఁ జెప్పెను. ఓ పాపాత్ముఁడా! నీచేత నేను స్పృశింపఁబడితిని కాన, ఈ శరీరముతో నుండను. అగ్ని కుండములో బ్రవేశించుచున్నాను. నిన్ను సమూలకముగా నశింపఁజేయఁగలందుల కయోనిజారాలనై పుట్టెదను అని యివ్విధముగ రావణునితోఁజెప్పుచుఁదన కళేబరమును అగ్నిగుండములో ప్రవేశపెట్టెను. (అనఁగా అగ్నిలోఁబడి దగ్ధ యయ్యెను)

[1]జలకుంభై స్సిషేచాగ్నిం రావణో లోకరావణః,
యావత్పశ్యతి కుండే తు తావ త్తత్ర దదర్శ సః,
పంచరత్నాని దివ్యాని గృహీత్వా తాని రావణః,
కరండికాయాం సంస్థాప్య విమానేన యయౌ పురీమ్. 40-41½

లోకములను నేడ్పించుచున్న రావణుఁడు కలశోదకముచే నగ్నిహోత్రమును జల్లార్చి యాయగ్నికుండమును బరిశీలించి వెదుకగా నైదు రత్నములు కుండములోఁగన్పడెను. ఆ రత్నములను నొక పెద్ద పెట్టెలో నుంచుకొని విమానారూఢుఁడై తన లంకాపురమున కేగెను.

రాత్రౌ మండోదరీం ప్రాహ మంచకస్థాం రహఃస్థితః,
హే మండోదరీ రత్నాని మయా నీతాని తే ఒధునా,
కరండికాయాం వర్తంతే గచ్ఛ గృహ్ణీష్వ తాని హి. 42-43

1.ఆ॥రా.

లంకాపట్టణమునకు వెళ్లిన రాత్రి రావణుఁడు తన పడక గదిని సమీపించిన మందోదరితో నిటులఁజెప్పెను. ఓ ప్రియురాలా!నేను నీనిమిత్తమై దివ్యరత్నములను దెచ్చియుంటిని. నా పెట్టెలో నున్నవి. వానిఁ దెచ్చుకొనుమని జెప్పెను.

కరండికాం తత్ర దృష్ట్వా సా నేతుం పతిసన్నిధౌ,
యావ దుచ్చాలయామాస న చచాల తదా భువః,
తదా సా లజ్జితా గత్వా రావణాయ న్యవేదయత్. 44½

మందోదరి వెంటనే పెట్టె నుఁదన భర్తసాన్నిధ్యమునకు దీసికొని రావలయునని రెండు చేతులతోఁ బెట్టెను నెత్తవలయునని యత్నించెను. కాని యా పెట్టె భూమినుండి కదలకపోయెను. అపుడు మందోదరి యా పెట్టెను లేవనెత్తలేనందునకు సిగ్గుపడి వెళ్ళి రావణునితో నా సంగతి జెప్పెను.

తచ్ఛ్రుత్వా సప్రహస్యాథ స్వయం నేతుం యయౌ తదా,
తాం సోఽప్యుచ్చాలయామాస న చచాల కరండికా,
తతోవోద్ఘాటయామాస రావణ స్తాం కరండికాం,
దృష్ట్వా చ తత్ర పంక్త్యాస్యః కన్యాం సూర్య ప్రభోపమామ్,
తదా మందోదరీం ప్రాహ తస్యా వృత్తం యథా తథమ్. 45-47

రావణుఁడు మందోదరి వాక్యమును విని చిఱునగవు నవ్వుచుఁదాను స్వయముగా నాపేటికను దెచ్చుటకు వెళ్ళి ప్రయత్నించెను. కాని రావణునకును పెట్టె కదలనందున నచ్చటనే పెట్టెను దెఱచి చూడఁగా నందులో సూర్యతేజస్సుతో సమానమైన తేజస్సు గల యొక కన్యక యుండెను. అపుడు మందోదరి యాశ్చర్యము నొందగా నాకన్యక యొక్క వృత్తాంతము నంతయు జరిగినది జరిగినట్లు రావణుఁడు మందోదరితోఁ జెప్పెను.

క్రోధా న్మందోదరీ ప్రాహ భయభీతా దశాననమ్,
ఇయం కృత్యా ప్రచండా చ కులప్రధ్వంసకారిణీ,
లంకాం కిమర్థ మానీతా త్యజైనాం సత్వరం వనే. 48-49

ఆ కన్యక వృత్తాంతమునంతయు రావణుని వలన మందోదరి విని భయపడి రావణునితో నిటులఁ జెప్పెను. ఓ నాథా! ఇది యొకానొక శక్తి, ప్రచండురాలు. మనవంశమును నశింపఁ జేయునదిగా నున్నది. ఆ

రత్నములను నీవెందుల కిచ్చుటకు దేవలసి వచ్చినది? వెంటనే ఆ వేదవతిని బలాత్కరింపనేల? ఆమె దగ్గము కానేల? యేయడవిలో నైనను నీ కన్యకను విడిచి పెట్టిరమ్ము (మండోదరి రావణునితోఁజెప్పెను)

ఇత్యుక్తో ఽథ దశాస్యస్తు విచార్య మనసి స్వయమ్,
మంత్రిభి శ్చాపి సంమంత్ర్య దూతానాజ్ఞాపయత్ప్రభుః,
కరండి కేయం త్యక్తవ్యా వనే గచ్ఛత వేగతః. 50½

పైవిధముగ మండోదరి చెప్పఁగా రావణుఁడు తన మనమున విచారించి మంత్రులతోఁగూడ విచారించియు దూతలకు నాజ్ఞయిచ్చెను. ఓ దూతలారా! మీర లీ పెట్టెను దీసికొని పోయి వనములో వదలిపెట్టవలసినది. వేగముగా వెళ్ళుఁడు (దూతలకు రావణుఁడు చెప్పెను).

దశాస్యపత్నీ తా నాహ కార్యా భూమిగతా త్వియమ్,
తతస్సా పేటికా నీతా దూతై ర్యానేన వై జవాత్,
కృతా భూమిగతా ప్రాంతే మిథిలాయాస్తు కాననే. 51½

మండోదరి దూతలతో నివ్విధముగ జెప్పెను. ఓ దూతలారా!ఈ పెట్టెను నడవిలో విడిచి పెట్టవచ్చుకదా. అచ్చట గొయ్యి త్రవ్వి పాతి పెట్టవలసినదని చెప్పఁగా దూతలు నవ్విధముగానే చేయుదుమని యాపెట్టెను బలవంతముగా నెత్తుకొని పోయి మిథిలా పట్టణ ప్రాంతమున నొక యడవియందు భూస్థాపితము చేసిరి.

తతో యయుః పున ర్లంకాం దూతా స్తే రావణస్య చ,
న్యవేదయన్దశాస్యాయ సర్వం వృత్తం యథాకృతమ్,
నిర్భయో ఽ స్మీతి లంకేశ స్సంతోషేణా ఽవశద్భృశమ్. 52-53

అనంతరము రాక్షసదూతలు తిరిగి లంకా పట్టణమున కేగి రావణునకు తాము చేసిన పని నంతయు విన్నవించిరి. రావణుఁడును తన కెవ్విధమయిన భయము లేదని మిక్కిలి సంతోషముతో నుండెను.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే ప్రథమసర్గః సమాప్తః
ఆశ్చర్యరామాయణమున బాలకాండ ద్వితీయభాగమున ప్రథభాగము సమాప్తము

++++++

ద్వితీయ సర్గః - రెండవ సర్గ

అనంతరీం కథాం వక్ష్యేయాయం శ్రుణుత సద్విజాః,
విదేహ విషయే రాజా జనకోనామ వీర్యవాన్. 1
బభూవ సర్వలోకానాం పితేవ పరిపాలకః,
తస్య రాజ్ఞ స్సుతో నాభూత్ నృపస్త చ్చింతయా ఉవసత్. 2

సూతుఁడు శౌనకాదిమహర్షులతో నివ్విధముగఁ జెప్పనారంభించెను. ఓ మహర్షులారా! అనంతర కథనుఁ జెప్పెదను సావధానులై వినుఁడు. విదేహదేశమున జనకుఁడను రాజు సమస్త జనులను తండ్రి వలె బోషించుచుండెను. కాని యా రాజునకు సంతానము లేకుండుటవలన గడు విచారముతో నుండెను.

ఏకదా నారద స్తస్య సమీపం ప్రాప భూపతేః,
తదా మునిముఖా ద్రాజా శుశ్రావైక ముదంతకమ్. 3
అపుత్రో నృపతి ర్వృద్ధో నామ్నా దశరథో మహాన్,
పుత్రా న్లేభే మహాసత్వా నధ్వరేణ మహామతిః,
త్వమధ్వరం కురు స్యాత్తే సంతతిస్త్విత్యగాన్మునిః. 4½

ఒకానొకప్పుడు నారద మహర్షి జనక మహారాజు సమీపమునకు వచ్చి సంతానము లేని విచారముతో నున్న యా రాజునకు నొకవృత్తాంతమునుఁ జెప్పెను. ఓజనకుఁడా!నీవు సంతాన విషయమై విచారింపవలదు. నీకును సంతానము కలుగును. వృద్ధుఁడైన దశరథమహారాజుకూడ సంతానము లేని వాఁడై యశ్వమేధ క్రతువును జేయుట వలన మహా బలపరాక్రమశాలురగు నల్వురు పుత్రులు కలిగిరి. నీవును క్రతువును జేయుము. నీకును సంతానము కలుగ గలదని చెప్పి నారదుఁడు స్వర్గ లోకమున కేగెను.

తచ్ఛ్రుత్వా జనకో రాజా ప్రవిశ్యాంతఃపురం నిజమ్,
స్వభార్యాభిర్మంత్రయిత్వా యజ్ఞ దీక్షాపరో ఉభవత్. 5½

జనకుఁడు నారదుఁడు చెప్పిన వాక్యమును విని తన యంతఃపురమును బ్రవేశించి తన భార్యలతో నాలోచించి యజ్ఞ దీక్షకలవాఁడయ్యెను.

తతః పురోధసం రాజా శతానందం మునీశ్వరమ్,
ద్విజాం శ్చాన్యా న్సమానీయ యజ్ఞభూమి ముపాగతః. 6½

అనంతరము జనక మహారాజు తన పురోహితుఁడును మునీశ్వరుఁడు నగు శతానందుని మఱికొందఱు నితర మహర్షులను వెంటనిడుకొని యజ్ఞభూమికి వెళ్ళెను.

నారద స్యోపదేశేన యజ్ఞ భూమిం తతో నృపే,
హలేన స్వర్ణవర్ణేన జనకే కర్షతి దృఢమ్,
ఘణం ఘణనినాదో ఽభూత్కి మేత దితి విస్మితః. 7-8

జనక మహారాజు నారదుఁడు చెప్పిన ప్రకారము సువర్ణపు నాగలిచే యజ్ఞ భూమిని దృఢముగా దున్నుచుండగా ఘణిల్లుమని శబ్దము విన్పడగా నిది యేమని జనకు డాశ్చర్యము నొందెను.

పరిశీల్య నృపో ఽపశ్య ద్యజ్ఞ వాట్యాంతు పేటికామ్,
తా ముద్ఘాట్య సువర్ణాభాం కన్యాం తత్ర సమీక్ష్య చ,
సుదినం దినమే వేద మితి మత్వా ముమోద సః. 9½

పరిశీలింపఁగా నాభూమి లోపల నొక పెట్టె కన్పడెను. ఆ జనక మహారాజు పెట్టెను దెఱచి చూడఁగా నచ్చట సువర్ణచ్ఛాయతో నొప్పుచున్న యొక కన్యక కన్పడెను. ఈ దినము మంచి సుదినమని రాజు సంతోషించెను.

కన్యాయాం లబ్ధమాత్రాయాం పృథివ్యంతర్హితా స్వయమ్,
జగాద వచనం చేదం తదానీం జనకం నృపమ్. 10½

ఇవ్విధముగ జనక మహారాజునకు కన్యక సంప్రాప్తమగుట తోడనే భూదేవి యంతర్ధానము నొందియే జనకునికి నీ క్రింది వాక్యమును బలికెను.

ఏషా సుతా మయా దత్తా తవ రాజ న్మనోహరా,
గృహాణ సుభగాం కన్యాం కులద్వయశుభావహామ్. 11½

ఓ జనక మహారాజా! మనోహరమైన యీ కన్యను నేను నీ కిచ్చితిని. మహా సౌందర్యవతియును పుట్టినింటిని నత్తయింటిని రెండు వంశములను దరింప జేయునదియు నగు నీ కన్యకను గ్రహింపుము.

అనయా మే మహాభార స్తత్త్వతో హేతు భూతయా,
క్షయం యాస్యతి భారార్తిం మోచయిష్యామి దారుణామ్. 12½

భారనివారణకుఁ గారణభూతురాలగు నీ చిన్నదానివలన నా భూభారమంతయు తొలగిపోవును మహా దారుణమైన భూభారరూపమైన కష్టమును నేను విడిచిపెట్టఁగలను.

రావణాద్యా మహావీరాః కుంభకర్ణాదయోఽపరే,
నాశం యాస్యంతి దుర్ధర్షాః కృతేఽస్యాః రాక్షసాః పరే. 13½

(ఎందువలననఁగా) మహావీరులగు రావణ కుంభకర్ణాది రాక్షసులు సైతము, ఈ చిన్న దాని మూలకముగా నశింపఁగలరు. (దుష్టరాక్షస నాశనమగుట వలన నా భారము తొలగునని భావము).

అవాప్స్యసి సురాణాం చ పితౄణా మృణశోధనమ్,
ఇతి పృథివ్యా వచనం శ్రుత్వా రాజా ముదా ఽన్వితః,
ప్రణమ్య పృథివీం ప్రాహ జనకోఽధికవిస్మయః. 14-15

ఓ జనక మహారాజా! ఈ చిన్న దానిని నీవు పుత్రికనుగాఁబొంది నందున నీవు దేవతాఋణమును పితౄణమును కూడ తీర్చుకొనెదవు. భూదేవి యదృశ్యురాలై చెప్పిన వాక్యమును విని జనక మహారాజు సంతోషాశ్చర్యముల నొందినవాఁడై భూదేవి నుద్దేశించి యిటులఁ బల్కెను.

యత్త్వం బ్రూషే జగద్ధాత్రి కరిష్యే తద్వచస్తవ,
దేవి ప్రత్యక్షతో రూపం ద్రష్టు మిచ్ఛామ్యహం తవ. 16

ఓ భూదేవి!ఓ లోక జననీ! నీవు చెప్పిన ప్రకారముగ నేను చేయఁగలను. ఓ దేవీ!నీదు రూపమును బ్రత్యక్షముగ జూచుటకు నిచ్ఛించుచున్నాను.

ఇత్యుక్తా పృథివీ తస్మై దర్శయామాస చాఽకృతిమ్,
నీలోత్పలదళశ్యామా మక్షమాలాబ్జధారిణీమ్.
బాహుయుగ్మేన శుభ్రేణ మృణాళాయతలోచనామ్,
సుందరీం లోకధాత్రీం తాం దృష్ట్వా శశ్వ న్నృపోఽనమత్. 17-18

ఇవ్విధముగ జనకుఁడు చెప్పిన వాక్యములను భూదేవి విని యారాజునకు దన నిజరూపమునుఁ జూపించెను. నల్లకలువరేకులవంటి శరీరకాంతి

గలిగినదియు, నొకచేతితో బద్మమును మఱియొక చేతితో జపమాలను ధరించినదియై త్రిలోక సుందరియును, లోక మాతయునగు నా భూదేవిని జూచి జనకుఁడు నమస్కరించెను.

తతస్సా పృథివీ దేవీ సీతాం జాతాం నృపాత్మజామ్,
కరేణ శశ్వత్సంస్పృశ్య వచనం చేద మబ్రవీత్. 19

అనంతరము భూదేవి యా కన్యకను చేతితోఁదాకుచు ముద్దిడుకొనుచు నివ్విధముగఁ బలికెను.

ఇయం కన్యా జగద్ధాత్రీ మానుషం రూప మాశ్రితా,
తవ పుత్ర్యభవ ద్రాజ న్గోపనీయ మిదం త్వయా,
ఇతి సంభాష్య సా దేవీ తత్రై వాంతరధీయత. 20½

ఓ జనక మహారాజా! లోక జననియే యీ మానుషీ రూపమును ధరించినది. ఈ కన్యక నీ పుణ్యముచే నీకుఁ బుత్రిక యయ్యెనని తెలిసికొనుము. కాని యీ విషయము బహు రహస్యముగా నుంచదగినది అని భూదేవి జనకునితో జెప్పి యంతర్ధాన మొందెను.

జనకోఽపి సుతాం లబ్ధ్వా సర్వ లక్షణ శాలినీమ్,
స్వకీయ జనసంయుక్త స్స్వగృహం ముదితో యయౌ. 21½

జనక మహారాజును సర్వలక్షణములచే నొప్పుచున్న యా కన్యకను దీసికొని తన పరివారముతోఁ గూడ స్వగృహమునకు వచ్చెను.

అథ రాజా స్వభార్యాయై దదౌ తాం తుష్టమానసః,
సాఽపి స్వర్ణాసనే కన్యాం నివేశ్యా స్నాపయచ్ఛుభామ్. 22½

అనంతరము జనక మహారాజు సంతోషముతో నా కన్యకను దన భార్యకీయగా నా జనకుని భార్యయును శుభప్రదయగు నాకన్యను సువర్ణాసనమునందు గూర్చుండ బెట్టి స్నానము చేయించెను.

ఆర్ద్రతా మపనోద్యాంగే స్వర్ణభూషాంబరాదిభిః,
అలంకృత్య చ సా కన్యాం డోలికాయాం నివేశ్య తామ్.
లాలనాగీతికా స్త్రీభి రగాపయ దనేకధా,
సుమేధాఽపి స్వయం గీతీ ర్గాయతిస్మ నృపాంగనా. 23-24½

మఱియు నా జనకుని భార్య చిన్న దాని శరీరమును దుడిచి వస్త్రాలంకారాదులచేత నలంకరించి యుయ్యాలయందుఁ గూర్చుండఁబెట్టి స్త్రీలచే ననేక విధములుగా లాలి పాటలను బాడించెను. మఱియు జనకుని భార్యయగు సుమేధాదేవియును స్వయముగా నీ క్రింద విధముగ లాలి పాటలను బాడెను.

లాలన మిదం తవ లలామభూతాయాః,
పాలన కరి! త్రిజగతాం చ సుదతీనాం,
శాలినవ పల్లవ లసచ్ఛుభకరాబ్జే
పాలిత జనాళి తవ లాలన మిదం హి. 25½

ముల్లోకములను బరిపాలించు నో చిన్నదానా! స్త్రీ జాతికంతకు నలంకార మైన దానా!ఆశ్రితులను బరిపాలించుదానా! లేత చిగురుటాకుల వలె బ్రకాశించు పాదపద్మములు కలదానా! నీకు లాలన మగు గాక (అని లాలి గీతములను బాడెను.)

జనకోఽథ ముదా తస్యా స్సీతానామ చకార సః,
క్రమా ద్వృద్ధిం గతా సీతా నీతా క్రీడార్థ మాళిభిః,
కదాచి త్కందుక క్రీడాం కరోతి స్మ ధనుర్గృహే. 26½

అనంతరము జనక మహారాజును నాచిన్నదానికి సీతయని నామకరణము జేసెను. (సీతయనఁగా నాగటి చాలులో బుట్టినది యని భావము) ఆ సీతయు గ్రమముగా నభివృద్ధిని జెందినదై చెలికత్తెలచే నాటలకు దీసికొనిపోఁబడుచు నొకప్పుడు శివధనుస్సు ఉండెడి గృహములోఁజెలికత్తెలతో బంతులాట నాడుకొనుచుండెను.

తత్కందుకం చ తద్ధస్తా త్పతితం ధనురాలయే,
ధనుర్భిత్త్యో రంతరాళే దృఢం లగ్న మభూత్తదా. 27½

ఆ బంతి సీత చేతి నుండి యాధనుర్గృహమునందు ధనుస్సునకు గోడకు మధ్యలో బడిపోయి యందిరుకుకొని పోయెను.

అయతంతాఽళయ స్తస్యా స్త దానేతు మనేకధా,
వరంతు విఫలా స్సర్వా కందుకానయనేఽభవన్. 28½

ఆ సందులో నిరుక్కొని, పోయిన యా బంతిని దీసికొని వచ్చుటకు సీత చెలికత్తెలు ప్రయత్నించిరి. కాని బంతిని దెచ్చుటకు వారు విఫలులైరి. (అనఁగా దీయలేక పోయిరని భావము).

మందహాసం ప్రకుర్వాణా సీతా పీతాంగసచ్ఛవిః,
తద్ధను శ్చాలయిత్వా చ వామహస్తాగ్రత స్తతః,
తత్కందుకం సమాదాయ వయస్యేభ్యో దదౌ ముదా. 29-30

అప్పుడు సువర్ణ ఛ్ఛాయ గల సీత మందహాసము చేయుచు నా ధనువును నెడమ చేతితో నవతలకు నెట్టివేసి యాబంతిని తీసికొని వచ్చి చెలికత్తెలకు నిచ్చెను.

సఖ్యోఽబ్రువ న్సుమేధాయై కందు కానయన క్రియామ్,
న హి సా బాలికా వాక్యే విశ్వాసం కృతవత్యభూత్. 31

ఆ బాలికలు జనకుని భార్యయగు సుమేధాదేవితో సీత శివధనుస్సును నెత్తి బంతిని కొనివచ్చిన వృత్తాంతమును జెప్పిరి. కాని యా సుమేధాదేవి యా బాలికల వాక్యమును విశ్వసింపలేక పోయెను.

కదాచి దాళిభి స్సితా స్వర్ణ డోలా విహారిణీ,
అన్యదా సా సాలభంజ వివాహ కరణోద్యతా,
కదాచనాల్పప్రహస్వాని వ్రతా న్యాచరతి స్మ సా. 32½

సీత సఖురాండ్రతో గూడ నొకప్పుడు బంగరు తూగుటుయ్యల యందు విహరించుచు మఱియొకప్పుడు బొమ్మల పెండిండ్లు చేయుచు మఱియొకప్పుడు చిట్టిపొట్టి నోములనుఁ జేయుచుండెను.

ఇత్థం సా శైశవక్రీడారతిభిః పితరౌ సదా,
చకార ముదితౌ సీతా జనకస్య గృహే స్థితా. 33½

ఈ ప్రకారముగ సీత బాల్యక్రీడలచేఁదల్లిదండ్రులను సంతోషపెట్టుచు జనక మహారాజు గృహమునందుండెను.

మృషా వ్రతకరీం కన్యాం సుమేధాఽపి నిశామ్య తామ్,
అంకే నిధాయ సీతాం తాం పరిచుంబ్యాఽబ్రవీద్వచః. 34½

జనక మహారాజు భార్య యగు సుమేధాదేవి యివ్విధముగ నబద్ధపు వ్రతముల నాచరించుచున్న సీతనుఁజూచి, తన యొడిలో గూర్చుండబెట్టుకొని ముద్దు బెట్టుకొని యివ్విధముగఁ బలికెను.

మతల్లి! కన్యాతులసీ వ్రత మద్య త్వయా పునః,
కారయిష్యామి తన్వంగి వ్రతం కురు ఫలాధికమ్. 35½

ఓ పుత్రికా రత్నమా! నీచేత నేను కన్నెతులసినోమును నోమించెదను. అధిక ఫలప్రదమైన యానోమును నోఘుమనియె.

ఇత్యుక్త్వా సా శుభతిథౌ సమాహూయ శుభాంగనాః,
సీతాం తాం మంగళం స్నానం కారయిత్వా ఒక్షియుగ్మకే.
అంజనం ధారయిత్వా చ కస్తూరీ తిలకం ముఖే,
నివేశ్య రత్న భూషాభి ర్భూషయిత్వా తదంగకే,
పీతాంబరం ధారయిత్వా సువర్ణ ప్రతిమా సమామ్,
సీతాం స్వర్ణాసనే సద్య శ్చోపవేశ్య సఖీయుతా,
గాయంతీ గీతికా స్తత్ర ప్రదదౌ మంగళారతీః. 37-39

ఇవ్విధముగ సుమేధాదేవి సీతతోఁ జెప్పి యొక శుభతిథి యందు పుణ్యస్త్రీల నందఱ నాహ్వానించి సీతకు మంగళ స్నానముఁ జేయించి నేత్రములందుఁ గాటుక నుంచి, కస్తూరీ తిలకమును ముఖమునందుఁబెట్టి, రత్నాలంకారముచే నా కన్యక నలంకరింపఁజేసి, పీతాంబరమును గట్టి బంగారపు బొమ్మవంటి సీతను నొక సువర్ణాసనమునందుఁ గూర్చుండ బెట్టి సఖురాండ్రతోఁగూడఁ బాటలను బాడుచు మంగళారతుల నిచ్చెను

పశ్చాన్మతల్లికా రంగవల్లీభిః పరిశోభితే,
బృందావనం స్త్రియ స్సీతాం నిన్యు స్తూర్యపురస్సరమ్. 40½

అనంతరము స్త్రీలు తులసీ బృందావనమును రంగవల్లికలతో నలంకరింప జేసి యా తులసీ బృందావనము నొద్దకు సీతను వాద్యఘోషపురస్సరముగ దీసికొని వెళ్లిరి.

అరుంధ త్యాది దేవ్యో ఒపి సమాహూతా స్సమాగతాః,
దృష్ట్వా వ్రతోద్యతాం సీతాం వీక్ష్య తాం విస్మయం యయుః. 41½

అరుంధతి మొదలగు పుణ్యసీలును నాహ్వానింపఁబడి యా వ్రతమునకు వచ్చి వ్రతపరురాలగు నాసీతను జూచి యాశ్చర్య మొందిరి.

భూషణై ర్భూషితాం సీతాం వర్షాకాలతటిన్నిభామ్,
తదా ప్రాహ సుమేధా చ పీతాంబరధరాం శుభామ్. 42½

వర్షాకాలపు మెఱుపుతో సమానురాలును, నలంకారములచే నలంకృతు రాలును, పీతాంబర ధారణియు నగు సీతను గూర్చి సుమేధాదేవి యివ్విధముగఁ బలికెను.

అదా వరంధతీ దేవ్యై నత్వా ప్రాప్య తదాశిషమ్,
పరిగృహ్య తదాస్యే తు కుంకుమం చ వినిక్షిప. 43½

ఓ పుత్రి! వ్రతారంభమునకు ఁబూర్వము నీవరుంధతీదేవికి నమస్కరించి యామె యాశీర్వాదమునొంది యామె ముఖమున బొట్టును గూడ ఁబెట్టుము.

తత శ్చాపరనారీణాం లలాటేషు యథావిధి,
విన్యస్య తిలకం పశ్చా త్ప్రణమ్య తులసీ మిమామ్,
వ్రతారంభం కురుసుతే సర్వసిద్ధిప్రదాయకమ్. 44-45

అనంతర మితరపుణ్యాంగనల ముఖములయందు బొట్టునుంచి యనంతరము ఈ తులసీదేవిని నమస్కరించి సర్వాభీష్టప్రదమగు తులసీ వ్రతము నారంభింపుము.

ఇతి మాత్రా బోధితయా సీతయా వీతభీకయా,
మధ్యమాంగుళ్యంచలేన త్వరుంధత్యా ముఖే దృఢమ్,
ప్రోతే కుంకుమవిన్యాసే సుస్రావ రుధిరం బహు. 46½

ఇవ్విధముగ సుమేధాదేవి బోధింపఁగ, నిర్భయురాలగు సీత యరుంధతీ ముఖమునందు బొట్టు పెట్టు సమయమునఁ దన నడిమివ్రేలు చివరచే నామె ముఖము దృఢముగా నదుముటచే గోరు తగిలి యెక్కుడుగా నెత్తురు స్రవించెను.

శివేతి వీప్సయా తూక్త్వా సాంగకంప మరుంధతీ,
భూమౌ పపాత సీతా ఽపి భీతా వేపథు మాప సా. 47½

ఆ యరుంధతియు శివ శివయనుచు శరీర కంపము కలిగి భూమిపై బడెను. అపుడు సీతయును వణకిపోయెను.

తతో భూమిసుతాయాస్తు మాతా వీతమతిః క్షణమ్,
స్వాంబరాగ్రేణ తద్దేవి లలాటే రుధిరం స్రవత్,
పరిమృజ్యారుంధతీం తూత్థాపయామాస వై స్వయమ్. 48-49

అనంతరము సీతయొక్క తల్లి క్షణకాలము మతిలేనిదై పిదప స్మృతి కలిగి తన పయిట చెంగుతో నా యరుంధతీ దేవి ముఖమునందు స్రవించుచున్న రక్తమును దుడిచి యామెను లేవనెత్తెను.

కోపారుణిత నేత్రాంతా ప్రాహ సీతా మరుంధతీ,
పురా శచీ రమా గౌరీ భాషాద్యా బాల్యసంస్థితాః,
ఈ దృశం మా దృశీం చక్రుః కి మకృత్యం వదాఽవిలే. 50½

అపుడరుంధతీ దేవియు కోపముచే నేత్రముల నెఱ్ఱ చేసి సీతను గూర్చి యిటులఁ బలికెను. ఓ దుష్టురాలా! పూర్వమునందు శచీదేవియు, లక్ష్మీ దేవియు, గౌరియు, సరస్వతీ దేవియు మొదలగు వారెందరేని బాల్యమునందున్న వారు కలరు కాని నీవలె నిట్టి యకృత్యమును మా బోంట్లకుఁజేసిన వారుండిరా?(లేరని భావము)

ధిగస్తు బాలే భవతీం త్వద్దుష్కృతవశా త్పునః,
పూర్వజ్ఞానవిహీన స్స్యాత్త్వత్పతి శ్చిత్స్వరూప్యపి,
ఇతి శాపం దదౌ క్రోధా దరుంధత్యవిచారిణీ. 51-52

ఓ బాలికా! నీవు నింద్యురాల వగుదువు గాక. నీవు చేసిన దుష్కృత్యమువలన నీ భర్త జ్ఞానస్వరూపుఁడయ్యును పూర్వ జ్ఞానము లేని వాడగుఁగాక యని యరుంధతి యవిచారితముగ సీతను శపించెను.

ఇతి సూతముఖేనోక్తాం కథాం శ్రుత్వా మహర్షయః,
భృశం సందిగ్ధ చిత్తాస్తే పప్రచ్ఛు రోమహర్షణమ్. 53

ఇవ్విధముగ సూతునిచేఁ జెప్పఁబడిన యరుంధతీ శాపవృత్తాంతమును శౌనకాది మహర్షులు విని సంశయము కలవారలై రోమహర్షణుని (అనఁగా సూతుని)నిటులఁ బ్రశ్నించిరి.

అహో కృత్యమరుంధత్యాః యత్సీతా ఽకృత్యమూలతః,
తత్పతిం యా శశాపేతి కుత్రాప్యేవం భవేద్వద,
ఇత్యేవం మునిభిః పృష్టో ఽవద త్తాన్ధర్మసూక్ష్మతామ్. 54½

ఓ సూతుఁడా! సీత యకృత్యము మూలకముగా ముందు కానున్న యామె భర్తను శపించుట యనునది మిక్కిలి యాశ్చర్యముగా నున్నది. ఎక్కడనైనను నిట్టి వింతయుండునా? అని శౌనకాది మహర్షులు ప్రశ్నింపఁగా నప్పుడు సూతుఁడు ధర్మసూక్ష్మమును వారలకు జెప్పెను.

పతిపుణ్యార్ధభా జ్నారీ నహి పత్యఘభాగభాక్,
న పత్నీ పుణ్యభా గ్భర్తా భవే త్పాపార్థ భాగ్భవేత్,
తత్సీతా దుష్కృతా త్పూర్వజ్ఞాన హీనో హి తత్పతిః,
ఇత్యుక్త్వా ఽఽ నంతరీం ప్రాహ కథాం తా న్రోమహర్షణమ్. 56½

ఓ మహర్షులారా! భార్య భర్తపుణ్యమున సగపాలును గైకొనును కాని భర్త చేసిన పాపములో మాత్రము భార్యకు భాగము లేదు. భర్తకు భార్య చేసిన పుణ్యమున భాగము లేదు కాని భార్య చేసిన పాపమున భర్తకు భాగము కలదు. కాన సీత చేసిన దుష్కృతమువలన సీతాపతి, పూర్వజ్ఞాన విహీనుఁ డగునని చెప్పి శౌనకాది మహర్షులతో సూతుఁ డనంతరము కథావృత్తాంతమునుఁ జెప్ప నారంభించెను.

అరుంధతీకృతం శాపం శ్రుత్వా వై జనక స్తతః,
సమాగత్య చ తాం నత్వా ప్రోవా చేద మరుంధతీమ్. 57½

పైవిధముగ నరుంధతి సీతకుఁ బెట్టిన శాపమును జనకుఁడు విని యరుంధతి యొద్దకువచ్చి యామెకు నమస్కరించి యిటుల నామెతో బలికెను.

బాలయా లీలయా కార్యే కృతే క్రోధో న యుజ్యతే,
క్షీరకంఠ్యై చ సీతాయై శాపదానం న తే క్షమమ్. 58½

ఓ యరుంధతి! బాలికలచే విలాసముగాఁజేయఁబడిన కార్యక్రమమునకు నీవు కోపగించుట యుక్తము గాదు. మఱియు క్షీరకంఠియగు సీతకు శాపము నిచ్చుట నీకు దగిన పని కాదు. (అని జనకుఁడు పలికెను.)

తచ్ఛ్రుత్వాఽరుంధతీ ప్రాహ జనకం తు శనై ర్వచః,
అహో రాజంస్తవ సుతా బాలా వాఽకృత్యకారిణీ,
దీపోఽల్పోఽపి మహాంతం చ చుబుకం దాహయే న్నవా. 59-60

ఆ యరుంధతి జనకవాక్యమును విని యిటుల చెప్ప నారంభించెను. ఓ జనక మహారాజా! ఆ కార్యమును జేసిన నీ కొమరిత బాలికనియా నీయాశయము. దీపము చిన్నదేయని ముద్దు బెట్టుకొనినచోఁ బెద్దవానినైనను గాల్పకుండునా? కాల్పనే కాల్చునని భావము.

ముదం తే త్వత్సుతాకృత్యం కుర్యాన్న మమ వై నృప,
అహం సర్వేశ్వరీ చేతి త్యక్త్వా వినయ మద్య మే,
నిర్ధనాయా గతి ర్నాస్తీత్యేవం వై త్వత్సుతాఽకరోత్. 61-62

ఓ రాజా! నీ కొమరిత యొక్క చేష్టలు నీకు సంతోషకరములు కావచ్చును కాని నాకు మాత్రము సంతోషకరములు కానేరవు. నేనే సర్వేశ్వరిననియుఁ దానేమి చేసినను నాకిచ్చుట నెవ్వరు దిక్కులేరనియు గర్వముతో వినయ విధేయతలను వదలి యివ్విధముగ నీ కొమరిత చేసెను.

త్వత్సుతా చేష్టి తాన్యేవం భవంతు తవ వై ముదే,
మమ ప్రమాద హేతూని తాని జానీహి మైథిల. 63

ఈ ప్రకారముగా నీ కొమరిత చేసిన చేష్టలు నీకు సంతోషదాయకములు కానిమ్ము. నాకు మాత్రము ప్రమాదకరము లనియే తెలిసి కొనుము. (అని అరుంధతి జనకునితో చెప్పెను)

ఇత్యుక్త స్తాం నృపః ప్రసన్నా భవ సువ్రతే,
అపరాధం క్షమస్వాద్య మత్పుత్ర్యా ఇత్యసాంత్వయత్. 64

ఆ యరుంధతి వాక్యములను జనకుఁడు విని తిరిగి యామెతో నిటులఁ బలికెను. ఓ యరుంధతీ దేవీ! నీవు శాంతింపుము. నా కొమరిత చేసిన తప్పును క్షమింపుమని యామెను బ్రతిమాలుకొనెను.

సీతా బాలలతేవేయం వర్తతేఽద్య త్వరుంధతి,
తస్యాం తవ మహాక్రోధః శుకే బ్రహ్మాస్త్రవద్భవేత్. 65

ఓ యరుంధతి! పసికూనగా నున్న యీ సీత మీద నీవాగ్రహించుట పిచ్చుక మీదను బ్రహ్మాస్త్రమునుఁ బ్రయోగించుట వంటిదిగా నున్నది.

నివర్తయ పున శ్శాపం బాలికాయా మహావ్రతే,
ఇత్థం భూపతినా ప్రోక్తా ఽరుంధతీ ప్రాహ జానకీమ్. 66

ఓ మహావ్రతులారా! నా బాలిక కిచ్చిన శాపమును మరలింపుమని జనకుఁడు ప్రార్థింపఁగా, నరుంధతీ దేవి తన సమీపములో నున్న సీతతో నిట్లు పలికెను.

త్వత్క్రీడానిలయం శైవం ధను రానయ భూమిజే,
ఇత్యుక్తా జానకీ శీఘ్రం ప్రధావ్య ధను రుత్తమమ్,
పాణిభ్యామున్నమయ్యాథ చాఽనయామాస తాం ప్రతి 67½

ఓ జానకీ! నీవప్పుడపు డాడుకొనెడి శివధనుస్సును నొకపర్యాయ మిచ్చుటకు దీసికొనిరమ్మని యరుంధతి చెప్పఁ గా సీతయును పరుగిడుచు వెళ్ళి యా మహత్తరమైన శివధనుస్సును జేతులతో నెత్తికొని యరుంధతీ దేవి సమీపమునకుఁదీసికొని వచ్చెను.

రాజా పురంధ్ర్య స్సర్వాశ్చ ధనురానయనరీ తదా,
దృష్ట్వా ఽ ఽశ్చర్య నిమగ్నాశ్చ సంబభూవుర్నృపాలయే. 68½

జనక మహారాజును రాజగృహము నందలి స్త్రీలంద్ధరను సీత ధనుస్సు నెత్తి తీసికొని వచ్చుటను జూచి యాశ్చర్యనిమగ్నులైరి.

అరుంధతీ తదా ప్రాహ నృపం విస్మయ సంయుతమ్,
రాజం స్తవ సుతా బాలా ప్రౌఢా వా దేవతా వద. 69½

ఆశ్చర్యరస నిమగ్నుఁడై యున్న జనక మహారాజుతో నరుంధతి యివ్విధముగాఁ బలికెను. ఓ రాజా! నీ కొమరిత బాలికయా? ప్రౌఢయా? లేక దేవతయా?నీవే యాలోచించి చెప్పుమనియె.

ఇత్యుక్తో నృపతిః ప్రాహ వద సత్య మరుంధతి,
కేయం మతల్లికా బాలా మహాశ్చర్య బలాన్వితా. 70½

అరుంధతి యివ్విధముగఁ జెప్పఁగా, జనకుఁడు తిరిగి యామెతో నిటుల బలికెను. ఓ యరుంధతి! మహాశ్చర్య కరమైన బలముతోఁగూడిన

యీ యుత్తమ బాలిక యొక్క వృత్తాంతమును సత్యముగా నీవు చెప్పుము (అని యరుంధతిని జనకుఁ డడిగెను.)

తదాఽబ్రవీన్నృపం దేవీ న వక్తవ్య మిదం నృప,
ఇదం దేవరహస్యం తు జానీహి త్వం నృపోత్తమ,
యత్రేయం సంస్థితా కన్యా తత్ర శ్రీస్స్యాన్నృపోత్తమ,
పరం తు భూమిజాయాస్తు వరం దద్యాం నృపోత్తమ,
పూర్వజ్ఞానం భవేత్సీతాపతే రన్య నుతస్య చ. 71-73

అపుడు జనకునితో నరుంధతి యిటుల బలికెను. ఓ జనక మహారాజా! నీ వడిగిన విషయము దేవరహస్యము కానఁ జెప్పఁదగినది కాదని యెరుఁగుము. ఈ కన్యక యెచ్చట నుండునో యచ్చట సిరి యున్నదనియే భావింపుము. ఓ రాజా! సీతాదేవికి వరము నిచ్చెదను, వినుము. ఇతరు లెవ్వరైనను సీతాపతిని స్తోత్రము చేసినచో వెంటనే సీతాపతికిఁ బూర్వజ్ఞానము కలుగును.

ఏషా కన్యా మహాభాగ భాగధేయవశా త్తవ,
ప్రాప్తేతి మనుధా రాజ న్నర్హాయేమాం సమర్పయ. 74

ఓ జనక మహారాజా! నీ పుణ్యవిశేషముచే ఈ కన్యక నీకు సంప్రాప్త మైనదని తలంపుము. ఈ చిన్న దానిని తగిన వరునకు మాత్రమిమ్ము.

అనర్హాయ సుతాం దాతుః పితుర్నాన్స్యపరో రిపుః,
ఇత్యుక్తో జనకో రాజా ప్రాహ వై తామరుంధతీమ్. 75

ఓ జనకా! అర్హుఁడు కానివానికి గొమరిత నిచ్చినతండ్రి కంటె వేఱు శత్రువుఁలేఁడని యెఱుంగుము అని యరుంధతి చెప్పఁగా జనకుఁ డరుంధతితోఁదిరిగి యిటులఁ బలికెను.

మాతర్నహి త్వదజ్ఞాతనృపపుత్రా భవంతి కౌ,
సీతార్హం వీర్యసంపన్న మేకం బ్రూహి మహావ్రతే. 76

ఓ తల్లియగు నరుంధతి! భూమియందు నీకుఁ దెలియని రాజపుత్రులు లేరు. కాన సీతకుఁ దగిన వాఁడును మహావీర్య వంతుఁడు నగు నొక రాజపుత్రునిఁ జెప్పుమని జనకుఁడరుంధతిని ప్రశ్నించెను.

అరుంధతీ తదా ప్రాహ జనకం మధురం వచః,
రాజన్ తవ సుతాయాస్తు వరమర్హం నృపాత్మజమ్,
విధాతర్యక్షమే వక్తు మహం తు స్యాం కథం క్షమా. 77½

అపుడరుంధతి జనకునితో మధురముగ నిటులఁ బలికెను. ఓ జనకా! నీ కుమారికిఁదగిన రాజపుత్రునిఁ జెప్పుటకు బ్రహ్మకూడ సమర్థుఁడు కాఁడన నేనంత దానను.

తథాపి త్వత్సుతాయా స్తు సమానేతుం పతిం క్షమమ్,
సమీచీన ముపాయం తు బ్రవీమ్యేక మహం శృణు. 78½

అయినను నీపుత్రికకుఁ దగిన వరుని దీసికొని వచ్చుటకు ఒక యుపాయమును జెప్పెదను వినుమనియె.

నిటలాక్షేణ సాక్షాద్ధి పురా ధృత మిదం ధనుః,
లీలయోద్ధృత్య పాణిభ్యా మానీతం సుతయా తవ,
ధనురారోపణం యస్తు కరిష్యతి నృపాత్మజః,
తస్మై కన్యా మిమాం దేహి త్వత్సుతార్హో వరశ్చ సః. 79-80½

ఓ జనక మహారాజా! పూర్వకాలమున శంకరునిచే ధరింపఁబడిన యీ శివధనుస్సును నవలీలగాఁ జేతులతో నెత్తి నీ కొమరిత తీసికొని వచ్చినది. కావున నెవ్వ డీధనువును నెక్కుపెట్టగలఁడో, వానికి నీ కొమరిత నిమ్ము నీకుమారికిఁ దగిన వరుఁడతఁడని యరుంధతి చెప్పెను.

తథా స్త్విత నృపః ప్రాహ పణరూప మిదం వచః,
ధనురారోపయే ద్యస్తు తస్మై దద్యామిమా మహమ్. 81

జనక మహారాజు నవ్విధముననే యగుగాక యని చెప్పి వెంటనే పణరూపమగు వాక్యమునుఁ బలికెను. (ఏమనఁగా) ఈ శివధనుస్సు నెవ్వఁడెక్కుపెట్టునో, వానికే నా పుత్రిక నిచ్చెదను.

తతస్సీతా వ్రతం కర్తుం సమారభ్య యథావిధి,
శ్రీ కన్యాతులసీ దేవి ముపచారైస్తు సర్వశః.
సమభ్యర్చ్య సుధూపై శ్చ ధూపయిత్వా నివేదనమ్,
కృత్వా నీరాజనం దత్వా కృత్వా తస్యై ప్రదక్షిణమ్,
భూమిజా హృదయే దధ్యౌ దేవీం తాం తులసీం తతః. 82-84

అనంతరము సీత వ్రతారంభమును జేసి కన్నెతులసిని షోడశోపచారములచేఁ బూజించి ధూపదీపనైవేద్యాదుల నిచ్చి నీరాజనము లిచ్చి ప్రదక్షిణ నమస్కారములను జేసి కన్యాతులసీ దేవిని దనహృదయ ఫలకమున ధ్యానించెను.

శ్రీకన్యాతులసీదేవీవ్రతపూర్తిం విధాయ సా,
అరుంధత్యాది దేవీ స్తు మానయామాస భూమిజా. 85

అనంతరము సీతాదేవి కన్నెతులసీ వ్రతమును సమాప్తిచేసి యరుంధతి మొదలగు పుణ్యస్త్రీలను దగినటుల సత్కరించెను.

అథ పుణ్యస్త్రియ స్సర్వా స్సన్మానం ప్రాప్య భూమిజామ్,
ఆశీర్భి రభినంద్య స్స్వాన్నివాసా న్ప్రతిపేదిరే. 86

అనంతరము పుణ్యాంగన లందఱు సన్మానితలై సీత నాశీర్వదించి తమతమ నివాసముల కేగిరి.

సూతః :

భూమిజాజన్మ లీలాది చరిత్రం పావనం ద్విజాః,
యథా ప్రశ్నం మయోక్తం వః పశ్చాచ్ఛృణుత తత్కథామ్,
యత్కథాశ్రవణా ద్భూయ ర్న మాతుస్తన్యపో నరః. 87

సూతుఁడు మహర్షులతో నిట్లు చెప్పెను.

ఓ మహర్షులారా! మీరలడిగిన విధముగ బవిత్రమైన సీతాదేవి జన్మ లీలాది విచిత్ర చరిత్రమును మీకు జెప్పితిని. ఏ రామకథను వినుట వలనఁ దిరిగి మనుష్యుఁడెన్నటికీ మాతృస్తన్యపానము జేయడో,యా రామకథనుఁ బూర్వోక్తానంతరమైన దానిని జెప్పెదను. వినుఁడని సూతుఁడు మహర్షులతో జెప్పెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయభాగే ద్వితీయ సర్గస్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయ సర్గము ముగిసినది.

++++++

తృతీయ సర్గః - మూడవ సర్గ

అథ సర్వే సుమనసోఽమంత్రయ న్మిళితాః క్వచిత్,
దశాస్యాది వధాయైవ రామనామ్నాఽభవ ద్ధరిః. 1

అనంతరము దేవతలందఱు నొకచోటఁ గలసి ఈ విధముగ నాలోచింప ఁదొడఁగిరి. (ఏమన)శ్రీ హరి, రావణుఁడు మొదలగు దుష్టరాక్షసులను సంహరించుటకు గదా భూమియందు రాముఁడను నామముతో నవతరించెను.

లక్ష్మీ స్సీతాఖ్యయా భూమ్యా మవాతర దమానుషీ,
కించి త్కలహ బీజం తు రామరావణయో ర్హృది,
వయం సంస్థాపయామ శ్చేత్తద్భవే త్తరురూపతః. 2½

మఱియు లక్ష్మీదేవియును సీతయను నామముతో భూమియం దవతరించి యున్నది. రామరావణుల హృదయములం దిప్పటినుండియు గొంచెము కలహబీజమును మనము నాటింపఁజేసినచో నదియే వృక్షరూపముగా బరిణమించును.

ఎవ మాలోచ్య తే దేవా స్తత్కర్తుం నారదం వినా,
న సమర్థోఽపరశ్చేతి మత్వా నారద మబ్రువన్. 3½

ఈ ప్రకారముగా దేవత లాలోచించి యా కలహ బీజమును నాటి వచ్చుటకు నారదముని కంటె నితరు డెవ్వఁడును సమర్థుఁడు కాఁడని తలఁచిన వారలై, యచ్చటనున్న నారద మహర్షితో నివ్విధముగఁ బలికిరి.

మహర్షే! దేవకార్యార్థం గత్వా రామదశాస్యయోః,
సంస్థాప్య స్వాంతయో రీర్ష్యాబీజ మాగచ్ఛతా ద్భవాన్,
ఇత్యుక్త్వా ప్రేషయామాసు ర్నారదం త్రిదశాస్తదా. 4-5

ఓ నారద మహర్షీ! దేవకార్యార్థమై నీవు భూలోకమున కేగి రామరావణుల హృదయములందు కలహ బీజమును నాటి తిరిగి రావలసినదిగా, నారదునితో జెప్పి య మ్మహర్షిని భూలోకమున కంపిరి.

అథ సంతుష్య దేవర్షి ర్లంకా మాగత్య సత్వరమ్,
రావణేనార్చిత స్సమ్య క్ప్రాహ తం రజనీచరమ్. 6

అనంతరము దేవర్షియగు నారదుఁడు సంతోషించి (సంతోషమేల యనఁగా, నారదుఁడు కలహ భోజనుఁడు కాన దనకు నాహారము దొరకినదని సంతోషించెనని భావము) శీఘ్రముగా లంకాపట్టణమునకు వచ్చి రావణునిచేఁ బూజింపఁబడిన వాఁడై రాక్షసేశ్వరుని గూర్చి యివ్విధముగ బలికెను.

భగవా న్నామ రూపేణ జాత స్తవ వధాయ వై,
ఇత్యహం తేఽవదం పూర్వం తస్మి న్కిం చింతితం త్వయా.7

ఓ రావణుఁడా! నిన్ను వధించుటకు భగవంతుఁడగు శ్రీహరి రాముఁడుగా నవతరించెనని నీకు పూర్వమే చెప్పియుంటిని కదా! ఆ విషయమై యేమి యాలోచించితివి?అని నారదుఁడు రావణునితోఁ బలికెను.

ఇత్యుక్తోఽథ దశాస్యోఽపి ప్రాహ తం నారదం మునిమ్,
విశ్వస్యతు భవద్వాక్యం పురాఽయోధ్యా మహం గతః,
పరిశీలితవా న్రామం భిక్షురూపేణ నారద.
ప్రాకృతా త్ప్రాకృతో దృష్ట స్తత్ర రామో ఽభవన్మయా,
న హి విశ్వసనీయం మే స్తావకం వచనం తవ. 8-9½

అనంతరము నారదునితో రావణుఁడిటులఁ జెప్పెను.ఓ నారదా! నీ మాటను నమ్మి యింతకు పూర్వమొకప్పుడు నేను బిచ్చగాని వేషములో నయోధ్యకు వెళ్లి రాముని బరిశీలించి. అట్టి సామాన్య బాలకుఁడు నాకు మారకుఁడా? ఓ నారదా! నీస్తుతి వాక్యములను నేనెప్పటికి నమ్మను.

ఇత్యుక్తో నారదోఽప్యాహ రావణం లోక రావణమ్,
దేవమాయామోహితోఽసి నోచే న్నేత్థం త్వయోచ్యతే. 10½

రావణుని వాక్యములను నారదుఁడు విని తిరిగి యా రావణునితో నిటులఁ జెప్ప నారంభించెను. ఓ రావణా! నీవు దైవమాయచే మోహితుఁడవై యిటుల బలుకు చున్నావు. లేక పోయినచో నిటులఁ బలుకవు.

అద్యవా మే వచ శ్శృత్వా రోచతే చే త్తథా కురు,
సిద్ధాశ్రమే కౌశిక స్తు బ్రహ్మేష్టిం చ కరిష్యతి.
రామ స్తత్క్రతురక్షాయై సమాగచ్ఛే ద్దశానన. 12

ఓ రావణా! ఇప్పుడైనను నేను చెప్పెడి మాట నీకు రుచించిన యెడల నివ్విధముగాఁ జేయుము. సిద్ధాశ్రమమునందు విశ్వామిత్రుఁడు బ్రహ్మేష్టియను క్రతువునుఁ జేయఁగలఁడు. రామచంద్రమూర్తి కూడ నా కౌశిక యాగ సంరక్షణార్థమై సిద్ధాశ్రమమునకు రాఁగలఁడు.

కౌశికేషి విఘాతాయ బలిష్ఠా న్రాక్షసా న్నృనః,
సంప్రేషయ తదా రామో హతవా న్రాక్షసాన్యది.
తదా రామం పరాత్మానం జానీహి తవ మారకమ్,
ఏవ ముక్తో దశాస్యోఽపి తథేత్యాహ మునిం ప్రతి. 13-14

విశ్వామిత్రుని యజ్ఞమునుఁ బాడుచేయుటకు బలవంతులగు రాక్షసులను బంపుము. నీచే బంపబడిన రాక్షసులను రాముఁడు సంహరించిన యెడల నప్పుడు నీవు రామునిఁ బరాత్పరునిగాను నీకు మారకునిఁగానుఁ దెలిసికొనుము అని నారదుఁడు రావణునితోఁ జెప్పఁగా రావణుఁడు, నేనట్లే పంపి రాముని బరిశీలించెదనని నారదునితోఁ జెప్పెను.

అథ దేవముని స్తూర్ణం ప్రాప్య సిద్ధాశ్రమం శుభమ్
కౌశికేన యథా న్యాయం పూజిత శ్చాబ్రవీ ద్వచః. 15

అనంతరము నారదుఁడు శీఘ్రముగా సిద్ధాశ్రమమునకు వచ్చి కౌశికునిచే బూజింపఁబడిన వాఁడై యా కౌశికునితో నిటుల బలికెను.

దేవతాకార్య సిద్ధ్యర్థం క్రతు మేకం సమాచర,
తద్విఘాతం తు కుర్యుశ్చే ద్రాక్షసా రావణేరితాః,
క్రతు పూర్త్యై భవాన్రామ మానయే ద్రాక్షసాంతకమ్. 16½

ఓ విశ్వామిత్రుఁడా! దేవకార్యార్థమై నీవొక క్రతువు నారంభింపుము. ఆ క్రతువునకు విఘాతము చేయుటకు రాక్షసులు వచ్చినచో వెంటనే యయోధ్యకు వెళ్లి రాక్షసాంతకుఁడైన రామచంద్రమూర్తిని నీక్రతుపూర్తికై తీసికొనిరమ్ము. (అని నారదుఁడు విశ్వామిత్రునిఁ బ్రేరేపించెను.)

కౌశికః :

జ్ఞానమార్గేస్థితం మాం త్వం కిమర్థం కామ్యకర్మణి,
ప్రోత్సాహయసి సర్వజ్ఞ నేదం తే వక్తు మక్షమమ్,
ఇత్యుక్తో నారదః ప్రాహ కౌశికం మునిసత్తమమ్. 17-18

(విశ్వామిత్రుఁడు నారదునితో నిటులఁ జెప్పెను) నారదా! జ్ఞాన మార్గములో కామ్యకర్మవిషయమై యేల ప్రోత్సహించెదవు? నీవు సర్వజ్ఞుఁడవై యుండియు నన్నిటుల కర్మమార్గమున ఁదిరిగి ప్రవేశ పెట్టఁదలఁచుట తగిన పని కాదు ఈ విధముగ విశ్వామిత్రుఁడు చెప్పిన వాక్యమును నారదుఁడు విని యా మహర్షితో దిరిగి యిట్లు చెప్పెను.

గోదేవద్విజకార్యేషు స్వార్థహీనోఽపి సజ్జనః,
యతేతేతి పురాణాని ప్రవదంతి మునే యతః.
తతస్తవ ఫలాభావేఽప్యవశ్యం కౌశికాద్య వై,
దేవకార్యార్థ సిద్ధ్యర్థం కర్మ కర్తుం యతస్వ సత్.
ఇత్యుక్త్వాఽంగీకృతిం తేన కారయిత్వా చ నారదః,
అవాప్య కౌశికానుజ్ఞాం మిథిలాం సముపాగతః. 19-20-21

ఓ కౌశికుఁడా! సత్పురుషుఁడైనవాఁడు తనకుఁ బ్రయోజనము లేక పోయినను గో బ్రాహ్మణ దేవతా కార్యముల విషయమై ప్రయత్నింప వలయునని పురాణములు ఘోషించుచున్నందున నీకు ఫలము లేకపోయినను నిపుడు దేవతా కార్యార్థమై కర్మను జేయుమని నారదుఁడు చెప్పి విశ్వామిత్రునిచే నంగీకరింపఁజేసి య మ్మహర్షి యనుజ్ఞ నొంది మిథిలాపట్టణమునకు నారుదుఁడు వెళ్లెను.

జనకేనార్చిత స్సమ్యగ్దేవర్షి స్తం నృపం ప్రతి,
దేవకార్య సమీకృత్య ప్రోవాచ వచనం మిథః. 22

జనక మహారాజు నొద్దకు నారదుఁడు వెళ్లి యారాజుచేఁ బూజింపఁబడిన వాఁడై దేవకార్యమును జక్కపరచుటకు జనకునితో రహస్యముగా నిటులఁజెప్పెను.

సీతాస్వయంవరం కర్తుం యత స్వాద్యైవ మైథిల,
శుభం భవతు తే రాజన్ కాలో ఽయం మంగళ ప్రదః. 23

ఓ జనక మహారాజా! సీతా స్వయంవరము నిమిత్తము నీ విపుడే ప్రయుత్నింపుము. ఓ రాజా! నీకు మేలు కలుగును. ఈ సమయము శుభప్రదమని చెప్పెను.

ధనురారోపణం ఎల్క మితః పూర్వం త్వయా కృతమ్,
ఇతి శ్రుతం మయా రాజన్ తన్నిర్వర్తయ సాంప్రతమ్. 24

ఓ జనక మహారాజా! నీవింతకుఁ బూర్వము ధనుస్సు నెవఁడెక్కు పెట్టునో వానికి సీత నిచ్చెదనని కన్యా శుల్కము నేర్పఱచితివని వింటిని దాని నిప్పుడు సమకూర్చుము.

ధనుర్యాగాఖ్యయా సర్వా న్రాజపుత్రా న్సమాహ్వాయ,
సంప్రేషయ శుభాం తూర్ణం కౌశికాయ చ పత్రికామ్. 25

ఓ రాజా! ధనుర్యాగమనెడి పేరుతో రాజపుత్రుల నందఱ నాహ్వానింపుము. విశ్వామిత్రునకు శుభపత్రికను బంపుము.

విశ్వామిత్ర ప్రసాదేన శుభం తవ భవే న్నృప,
ఇతఃపరం న వక్తవ్య మిత్యుక్త్వా ఽగా ద్దివం మునిః. 26

ఓ రాజా! విశ్వామిత్రుని యనుగ్రహముచే నీకుఁ దప్పక మేలు కలుగును. ఇంతకంటె నితర విషయము చెప్పఁదగినది కాదని చెప్పి నారద మహర్షి దేవలోకమున కేగెను.

జనకో ఽపి ముదావిష్టః ధనుర్యాగ ప్రయత్నవాన్,
ఉవాస మిథిలాయాంతు నారదేన ప్రచోదితః. 27

మిథిలా పట్టణమున పై విధముగ నారదునిచే బ్రోత్సహింపఁబడిన జనక మహారాజు సంతోషముతో ధనుర్యాగ సీతాస్వయంవరములను జరుపు ప్రయత్నములో నుండెను.

సిద్ధాశ్రమే కౌశికో ఽపి సమారభ్య క్రతుం పునః,
రక్షఃకల్పిత తద్విఘ్నః రామ మానీయ వై పునః,
క్రతుపూర్తిం విధాతుం తత్ప్రయత్నే సంస్థితో ఽవసత్. 28½

సిద్ధాశ్రమమునందు విశ్వామిత్రుఁడును నారదుఁడు చెప్పిన విధముగ నొక క్రతువును జేయ నారంభించి రావణునిచేఁబంప ఁబడిన సుబాహుమారీచులు మొదలగు రాక్షసులచే ఁగల్పించఁ బడిన క్రతువిఘ్నము కలవాఁడై యా రాక్షస సంహారార్థమై క్రతు పూర్తికై రామచంద్ర మూర్తిని దీసికొనివచ్చు ప్రయత్నములో నుండెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే
ద్వితీయభాగే తృతీయ సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున బాలకాండమున
ద్వితీయ భాగమున తృతీయ సర్గము సమాప్తము.

++++++

చతుర్థ సర్గః - నాల్గవ సర్గ

ఋషయః :

ఆస్నాతకం రామకథా కథితా న స్త్వయా పురా,
ఆనంతరీం కథాం బ్రూహి సూత న శ్శ్రోతు మిచ్ఛతామ్. 1

మహర్షులు సూతుని నివ్విధముగ బ్రశ్నించిరి.ఓ రోమహర్షణుడా! రామచంద్రమూర్తి విద్యపూర్తి చేసినంతదనుక పూర్వము రామ కథను జెప్పియుంటివి. పిమ్మటి కథావృత్తాంతమును వినవలయునని కోరికగా నున్నందున, అనంతర రామకథను జెప్పుమని యడిగిరి.

సూతః[1] :

విద్యాగృహాద్వినిష్క్రమ్య రామో రాజీవలోచనః,
దివసా న్యనయ ద్గేహే లీలాభి రకుతోభయః. 2

మహర్షులతో సూతుడప్పుడు చెప్ప నారంభించెను. (ఏమన) ఓ మహర్షులారా! శ్రీ రాముడు బ్రహ్మచర్యోచితమగు గురుకుల వాసము వలన సర్వ విద్యలను గ్రహించి బయలు వెడలి నిర్భయుడై యింటియందు విహరించుచు దినములను వెళ్ళ బుచ్చుచుండెను.

అథ గచ్ఛతి కాలే తు పాలయ త్యవనిం నృపే,
ప్రజాసు వీతశోకాసు స్థితాసు విగతజ్వరమ్.
తీర్థ పుణ్యాశ్రమ శ్రేణిం ద్రష్టు ముత్కంఠితం మనః,
రామస్యాభూద్భృశం కదాచి ద్గుణశాలినః. 3-4

ఇట్లు రాముడు కాలమును గడుపుచుండగా, తండ్రి రాజ్యమును పరిపాలించుచుండగా ప్రజలేవిధమగు తాపమును లేక సుఖముగ నుండగా నొకప్పుడు రాముని మనస్సు పుణ్యతీర్థములను పవిత్రాశ్రమములను జూచుటకు మిక్కిలి యుత్సహించెను.

రాఘవ శ్చింతయిత్వైవ మువాచ పితరం ప్రతి,
తీర్థాని దేవ సద్మాని వనా న్యాయత నాని చ,
ద్రష్టు ముత్కంఠితం తాత మమేదం నాథ మానసమ్. 5½

1.వా.సీ.రా.

రాముఁడీరీతిగా నాలోచించి తండ్రితో నీవిధముగ ఁ బలికెను.ప్రభువగు నా తండ్రీ! నామనస్సు పుణ్యతీర్థాది సేవనము చేయుటకు కుతూహలము కలదియై యున్నది. సెలవిమ్ము.

ఇతి సంప్రార్థితో రాజా వసిష్ఠేన సమం తదా,
విచార్యాముంచ దేవైనం రామం ప్రథమ మర్థినమ్. 6½

దశరథుఁడును, ఈ లాగున రామునిచేఁ బ్రార్థింపఁబడి గురువగు వసిష్ఠునితో నాలోచించి రాముని యా ప్రథమ ప్రార్థన నంగీకరించి తీర్థయాత్రలను సేవించుటకు నతని కనుజ్ఞ నిచ్చెను.

శుభే దివస నక్షత్రే భ్రాతృభిస్సహ రాఘవః,
వసిష్ఠ ప్రహితైర్విప్రై శ్శాస్త్రజ్ఞై శ్చ సమన్వితః,
నిరగాత్స్వాలగృహా త్మస్మాత్తీర్థ యాత్రార్థ ముద్యతః. 7-8

రాముఁడు యోగ్యమగు తిథి వార నక్షత్రములయందు సోదరుల తోడను వసిష్ఠునిచే పంపఁబడిన పండితులతోడను గూడుకొనిన వాఁడై తీర్థయాత్రోద్యుక్తుఁడై తన యింటి నుండి బయలు దేరెను.

అథాఽరభ్య స్వకాత్త స్మా త్క్రమాత్కోసల మండలాత్,
నదీతీరాణి పుణ్యాని వనా న్యాయతనాని చ.
మందాకినీ మిందునిభాం కాళిందీం చోత్పలామలామ్,
సరస్వతీం శతద్రూం చంద్రభాగా మిరావతీమ్.
వేణీం చ కృష్ణవేణీం చ నిర్వింధ్యాం సరయూం తథా,
చర్మణ్వతీం వితస్తాం చ విపాశాం బాహుదా మపి.
ప్రయాగం నైమిశం చైవ ధర్మారణ్యం గయాం తథా,
వారాణసీం శ్రీగిరిం చ కేదారం పుష్కరం తథా
అగ్నితీర్థం మహాతీర్థం మింద్రద్యుమ్న సరస్తథా.
దేవానాం బ్రాహ్మణానాంచ పావనా నాశ్రమా న్శుభాన్,
షాణ్మాసాభ్యంతరే స్నాన దానపూర్వం దదర్శ సః 9-13½

తరువాత శ్రీ రాముఁడు తన కోసల దేశమునుండి క్రమముగ పవిత్రములగు నదీతీరములను దీర్ఘములగు వనములను చంద్రునివలె తెల్లని

కాంతిగల గంగానదిని,నల్ల కలువల వంటి కాంతి గల యమునా నదిని, సరస్వతీ నదిని, శతద్రూనదిని, చంద్రభాగానదిని, ఐరావతి నదిని, కృష్ణవేణి నదిని, నిర్వింధ్యానదిని, చర్మణ్వతీ నదిని, సరయూ నదిని, వితస్త యను నదిని, విపాశయను నదిని, బాహుదా నదిని, ప్రయాగ క్షేత్రమును, నైమిశారణ్యమును, ధర్మారణ్యమును, గయను, కాశీక్షేత్రమును, శ్రీశైలమును, కేదారమును,పుష్కర క్షేత్రమును, అగ్ని తీర్థమును, మహాతీర్థమును, ఇంద్రద్యుమ్న తీర్థమును; పవిత్రములగు దేవబ్రాహ్మణాశ్రమములను, స్నాన దానాది పూర్వకముగా నారుమాసములలో సందర్శించెను.

అమర కిన్నర మానవమానిత
స్సమవలోక్య మహీ మఖిలా మిమామ్,
ఉపయయౌ స్వగృహం రఘునందనో
విహృత దిక్శివలోక మివేశ్వరః. 14½

త్రిలోక పూజితుఁడగు నా శ్రీరామచంద్రుఁడు సమస్త భూమండలమును జూచి యీశ్వరుఁడు దిగ్విహారమును జేసి కైలాసమును బ్రవేశించినట్లు స్వస్థానమగు నయోధ్యను బ్రవేశించెను.

రామః పుష్పాంజలి వ్రాతైర్వికీర్ణః పురవాసిభిః,
ప్రవివేశ గృహం శ్రీమాన్ జయంతో విష్టపం యథా. 15½

తీర్థయాత్రనుండి తిరిగి వచ్చిన శ్రీరాముఁడు పట్టణ జనులచే, నంజలులచే చల్లఁబడిన పుష్పములు కలవాఁడై యింద్రపుత్రుఁడగు జయంతుఁడు స్వర్గమును వలె తన గృహమును బ్రవేశించెను.

ప్రణనామాథ పితరం వసిష్ఠ మాతృబాంధవాన్,
బ్రాహ్మణా న్కులవృద్ధాంశ్చ రాఘవః ప్రథమాగతః. 16½

తరువాత దేశాంతరముల నుండి వచ్చిన శ్రీరాముఁడు తండ్రిని, గురువులను, తల్లులను, బంధువులను, బ్రాహ్మణులను, కుల వృద్ధులకు నమస్కరించెను.

బభూవాథ దినా న్యష్టౌ రామాగమన ఉత్సవః,
సుఖం మత్తజనోన్ముక్తకలకోలాహలాకులః. 17½

తరువాత రాముని రాకచేత సంతోషించిన జనులచేత చేయఁబడిన గంభీర కోలాహల ధ్వనులచే వ్యాప్తమగు నుత్సవము సుఖముగ నెనిమిది రోజులు జరిగెను.

ఉవాస సుసుఖం గేహే తతః ప్రభృతి రాఘవః,
వర్ణయ న్వివిధాకారా న్దేశాచారా నిత స్తతః. 18½

ఆ రాముఁడది మొదలచ్చుటచ్చుట చూడఁబడిన వివిధములగు దేశాచారములను వర్ణించుచు నింటియందు సుఖముగా నివసించెను.

ప్రాతరుత్థాయ రామోఽసౌ కృత్వా సంధ్యాం యథావిధి,
సభాయాం సంస్థితం పశ్యా న్నిరీక్ష్య పితరం గురుమ్,
గత్వా పిత్రా త్వనుజ్ఞాతో మహత్యా సేనయా వృతః,
వరాహ మహిషాకీర్ణం వన మాఖేట కేచ్ఛయా,
తత ఆగత్య సదనే కృత్వా స్నానాదికం క్రమమ్,
సమిత్ర బాంధవో భుక్త్వా నినాయ ససుహృ న్నిశామ్. 19-21½

ఈ రాముడడు ప్రతిదినము నుదయమందు లేచి శాస్త్రోక్తముగా సంధ్యావందనము నెఱవేర్చి, తరువాత సభయందున్నటువంటి గురువగు తండ్రిని చూచి తండ్రి యనుజ్ఞ నొంధి గొప్పది యగు సేనను వెంట బెట్టుకొని వేట యందలి కుతూహలముచే నడవిపంధులు నడవి దున్నలు మొదలగు మృగములతో నిండిన యరణ్యమునకు వెళ్లి, వేటాడిన తరువాత రాముడింటికి వచ్చి స్నానాది క్రమమును నెరవేర్చి, మిత్రులతోను బంధువులతోను భుజించి స్నేహితులతో గూడ రాత్రిని గడుపుచుండెను.

ఏవం ప్రాయ దినాచార స్సమువాస పితుర్గృహే. 23

తీర్థయాత్ర నుండి తిరిగి వచ్చి తరువాత రాముడీరీతిగ నప్పుడప్పుడు చేయబడుచున్న వేటగల దినకృత్యములను నెఱవేర్చు లక్ష్మణాదులతో తండ్రి గృహమునందు సుఖముగ నుండెను.

కృతాయాం తీర్థయాత్రాయాం రామోనిజగృహే స్థితః,
జగామానుదినం కార్శ్యం శరదీవామలం సరః. 23

తీర్థయాత్ర నెరవేరగా రాముఁడు తన గృహమందున్న వాఁడై శరత్కాలమునందు నిర్మలమగు సరస్సువలె కృశత్వమును బొందెను.

కుమారస్య విశాలాక్షం పాండుతాం ముఖ మాదదౌ,
కృశాంగ శ్చింతయా యుక్తః ఖేదీ పరమ దుర్మనాః.
నోవాచ కస్యచి త్కించిల్లిపి కర్మార్పితోపమః. 24½

విశాలమగు నేత్రములు గల రాముని యొక్క ముఖము వెల వెలఁబోయెను. కృశించిన శరీరము కలవాఁడై దుఃఖించుచు నత్యంత వికల మనస్సు కలవాఁడై చిత్తరువునందు వ్రాయబడిన వానివలె నెవ్వని తోడను నేమియు మాట్లాడకుండెను.

ఖేదా త్పరిజనేనాసౌ ప్రార్థ్యమానః పునఃపునః,
చకార నిత్యకృత్యాని పరిమ్లాన ముఖాంబుజః. 25½

ఈ ప్రకారముగ నా రాముఁడు వాడిన ముఖకమలము కలవాఁడై సేవకులచే మాటిమాటికిఁ బ్రార్థింపఁబడుచు నిత్యకృత్యముల నతికష్టముచే నెరవేర్చుచుండెను.

కా తే పుత్ర ఘనా చింతేత్యేవం రామం పునః పునః,
అపృచ్ఛ త్స్నిగ్ధయా వాచా నైవాకథయ దస్య సః. 26½

"కుమారా! నీకీ గొప్పదియగు విచారమెందుకు?" అని, తండ్రిచే మాటిమాటికీ మృదువగు మాటలచే నడుగఁబడినవాఁడైనప్పటికి ప్రయోజనము లేదను నిశ్చయముచే నా రాముఁడు చెప్పఁడాయెను.

న కించి త్తాత మే దుఃఖ మిత్యుక్త్వా పితు రంకగః,
రామో రాజీవపత్రాక్ష స్తూష్ణీ మేవ స్మ తిష్ఠతి. 27½

పద్మదళాక్షుఁడగు నారాముఁడు, తండ్రీ!నాకు కొంచెమైనను విచారము లేదని పలికి తండ్రి ఒడియందుగూర్చున్న వాఁడై యూరకుండెను.

తతో దశరథో రాజా రామః కిం ఖేదవానితి,
అపృచ్ఛ త్సర్వకార్యజ్ఞం వసిష్ఠం వదతాం వరమ్. 28½

తరువాత రాజగు దశరథుఁడు, రాముఁ డేకారణముచే దుఃఖము కలవాఁడని సమస్త కార్యముల నెఱింగి నట్టియు, వక్తలలో శ్రేష్ఠుఁడైనట్టియు వసిష్ఠమహాముని నడిగెను.

ఇత్యుక్త శ్చింతయిత్వా స వసిష్ఠమునినా నృపః,
అస్త్యత్ర కారణం శ్రీమన్నరాజన్దుఃఖ మస్తు తే. 29½

ఈలాగున నడుగ బడిన యావసిష్ఠ మహర్షి కొంత సేపాలోచించి "ఓ రాజా! ఈ విషయమునఁ గారణము కలదు. నీవు విచారింప వలదు"అని రాజును గూర్చి పలికెను.

కోపం విషాదకలనాం వితతం చ హర్షం
నాల్పేన కారణవశేన వహంతి సంతః,
సర్గేణ సంహృతి జవేన వినా జగత్యాం
భూతాని భూప! న మహాంతి వికారవంతి. 30½

ఓ దశరథ మహారాజా! పృథివ్యాది మహాభూతములు సృష్టి సంహార వేగములు లేక, లోకమునం దెట్లుగా వికారము నొందవో యట్లే సత్పురుషులును నల్పకారణములచే విస్తారముగా కోపమును, సంతోషమును పొందరు. గొప్ప కారణముచేతనే పొందగలరు.కనుక ఈ విషయమున గొప్ప కారణము కలదు.

శ్రుణు తత్కారణం రాజన్ తీర్థసేవావశాత్పునః,
విరక్త్యై లబ్ధయా రామో నివృత్తి పథమాశ్రితః,
యథా ప్రవృత్తి స్స్యాత్తస్య తథా యత్నిం కురు ద్రుతమ్. 31-32

ఓ రాజా! ఆ కారణమును వినుము. రాముఁడు తీర్థయాత్రలను సేవించుట వలన కలిగిన వైరాగ్యముచే నివృత్తి మార్గము నాశ్రయించెను. కావున నా రామునకు నెవ్విధముగ ప్రవృత్తిమార్గమునందభిరుచి కలుగునో యవ్విధముగ నీవు శీఘ్రముగా ప్రయత్నింపుము.

ఇత్యుక్తో మునినా రాజా లోకవృత్తే నిజం సుతమ్,
ప్రవర్తయితు కామేన సభాయాం మంత్రిభిస్సహ,
కరోత్యాలోచనం రామ వివాహ విషయే పునః. 33½

ఇవ్విధముగ వసిష్ఠమునిచే జెప్పఁబడిన దశరథుఁడు తన పుత్రుని లోక వ్యాపారమున ప్రవర్తింపఁ జేయుకోరికతో సభాస్థలిలో మంత్రులతోఁగూడ రాముని యొక్క వివాహ విషయము నాలోచించు చుండెను.

*ఏతస్మి న్నేవ కాలే తు విశ్వామిత్ర ఇతి శ్రుతః,
మహర్షిరభ్యగా ద్ద్రష్టుం త మయోధ్యాధిపం నృపమ్. 34½

* ఈ సమయమున విశ్వామిత్ర మహర్షి సాకేతాధిపతియగు దశరథుని జూచుటకు దశరథగృహమునకు వచ్చెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయభాగే
చతుర్థస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున బాలకాండమున
ద్వితీయ భాగమున చతుర్థసర్గము సమాప్తము.

++++++

---

*అత్ర సకల గుణాభిరామస్య రామస్య దారక్రియాం చింతయంతం దశరథం ప్రతి విశ్వామిత్రాగమనం చింతా సమయే మహతామాకస్మికప్రాప్తి శ్చింతితార్థ ప్రదేతి సూచయతి.మహర్షి రిత్యనేన స్వాగమనకార్యం స్వయం కర్తుం సమర్థోఽపి రామ వైభవం ప్రకటయితుం స్వసంకల్పిత కార్యస్య నిమిత్తమాత్రం సహాయార్థం దశరథం యాచితుం సమాగత ఇతి చ ధ్వన్యతే.

ఇచ్చట సకల గుణాభిరాముఁడగు రాముని వివాహ విషయముల నాలోచించుచున్న దశరథుని గూర్చి"విశ్వామిత్రుఁడు వచ్చుట యనునది యాలోచనా సమయమున పెద్దలాకస్మికముగా వచ్చుట యభీష్టసిద్ధిని గలుగఁజేయు"నని సూచించుచున్నది. మహర్షియని చెప్పుట చేత తాను వచ్చిన కార్యమును తాను స్వయముగాఁజేసికొనుటకు సమర్థుఁడయ్యును. రామవైభవమును ప్రకటింపఁజేయుటకు తనచే సంకల్పింపఁబడిన కార్యమునకు నిమిత్తమాత్రముగ సహాయార్థమై దశరథుని యాచించుటకు వచ్చెనని తోచుచున్నది.

పంచమసర్గః - అయిదవ సర్గ

*స రాజ్ఞో దర్శనాకాంక్షీ ద్వారాధ్యక్షా నువాచ హ,
శీఘ్ర మాఖ్యాత మాం ప్రాప్త కౌశికం గాధిన స్సుతమ్. 1

*రాజ దర్శనమునుఁ గోరుచున్నట్టి గాధిసుతుఁడగు విశ్వామిత్రుఁడు తనరాకను దశరథునకిఁదెలుపుఁడని ద్వారపాలకులతోఁజెప్పెను

తస్య తద్వచనం శ్రుత్వా ద్వార్స్థా రాజగృహం గతాః,
ప్రాప్తమావేదయామాసు ర్విశ్వామిత్రం నృపస్య తు. 2

ఆ విశ్వామిత్రుని వాక్యమును విని ద్వారపాలకులు రాజ గృహములోనికి వెళ్లి విశ్వామిత్రమహాముని వచ్చెనని మహారాజునకుఁ దెలియఁజేసిరి.

అథ రాజా దశరథ స్తేషాం వాక్యం నిశమ్య సః,
స సమంత్రీ స సామంతః ప్రోత్తస్థౌ హేమవిష్టరాత్. 3

దశరథ మహారాజు ద్వారపాలుర వాక్యమును విని వెంటనే మంత్రి సామంత పురోహితాదులతోఁగూడ బంగారు సింహాసనము నుండి లేచెను.

పదాతి రేవ సహసా రాజ్ఞాం బృందేన మాలితః,
వసిష్ఠ వామ దేవాభ్యాం సహ సామంత సంస్తుతః,
జగామ తత్ర యత్రాసౌ విశ్వామిత్రో మహామునిః. 4½

---

*ఏతావత్పర్యంతం భగవదవతారాదిక ముక్త్వా భగవదవతార ప్రయోజనం దుష్ట శిక్షణ శిష్ట పరిపాలన రూప మిదానీం కథ్యతే, యథా కృషికర్తు ర్ధాన్య ప్రాప్తిర్ముఖ్యఫలం కలమాభివృద్ధ్యై దుష్టదూర్వాద్యుద్ధరణ మవాంతర ఫలం భవేత్, తథైవ భగవతశ్శిష్టరక్షణం ప్రధాన ఫలం శిష్టరక్షణార్థం దుష్ట శిక్షణ మవాంతర ఫలం భవేత్. దుష్ట శిక్షణకథనార్థం విశ్వామిత్రాగమనం వర్ణయతి

ఇంతపర్యంతము భగవదవతారాదులను జెప్పి దుష్టశిక్షణ శిష్టపాలనాదిరూపమగు భగవదవతార ప్రయోజన మిప్పుడు చెప్పఁబడుచున్నది వ్యవసాయము చేయువానికి ధాన్యప్రాప్తి ముఖ్యఫలమైనట్లును, వరిపైరు పెరుగుటకు పైరులో చెడుగా మొలచిన తుంగ మొదలగు వానిని బెల్లగించుటయు వ్యవసాయమునకు అవాంతరఫల మైనట్లును, అటులనే భగవంతుని శిష్ట రక్షణము ప్రధాన ఫలమైన, శిష్ట రక్షణార్థమై దుష్టులను శిక్షించుట యవాంతర ఫలము నగును దుష్టశిక్షణమును జెప్పుటకు విశ్వామిత్రుని రాక వర్ణింపబడుచున్నది

దశరథమహారాజు రాజమండలముచేఁ బరివేష్టింపఁబడి సామంత రాజులచే స్తుతింపఁబడుచు పాదచారి యగుచునే విశ్వామిత్రుఁడుండిన ద్వారప్రదేశమునకు వెళ్ళెను.

దదర్శ మునిశార్దూలం ద్వారభూమా వవస్థితమ్,
కేనాపి కారణే నోర్వీతల మర్క ముపాగతమ్.
బ్రాహ్మేణ తేజసా క్రాంతం క్షాత్రేణ చ మహౌజసా,
జటావల్యావృతస్కంధం దధానం భాస్వరం వపుః.
ధారయంతం కరే కుండీం కరుణాయుక్త చేతసమ్,
యుక్త యజ్ఞోపవీతాంగం ధవళప్రోన్నతభ్రువమ్. 5-7½

ఏదియో యొక కారణముచేత భూమికి దిగివచ్చిన సూర్యుని వలె నున్నవాఁడును, బ్రాహ్మణ తేజస్సు చేతను, క్షాత్రమగు నోజస్సు చేతను వ్యాప్తమైన వాఁడును, ముసలితనము చేత నెఱిసిన జడలచే నావరింపఁబడిన భుజములు గలవాఁడును, తేజః ప్రకర్షముచే నొప్పుచున్న శరీరము కలవాఁడును, చేతి యందు కమండలమును ధరించిన వాఁడును, వయః ప్రకర్షకుఁదగిన యజ్ఞోపవీతము కలవాఁడు నై ద్వార ప్రదేశమునందున్న విశ్వామిత్రుని దశరథుఁడు చూచెను.

ముని మాలోక్య భూపాలః దూరాదేవ నతాకృతిః,
ప్రణనామ గళన్మౌళి మణి మానిత భూతలః. 8½

దశరథుఁడు విశ్వామిత్ర మహర్షినిఁజూచి దూరమునుండియే నమ్రత కలవాఁడునై తన శరీరము నందలి మణులు భూమికి దాఁకులాగున నమ్మునికి నమస్కరించెను.

ముని రప్యవనీనాథం భాస్వానివ శతక్రతుమ్,
తతోఽభినందయామాస మధురోదారయా గిరా. 9½

పిమ్మట విశ్వామిత్ర మహర్షియును దశరథమహారాజును మధుర వాక్కు చేత, సూర్యుఁడు దేవేంద్రుని వలెఁ గొనియాడెను.

*అథ సర్వే సభాస్థాన మాసాద్య సముపావిశన్,
ప్రహృష్ట వదనో రాజా స్వయ మర్ఘ్యం న్యవేదయత్. 10½

*అనంతరము వారందఱును సభాస్థానమునకు వచ్చి కూర్చుండిరి. దశరథుఁడు సంతోషముతోఁ గూడిన ముఖము కలవాఁడై తాను స్వయముగనే, విశ్వామిత్రమహర్షికి అర్ఘ్యపాద్యాదులను దీసికొని వచ్చి యిచ్చెను. (విశ్వామిత్రుని వలని భయముచే నితరులచే నిప్పింపక తానే యర్ఘ్యపాద్యముల నిచ్చెనని భావము)

తతో వసిష్ఠ ప్రముఖా స్సర్వ ఏవ ద్విజాతయః,
స్వాగతాది క్రమేణైనం పూజయామాసు రాదృతాః. 11½

అనంతరము వసిష్ఠుఁడు మొదలగు బ్రాహ్మణు లందరు స్వాగతము మొదలగు వానిచే విశ్వామిత్రుని నాదరించిరి.

స రాజ్ఞా పూజిత స్తేన ప్రహృష్టవదన స్తదా,
కుశలం చావ్యయం చైవ పర్యపృచ్ఛన్నరాధిపమ్. 12½

విశ్వామిత్ర మహర్షి దశరథునిచేఁ బూజింపఁబడి సంతోషమొంది దశరథ మహారాజును గుశల ప్రశ్నల నడిగెను.

రాజా దశరథః ప్రాహ విశ్వామిత్ర మిదం వచః. 13

అప్పుడు దశరథ మహారాజు విశ్వామిత్ర మహర్షితో నివ్విధముగ బలికెను.

పూర్వజన్మ సుకృతా న్మయా కృతా
త్త్వం మదీయ భవనం సమాగతః,
మద్గృహం తవ పదాబ్జసంగతో
పావనం కిల బభూవ కౌశిక. 14

ఓ విశ్వామిత్ర మహర్షీ! నేను పూర్వజన్మమునఁ జేసిన పుణ్యము వలన నీవు నా గృహమునకు విచ్చేసితివి. నీ పాదారవింద సంపర్కముచే నా గృహము పవిత్ర మయ్యెను.

---

*విశ్వామిత్రాగమనమనంతరం దశరథకృతపూజా విధానేనాన్యేషా మపి మహదాగమనే త్వేవం కర్తవ్యతా సూచితా.

విశ్వామిత్ర మహర్షి వచ్చిన యనంతరము దశరథుఁడు అర్ఘ్యపాద్యాదివిధులచే నమ్మునిని బూజించుట వలన నితరులను పెద్దలు వచ్చినపుడు ఇవ్విధముగ జేయవలయుననెడి ధర్మము సూచిత మగుచున్నది.

అశంకితోపనీతేన భాస్వతా దర్శనేన తే,
సాధో స్వనుగృహీతాస్స్మో రవిణేవాంబుజాకరాః. 15

ఓ విశ్వామిత్ర మహర్షి! నీ యాకస్మిక దర్శనముచే మేము సూర్యునిచే పద్మాకరములవలె ననుగ్రహింపఁబడితిమి.

యదనాది యదక్షుణ్ణం యదపాయవివర్జితమ్,
తదానందసుఖం ప్రాప్తం మయా త్వద్దర్శనాన్మునే. 16

ఓ మహామునీ! ఉత్పత్తి, వృద్ధి, పరిణామము, అపక్షయము, వినాశములు లేని పరమపురుషార్థ సుఖము నీ దర్శనము వలన నాకు గలిగినది.

అద్య వర్తామహే నూనం ధన్యానాం ధురిధర్మతః,
భవదాగమనస్యేమే యద్వయం లక్ష్యమాగతాః. 17

ఓ మహామునీ!మేము నీరాకకుఁ బాత్రుల మగుట వలన నిప్పుడు నీ రాకచే గలిగిన పుణ్యమువలన కృతకృత్యులలో నగ్రేసరులమై యుండగలము.

యథేష్టం దార సంపర్కా త్పుత్రజన్మాஉప్రజావతః,
యథాஉంధ స్యేక్షణప్రాప్తి ర్భవదాగమనం తథా. 18

ఓ విశ్వామిత్రుఁడా! సంతానము లేనివారికి తన ప్రియ భార్యయందు బుత్రోత్పత్తి వలె గ్రుడ్డివానికి దృష్టిలాభమువలె నీరాకయు నాకునట్లు ప్రియమైనది

సాక్షా దివ బ్రహ్మణో మే తవాభ్యాగమనం మతమ్,
పూతోஉస్మ్యనుగృహీతోஉస్మి తవాஉభ్యాగమనాన్మునే. 19

ఓ విశ్వామిత్ర మహామునీ! నీరాక సాక్షాత్తు బ్రహ్మరాక వంటిదని నాయభిప్రాయము. నీరాక వలన ధర్మము చేతఁ బవిత్రుఁడును, కీర్త్యభివృద్ధుల చేత ననుగ్రహింపఁబడిన వాఁడను అయితిని.

మహాంతో న సమాయాంతి తూష్ణీ మధమసద్మనామ్,
తూష్ణీం మహాత్మా త్వల్పస్య గృహంగత ఇతీతి యత్,
మంగళానాం కారణం తత్సంపదామపి కారణమ్. 20½

మీ వంటి మహాత్ములు మా వంటి యధముల యిండ్లకడకు నూరక రానేరారు. (కారణము లేకయే) ఊరక, మహాత్ముఁడవు నావంటి యల్పుని

గృహమునకు వచ్చుట యనునది సమస్త మంగళమునకును సర్వసంపదలకును గారణమని తలచెదనని భావము.

*కచ్చి దాశ్రమ నిష్ఠానాం శౌవాపద పరాభవః,
ప్రత్యూహో ఽపి క్రతూనాం చ న కచ్చి న్మునిపుంగవ.
కచ్చి దంతర్వసతి తే యాగం కర్తుం మనోరథః,
అథవా తపసో మన్యే వివర్తం మే త్వదాగతిమ్. 21-22½

*ఓ విశ్వామిత్ర మహామునీ! మీ యాశ్రమవాసు లందఱకు ఘాతుక మృగరాజుల వలన భయము లేకుండ నున్నదా? (అందువలన నీ విచ్చటికి వచ్చియుండలేదు కదాయని భావము) క్రతువులకు విఘ్నములు లేకుండనుండెనా?లేక నీవు విశేష దక్షిణలతో యజ్ఞమును జేయఁదలఁచి యందునిమిత్తమై వచ్చియుండలేదు కదా? ఓ విశ్వామిత్రా! నా పుణ్యమే నీరాక గాఁ బరిణమించెనని తలఁచెదను.

మహామహిమయుక్తస్య తే శక్య మపరై ర్మునే,
కరణీయం న చాప్యస్తి చింతితే సతి కౌశిక. 23½

ఓ విశ్వామిత్రా! మహామహిమ గల నీకు శక్యము కానిదియును, నితరులచేఁ జేయఁదగినదియు నగు కార్యము విచారింపగా నేమియుఁ గన్పడదు.

మునేఽఘటిత కార్యాణాం ఘటనాసు విశారదః,
అవాప్త సర్వకామోఽసి న తే కృత్యం మయా మునే. 24½

మఱియు నోమహాత్మా! నీవు అఘటిత ఘటనా విశారదుఁడవును, అవాప్తసర్వ కాముఁడవును కాన నావలనఁ గాదగిన కార్యము నీకు లేదని తలఁచెదను.

---

*అత్ర తపోమహిమ్నా ఋష్యాశ్రమస్థిత శ్వాపదాదీనాం విరోధాభావాత్తత్కృత పీడాయా అభావాత్ ప్రథమ ప్రశ్నానుపపత్తి మాశంక్య ద్వితీయ ప్రశ్నః తత్రాపి దేవతా ధిష్ఠితే కర్మణి విఘ్న సంభావనాయా అభావాత్తదనుపపత్తి మాశంక్య తృతీయ ప్రశ్నః తత్రా పి నిరీహాణం తపస్వినా మిహాభావా చ్చతుర్థ ప్రశ్నః

తపోమహిమచే ఋష్యాశ్రమమునందున్న ఘాతుకమృగములకు విరోధము లేకపోవుట వలన నామృగములవలన పీడయే లేనందున మొదటి ప్రశ్నము యుక్తముగా లేదని తలఁచి రెండవ ప్రశ్ననుఁ జేసెను. అచ్చట, దేవతలచే నధిష్ఠింపఁబడిన యాగాది కర్మలందు విఘ్నముల నూహించుటయే కాదని మూఁడవ ప్రశ్నను జేసెను. అచ్చటను నిష్కాములగు మహర్షులకుఁ గోరికలుండవని నాల్గవ ప్రశ్నమును జేసెనని యెఱుంగనగును

కార్యార్థ మాగతస్త్వం మే సమీపమితి యన్మునే,
శుభాయ మే భవేన్నూనం జనిర్మే సఫలాఽప్యభూత్. 25½

ఓ మహర్షి! నీవు కార్యార్థము నా సమీపమునకు వచ్చుట యనునది నిశ్చయముగ నాకు శుభముల నొనగూర్చుట కేయని తలఁచెదను. నా జన్మము నీరాక వలన సఫలమయ్యెను.

త్వయా యచ్చింతితం స్వాంతే మనుధాః కృతమేవ తత్,
మచ్ఛ్రేయసే మయా కార్యం చింతితా భవతా మునే,
కృతం చేత్కుశలం నాస్తి తేఽకృతౌ నాస్తి తే క్షతిః. 26-27

ఓ మహర్షీ! నీవు దేనిని మనస్సు నందుఁదలఁచి యిచ్చటకు వచ్చితివో దానిని నేను జేసివేసినట్లు గానే తలఁచుము. నీవు చింతించిన కార్యమును నా శ్రేయస్సు కొరకు నేను చేసికొనవలసినదే కాని నేను చేసినందువలన నీకు క్షేమము కాని, చేయనిచో నష్టము కాని లేదు.

* అసి చ త్వం మహాభాగ పూజనీయో విశేషతః,
పాత్ర భూతోఽసి మే బ్రహ్మన్కార్యముక్త్వా ప్రసీద మామ్. 28

*ఇదియునుంగాక నీవు విశేషముగాఁ బూజింపఁదగిన వాఁడవును నాకుఁ బాత్రభూతుఁడవును అయితివి. నీవు వచ్చిన కార్యమును జెప్పి నన్ను గ్రహించుము.

కార్యం మదీయం కుర్యా ద్వా న వాఽయమితి వా మునే,
కథయేయం న వా చేతి ద్వాపరం త్యజ కౌశిక. 29

---

*పూజనీయో విశేషత ఇతి తస్యాఽయ మాశ్రయః హే కౌశిక త్వం సామాన్య మహర్షి రివ న. జన్మనా బ్రాహ్మణః జన్మ ప్రభృతి వనే స్థిత్వా బాల్య ప్రభృతి తపోవ్రతాద్యనుష్ఠానేన బ్రహ్మర్షి ర్భభూవేతియ త్తద్విశేష విషయం న త్వంతు పురా క్షత్రియో భూత్వా క్షాత్రే వసన్ సుకుమారోఽపి సత్వరం రాజ్యభోగా న్హిత్వా మహత్తపః కృత్వా బ్రాహ్మణ్యం సంపాద్య బ్రహ్మర్షి రభూః ఏవం క్షర్తా లోకేఽపరో నాస్తి తస్మాద్విశేషతః పూజ్యో భవానితి.

నీవు విశేషముగఁ బూజింప దగినవాడవని చెప్పిన దశరథుని యభిప్రాయము వర్ణింప బడుచున్నది. ఓ విశ్వామిత్రా నీవు సామాన్య మహర్షివంటివా డవు కావు. జన్మచేత బ్రాహ్మణుడు జన్మ మొదలుకొని వనమునందుండి బాల్యము మొదలుకొని తపోవ్రతాద్యనుష్ఠానములచే బ్రహ్మర్షియైనచో నది విశేషవిషయము కాదు ఓ కౌశికా! నీ వైతే పూర్వము క్షత్రియుడవై క్షాత్రమునం దుండిన వాడవయ్యు సుకుమారుడ వయ్యును శీఘ్రముగ రాజ్యభోగములను విడిచి గొప్ప తపమును జేసి బ్రాహ్మణ్యమును సంపాదించి బ్రహ్మర్షివైతివి. ఇవ్విధముగ నాచరించినవాడు నీకంటె నితరుడెవ్వడును లేడు. ఆకారణమువలన నీవు విశేషముగ బూజనీయుడవని భావము.

ఓ విశ్వామిత్రా! నేను నీ కార్యమును జేయుదునో చేయనో కాని నేను ఎప్పుడునా చెప్పకుండ నుందునా యని కాని సందేహింపవలదు

దైవం మమ భవా న్నూనం దైవోక్తం న కరోతి యః,
మనుజో వా మునే సోఽపి పశురేవ న సంశయః. 30

నీవు నాకు దైవమవు దైవము చెప్పిన దానిని నెవఁడు చేయఁడో వాఁడు మనుష్యుఁడు కాఁడు. పశువని చెప్పుటకు సందియము లేదు.

నూనం కరోమి తే కార్య మకుర్వ న్నవదీరితమ్,
మచ్ఛ్రేయసేఽహమేవాద్య భవేయం విఘ్నకృన్మునే. 31

ఓ మహాత్మా! నీ కార్యమును నిశ్చయముగా జేసెదను. నీవు చెప్పిన దానిని నేను చేయనిచో నా శ్రేయస్సునకు నేనే విఘ్నమునుఁ జేసికొనిన వాఁడ నగుదును.

అనుగృహీతు మామిచ్ఛే ర్యద్యభీష్టం వద ధ్రువమ్,
ఏవం ప్రార్థయితారం తం నృపం ప్రాహ మహామునిః. 32

ఓ మహాత్మా! నన్ను నీ వనుగ్రహింపఁదలఁచితివేని యభీష్టమును నిశ్చయముగ జెప్పుము. ఇవ్విధముగ దనను బ్రార్థించుచున్న దశరథుని గూర్చి విశ్వామిత్రుఁ డివ్విధముగఁ బలికెను.

ప్రథితం ఖలు రాజేంద్ర దానే సత్యే రఘోః కులమ్,
ప్రవర్తయసి తద్వంశజాత స్త్వం కథమన్యథా. 33
త్వద్వంశో వా రఘో ర్వంశః గురుర్వా బ్రహ్మణస్సుతః,
గుణా వా తే మహారాజ వక్తుం శక్యా పరై ర్నహి. 34

రాజోత్తమా! రఘువంశము దానమునందును, సత్యమునందును ప్రసిద్ధిని వహించినది. ఆ వంశమునందుఁ బుట్టిన నీవును వేఱు విధముగ నెటుల బ్రవర్తించెదవు? (ప్రవర్తించవని భావము) నీ వంశమా రఘువంశము. నీ గురువా బ్రహ్మపుత్రుఁడగు వసిష్ఠుఁడు. నీ గుణములా పరులచే నిట్టివని గణన చేయుటకు శక్యము కానివి. (కాన నిట్టి నీవు వేఱు విధముగ నెట్లు ప్రవర్తించెదవని భావము.)

త్వయా య ద్వ్యాచ్యతే నూనం త ద్దదామీతి తద్వచః
సదృశం రాజశార్దూల రఘువంశోద్భవస్య తే. 35

రాజోత్తమా! నీవు దేనిని యాచించెదవో దానిని నిశ్చయముగ నిచ్చెదనని నీవు చెప్పిన వాక్యము రఘువంశమునందుఁ బుట్టిన నీకు తగినదే యున్నది.

మృషావాదీ నృపః కశ్చి ద్రఘువంశోద్భవేషు న,
ఇతి కీర్తిం స్థిరాం భూప కురు సత్యపరో భవ. 36

ఓ రాజా!రఘువంశమునందు జన్మించిన వారలలో నొకఁడైన నబద్ధ మాడు వాఁడు లేఁడనియెడి కీర్తిని భూమియందు స్థిరముగా నుండునట్లు చేయుము. సత్యపరుఁడవు కమ్ము.

శృణు రాజ న్దశరథ యదర్థ మహ మాగతః,
అహం ధర్మం సమాతిష్ఠే సిద్ధ్యర్థం పురుషర్షభ. 37

ఓ దశరథా! నేనెందుల కిచ్చుటకి వచ్చితినో చెప్పెదను వినుము, నేనొక యాగమును ఫలసిద్ధికొరకుఁ బ్రారంభించితిని.

యదాయదా తు యజ్ఞేన యజ్ఞేఽహం విబుధప్రజాన్,
తదాతదా తు మే యజ్ఞం వినిఘ్నంతి నిశాచరాః. 38
అవధూతే తథాభూతే తస్మిన్యాగకదంబకే,
కృతశ్రమో నిరుత్సాహ స్తస్మాద్దేశా దుపాగతః. 39

నేను యజ్ఞముచే దేవతలను బూజించుటకు నుపక్రమించిన తోడనే రాక్షసులు వచ్చి యా యజ్ఞమును బాడు చేయుచున్నారు. ఈ ప్రకారము నా యజ్ఞములు రాక్షసులచేఁ బాడు జేయఁబడఁగా, నేను పడిన శ్రమ అంతయు నిష్ఫలిత మగుటచేత నిరుత్సాహినై యచ్చటనుండి వచ్చితిని.

*న చ క్రోధో మయా కార్యో యాగ దీక్షావిధౌ నృప,
ఈదృశీ యాగదీక్షా సా మమ తస్మి న్మహాక్రతౌ,
త్వత్ప్రసాదా దవిఘ్నేన ప్రాపయేయం మహాఫలమ్. 40

*అనేన నియమనిష్ఠేన స్వకర్మ విరోధ పరిహారార్థ మపి కోపో న కర్తవ్య ఇతి సూచితమ్.

*నేను రాక్షసుల విషయమై కోపము యాగకాలమునందు చేయ గూడదు. ఈ యాగ దీక్ష యట్టిది. (అనగా యజ్ఞము శాంత చిత్తముతోఁ జేయఁదగినదని భావము) నీయనుగ్రహమువలన నవిఘ్నముగ క్రతుపూర్తి రూపమగు మహాఫలమును బొందఁగలను.

తవాస్తి తనయశ్శ్రీమాన్ దృప్త శార్దూల విక్రమః,
మహేంద్రసదృశో వీర్యే రామో రక్షో విదారణః,
తం పుత్రం రాజశార్దూలం జ్యేష్ఠం మే దాతు మర్హసి. 41-42

ఓ రాజా! గర్వించిన పులియొక్క పరాక్రమమువంటి పరాక్రమము గలవాఁడును, దేవేంద్రునితో సమానమగు వీర్యము కలవాఁడును, రాక్షసులను సంహరింప దగినవాఁడు నగు రాముఁడను కుమారుఁడు నీకుఁ గలఁడు. ఆపెద్దవాఁడగు నీకుమారుని యాగ రక్షణ నిమిత్తము నా కిచ్చుటకుఁ దగుదువు.

శ్రేయశ్చాస్య కరిష్యామి బహురూప మనంతకమ్,
త్రయాణా మపి లోకానాం యేన పూజ్యో భవిష్యతి. 43

ఈ రాముఁడు త్రిలోక పూజ్యుఁడగుటకు సాధన మైనట్టియు,మితి లేనట్టియు ననేక విధములగు నస్త్ర విద్యాప్రదాన రూపమగు శ్రేయస్సులను గలుగ జేయఁగలను.

న చ తే రామ మాసాద్య స్థాతుం శక్యా నిశాచరాః,
క్రుద్ధం కేసరిణం దృష్ట్వా మృగా ఇవ వనస్థితా. 44

ఆ రాక్షసులు రాముని యెదుట నుండుటకు కోపించిన సింహము ముందట మృగముల వలె సమర్థులు కారు.

తేషాం న చాన్యః కాకుత్స్థాద్యోద్ధుముత్సహతే పుమాన్,
ఋతే కేసరిణః క్రుద్ధాన్మత్తానాం కరిణామివ. 45

---

*ఈ వాక్యము చేత మనము తెలుసుకొనవలసిన నీతి యేమనగా, నియమనిష్ఠుడుగా నున్నవాడు తాను చేయనున్న కర్మకు విఘ్నములనుఁ బరిహరించుటకైనను కోపమును జేయకూడదనియెడి ధర్మము సూచితము.

'మదించిన ఏనుఁగులతో యుద్ధము చేయుట కొఱకు కోపించిన సింహము కంటె నితర జంతువులు త్వరపడనట్లు, నా రాక్షసులతో యుద్ధము చేయుటకు రాముని కంటె నితరుఁడెవ్వఁడు నుత్సాహము నొందఁడు.

న చ పుత్రకృతం స్నేహం కర్తు మర్హసి పార్థివ,
న త దస్తి జగత్యస్మిన్యన్న దేయం మహాత్మనామ్. 46

ఓ రాజా! "ఇతఁడు నా పుత్రుఁడని"ప్రకృతి సిద్ధమగు ననురాగమును నితనియందు జూపు నీకుఁ దగదు. మహనీయులకు లోకమునం దీయదగినది కొంచెమైనను లేదు గదా! శిబి, దధీచి మొదలగు వారలు తమ దేహమును గూడ నిచ్చిరి.

అహం నూనం విజానామి హతాం స్తా న్విద్ధి రాక్షసాన్,
న హ్యస్మదాదయః ప్రజ్ఞా స్సందిగ్ధే సంప్రవృత్తయః. 47

నేను తపశ్శక్తి చేత నిశ్చయముగ నెఱుంగుదును. నీవును నామాటచే రాక్షసులు చచ్చినవారని తెలిసికొనుము. మా వంటి పండితులు సంశయాస్పదమగు విషయమునందు దృఢప్రవృత్తి కలవారలు కారు. కనుక నీ వపాయము కలుగునని సందేహింప వలదు. తప్పక జయము కలుగును.

*అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమమ్,
వసిష్ఠోఽపి మహాతేజా యే చాన్యే తపసిస్థితాః. 48

నేను రాముని మహాత్ముని గాను,సత్య పరాక్రమవంతుని గాను నెఱుఁగుదును. తేజశ్శాలియగు వసిష్ఠుఁడు నెఱుఁగును, తపోనిష్ఠులగు నితరులును నెఱుఁగుదురు.

వా||రా|| *అయం బాలఇతి పుత్రే మోహం త్యజ. త్వదాత్మజ స్యాగ్రే రాక్షసా న జీవేయు రితి శపథేన బ్రవీమీత్యహం వేద్మీ త్యాదినా కథయతి. "అహం" జ్ఞాన వృద్ధా మయారాజన్ బహవః పర్యుపాసితా ఇతి బహు గురూపాసనాలబ్ధజ్ఞానః యోగ బల సమాసాదిత పరాపరతత్త్వ సాక్షాత్కార శ్చ భవాంస్తు తద్రహితః అహం కుశ దర్భపాణి ర్భవా నాయుధపాణిః యద్వా, జటావల్కలధార్యహం కిరీట భారాక్రాంతో భవాన్, సాత్త్విక ప్రకృతి రహం రాజసో భవాన్, యోగక్రమ జ్ఞానవా నహం భోగక్రమజ్ఞానవాన్భవాన్, మోక్షకామేష్టిం కృతవా నహం పుత్రకామేష్టిం కృతవా న్భవాన్ ధర్మమోక్షఫలోఽహం, అర్థకామ పరో భవాన్, నను, విధిశివసనకా ద్యైర్జ్ఞాతు మత్యంతదూర మితి పరిచ్ఛేదానర్హస్య కథంజ్ఞాన మిత్యాకాంక్షయా మాహ (మహాత్మానం న

తస్య ప్రాకృతా మూర్తి రితి స్మరణా దప్రాకృత దివ్య మంగళవిగ్రహ వంతం వా యద్వా. (మహాత్మానాం) ఆత్మా జీవే ధృతౌ దేహ స్వభావే పరమాత్మ నీతికోశ స్మరణాత్. అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమేతి మహాస్వభావం వా. యద్వా. (మహాత్మానం) తాటకేయాది వధవిస్పష్ట మహాధైర్యవంతంవా. యద్వా (మహాత్మానాం) పరమాత్మానం వా. ఏతాదృశ మహం వేద్మి. త్వం న వేత్సీతి భావః యథా మృది స్థితస్య రత్నస్య మూల్యం మృదా న జ్ఞాయతే తథా త్వద్గృహస్థితత్వమాత్రేణ త్వత్సుతస్య మాహాత్మ్యం త్వయా న జ్ఞాయతే ఇతి పర్యవసితం అహం, ముప్రత్యాహారేణ ద్వితీయాంతం భవతి తదా శబ్ద బ్రహ్మాత్మకం వేద్మీత్యర్థశ్చ సంభవతి.

(రామం) లోక రామం, న కేవలం తవ సంతోషకరణాయైవ జాతః పరంతు లోకా న్సర్వానపి సంతోషయితుం జాత ఇతి భావః యద్వా. నామైక దేశే నామగ్రహణమితి న్యాయేన రాక్షసవినాశకర మితివా. రాక్షసా యేన మరణం యాన్తి స రామ ఇత్యుక్తేః. (సత్య పరాక్రమం) సదైక రూప పరాక్రమం. అప్రతిమ పరాక్రమం వా. నా విజిత్య నివర్తత ఇతి వక్ష్యతి. యద్వా (సత్య పరాక్రమం) సత్యేన పరానాక్రమతీతి వా. "గచ్ఛామ్యనుజానామి రణార్థితస్త్వం ప్రవిశ్య రాత్రించరరాజ లంకాం. ఆశ్వాస్య నిర్యాహి. రథీచ ధన్వీ తదా బలం ద్రక్ష్యసి మే రథస్థః" ఇతి బహువారం ప్రకృతి సంబంధకృత ప్రాతికూల్య నివారణే యత్నం కృత్వా తథాప్య ననుకూలత్వేతాన్ హంతీత్యుక్తేః యద్వా (సత్య పరాక్రమం) అకపటాపరాక్రమం వా, తేన వామనాది వ్యావృత్తిః నచాహంకార్య వశేన వదామీత్యాహ వసిష్ఠోఽపీతి (వసిష్ఠోఽపి) బ్రహ్మణఃపుత్రః యోగమహిమ్నా జ్ఞానసంపాదకః ప్రసిద్ధప్రభావః సత్యం వద ధర్మంచరేతి తవోపదేశక స్త్రైవ న, కింతు స్వయ మనుష్ఠాతా, తవాత్యంతాప్తః, కులాచార్యః అపిశబ్దేన విరోధః అస్మద్విరోధ్యపి, యద్వశేనాఽహం బ్రహ్మర్షి రభవంతా దృశమహిమేతి వా, తం పృష్ట్వా తదనుమత్యా త్వ్రేషయేతి భావః

యద్బ్రాహ్మణ శ్చబ్రాహ్మణశ్చ ప్రశ్నమేయాతాం బ్రాహ్మణాయాఽధిబ్రూయా దితిన్యాయేన తవ మమ చ వివాదేతవ పక్షపాతీ స్యాదితి చేత్తత్రాఽహ, యేచేతి - రాజద్వార సంబంధరహితాః అతో న పక్షపాతిన ఇతి.యద్వా తస్యధీరాః పరిజానంతి యోని మితి అవతారం రహస్యవేదినః (యేచేమే) పులస్త్యోఽగస్త్య ఇతి ప్రసిద్ధాచార్య పదనిర్వాహకాః యద్వా (యేచేమే) గర్భస్థ ఋషి ర్వామదేవః సప్తకల్పస్థితో ముని రిత్యాదినా ఏకైకస్మా.దుత్తరోత్తరం బ్రహ్మవిదామగ్రేసరాః వామదేవమార్కండేయాదయః తవ ప్రియహితప్రవణా స్సంతో గృహే వర్తమా నాః మహా తేజిష్ఠా, కింప్వైతే తిష్ఠంతు తవనగరే కేవలోపాసనపరాః ఋషయస్తేఽపి జానంతి త్వాహ తప స్థితా ఇతి లౌకిక వ్యాపారానంతరితతయా సర్వదా తపస్స్యేవ స్థితా ఇత్యర్థః.

యద్వా. (ఇమే) శిరసి పలితజటావంతః, చుబుకే దీర్ఘ పలిత శ్మశ్రులోమానః జీర్ణత్వచః మంత్రగణనాంగులయః భగవద్ధ్యానవంతః ఆనంద బాష్పనేత్రాః పులకిత గాత్రాః యద్వా.(ఇమే) బాల్యేఽపి తాదృశమహాత్మాన ఇతి ద్రష్టవ్యాః సన్నిహితేదేశే సంత్యేతే, తపసిస్థితా ఇత్యనేన

సర్వకాలం తపః పరాః. అథవా, ధ్యానపరాః అధవా, తప, సంతాపే ఇతి, కాయక్లేశసహాః యద్వా.తపఆలోచన ఇతి జ్ఞాన యోగ నిష్ఠాః, యద్వా తప ఐశ్వర్య ఇతిముక్త్యైశ్వర్య హేతు భూతభక్తి యోగనిష్ఠాః యద్వా. తపసిస్థితాః స్వాధ్యాయనిష్ఠాః తేఽపి యోగచక్షుషా విదంతీతిభావః త్వయా న దృష్టం యోగచక్షుషా మయాదృష్ట మితిభావః తాన్యైకైకశః రహసి పృష్ట్వా తైరనుమతంచేత్ రామం దేహీతి భావః.

*ఇతఁడు బాలుడని పుత్రునియందలి మోహమును విడువుము. నీపుత్రునిముందట రాక్షసులు నిలువలేరని శపథము చేసి చెప్పెదనని విశ్వామిత్రుఁడు నేనెఱుగుదని అర్థమిచ్చు అహం వేద్మి యని చెప్పుచున్నాఁడు. అహం నేను నేననఁగా 'ఓ రాజా! జ్ఞాన వృద్ధులగు ననేకులగు గురువులను సేవించుట వలన పొందఁబడిన జ్ఞానము కలవాఁడనగు నేను లేక యోగబలముచే బొందఁబడిన పరతత్త్వ సాక్షాత్కారము గలవాఁడనగు నేను (వేద్మి) ఎఱుగుదును. నీ వైతే యట్టి గురూపాసనా యోగబలములు లేనివాడవుగాన నెరుగవని భావము.(అహమ్) కుశదర్భలు హస్తమందు గలవాఁడను నేను. ఆయుధపాణివి నీవు లేక (అహం) జటావల్కల ధారిని నేను. కిరీట భారాక్రాంతుడవు నీవు. లేక అహం సాత్త్విక ప్రవృత్తి గలవాఁడను నేను. రాజసుతుఁడవు నీవు. లేక మహర్షులు భగవంతునికి గర్భము వంటివారను న్యాయముచే రామునికి గర్భమగుటను బొందినవాఁడనునేను. ఈ రాముఁడు నాగర్భమను నభిమానము కలవాఁడు. నీవు. లేక (నేను) అనఁగా నీచాసనమందున్నవాఁడను. నేను సింహాసనమునందున్నవాడవు నీవు. లేక నేననగా యోగక్రమమును నెరిగినవాడనునేను. భోగక్రమము నెరిగినవాడవునీవు లేక (నేను) మోక్ష కామేష్టిని చేసినవాడను నేను. పుత్రకామేష్టిని చేసినవాడవు నీవు. లేక (నేను) ధర్మ మోక్షములయందాసక్తి కలవావు నీవు. అర్థకామములయందాసక్తి కలవాడవు నీవు. లేక (నేను) ధర్మమోక్షపరుడను నేను. అర్థకామపరుడవు నీవు. (కాన నేనెరుగుదును గాని నీ వెరుగవని భావము)

ఓయి! బ్రహ్మాదులకు గూడ ధ్యానించుటకు మిక్కిలి దూరమందున్న వాఁడు దేవుఁడని చెప్పుచున్నందున నట్టి యపరిచ్ఛిన్నుఁడగు వాని నెట్లు తెలిసుకొనుట యను నాశంక రాగా, మహాత్మునిగా నెఱుగుదునని చెప్పుచున్నాఁడు. (మహాత్మానం) మహాత్మునిగా అనగా నపరిచ్ఛిన్న మహిమకల వానినిగా నేనెఱుఁగుదును. లేక (మహాత్మునిగా) భగవంతుని శరీరము ప్రకృతి సంబంధము కాద నెడి స్మృతి వలన నప్రాకృతదివ్యమంగళ విగ్రహము కలవానినిగా నెఱుఁగుదును. లేక (మహాత్మునిగా) ఆత్మయను పదమునకు జీవుఁడు ధైర్యము, దేహము, స్వభావము పరమాత్మ-యను నర్థములును నిఘంటువునందు జెప్పఁబడుట వలన, ఒక్క పర్యాయము నేను నీ వాఁడనని యాచించిన వానికభయము నిచ్చుట నావ్రతమనియెడి మహా స్వభావము కలవానినిగా నెఱుఁగుదుని యర్థము. లేక (మహాత్మునిగా) సుబాహుమారీచాదులను జయించుట యందు విస్పష్టమగు మహా ధైర్యవంతునిగా నెఱుఁగుదునని యర్థము.

లేక (మహాత్మునిగా) పరమాత్మునిగా నెఱుఁగుదునని యర్థము. ఇట్టి వానిని గానే నెఱుఁగుదును కాని నీ వెఱుఁగవని విశ్వామిత్రుని యభిప్రాయము. ఎవ్విధముగ మట్టిలోనున్న

రత్నము యొక్క విలువను మన్ను ఎఱుఁగదో యటులనే నీ గృహమందున్న నీ పుత్రుని మహిమను నీ వెఱుఁగవని భావము. అహంవేద్మి అను స్థలమునందు (అహమ్) ముప్రత్యాహారముచే ద్వితీయాంత మగుచున్నది. అపుడు శబ్దబ్రహ్మనుగా నెఱుఁగుదునని యర్థము కూడ వచ్చును. (రామం) రామునిగా, అనఁగా లోక రామునిగా నెఱుఁగుదు వని యర్థము. కేవలము నిన్ను సంతోష పెట్టుటకే పుట్టిన వాఁడు కాఁడు. ఇఁక నేమన లోకుల నందఱను సంతోష పెట్టుటకుఁబుట్టిన వాఁడని యెఱుఁగుదునని భావము. లేక (రాముని గాననఁగా) నామములో నొకయక్షరమును గ్రహించితే నామ మంతయు వచ్చునను న్యాయముచే రాక్షస అను శబ్దమునుండి 'రా' యను నక్షరమును దీసికొనిన రాక్షసయను అర్థము వచ్చును. 'మరణ' అను శబ్దము నుండి 'మ' యను నక్షరము తీసికొనిన మారణమను నర్థము వచ్చును. కాన 'రా అనఁగా రాక్షసులను' మ అనఁగా ఁమారణము చేయువానినిగా నెఱుఁగుదునని యర్థము.

'సత్య పరాక్రమము' ఎల్లప్పుడు నొకే విధమగు పరాక్రమము కలవానినిగా నెఱుఁగుదునని యర్థము. (రాముఁడు జయించ కుండ యుద్ధము నుండి మరలఁడని ముందు జెప్పఁబడును.) లేక 'సత్య పరాక్రమము' సత్యముచే పరుల నాక్రమించిన వానినిగా నెఱుఁగుదునని ఈ విషయము యుద్ధకాండము నందు విస్పష్టము కాగలదు. రాముఁడు రావణునితో యుద్ధము చేయునపుడు రావణుఁడు రామబాణములచేఁబీడితుఁడై యుండఁగా రాముఁడు రావణునితో నిటులఁజెప్పెను. ఓ రావణా! నీవు యుద్ధమునందు మిక్కిలి పీడింపఁబడితివి. కాన నీవు ఇక లోనికి పొమ్ము. నేననుజ్ఞ యిచ్చితిని. శ్రమనుఁదీర్చుకొని రథారూఢుఁడవై ధనుర్ధరుడవై తిరిగి వచ్చినపుడు నాబలమునుఁ దిరిగి చూడఁగలవు - అని యనేక పర్యాయములు ప్రకృతి సంబంధముచే కలిగిన రావణుని ప్రతికూలత్వమును నివారింపఁబ్రయత్నించినను ననుకూలపడని కారణముచే రావణాదులను సంహరించినవాఁడు కాన సత్యముచే పరుల నాక్రమించిన వాఁడని యర్థము. లేక 'సత్య పరాక్రమము' నిష్కపటమైన పరాక్రమము కలవానినిగా నెఱుఁగుదుఁననుటచే వామనావతారము మొదలగు నవతారముల వ్యావృత్తి కలుగ చున్నది. నేను కార్యవశముచే నిటులఁ జెప్పుటఁలేదని చెప్పుచున్నాఁడు. వసిష్ఠుఁడును నెఱుఁగునని చెప్పుచుండెను. వసిష్ఠోపి వసిష్ఠుఁడును అనఁగా బ్రహ్మపుత్రుఁడును యోగమహిమచే జ్ఞానమునుసంపాదించిన వాఁడును, ప్రసిద్ధస్వభావము కలవాడును, సత్యమును పలుకుము, ధర్మము నాచరింపుమని నీకుపదేశమును చేయువాఁడు మాత్రమే కాక స్వయముగ ననుష్ఠించు వాఁడును. నీకత్యంతాప్తుఁడును, కులాచార్యుఁడును (అపి శబ్దముచే విరోధము సూచింపఁబడును గాక) నావిరోధియును, లేక ఎవని మూలమున నేను బ్రహ్మర్షి నయితినో యట్టి మహిమ కలవాఁడు నగు వసిష్ఠుఁడు నెఱుఁగును. కాన నమ్మహర్షి నడిగి యతఁడు పంపుమని చెప్పితే పంపుమని భావము. ఇందు మీద నొక సందేహము దశరథునకుఁకలుగ వచ్చును. ఏమనఁగా ఒక బ్రాహ్మణునకును బ్రాహ్మణేతరునకును వివాదము కలిగి నపుడు మఱియొక బ్రాహ్మణుఁడు మధ్యవర్తిగా నున్నప్పుఁ బ్రాహ్మణుని పక్షముగా నే మధ్యవర్తిగా నున్న బ్రాహ్మణుఁడు చెప్ప వలయునుకాని బ్రాహ్మణేతర

యది ధర్మో మహత్త్వం చ యశ స్తే మనసిస్థితమ్,
త న్మహ్యం సమభిప్రేత మాత్మజం దాతు మర్హసి. 49

ఓ రాజా! నీ మనస్సు నందు ధర్మమును, గొప్పతనమును, కీర్తిని రక్షించుకొను కోరిక యున్నయెడల నీ కత్యంత ప్రియపుత్రుఁడగు రాముని నాకిమ్ము.

దశరాత్ర శ్చమే యజ్ఞో యస్మి న్నామేణ రాక్షసాః,
హంతవ్యా విఘ్నకర్తారో మమ యజ్ఞస్య వైరిణః. 50

ఏ యజ్ఞమునందు నా యజ్ఞవిఘాతమును చేయు రాక్షసులు రామునిచే చంపఁదగినవారో యట్టి నాయజ్ఞము పది రాత్రింబవళ్లచే సాధింపఁ దగినది.

పక్షముగఁజెప్పఁగూడదని శ్రుతిచెప్పుచున్న కారణముచే నీకును నాకును వివాదము వచ్చినపుడు వసిష్ఠుఁడును నీ పక్షమునే చెప్పునని యాశంక కలుగగా ముందు వాక్యమును జెప్పుచుండెను యేచేమే రాజద్వార సంబంధము లేనివారలని యర్థము కాన పక్షపాతము లేనివారలని భావము లేక యేచేమే ధీరులగు వారలు పరమాత్మను దెలిసికొనగలవారలని శ్రుతి చెప్పినందున అవతార రహస్యములను గుర్తెరింగిన వారలని యర్థము లేక యేచేమే పులస్త్యుఁడని ఆగస్త్యుఁడని ప్రసిద్ధముగ నాచార్య పదవిని నిర్వహించినవారని యర్థము లేక యేచేమే గర్భమునందుండియే జ్ఞానియైన వామదేవుఁడు సప్తకల్పములనుండియున్న మార్కండేయుఁడు మొదలగు నుత్తరోత్తర బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠులను నీ గృహము నందుండి నీ హితమును గోరిన వారలని యర్థము వారలు నెఱుఁగుదురు. వారల నడిగి తెలిసికొనుమని భావము ఇంతియే కాదు వీరలందఱి నిటుల నుండ నిమ్ము నీ పట్టణమున కేవలోపాసనాపరులగు ఋషులు నెఱుఁగుదురని చెప్పుచున్నాడు తపసిస్థితాః లౌకిక వ్యాపార సంబంధము లేక యెల్లప్పుడు కేవలము తపస్సు నందేయున్న వారలని యర్థము లేక ఇమే శిరస్సునందు నెఱిసిన వెంద్రుకలు కలవారును, గడ్డమునందు నెఱిసిన రోమములు కలవారును ముడుతలు పడిన చర్మము కలవారును, మంత్రమును లెక్కించుచున్న వ్రేళ్ళుకలవారును, భగవద్ధ్యానతత్పరులును, ఆనంద బాష్పములతో నిండిన నేత్రములు కలవారును, రోమాంచిత మగు శరీరము కలవారునగు వారలని యర్థము లేక ఇమే వీరలు, అనఁగా బాల్యమునందే యట్టి మహాత్ములని యర్థము (వీరలనుటచే దగ్గరనేయున్న వారని సూచితము)(తపసిస్థితా) సర్వకాలమునందు తపస్సునందే యున్న వారలని యర్థము లేక (తపసిస్థితాః) ధ్యానపరులని యర్థము లేక (తపసిస్థితాః) కాయక్లేశములను సహించిన వారలని యర్థము లేక (తపసిస్థితా) తాపయను దానికి నాలోచనమను నర్థముచే జ్ఞాన యోగి నిష్ఠులని యర్థము లేక(తపసిస్థితా) తపయను దానికి ఐశ్వర్యము గూడ నర్థమగుటచే మోక్షసామ్రాజ్యమునకుఁ గారణమగు భక్తియోగనిష్ఠులని యర్థము. లేక (తపసిస్థితాః) స్వాధ్యాయనిష్ఠుని యర్థము వారలు నెఱుగుదురని తాత్పర్యము నీవు చర్మచక్షుస్సుచే జూడలేకుండ నుంటివి.యోగచక్షుస్సుచే మాచేఁజూడఁబడినది యని భావము. కాన వారలనుఁ బ్రత్యేకముగ నడిగి తెలిసికొని వారంగీకరించినచో బంపుము లేక పోయినచో బంపకుమని భావము

అత్రాప్యనుజ్ఞాం కాకుత్స్థ దదతాం తవ మంత్రిణః,
వసిష్ఠ ప్రముఖా స్సర్వే తేన రామం విసర్జయ. 51

ఓ దశరథుఁడా! మంత్రులు వసిష్ఠుఁడు మొదలగు వారందరును, ఈ విషయమై యంగీకారము నిచ్చెదరు. నీవు వారియంగీకారమును బొంది రాముని నా వెంట నంపుము.

నాత్యేతి కాలః కాలజ్ఞ యథా౽యం మమ రాఘవ,
తథా కురుష్వ భద్రం తే మా చ శోకే మనః కృథాః. 52

కాలమును గుఱు తెరింగిన దశరథుఁడా! యజ్ఞాంగమగు వసంతకాల మతి క్రమింపక పూర్వమే శ్రేయస్కరమగు నీ కార్యమును జేయుము. రాముని జయము విషయమై యే సంకోచము నీకుఁదగదు. శోకింపకుము.

కార్య మణ్వపి కాలే తు కృత మేత్యుపకారతామ్,
మహద ప్యుపకారో౽పి రిక్తతా మేత్య కాలతః. 53

యోగ్య కాలమునందుఁ జేసిన కార్యము కొంచెమైనను ఫలప్రద మగుట వలన నుపకారమై ప్రీతిని గలుగఁజేయుచున్నది. అకాలమునందుఁ జేసిన కార్యము గొప్పదైనప్పటికి ఫలసంపన్న మగుటచే నుపకరించినప్పటికీ సంతోషకరము కాదు.

ఇత్యేవ ముక్త్వా ధర్మాత్మా ధర్మార్థ సహితం వచః,
విరరామ మహాతేజా విశ్వామిత్రో మునీశ్వరః. 54

మహాతేజస్సంపన్నుఁడగు విశ్వామిత్ర మహర్షి యీ ప్రకారము ధర్మార్థయుక్తమగు వాక్యమును బలికి విరమించెను.

ఇత్యార్షే రామాయణే బాలకాండే ద్వితీయభాగే
పంచమ స్సర్గ స్సమాప్తః
ఆర్ష రామాయణమున బాలకాండమున
ద్వితీయభాగమున నైదవ సర్గము ముగిసినది.

షష్ఠ సర్గః - ఆరవ సర్గ

తచ్ఛ్రుత్వా రాజశార్దూలో విశ్వామిత్రస్య భాషితమ్,
ముహూర్త మాసీ న్నిశ్చేష్ట స్సదైన్యం చేదమబ్రవీత్. 1

రాజశ్రేష్ఠుఁడగు దశరథుఁడు విశ్వామిత్రుని మాటలను విని తగిన యుత్తరము లభింపక పోవుట వలన దాని యాలోచనచే నిశ్చేష్టుఁడాయెను. పూర్వము ప్రతిజ్ఞ చేసిన తన యసమర్థత వలనను విశ్వామిత్రుని వచన మనుల్లంఘ్య మగుట వలనను దీనత్వము కలవాఁడై యీ క్రింది వాక్యమునుఁ బలికెను.

***ఊనషోడశవర్షో మే రామో రాజీవలోచనః,**
న యుద్ధయోగ్యతా మస్య పశ్యామి సహ రాక్షసైః. 2

*పద్మ నేత్రుఁడు నా రాముఁడు పదునాఱు వత్సరము లైనను నిండనివాఁడు గనుక యుద్ధమునకుఁ దగిన వాఁడు కాఁడు, అందులో మీఁదు మిక్కిలి రాక్షసులతో యుద్ధమున కెట్లు తగును?

ఇయ మక్షౌహిణీ పూర్ణా యస్యాః పతిరహం ప్రభో,
తయా పరివృతో యుద్ధం దాస్యామి పిశితాశినామ్. 3

---

* శ్రీరామచంద్ర మాహాత్మ్యం విశ్వామిత్రేణప్రోక్త మపి త దవిజ్ఞాయ దశరథః పుత్రమోహేన శ్రీ రామే బాల భావమేవ గణయన్ రామం ప్రేషయితు మవకాశో నాస్తీ త్యుచ్యతే. ఊనషోడశ వర్ష యితి. మే రామః లోక రామయితి విశ్వామిత్ర వచన మవిగణయ న్మనోవైకల్యతః పునః మే రామ ఇతి వదతి. మే రామ ఇత్యనేన షష్టిసహస్ర వర్ష పర్యంత మపుత్రేణ మయా వ్రతాది కరణేన శ్రమేణోత్పాదితః కుమార ఇతిభావః. అథవా మే రామ ఇత్యనేన సదా మయా స్వాంకే లాలితః రామయితి. అథవా రామయిత్యనేన బాలక్రీడా రామః క్రీడాస్వేవాఽధిక ప్రీతిమా నితిభావః అథవా, మేరామ ఇత్యనేన భాషాంతరే మారామఇత్యర్థః మారామోనామ సౌందర్య స్థానలక్ష్మి స్థాన భూతరామయితి భావః.

అపి చ, ఊనషోడశ వర్షః - ఆషోడశం బాల్య మితి న్యాయాద్బాల్య మస్య నగతమితి భావః యదాధునిక వ్యావహారిక భాషాయాం మైనారిటీతి ఉచ్యతే తదేవ బాల్యమితి వ్యవహృతం అపిచ, ఊనషోడశ ఇత్యనేన షోడశకలా పరిపూర్ణ ఏవ భగవా న్దుష్ట శిక్షణ శిష్ట పరిపాలనరూప మవతార ప్రయోజనం సాధయితుం సమర్థో భవేత్ అత్ర షోడశకలా పరిపూర్తి రేవ నాస్తి కుత ఇతి చేదస్త్రసంపత్తే ర్వా అవతార మూలకారణీభూత సీతాయా వా అభావాత్. తస్మా ద్దుష్ట

ఓ విశ్వామిత్ర మహామునీ! నాయధీనమందు సంపూర్ణమగు నక్షౌహిణీ సంఖ్యగల సేన యున్నది. నే నా సేనతోఁ గూడుకొనిన వాఁడనై వచ్చి రాక్షసులతో యుద్ధము చేయఁగలను.

ఇమేహి శూరవిక్రాంతా భృత్యా మంత్రవిశారదాః,
అహం చైషాం ధనుష్పాణి ర్గోప్తా సమరమూర్ధని 4
ఏభి స్సహైవ వీరాణాం మహేంద్రమహతా మపి,
దదామి యుద్ధం మత్తానాం కరిణా మివ కేసరీ. 5

ఈ నాభటులందరును శూరులు, పరాక్రమవంతులు, మంత్రవేత్తలు నగుటచే నేను ధనుర్ధరుఁడనై సైన్యము మొదట నిలిచి వీరితోఁగూడ నింద్రునికంటె గొప్ప వారగు యోధులతోనైనను, సింహము మదించిన యేనుగులతో వలె యుద్ధమునుఁ జేయఁగలను.

శిక్షణాదిరూపకార్యం కర్తు మనర్హ ఇతిభావః అత్ర నిశాచరాణాం రాత్రౌ ప్రాబల్యాత్ తదానీం రామస్య నిద్రాళుతయా యుద్ధానర్హఇతి వక్తుం రాజీవలోచన ఇతి [రాజీవలోచనః] యథా రాజీవం సతిసూర్యాస్తమే ముకుళీభవే త్తథాఽయ మపి సూర్యాస్త మయావ్యవహిత కాల ఏవ ముకుళిత నేత్రో భవతి. నిద్రావశంగతో భవేదితి భావః ఏతాదృశః రాక్షసైర్యుద్ధం కర్తుమనర్హ ఇతి. వదతి రాక్షసైరితి, రాక్షసానామ నిర్గుణా అకులీనా ఆక్షీర కంఠం పరవంచనకలానిపుణాః మనుష్యభక్షకాః నిశాచరాః ఖలు, తాదృశాన్సంహర్తుం మహావంశే ప్రసూయ మహాగుణః పరవంచనానభిజ్ఞః మనుష్యః దివా మనుష్యై స్సాకం యోద్ధు మశక్తః తత్రాపి కాకపక్షధరః రాక్షసశబ్దశ్రవణ మాత్రేణాఽపి బిభ్యన్బాలః న ప్రభవతీతి మహా మనా ఆలోచనపర శ్చ భవాన్కథం నమనుత ఇతి భావః.

కించ రాక్షసైరితి బహువచనేన, ఏకేన రాక్షసే నాపి యోద్ధు మశక్తః బహుభి రసురైః కథం యోత్స్య తీతి భవా న్మనుత ఇతి భావః. క్రీడనక విహారయోగ్యతా మేవ పశ్యామి, ఆయుధం స్ప్రష్టుం ద్రష్టుం వా యోగ్యతాం న పశ్యామి త్యాహ న యుద్ధయోగ్యతా మస్యేతి, మునీంద్ర! త్వద్యాచితకార్యే త్వనేకాక్షౌహిణీ సమేతస్య శస్త్రా స్త్ర పారంగతస్య మమైవ కష్టభూతే సత్యశస్త్రా స్త్ర విదో బలాబల వివేచనరహితాస్యాయుద్ధనిపుణస్య క్షీరకంఠస్య రామస్య సుతరాం కష్టభూత మితి కిము వక్తవ్యమితిభావః. తస్మాద్రాక్షసై స్సహ యోద్ధుం రామస్య నయన మనర్హమితి పర్యవసితం అత్ర ఊనషోడశవర్షఇతి దశరథ వచనేన శ్రీ రామస్య షోడశాబ్దః ప్రచలతీతి, షోడశవర్షేభ్యః ద్విత్రిమాసా ఏవ న్యూనా ఇతిచ, ద్విత్రివత్సరా ఏవ యది న్యూనాస్తదా చతుర్దశవర్ష ఇతివా త్రయోదశవర్ష ఇతి వా పంచ దశవర్ష ఇతివా దశరథః వదేదేవేతి.

బాలో రామస్త్వనీకేషు న జానాతి బలాబలమ్,
అంతః పురాద్రుతే దృష్టా నాన్యా తేన రణావనిః 6

పిల్లవాఁడగు రాముఁడు సేనల యందలి బలాబలముల నెఱుఁగఁడు. అంతఃపురమును విడిచి వేఱు యుద్ధ భూమిని జూచి యుండలేదు.

న శస్త్రైః పరమైర్యుక్తో న చ యుద్ధవిశారదః,
కేవలం పుష్పఖండేషు నగరోపవనేషు చ,
విహర్తుమేష జానాతి సహ రాజకుమారకైః. 7½

ఈ రాముఁ డుత్కృష్టములగు శస్త్రములతోఁ గాని యస్త్రములతోఁ గాని కూడుకొనిన వాఁడు కాఁడు. యుద్ధము నందు నిపుణుఁడును కాఁడు.

తథా ఊనకథనా త్ప్రవర్తమాన షోడశాబ్ద ఇతి కేచన వర్ణయంతి. తద్వర్ణన మవిచారితరమణీయ మవభాతి కుత ఇతిచే దుచ్యతే

పూర్వోక్త రీత్యా వర్ణనే "సమాద్వాదశ తత్రాహం రాఘవస్య నివేశనే.ఇతి సీతా వచనేన వనవాసనిర్గమ కాలస్య రామస్యాష్టావింశతి వత్సరా భవేయుః ఏవంసతి "మమభర్తా మహాతేజా వయసా పంచవింశకో" ఇతి సీతా వాక్యం విరుధ్యతే తస్మా దూనషోడశవర్ష ఇత్యస్య పోడశ ఇత్యర్థవర్ణనే ద్వాదశ వర్షీయ ఇత్యర్థస్సంభవతి వివాహకాలస్య రామస్య ద్వాదశ వత్సరాః అనంతరం ద్వాదశ వత్సరాన్ గృహే ఉగమయ ద్రామః. సంభూయ చతుర్వింశతి వత్సరాః గతాః పంచవింశతి వత్సరే వన నిర్గమనమితి సీతా వాక్యం సంగచ్ఛతే ఏవం చ బాలో ద్వాదశవర్షో ఒయ మకృతాస్త్రశ్చ రాఘవః, ఇత్యత్రత్రత్ర రావణంప్రతి మారీచ వాక్యమపి సంగచ్ఛతే. నన్వేవమపి, దశసప్త చ వర్షాణి జాతస్య తవపుత్రక, ఇతి కౌసల్యావచనేన విరుధ్యతీతి చేన్న. కౌసల్యా వాక్యస్య ద్వితీయ జన్మ ప్రభృతి గణన ఏవ తాత్పర్యవర్ణనే అష్టమే ఉపనయనం తదాది గణనే సప్తదశ వత్సరాః, సంభూయ 8+17=25 సంవత్సరా స్సంభవంతీతి న కోఽపి విరోధః. నన్వేవమపి గర్భాదిషాదశే రాజ్ఞ ఇతిస్మృతివాక్యేన జననాది దశమవర్ష ఏవోపనయనస్య రాజ్ఞాం విహితత్వేన "దశసప్త చేతి కౌసల్యా వాక్యస్య ద్వితీయజన్మ ప్రభృతి గణనేపి విరోధోదుష్పరిహార ఏవేతిచేన్న పూర్వోక్తోపనయన వాక్యస్య దశమ వర్షం ముఖ్యకాలం నాతిక్రమే దిత్యర్థ వర్ణన ఏవ తాత్పర్యం. సత్యష్టమేవా, నవమేవా, కుర్యాదితి న. సప్తమే చాష్టమేవాపి వ్యాపనీయా ద్విజాతయ ఇతి స్మృతే రిత్యలం శాఖా చంక్రమణేన.

శ్రీరామచంద్ర మాహాత్మ్యము విశ్వామిత్రునిచేఁ జెప్పఁబడినను దానిని దెలిసికొనక దశరథుఁడు పుత్ర మోహముచే శ్రీ రామునిఁ బంపుట కవకాశము లేదని చెప్పుచున్నాఁడు. ఊన షోడశవర్ష ఇతి. మే రామః [నారాముఁడని యర్థము] లోక రాముఁడని విశ్వామిత్రుఁడు చెప్పినను దానిని గణన చేయక మనోవైకల్యముచే దిట్టి నారాముఁడని చెప్పుచున్నారు.

కేవలము పుష్పవాటికలయందు పట్టణ ప్రాంతముల యందలి యుద్యానవనముల యందును రాజపుత్రులతోగూడఁ విహరించుట మాత్రము నెఱుంగును

అద్య త్వతితరాం బ్రహ్మన్ మమ భాగ్యవిపర్యయాత్
హిమేనేవ హి పద్మాభః స్సంపన్నో హరిణః కృశః 8½

ఓ విశ్వామిత్ర మహర్షీ! ఇప్పుడైతే రాముడు నా దురదృష్టవశమున పద్మములచే నొప్పుచున్న సరోవరము మంచుచేతను వలె నత్యంతము చిక్కిన వాడును పాలిపోయిన వాడునై యున్న వాడు.

సదార స్సహ భృత్యోఽహం తత్కృతే మునినాయక
శరదీవ పయోవాహో నూనం విస్సారతాం గతః. 9½

నారాముడని చెప్పుట చేత నరువదివేల సంవత్సరముల పర్యంతము పుత్రుడు లేక వ్రతాదులను జేసి శ్రమచేఁ బుట్టింపఁబడిన కుమారుడని భావము. లేక నారాముడు అనుటచే నెల్లప్పుడు నాచే ఒడిలో కూర్చుండఁ బెట్టుకొని లాలనము చేయఁబడిన రాముడని యర్థము. లేక నారాముడు అని చెప్పుటచే బాలక్రీడారాముడని యర్థము. క్రీడలందే యధిక ప్రీతి కలవాడని భావము. లేక మేరామః అనుటచే నాంధ్రభాషయందు మా రాముడని యర్థము కాన మా రాముడనగా సౌందర్య స్థానమగు లక్ష్మి స్థానమగు రాముడనియు సూచితము.

'ఊన షోడశవర్షః' పదునారు సంవత్సరము లైనను నిండని వాడని యర్థము. "పదునారు సంవత్సరముల పర్యంతము బాల్యము" అను న్యాయముచే బాల్యమైనను రామునకు వెళ్లలేదని భావము. ఇప్పటికి వ్యావహారిక భాష యందు మైనారిటీ యని వ్యవహరింపఁబడుచున్నట్టిది. యప్పుడు బాల్యమని వ్యవహరింపఁబడుచుండెను. (మైనారిటీ వెళ్లని వాడని భావము) 'ఊనషోడశ వర్షః' అనుటచే షోడశకలా పరిపూర్ణుడగు భగవానుడే దుష్టశిక్షణ శిష్ట పరిపాలనా రూపమగు నవతార ప్రయోజనమును సాధించుటకు సమర్థుడగును. ఈ రాముని యందింకను షోడశకలా పరిపూర్తి లేదు. ఎందువలన ననగా నస్త్ర సంపత్తి గాని, యవతారమునకు మూలకారణమగు సీత కాని లేక పోవుట వలనని యెరుంగఁదగును. (కాన దుష్టశిక్షణాది రూప కార్యమును జేయుటకు నిప్పుడసమర్థుడని భావము) రాక్షసులు రాత్రి భాగమునందు ప్రబలులుగా నుందురు కాన నప్పుడు రాముడు నిద్రించు వాడు. కాన యుద్ధాసమర్థుడని చెప్పుటకు రాజీవలోచనుడని చెప్పుచున్నారు. రాజీవలోచనః పద్మ పత్రములవంటి నేత్రములు కలవాడని యర్థము సూర్యాస్తమయ మగుట తోడనే పద్మ మేవిధముగ ముకుళించుకొనిపోవునో యా

ఓ మునిశ్రేష్ఠుడా! శరత్కాలమునందు మేఘము నిస్సారత నొందినట్లు నేను, నా భార్యలు, నా సేవకులును ఆ రాముని కొఱకు నిరుత్సాహమును బొందియుంటిమి.

ఈ దృశోఽసౌ సుతో బాల అధినాఽథ వశీకృతః,
కథం దదామి తం తుభ్యం యోద్ధుం సహ నిశాచరైః. 10½

మనోవ్యాధికి లోనై యిట్టి స్థితిలో నున్న నా పిల్లవానిని రాక్షసులతో యుద్ధము చేయుటకు నీకు నే నెట్లీయఁగలను.

అపి బాలాంగనాసంగా దపి సాధో సుధారసాత్,
రాజ్యాదపి సుఖాయైవ పుత్ర స్నేహో మహామతే. 11½

విధముగ సూర్యాస్తమయ మగుట తోడనే ముకుళించుకొని పోవు నేత్రములు కలవాఁడని భావము. రాత్రి యగుట తోడనే రాముఁడు నిద్రావశుఁడగునని పర్యవసానము.

ఇట్టివాఁడు రాక్షసులతో యుద్ధము చేయుటకు సర్హుఁడు కాఁడని చెప్పుచున్నాఁడు. రాక్షసులనఁగా నిర్ఘుణులు. అకులీనులు ఉగ్రపాలతో పరవంచనయందు నిపుణులు మనుష్యభక్షకులు నిశాచారులు కదా? అట్టి వారిని సంహరించుటకు మహావంశమునందు బుట్టి మహా గుణములు కలిగిన వాఁడును పరవంచన నెఱుఁగని వాఁడును, మనుష్యుఁడును, పగటియందు మనుష్యులతో ఁగూడ యుద్ధము చేయుటకు సమర్థుఁడు కాని వాడును తత్రాపి కాక పక్షధరుఁడు (అనఁగా పిల్లజుట్టు కలవాఁడని యర్థము) రాక్షసుఁడని పేరు వినినంత మాత్రముననే భయపడువాఁడు నగు బాలుడెట్లు సమర్థుఁడు కాఁగలడని గొప్పమనస్సు కలిగి యాలోచనపరుఁడవై యుండియున్న నీవెటుల తలంప లేదని భావము.

ఇంతియే కాక రాక్షసులని బహువచనముచె నొక రాక్షసునతోఁగూడ యుద్ధముఁజేయ నశక్తుఁడగు వాఁడనేకులగు రాక్షసులతో నెట్లు యుద్ధము చేయఁగలఁడని నీవు తలంచు చుంటివని భావము. క్రీడలయందు యోగ్యతే రామునియందున్నది కాని ఆయుధమును స్పృశించుటకుఁగూడ యోగ్యత వానియందు లేదని చెప్పుచున్నాఁడు. న యుద్ధయోగ్యతా మస్యేతి) అనఁగా యుద్ధయోగ్యతను వాని యందుఁజూడనని యర్థము ఓ కౌశికా! నీవు యాచించిన కార్యము అనేకాక్షౌహిణీ సైన్యములతో ఁగూడినట్టియు శస్త్రాస్త్రపారంగతుఁడగు నట్టియు నగు నాకే కష్టమగు చుండఁగా శస్త్రాస్త్రములను దెలియని వాఁడును శత్రు బలాబలములను బరిశీలించుట కసమర్థుఁడను యుద్ధనైపుణ్యము లేనివాఁడను క్షీరకంఠుఁడు నగు రామునకు నీ కార్యము మిక్కిలి కష్టమైనదని చెప్పునదేమియని భావము. ఆ కారణము వలన రాక్షసులతోఁయుద్ధమును జేయుటకు రామునిఁ దీసికొని వెళ్లుట యుక్తము కాదని పర్యవసానము.

బుద్ధిశాలియగు నో మహర్షీ! పుత్ర స్నేహము బాలాంగనయొక్క సంగమముకంటెను, అమృతరసముకంటెను, మహారాజ్యము కంటెను సుఖకరమయిన దగుటచే పుత్రుని నెడబాయ జాలను.

యే దురంతా మహారంభా స్త్రిషు లోకేషు విశ్రుతాః,
పుత్రస్నేహేన సంతోఽపి కుర్వతే తా న్న సంశయః. 12½

ఓ మహామునీ! దుఃఖము నిచ్చునట్టి గొప్ప యుపక్రమము గల చిరకాల సాధ్యములగు తపః క్లేశములను ధార్మికులు పుత్ర ప్రేమచేతనే లోకత్రయము నందు చేయుచున్నారు. ఈ విషయమై సందియ మెంత మాత్రము లేదు.

రెండవ శ్లోకమునందుఁ బదునారు సంవత్సరములకు తక్కువ వయస్సు కలవాఁడను నర్థమిచ్చు 'ఊనషోడశవర్షః' అను దశరథుని మాటచే శ్రీ రామునకుఁబదునాఱవ సంవత్సరము జరుగుచున్నది యనియుఁ బదునారు సంవత్సరముల కంటె రెండు మూఁడు మాసములు మాత్రము తక్కువ యనియు, రెండు మూడు, సంవత్సరములే తక్కువైన పక్షమున పదమూడు సంవత్సరములు వయస్సు కలవాడని కాని పదునాల్గు సంవత్సరముల వయస్సు కలవాఁడని కాని, లేక పదనైదువ సంవత్సరము కలవాఁడని కాని దశరథుఁడు చెప్పనే చెప్పును. అట్లు చెప్పక పోవుట వలన బదునాఱవ సంవత్సరము జరుగుచున్నది - యని కొందరు వర్ణించుచున్నారు. ఆ వర్ణన మవిచారిత రమణీయమని తోచుచున్నది. (ఏలయనఁగా) పైన చెప్పిన విధముగ వర్ణించినచో "నేను పంద్రెండు సంవత్సరములు రాముని గృహమునందుంటిని"అను సీతావాక్యముచే వనవాసమునకు బయలు దేరిన కాలమునకు నిరువది ఎనిమిది సంవత్సరములు రాముని కుండవలసివచ్చును. ఇటుల నొప్పుకొనినచో "నాభర్తయగు రాముఁడు వనవాసమునకు బయలుదేరు కాలమునకు నిరువదియైదు సంవత్సరముల వయస్సు కలవాఁడని సీతచే ముందు చెప్పబడు వాక్యము విరుద్ధ మగును. కాన బదునారు సంవత్సరములకంటె తక్కువ వయస్సు కలవాఁడని యర్థమిచ్చు(ఊనషోడశవర్షః) అను దశరథ వాక్యమునకు పదునారు సంవత్సరములకు పాదము తక్కువయని యర్థము చెప్పిన బంద్రెండు సంవత్సరముల వయస్సు కలవాఁడు రాముఁడని తేలును. వివాహ కాలమునకు రామునకు పంద్రెండు సంవత్సరముల అనంతరము 12. సంవత్సరములను గృహము నందు రాముఁడు వెళ్ళించెను. మొత్తము 24 సంవత్సరములు గడిచిన 25వ సంవత్సరమున వనమునకు బయలు దేరెను. కాన సీతావాక్యము సంగత మగును. ఇట్లు చెప్పుటచే "అస్త్రము పట్టుకొనుటకు చేత కాని పంద్రెండు సంవత్సరములు వయస్సుగల బాలుఁడగు నే రాముఁడు నన్ను వాయవ్యాస్త్ర ప్రయోగముచే నూరామడ దూరములో సముద్రములోఁ బడవేసి నాఁడోయతఁడిప్పు డెట్టి బలశాలిగా నుండెనో కదా? రావణా! వానితో

అసవో ఽర్థ ధనం దారా స్త్యజ్యంతే మానవైస్సుఖమ్,
న పుత్రో మునిశార్దూల స్వభావో హ్యేష జంతుషు. 13½

ఓ మునిశ్రేష్ఠుఁడా! ప్రాణములను, ధనమును, భార్యలనైనను మనుష్యులు సుఖముగా విడుచుచున్నారు. పుత్రులను విడుచుట లేదు. ఇది ప్రాణుల యొక్క స్వభావము కదా!

విప్రయుక్తో ఽపి రామేణ ముహూర్త మపి నోత్సహే,
జీవితుం జీవితాఽకాంక్షీ న రామం నేతు మర్హసి. 14½

విరోధము పెట్టుకోమని నీ కెవఁడు బోధించి యుండెనో చెప్పుమని రావణునితోఁబలికిన మారీచుని వచనమును సంగత మగును

(విశ్వామిత్రుని యాగ రక్షణ కాలమునకు బంన్రెండు సంవత్సరములు రామున కుండెనని మారీచుని వాక్యమునకు విరోధము లేకుండఁగ నుండుటకు 12సంవత్సరముల వయస్సనియే సిద్ధాంతము) ఇట్లు చెప్పినను దోషముండునని పూర్వ పక్షము వచ్చును (ఎట్లన)ఓ రామా! నీవు పుట్టిన పదునేడు సంవత్సరముల నుండి నా దుఃఖము తొలగినది నీవు పుట్టక పూర్వము సంతానము లేదని దుఃఖముండెడిది పుట్టిన పదునేడు సంవత్సరముల నుండి దుఃఖము లేదు నీవు వనవాసమునకు వెళ్లుచున్నందున నా దుఃఖము తిరిగి నాకే వచ్చినది యని రాముఁ డరణ్య వాసమునకు వెళ్లినపుడు కౌసల్య చెప్పిన వాక్యమునకు విరోధము కలిగెనని యాశంక రాగా సమాధానము చెప్పఁబడుచున్నది బ్రహ్మ క్షత్రియ వైశ్యులు రెండు జన్మములు కలవారు కావ నొకటి పుట్టుకయు, రెండవ జన్మ ఉపనయనము కౌసల్యా వాక్యమునకు, రెండవ జన్మము మొదలు లెక్క పెట్టుట యందు ఁదాత్పర్యమును వర్ణించినచో నెనిమిదవ సంవత్సరమునందు ఉపనయనము తదాది లెక్కించినచో పదునేడు సంవత్సరము లగును. మొత్తము 8+17=25 సంవత్సరము లగును కాన నెట్టి విరోధమునులేదు ఇట్లు చెప్పినను గర్భము నుండి పదునొకండవ సంవత్సరమున రాజుల కుపనయమును జేయవలయునని స్మృతిచే విధింపఁబడుచున్నందున జననాదిగ పదియవ సంవత్సరమున నుపనయనము రాజులకు విహితమయినందున పదునేడు సంవత్సరములని యర్థమిచ్చు 'దశ సప్త చవర్షాణి' యను కౌసల్యా వాక్యమునకు రెండవ జన్మ మొదలు లెక్కించినను విరోధము దుష్పరిహారమే యను వాశంకకు సమాధాన మేమనఁగా పూర్వమునందు చెప్పఁబడిన యుపనయన వాక్యమునకు పదియవ సంవత్సరము ముఖ్య కాలమనియు దాని నతిక్రమింప గూడదనియు నర్థమును వర్ణించుట యందే తాత్పర్యము కాని యెనిమిదవ సంవత్సరమందు గాని తొమ్మిదవ సంవత్సరమందు గాని రాజుల కుపనయనమును చేయవలెనని స్మృతి యుండుట వలయునని యొప్పుగునది. శాఖాసంక్రమణమును జాలును.

నేను రామునితో వియోగము నొందిన వాఁడనై క్షణకాల మయినను జీవింపఁజాలను కనుక నీకు నేను బ్రతుకవలయునని తలంపున్న యెడల రాముని దీసికొని వెళుట యుక్తము కాదు.

షష్టివర్ష సహస్రాణి మమ జాతస్య రాఘవ,
దుఃఖేనోత్పాదితా స్త్వితే చత్వారః పుత్రకామ్యయా. 15½

ఓ విశ్వామిత్రుఁడా! నేను పుట్టిన దాదిగా నరువదివేల సంవత్సరములు పుత్రకాంక్షతో గూడుకొని యుండఁగా దుద కీ నలువురు పుత్రులు దుఃఖసాధ్యములగు నశ్వమేధ పుత్రకామేష్ట్యాదులచేతఁ గలిగిరి.

ప్రధాన భూత స్తేష్వేవ రామః కమలలోచనః,
తం వినేహ త్రయో ఉప్యన్యే ధారయంతి న జీవితమ్. 16½

ఆ నలువురు పుత్రులలో బద్మనేత్రుఁడగు రాముఁడే ముఖ్యుఁడు కాన నీవితనిని దీసికొని వెళ్ళినచో రాముని విడిచి మిగిలిన ముగ్గురు జీవింపఁజాలరు.

కించాస్య జననీ రామ మదృష్ట్వైనం మరిష్యతి,
అపిచాఽఽత్మజ హీనం త్వం మృతమేవాఽఽశు విద్ధి మామ్. 17½

ఇంతియే కాదు. ఈరాముని తల్లియును రామునిఁజూడని యెడల మృతి నొందును. యుద్ధమునకు రాముని దీసికొని వెళ్లినచో పుత్ర వియోగము కల నేనును మృతి నొంధెద ననియే తెలిసికొనుము.

పిశాచార బలం హంతుం మునే తవ యదీప్సితమ్,
చతురంగ సమాయుక్తం మయా సహ బలం నయ. 18½

ఓ విశ్వామిత్ర మహామునీ! రాక్షస సైన్యమును సంహరింప జేయుటకు నీకు గోరికయున్నదిగాన చతురంగ బల సమేతుడగు నన్నుచటకు తీసికొని వెళ్ళుము.

రావణ ఏవ యజ్ఞస్య యది విఘ్నం కరోతి సః,
తత్సంగ్రామే న శక్తా స్మో వయం తస్య దురాత్మనః. 19½

రావణాసురుఁడు నీ యజ్ఞమును బాడు చేయుచున్నాఁడా? చెప్పుము. వాడే విఘ్నకర్త యైనచో మేము దుర్మార్గుఁడగు రావణుని యెదుట నిలువలేము.

సుందోపసుందయో శ్చైవ పుత్రౌ వైవస్వతోపమౌ,
యజ్ఞ విఘ్నకరౌ బ్రూహి నైవ దాస్యామి పుత్రకమ్. 20½

అట్లుగాక యమతుల్యులగు సుందోపసుంద పుత్రులగు సుబాహుమారీచులు యజ్ఞమునకు విఘ్నమును చేయువారని చెప్పినను నా పుత్రు నీయజాలను.

రామో మే నిశి మాత్రాది సాహాయ్యం తు వినా మునే,
శేతుం వా భీతి మాప్నోతి తాదృక్తే కిం కరిష్యతి. 21½

ఓ విశ్వామిత్ర మహామునీ! మా రాముఁడు రాత్రి యందు తల్లి మొదలగు వారి సాహాయ్యము లేనిదే యొక్కఁడు శయనించుటకు కూడా భయపడును అట్టి వాఁడు నీ కేమి చేయఁగలఁడు?

..ండస్థలే ధృతే క్షీరః ప్రస్రవే దృస్య తాదృశః,
ఏకసాహాయ్య సంస్థేయః కథం కాంతార మావ్రజేత్. 22½

ఎవని గండస్థలమును పట్టుకొనిన పాలుకారునో యట్టి వాఁడును, ఒకని సాహాయ్యముతో నుండఁదగిన వాఁడునగు రాముఁడు వనమును గూర్చి యెటుల రాఁగలఁడు? (రాలేఁడని భావము)

అసంభావిత కార్యం తు జానీహీదం మహామునే,
వినాశో మమతేఽభీష్ట స్స్యాచ్చేన్నయసుతం మునే. 23½

ఓ మహామునీ! ఈ కార్యము సమకూడని దానినిగాఁ దెలిసికొనుము. నా మరణము నీ కిష్టమైనచో రాముని దీసికొని వెళ్లుము.

పుత్ర పుత్రేతి సంస్మృత్య కృత్వా వై దుస్తరం తపః,
అతి ప్రయాససంప్రాప్తం పుత్రం జ్యేష్ఠం మహామునే,
పాతయేయం కథం రామం రక్షసాం ముఖ గహ్వరే. 25

పుత్రుఁడు పుత్రుఁడని కలవరించి దుస్తరమగు తపమును చేసి యతి ప్రయాసముచేత సంపాదింపఁబడిన జ్యేష్ఠ పుత్రుఁడగు రాముని రాక్షసుల ముఖగుహలందెట్లు పడవేయుదును?

*విశ్వామిత్ర సమాఖ్యం తే సార్థకం కురు మయ్యపి,
దయాం కృత్వా మమసుతం చిరంజీవం కురు ప్రభో. 26

ఓ మహామునీ! నీకు విశ్వామిత్రుఁడని నామము ప్రసిద్ధమై యున్నది. విశ్వామిత్రుఁడని నామము ప్రపంచమునం దంతటను సార్థకముగానే యున్నది. నా విషయమై కూడ నీ నామమును సార్థకముగాఁ జేయుము. మహామునీ! నాయందు దయయుంచి నా పిల్లవానిని చిరంఁజీవిగా చేయుము.

త్వామేవ మన్యే సతతం దైవం పుత్త్రప్రదం మునే,
యాచ్ఞా మత్కులవృత్తి ర్నో న హి క్షత్రియ సేవితా.
తథాఽపి వ్రతభంగేఽపి ఫలం స్యాదితి నీతితః,
త్వాం పుత్రభిక్షాం దేహీతి ప్రార్థయే దేహి మే మునే. 27-28

---

*విశ్వామిత్ర ఇతి విశ్వ+మిత్రః, విశ్వామిత్రః, మిత్రేచర్షౌ ఇతి విశ్వశబ్దస్య ధీర్ఘః శ్రు॥విశ్వం మిత్ర మాసీ ద్యదిదం కించ తస్మా ద్విశ్వామిత్ర ఇత్యాచక్షతే, ఇతి అనుశాసనికేపి విశ్వామిత్ర శబ్దస్యాఽర్థం విశ్వామిత్ర ఏవ వర్ణిత వాన్ శ్లో॥ విశ్వే దేవాశ్చ మేమిత్రం మిత్ర మస్మి గవాం తథా విశ్వామిత్ర ఇతి ఖ్యాతం యాతుధాని నిబోధ మామితి

*(విశ్వామిత్రుఁడని) (విశ్వ+మిత్రః) ప్రపంచమునకు మిత్రుఁడని యర్థము ఋషివాచకమగు మిత్రశబ్దము పరమందున్నప్పుడు విశ్వశబ్దమునకు దీర్ఘము'విశ్వ మంతయు నీ మహర్షికి మిత్ర శబ్దమగుటవలన విశ్వామిత్రుఁడని చెప్పుదురు 'అని శ్రుతి చెప్పుచున్నది భారతమున ఆనుశాసనిక పర్వమునందు విశ్వామిత్రశబ్దమున కర్థమును విశ్వామిత్రుఁడే వర్ణించెను (ఏమన) ఓ రాక్షసి విశ్వేదేవతలు నాకు మిత్రులు గోవులకు నేను మిత్రుఁడను ఆకారణము వలన నన్ను విశ్వామిత్రుఁడని చెప్పుదురఁని' విశ్వామిత్రుఁడు రాక్షసితో చెప్పెను

ఓ మహామునీ! ఎల్లప్పుడును నిన్నే పుత్రదాతయగు దైవమునుగాఁ దలఁచెదను. యాచ్ఞావృత్తి నా కులధర్మము కాకపోయినను క్షత్రియు లెవ్వరు యాచ్ఞావృత్తిని నింతదనుక సేవింపక పోయినను వ్రతము చెడినను ఫలము కలుగునను న్యాయముచే నాకు బుత్రభిక్ష పెట్టుమని నిన్ను బ్రార్థించుచున్నాను.

ఇత్యాత్మజ ప్రేమ వశా త్కథితం భూపతే ర్వచః
శ్రుత్వోత్సృజ న్నగ్ని కణాన్నేత్రాభ్యామాహతం మునిః 29

ఈ ప్రకారముగ బుత్రప్రేమచే చెప్పఁబడిన దశరథుని వాక్యమును విశ్వామిత్రుఁడు విని నేత్రముల నుండి యగ్నికణములను వర్షించుచున్న వాఁడువలె నుండి దశరథుని కూర్చి యిటులఁబలికెను

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయ భాగే
షష్ఠ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున బాలకాండమునద్వితీయ భాగమున
షష్ఠ సర్గము ముగిసినది

✦✦✦✦✦✦

సప్తమ సర్గః - ఏడవ సర్గ

యద్య ద్వాంఛసి తత్తత్తే దాస్యామీతి నృపాధమ,
ప్రోక్త్వాఽఽదౌ మా మిదానీం తు నాస్తీతి వదత స్తవ,
అసత్యభీరుతాఽల్పాఽపి నాస్త్యహో కులపాంసన. 1½

కులపాంసనుఁడగు నో రాజాధమా! నీవు దేని దేనిని గోరెదవో దాని నంతయు నిచ్చెదనని మొదట నీవు చెప్పి యిప్పుడు లేదని చెప్పుచున్న నీకు పాప భయము కాని యసత్య భయము కాని కొంచె మైనను యున్నటుల గనిపించదు ఆశ్చర్యము.

మమాఽగతస్య మర్యాదా మవిచార్య త్వయా పురా,
కథితాం చాపి విస్మృత్య ప్రవర్తయసి వాఽల్పవత్. 2½

వచ్చిన వాని మర్యాదనైనను విచారింపక నీవు మొదట చెప్పిన దానినైనను స్మరింపక యల్పునివలె ప్రవర్తించుచుంటివా?

నృపాపశద! కాకుత్స్థ వంశోద్భవన్నృపేషు వై,
దేహీతి వదతో నాస్తి త్యుక్త్వా న్కోఽపి నాఽభవత్. 3½

ఓ రాజాధమా! కకుత్స్థ వంశమునందు బుట్టిన వారిలో నొక్కడయినను దేహి యనువానికి నాస్తియని సమాధానము చెప్పిన వాడింత పర్యంతము లేకపోయెను. (లేదని చెప్పువాడవు నీవు పుట్టితివని భావము)

న హ్యర్థినః కార్యవశా దుపేతాస్తు కదాచన,
కకుత్స్థవంశే విముఖా న ప్రయాంతి స్మ భూపతే. 4½

ఓ రాజా! కార్యార్థులై యాచకులు కకుత్స్థ వంశపు రాజుల సన్నిధాన మునకు వచ్చి విముఖులై ఎవ్వరును వెళ్లియుండలేదు.

త్వాతో జ్ఞాన విహీనంచ పరోక్తం వేత్తు మక్షమమ్,
విషయాసక్త చిత్తం చ మృషాభాషణ తత్పరమ్.

భవంత మస్య దేశస్య పుణ్యస్య పతిపాలకమ్,
కృతవా నాత్మభూ ర్నిందో్య న తే దోషోఽస్తి కశ్చన

ఓ రాజా! స్వయముగ జ్ఞానవిహీనుఁడవును, అసత్యవాదివియునగు నీన్ను పవిత్రమగు కోసలదేశమునకుఁబరిపాలకునిగా సృజించిన బ్రహ్మదేవుని నిందింపవలయును గాని నీ తప్పేమియు లేదు.

హరిశ్చంద్రస్య వంశస్థో భవానితి మనీషయా,
యాచ్నాభంగస్తు న భవే దిత్యయాచ మహం వృథా. 7½

రాజా! నీవు హరిశ్చంద్రుని వంశీకుఁడవు కదా యనియు, యాచ్నాభంగము కలుగదుకదా యనియు నూహించి వ్యర్థముగ యాచించితిని.

యది త్వం న క్షమో రాజన్ గమిష్యామి యథాగతమ్,
హీనప్రతిజ్ఞః కాకుత్థ్స సుఖీ భవ సబాంధవః. 8½

ఓ రాజా! నీవు ప్రతిజ్ఞను కొనసాగించుకొనుటకు సమర్థుఁడవు కాని యెడల వచ్చిన త్రోవనే వెళ్లెదను. ప్రతినను భంగము చేసిన నీవు బంధుసహితముగా సుఖముగ నుండుము. (అని విశ్వామిత్రుఁడు కోపముతో దశరథునితోఁ బల్కెను.)

తస్మిన్కోపపరీతేఽథ విశ్వామిత్రే మహాత్మని,
చచాల వసుధా కృత్స్నా సురాంశ్చ భయ మావిశత్. 9½

అనంతరము విశ్వామిత్రుఁడు కుపితుఁడగుట వలన భూమి గడగడ వణఁకెను. దేవతలు మొదలగువారు భయమునుఁ బొందిరి.

క్రోధాభిభూతం విజ్ఞాయ విశ్వామిత్రం మహామునిమ్,
ధృతిమాన్సువ్రతో ధీమా న్వసిష్ఠో వాక్యమబ్రవీత్. 10½

నిర్వికారుఁడును దృఢవ్రతుఁడును, బుద్ధిశాలియు నగు వసిష్ఠుడు విశ్వామిత్ర మహర్షిని కోపాక్రాంత చిత్తునిగ, నెఱిఁగి యీ క్రింది వాక్యమును దశరథునితోఁ బల్కెను.

ఇక్ష్వాకూణాం కులేజాత స్సాక్షాద్ధర్మ ఇవాపరః,
భవాన్దశరథ శ్రీమా న్నధర్మం హాతు మర్హతి. 11½

ఓ రాజా! నీ విక్ష్వాకు వంశమునందు మూర్తిభవించిన ధర్మమువలె నావిర్భవించి పది దిక్కులయందు నడ్డము లేని ప్రభుత్వము గలిగి ప్రసిద్ధుఁడ వైయున్న నీవు స్వధర్మ పరిత్యాగము నిప్పుడు చేయుటకుఁదగవు

*కరిష్యామీతి సంశ్రుత్య తత్తే రాజ న్నకుర్వతః,
ఇష్టాపూర్తం వినష్టం స్యాత్తస్మాద్రామం విసర్జయ. 12½

ఓ రాజా! "నేను చేసెదనని" ప్రతిజ్ఞ చేసితివి. ఆ ప్రతిజ్ఞను నీవు నిర్వహింపక పోయినచో నిదివరకు నీవు చేసిన యిష్టాపూర్తాదిరూపమగు ధర్మము నశించును. కనుక రాముని బంపి ప్రతిననుఁ బరిపాలింపుము. (యాగాదులు, ఇష్టములు, తటాకాదులు పూర్తములు)

ఇక్ష్వాకువంశజాతో ఽపి స్వయం దశరథో ఽపి సన్,
న పాలయాసి చేద్ధర్మం కో ఽపరః పాలయిష్యతి. 13½

ధర్మమును కొనసాగించిన ఇక్ష్వాకు వంశమునందుఁ బుట్టినవాఁడవయ్యును. నీవే ప్రతిజ్ఞను బరిపాలించనిచో నితరుఁడెవ్వఁడు పరిపాలించును?

అల్పో ఽపి తరణి స్త్వంధతమిస్రం నాశయే ద్యథా,
తథా బాలో ఽపి రామో ఽయం రాక్షసాన్నాశయిష్యతి. 14½

రాముఁడు బాలుఁడని సందేహింప వలదని చెప్పుచున్నాఁడు. సూర్యుఁడల్పుఁడయినను గొప్పది యగు. గాఢాంధకారమును నశింపఁజేయునట్లు రాముఁడు బాలుఁడయినను గొప్ప రాక్షసులను గూడ నశింపఁ జేయఁగలఁడు.

రక్షసాం నిగ్రహే శక్త స్స్వయం కుశికనందనః,
తవ పుత్ర హితార్థాయ త్వా ముపేత్య హి యాచతే. 15½

---

* అనేన పుత్ర స్నేహేన ప్రతిశ్రుతార్థ విముఖం రాజానం తేన చ కుపితం విశ్వామిత్ర మవేక్ష్య విశ్వామిత్ర క్రోధకృత సర్వనాశ పరిజిహీర్షయాచ వసిష్ఠకృతోపపత్తి ప్రతిపాదనప్రతిశ్రుతార్థ దాన ప్రతిపాదనేన ఉత్పథం ప్రతిపన్నో రాజా గురుభి శ్శిక్షణీయ ఇతి సూచితమ్.

*పుత్ర స్నేహముచేఁబ్రతిజ్ఞ చేయఁబడిన దానియందు విముఖుఁడైన దశరథుని, అందుచే గోపించిన విశ్వామిత్ర మహర్షినిఁ జూచి వసిష్ఠుఁడు విశ్వామిత్రుని కోపముచే సర్వనాశనము కలుగునని యట్టిదానినిఁ బరిహరింప దలఁచి తగిన యుక్తులు దశరథునకుఁ జెప్పి ప్రతిన జేయఁబడిన యర్థమును వసిష్ఠుఁడు చెప్పుచుండుట చేతను కుమార్గము ననుసరించుచున్న రాజును గురువులగువారు శిక్షించి మంచిమార్గము నందు బ్రవేశపెట్టవలెననెడి ధర్మము సూచింపఁబడినది.

ఓ రాజా! విశ్వామిత్రుఁడు స్వయముగ రాక్షసులను నిగ్రహించుట యందు సమర్థుఁడైనను నీ పుత్రుని హితము కొరకు నిన్ను యాచించుచున్నవాఁడని యెఱుగుము.

రాజన్గోభి ర్ద్విజై ర్వేదై స్సతీభి స్సత్యవాదిభిః,
అలుబ్ధై ర్దాన శీలైశ్చ సప్తభి ర్ధార్య తే మహీ. 16½

ఓ రాజా! గోవుల వలనను, బ్రాహ్మణుల వలనను, వేదముల వలనను పతివ్రతలవలనను, సత్యమునుఁబలుకు వారివలనను, లుబ్ధత్వము లేని వారివలనను, దానశీలు రగువారివలనను - అను నేడుగురి వలనను భూమి నిలువఁబడి యున్నదని యెఱుఁగుము (కాన నీవు సత్యపరిపాలనము చేయుమని భావము)

మహీభరణఖిన్నస్య తే విశ్రాంతిపదం త్విదమ్,
యదభీష్టార్థ సంసిద్ధి ప్రీతార్థి ముఖవీక్షణమ్. 17½

భూభారముచే ఖేదము నొందుచున్న నీకు, అభీష్టము నెఱవేఱుటచే సంతోషించుచున్న యాచకుల ముఖసందర్శనమే విశ్రాంతి స్థానమని యెఱుఁగుము.

ఏష విగ్రహవా న్ధర్మః ఏష వీర్యవతాం వరః,
ఏష బుద్ధ్యాఽధికో లోక స్తపసశ్చ పరాయణమ్. 18½

ఈ విశ్వామిత్రుఁడు మూర్తీభవించిన ధర్మము. పరాక్రమ వంతులలో నగ్రేసరుఁడు బుద్ధిమంతులలో శ్రేష్ఠుఁడు, లోకమునఁదపము చేయువారల కితఁ డాదర్శ పురుషుఁడని యెఱుఁగుము.

ఏషోఽస్త్రం వివిధం వేత్తి త్రైలోక్యే సచరాచరే,
నైతదన్యః పుమాన్వేత్తి న చ వేత్స్యతి కశ్చన. 19½

ఈ విశ్వామిత్రుఁడు సమస్త శస్త్రాస్త్రముల నెఱిఁగిన వాఁడు. ఇతని కంటె నస్త్రముల నెఱిఁగిన పురుషుఁడు వేఱొకఁడు లేఁడు. ఉండబోఁడు. ఈ విషయము లోకములందును ప్రసిద్ధము.

ఏవం వీర్యో మహాతేజా కౌశిక స్త్వాం హి యాచతే,
న రామ గమనే బుద్ధిం విక్లబాం కర్తు మర్హసి. 20½

ఇట్టి మహా పరాక్రమ వంతుఁడు, మహాతేజస్సంపన్నుఁడునగు విశ్వామిత్రుఁడు నిన్ను యాచించుచున్నాడు కనుక యాతని వెంట రాముఁడు వెళ్లిన భయము కలుగునని యాతురత చెందకుము

అస్మి న్మహాసత్త్వతమే మునీంద్రే
స్థితే సమీపే పురుషస్య సాధో,
ప్రాప్తేఽపి మృత్యా వమరత్వ మేతి
మాదీనతాం గచ్ఛ యథా విమూఢః. 21½

ఓ దశరథ మహారాజా! మహాప్రభావ సంపన్నుఁడగు నీ విశ్వామిత్ర మహర్షి సమీపమందుండగా సామాన్య పురుషుఁడును, మృత్యుపీడ నొందక యమరత్వము నొందుచున్నాఁడు. మృత్యువు సమీపించినను చెక్కు చెదరఁడు. అతనిచే రక్షింపఁబడుచున్న నీకుమారున కెంత మాత్రము భయము కలుగదు. కాన నజ్ఞునివలె నీవు దైన్యము నొందకుము.

కిం చ ద్విజమనః క్షోభా ద్రఘువంశోఽస్త మేష్యతి,
తస్మా త్కీర్తి వినాశం చ కులనాశం విచార్య చ,
రామభద్రః ప్రేషణీయో కౌశికేనసహ త్వయా. 22-23

ఇదియునుం గాక బ్రాహ్మణ మనస్సు సంక్షోభించిన యెడల నీ వంశమునకే చేటు వాటిల్లును. కనుక కీర్తినాశమును, కుల నాశమును విచారించుకొని విశ్వామిత్రునితోఁగూడ రామునిఁబంపుట శ్రేయస్కరము.

వసిష్ఠస్య వచ శ్శ్రుత్వా రాజా కించి త్ప్రసన్నధీః,
భ్రూసంజ్ఞయా వామదేవం పరిపప్రచ్ఛ తన్మతమ్. 24

దశరథుఁడు వసిష్ఠుని వాక్యములమ విని కొంచెము నిర్మలమగు మనస్సు కలవాఁడయి నీ అభిప్రాయ మేమని వామదేవుని కనుసంజ్ఞచే నడిగెను. (వామదేవుఁడు చెప్ప నారంభించెను.)

***కౌశికో యాచక స్త్వంతుదాతా రక్ష్యోఽధ్వరో మహాన్,**
రక్షితా యది రామ శ్చే ద్వయం తుష్టిం లభేమహి. 25

వా|| * ఏతేన యాచక దాతృప్రయోజనాదికం సమాలోచ్య పరిహారో న యుక్త ఇత్యుక్తం భవతి

ఓ రాజా! విశ్వామిత్రుఁడు యాచకుఁడును, నీవు దాతవును, గొప్ప క్రతువు రక్షింపఁదగినదియును, రాముఁడు రక్షకుఁడు నైనపుడు మే మందరము సంతోషించెదము.

యాచక స్వాంతసంతుష్టే స్సుఖహేత్వపరం నృప,
న హి తిష్ఠతి భూమ్యాంత ద్రామం సంప్రేషయ ద్రుతమ్. 26

ఓ రాజా! భూమియందు యాచకజనులను సంతోషపెట్టుట కంటె సుఖ హేతువు మరియొకటి కానరాదు. కాన రాముని శీఘ్రముగఁ బంపుటయే నా యభిమతము.

కించ బ్రహ్మర్షి కోపేన సంపద్దీనా భవిష్యతి,
ఇందిరా బ్రహ్మశాపేన పురా సాంతర్హితా భవత్,
యస్యాః కటాక్షమాత్రేణ జగదైశ్వర్యసంయుతమ్. 27½

అదియునుంగాక బ్రాహ్మణులు కోపించిన యెడల సంపదయును హీనమగును. ఏలక్ష్మియొక్క కటాక్షము చేత జగమంతయు నైశ్వర్యముతోఁ దులతూగునో యా లక్ష్మీయును పూర్వమొకప్పుడు బ్రాహ్మణ కోపముచే నంతర్ధానము నొందెను. (దుర్వాసుని శాపముచే స్వర్గలక్ష్మి తిరోహిత యయ్యెనని గ్రహింప వలయును)

అసారః ఖలు సంసారః శరీరమతి భంగురమ్,
సారేతరేఽస్మి న్సంసారే కీర్తిం స్వర్గఫలం బుధాః,
ప్రవదం త్యపకీర్తిం చ నరకం కథయంతి తే. 28-29

ఓ రాజా! సంసారము సారహీన మయినది. శరీరము క్షణభంగురము. అట్టి నిస్సారమగు సంసారమునందుఁ గీర్తిని స్వర్గమును, నపకీర్తిని నరకము గాను పండితులు చెప్పుదరు. (స్వర్గతుల్యమగు కీర్తిని పాడు చేసికొనకుమని భావము)

సత్యదానాదిభిః పూర్వే మార్గ మిక్ష్వాకవో దివః,
కృత్వాఽవినశ్వరీం కీర్తిం శ్రేయాశ్చాప్యగమన్నృప,
తద్వంశీయయశస్త్వం చ పరిపాలయ సర్వథా. 30½

యాచక దాతృ ప్రయోజనాదికము నాలోచించి పరిహారము యుక్తము కాదనియెడి ధర్మము దీనివలన సూచింపఁబడినది.

ఓ రాజా! పూర్వులగు ఇక్ష్వాకు వంశపు రాజులందరు సత్యదానాదులచే స్వర్గమునకు మార్గము నేర్పఱచి శాశ్వతమగు కీర్తిని శ్రేయస్సునుఁ బొందిరి. నీవును తద్వంశ మర్యాదను, సత్ కీర్తిని సర్వవిధములచే గాపాడుము.

రామం సంప్రేషయ క్షిప్రం మునినాసహ పార్థివ,
కౌశికస్య ప్రసాదేన శుభం స్యా దాత్మజస్య తే. 31½

ఓ రాజా! విశ్వామిత్రునితోఁగూడ వెంటనే రామునిఁబంపుము. నీపుత్రునకు విశ్వామిత్రుని యనుగ్రహము చేత శుభము చేకూరఁగలదు.

*ఇతి తస్య వచ శ్శ్రుత్వా రాజా నిర్మలహృ త్తతః,
అంగీచకార రామస్య గమనం కౌశకేన సః. 32½

ఈ ప్రకారము వామదేవుఁడు చెప్పఁగా విని దశరథుఁడు నిర్మలాంతఃకరణము కలవాఁడై విశ్వామిత్రునితో ఁగూడ రాముఁడు వెళ్లుట కంగీకరించెను.

తతో దశరథం నీత్వా రహః ప్రోవాచ కౌశికః,
అలంహి రామచంద్రేఽపి బాలోఽయ మితి తే మతిః.
దుష్టానాం నిగ్రహార్థాయ శిష్టానాం పాలనాయ చ,
అవతీర్ణోన సందేహ స్తవ గేహే నృపోత్తమ. 33-34½

పిమ్మట విశ్వామిత్రుఁడు దశరథునకు రహస్యముగా నిటులఁ జెప్పెను. ఓ దశరథా! ఈ రాముని యందు బాలుఁడను భావము చాలును. ఈ రాముఁడు దుష్టులను నిగ్రహించుటకును శిష్టులను రక్షించుటకును నీ గృహమునం దవతరించెను. సందియము లేదు.

న మాత్రా న త్వయా రాజన్ శోకః కార్యోఽత్ర చాణ్వపి,
యాగపూర్త్యై తవ సుతం త్వర్పయిష్యా మ్యహం పునః. 35½

---

* అనేన మంత్రిణా సమయే కృతో హితోపదేశః భూఘ్నా రాజ్ఞాఽంగీకర్తవ్య ఇతి సూచితం. తథాచ కామం దకః సజ్జమాన మకార్యేషు నిరుంధ్యుర్మంత్రిణో నృపమితి.

మంత్రులు సమయమునందుఁజేసిన హితోపదేశమును నభివృద్ధిఁ గోరెడు రాజులు వినవలయు ననెడి ధర్మము సూచింపబడినది. అవ్విధముగానే కామందకుఁడును చెప్పియున్నాడు. (ఏమన) అకృత్యముల యందుఁ బ్రవేశించిన రాజును మంత్రులు నిరోధించి మంచి మార్గమును బోధింప వలెను.

ఓ రాజా! నీవు గాని, రాముని తల్లియగు కౌసల్యగాని లేశమాత్రము విచారింపవలసిన పని లేదు. నా యజ్ఞము పూర్తి యగుట తోడనే నీ పుత్రుని దిరిగి తీసికొని వచ్చి నీ కర్పింప గలను.

తచ్ఛాపభీతో రాజాఽపి నీయతా మిత్యుదీర్య సః,
కౌశికేన పునః ప్రాహ గద్గద స్వరవాన్ వచః. 36½

విశ్వామిత్రుడు శపించునని భయము కలవాడై దశరథుడు రాముని దీసికొని వెళ్లుడని విశ్వామిత్రునితో జెప్పి తిరిగి గద్గద స్వరముతో నమ్మహర్షితో నిటులఁ బలికెను.

అపుత్రోఽహం పురా బ్రహ్మన్ బహుభిః కామ్యకర్మభిః,
మునిప్రసాదా దధునా పుత్రవా నస్మి కౌశిక. 37½

ఓ బ్రహ్మర్షీ! పూర్వమునందు నేను పుత్ర సంతానము లేని వాడనై యనేకములగు కామ్య కర్మలను జేసి ఋష్యశృంగ మహర్షియనుగ్రహము చేతను నిప్పటికి పుత్రవంతుడ నైతిని.

తస్మా త్పుత్రవియోగం తు సోఢుం శక్ష్యామి నో మునే,
త్వమేవ జానాసి మునే నీత్వా సంప్రేషయ ద్రుతమ్. 38½

ఓ విశ్వామిత్ర మహర్షీ! ఆ కారణము వలన నేను పుత్ర వియోగమును సహింపకుంటిని. నీకునుఁ దెలిసియే యున్నది. కాన నీవు తీసికొని వెళ్లి శీఘ్రముగఁ బంపుము.

ఇత్యేవ ముక్తో రాజానం విశ్వామిత్రోఽబ్రవీత్పునః,
సమాప్తే యజ్ఞశ్చ పున ర్నేష్యే రామం తవాంతికమ్. 39½

ఈ ప్రకారముగా దశరథుడు చెప్పఁగా విశ్వామిత్రుడు తిరిగి పలికెను. ఓ రాజా! యజ్ఞము పూర్తియగుట తోడనే నీ సమీపమునకు రాముని దీసికొని రాగలను.

ఇత్యుక్తో మునినాథేన రాజా సంతుష్టమానసః,
ప్రాహిణో ద్రామ మానేతుం దూతం త్వరితగామినమ్. 40½

ఈ ప్రకారము విశ్వామిత్రుఁడు చెప్పఁగా దశరథుఁడు సంతుష్ట మనస్సు కలవాఁడై త్వరితముగా వెళ్లునట్టి దూతను రామునిఁ దీసికొని రమ్మని పంపెను.

నివేదితోఽథ దూతేన రామో లక్ష్మణసంయుతః,
కృత స్వస్త్యయనో మాత్రా ధనుర్బాణసమన్వితః.
పితు రంతిక మాగత్య స్మితశోభిముఖాంబుజః,
ప్రథమం పితరం పశ్చాన్మునీ మాన్యైకమానితౌ,
తతో విప్రాం స్తతో బంధూ న్ప్రణనామ యథావిధి. 42-43

అనంతరము దూతచే తెలుపఁబడిన వృత్తాంతము కలవాఁడై రాముఁడు తల్లిగారికి నమస్కరించి యామె యాశీర్వాదము నొంది ధనుర్బాణములను ధరించి లక్ష్మణ సమేతుఁడై తండ్రిగారి సమీపమునకు వచ్చి చిఱునగవుతో నొప్పుచున్న ముఖపద్మము కలవాఁడై ముందు తండ్రికిని పిమ్మట వసిష్ఠ విశ్వామిత్రులకును పిదప బ్రాహ్మణులకును బంధువులకును యథావిధిగ నమస్కరించెను.

ఉత్సంగే పుత్ర తిష్ఠేతి వదత్యథ మహీపతౌ,
భూమౌ పరిజనాస్తీర్ణే సోఽంశుకేఽథ న్యవిక్షత. 44

ఓ పుత్రుఁడా! ఒడిలోఁ గూర్చుండుమని దశరథుఁడు చెప్పినను రాముఁడట్లు కూర్చొనక పరిజనులచేఁ భూమిపై పరుపఁబడిన రత్నకంబళి మీఁద కూర్చుండెను.

రాజా :

పుత్ర ప్రాప్తవివేకస్త్వం కల్యాణానాం చ భాజనమ్,
జడవ జ్జీర్ణయా బుద్ధ్యా ఖేదాయాఽఽత్మా న దీయతామ్. 45

దశరథుఁడు రామునితో నిటులఁ బల్కెను. ఓ పుత్రా! నీవు వివేక వంతుడవును సమస్త శుభములను నొందదగిన వాఁడవునై యుండియు మందబుద్ధివై యివ్విధంబున దైన్యంబునకు లోబడకుము.

వసిష్ఠః :

కి మతద్జ్ఞ ఇవాజ్ఞానాం యోగ్యే వ్యామోహసాగరే,
వినిమజ్జసి కల్లోలబహుళే జాడ్యశాలిని. 46

అనంతరము వసిష్ఠుఁడు రామునితో నిటులఁ బలికెను. ఓ రామా! అజ్ఞానులకుఁదగినట్టియు, జడత్వముచే నొప్పుచున్నట్టియు పరంపరలచే విస్తృత మైనట్టియు నగు మోహమనెడి సముద్రమున అజ్ఞానివలె నెందులకు నీవు మునుగు చున్నావు? (అని అడిగెను).

కౌశికః :

యథాఽభిమతమాశుత్వం బ్రూహి ప్రాప్స్యసి చానఘ,
సర్వ మేవ పున ర్యేన భేత్స్యంతే త్వాం తు నాథయః. 47

రాముఁడు తండ్రికిని వసిష్ఠునకునుఁ గూడ సమాధానమునుఁ జెప్పకుండుటను జూచి విశ్వామిత్రుఁడు రాముని నిటులఁబ్రశ్నించెను. ఓ రామా! మనోవ్యాధి ఏది నిన్ను బాధింపకుండ నుండునో యట్టి నీ యభిమతమును జెప్పుము. నీవు దానినిఁ బొందఁగలవు.

ఇతి పృష్టో మునీంద్రేణ సమవోచ రఘూత్తమమ్,
విఖ్యాత స్తీర్థయాత్రార్థ ముర్వీమంబుధిమేఖలామ్.
సముద్భూతో మనసి మే విచార స్తేన కౌశిక,
భావేష్వరతి రాయాతా పథికస్య మరుష్వివ,
శామ్యతీదం కథం దుఃఖ మితి తృప్తోఽస్మి చింతయా. 48-49½

ఈ ప్రకారముగా విశ్వామిత్రునిచే నడుగఁబడిన వాఁడై రామచంద్ర మూర్తి తన మోహమునకుఁ గారణమునుఁ జెప్పుచున్నాఁడు. ఓ మహాత్మా! నేను తీర్థయాత్రార్థమై భూమినంతయుఁ దిరిగితిని. తీర్థయాత్రలను సేవించుట వలన నా మనస్సునందుఁ దత్త్వవిచారము కలిగెను. ఆ తత్త్వ విచారము చేతనే బాటసారికి నిర్జల ప్రదేశముల యందువలె నాకు విషయోపభోగములయం దభిరుచి తగ్గెను. నే నీ సంసార రూపమగు దుఃఖ మెటుల శాంతించునని పరితపించు చుంటిని.

జాయతే మృతయే లోకో మ్రియతే జననాయ చ,
కింనా మేదం బత సుఖం యేయం సంసార సంతతిః. 50

రాముఁడు తనకు గలిగిన వైరాగ్యమునే వివరించుచున్నాఁడు. ఈ సంసారము సుఖమగునా? అయ్యో, ఎంతమాత్రము కాదు. పుట్టిన వాఁడు తప్పక మృతినొందును. చచ్చిన వాఁడు తప్పక పుట్టును. కనుక నిది దుఃఖమే.

*మోహయన్తి మనోవృత్తిం ఖండయంతి గుణావళిమ్,
దుఃఖజాలం ప్రయచ్ఛన్తి విప్రలంభపరాశ్శ్రియః. 51½

మహాత్మా! సంపదలు మనస్సును భ్రమపెట్టుచున్నవి. గుణములను నశింప(జేయుచున్నవి.కనుక వంచన స్వభావము కల యీ సంపదలను నమ్మరాదు.

ఉన్మత్త ఇవ సంత్యజ్య యాత్యకాండే శరీరకమ్,
ఆయుః పల్లవకోణాగ్ర లంబాంబుక్షణ భంగురమ్. 52½

సంపదవలెనే యాయువు కూడ సుఖకరము కాదని చెప్ప(బడుచున్నది. మహాత్మా! చిగురుటాకుకొనయందున్న మంచు బిందువు స్థిరము కానట్లు ఆయువు స్థిరము కాదు. పిచ్చిపట్టిన వా(డు తటాలున దేనినైనను విడుచునట్లు శరీరము నాయువు అకస్మాత్తుగ విడిచి పోవుచున్నది. (అంతరము నందు) పిచ్చిపట్టిన వానిని జనులు తటాలున విడుచునట్లు దేహము నాయువు శీఘ్రముగ విడిచి పోవును.

అహంకారవశా దాప దహంకారా దురాధయః,
అహంకారవశా దీహానాహంకారాత్పరో రిపుః. 53½

అహంకారము సర్వక్లేశములకు మూల భూతమగుట వలన అహంకారము అనర్థ దాయకమని చెప్ప(బడుచున్నది. మహాత్మా! అహంకారము వలననే సమస్తమగు నాపదలును మనఃక్లేశములును రాగద్వేషాదులును కలుగుచున్నవి. ఇట్టి యహంకారమే మనస్సునందు(గల రోగము.

---

* నను శ్రీమతాం కిందుర్లభ మితి న్యాయేన సంపదైవ తవాభీష్టం సేత్స్యతి కిమర్థం విచారయసీ త్యాశంకాయా మాహ మోహయన్తీతి. అపిచ ధన మాయు రహంకార స్తృష్ణా చేతో వపు స్తథా, బాల్యం చ యౌవనం యోషి జ్జరా కాలశ్చ చింత్యతే ఇత్యాదినా ధనాదయః క్రమాద్విచార్యంతే ప్రథమం ధనం విచార్యతే.

శ్రీమంతులకు దుర్లభమైనది లేదను న్యాయము చేతను సంపద చేతనే నీ యభీష్టము సిద్ధింప(గలదు కదా, ఏల యీ విచారమని విశ్వామిత్రు(డనునేమోయని ముందుగనే రామచంద్రమూర్తి మోహయంతి యను శ్లోకము చేత సమాధానము చెప్పుచున్నా(డని యెఱు(గనగును. ఇంతియే కాక ధనము, ఆయువు, అహంకారము, తృష్ణ, చేతస్సు, శరీరము, బాల్యము, యౌవనము, స్త్రీ, ముదిమి, కాలము - ఈ పదింటియందలి దోషమును గురించి క్రమముగ(జెప్ప(దల(చి ముందుగ ధనమునందున్న దోషమును మోహయంతి యను శ్లోకముచే(జెప్పుచున్నాడు.

అప్యబ్ధిపానా న్మహత స్సుమేరూన్మూలనా దపి,
అపి వహ్న్యశనా త్సాధో విషమ శ్చిత్తనిగ్రహః. 54½

అహంకారమువలె చిత్తము కూడ దోషహేతువగుట చే దుఃఖకారణమని చెప్పఁబడుచున్నది ఓ విశ్వామిత్ర మహర్షీ!మనో నిగ్రహము గొప్పదియగు సముద్రపానము కంటెను, అగ్నిని భక్షించుటకంటెను, దుష్కరమైనది (ఇట్టి మనస్సు నన్ను దూరముగా విషయముల లోనికిఁదీసికొని పోవుచున్నది యని భావము)

యన్నశక్నోతి తత్రాఽపి ధత్తే తాండవినీ గతిమ్,
నృత్యత్యానందరహితా తృష్ణా జీర్ణేవ నర్తకీ. 55½

సర్వ ప్రపంచమును భ్రమింపఁజేయుచున్న యాశయు నింద్యమని చెప్పఁబడుచున్నది ఆశ వృద్ధవేశ్యవలెఁ దనకు సాధ్యము కాని విషయములందు బ్రయత్నించుచున్నది చూచువారలకు సంతోషము కలుగఁ జేయని విదముగా నాట్యము చేయుచున్నది.

రక్తమాంసమయస్యాస్య సబాహ్యాభ్యంతరే మునే,
నాశైకధర్మిణో బ్రూహి కైవ కాయస్య రమ్యతా. 56½

శరీరమునందలి దోషమునుఁ జెప్పుచున్నాఁడు ఓ మహామునీ! చూచిన మాత్రంబుననే విసుగు పుట్టింపఁజేయునదియును, నెత్తురు మాంసము మొదలగునవియే లోపల వెలుపలఁ గలదియును, నాశనము నొందుటయే ముఖ్యధర్మముగాఁ గలదియై యుండెడి యీ శరీరముయొక్క రమ్యత యెట్టిదో చెప్పుము?

అశక్తి రాపద స్తృష్ణా మూకతా మూఢబుద్ధితా,
గృధ్నుతా లోలతా దైన్యం సర్వం బాల్యే ప్రతిష్ఠితమ్. 57½

బాల్యము నందలి దోషమునుఁ జెప్పుచున్నాఁడు ఈగలు మొదలగు వానిని నివారించుటకు శక్తిలేక పోవుటయు, బాలక గ్రహాదుల వలన నాపదలును, దప్పిక చేతను బాధయును, తన సంకటముల నవల జెప్పికొనుటకు మూగితనమును, హితాహితవివేకంబు లేమియు, మూఢతయును, చూడఁబడిన యన్ని వస్తువుల యందు నభిలాషయు, చాంచల్యము, దైన్యము

కలిగియుండుటయు ఇట్టి దుఃఖసాధనము లన్నియు బాల్యమునందుండుట వలన బాల్యము దుఃఖకరమే యని భావము.

వినయ భూషిత మార్యజనాస్పదం
కరుణయోజ్జ్వల మావరితం గుణైః,
ఇహ హి దుర్లభ మంగ సుయౌవనం
జగతి కానన మంబరజం యథా. 58½

యౌవనమునందలి దోషము చెప్పఁబడుచున్నది. వినయముచే నలంకరింపఁబడినదై పెద్దలచే గౌనియఁడఁబడినదై కరుణతోఁగూడి ప్రకాశించునదియై, సద్గుణములచేఁ జుట్టుకొన బడినదై యొప్పారు మంచియౌవనము ఆకాశమున బుట్టిన యడవివలె నీ ప్రపంచమున దుర్లభమని భావము. (అనఁగా యౌవనమున, వినయము, సద్గుణములు, కరుణయు మొదలగునవి యుండుట యరుదని పర్యవసానము).

జన్మపల్వల మత్స్యానాం చిత్త కర్దమ చారిణామ్,
పుంసాం దుర్వాసనారజ్జుః నారీ బడిశపిండికా. 59½

స్త్రీ యందలి దోషము చెప్పఁబడుచున్నది. జన్మమనఁగా సంసారము. అదియే చిన్నకొలను, అందు చిత్తమను బురదలో సంచరించు చుండెడి పురుషులను మత్స్యములకు బంధహేతువులగు మలినవాసనలను గాలపు త్రాడులు, స్త్రీయే యా గాలపుకొనలయందుఁ గూర్పఁబడిన మాంసపు ముక్కయని భావము. (అనఁగా చేపలు మాంసపు ముక్కను తినవలెనని యాశతో నాగాలము చివరనున్న మాంసపు ముక్కనుఁ దినబోయి యా గాలములో చిక్కుకొనినట్లు పురుషులును స్త్రీవలలోఁబడిపోవుదురని భావము.

దాసాః పుత్రాః స్త్రియశ్చైవ బాన్ధవా స్సుహృద స్తథా,
హసంత్యున్మత్తక మివ నరం వార్ధక కంపితమ్. 60½

వార్ధక్యమునందలి దోషము చెప్పఁబడుచున్నది. ముదిమిచేత దేహమంతయు వణకుచుండెడి నరుని వాని సేవకులును, కొడుకులును, భార్య మొదలగు స్త్రీలును, బంధువులును, స్నేహితులును వెఱ్ఱిబట్టిన వానిని చూచినటుల జూచెదరని భావము.

జగజ్జీర్ణ కుటీ కీర్ణా న్నిక్షిపత్యుగ్రకోటరే,
క్రమేణ గుణవ ల్లోకమణీ న్మృత్యుసముద్గకే. 61½

కాలమునందలి దోషము చెప్పఁబడుచున్నది. ఈ ప్రపంచము యజమానుడు లేని పాతకొంప, దీనియందుఁ జల్లఁబడిన గుణవంతులగు జనులే నానావిధములగు మణులు.అట్టి మణులను నివారించెడివారు లేని కారణమున రత్నములను దీసికొని పోవ నిచ్చగల కాలమను దొంగవాఁడు వరుసగా నెత్తికొని భయంకర ముఖగుహ కల మృత్యువనెడి సంపుటములో వేయుచున్నాఁడు.

విషం విషయ వైషమ్యం న విషం విష ముచ్యతే,
జన్మాంతరఘ్నా విషయా ఏక దేహహరం విషమ్. 62½

విషయ దోషము చెప్పఁబడుచున్నది. విషము (వత్సనాభి మొదలగునవి) ఏ దేహిచేఁ దినఁబడునో యా దేహమునే చెఱచును, నిషిద్ధ విషయములను సేవించుట యను విషము జన్మాంతర సహస్రముల నైనఁజెఱచును. కావున విషంబునకంటె విషయవైషమ్యము సహింపఁగూడదనియని భావము.

యథా జానాపి భగవన్ తథా మోహనివృత్తయే,
బ్రూహి మే సాధవో యేన నూనం నిర్దుఃఖతాం గతాః,
వదత్యేవంతదా రామే విశ్వామిత్రో ఒభ్యభాషత. 63-64

ఓ మహాత్మా! సత్పురుషులు దేనిచేత దుఃఖరహితులైరో అతని నీ వెఱింగిన రీతిగా మోహనివృత్తి కొఱకు నాకుఁజెప్పుమా! అని రామచంద్ర మూర్తి విశ్వామిత్రు నడిగెను. అనంతరము విశ్వామిత్రుఁడు రామునితో నిటులఁ బలికెను.

న రాఘవ తవాస్త్యన్య ద్జ్ఞేయం జ్ఞానవతాంవర,
స్వయైవ సూక్ష్మయా బుద్ధ్యా సర్వం విజ్ఞాతవా నసి,
యుక్తిం కథయతు శ్రీమా న్వసిష్ఠో భగవానయమ్. 65½

జ్ఞానవంతులలో శ్రేష్ఠుఁడ వగు నో రామా! నీ వన్నియు నెఱింగిన వాఁడవై యుంటివి. కావున వేఱుగాఁదెలియవలసినది యొకటియు లేదు. నీవు స్వయముగ సూక్ష్మబుద్ధి చేతనే సర్వమును దెలిసికొంటివి. అయినను నీ వడిగితివి కాన వసిష్ఠుఁడు దీనికిఁదగిన సమాధానమును జెప్పుఁగాక యని యనెను.

తతో వసిష్ఠో భగవా నుత్పత్తి విషయం తథా,
స్థితిప్రకరణం చాపి నిర్వాణాదీ న్యుదీర్య చ,
పునఃప్రోవాచ తం రామం జ్ఞాతతత్త్వం రఘూత్తమమ్. 66-67

అనంతరము పూజ్యుఁడగు వసిష్ఠుఁడు రామునకు, ఉత్పత్తిస్థితి నిర్వాణ విషయములనుఁ జెప్పి తత్త్వమునుఁ దెలిసిన యా రామునితో ఁదిరిగి యిటుల ఁబలికెను.

యుక్త్యా వై చరతో జ్ఞస్య సంసారో గోష్పదాకృతిః,
దూరసంత్యక్త యుక్తేస్తు మహావర్త్మార్ణవోపమః. 68

ఓ రామా! జ్ఞానరూప మగు యుక్తిచే సంచరించువారికి సంసారము గోష్పదము వంటిది (అనఁగా సులభముగా సంసారమునుఁ తరింపవచ్చును.) జ్ఞానయోగమును దూరముగా విడచిన వానికి సంసారము గొప్ప సుళ్ళతోఁ గూడిన మహాసముద్రము వంటి దని యెఱుఁగుము.

మహానుభావ సంపర్కా త్సంసారార్ణవలంఘనే,
యుక్తి స్సంప్రాప్యతే రామ దృఢా నౌరివ నావికాత్. 69

ఓ రామా! మహానుభావులతో సహవాసము చేయుటవలన సంసార సముద్రమును దాటుటకు నావికుని వలనఁ బడవకువలెఁ దగిన యుక్తి లభించును.

పరమేష్ఠి ముఖా దేవా జనకాద్యా నరా యథా,
లోకవృత్తేష్వసంసక్తా యథా పద్మాని వై జలే.
లోక సంగ్రహ కార్యార్థం కర్మ కుర్వంతి సర్వదా,
తథా త్వమపి నిష్కామః కర్మాచర రఘూత్తమ. 70-71

ఓ రామా! బ్రహ్మాది దేవతలును జనకుఁడు మొదలగు మానవులును జ్ఞానులయ్యును నీటి యందుఁ బచ్చితామరాకులవలె సంసారము నందును సంసక్తులు కాక లోక సంగ్రహార్థమై యెల్లప్పుడు వ్యావహారిక కర్మలను జేయు విధముననే, నీవును ఫలాపేక్షా రహితుఁడవై యసంసక్తుఁడవై లోక సంగ్రహార్థమై వ్యావహారిక కర్మలను జేయు చుండుము.

అథ సర్వాణి కార్యాణి జ్ఞాతతత్త్వో గత వ్యథః,
కర్తు మంగీచకా రాథ నిష్కామో జనకో యథా. 72

అనంతరము రామచంద్ర మూర్తి వసిష్ఠోపదేశముచేఁ దత్త్వమునుఁ దెలిసికొని మనస్తాపమును విడిచి నిష్కాముఁడగు జనకుఁనివలెఁదానును వ్యావహారిక కార్యములను లోక సంగ్రహార్థమై చేయుటకు సమ్మతించెను.

అథ రాజా దశరథః ప్రాహ రామ మిదం వచః,
పుత్ర! గత్వా కౌశికేన తద్యాగం రక్షతా ద్భవాన్.
ఇత్యుక్తో రాఘవో ఒప్యాహ రాజానం మధురం వచః,
శిరసా ధారయిష్యామి త్వదాజ్ఞాం చ తదానతమ్. 73-74

అనంతరము దశరథ మహారాజు రామునితో నివ్విధముగఁ బలికెను. కుమారా! నీవు విశ్వామిత్ర మహర్షితోఁగూడ వెళ్లి యమ్మహాత్ముని యాగమును నిర్విఘ్నముగ రక్షింపుమని చెప్పెను.ఇట్లు తండ్రి చెప్పఁగా విని రాముఁడు తండ్రితో నివ్విధముగ మధురముగఁబలికెను, ఓ తండ్రి! నీయానతిని, విశ్వామిత్రుని యానతిని శిరసా వహింతును.

ఇత్యుక్త్వా పితరం రామః ప్రాప్తుం మాత్రాశిషం తతః,
కౌసల్యా భవనం గత్వా నత్వా ఒఒహ జననీం తదా.
అంబ! పిత్రా నియుక్తో ఒహం కౌశికాధ్వర రక్షణే,
తస్మాద్గచ్ఛామి మునినా విధే హ్యాశిష మంబ! మే,
ఇత్యుక్త్వా మాతృసాన్నిధ్యే వసతి స్మ రఘూత్తమః. 75-76½

ఈ ప్రకారముగాఁ దండ్రితోఁ జెప్పి రాముఁడు తల్లి యాశీర్వాదమును బొందఁగలందులకు గౌసల్యాభవనమునకు వెళ్లి 'తండ్రియగు దశరథుఁడు విశ్వామిత్ర యాగ రక్షణార్థమై నియమించెను. నా కాశీర్వాదమును జేయుము, వెళ్లివచ్చెదను - అని రామచంద్ర మూర్తి తల్లితోఁజెప్పి యామె సాన్నిధ్యమునందు నిలువఁబడి యుండెను.

కౌసల్యా రాఘవం స్వాంకే నివేశ్య ముదితా ఒవదత్,
ఋతే బ్రాహ్మణ కార్యా ద్వై కిమన్యత్కార్యమస్తి తే.

గత్వా కృత్వా మునేః కార్యం శుభం కీర్తిం చ శాశ్వతీమ్,
మునిప్రసాదా ల్లభతాం భవాన్విజయ మాత్మజ! 77-78½

అప్పుడు కౌసల్య రాముని(దన ఒడిలో(గూర్చుండ(బెట్టుకొని సంతోషముతో నిటుల(బలికెను. పుత్రా! బ్రాహ్మణకార్యము కంటె వేఱుగ(జేయ(దగిన యుత్తమకార్య మేమియున్నది? కాన నీవు మహర్షితో వెళ్లి యమ్మహర్షి కార్యమును(జక్కపెట్టి యమ్మహాత్ముని యనుగ్రహమువలన శుభములను, శాశ్వత కీర్తిని, విజయములను పొందెదవు గాత! యని యాశీర్వదించెను.

*కృతస్వస్త్యయనో మాత్రా త్వేవం రామో సలక్ష్మణః,
పితు రంతిక మాగత్య నత్వ తం చ తదాశిషమ్.
ప్రాప్య పశ్చా ద్వసిష్ఠాద్యా న్గురూ న్నత్వా తదనుజ్ఞామ్,
ప్రాప్య చాథ ధనుర్బాణాన్ ధృత్వా పితర మాయయౌ. 79-80½

ఈ ప్రకారముగా(దల్లియగు కౌసల్యచే నాశీర్వదింప(బడిన వా(డై రామచంద్ర మూర్తి లక్ష్మణ సమేతు(డై తిరిగి తండ్రియొద్దకు వచ్చి తండ్రికి నమస్కరించి తండ్రియాశీర్వాదము నొంది పిదప వసిష్ఠాది మహర్షులకు నమస్కరించి వారి యనుజ్ఞను(గై కొని దనుర్బాణ సమేతు(డై తండ్రియొద్దకు వచ్చెను.

---

*అనేన గురుజనైః స్వస్త్యయన పూర్వకమేవ మహాఫలకార్యాయ ప్రేషణీయ ఇతి సూచితమ్. తథా చ ఐతరేయ బ్రాహ్మణమ్. తే దేవా అబ్రువన్ గాయత్రీ త్వం న ఇమం సోమం రాజాన మాహర ఇతి సా తథేత్యబ్రవీత్. తాం వై మా సర్వేణ స్వస్త్యయనే నానుమంత్రయధ్వమితి తథేతి సోదపతత్ తాం దేవాః సర్వేణ స్వస్త్యయనే నానుమంత్రయన్త స్వస్త్యేవ గచ్ఛేతి, స్వస్తి పున రాగ చ్ఛేతి.

తత్రాపి ప్రథమం మాతృకృత మంగళ ప్రతిపాదనేన ఇతర కృతమంగళాపేక్షయా మాతృకృత మంగళస్యావశ్యకతా వ్యతిరేకే ణాన్వయేన చ సూచితా. వ్యతిరేక స్తావత్ పాండవా న్జేతుకామో దుర్యోధనః శివమాశంస మే మాతః యుధ్యమానస్య శత్రుభిః ఇత్యష్టాదశాహాన్యపి స్వమాతరం గాంధారీం ప్రార్థితవాన్ సాచ యతో ధర్మస్తతో జయ ఇతి వదన్తీ మంగళం న కృతవతీ. న చ తదభావాదేవ విపరీతం ఫలం ప్రాప్తవాన్. అయమర్థో మహాభారతే స్త్రీ పర్వణి పుత్ర శతవధజనితామర్షేణ పాండవాన్ శప్తు ముద్యుక్తాం గాంధారీం సాంత్వయతా వ్యాసేన స్పష్టీకృతః. తథాహి న కోపః పాండవే కార్యో గాంధారి! శమ మాప్నుహి. ఉక్తా స్యష్టాదశాహా.

పుత్రేణ జయ మిచ్ఛతా శివ మాశంస మే మాతః యుధ్యమానస్య శత్రుభిః. సా తథా వాచ్యమానా త్వం కాలేకాలే జయైషిణా ఉక్తవ త్యసి గాంధారి యతో ధర్మ స్తతో జయ ఇతి.

అన్వయస్తు అయోధ్యాకాండే శాపితాఽసి మమప్రాణైః కురు స్వస్త్యయనం మమ ఇతి మాతృమంగళ మేవ రామః ప్రార్థితవాన్ తస్మై సాఽపి యం పాలయసి ధర్మం త్వం ధర్మ స్త్వామభిరక్షతు. ఇతి మంగళం వితతాన. తేన శుభ ఫలం ప్రాప్తవా న్రామ ఇత్యన్వయ.

ఇచ్చటఁగౌసల్యాదేవి యాగరక్షణార్థమై వెడలఁబోవు తనపుత్రున కాశీర్వాదములనుఁజేసినది యని చెప్పుటచేతఁ దల్లిదండ్రులు మొదలగు వారు తమపుత్రులు మహాకార్యమును సాధించుటకు బోవు నప్పుడు ఆశీర్వాదపూర్వకముగానే పుత్రునిఁ బంపవలయు ననెడి ధర్మము సూచింపఁబడినది. ఆ విధముగానే యైతరేయ బ్రాహ్మణము నందు ఁగన్పడుచున్నది. ఏమనఁగా ఒకప్పుడు దేవతలు గాయత్రిని సోమలతను ఁదెచ్చి పెట్టుమని ప్రార్థింపగా నామె యా విధముగానే తెచ్చెద నని చెప్పి దేవతలారా! మీరలందరును నన్నాశీర్వదింపవలయునని యా గాయత్రి దేవతలతోఁజెప్పఁగా దేవతలందరును గాయత్రిని నివ్విధముగ నాశీర్వదించిరి. ఏమనఁగా ఓ గాయత్రి! నీవు శుభముగా వెళ్లుదువు గాక! నీవు శుభముగా వచ్చెదవు గాక! నీకు జయము కలుగుఁగాక యని

అందులో ముందుగా మాతచేఁ జేయఁబడిన మంగళమునుఁజెప్పుటచే నితరులచేఁ జేయఁబడిన మంగళములకంటె మాతృమంగళమున కావశ్యకత వ్యతిరేకము చేతను, అన్వయము చేతను సూచింపఁబడినది. వ్యతిరేకమైతే చెప్పఁబడుచున్నది. (వ్యతిరేక మనఁగా మంగళము లేకపోవుట వలన విపరీత ఫలము కలుగుట) పాండవులను జయింపఁగోరిక గల దుర్యోధనుఁడు తల్లియగు గాంధారియొద్దకు వచ్చి, తల్లీ! శత్రువులతో యుద్ధము చేయఁబోవు నాకు ఆశీర్వాదమునుఁ జేయుమని భారత యుద్ధమునఁబదునెనిమిది దినములును ప్రార్థించుచునే యుండెను. ఆగాంధారియును 'ఎచ్చట ధర్మముండునో యచ్చట తప్పక జయము కలుగు గాక"యని చెప్పినదే కాని మంగళమునుఁ జేయక పోయెను. మాతృమంగళము లేకపోవుటవలననే దుర్యోధనుఁడు విపరీతఫలమును బొందెను. ఈ సంగతి మహాభారతమున స్త్రీ పర్వమున నూర్గురు పుత్రులు మరణించినందువలనఁగలిగిన కోపముచేఁ బాండవులను శపింపఁ నుద్యుక్తురాలగు గాంధారి నోదార్చునపుడు వ్యాసుఁడు స్పష్టీకరించెను. (ఏమనఁగా)

స్వపుత్రం మూర్ధ్న్యుపాఘ్రాయ రాజా దశరథః ప్రియమ్,
దదౌ కుశికపుత్రాయ సుప్రీతే నాంతరాత్మనా. 81½

అప్పుడు దశరథుఁడు పుత్రుని శిరము మూర్కొని సంతుష్టాంతరంగముతో ఁదన ప్రియపుత్రుఁడగు రాముని విశ్వామిత్రున కిచ్చెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయ భాగే
సప్తమ సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయ భాగమున
సప్తమ సర్గము సమాప్తము.

++++++

గాంధారి! నీవు పాండవుల యందు ఁగోపమునుఁ బూనకుము. శాంతినిఁ బొందుము. నీ పుత్రుఁడు శత్రువులతో యుద్ధమునకు వెళ్లుచుఁ బదునెనిమిది దినములయందును మంగళమునుఁ జేయుమని నిన్నెన్ని విధములఁ బ్రార్థించినను నెచ్చట ధర్మముండునో యచ్చట జయము కలుగును. " అని చెప్పుచు వచ్చితివి కాని మంగళమునుఁ జేయక పోతివి. కాన ధర్మమున్నచోట జయము కలిగెను. నీవు పాండవుల మీద నాగ్రహింపకుము (అని వ్యాసుఁడు గాంధారితోఁజెప్పెను) అన్వయము చెప్పఁబడుచున్నది.

(అన్వయ మనఁగా మాతృ మంగళముండినచోట శుభఫలము కలుగుట యని యర్థము) అన్వయవిషయము అయోధ్యకాండ నందు స్పష్టము కాఁగలదు. (యేమనఁగా) రాముఁడు వనవాసము వెళ్లునపుడు తల్లియగు కౌసల్యయొద్దకు వచ్చి తల్లీ! అరణ్యమునకు వెళ్లుచున్న నాకు మంగళమునుఁ జేయుమని ముందుగా మాతృమంగళము నే రాముఁడు ప్రార్థించెను. ఆ కౌసల్యయును రాముని కొరకు నీవిధముగ మంగళమునుఁజేసెను. (యేమనఁగా) ఓ పుత్రా! యేధర్మమును నీ వెప్పుడ నుపరిపాలించు చున్నావో యా ధర్మమే నిన్ను సర్వవిధముల రక్షించుగాక యని (కాన మాతృమంగళమునుఁబొంది వెళ్లిన రామునకు శుభము కలిగె నననది యన్వయము).

అష్టమ సర్గః - ఎనిమిదవ సర్గ

అథ పిత్రార్పితం రామం సమాదాయ సలక్ష్మణమ్,
సిద్ధాశ్రమం సంప్రతస్థే విశ్వామిత్రో మహామునిః. 1

అనంతరము విశ్వామిత్రుఁడు, తండ్రియగు దశరథునిచే నప్పగింపఁబడిన లక్ష్మణ సహితుఁడగు రాముని వెంట నిడుకొని సిద్ధాశ్రమమునకుఁబ్రయాణ మయ్యెను.

స్వకార్య సిద్ధే స్సంతుష్టా దేవా స్స్వస్థానత స్తయోః,
వవర్షుః పుష్పవృష్టిం తేఽనాదయన్ దుందుభీ నపి. 2

అప్పుడు దేవతలు తమ కార్యము సిద్ధించినందుకు (తమ కార్యమేమనఁగా దశరథుఁడు రాముని బంపనిచో తాటకా సుబాహు మారీచాదులవలన నుపద్రవములు కలుగుచునే యుండును. రాముఁడు బయలు దేరినందున రాక్షసోపద్రవములు తగ్గును. కాన తమ కార్యము సిద్ధించె ననిభావము) సంతోషించిన వారలై రామలక్ష్మణుల మీఁదను ప్రయాణ సమయమున బుష్పవర్షమును గురిపించిరి. మఱియు దేవతలు సంతసముతో దుందుభులను మ్రోఁగించిరి.

*యథా స్కందో విశాఖో ద్వౌ రుద్రం బ్రహ్మాణ మశ్వినౌ,
యథాఽన్వగాతాం శ్రీ రామ లక్ష్మణౌ కౌశికం తథా. 3

---

*అత్ర స్కంద విశాఖౌ రుద్ర పుత్రౌ. తతోఽభవచ్చతు ర్మూర్తిః క్షణేన భగవాన్ప్రభుః స్కందో విశాఖ శ్శాకశ్చ నైగమేషశ్చ పృష్ఠతః - ఇతి భారతే. ఏతేన ప్రథమోపమానేన యథా కుమారౌ పితరం నిర్భయమనుసరత స్తథా రామ లక్ష్మణౌ విశ్వామిత్రం వినా నవ్యఇతి భియం నిర్భయమను సరత ఇతి బ్రహ్మాణ మశ్వినౌ యథేతి ద్వితీయోపమానేన యథా మహతాం పృష్ఠతః యాదృశమర్యాదా మవలంబ్య బాలా గంతవ్యాస్తాదృశ మర్యాదయా రామలక్ష్మణౌ వినయేన గచ్ఛత ఇతి చ ధ్వన్యతే అనేన మహాంత మనుసృత్య గంతవ్య మితి.

స్కందుఁడు విశాఖుఁడు అను బాలురు రుద్రు ననుసరించినటులను, అశ్వినీ దేవతలు బ్రహ్మదేవుని ననుసరించి నటులను శ్రీ రామలక్ష్మణులు విశ్వామిత్రుని ననుసరించి వెళ్లుచుండిరి.

[1]అధ్యర్ధ యోజనం గత్వా సరయ్వా దక్షిణే తటే,
రామేతి మధురాం వాణీం విశ్వామిత్రో ఽభ్యభాషత. 4

[1]విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను వెంటనిడుకొని సరయూనదికి దక్షిణ భాగపుటొడ్డున నాఱుక్రోసుల దూరము వెళ్లి యచ్చట రామచంద్రమూర్తితో మధురముగ నిటులఁ బలికెను.

*గృహాణ వత్స! సలిలం మాభూ త్కాలస్య పర్యయః,
మంత్రగ్రామం గృహాణ త్వం బలా మతిబలాం తథా. 5

రామచంద్రా! నీవు జలమును స్పృశింపుము. ఆలస్యము చేయకుము. బల అతిబల యను మంత్రముల నుపదేశించెదను. గ్రహింపుము(అని విశ్వామిత్రుఁడు రామునితోఁ జెప్పెను.)

ఇచ్చట స్కంద విశాఖులనువా రెవరనఁగా రుద్రుని పుత్రులని యెఱుఁగనగును. అవ్విధమున భారతమునఁ జెప్పఁబడినది. (ఏమన) భగవంతుఁడు క్షణకాలములో స్కందుఁడనియు, విశాఖుఁడనియు, శాకుఁడనియు, నైగమైళుఁడనియు నాలుగు రూపములు కలవాఁడయ్యెనని. ఈ మొదటి యుపమానముచేత కుమారులు తండ్రితో నెటుల నిర్భయముగ వెళ్లుదురో యా ప్రకారము రామలక్ష్మణులు విశ్వామిత్రునితో నిర్భయముగ వెళ్లిరని తెలియఁబడుచున్నది. అశ్వినీ దేవతలు బ్రహ్మ నుసరించి వెళ్లినట్లు వెళ్లిరని చెప్పు నీ రెండవ యుపమానముచే బెద్దల వెనుక భాగమున పిల్లలెట్టి మర్యాదతో వెళ్లవలయునో యవ్విధముగ వినయ విధేయతలతో బెద్దల ననుసరించి వెళ్లవలయునని నీతియు సూచింప విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులు వెళ్లిరను విషయము సూచింపఁబడుచున్నది.

[1]అధ్యర్ధ యోజనం గత్వా ఇత్యనేన గోప్రతారతీర్థ పర్యంతం గతా ఇతి భావః.

[1]అధ్యర్ధ యోజనదూరము వెళ్లిరని చెప్పుచే గోప్రతారతీర్థము పర్యంతము వెళ్లిరని భావము.

*మా భూత్కాలస్య పర్యయ ఇత్యనేన సూర్యాస్తమయో భవిష్యతి. రాత్రౌ మంత్రోపదేశః న కర్తవ్యః శీఘ్రం జలం సంస్పృశేతి కౌశికః రామం ప్రేరయామాస. ఏతావతా అభిజిల్లగ్నే

అయోధ్యాయా నిష్క్రమ్య తయోర్బాలత్వాత్ షట్క్రోశ పర్యంతం గమనస్య పంచఘంటావసరో భవేత్ తస్మాదస్తమాన సమయస్య గోప్రతార తీర్థ మాగత ఇతి ద్యోత్యతే అత్ర బలాతి బలేనామ సిద్ధమంత్రౌ సిద్ధోనామ మంత్ర గ్రహణ కాల ఏవ సిధ్యతీతి (పురశ్చరణాదినైర పేక్ష్యేణ ఫలప్రద ఇతిభావః) మంత్రస్తు పంచవిధః సిద్ధస్సు సిద్ధః అర్థః పౌరుషః శాబరశ్చేతి తత్ర సిద్ధోనామ ధ్యానమాత్ర ఫలప్రద ఇతి (తదుక్తం) మంత్రః పంచవిధ సిద్ధ స్సుసిద్ధార్థౌచ పౌరుషః శాబరశ్చేతి త త్రాద్యో ధ్యానమాత్ర ఫలప్రద ఇతి.

అత్ర బలానామ ఉత్సాహ బలవృద్ధి హేతుభూతః క్షుత్పిపాసానివర్తకః పరశస్త్ర సహిష్ణుతాపాదకో మంత్రవిశేషః. తదుక్తం - ఉత్సాహ బలయో ర్వృద్ధిః పరశస్త్ర సహిష్ణు అబాధః క్షుత్పిపాసాభ్యాం యత స్సా కథితా బలా, ఇతి అతిబలానామ శత్రోరస్త్ర స్ఖాలిత్య హేతుః తస్యైవ కర్మోపాయ వైయర్థ్యాపాదకో మంత్రవిశేషః, తదుక్తం - యతః పరాస్త్ర స్ఖాలిత్యం ద్విష్మనః కాయ కర్మణామ్, స్వోపాయానాం మమోఘత్వం భవే త్సా ఇతి బలాస్మృతా ఇదం విద్యాద్వయం జ్ఞాతమాత్రం సిద్ధికరం నృణాం విష్ణు రేతద్ద్వయం స్మృత్వా జితవా న్మధుకైట భావితి.

ఆలస్యము చేయకుము అని చెప్పుట చేతను సూర్యాస్తమయ మగుననియు రాత్రి యందు మంత్రోపదేశము చేయఁగూడదు. కాన వెంటనే జలమును స్పృశించుమనియు విశ్వామిత్రుని భావమని తెలియు చున్నది. ఇందువలన నేమి తెలియ ఁబడుచున్నదనఁగా మధ్యాహ్న కాలమున అభిజల్లగ్నమున అయోధ్యనుండి బయలు దేరినట్లును, ఆఱుక్రోసుల దూరము నడుచుటకు నైదుగంటలకాలము పట్టును కాన నైదు గంటల కాలమునకు గో ప్రతారతీర్థము చేరిరని తెలియఁబడుచున్నది. ఇచ్చట బల, అతిబల యను మంత్రములు సిద్ధములనియు తెలియనగును, సిద్ధమనఁగా మంత్రమును గ్రహించిన కాలమునందే సిద్ధించుచున్నది. (అనఁగా పురశ్చరణ మక్కరలేకయే ఫలమునిచ్చునది యని భావము.) మంత్రము ఐదు విధములు 1. సిద్ధము 2 సుసిద్ధము 3 అర్థము 4 పౌరుషము 5 శాబరము. వానిలో సిద్ధము ధ్యానమాత్రము చేతనే ఫలము నిచ్చునది యని యెఱుఁగనగును, అవిధముననే మంత్ర శాస్త్రమునందుఁ జెప్పఁబడినది.

ఇచ్చట మంత్రమునకు బల యను నామ మెందునకు వచ్చిన దనఁగా ఉత్సాహమునకు బలమునకుఁ గారణ భూతమైనదియును, క్షుత్పిపాసలను బోఁగొట్టునదియును బరులచేఁ బ్రయోగింపఁబడిన శస్త్రాస్త్రములను సహింపఁ జేయునదియును గాన బల యను నామము సార్థము. అవ్విధముననే మంత్ర శాస్త్రమునఁజెప్పఁబడినది. అతిబల యనఁగా శత్రువు యొక్క అస్త్రములకు స్ఖాలిత్యము కలుగఁ జేయునదియును శత్రువుల జ్ఞాన కర్మోపాయములకు వ్యర్థతను గలుగఁజేయు నదియును తన యుపాయములకు సఫలత్వములును జ్ఞాతము లగుట తోడనే సిద్ధినిఁగలుగఁజేయుననియు బూర్వము విష్ణువు ఈ రెండు మంత్రములను జపించి మధుకైట భాసురులను జంపెననియుఁ జెప్పఁబడినది.

పితామహసుతే హ్యేతే విద్యే తేజ స్సమన్వితే,
*దదామి తవ కాకుత్థ్స! సదృశ స్త్వం హి ధార్మిక! 6

*ఓ రామచంద్రా! మహాతేజస్సు కల యీ బలాతిబలలను విద్యలు రెండును బూర్వము బ్రహ్మపుత్రికలు. లోకోపకారార్థము అస్త్ర రూపములయ్యె నా రెండు విద్యలు నీకు నే నిచ్చెదను. ధార్మికుఁడవగు నోరామా నీవు ఈ మంత్రోపదేశమునకు ధగిన వాడవు. (అని కౌశికుఁడు రామునితోఁ జెప్పెను.)

*తతో రామో జలం స్పృష్ట్వా ప్రతిజగ్రాహ తే మునేః,
తతస్తే రజనీం తత్రాయాపయ న్సుసుఖం త్రయః. 7

*అనంతరము రామచంద్ర మూర్తి స్నానాచమనాదులను జేసి విశ్వామిత్రుని వలన పై రెండు మంత్రములను నుపదేశమును బొందెను. పిమ్మట నా ముగ్వురును సుఖముగ నా రాత్రి నచటనే గడిపిరి.

---

*సదృశ స్త్వంహి ధార్మిక ఇతి - త స్యాయ మాశయః. హేరామా మహామంత్ర జపిత్రూణాం యాదృక్షుచిత్వాది గుణాస్స్యాతవ్యాస్తాదృగ్గుణా స్త్వయి సంతి. తస్మాత్పాత్ర భూ ఽసి. సత్పాత్ర దానకర్తుర్యాదృశీ గతిరుత్తమా భవే త్తాదృశీ మమ త్వత్తో భవిష్యతీతి న చ. రామ స్యోపదేశకరణేన లక్ష్మణ స్యాప్యుపది దేశేతి మంతవ్యమ్. పితామహసుతే, ఇత్యేన న సామాన్యభూతే, ఇతి. తేజస్సమన్వితే ఇత్యనేన ఏతన్మంత్ర బలాత్ పరధ్యానేఽపి తవ రాక్షసా అపకారం న కర్తుం శక్నువంతీతిచ ధ్వన్యతే.

నీవు తగినవాఁడవని చెప్పిన విశ్వామిత్రుని యభిప్రాయమిది యై యున్నది. ఓ రామా మహామంత్రమును జపించువారల కుండవలసిన శుచిత్వాదిగుణములు నీయందున్నవి. కాన నీవు తగినవాడ వని యాశయము. మఱియు సత్పాత్రయందు దానము చేసినవాని కెట్టి యుత్తమగతి కలుగునో యట్టి యుత్తమగతి నీవలన నాకు గలుగుననియు విశ్వామిత్రుని యభిప్రాయ మైయున్నది. ఇచ్చట రామున కుపదేశము చేసె ననుటచే లక్ష్మణునకు నుపదేశించును ననియే యూహింపనగును. ఈ విద్యలు బ్రహ్మపుత్రిక లని చెప్పుటచే సామాన్యవిద్యలు కావనియు దేజస్సు కలవని చెప్పుటచే పరధ్యానముగా నున్నప్పుడును రామునకు రాక్షసులు అపకారమును జేయుటకు సమర్థులు కారనియు సూచిత మగుచున్నది.

అనే నాచార్యేణ సదృశశిష్యే నియమోపదేశ పూర్వక మంత్రోపదేశః కర్తవ్యః శిష్యేణాపి కృతస్నానాచమనేన గురునియమేన మంత్రం గ్రాహ్య మితి ధర్మ స్సూచితః.

ఇందువలన తగిన శిష్యుఁడు దొరికినపుడు గురువు మంత్రోపదేశమును జేయవలెననియు శిష్యుఁడు స్నానాచమనాదులను జేసి గురువు జెప్పిన నియమములతో మంత్రమును గ్రహించవలెననియు ధర్మము సూచిత మగుచున్నది.

శయానం పర్ణసంస్తరే - ఇత్యనేన శిష్యాణాం మహత్త్వేఽపి గురోరధికభోగవాంఛా నహి కదాఽపి స్యాత వ్యేతిచ సూచితమ్.

రామచంద్ర మూర్తి తృణపర్ణశయ్యయందు నిద్రించు చుండెనని చెప్పుటచే శిష్యులెంత గొప్పవారైనను గురువు కంటె నధికభోగముల ననుభవించు కోరిక యెప్పుడు నుండ కూడదను ధర్మము సూచింపఁబడినది.

ప్రభాతాయాంతు శర్వర్యాం విశ్వామిత్రో మహామునిః,
అభ్యభాషత కాకుత్థ్సం శయానం పర్ణసంస్తరే. 8

అరుణోదయ సమయమున విశ్వామిత్రుఁడు ముందుగ లేచి తృణ పర్ణశయ్యయందు నిద్రించుచున్న రామునితో నిటుల బలికెను.

*కౌసల్యా సుప్రజా రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే,
ఉత్తిష్ఠ నరశార్దూల! కర్తవ్యం దైవ మాహ్నికమ్. 9

కౌసల్యా దేవికి సత్సంతాన మగు రామచంద్రా! ప్రాతస్సంధ్యాకాలమైనది ఓ మానవోత్తమా లెమ్ము. ఆహ్నికకృత్యములు చేయవలసియున్నవి.

---

* కౌసల్యా సుప్రజేతి అనేన పూర్వోత్థా ఇతి స్మృతిసిద్ధం పూర్వోత్థానాదిక మధ్వశ్రమేణాకుర్వన్నపి శిష్యః ఆచార్యేణ ప్రబోధ్య నిత్యకర్మసు నియోజ్య ఇతి ధర్మ స్సూచితః అత్రసూర్యోదయాత్పూర్వ మేవ కౌశిక స్తూత్థాయ సూర్యోదయసమయే నిద్రాళోః ప్రాయశ్చిత్త విధానాత్ నిద్రావశంగతం రామ ముత్థాపయతి. సూర్యోదయ సమయే నిద్రాళోః దోషవిశేషః ప్రతిపాదితః. తథాహి - సుప్తే యస్మిన్నస్తమేతి సుప్తే యస్మిన్నుదేతి చ అంశుమా నభి నిర్ముక్తాభ్యుదితౌ తౌ యథాక్రమమ్ ప్రాయశ్చిత్తమకుర్వాణౌ యుక్తౌతౌ మహ తైనసా ఇతి. కౌసల్యా సుప్రజేత్యత్ర సుశబ్దేన మాతాపిత్రనుమతావపి, కౌశికేనాహం నగచ్ఛేయం తేనసహ కంధమూలాదికం భుక్త్వా నవసేయం నహి స్థండిలే శయన మప్యాచరేయమితి చంద్రః వదతిచే ద్విశ్వామిత్రో వా కింకరిష్యతి న కిమపి కరిష్యత్యేవ మాతాపిత్రో ర్వాక్యంతు నోల్లంఘనీయమితి లోకస్య రామః బోధయితు మేవనిరతః తస్మాత్సు ప్రజేతి.

అత్ర కౌసల్యా సుప్రజా ఇతి విశేషణం పరశురామవ్యావృత్త్యర్థ మితి జ్ఞేయం కౌసల్యా దశరథయో రుభయో రపి తపః ఫల త్వేనావతీర్ణ త్వేఽపి కథం కౌసల్యా సుప్రజా ఇత్యుక్తిరితిచే దుచ్యతే "మాతా పుత్రస్య భూయాంసి కర్మాణ్యారభతే ముదా "ఇత్యుక్త రీత్యా 'మాతృదేవో భవ, పితృ దేవో భవ' ఇత్యుక్త్వా మాతుః ప్రాధాన్యోక్తేః 'పితుర్దశగుణం మా' తేతి స్మృతేశ్చ యద్వా కౌసల్యాదశరథయో ర్మహదంతర మస్తి దశరథోహి 'అహం వేద్మి మహాత్మాన 'మితి పరత్వేన' సవేద్యమా నేఽపి తదకించి త్కృత్వం 'దుఃఖేనోత్పాదిత శ్చాయం న రామం నేతుమర్హ' సీతి రామే పుత్రత్వం మన్వానో వశిష్ఠసంధుక్షితహృదయో రామం ప్రేషితవాన్. కౌసల్యాతు కేవలం వాత్సల్య పరాఽపి ద్రుతం సాదరం ప్రేషితవతీ తదిదం తారతమ్య మవ లోక ముదితహృదయో ముని రాహ కౌసల్యాసుప్రజా ఇతి.

రామే త్యనేన స్వాపకాలిక సౌందర్య ముచ్యతే. యద్వా రామః ఏతాదృశ సౌందర్య యుతం త్వాం ప్రసూతవతీ కౌసల్యా సుప్రజాఖ ల్వితి వా నిద్రావశం గత రామముఖ సౌందర్యం దృష్ట్వా కౌశికః రామ మాహ - ఏక ద్వి త్రిదినేషు త్వత్రావాసా దేవ మయి కృతార్థం మన్వానేసతి ఏతాదృశం ప్రసూతవతీ త్వజ్జననీ కీదృశీ ధన్యేతి స్తౌతి.

పూర్వా సంధ్యా ప్రవర్తతే - పూర్వా సంధ్యా యథా దివాకరం జనితవతీ తథా కౌసల్యారామ దివాకరం త్వాం జనితవతీతి భావః. యద్వా మాతృవత్పూర్వ సంధ్యా

మప్యుపలాలయేతి భావః. యద్వా - ఆదిత్య స్యేవ తవాప్యయం విరోధి నిరసనారంభసమయ ఇతి భావః యద్వా అజ్ఞానాంధ కారో గతః భవత్సాక్షాత్కారో మే జాత ఇతిభావః. యద్వా అద్య మే సఫలం జన్మ సుప్రభాతా చ శర్వరీ యదున్నిద్రాబ్జపద్మాక్షం విష్ణోర్ద్రక్ష్యా మ్యహం ముఖ మిత్యనుసంధేయమ్.

ఉత్తిష్ఠ - నిద్రాశ్రీ రవలోకితా ప్రబోధశ్రియమ ప్యవలోకితు మిచ్ఛామీతి భావః.

నరశార్దూల - నరశ్రేష్ఠతయా భవతాఽపి సంధ్యోపాసనీయా యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జన ఇత్యుక్తేః. యద్వా ఉత్తిష్ఠ నరశార్దూల - ఆశ్రిత విరోధి నిరసన శీలస్య కిం నిద్రావకాశో ప్యస్తి ఉత్థానప్రయోజన మాహ కర్తవ్యం దైవమాహ్నికమ్ దేవేన సర్వేశ్వరేణ విహితం నిత్యకర్మానుష్ఠానం కర్తవ్యమ్. యద్వా దేవశబ్దో భవదర్థకః భవదీయం కర్మ భవదాజ్ఞారూపం కర్మమయా కర్తవ్యం తత్స్వీకు ర్వితి శేషః. యద్వా యజ్ఞాత్మకం మయాకర్తవ్య మిత్యర్థః.

* గురువు కంటె ముందుగా శిష్యుఁడు లేవవలయు నని ధర్మ శాస్త్రమున్నను మార్గాయాసము చేత గురువు కంటె ముందుగా శిష్యుఁడు లేవ లేక బద్ధకించినపుడు గురువు శిష్యుని లేపవలయు ననెడి ధర్మము ఇచ్చట సూచింపఁబడినది.

సూర్యోదయమునకుఁ బూర్వమునందే విశ్వామిత్రుఁడు లేచి సూర్యోదయ సమయమున నిద్రించు వానికి ధర్మశాస్త్రమునందుఁ బ్రాయశ్చిత్తము చెప్పఁబడిన హేతువుచే నా సమయమున నిద్రించుచున్న రాముని విశ్వామిత్రుఁడు లేపుచుండెను. సూర్యోదయ సమయమున నిద్రించు వానికి దోషవిశేషము శాస్త్రమునందు బ్రతిపాదింపఁబడెను. (ఎట్లన) ఎవ్వఁడు నిద్రించుచుండఁగా సూర్యుఁడుదయించునో, యెవఁడు నిద్రించు చుండఁగా సూర్యుఁడు అస్తమించునో అనఁగా సూర్యోదయమున నిద్రించు వాఁడును సూర్యాస్తమయ సమయమున నిద్రించు వాఁడు నని భావము) వారిద్దఱను అభ్యుదితుఁడనియు, అభినిర్ముక్తుఁడనియుఁజెప్పఁబడుదురు. వారలిద్దరు ప్రాయశ్చిత్తమును జేసికొనక పోయినచో గొప్పపాపము కలవారగుదురు.

ఈ శ్లోకమునకు విశేషార్థము వ్రాయఁబడినది. :-

కౌసల్యా సుప్రజా రామ = కౌసల్యా దేవికి సత్సంతానమైన రాముఁడా! (అని యర్థము) కౌసల్యా దేవికి సంతానమైన రాముఁడా అని చెప్పితే చాలునే, మంచిసంతానమైన రాముఁడా! అనుటలో విశేషమేమనఁగా తల్లిదండ్రులు విశ్వామిత్రునితో వెళ్లుటకు రామున కనుజ్ఞనిచ్చినను విశ్వామిత్రునితో వెళ్లనని కాని కందమూల ఫలాదులు మునితో బాటు భుజించి యుండలేనని కాని భూమిపైఁ బరుండలేనని కాని రామచంద్రమూర్తి పలికిన యెడల విశ్వామిత్రుఁడేమి చేయఁగలఁడు? (ఏమియుఁ జేయఁలేడు) అట్లుగాక తల్లిదండ్రుల వాక్యము నుల్లంఘించఁగూడ దని తలఁచి తన యనుష్ఠానముచే ఁదల్లిదండ్రుల వాక్యము నుల్లఘింపఁగూడదను ధర్మమును లోకమునకు రాముఁడు బోధించుటకే బయలు దేరెను. ఆ కారణము వలన విశ్వామిత్రుడు రాముని సంబోధించుటలో కౌసల్యా దేవికి సత్సంతానమైన రాముఁడా! యని సంబోధించెనని భావము.

ఇచ్చట రామా అని పిలిచిన చాలునే కౌసల్యా పుత్రుఁడగు రాముఁడా! అని పిలుచుటలో విశేష మేమనఁగా బరశురామునకు రామ యను మాట వర్తించును కాన పరశురాముని వ్యావృత్తికొరకుఁ గౌసల్యా పుత్రుఁడగు రాముఁడా యని పిలిచెను. రామచంద్ర మూర్తి కౌసల్యా దశరథులకిద్దఱకుఁదపః ఫలముగా నవతరించి నపుఁడు దశరథ పుత్రుఁడగు రాముఁడా యని పిలువకుండగ ఁకౌసల్యా పుత్రుఁడగు రాముఁడా యని పిలుచుటలో విశేష మేమనఁగా "తల్లి కుమారునకు విస్తారమైన

శుభకృత్యములను సంతోషముతో జేయనారంభించు ననియెడి స్మృతి వాక్యము వలనను 'తల్లిని దేవతనుగా భావింపుమని తండ్రికంటె ముందుగా తల్లిని శ్రుతి కొనియాడుట వలనను ప్రాధాన్యము తల్లికి చెప్పబడి యుండుట వలనను, నిదియును గాక తండ్రికంటె తల్లి పదిరెట్లు యెక్కువయను స్మృతి వాక్యమువలనను, కౌసల్యా పుత్రుఁడగు రాముఁడా! యని పిలిచెనని యెఱుఁగనగును. లేక కౌసల్యా దశరథులతో తారతమ్యె మెక్కువ యుండెను. ఎట్లన నేను రాముని మహాత్మునిగా నెఱుగుదునని విశ్వామిత్రుఁడెంత జెప్పినను దానిని లక్ష్య పెట్టక అరువది వేల సంవత్సరములకు పుట్టక పుట్టక యతి కష్టముచే రాముఁడు నాకు సంప్రాప్త మయ్యెను కాన రాముని నీవు తీసుకొని వెళ్ళతగదని దశరథుఁడు రామునియందు పుత్రభావమే తలఁచుచున్న వాఁడై తుదకు వసిష్ఠునిచే నిష్కల్మషముగాఁ జేయఁబడిన హృదయము కలవాఁడై విధిలేక రాముని బంపెను. కౌసల్య యన్నచో తండ్రికన్న నెక్కుడు వాత్సల్యము కలదైనను రాముని శీఘ్రముగ నిస్సందేహముగా విశ్వామిత్రుని కార్యమును నెరవేర్చుమని ప్రోత్సహించి కూడ పంపెను. కాన కౌసల్యాదశరథుల తారతమ్యమును విశ్వామిత్రుఁడెఱిఁగిన వాఁడు కాన దశరథపుత్రా యని పిలువక సంతోషముతో కౌసల్యా పుత్రుఁడా యని పిలిచెను.

కౌసల్యా పుత్రుఁడా యని పిలిచిన చాలును కాని, రామా యని కూడా చెప్పుటచే లోకోత్తర కరమైన సౌందర్యము కలవాఁడా యను భావము స్ఫురించుచున్నది. నిద్రించుచున్నపుడే ఇట్టి సౌందర్యముచే నొప్పుచున్నచో లేచినప్పుడు నీ సౌందర్య మెట్లుండునో కదా యని భావము,లేక రామ లోకాభి రాముఁడా! లోకోత్తరమైన సౌందర్యము కల నిన్ను కని నీ తల్లియగు కౌసల్యా దేవి సత్సంతానము కలది గదా! అనఁగా ధన్యాత్మురాలు కదా యని యర్థము చెప్పవచ్చును. అనఁగా విశ్వామిత్రుఁడు నిద్రించు చున్న రాముని ముఖసౌందర్యమును జూచి యిట్లనెను - రామా! రెండు మూడు దినములు నీ సహవాసము నాకు జేకూరుటచే నేనెంతయో కృతార్థుఁడనని నన్ను నేను తలచుకొన్నప్పుడు నిన్ను కని నీ ముచ్చటలను సర్వదా చూచుకొను చుండెడి నీతల్లి యగు కౌసల్య యెంత ధన్యాత్మురాలో కదా! అని విశ్వామిత్రుఁడు కౌసల్యా దేవి భాగ్యమును వర్ణించెనని భావము.

పూర్వా సంధ్యా ప్రవర్తతే - ప్రాతస్సంధ్య యేవిధముగ సూర్యుని గనెనో ఆవిధముగ కౌసల్యా దేవియును రాముఁడను సూర్యుని నిన్ను గనినదని భావము. లేక తల్లివలె ప్రాతస్సంధ్య సేవింపదగిన దని భావము. అటులచే నీకును శత్రువులను సంహరింపదగిన సమయమని భావము. లేక అజ్ఞానాంధకారము తొలఁగి నీ సాక్షాత్కారము కలిగిన దని భావము. లేక నా జన్మ సఫలమయ్యెను. వికసించిన తామరపుష్పము వంటి భగవంతుని ముఖమును చూచుట వలన రాత్రి సుప్రభాతము కలదయ్యె ననుభావ మను సందేయము.

ఉత్తిష్ఠ - నిద్రాకాలమునందలి శోభ చూడబడినది. మేల్కొని నపుడుండు శోభను జూచుటకు గోరుచున్నాను. కాన లెమ్ము.

నరశార్దూల - నరశ్రేష్ఠుడా యని చెప్పుట చేత రామచంద్రా! నీవు నరశ్రేష్ఠుండవు కాన లోకములో శ్రేష్ఠుఁడు దేని నాచరించునో యితరులును దానినే యాచరించెద రనెడి న్యాయముచేతను నీవును సంధ్య నుపాసింపవలెనని భావము. లేక ఉత్తిష్ఠ నరశార్దూల నీయాశ్రితుల విరోధులను సంహరించు స్వభావము కల నీకు నిద్రకవకాశ మెట్లు కలుగును? కాన లెమ్మని భావము. లేచుటకు ప్రయోజనము చెప్పుచున్నాడు. సర్వేశ్వరుఁడు దేవుని చేత విహితమైన నిత్య కర్మానుష్ఠానరూపమైన యాహ్నికకృత్యము చేయవలసి యున్నది, లేక దేవుఁడనఁగా నిచ్చట నీవే యని యర్థము. దైవమనఁగా నీ యాజ్ఞారూపమైన కర్మను చేయవలసియున్నది. దానిని స్వీకరించుటకు లెమ్మని భావము. లేక యాగ రూపమగు కర్మను నేను చేయ వలసి యున్నది. కాన లెమ్మని యర్థము.

*అథ తస్య వచ శ్శ్రుత్వా కౌశికస్య నరోత్తమౌ,
ఉత్థాయ మజ్జనం కృత్వా జేపతుః పరమం జపమ్. 10

అనంతరము రామలక్ష్మణులు విశ్వామిత్రుని వాక్యమును విని లేచి స్నానము చేసి సర్వోత్కృష్టమగు మంత్రమును జపించిరి.

---

*పరమం జపం జేపతు - రిత్యనేన గాయత్రీజపం కృతవంత విత్యర్థః న గాయత్ర్యాః పరం మంత్ర మితిన్యాయేన తస్మాత్పరం మంత్రం నాస్తి స్వోపాసకం త్రాయత ఇతి గాయత్రీతి సా స్వనామ నిర్వచనేన స్వోత్కృష్టతాం నివేదయతి. తజ్జపస్య ముఖ్యకాలస్తు సూర్యోదయాత్పూర్వం ఘటికాత్రయం ప్రాతస్సంధ్యా. సూర్యోదయాత్పరం ఘటికాత్రయ పర్యంతం ఉదయే త్వీశాన్య దిశాభిముఖం సాయం వాయవ్య దిశాభిముఖం సూర్యోదయా త్పరమర్ఘ్యం సూర్యోదయ పర్యంతం జపం ఉదయే తిష్ఠన్ సాయ ముపవిశన్ జపేత్. ప్రతిపచ్చతుర్థ్యష్టమీ చతుర్దశీ పూర్ణిమాదితిథిషు సాయం జపసంకోచం కుర్యాత్. ప్రాతస్సంధ్యావశా ద్రాత్రిపాపం సాయం సంధ్యావశా ద్దివాపాపం చ వినశ్యతి. ద్విజస్సంధ్యోపాస్తి రహితః శూద్ర ఏవ భవేత్. అపిచ సంధ్యా గ్రామా ద్బహిః కృతాచేత్ ఫల మధికం భవేత్. అస్యా అనధ్యయానాది దోషప్రసక్తి ర్నాస్తి. శాస్త్ర బద్ధః బ్రాహ్మణః గాయత్రీం జపన్నపి శ్రేష్ఠ ఏవ నిషిద్ధ కార్య కర్తా చతుర్వేదాధ్యేతాపి హీనఏవేతి మనుస్మృతౌ ప్రతిపాదిత మితి విజ్ఞేయమ్.

*సర్వోత్కృష్టమగు మంత్రమును జపించిరి యనుటచేత గాయత్రీ మంత్రమును జపించిరి యని తోచుచున్నది. గాయత్రి కంటె గొప్పమంత్రము లేదని స్మృతి చెప్పుచున్నది. గాయత్రి యను శబ్దమే వ్యుత్పత్త్యర్థము చేత తన సర్వోత్కృష్టతను దెలియఁజేయుచున్నది. తననుపాసించు వానిని రక్షించునది కాన గాయత్రీ యని చెప్పఁబడుచున్నది. గాయత్రీ జపమునకు ముఖ్యకాలము సూర్యోదయమునకుఁబూర్వము మూఁడుగడియల కాలము ప్రాత సంధ్య నారంభింపవలయుననియు, సాయం సంధ్యకు సూర్యాస్తమయానంతరము మూడు గడియల పర్యంతము నని చెప్పఁబడినది. ఉదయ కాలమున ఈశాన్య దిక్కున కభిముఖముగా జపముచేయవలయు, ననియు, సూర్యోదయ పర్యంతము జపమును, సూర్యోదయానంతరము అర్ఘ్యమును జేయవలెననియు ఉదయమున నిలిచియుండి జపించవలయుననియు సాయంకాలము కూర్చుండి జపించవలయు ననియు పాడ్యమి చతుర్థి అష్టమి చతుర్దశి పూర్ణిమాది తిథుల యందు సాయంకాలమున జపమును తగ్గించి చేయవలయు, ననియు ప్రాతఃకాలమున గాయత్రీజపము వలన రాత్రిపాపము నశించుననియు సాయం సంధ్య వలన బగటి పాపాలు నశించుననియు, చెప్పఁబడినది. ద్విజుఁడు (అనఁగా బ్రహ్మక్షత్రియ వైశ్యులు) గాయత్రీ మంత్ర జపమును జేసికొననిచో శూద్రుఁడగు ననియు, గ్రామమునకు వెలుపలఁజేయఁబడినచో ఫలమధికముగా నుండును. గాయత్రీ మంత్రజపమునకు అనధ్యయనాదిదోషప్రసక్తి లేదు. శాస్త్రమునకు ఁగట్టుబడి బ్రాహ్మణుఁడు గాయత్రీ మంత్ర మాత్రమును జపించిన శ్రేష్ఠుఁడనియు నిషిద్ధకార్యములను జేయువాఁడు నాలుగు వేదములను జదివినను హీనుఁడే యనియు మనుస్మృతియందు జెప్పఁబడినదని తెలియనగును.

కృతాహ్నికౌ మహావీర్యౌ విశ్వామిత్రం తపోధనమ్,
అభివా ద్యాభిసంహృష్టౌ గమనా యోన్ముఖౌ తతః. 11

ఆహ్నిక క్రియల నాచరించి మహాపరాక్రమ వంతులయిన నా రామ లక్ష్మణు లిరువురు తపోధనుఁడగు విశ్వామిత్రునికి నమస్కరించి ఆనందముతో బ్రయాణోన్ముఖు లయిరి.

తతో రాఘవ సౌమిత్రీ విశ్వామిత్ర మనుసృతౌ,
జాహ్నవీ సరయూసంగస్థలం సంప్రాప్య తౌ క్రమాత్,
తత్ర ఋష్యాశ్రమం దృష్ట్వా తద్వృత్తాంత మపృచ్ఛతామ్. 12½

అనంతర మా రామలక్ష్మణులు విశ్వామిత్రు ననుసరించి వెళ్లిన వారలై క్రమముగా గంగాసరయూ సంగమస్థలమును జేరి యచ్చట నొక ఋష్యాశ్రమమును జూచి యాశ్చర్యముతో తద్వృత్తాంతమును విశ్వామిత్రునడిగిరి.

తయో స్తద్వచనం శ్రుత్వా ప్రహస్య మునిపుంగవః,
*అబ్రవీచ్ఛ్రూయతాం రామ! యస్యాయం పూర్వ ఆశ్రమః. 13½

విశ్వామిత్ర మహర్షి యా రామలక్ష్మణుల వాక్యమును విని మందహాసము చేసి యీ యాశ్రమము పూర్వ మెవరిదో దాని వృత్తాంతమును — నూ! చెప్పెదను వినుమని చెప్ప నారంభించెను.

అత్ర రుద్రం తపస్యంతం కందర్పో ధర్షయ త్పురా,
*నిటలాక్షేణ సందగ్ధ స్సోఽ ప్యనంగ ఇతి శ్రుతః,
తస్యాయ మాశ్రమః పుణ్య ఇతి జానీహి రాఘవ! 14-15

---

*అనేన ప్రాతరుత్థానాదికం కృత్వా గుర్వభివాదనం కర్తవ్య మితి సూచితమ్. అభివాద న శీలస్య విశేషఫలమాహ మనుః "అభివాదనశీలస్య నిత్యం వృద్ధోపసేవినః, చత్వారి తస్య వర్ధంతే హ్యాయుః ప్రజా యశోబల మితి."

ఇందువలన ఉదయమున లేచి కాల్యముల నిర్వర్తించి గురువునకు నమస్కరింపవలెనని సూచింపఁబడినది అట్లే మనువును 'పెద్దలకు భక్తి విశ్వాసములతో సేవింప నమస్కరించు వానికి ఆయుస్సు, ప్రజ్ఞ, కీర్తి, బలము వృద్ధినొందునని చెప్పెను.

*ఏతేన మహాపురుషద్రోహిణో దుర్బలస్య స్వరూప నాశోఽపి భవతి, మహాపురుషద్రోహః సర్వదా న కర్తవ్య ఇతి సూచితమ్.

*పూర్వ మిచ్చట శంకరుఁడు తపము చేయుచుండఁగా మన్మథుఁడు తపో విఘ్నమును జేయుటకు రాఁగా మూఁడవ నేత్రాగ్నిచే నాతని దహింపజేసెను. అది మొదలు మన్మథుఁడు అనంగుఁడని ప్రసిద్ధి చెందెను. (అనంగుఁడనఁగా శరీరము లేనివాఁడని యర్థము) రామచంద్రా! యీ యాశ్రమము పవిత్రమగు స్థాణ్వాశ్రమ మని తెలిసికొనుము.

*అథ తత్రత్య మునిభిః పూజితా స్సర్వ ఏవ తే,
న్యవస న్సుసుఖం తత్ర స్థాణ్వాశ్రమపదే నిశి. 16

అనంతరము అయాశ్రమవాసులగు మునులచే వారలు పూజింపఁబడిన వారలై యారాత్రి స్థాణ్వాశ్రమముననే సుఖముగ నుండిరి.

త్రయ స్త దాశ్రమావాసిమున్యానీత సునౌకయా,
ప్రభాతే సరయూం తీర్త్వా క్రమా దేకం వనం గతాః. 17

పడవచే ప్రాతఃకాలమునందు ముచ్వురును నా యాశ్రమవాసులచేఁ దీసికొనిరాఁబడిన నౌకలోసరయూనదినిఁ దాటి క్రమముగా నొకవనమును జేరిరి.

తదా రామో వనం ఘోరం దృష్ట్వా పప్రచ్ఛ కౌశికమ్,
అహో గంతు మశక్యం వై కిం న్విదం దారుణం వనమ్,
త మువాచ మహాతేజా విశ్వామిత్రో మహామునిః. 18½

రామచంద్ర మూర్తి యప్పు డా ఘోర మగు నవ్వనమును జూచి విశ్వామిత్రుని ప్రశ్నించెను.ఓ విశ్వామిత్రా! నడచుటకు శక్యము కానిదియును, దారుణమైనదియునగు నివ్వనము ఏమిటి యని రాముడడుగగా మహాతేజశ్శాలి యగు విశ్వామిత్ర మహర్షి రామునితో నివ్విధముగఁ బలికెను.

---

*ఇందుచేఁ దెలిసికొనఁదగిన విశేష మే మనఁగా మహాపురుషులకు ద్రోహము చేయఁదలఁచిన దుర్బలునకు స్వరూపనాశ మగును. కాన మహాపురుషులకు ద్రోహము చేయఁగూడదని సూచితము.

*ఏతే నాతిథ్యభ్యాగతా స్స స్థానం ప్రత్యాగతా స్సర్వథా పూజనీయా ఇతి సూచితమ్. అన్నార్థేన వినా ధర్మ పురస్కరో య ఆగచ్ఛతి సోఽభ్యాగతః, అన్న మాత్ర ప్రయోజనో ఽతిథి రితి.

స్థాణ్వాశ్రమవాసులగు మునులు విశ్వామిత్రాదులను బూజించిరి యని చెప్పుట చేత తమ స్థానములకు వచ్చిన యతిథి యభ్యాగతులను సర్వవిధములచే బూజింపవలయుననెడి ధర్మము సూచితము. అతిథి యనఁగా అన్నార్థమై తమతావునకు వచ్చిన వాఁడనియు, అభ్యాగతుఁ డనఁగా ధర్మకార్యమును బురస్కరించుకొని తమతావునకు వచ్చిన వాడనియుఁదెలిసి కొనఁదగు.

*పురా వృత్రవధే రామ! మలేన సమభిప్లుతమ్,
క్షుధా చైవ సహస్రాక్షం బ్రహ్మహత్యా సమావిశత్. 19½

*ఓ రామచంద్రా! పూర్వము దేవేంద్రుఁడు వృత్రాసురుని సంహరించుట వలన క్షుధయును (విపరీతమైన యాకలి) బ్రహ్మ హత్యయును దేవేంద్రుని నావేశించెను.

త మింద్రం స్నాపయామాసు రేవా శ్చ పరమర్షయః,
సోఽస్మి న్దేశే మలం త్యక్త్వా దేవః కారూశమేవ చ,
వృత్రాభిద్రోహసంభూతం తతో హర్ష మవాప్తవాన్. 20-21

దేవతలును మహర్షులును దేవేంద్రుని పుణ్యతీర్థములయందు స్నానమును జేయించిరి. బ్రహ్మహత్యవలనఁ గలిగిన మలము (పాపము) కరూశమున్ను(ఆకలియును) నిచ్చట తొలగిపోగా నింద్రుఁడు సంతోషమును బొందెను.

---

*నను పురా మహేంద్రస్య వృత్రాసురహననేన బ్రహ్మహత్యా సంప్రాప్తేతి కథావర్ణన మే వాసంగత మిత్యత్రభాతి. వృత్రస్య బ్రాహ్మణత్వేఽపి గురుం వా బాలవృద్ధౌవా బ్రాహ్మణం వా బహుశ్రుతమ్ ఆతతాయిన మాయాంతం హన్యాదే వావిచారయన్ ఇతి మనువచన పర్యాలోచనయా తస్య యుద్ధే నిహతత్వా దింద్రస్య బ్రహ్మహత్యాదోషస్తు న సంభవేదేవ. ఏవంసతి బ్రహ్మహత్యా సంభవ కథాయా అసంభవే తన్నివృత్త్యుపాయకథన కథా సుతరా మసంగతేతిచేన్న.

ఉపరితనప్రమాణా న్యంగీకార్యాణ్యేవ. న తత్ర ద్వాపరః తదనువృత్త్యైవ భీష్మః పరశురామం హంతు ముద్యుక్తః. పరం త్విద మత్ర వృత్ర విషయే నాన్వేతి. కుతః ఇంద్రస్తు వృత్రం సంగరే న హతవాన్ మిత్రద్రోహి సన్హతవాన్, కథమితిచేత్ మహేంద్రస్య స్వస్యచ సంధిం కారయితుం సమాగతా న్మునీ న్ప్రత్యేవ మాహ. వృత్రః - భో మహర్షయః అర్ద్రాచ్ఛుష్కాత్తథాఽశ్మనః పాషాణా చ్ఛస్త్రాస్త్రవశాద్దివారాత్రౌ చ యథాఽహం వధ్యో న భవేయం తథా యూయం ప్రసాదం కురుత. తథాచే త్సంధి మంగీకరో మీతి. తేఽపి తథేతి తం ప్రత్యుక్త్వా నిర్గతా వాసవాంతిక మాగత్య సర్వమపి తస్మై ప్రావదన్. తదాది మఘవాపి సుఖేన స్థితః పరంతు పూర్వవైరం మనపి సంస్మర న్కదాచన సంధ్యాసమయే జలధిఫేనేన మురా ర్యధిష్ఠి తేనవృత్రం హతవాన్. ఏవం మిత్రద్రోహపూర్వకహననా ద్బ్రహ్మహత్యా మహేంద్రస్య సంబభూవ. తస్మాద్బ్రహ్మ హత్యా సంభవకథా సంగతైవేతి జ్ఞేయమ్.

పూర్వము వృత్రాసురుని సంహరించుటచే దేవేంద్రునకు బ్రహ్మహత్యాదోషము సంభవించె ననియు, నప్పుడు దేవతలు మహర్షులను, దేవేంద్రుని బుణ్యతీర్థములయందు స్నానము చేయించిరనియు, నిచ్చట స్నానము చేయించుట చేత దేవేంద్రుని మలము, అనగా పాపము నివృత్తి యయ్యెననియు, నందువలననే ఈ దేశమునకు మలదయను పేరు కలిగెననియు నిందు వర్ణింపఁబడినది.

మలదాశ్చ కరూశాశ్చే త్యేతౌ ఖ్యాతౌ తదాదితః. 21½

అది మొదలుకొని యీ దేశములు ఇంద్రుని పాపరూపమగు మలము పోయినది కాన మలదమనియు, ఇంద్రుని యాకలిపోయిన స్థలము కాన కరూశమనియు పేర్లతో నొప్పుచున్నవి.

కస్యచి త్త్వథ కాలస్య యక్షీ వై కామరూపిణీ,
బలం నాగసహస్రస్య ధారయన్తీ తదా హ్యభూత్.
ఇమౌ జనపదౌ నిత్యం వినాశయతి తాటకా,
క్రమాద్దేశా విమౌ రామ! మహారణ్యౌ సమౌ స్థితౌ. 22-23½

అనంతరము కొంతకాలమునకు స్వేచ్ఛాస్వరూపము కలదియు వెయ్యి యేనుగుల బలము కలదియునగు తాటక యను యక్షస్త్రీ యొకతె యున్నది.

ఇందుపైనొక యాశంక కలుగుచున్నది. ఏమనఁగా వృత్రాసురుఁడు బ్రాహ్మణుఁడైనను "గురువునుఁగాని, బాలునిఁ గాని, వృద్ధునిఁగాని, సమస్తశాస్త్రములను జదువుకొనిన బ్రాహ్మణునిఁ గాని శస్త్ర పాణియై తన పైకి వచ్చినపుడు విచారణ లేకుండనే వానిని సంహరింప వచ్చు". నను మనువచనము నాలోచించినచో వృత్రాసురుఁడు యుద్ధమునందుఁజంపఁబడిన వాఁడగుటవలన నింద్రునకు బ్రహ్మహత్యా దోషమే సంభవించనపుడు, బ్రహ్మహత్య సంభవించెనను కథయే యసంగత మగునపుడు బ్రహ్మహత్యా నివృత్త్యుపాయ వర్ణనమను కథ మఱియు నసంగతమని తోచుచున్నది అని యాశంక రాగా సమాధానము వర్ణింపఁబడుచున్నది.

పై మమవచనాదిరూపమగు ప్రమాణము లంగీకరింపవలసినవే. అందున సందియము లేదు. దాని ననుసరించియే భీష్ముఁడు గురువగు పరశరాముని జంపుట కుద్యమించెను. కాని యాపై ప్రమాణము లీవృత్రవధావిషయమై యన్వయింపవు. ఎందువలన ననగా దేవేంద్రుఁడు వృత్రాసురుని యుద్ధమునఁ జంపియుండలేదు. మిత్ర ద్రోహియై చంపెను.ఎట్లనగా దేవేంద్రునకు వృత్రాసురునకును సంధినిఁ జేయవలయు నని వచ్చిన మునీంద్రులతో వృత్రాసురుఁడిట్లుఁ జెప్పెను - ఓ మహర్షులారా! ఎండిన దానివలనను తడిసిన దాని వలనను చెట్టువలనను రాళ్లవల్లను శస్త్రాస్త్రములవల్లను రాత్రియందుఁ బగటియందును నేను చావకుండ నుండులాగున మీరలు నాకు వరమిచ్చినచో మీ రాయబారమును నే నంగీకరించెదనని వృత్రాసురుఁడు పలుకఁగా మహర్షులు నవ్విధముగానే వరమిచ్చి యచ్చటనుండి బయలు దేరి ఇంద్రుని సమీపమునకు వచ్చి యావృత్తాంతము నంతను వానికిఁజెప్పిరి. అది మొదలు దేవేంద్రుడును సుఖముగా నుండెను. కాని పూర్వవైరమును మాత్రము దేవేంద్రుఁడు మనస్సునందుంచుకొని యొకప్పుడు పగలు రాత్రికాని సంధ్యాసమయమున, తడిసినది కానిది యెండినది కానిదియు నగు సముద్రపు నురుగునందు విష్ణుశక్తి నావేశింపఁజేసి యా నురుగుతో వృత్రాసురుని మోసముతోఁజంపెను. ఈ ప్రకారము మిత్రద్రోహ పూర్వకముగాఁ జంపుటవలన దేవేంద్రునకు బ్రహ్మహత్యా దోషము సంభవించెను. ఆ కారణమువలనను బ్రహ్మహత్య సంభవించెననెడి కథావర్ణనము సంగతమే యని తెలియనగును.

ఆ తాటక సర్వ సమృద్ధితో నొప్పుచున్న ఈ మలద కరూశ దేశములను రెంటిని నిత్యము నశింపఁజేయుచున్నది. క్రమముగా నా దేశములు రెండును తాటకచే నశింపఁజేయఁబడి యివ్విధమున మహారణ్యములుగ నున్నవి.

ఇతి తస్య వచ శ్శ్రుత్వా మునిం ప్రప్రచ్ఛ రాఘవః.
యక్షాస్తు దుర్బలా ఏవం లోకోక్తి ర్వర్తతే మునే!
తత్రాపి యక్షకన్యాయాః కథ మేతాదృశం బలమ్. 24-25

ఈ ప్రకారము విశ్వామిత్రుఁడు చెప్పఁగా రామచంద్రమూర్తి విని సందేహము కలిగి విశ్వామిత్రుని దిరిగి ప్రశ్నించెను. ఓ విశ్వామిత్ర మహర్షీ! యక్షులు దుర్బలులనికదా వాడుక యున్నది. అందులో యక్షస్త్రీకి నిట్టి బల మెటుల గలిగెనో చెప్పుము.

ఇతి పృష్టో మునిః ప్రాహ పురావృత్తం తు రాఘవమ్. 25½

పై విధముగ రాముఁడు తన నడుగఁగా నప్పుడు విశ్వామిత్రుఁడు రామునితో తాటకయొక్కవృత్తాంతమును మొదట నుండియుఁ జెప్పఁ నారంభించెను.

సదాచారయుతో యక్ష స్సుకేతు ర్నామ వైపు రా,
నిరపత్య స్తపశ్చక్రే బ్రహ్మాణం ప్రతి రాఘవ. 26½

ఓ రామచంద్రా! పూర్వము సదాచార సంపన్నుఁడగు సుకేతుఁడను యక్షుఁడొకఁడుండెను. అతఁడు సంతానము లేక సంతానము కొరకు బ్రహ్మను గూర్చి తపస్సును జేసెను.

బ్రహ్మాఽపి తస్య తపస స్తుష్ట్వాఽఽగత్య త దంతికమ్,
తస్యాత్మజం త్వప్రసాద్య సహస్ర గజసద్బలామ్,
రూపయౌవనసంపన్నా మనుజగ్రాహ పుత్రికామ్. 27-28

బ్రహ్మదేవుఁడు నతని తపమునకు సంతసించి వాని సమీపమునకు వచ్చి వానికి బుత్రుని ననుగ్రహింపక వేయి యేనుగుల బలము కలదియు రూపయౌవన సంపన్నురాలు నగు నొకపుత్రిక ననుగ్రహించెను. ఆ పుత్రికయే తాటక యని పిలువఁ బడుచున్నది.

సుకేతు ఝుర్ఝుర్ పుత్రస్య సుంద స్యాదా త్స్వకన్యకామ్,
తస్యాం మారీచనామా ఽభూత్పుత్రః పరమదుర్జయః. 29

సుకేతువను యక్షుఁడు తన పుత్రికయగు తాటకను ఝుర్ఝుఁడను వానియొక్క కుమారుఁడైన సుందుఁడను వాని కిచ్చి వివాహము చేసెను. ఆ సుందుని వలన తాటక యందు దుర్జయుఁడగు పుత్రుఁడు జన్మించెను.వాఁడు మారీచుఁడను పేరుతో నొప్పుచున్నాడు.

అథ కాలే గతే సుంద స్త్వగస్త్యేన హతో ఽభవత్,
తద్వృత్తాంతం నిశమ్యాశు తాటకా ప్యాత్మజాన్వితా.
అగస్త్యం హంతు మిచ్ఛంతీ గతా తస్యాశ్రమం మునేః,
స్వస్యోప ర్యాగతాం వీక్ష్య క్రుధా ఽగస్త్య శ్శశాప తామ్,
నరాదినీ త్వం భవతా త్సుతస్తే స్యాచ్ఛ రాక్షసః. 30-31½

అనంతరము కొంత కాలమునకు సుందుఁడను గంధర్వుఁడు అగస్త్యునిచే సంహరింపఁబడెనని తాటక విని వెంటనే తన పుత్రునితోఁగూడ నగస్త్యునిఁ జంపుటకు నమ్ముని యాశ్రమమునకు వెళ్లెను. తన మీదికి వచ్చుచున్న యా తాటకనుఁ జూచి యగస్త్యుఁడు కోపముచే నా తాటక నీ విధముగ శపించెను. నీవు మనుష్య భక్షకురాలవై రాక్షసివి కమ్ము. మఱియు నీ కుమారుఁడును రాక్షసుఁడగుఁగాక.

ఇతి శప్తాతు సా యక్ష రాక్షసీ రూప మాశ్రితా,
ఆత్మజేన యుతా సర్వాన్వినాశయతి రాఘవ. 32½

ఈ ప్రకారముగ నాయక్షస్త్రీ యగు తాటక యగస్త్యునిచే శపింపఁడి రాక్షస రూపము నాశ్రయించి క్రూరభావము కలదియై కుమారునితోఁగూడి క్రమముగ నందఱను నశింపఁజేయుచున్నది.

పూర్వమే వాభవత్క్రూరా సాద్యాతి క్రూరతాం గతా,
త్వాం వినా ఽన్యో నిహంతుం తాం న క్షమో హి మహీతలే. 33½

ఓ రామచంద్రా! ఆ తాటక మొదటనే క్రూరురాలై యున్నది. శాపముచే మఱింత క్రూరత్వము కలదియై యున్నది. నీ కంటె నితరుఁడెవ్వఁడును భూమిపై దీనినిఁ జంప సమర్థుఁడు లేఁడు.

సేయం పంథాన మాశ్రిత్య వస త్యర్ధయోజనే,
గోబ్రాహ్మణహితార్థాయ జ హీమాం దుష్టచారిణీమ్,
మన్నియోగా దిమం దేశం కురు నిష్కంటకం పునః. 34-35

ఆ తాటక యీ మార్గము నావరించి యాఱుక్రోశముల దూరమున నరణ్య మధ్యమున నున్నది. గోబ్రాహ్మణహితము కొఱకు దుర్మార్గముగ సంచరించు తాటకను సంహరింపుము. నా యానతిచే నీ దేశమును నిష్కంటకమునుగాఁ జేయుము.

న హితే స్త్రీ వధకృతే ఘృణా కార్యా నరోత్తమ,
నృశంస మనృశంసం వా ప్రజా రక్షణ కారణాత్.
పాతకం వా సదోషం వా కర్తవ్యం రక్షతా సతా,
రాజ్యభారనియుక్తానా మేష ధర్మస్సనాతనః. 36-37

ఓ మానవోత్తమా! నీవు స్త్రీ వధవిషయమై యసహనపడనక్కరలేదు. ప్రజారక్షణ చేయు రాజు ప్రజారక్షణ కొరకు పాతక మున్నను, దోషముండినను, ఘాతుకపు పనియైనను జేయవలసినదే. రాజ్యమును భరించువారికి నెవ్విధముచే నైనను ప్రజారక్షణమును చేయుట యనునది సనాతనధర్మమై యున్నది.

అసత్యేన ఋతం నశ్యే ద్యదాధర్మ స్త్వధర్మతః.
తదా భూపాలక స్తద్వై సమీకుర్యాన్నృపాత్మజ. 38

రామచంద్రా! అసత్యము చేత సత్యమును, అధర్మము చేత ధర్మమును నశించిన సమయమున రాజు వానిని దిరిగి చక్కపరచవలెను.

గో బ్రాహ్మణా న్సదా రామ! బాధతే రాక్షసీ త్వియమ్,
ఏతాం నిహత్య గోవిప్రాన్న రక్షే ర్యద్యఘం హితే. 39

ఈ రాక్షసి గోబ్రాహ్మణులను సదా బాధించుచున్నది. దీనినిఁజంపి వారలను రక్షింపకపోయినచో బ్రహ్మహత్యాదిపాపము నీకు సంభవించును సుమా!.

అహమ ప్యభవం రామ! పురా భూపాల శేఖరః,
ధర్మాదనుభవాచ్చేదం వచ్మ్యహం తవ సాంప్రతమ్. 40

ఓ రామచంద్రా! పూర్వము నేనును భూమిని బరిపాలించు రాజునై యుంటిని. రాజధర్మములు నాకు తెలియును గనుకను, అనుభవమువలనను నీకు నేను చెప్పుచున్నాను. (ఇష్టమువచ్చినట్లు నేను చెప్పుట కాదని భావము)

దుష్టనారీవధే దోషో నాస్తి రాఘవ! శాస్త్రతః,
మద్వాక్యే మహతాం చాపి సంమతిం వచ్మ్యహం శ్రుణు. 41

రామచంద్రా! దుష్ట స్త్రీని జంపుటలో శాస్త్రముచే నేవిధమగు దోషమును లేదు. నేను చెప్పెడి మాటలలో బెద్దల సమ్మతిని గూడ జూపెదను వినుము.

*పురా విరోచనసుతాం మంథరాం మఘవాఽవధీత్. 41½

పూర్వము దేవేంద్రుడు విరోచను డను రాక్షసుని కొమరిత యగు మంథర యను రాక్షసిని జంపెను.

[1]విష్ణుర ప్యవధీ త్పూర్వం భృగుపత్నీ దృఢవ్రతామ్. 42

మఱియు పూర్వము విష్ణుమూర్తియును మహాతపస్సంపన్నురాలగు భృగుపత్నిని సంహరించెను.

---

*ఏకదా పృథివీం మిచ్ఛన్తీం విరోచనపుత్రికా మింద్రోఽవధీ దితి మార్కండేయ రామాయణకథాఽత్రానుసంధేయా.

*'ఒకప్పుడు సర్వనాశనముచేయ సమకట్టిన విరోచనపుత్రిక యగు మంథరను దేవేంద్రుఁడు సంహరించె' నను మార్కండేయరామాయణము నందలి కథ గ్రాహ్యము.

[1]దేవ స్సంపీడితానాం రక్షసాం విజయప్రాప్త్యర్థం రాక్షస గురౌ శుక్రే రుద్రంప్రతి తపస్యతి సతి నిరీక్ష్య తదవకాశ మింద్రాదయో నిశాచరా నబాధయన్. తదా రాక్షసా స్త్వగతికాః పలాయనం కృతవంత శ్శుక్రమాతరం భృగు పత్నీం శరణం గతాః. సాఽపి తేషా మభయం దదౌ. తత్సమయే మహేంద్రస్తు రాక్షసా స్సంహర్తుకామః భృగ్వాశ్రమం ప్రాప్య తాన్నిహంతు మారబ్ధవాన్. తదా తమింద్రం హంతు మిచ్ఛన్తీం భృగపత్నీం శ్రీహరి స్స్వచక్రధారయా హతవానితి మత్స్యపురాణోక్త కథాఽత్రానుసంధేయా.

దేవతలచేఁ బీడింపఁబడిన రాక్షసులకు విజయమునుఁ గలుగఁజేయ వలయునని రాక్షసగురువగు శుక్రాచార్యుడు రుద్రునిఁగూర్చి తపస్సునుఁ జేయుచుండగా నా యవకాశమును జూచి దేవతలు రాక్షసులను విశేషముగ బాధింపసాగిరి. అప్పుడు రాక్షసులు దిక్కులేనివారలై పారిపోయి శుక్రుని తల్లి యగు భృగుపత్నిని శరణు జొచ్చిరి. ఆమెయును నా రాక్షసుల కభయము నిచ్చెను. రాక్షసులు భృగుమహర్షి యాశ్రమమున నున్నవారని తెలిసికొని దేవేంద్రుడు రాక్షసులను సంహరించుటకు భృగుమహర్షి యాశ్రమమునకు వచ్చి యచ్చటి రాక్షసులను సంహరింప నారంభింపగా నింద్రుని సంహరింప నుద్యుక్తురాలగు భృగుపత్నిని విష్ణుమూర్తి చక్రముచే నామెను సంహరించెననెడి మత్స్యపురాణకథను గ్రహింపవలయును.

ఇత్యధర్మరతా నార్యో నిహతాః పురుషోత్తమైః. 42½

ఇవ్విధముగ నధర్మపరులైన స్త్రీలను బూర్వము పురుష శ్రేష్ఠులగు వారలు చంపిరి.

లోకోపద్రవకారిణ్యాః పాపిష్ఠాయా స్త్రియావధే,
న కేవల మఘాభావమాత్రం పుణ్యం ప్రకీర్తితమ్. 43½

రామచంద్రా! లోకోపద్రవమునుఁ జేయునట్టి పాపిష్ఠురాలగు స్త్రీని జంపుటలో కేవలము పాపము లేకపోవుటయే కాక పుణ్యముకూడ వచ్చునని చెప్పఁబడినది.

పురావృత్తమహం వచ్మి శ్రుణు రామ! తవాపరమ్. 44

ఓ రామచంద్రా! నీకు మఱియొక పూర్వవృత్తాంతమునుఁ జెప్పెదను వినుము.

పృథి వ్యాత్మవధోద్యుక్తం పృథుం ప్రాహ పురా నృపమ్,
స్త్రీవధే త్వం మహాపాపం కిం నరేంద్ర ! న పశ్యసి. 45

ఒకానొకప్పుడు భూదేవి సమస్తమైన యోషధులనుఁదనయందు లీనము చేసికొనఁగా భూమియంతయు నిస్సారము కాఁగా నప్పుడు పృథు చక్రవర్తి భూదేవిని సంహరింప నుద్యుక్తుఁడు కాఁగా భూదేవి పృథు చక్రవర్తితో నిటుల బలికెను. 'ఓ రాజా! స్త్రీ హత్య మహాపాపమని నీవు ఏల విచారింపక నన్ను సంహరింపఁబ్రయత్నించుచుంటివి.

ఇత్యుక్తః పృథుర ప్యాహ పృథివీం ధర్మతత్పరః. 45½

పైవిధముగ భూదేవి యడుగఁగా ధర్మపరుఁడు పృథుచక్రవర్తి యాభూదేవితో నిటులఁ బలికెను.

ఏకస్మి న్యత్ర నిధనం ప్రాపితే దుష్టచారిణీ,
బహూనాం భవతి క్షేమ స్తస్య పుణ్యప్రదో వధః. 46½

ఓ భూదేవి! దుర్మార్గముగ సంచరించెడి యొకరిని సంహరించిన ననేకులకు క్షేమము కలుగును. అందువలన నా దుర్మార్గుని సంహరించుట పుణ్యప్రదము (అని పృథుచక్రవర్తి సమాధానము చెప్పెను.)

ఇత్యుక్తే పృథునా వాక్యే ధర్మే చాపి విచారితే,
*తాటకాయా వధే దోషో నాస్తి పుణ్యం భవిష్యతి.
ఇత్యుక్త్వా రాఘవం సమ్య గ్విరరామ స కౌశికః. 47-48

ఇవ్విధముగఁ బృథుచక్రవర్తిచేఁ జెప్పఁబడిన వాక్యమును విచారించినను, ధర్మమును విచారించినను తాటకను సంహరించుట దోషము లేక పోవుటయే కాక పుణ్యము కూడఁ గలదు అని విశ్వామిత్రుఁడు రామునితో జెప్పి యూరకుండెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయ భాగే
అష్టమ సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున బాలకాండ ద్వితీయభాగమున
నెనిమిదవ సర్గము ముగిసినది.

✦✦✦✦✦✦

---

*అనేన ధర్మ విచారపూర్వకం తాటకాయా వధే దోషో నాస్తి. కింతు పుణ్యమేవ భవిష్యతీతి మహర్షిణా విశ్వామిత్రేణ ప్రతిపాదితమ్. ఇదానీంతనై రపి బహూనాం క్షేమార్థ మేకస్య హననే దోషో నా స్తీతి జ్ఞేయం విశేషతో రాజ్ఞా జానపదరణే దీక్షితే నావధ్య వధోఽపి కర్తవ్య ఇత్యపి సూచితమ్

*ఈ చెప్పుట చేత ధర్మ విచార పూర్వకముగ తాటకను వధించుటలో దోషము లేదనియు పుణ్యము కూడఁగలదనియు విశ్వామిత్రుఁడు చెప్పిన వాక్యమును విచారించిన నిప్పటి వారలును నొకని సంహరించుట వలన ననేకులకు క్షేమము కలుగునప్పుడు నొకనినిఁ జంపుట దోషము లేదని వానిని ఁగూడ వధించి ప్రజా రక్షణము చేయవలయు ననెడిధర్మము సూచింపఁబడినది.

నవమసర్గః - తొమ్మిదవ సర్గ

మునేర్వ్చన మాకర్ణ్య చింతయామాస రాఘవః,
*స్త్రీవధం తు మహాపాపం ప్రవదంతి మనీషిణః.
కథం హి స్త్రీ వధం కుర్యాం మునే ర్వ్చన మాశ్రితః,
కరణే స్త్రీ వధా త్పాప మకృతౌ గురుధిక్కృతేః.
ద్విధా ఽపి ప్రత్యవాయస్స్యాత్కిం ను కార్యం మయా ఽధునా. 1-2½

విశ్వామిత్రుఁడు చెప్పిన వాక్యములను రామచంద్ర మూర్తి విని తన మనమునందిట్లు విచారింపఁదొడఁగెను. తెలిసిన వారలే స్త్రీవధను మహాపాపముగా జెప్పుదురు. విశ్వామిత్రుని వాక్యము ననుసరించి స్త్రీహత్యను మొదటగా నెటుల ఁజేయుదుము? ముని మాటలను ననుసరించి స్త్రీ హత్యను జేసినచో స్త్రీహత్యవలన వచ్చిన పాపమును, ముని వాక్యము ననుసరింపక పోయినచో గురుధిక్కారము వలన గలుగు పాపము కలుగును. రెండు విధముల పాపము సంభవించునట్లుగానే యున్నది. ఇప్పుడు నేనేమి చేయవలయునను.

స్త్రీవధః పాపకార్య మితి రామాయణే అయోధ్యాకాండే 'సర్వేషాం తు స్త్రియోఽవధ్యాః 'ఇతి భరతవచనేన, యుద్ధకాండే మాయాసీతాహననకృత మింద్రజితం ప్రతి 'స్త్రీ హంతు ర్లోకం త్వం ప్రాప్స్య' సీతి హనుమద్వచనేన చ, భారతే మహా ప్రస్థానే 'మిత్ర ద్రోహ స్త్రీయో వధ స్సమాన'ఇతి ధర్మరాజవచనేన చ స్త్రీవధస్య మహాపాపత్వేన పరిగణితత్వాత్ స్త్రీవధం కథం కుర్యామితి శ్రీరామస్య సంశయ సంభవ స్సమీచీన ఏవ.

ఏత త్సంశయనివృత్త్యై భగవద్గీతా ఽపి ప్రత్యుత్తరం భవేత్. పార్థ శ్శ్రీరామ శ్చ ద్వావపి క్షత్రియావేవ. స్వధర్మ ఇతి బంధుహింసాం కరోమిచే త్పాప స్సంభవేదితి భీతః పార్థః. స్వధర్మ ఇతి స్త్రీవధ మహం కరవాణిచేత్ పాపస్సమాపతే దితి భీత శ్శ్రీరామః. తత్ర కృష్ణ భగవాన్స్వధర్మ మపి చావేక్ష్య న వికంపితు మర్హసీతి యదుపదేష్టవాన్ తదేవ విశ్వామిత్రో ఽప్యుపదిదేశ, రామస్తు స్వధర్మ నిర్వహణం విధి రీతి కృతవాన్.

స్త్రీహత్య పాపమని రామాయణముననే యయోధ్యాకాండమునందు "స్త్రీలు వధ్యులుకా"రను భరత వాక్యముచేతను, యుద్ధకాండమున మాయా సీతను సంహరించుచున్న యింద్రజిత్తునుగూర్చి "స్త్రీహంతకుని దోషమును బొందెదవని హనుమంతుఁడు చెప్పిన వాక్యము వలనను, భారతమున మహా ప్రస్థానమున" మిత్రద్రోహము స్త్రీ వధయు సమానము లని ధర్మరాజు చెప్పిన వాక్యము వలనను స్త్రీవధ మహాపాపమని పరిగణింపఁబడుచున్నందువలనను, స్త్రీ హత్య నేనెట్లు చేయుదు నని శ్రీ రామునకు సంశయము సంభవించుట సమీచీనమే. ఈసంశయనివృత్తి కొరకు

కించాకృతౌ గురువచోఽ నుల్లంఘనవశా దఘమ్,
న కేవలం పితృవా క్యోల్లంఘనా చ్చ భవే దఘమ్. 3½

ఇదియునుంగాక ముని వాక్యము చొప్పున తాటకను వధింపకపోయినచో కేవలము గురువాక్యోల్లంఘనమువలనఁ గలుగు పాపమొక్కటే కాక పితృ వాక్యము నుల్లంఘించిన పాపము కూడ సంభవించును. (అనఁగా విశ్వామిత్రుఁడు చెప్పిన విధముగా నడువు మని తండ్రి చెప్పిన దానినిపుడు విశ్వామిత్రుని మాట విననిచో పితృవాక్యము నుల్లంఘించుట యను పాపము ను సంభవించు నని భావము.)

తస్మాద్గురుద్వయప్రోక్త వాక్యాతిక్రమజా దఘాత్,
తాటకాయా వధోఽప్యద్య శ్రేయ ఇత్యూహ్యతే మయా. 3-4½

ఆ కారణమువలన (తండ్రియు గురువే కాన) గురువు లిద్దరిచేఁజెప్పఁబడిన వాక్యముల నతిక్రమించుట వలనఁగలిగెడి పాపమును బొందుట కంటె తాటకను వధించుటయే యిప్పుడు మంచిదని తలచెదను.

కించ స్త్రియో వధే దోష స్స్యాన్నామ మమ న క్షతిః.
గుర్వాదేశా త్కుర్వతో మే నాస్తి దోష స్తు కశ్చన,
యది దోషః పితుర్వాపి గురోర్వా సంభవే దయమ్,
ఇతి సంచిత్య మనసా కౌశికం ప్రాహ రాఘవః. 5-6½

భగవద్గీతయును ప్రత్యుత్తర మగును ఎట్లనగా అర్జునుఁడును శ్రీ రాముఁడును ఇద్దరును క్షత్రియులే స్వధర్మమని బంధుహింసను నేను జేసినచోఁబాపము సంభవించునని యర్జునుఁడు భయపడెను. స్వధర్మమని స్త్రీ హత్యను నేను జేసినచోఁబాపము వచ్చునని శ్రీరాముఁడు భయపడెను. అచ్చట కృష్ణభగవానుఁడు స్వ ధర్మమును విచారించి నీవు చలింపఁదగవని యర్జునునకు దేని నుపదేశించెనో దానినే విశ్వామిత్రుఁడును రాముని కుపదేశించెను. రాముఁడైతే స్వధర్మ నిర్వహణము విధి యని యటులఁజేయ సమకట్టెను.

స్త్రీ వధస్య పాప కార్యత్వేన నైకత్ర కథిత త్వే ఽపి కౌశికస్య గురుత్వేన తద్వచ సోఽనుల్లంఘనీయత్వాత్, కించ కౌశికేన యత్కథ్యతే తద్వచసో ఽవశ్యకర్తవ్యతయా స్వస్య పిత్రా నియుక్తత్వేన తద్వచనస్యాప్యనుల్లంఘనీయత్వాచ్చ, ఏకస్య గురో ర్వచనే సత్యనుల్లంఘనీయే గురుద్వయానుశిష్టంవచః కథ ముల్లంఘితుం శక్యేత ఇతి మత్వా స్త్రీ వధ నిషేధే సత్యపి తాటకా వధ మంగీకృతవా న్రామ ఇతి జ్ఞేయమ్.

ఇతరైరపి గురుశాసనే సత్యవిశంకయా ఽధర్మ్య మపి తదుక్త మవశ్య మంగీకర్తవ్య మితి సూచితమ్.

ఇంతియేకాక స్త్రీ వధలో దోష ముండినను నాకు నష్టము లేదు. ఎందువలన ననఁగా గురువు చెప్పినట్లు శిష్యుఁడు సంచరించుట శిష్యునకు విధి, కాన గుర్వాజ్ఞప్రకారము తాటకను సంహరించుచున్న నాకెట్టి దోషమును లేదు. దోషముండిన యెడల తద్దోషము నాతండ్రిగారికిఁగాని లేక నా గురువగు విశ్వామిత్రునకుఁగాని సంభవించును. కాని నా కుండదని రాముఁడు మనమున నాలోచించి విశ్వామిత్రునితో నివ్విధముగఁ బలికెను.

*పితు ర్వచననిర్దేశాత్త్వవ వాక్యే చ గౌరవాత్,
ఉరరీకృతవా నద్య నిహంతుం తాటకా మహమ్,
ఇత్యుక్త్వా తాటకాస్థానం గంతుం ప్రేరితవాన్మునిమ్. 7-8

* ఓ గురువర్యా! మా తండ్రియగు దశరథుఁడు నేను మీతో వచ్చునప్పుడు విశ్వామిత్ర మహర్షి చెప్పిన ప్రకారముగా సంచరింపు మని చెప్పినందునను, మీ వాక్యమునందలి గౌరవము చేతను, నేను తాటకను సంహరించుట కంగీకరించితిని అని రామచంద్రమూర్తి చెప్పి తాటక యున్న తావునకుఁ బోవ నమ్మునినిఁ బ్రోత్సహించెను.

తతస్తే నిర్గతా ఘోరం తాటకావిపినం యయుః. 8½

అనంతరము వారందఱును బయలు దేరి భయంకరమగు తాటకా వనమునకు ఁజేరిరి.

తత్ర రామో ధనుర్మధ్యే బధ్వా ముష్టి మరిందమః,
జ్యాఘోష మకరో త్తీవ్రం దిశ శ్శబ్దేన నాదయన్. 9

అచ్చట శత్రుసంహారకుడగు రామచంద్రమూర్తి ధనుర్మధ్యమందుఁ బిడికిలిని బిగించి దిక్కులన్నియు శబ్దముచేఁ బిక్కటిల్లునట్లు ధనుష్టంకారమునుఁ జేసెను.

స్త్రీ హననము పాపమని యనేక స్థలములయందుఁజెప్పఁ బడియుండినను విశ్వామిత్రుఁడు గురువు కాన నమ్మహర్షి వచన మనుల్లంఘనీయ మగుట వలనను, మఱియు విశ్వామిత్రుఁడు చెప్పిన ట్లవశ్యము ప్రవర్తింపు మని తాను తండ్రియగు దశరథునిచే నియోగింపఁబడుట చేతఁబితృ వాక్య మనుల్లంఘనీయ మగుటవలనను, ఒక గురువు యొక్క వచనమే యనుల్లంఘనీయ మైనపుడు గురుద్వయముచేఁజెప్పఁబడినది యెటుల నుల్లంఘింప శక్యమగునని యాలోచించి స్త్రీవధనిషేధ మున్నను రామచంద్రమూర్తి తాటకావధ నంగీకరించెనని తెలియ నగును.

ఇతరులును గురుశాసనమైనపుడు నిశ్శంకముగ ధర్మవిరుద్ధ మగు కార్యమైనను చేయవలయు నను ధర్మము సూచింపఁ బడినది.

జ్యానినాదం నిశ మ్యాశు తాటకా బహి రాగతా,
దూరా ద్ధనుర్ధరం రామం దృష్ట్వా స్వాంతే వ్యచింతయత్. 10½

ఆ ధనుష్టంకారమును తాటక విని వెంటనే బయటికి వచ్చి దూరము నుండి ధనుర్ధరుఁడగు రామునిఁజూచి తనమనమునం దిటుల నాలోచించెను.

అహో కాలస్య మాహాత్మ్యం నైతావ న్మద్వనం ప్రతి.
పురా సమాగతో నాభూ న్నరః కశ్చిదపి ధ్రువమ్,
అజ్ఞాత్వా మానవః కశ్చి త్ప్రవిష్టోఽపి మ మాటవీమ్.
గత ప్రాణోఽభవ త్సద్యః మద్దర్శన విభిన్నహృత్,
న కోఽపి బహిరుత్క్రాంతో యథాఽగ్నౌ శలభ స్తథా. 11-13

ఏమి కాలమహిమము! ఆశ్చర్యముగా నున్నది. నిశ్చయముగా నొకనరుఁడైనను నింతపర్యంతరము నావనమును గూర్చి వచ్చినవాఁడే లేఁడయ్యెను. ఒక పక్షమున దెలియక యెవ్వఁడైనను నావనమునుఁ బ్రవేశించినను, నన్ను జూచిన మాత్రముననే గుండె బ్రద్దలై వెంటనే ప్రాణములను విడుచును. అగ్నిలోఁ బడిన మిడత బయటికి వెళ్లలేనటుల నెవ్వఁడును నా నుండి తప్పించుకొని బయటికి వెళ్లిన వాఁడింతదనుక లేఁడయ్యెను.

ఏవంసతి నరో బాలః వీతభీ ర్మద్వనం విశన్,
జ్ఞాత్వాఽపి మద్వనం చేదం జ్యాఘోషం వితనో త్యహో 14

ఇట్లుండ నొక మనుష్యుఁడు అందునను బాలుఁడు (అనఁగా భయపడవలసిన స్థితికలవాఁడని భావము)నిర్భయుఁడై నావనమని తెలిసియు నా తావును బ్రవేశించి ధనుష్టంకారమున్నఁజేయుచుండెను. ఎంత యాశ్చర్యము?

ఏతావ న్మమ నాభూద్వై సుకుమారౌదనోత్సవః,
మను భాగ్యవశాల్లబ్ధ స్సుకుమారోఽయ మీదృశః. 15

కానిమ్ము. ఇంత పర్యంతము నాకు సుకుమారమగు మనుష్యుని మాంసరూపమగు భోజనము లభింపక పోయెను. నా యదృష్టమువలన నేటికి సుకుమారుఁడగు బాలుఁడు నాకు లభ్యమయ్యెను.

ఇతి తుష్ట్వా తాటకా సా కాలమేఘనిభాకృతిః,
శ్రోణిలంబి నరాంత్రాభిశోభి కాంచీలసత్కటిః.
నిర్మజ్జదక్ష్యంతరాళ భ్రమత్కపిలతారకా,
దంతాంతరాళ గ్రథిత నరాస్థి గ్రంథిశోభినీ.
కపాలమాలికా హార సంశోభి గళసంయుతా,
ఉత్తమాంగోపరివ్యాప్త గృధ్ర సంసూచిత మృతిః, .
గర్జంతీ భీకరాకారా చాభిదుద్రావ రాఘవమ్. 16-18½

ఈ ప్రకారముగ తాటక మనస్సునందు నిశ్చయించి సంతోషముతో వర్షాకాల మేఘముతో సమానమగు నాకారము కలదియై లోపలికి పోయిన నేత్రములమధ్యదిరుగుచున్న పచ్చని గ్రుడ్లు కలదియై, దంతముల మధ్య గూర్పఁబడిన మనుష్యుల బొమికలు కలదియై, కంఠమునందు కపాలముల హారములను ధరించినదియై, శిరోభాగము నందు మూగుచున్న గద్దలచే సూచింపఁబడు చున్న మరణము కలదియై భీకరాకారము కలిగి గర్జించుచు రాముని కెదురుగఁ బరుగిడెను.

కౌశికస్తాం సమాలోక్య చోదయామాస రాఘవమ్
రామ! రామ! మహాబాహో! సేయ మాయాతి రాక్షసీ,
పాంసువర్షం శిలావర్షం కుర్వతీ తవ సమ్ముఖమ్,
ఏతయా నిహతా నైకే మునిపుత్రా నరా స్తథా
భక్షి తాశ్చ మృగా నైకే తస్మా దేనాం జహి ద్రుతమ్. 19-21

ఆ వచ్చుచున్న తాటకను విశ్వామిత్రుడు చూచి రామునిఁ బ్రేరేపించెను. 'ఓరామచంద్రా! ఓ రామచంద్రా! ఇదిగో రాక్షసి పాంసువర్షమును, శిలా వర్షమునుఁ గురియుచు నీకు సమ్ముఖముగ వచ్చుచున్నది. ఈ రాక్షసి యిదివర కనేకులగు మునిపుత్రులను, నరులను, మృగములను హింసించెను. కాన నాలోచింపక వెంటనే సంహరింపుము.

తదా రామోఽబ్రవీ ద్వాక్యం సౌమిత్రింప్రతి సుస్మితః. 21½

అప్పుడు రాముఁడు చిఱునగవు నవ్వుచు లక్ష్మణునితో నిటులఁ బలికెను.

*[1]న హ్యేనా ముత్సహే హంతుం స్త్రీ స్వభావేన లక్షితామ్,
వినివృత్తాం కరో మ్యద్య హృతకర్ణాగ్ర నాసికామ్,
ఇతి రామస్య సౌమిత్రిం వదత స్తాటకా పునః,
భీషయంతీ సమాయాతా తస్యోపరి మహారవా. 22-23½

*ఓ లక్ష్మణా! స్త్రీ స్వభావముకల యీతాటకను జంపుటకు నాకిష్టము లేదు. ముక్కును జెవులనుఁ గోసి మఱలి పోవునట్లుగా జేసెదను' అని రాముఁడు లక్ష్మణునితోఁ జెప్పునంతలోఁ దాటకయును బొబ్బరిల్లుచు భయమునుఁ గొల్పుచు రాముని పైకి వచ్చెను.

తత స్స్వకర నిర్ముక్త శస్త్రచ్ఛిన్న మహాశయామ్,
సౌమిత్రికృత్తకర్ణాగ్రనాసికా మపి భక్షితుమ్,
వ్యాదాయాఽస్యం సమాయాంతీం స్వస్యోపరి స రాఘవః.
శరే ణోరసి వివ్యాధ సా పపాత వ్యసుఃక్షితౌ. 24-25

*నను పునః గురువచన గౌరవాత్తాటకావధం ప్రతిశ్రుత్య, స్త్రీ స్వభావేన లక్షితా మేనాం న హనిష్యామీతి రామేణ కథ ముక్తమితిచేన్న స్త్రీ వధ స్సహసా న కర్తవ్యః. విరూపకరణాది స్త్రీ దండన మేవ ప్రథమతః కృతం చే త్తేన చాతిక్రుద్ధా తాటకా స్వయమే వాతతాయి న్యాగమిష్యతి. అనంతరం హనిష్యామి. ఏవంచ ఆతతాయిన మాయాన్తం హన్యా దేవావిచారయన్ ఇతి శాస్త్ర మప్యనుగృహీతం భవతి. అనేన లోకాపవాదోఽపి పరిహృతో భవిష్యతి. గుర్వాజ్ఞాఽపి పాలితా భవతీ త్యేతదభిప్రాయేణో క్తమితి న విరోధః. తద్వదోఽనభిమత శ్చే న్మారీచమివ తామపి వాయవ్యాస్త్రేణ దూరే పాతయేత్. తథాకృత్వా హస్తకర్ణనాసా చ్ఛేదనాది ముఖేనైన తాటకా రామేణ నిషూది తేతి ప్రతిపాదయిష్యతే.

*మీపెద్దల మాటయందుండు గౌరవముచే నేను తాటకనుజంపుట కంగీకరించితి నని రామచంద్రమూర్తి విశ్వామిత్రునితోఁబ్రతిజ్ఞా పూర్వకముగాఁజెప్పి యిప్పుడు తిరిగి తాటకనుఁజంప నని లక్ష్మణునితో రాముఁడు చెప్పుట యసంగతముగా నున్నదని యాశంక రాగా సమాధానము చెప్పఁబడుచున్నది.

స్త్రీ హత్య శీఘ్రముగాఁజేయఁగూడదనియు, స్త్రీలకు విధింపఁబడిన విరూపకరణాది దండనము ముందుగఁజేసినచో వికారరూపము నొందుటచే తాటకయే స్వయముగ నాతతాయినియై (అనగా, శస్త్రపాణియై)పైకి రాగలదనియు, అనంతరము దానిని జంపవచ్చు ననియు నిటులఁజేయుటచే 'శస్త్రపాణియై సంహరించుటకు పైకి వచ్చువానిని విచారింపకయే చంపవచ్చు'ననెడి మనుధర్మశాస్త్రము ననుగ్రహింప బడుననియు, దీనిచే లోకాపవాదముకూడ తొలఁగు ననియు, గుర్వాజ్ఞయును బరిపాలింపఁబడినది యగుననియు ననెడి యభిప్రాయము చేత రామునిచే నటులఁజెప్ప బడినది. కాన విరోధము లేదని తెలియనగును. తాటకావధయే రామున కభిమతము కానిచో మారీచున్ని వలె తాటకను గూడ వాయవ్యాస్త్రముచేత దూరముగాఁబడవేసియుండెను. అట్లు చేయకుండ హస్తకర్ణనాసాదిచ్ఛేదన ద్వారా తాటకను రాముఁడు చంపునటులఁజెప్పఁబడెను.

1. వాల్మీకి రామాయణమ్.

అనంతరము రాముఁడు తనబాణముచేఁదాటక హస్తములను ఛేదింపగా నప్పుడే లక్ష్మణుఁడును తన శస్త్రముచే తాటకముక్కు, చెవులను ఛేదించెను. అట్లు ముక్కు, చెవులు, చేతులు ఛేదింప బడిన దయ్యను నోరు తెఱచికొని తాటక రామునిపైకి వచ్చుచుండగా నింక నుపేక్షింపఁగూడదని రామచంద్రమూర్తి వెంటనే యొకబాణమును తాటక వక్షఃస్థలమునందు నాటునట్లు వేయగా వెంటనే తాటక విగత ప్రాణయై భూమిపైఁబడెను.

చచాల వసుధా కృత్స్నా తదద్భుతమి వాభవత్,
కిం చార్ధక్రోశపర్యంతసంస్థితా స్తరవ స్తదా,
తాటకావపుషా తత్ర చూర్ణితాః పతితా భువి. 26-27

భూమియంతయు చలించెను. అది గొప్ప యాశ్చర్యముగా నుండెను. ఇదియునుంగాక యర్ధక్రోశ పర్యంతముండెడి చెట్లన్నియు తాటకయొక్క శరీరము క్రిందఁబడి చూర్ణములై భూమిపైఁ బడిపోయెను.

తతో ఽతిసుందరీ యక్షీ సర్వాభరణ భూషితా,
శాపాత్పిశాచతాం ప్రాప్తా ముక్తా రామప్రసాదతః,
నత్వా రామం పరిక్రమ్య గతా రామాజ్ఞయా దివమ్. 28-28½

పూర్వము మునిశాపముచే రాక్షసీభావము నొందిన తాటక రామానుగ్రహముచే శాపవిముక్తురాలై దివ్యరూపమును, దివ్యతేజమును ధరించి సర్వాభరణ భూషితురాలై రామచంద్రమూర్తికి నమస్కరించి స్తుతించి రాముని యానతిచే స్వర్గమున కేగెను.

తదా రాఘవ కారుణ్యం తుష్టావ మనసా మునిః,
అహో రామం వినా కం వా వ్రజేయం శరణం పరమ్,
తాటకాయై స్వర్గతిం చ దదౌ పతిత పావనః. 29-30

అప్పుడు విశ్వామిత్ర మహర్షి రాముని కరుణారసము ననేక విధములుగ స్తుతించెను. ఏమనగా ఇంత ఘోరకృత్యములనుఁ జేసిన తాటకకు గూడ రామచంద్రమూర్తి యుత్తమ గతినిఁ గలుగఁ జేసెను గదా! ఎంత యాశ్చర్యముగా నున్నది. ఇట్టి దయామయుఁడగు రాముని విడచి నేనెవనిని శరణుఁబొందెదను?అనఁగా నేనితరుని శరణుఁబొందనని భావము.

తదా దేవా విమానస్థా స్సిద్ధా శ్చ పరమర్షయః,
దుష్కరం రామకార్యం తు దృష్ట్వా ప్రీతి ముపాగతాః,
సంశ్లాఘ్య నైకధా రామం వవర్షుః కుసుమాన్యపి. 31½

అప్పుడు దేవతలు సిద్ధులు మహర్షులు నాకాశమున విమానముల యందున్న వారలై యితరులచేఁ జేయశక్యము కాని రాముఁడు చేసిన తాటకా వధరూపమగు దుష్కర కార్యమును జూచి సంతోషము నొందిరి. మఱియు రామచంద్రమూర్తి ననేక విధములుగ స్తవముచేసి పుష్ప వర్షమును గూడ గురిపించిరి.

మిథో దేవా మునిం సద్య స్సమాహూయాబ్రువ న్వచః,
భృశాశ్వపుత్రాన్ దివ్యాస్త్రా న్ రామాయార్పయ కౌశిక,
న హ్యేతస్మా త్పాత్రభూత స్త్వపరో దృశ్యతేక్షితౌ.
కిం చాస్మదభివాదం చ రాఘవాయ నివేదయ,
ఇత్యుక్తశ్చ మిథో దేవైస్తథే త్యాహ స కౌశికః. 32-34

రహస్యముగా దేవతలు విశ్వామిత్రుని బిలిచి యివ్విధముగ జెప్పిరి. ఏమన ఓ విశ్వామిత్ర మహర్షీ! భృశాశ్వ మహర్షి పుత్రులు లోకోపకారార్థమై దివ్యాస్త్ర రూపకములు కాఁగా వానిని నీ వద్ద నిధివరలో దాచియుంచితిమి. వాని నుపదేశించుటకు పాత్రుఁడు రాముఁడు కాన నా యస్త్రములను రామచంద్రమూర్తి కుపదేశింపుము. భూతలమునందింత కంటె పాత్రుఁడు మఱియొకఁడు కన్పడఁడు. మఱియు మేము రావణ సంహార మగునంత దనుక రామచంద్రమూర్తితో సంభాషణము చేయ వీలులేదు. కాన మా యభినందనలను గూడ రామచంద్ర మూర్తికి నీవే తెలియజేయుమని దేవతలు చెప్పఁగా విశ్వామిత్రుఁడు నవ్విధముననే చేయుదునని దేవతలతో జెప్పెను.

విశ్వామిత్రో ఽథ సంహృష్ట స్సమాహూయ తు రాఘవమ్,
బ్రహ్మాస్త్రం కాలచక్రం చ విష్ణుచక్రం విధే శ్శిరః.
దండ చక్రం పాశుపత మస్త్రం నారాయణాభిధమ్,
పర్జన్య మైంద్రం వాయవ్య మాగ్నేయం వారుణం తథా.
భృశాశ్వపుత్రదివ్యాస్త్ర జాలం చాపి సమంత్రకమ్,
సరహస్యం రాఘవాయ విధి నోపదిదేశ సః. 35-37

అనంతరము విశ్వామిత్రుఁడును సంతసముతో రాముని బిలిచి సమస్త మంత్రముల నుపదేశించెను. అవి యేవన బ్రహ్మాస్త్రమును, కాల చక్రమును

విష్ణు చక్రమును, బ్రహ్మశిరోనామకాస్త్రమును, దండచక్రమును, పాశుపతాస్త్రమును, నారాయణాస్త్రమును, పర్జన్యాస్త్రమును, నైంద్రాస్త్రమును, వాయవ్యాస్త్రమును, ఆగ్నేయాస్త్రమును, వారుణాస్త్రమును, భృశాశ్వపుత్రులగు దివ్యాస్త్రములను సమంత్రకముగ సరహస్యముగ విధిపూర్వకముగా రాముని కుపదేశించెను.

తన్మంత్రజాలే రామేణ సకృ దుచ్చారితే సతి,
తన్మంత్ర దేవతాః కాశ్చిచ్చంద్రార్క నిభతేజసః.
కాశ్చిదగ్నినిభాః కాశ్చి ద్ధూమవర్ణాస్సుతేజసః,
సాక్షా ద్భూయ ప్రాంజలయ స్తదా రాఘవ మబ్రువన్. 38-39

ఆమంత్ర సమూహము నొక పర్యాయము రామచంద్రమూర్తి యుచ్చరించుటతోడనే మంత్ర దేవతలు కొందఱు సూర్యచంద్రులతో సమానమగు నాకారము కలవారలై, మరికొందఱు అగ్ని తేజస్సుతో సమాన మగు తేజస్సు కలవారలై, మరికొందఱు ధూమవర్ణముతో సమాన మగు తేజస్సు కలవారలై రామునకు ప్రత్యక్షమై చేతులు జోడించి రామునితో నివ్విధముగఁ బలికిరి.

రామచంద్ర! వయం తుష్టా స్సకృజ్జపవశేన తే,
అస్మాభిః కరణీయం తే కార్యం ముక్త్వా ప్రసీద నః. 40

ఓ రామచంద్ర ప్రభూ! నీవు ఒక పర్యాయము మమ్ములస్మరించుట చేతనే మంత్ర దేవతల మగు మేము ప్రసన్నుల మైతిమి. మా వలన గాదగిన కార్య మేదియో చెప్పి మమ్ముల ననుగ్రహింపుము.

త్వత్కృతోపాస్తితోఽస్మాకం వీర్యం నష్టం భవేద్ధ్రువమ్,
తస్మా న్మాభజ నో రామ! భవేమ తవ సేవికాః.
ఇతి తత్తన్మంత్ర దేవైరర్థితో రాఘవోఽబ్రవీత్. 41-41½

ఓ రామచంద్రా! నీవు విశేషముగా మమ్ముల నుపాసన చేసినచో మా శక్తియంతయు నష్టమగును. ఆ కారణము వలన మ మ్ముల నీవికను పాసింపకుము. మేమందరము నీకే సేవకులముగా నుందుము - అని మంత్రదేవతలు రాముని బ్రార్థింపగా రామచంద్రమూర్తి యా మంత్రదేవతలతో నిటులఁ బలికెను.

మత్కార్య సమయే యుష్మాన్స్మరిష్యామి తదాఽఽగతాః,
కుర్వంతు మమ సాహాయ్యం గచ్ఛం త్వద్య యథేప్సితమ్,
ఇతి రామసమాజ్ఞప్తాః మంత్రదేవాస్తిరోహితాః. 42-43

ఓ మంత్ర దేవతలారా! నాకు పనిపడినపుడు మిమ్ములను నేను స్మరించెదను. అప్పుడు మీరలు వచ్చి నాకు సాహాయ్యమును జేయుదురుగాక! ఇప్పుడు మీరలు యథేష్టముగా వెళ్లుడని రామచంద్రమూర్తి మంత్రదేవతలతో జెప్పఁగా రాముని యానతిచే మంత్ర దేవతలంతర్ధాన మొందిరి.

విశ్వామిత్రానుమత్యైవ సర్వాస్త్రా ్రాఘవ స్తతః,
లక్ష్మణాయా ఽ దిశ త్సద్య స్సుప్రీతే నాంతరాత్మనా. 44

అనంతరము రామచంద్రమూర్తి విశ్వామిత్రునియనుమతిమీద సమస్తమైన యస్త్రములను సంతుష్టాంతరంగముతో లక్ష్మణున కుపదేశించెను

తాటకాయా వనే తస్మిన్విశ్వామిత్రాదయ స్త్రయః,
*ఉషిత్వా రజనీం ప్రాతర్నిర్గతా వామనాశ్రమమ్. 45

* విశ్వామిత్రుఁడు మొదలగు వారు ముగ్గురును తాటకావనమునందుండి ప్రాతఃకాలమున వామనాశ్రమమునకు బయలు దేరిరి.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయ భాగే నవమసర్గ సమాప్తః

ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయ భాగమున నవమసర్గము ముగిసినది.

✦✦✦✦✦✦

---

*వామనాశ్రమమితి - వామనాశ్రమ స్సైవ సిద్ధాశ్రమ ఇతి నామంతరమితి జ్ఞేయమ్ పూర్వమనేక యుగ పర్యంతం నిష్ఠయా ఽత్ర విష్ణు స్తపశ్చకార. విష్ణోస్తపః కారణం కిమితి చేల్లోకా న్ప్రవర్తయితుమేవ నాన్యత్. విష్ణురేవ తపశ్చకార,వయం తపః కుర్మ శ్చే త్క్రియ త్ఫలం భవేదితి లోకాః ప్రవర్తంత ఇతి, స తు బదరీనారాయణ ఇవాత్రాపి తపశ్చకార తత్ర తపస్తు న కైరపి జ్ఞాతమ్ అత్ర తు సర్వైరపి జ్ఞాయత ఇత్యాశయేన విష్ణురూపేణ వామన రూపేణ చ తపశ్చకార. తస్మాదే వాస్య వామనాశ్రమ ఇతి నామా ఽగతమ్ అత్ర తపస స్సిద్ధిప్రదత్వా త్సిద్ధాశ్రమ ఇత్యయం వ్యవహ్రియతే.

*(వామనాశ్రమము) వామనాశ్రమమునకే సిద్ధాశ్రమ మని నామాంతరమని యెఱుఁగనగును పూర్వము అనేక యుగముల పర్యంతము విష్ణుమూర్తి యిచ్చట నిష్ఠతోఁ దపమును జేసెను విష్ణుమూర్తి తపస్సు చేయుటకుఁ గారణ మేమనగా జనులను తపస్సునందుఁబ్రవర్తింపఁజేయుటకే కాని వేఱొండు కారణము కానరాదు విష్ణుమూర్తియే తపమును జేసెనే, మనము కూడ, తపస్సును జేసినచో నట్టి ఫలము కలుగునే కదా యని లోకులు ప్రవర్తించెదరని బదరీ నారాయణమునందువలె నిచ్చటను దపమునుఁజేసెను 'అచ్చటఁదపము ఎవ్వరికిఁదెలియదు ఇచ్చటనైతే యందఱిచేతను దెలియఁబడును 'అనెడి యాశయముచే విష్ణు రూపముతోను, వామన రూపముతోనుఁగూడ శ్రీహరి తపము నిచ్చట జేసెను ఆ కారణమువలననే వామనాశ్రమ మని పేరు వచ్చెను ఇచ్చట తపస్సు సిద్ధి నిచ్చునది కాన సిద్ధాశ్రమ మనియు వ్యవహరింపఁబడుచున్నది

ధశమసర్గః - పదవ సర్గ

నానాద్రుమలతాకీర్ణం నానాపుష్పోపశోభితమ్,
నానానిర్ఝరతోయాఢ్యం వింధ్యశైలాంతర స్థితమ్.
శాకమూల ఫలోపేతం మహర్షి జనసేవితమ్,
సిద్ధాశ్రమం సంనిరీక్ష్య మునిం పప్రచ్ఛ రాఘవః. 1-2

అనేకములగు ఫలవృక్షములతోడను లతలతోడను వ్యాప్తమైనట్టియు; ననేకములగు కొండచరియల జలముతో నిండినట్టియు, వింధ్య పర్వతమధ్య యందుండునట్టియు, కందమూల ఫలాదులచే సమృద్ధి కలిగి నట్టియు, మహర్షిజనులచే సేవింప బడినదియు నగు సిద్ధాశ్రమమును రామచంద్రమూర్తి చూచి విశ్వామిత్రుని నివ్విధముగ బ్రశ్నించెను.

క స్యాయ మాశ్రమః కుత్ర వధ్యా యాగవిఘాతినః,
యజ్ఞక్రియా మయా కుత్ర రక్షణీయా మునే! వద.
ఇతి రామేణ సంపృష్టః కౌశికోఽ ప్యాహ రాఘవమ్. 3

ఓ విశ్వామిత్ర మహామునీ! ఈ యాశ్రమ మెవరిదై యుండును? నీ యాగమునకు విఘాతముసు జేయు రాక్షసుల నెచ్చటఁ జంపవలసి యుండును? నేను నీ యాగము నెచ్చట రక్షింప వలసి యున్నది? అని ఈ విధముగ రాముఁడ డుగఁగా విశ్వామిత్రుఁడు రామచంద్రమూర్తితో నివ్విధముగ జెప్పఁదొడఁగెను.

గ|| ఇహ హి దేవవరే విష్ణౌ తపశ్చరణాయ బహుకాలం వసతి సతి వైరోచని రింద్రాదీ న్నిర్జి త్యాక్రాంత త్రిభువనో మహాంతం యజ్ఞ మారబ్ధవాన్. తదా దేవైరన్య యాచకేభ్య స్సర్వకామదాతు రసమాప్తే క్రతౌ మయా యోగేన వామనత్వం గతోఽస్మత్కార్యం కుర్వితి ప్రార్థితో. విష్ణు రనేక వర్షతపశ్చర్యాపూర్వక మదిత్యాసహ కాశ్యపకృతస్తుత్యా సంతుష్టః ఉపేంద్రావతారేణ దేవసాహాయ్యాచరణ రూపం వరం ప్రదాయ వామనరూపేణాదిత్యామవతీర్ణో బలిం త్రీ న్క్రమాన్భిక్షిత్వా మానేన త్రీన్లోకా

నాక్రమ్యేంద్రాయ స్వర్గ రాజ్యం దదౌ. అస్యవామన స్యాయ మాశ్రమః అత్రైవ యజ్ఞ విఘ్నకరా రాక్షసా నిహంతవ్యా ఇతి వద న్రామేణ సహ సిద్ధాశ్రమం కౌశికః ప్రావిశత్. 4½

ఓ రామచంద్రా! పూర్వమిచ్చట విష్ణుమూర్తి చిరకాలము తపస్సునుఁజేసెను. ఆకాలమున బలిచక్రవర్తి యింద్రాదులను జయించి ముల్లోకములను వశము చేసికొని గొప్ప యజ్ఞమునుఁజేయ సమకట్టెను. అప్పుడు దేవతలు విష్ణు మూర్తి నీవిధముగఁబ్రార్థించిరి. ఏమన ఈ బలిచక్రవర్తి తలపెట్టిన యజ్ఞము సమాప్తము కాక పూర్వమే మాయా యోగముచే వామన రూపమునుఁబొంది మా దేవ కార్యమునుఁజేయుమని దేవతలు విష్ణుమూర్తినిఁ బ్రార్థించుట చేతను, మఱియు అదితితోఁగూడ కశ్యపుఁడుచిరకాలము విష్ణుమూర్తిని గూర్చి పుత్రార్థియై తపమును స్తోత్రములనుఁ జేసి యుండుట చేతను, విష్ణుమూర్తి సంతోషించిన వాఁడై యుపేంద్రుఁడుగా నవతరించి దేవసాహాయ్యమునుఁ జేసెదనని దేవతలకు వరమిచ్చి వామన రూపముచే నదితికశ్యపుల కవతరించి బలిచక్రవర్తిని మూడడుగుల భూమిని యాచించి ముల్లోకములను త్రివిక్రమావతారముచే నాక్రమించి స్వర్గరాజ్యమును దేవేంద్రున కిచ్చెను. రామచంద్రా! ఆ వామనుని యాశ్రమమే యిది. ఇచ్చటనే యాగవిఘాతకులగు రాక్షసులను సంహరించవలసి యున్నది - అని రామునితో జెప్పుచు విశ్వామిత్రుఁడు సిద్ధాశ్రమమునుఁ బ్రవేశించెను.

కౌశికే నాథ సందిష్టా స్సిద్ధాశ్రమనివాసినః,
చక్రుర్మహర్షయ స్తత్ర పూజాం రాఘవయోర్ద్రుతమ్. 5½

అనంతరము విశ్వామిత్రునిచే నాజ్ఞాపింపఁబడిన వారలై సిద్ధాశ్రమ నివాసులగు మహర్షులు రామలక్ష్మణులకు నర్ఘ్యపాద్యాదులచేఁ బూజలు సల్పిరి.

బోధయిత్వా రాఘవయోః కర్తవ్యం తు విశేషతః,
తత శ్చారబ్ధవా న్యాగం విశ్వామిత్రో మహాతపాః. 6½

మహా తపస్సంపన్నుఁడగు విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులకు ఁజేయ దగిన కార్యమును బోధించి యనంతరము యాగదీక్షలో ఁబ్రవేశించెను.

దీక్షాం ప్రవిష్టే చ మునౌ విశ్వామిత్రే మహాత్మని,
యజ్ఞే తు వితతే రామం ప్రాబ్రువ న్నృత్విజ స్తదా. 7½

మహాత్ముఁడగు విశ్వామిత్రుఁడు యాగదీక్ష యందుఁబ్రవేశింపఁగా యజ్ఞము సాగుచుండఁగా నచ్చట ఋత్విక్కులు రామునితో నివ్విధముగఁ బలికిరి.

రామచంద్ర! ముని ర్దీక్షాం మౌనం చాపి గతోఽధునా,
భవాం స్తు షడహో రాత్రం జాగరూకోఽవతు క్రతుమ్ 8½

ఓ రామచంద్రా! విశ్వామిత్ర మహర్షి యాగదీక్షను, మౌనమునుఁబొంది యున్నాడు. నీవు అరు దినములు జాగరూకుఁడవై క్రతువును రక్షింపుము (అని ఋత్విక్కులు రామునితోఁ జెప్పిరి.)

తథై వే త్యురరీకృత్య రామ స్సౌమిత్రిణా సహ,
క్రతుం ధనుర్ధరోఽనిద్రో రరక్షాపంచరాత్రకమ్. 9½

రామచంద్ర మూర్తియు నాలాగే యని యంగీకరించి లక్ష్మణునితోఁగూడ ధనుర్బాణములను ధరించి జాగరూకుడైయైదు దినములు క్రతువును రక్షించెను.

సమాగతే షష్ఠదినే మధ్యాహ్నే కామరూపిణౌ,
వర్షంతౌ రుధిరాస్థీని దృష్టౌ రామేణ రాక్షసౌ.
మారీచ శ్చ సుబాహుశ్చ యజ్ఞవిఘ్నకరౌ తదా. 10-11

అరవ దినమున మధ్యాహ్న సమయమునందు కామరూపులగు సుబాహు మారీచులను రాక్షసులు రక్తమాంసములు వర్షించుచు యాగమునకు విఘాతమునుఁ జేయుటకు రాఁగా, రాముఁడు రాక్షసులనుఁ జూచెను.

రాఘవో ధను రాదాయాఽకృష్యాఽకర్ణాంత ముత్తమమ్,
ఆగ్నేయ మస్త్రం వాయవ్యం చాపే సంధాయ ముక్తవాన్. 12

అప్పుడు రామచంద్రమూర్తి యాకర్ణాంతము ధనుస్సు నాకర్షించి యా ధనువు నందు వాయవ్యాస్త్రమును నాగ్నేయాస్త్రమును సంధించి విడిచెను.

తయో ర్వాయవ్యరూపోఽస్త్రో మారీచం శతయోజనమ్,
నీత్వాఽబ్ధౌ పాతయామాస ద్వితీయోఽగ్ని మయశ్శరః,
సుబాహుం నామరూపాభ్యాం విహీనం కృతవా నహో. 13½

ఆ యస్త్రములలో వాయవ్యాస్త్రము మారీచుని నూరామడల దూరమునకుఁ దీసికొని పోయి సముద్రమునందుఁ బడవేసెను. రెండవదియైన యాగ్నేయాస్త్రము సుబాహుఁడను రాక్షసుని నామరూపవిహీనునిగాఁ జేసెను. అనఁగా భస్మము చేసెనని బావము.

తయో రనుచరా స్సర్వా స్హతవా న్లక్ష్మణ స్తదా,
కేచిత్పలాయితా స్సద్యో రావణాయ న్యవేదయన్. 14½

అప్పుడు లక్ష్మణుఁడు మిగిలిన రాక్షసులను హతము చేసెను. కొందఱు పాఱిపోయి యీవృత్తాంతమును రావణున కెఱింగించిరి.

తదాఽ మరాశ్చ సంతుష్టా స్సుమైః రామ మవాకిరన్,
కించ దుందుభయో నేదు స్తుష్టువుః పరమర్షయః. 15½

అప్పుడు దేవతలు సంతోషించిన వారలై రాముని మీద పుష్పములను జల్లిరి. ఇంతియే కాదు, దుందుభులను మ్రోగించిరి. మహర్షులు స్తోత్రముల జేసిరి.

[1]విశ్వామిత్రోఽపి బ్రహ్మేష్టిం సమాప్య విధినా తతః,
విధా యావబృథస్నానం సంపూజ్య మునిపుంగవాన్.
నివేశ్య రాఘవం స్వాంకే త మాలింగ్య పునః పునః,
పులకాంకిత గాత్రోఽభూ దానందాశ్రుయుతేక్షణః.
స్వంకృతార్థం చ మన్వానః కౌశికః ప్రాహ రాఘవమ్. 16-18

విశ్వామిత్రుఁడును యథావిధిగా యాగమునుఁ బూర్తిచేసి యవబృథస్నానమునుఁ జేసి మునిశ్రేష్ఠులనుఁబూజించి యనంతరము రామచంద్రమూర్తినిఁ దన ఒడిలోఁగూర్చుండఁ బెట్టుకొని మాటిమాటికి యాలింగనము చేసికొనుచు, రోమాంచిత మగు శరీరము కలవాఁడై, యానంద బాష్పములతో నిండిన నేత్రములు కలవాఁడై, తనకంటె కృతార్థుఁడు మఱియొకఁడు లేఁడని తలచుచు రామచంద్ర మూర్తితో నివ్విధముగఁ బలికెను.

త్వన్మూలతో మత్క్రతుస్తు రామ! పూర్తిం గతోఽభవత్,
కృతార్థోఽహం తవస్నేహాద్ధన్యోఽహం త్వత్ప్రసాదతః. 19

ఓ రామచంద్రా! నా యాగము నీ వలన సంపూర్తినిఁ జెందెను. కొన్ని దినముల నుండి నీతోఁగలసి యుండుట వలన నేను కృతార్థుండనైతిని. నీ యనుగ్రహము వలన నేను ధన్యాత్ముడనైతిని.

ఇతి స్తుత్వా స సౌమిత్రిం రామం పక్వఫలాదిభిః,
భోజయి త్వేతిహాసై స్తం తోషయ న్కౌశికోఽవసత్. 20

1. కవిః.

ఈ విధముగ విశ్వామిత్రుఁడు లక్ష్మణ సహితుఁడగు రామచంద్ర మూర్తిని స్తుతించి పక్వఫలాదులను వారిచే భుజింపఁ జేసి యితిహాసములఁ జెప్పుచు రామలక్ష్మణులను సంతోషపెట్టుచుండెను.

ఇతి సూతముఖే నోక్తాం కథాం శ్రుత్వా మహర్షయః,
కించి త్సందిగ్ధ చిత్తాస్తే పప్రచ్ఛూ రోమహర్షణమ్. 21

పై విధముగ సూతుఁడు చెప్పిన కథను శౌనకాది మహర్షులు వినిన వారలై యా సూతుని నివ్విధముగఁ బ్రశ్నించిరి.

రోమహర్షణ! సర్వజ్ఞ! మారీచో నామ రాక్షసః,
శతయోజన దూరే ఒబ్ధౌ పాతితో రాఘవేణ హి.
సతు మారీచనామాఽ సౌ జీవితో వా మమార వా,
తదనంతర వృత్తాంతం శ్రోతుకామా వయం స్థితాః.
తద్వృత్తం సూక్ష్మత స్ఫ్సూక్త్వా పశ్చా ద్రామకథాం వద. 22-23½

ఓ రోమ హర్షణుఁడా! ఓ సర్వజ్ఞుఁడా! రామచంద్ర మూర్తి! మారీచుఁడను రాక్షసుని నూరామడల దూరమున సముద్రములోఁ బడవేసినట్లు చెప్పియుంటివి. ఆ మారీచుఁడు జీవించి నాఁడా? మృతిపొందెనా? వాని యనంతర వృత్తాంతమును వినవలయునని కోరికతో మేముండుట వలన ముందుగ మారీచుని యనంతర వృత్తాంతమును సూక్ష్మముగఁ జెప్పి యనంతరము రామకథనుఁ జెప్పుమని మహర్షులు సూతునిఁ బ్రశ్నించిరి.

సూతః :

కథాం భగవత శ్శ్రుత్వా తర్తుం శక్యో భవార్ణవః,
న రాక్షస కథాభాగశ్రుతే స్తర్తుం న శక్యతే.
తథాపి రామచరితే మారీచో మూలకారణమ్,
యతో భవేదత స్తస్య వృత్తం కించి ద్బ్రువీమ్యహమ్. 24-25½

సూతుఁడు చెప్పనారంభించెను :

ఓ మహర్షులారా! భగవత్కథను శ్రవణము చేసిన సంసార సముద్రమును దాఁట శక్యమగును కాని రాక్షస కథా శ్రవణముచే సంసార సాగరము తరింప శక్యము కాదు, కాని రామచరితమున మారీచుఁడు కూడ మూలకారణము కాన వాని వృత్తాంతమునుఁ గొంచెముగఁ జెప్పెదను. వినుఁడని చెప్ప నారంభించెను.

మారీచానుచరః పశ్చాత్కరాళో నామ రాక్షసః,
స్వప్రభుం తు విచిన్వాన స్సింధుతీర ముపాగతః. 26½

ఓ మహర్షులారా! రామచంద్ర మూర్తి మారీచుని దూరముగ పడవేసిన యనంతరము మారీచుని యనుచరుఁడగు కరాళుఁడను రాక్షసుఁడు తన ప్రభువగు మారీచుని వెదకుచు సముద్ర తీరమునకు వచ్చెను.

సింధుతీరే తు పతితం కిరీటం స్వప్రభోః పునః,
నిరీక్ష్య కరవాలంచ మార్గయం స్తం చచార సః. 27½

సముద్ర తీరమునందుఁ బడియున్న మారీచుని కిరీటమును, చేతికత్తిని కరాళుఁడు చూచి మారీచుని వెదకుచు నచ్చట సంచరించుచుండెను.

శ్రీరామచంద్ర నిర్ముక్తశర ఝంఝానిలేన తు
సముద్రే పాతితం కంఠ గత ప్రాణ సమన్వితమ్.
వార్ధికల్లోల సంఘాత నీత తీరభువం తతః,
విశీర్ణ సంధి బంధం చ సమాకీర్ణ శిరోరుహమ్.
శైవాల ఫేన పిహిత ప్రతీకం సింధుతీరగమ్,
మారీచం వీక్ష్య చా ఽలింగ్య కరాళో ముదితో ఽవదత్. 28-30½

ఇట్లు కరాళుఁడు నచ్చటచ్చట సంచరించుచుండఁగా, శ్రీరామచంద్రుని బాణవేగముచే సముద్రమునఁ బడవేయఁబడి, సముద్రతరంగములచే నొడ్డుకు కొట్టుకొని రాఁబడి, సంధులు విడిపోయి, కేశములు వ్రేలాడుచు, నాచుచేతను నురుగు చేతను గప్పఁబడిన శరీరము కలిగి, సముద్రతీరమునందు బడియున్న మారీచునిఁగరాళుఁడు చూచి ఆలింగనము చేసికొని సంతసముతో మారీచునితో నిటులఁ బలికెను.

[1]అహో భాగ్యం తవ శ్లాఘ్యం పూర్వపుణ్యావశా ద్భవాన్,
రామబాణా ద్విముక్తో ఽసి ధ్రువం మృత్యు ముఖాదివ.
ఇతః పరం తు మారీచ! చిరంజీవ సుఖీ భవ,
ఇత్యాత్మభృత్య వినుతో మారీచస్స్వాహతం శనైః. 31-32½

ఓ మారీచుఁడా! ఆహా! నీ యదృష్టము కొనియాడఁదగినదై యున్నది. పూర్వపుణ్యముచే నీవు మృత్యుముఖమునుండి వలె రామ బాణము నుండి

1. కవిః.

విముక్తుఁడవైతివి. ఓ మారీచుఁడా ఇంతటి నుండి చిరంజీవి వై సుఖముగ వర్ధిల్లుము అని యివ్విధముగఁ గరాళుఁడు మారీచుని కొనియాడు చుండఁగా మారీచుఁడు మెల్లఁగ గరాళునితో నిటులఁ బలికెను.

త్వయా సంభాషితుం శక్తి ర్నా స్త్యథాపి బ్రవీ మ్యహమ్,
అవిదిత్వా సమగ్రం త్వం కరాళ స్తౌషి మాం వృథా.
మదవస్థా వర్ణయితు మశక్యాఽనుచర! ధ్రువమ్. 33-34½

ఓ కరాళుఁడా! నీతో సంభాషించుటకును నాకు శక్తిలేదు. అయినను నెమ్మదిగఁ జెప్పెదను. నాయవస్థను వినుము. ఓ యనుచరుఁడా! నిశ్చయముగ నా యవస్థ వర్ణింప శక్యము కానిది.

లోకే నైకే ప్రవీరా స్తు దృష్ట పూర్వా మయాఽసకృత్,
పరం తు రామసంకాశో ధన్వీ దృష్టో న హి క్షితౌ 35

లోకమునందు ననేకులగు మహావీరుల ననేక పర్యాయములు నేను చూచి యుంటిని. కాని రామునితో సమానుఁడగు ధనుర్ధరుని నేనెచ్చటను జూచి యుండలేదు.

కరాళ రామచంద్రస్య తద్ధనుఃకౌశలం తథా,
న కుత్రాపి మయా దృష్టం శరవేగోఽపి చాద్భుతః. 36

ఓ కరాళుఁడా! ఆ రాముని ధనుఃకౌశలమువంటిది కూడ నాచే నెచ్చటను జూడఁబడి యుండలేదు. ఆ రాముని శరవేగము మిక్కిలి యాశ్చర్యమును గొల్పునది.

తద్ధనుష్టంకృతే రాదౌ విభిన్న హృదయోఽభవమ్,
తద్ధనుష్టంకృతిం తీవ్రశర వేగం దివౌకసామ్.
ముదా కృతా న్జయరవాన్ హాహారావం శ్చ రక్షసామ్,
సముద్రఘోష మేకస్మి న్క్షణే శ్రుతవత స్తతః
పతిత్వా వారిధౌ తత్ర నిమగ్న స్యారసాతలమ్.
పున స్సింధు తరంగై స్తు తీరం నీతస్య మే సఖే,
వేద్యా స్వానుభవేనైవ దుఃస్థితిః కిము వర్ణ్యతే. 37-39

ఓ కరాళుఁడా! రాముని ధనుష్టంకారమును వినినంత మాత్రముననే గుండె బ్రద్దలయి పోయినది. ఆ ధనుష్టంకారము, బాణవేగము దేవతల

జయజయ ధ్వనులు, రాక్షసుల హాహాకారములు, సముద్ర ధ్వనియు నివియన్నియు నొక్క పర్యాయము బయలు దేరగా వాని నన్నింటిని వినుచు శరవేగముచే సముద్రములోఁ బడవేయఁబడి తిరిగి సముద్ర తరంగములచే నొడ్డున బడవేయఁ బడిన నా దురవస్థ యనుభవవైక వేద్యము కాని వర్ణింప శక్యము కాదని చెప్పెను.

తచ్ఛ్రుత్వా స్వప్రభో ర్వాక్యం కరాళో ఽభ్యాహ దుఃఖితః,
మా భజ స్త్వం నిరుత్సాహ మేతావ న్మాత్రతః ప్రభో.
వయం సర్వే గతా స్సద్య స్త్రిలోకీ విజయాయ వై,
సర్వముక్త్వా రావణాయ నాశయేమ తు తేన తమ్. 40-41½

తన ప్రభువగు మారీచుని వాక్యమును కరాళుఁడను రాక్షసుఁడు విని దుఃఖపడి యిట్లు మారీచునితోఁబలికెను, ఓ ప్రభువగు మారీచుఁడా! ఇంత మాత్రమునకు నీవు నిరుత్సాహమును బొందకుము. మన మందరము వెళ్లి ముల్లోకములను జయించిన రావణునితోఁజెప్పి వానిచే నా రాముని హతము జేయించెదము.

తత్క్షత్రహతకో నూనం రక్షోరాజకరే పతేత్,
యేన కేనా ప్యుపాయేన నాశయిష్యతి రావణః.
తస్మా చ్ఛుచం నిరుత్సాహం సముత్సృజ్య భవాన్ద్రుతమ్,
మయాసహ సమాగచ్ఛ త్వద్య రావణ సన్నిధిమ్. 42-43½

ఆ క్షత్రియ హతకుఁడగు రాముఁడు నిశ్చయముగ రావణుని చేతిలో జిక్కును.ఏదో ఒక యుపాయము చేత రావణుఁడు చంపఁగలఁడు. అందువలన నీవు నిరుత్సాహమును, దుఃఖమును విడిచి శీఘ్రముగ రావణుని యొద్దకు నాతోఁగూడ రమ్ము.

ఇత్యుక్త స్తాటకాసూనుః ప్రత్యువాచ కరాళకమ్. 44

ఇవ్విధముగ కరాళుఁడు చెప్పఁగా మారీచుఁడు వానితో నిటులఁబలికెను.

అద్యాపి పురతో భాతి రామ స్సాక్షా దనుర్ధరః,
రకార శ్రవణే జాతే మేఽంగకంపో భవ త్యలమ్. 45

ఓ కరాళుఁడా! ఇప్పటికిని రాముఁడు ధనుర్ధరుఁడై నా ముందర ప్రత్యక్షముగ నుండినట్లు తోచుచున్నది. మఱియు 'ర' అనెడి అక్షరము వినినప్పటికి శరీరమంతయు మిక్కిలి కంపించుచున్నది.

స తు రాక్షసనాశాయ, త్వవతీర్ణో జనార్దనః,
ఇతి మన్యే కరాళాహం నరమాత్రో నహి ధ్రువమ్. 46

ఓ కరాళుడా! విష్ణు మూర్తియే రాక్షససంహారము కొరకు రాముఁడుగా నవతరించెనని తలఁచెదను. రాముఁడు సామాన్య మనుష్య మాత్రుఁడు కాఁడని నిశ్చయముగఁ తలచెదను.

తస్మాత్తేన విరోధం తు త్యక్త్వా కృత్వాఽఽశ్రమం క్వచిత్,
తపః కరోమి నైశాటభావం చాపి త్యజా మ్యహమ్. 47

ఆ కారణము వలన రామునితో విరోధమును మాత్రము నేను పెట్టుకొనక యొక్కచోట నొక యాశ్రమమును గల్పించుకొని రాక్షసభావమును విడిచి తపమును జేసికొనెదను.

యత్ర కుత్రాపి గచ్ఛ త్వం న త్వయా కార్యమస్తిమే,
ఇత్యుక్త్వా తం శనై ర్గత్వా క్వచిత్కృత్వాఽఽశ్రమం శుభమ్.
తాపసం వేష మాశ్రిత్య తపసి స్థితవా నభూత్. 48½

ఓ కరాళుఁడా! నీతో నాకేమియుగార్యము లేదు. నీ యిష్టము వచ్చిన విధముగ వెళ్ళుము అని కరాళునితోఁ జెప్పి మారీచుఁడు మెల్లగా వెళ్లి యొక్కచోట నాశ్రమము నేర్పరచుకొని తాపసవేషమును ధరించి తపస్సును చేసికొను చుండెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయ భాగే
దశమ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయ భాగమున
బదియవ సర్గము ముగిసినది.

++++++

ఏకాదశ సర్గః పదునొకండవ సర్గ

శ్రుత్వా మారీచ వృత్తాంత మపృచ్ఛ న్మునయ స్తతః,
జనకస్య ధనుర్యాగ వృత్తాంతం రోమహర్షణమ్. 1

శౌనకాది మహర్షులు మారీచుని వృత్తాంతమును విని యనంతరము జనకుని ధనుర్యాగవృత్తాంతమును సూతు నడిగిరి.

మహర్షిభి స్సమాపృష్టో ధనుర్యాగకథాం శుభామ్,
వక్తు మారబ్ధవా న్సూత శ్శౌనకాద్యా న్ద్విజర్షభాన్. 2

సూతుఁడు మహర్షులచే నడుగఁబడి శౌనకాది మహర్షులను గూర్చి ధనుర్యాగ వృత్తాంతమును నీ విధముగఁజెప్ప నారంభించెను.

జనకో దేవమునినా నారదేన ప్రచోదితః,
మిథిలాయాం ధనుర్యాగం కర్తుం మారబ్ధవా న్నృపః. 3

ఓ మహర్షులారా! జనకుఁడు దేవర్షి నారదునిచేఁ బ్రేరేపింపఁబడి మిథిలయందు ధనుర్యాగముఁ జేయ నారంభించెను.

ఉవాచ జనకం రాజా సుధన్వాఽఽగత్య వై తదా,
మహ్యం ప్రదీయతాం కన్యా ధనుషాసహ భూమిప. 4

అప్పుడు సాంకాశ్య పురాధి పతి యగు సుధన్వుఁడను రాజు మిథిలకు వచ్చి ధనువుతోఁగూడ సీతను దనకిమ్మని జనక మహారాజు నడిగెను.

[1]న వై దాస్యసిచే ద్రాజన్ లుంఠయిష్యామి తే పురీమ్,
న దాస్యా మీతి తే నోక్త స్సాంకాశ్యాధిపతి స్తదా,
రురోధ మిథిలాం నద్య స్సేనయాసహ భూమిపైః. 5½

మఱియు సుధన్వుఁడు జనకునితో నిటులఁ బలికెను. జనకుఁడా! నేను కోరిన విధముగ నీవు సీత నీయనిచో నీ పట్టణమును గొల్లఁగొట్టెదను అని సుధన్వుఁడు పలుకఁగా 'నేను సీత నీయ' నని జనకుఁడు చెప్పెను. సుధన్వుఁడు వెంటనే తన సైన్యములతో మిథిలను నిరోధించెను.

---

1. మార్కండేయ రామాయణమ్.

యుయుధే జనకో రాజా పరై స్సార్ధం మహామనాః,
పరై స్సంపీడితో రాజా సస్మార చ సదాశివమ్.
శివేన ప్రేషితా సేనా దేవానాంచ బలీయసామ్,
దేవసేనాం తదా ప్రాప్య రిపుణా యుయుధే నృపః,
సుధన్వా నిహతో యుద్ధే జనకేన మహాత్మనా. 6-8

జనకుఁడు శత్రువులతోఁ బోరాడి వానిచేఁ బీడింపఁబడి సదాశివుని స్మరింపఁగా శంకరుఁడు కొంత దేవతా సైన్యమును జనకుని సహాయార్థమై పంపెను. ఆ దేవతా సైన్య సహాయముతో జనకుఁడు సుధన్వుఁడను రాజును యుద్ధము నందు సంహరించెను.

సాంకాశ్య నగరే తస్య భ్రాతరం చ కుశధ్వజమ్,
విదధే తత్ర రాజాన మిక్షుమత్యాస్తటే నృపః. 9

అనంతరము జనక మహారాజు సుధన్వుని రాజధానియైన ఇక్షుమతీ నదీతీరమందలి సాంకాశ్య పట్టణమును స్వాధీనము చేసికొని యచ్చటఁ దన సోదరుఁడగు కుశధ్వజుని బట్టాభిషిక్తునిగాఁజేసెను.

పున ర్యజ్ఞం సమారభ్య జనకోఽతిముదాన్వితః,
సర్వేషాం ప్రేషయామాస నృపాణాం శుభపత్రికాః. 10

పిమ్మట జనకుఁడు తిరిగి ధనుర్యజ్ఞము నారంభించి సమస్తమైన రాజ పుత్రులకు శుభపత్రికల నంపెను.

దేవకిన్నరగంధర్వ చారణేషు నరేషు వా,
యః కోఽపి నమయే చ్చైవం ధనుర్యది స వీర్యవాన్.
పరిగ్రహం మద్దుహితుః కర్తుం శక్నోతి నాన్యథా,
ఇత్థమా వేదయామాస పత్రికాముఖతశ్చ సః. 11-12

దేవతలలోఁగాని, కిన్నరులలోఁగాని, చారణులలోఁగాని, నరులలోఁగాని యెవ్వఁడు నాగృహమునందలి శివధనువు నెక్కుపెట్టునో వానికి నా కొమరిత నిచ్చి వివాహము చేయుదు నని పత్రికాముఖమునఁగూడ జనక మహారాజు లోకమునకుఁ దెలియఁజేసెను.

నారదోక్తం వచ స్స్మృత్వా వితీర్య శుభపత్రికామ్,
ద్విజం సంప్రేషయామాస విశ్వామిత్రాంతికం నృపః. 13

నారదుఁడు పూర్వము చెప్పిన వాక్యము జ్ఞప్తికి వచ్చి జనక మహారాజు బ్రాహ్మణుని చేతికి శుభపత్రిక నిచ్చి విశ్వామిత్ర మహర్షి సమీపమునకుఁ బంపెను.

జనక ప్రేషితో విప్ర స్సిద్ధాశ్రమ మథాఽగతః,
సమాప్త క్రతవే రామలక్ష్మణాభ్యాం తదాశ్రమే.
ఇతిహాసా న్సంవదతే విశ్వామిత్ర మహర్షయే,
నానా మహర్షి జుష్టాయ దదౌ తాం శుభపత్రికామ్. 14-15

జనకునిచేఁ బంపఁబడిన బ్రాహ్మణుఁడు సిద్ధాశ్రమమునకు వచ్చిన వాఁడై క్రతువు పూర్తిని జేసి తన యాశ్రమమున రామలక్ష్మణులకు బురాణగాథలను జెప్పుచు మహర్షులచే సేవింపఁబడుచున్న విశ్వామిత్ర మహర్షికి శుభపత్రిక నందిచ్చెను.

స్వయం విజ్ఞాపయామాస జనక ప్రేషితో ద్విజః,
జనకస్య గృహే రాజ్ఞో ధనుర్యాగో ఽద్యవర్తతే.
నిర్గచ్ఛతు భవా న్ద్రష్టుం మునిభిస్సహ కౌశిక. 16-16½

జనకునిచేఁ బంపఁబడిన బ్రాహ్మణుఁడు స్వయముగఁగూడ నిటుల విన్నవించెను. ఓ విశ్వామిత్రుఁడా! జనకుని గృహము నందు ధనుర్యాగ మిప్పుడు జరుగుచున్నది. మీ శిష్యవర్గముతోఁగూడ యాగమును జూచుటకు మిథిలకు దయచేయుడు.

[1]విశ్వామిత్రోఽపి వైదేహప్రేషితాం శుభపత్రికామ్,
సంపఠ్య శ్రావయామాస ద్విజానాం రాజపుత్రయోః. 17½

అనంతరము విశ్వామిత్ర మహర్షియును జనకునిచేఁ బంపఁబడిన శుభపత్రికను మహర్షులకును, రామలక్ష్మణులకును జదివి వినిపించెను.

యజనాదిక షట్కర్మరత! కౌశిక! తే నమః,
త్వచ్ఛాత్ర జనకే నేయం లిఖ్యతే శుభపత్రికా.
సీతా స్వయంవరఫలో ధనుర్యాగః ప్రవర్తతే,
సశిష్య పరివార స్త్వం సమాగత్య గృహం మమ.
దృష్ట్వోత్సవం మామకీనాం సపర్యాం పరిగృహ్య మామ్,
ఆనందయే త్యహం మౌనివర్య!త్వాం ప్రార్థయామ్యలమ్. 18-20½

1 కవిః

శ్రీమద్యజనాది షట్కర్మ నిరతుఁడును, బ్రహ్మర్షియు నగు నో విశ్వామిత్ర మహర్షీ! మీ శిష్యుఁడగు జనకుఁడు నమస్కారము చేసి వ్రాయు శుభపత్రిక యేమనఁగా నా గృహము నందు సీతాస్వయం వర నిమిత్తకమగు ధనుర్యాగము జరుగుచున్నది. శిష్యపరివారసమేతుఁడవై నీవు నా గృహమునకు దయచేసి యుత్సవమును జూచి నాచేఁ జేయఁబడు పూజలను గ్రహించి న న్నానందింప జేయుటకు నేను మిక్కిలి మిమ్ములను బ్రార్థించు చున్నాఁడను.

ఇతి మైథిల రాజన్య ప్రేషితాం పత్రికాం మునిః,
శ్రావయిత్వా ప్రేరితవాన్ నిర్గంతుం మిథిలాం మునీన్. 21½

ఈ ప్రకారము జనక మహారాజుచేఁబంపఁబడిన శుభపత్రికను వినిపించి మిథిలాపురమునకు బయలు దేరుటకు నమ్మహర్షుల నందఱను బ్రోత్సహించెను.

విశ్వామిత్రం పురస్కృత్య రామ మాహు ర్మహర్షయః.
త్వం చాపి నరశార్దూల ధనుర్యాగం నిరీక్షితుమ్,
సమాగచ్ఛ సహాస్మాభి ర్జనకస్య పురీం ప్రతి. 22-23

ఆ మహర్షు లందఱును విశ్వామిత్రుని బురస్కరించుకొని రామ చంద్రమూర్తితో నివ్విధముగఁజెప్పిరి. "ఓ రామచంద్రా! ధనుర్యాగమును జూచుటకు మిథిలాపురికి మాతో నీవు కూడ బయలు దేరుము."

కృతదారో మయా నేయ ఇతి సంచింత్య కౌశికః,
రాఘవం ప్రేరయామాస నిర్గంతుం మిథిలాం ప్రతి. 24

రామచంద్రమూర్తికి వివాహ శుభమును జేయించి పిమ్మట నయోధ్యకు బంపవలయు నని విశ్వామిత్రుడు తలంచి రామచంద్రమూర్తిని మిథిలకు బయనము కమ్మని విశేషముగ బ్రోత్సహించెను.

*ఇత్యుక్తస్తత్ర నిర్గంతుం రామోఽప్యూరీ చకార సః 24½

---

*న న్వాహూతస్య కౌశికస్య గమనే సమీచీనే ప్యనాహూతస్య రామస్య గమన మసమీచీన మితి చేన్న. అనాహూతానామపి సమీపే ధర్మిష్ఠయజ్ఞానుష్ఠానే తద్దర్శనాయ గమనం ధర్మ ఏవ. అనాహూతగమననిషేధస్య ఆర్త్విజ్యేచ్ఛు విషయత్వాత్. తథాచ గౌతమః నయజ్ఞ మవృతో గచ్ఛే ద్దర్శనాయతు కామమ్ ఇతి. స్మృత్యంతర మపి 'అనాహూతోఽ ధ్వరం గచ్ఛే దాహూత శ్శుభకర్మ'ణీతి.

*ఇవ్విధముగా మహర్షులచే జెప్పబడి రామచంద్రమూర్తి తాను కూడ బయలుదేరుట కంగీకరించెను.

శకటము వినిక్షిప్య శ్రౌతాగ్ని మ్మనయ స్తతః,
కౌశిక ప్రేరితా స్సద్యః మిథిలాంప్రతి నిర్గతాః. 25½

అనంతరము విశ్వామిత్రునిచే మహర్షు లందఱును బ్రేరేపింప బడి వెంటనే తమ శ్రౌతాగ్నులను జిన్నబండ్లమీఁద నుంచుకొని మిథిలా పురమునకు బయలు దేరిరి.

మహేశ్వరధనుర్ద్రష్టుకామ రామానుజాన్వితః,
*నిరత్య కౌశిక శ్శోణాతీర మాపాస్తగే రవౌ
తస్యాం రాత్రౌ తు తత్తీరే న్యవసంస్తే మహర్షయః. 26-27

శివధనువును జూడఁగోరికఁగల రామలక్ష్మణులతోఁగూడ విశ్వామిత్రుఁడు బయలు దేరి సూర్యాస్తమయమునకు *శోణా నదీతీరమునకుఁజేరెను. ఆ రాత్రి యందు మహర్షు లందఱును ఆ నదీ తీరముననే నివసించిరి.

కోన్వయం దేశ ఇత్యేవం మునిం ప్రపచ్ఛ రాఘవః,
ఇతి రామసమాపృష్ట స్తద్దేశ చరితం పునః
సమూలం వక్తు మారేభే రాఘవం ప్రతి కౌశికః. 28½

పూజ్యుఁడగు విశ్వామిత్రుఁడా! ఈ దేశ మెయ్యది? అని రామచంద్ర మూర్తి విశ్వామిత్రు నడుగగాఁదద్దేశ చరిత్రను సమూలముగా విశ్వామిత్రుఁడు చెప్ప నారంభించెను.

---

*జనకునిచే నాహూతుడగు విశ్వామిత్రుడు యాగమునకు బయలుదేరుట సమంజసమే కాని యనాహూతుఁడగు రాముఁడు యాగమునకు బయలుదేరుట సమంజసము కాదని యాశంక కలుగును. అనాహూతులును సమీపమున జరుగుచున్న యజ్ఞమును జూచుటకు వెళ్ళుట ధర్మమే యగును. అనాహూతులైనవారు. వెళ్ళగూడదను నిషేధము ఋత్విక్కుల విషయమనియు దెలియ నగును. ఋత్విక్కులు కోరబడని వారలై వెళ్ళ గూడదనియు, నితరులు చూచుటకు యథేష్టముగ వెళ్ళవచ్చుననియు గౌతముఁడును జెప్పియుండెను. యజ్ఞమునకు బిలువ బడకున్నను వెళ్ళవలయు ననియు, శుభకార్యమునకు బిలువ బడి వెళ్ళవలయు ననియు స్మృత్యంతరమున గూడ గలదు.

*శోణేతి ఇదానీం సోన్ ఇతి వ్యవహ్రియతే ఖాండవవనే (ఖాండ్వానా) జనిత్వా పాట్నా ప్రదేశే గంగాయాం పతితా.

*శోణానది యీ కాలమున సోన్ అను నామముతో వ్యవహరింపఁబడుచున్నది. ఈ శోణానది ఖాండవవనమున (ఖాండ్వానాలో) ఁబుట్టి పాట్నా పట్టణ ప్రదేశమున గంగయందుఁ చేరునది.

*బ్రహ్మయోని ర్మహా నాసీ త్కుశోనామ మహాతపాః.
వైదర్భ్యాం జనయామాస చతుర స్సదృశా న్సుతాన్,
కుశాంబం కుశనాభం చ అధూర్త్తరజసం వసుమ్. 29-30

మిక్కిలి తపస్సంపన్నుఁడగు *కుశుఁడను బ్రహ్మపుత్రుఁడొకఁడుండెను.ఆ కుశునకు విదర్భ రాజ పుత్రియందుఁదండ్రికి సరివచ్చు వారగు కుశాంబుఁడు, కుశనాభుఁడు, అధూర్త్తరజసుఁడు, వసువు నను నల్వురు కొడుకులు పుట్టిరి.

తా నువాచ కుశః పుత్రా న్ధర్మిష్ఠా న్సత్యవాదినః,
క్రియతాం పాలనం పుత్త్రాధర్మం ప్రాప్స్యథ పుష్కలమ్. 31

మిక్కిలి ధర్మిష్ఠులును, సత్యవాదులు నగు కొడుకులంజూచి తండ్రి యగు కుశుఁడిట్లు చెప్పెను. "కొడుకు లారా! ప్రజా పరిపాలనమును జేయుఁడు దానిచే పుష్కలమైన ధర్మము నొందెదరు."

కుశస్య వచనం శ్రుత్వా చత్వారో లోక సంమతాః,
నివేశం చక్రిరే సర్వే పురాణాం నృవరా స్తదా. 32

తండ్రియగు కుశుని మాట వినినంతనే లోకసమ్మతులగు కొడుకులు నల్వురును బ్రజాపరిపాలనమునం దాసక్తులై తమకు రాజధానులనుగా బట్టణముల నేర్పఱచుకొనిరి.

*కుశాంబస్తు మహాతేజాః కౌశాంబీ మకరో త్పురీమ్,
కుశనాభస్తు ధర్మాత్మా పురం చక్రే మహోదయమ్.
అధూర్త్తరజసో నామ ధర్మారణ్యం మహీపతిః,
చక్రే పురవరం రాజా వసుశ్చక్రే గిరివ్రజమ్. 33-34

---

*కుశ ఇతి - కుశోనామ విధాతృసుతః కశ్చిదస్తి (కౌశేత ఇతి కుశః) భూమ్యా మాగత ఇతి భావః. నారదవత్ బ్రహ్మలోకే స్థిత్వా భూ ప్రజారక్షణార్థం రాజవంశ సముద్ధరణార్థం బ్రహ్మణా భూలోకస్య ప్రేషితః. క్షత్రియ సుతా నసూయ తైః రాజ్యం పాలయితు మవకాశో భవిష్యతీతి మత్వా క్షత్రియ కన్యాం పరిణీయ తస్యాం చతురః పుత్రా న్లేభే ఇతి జ్ఞేయం.

*'కుశుఁడు' "కు"భూమిపై "శ" శయనించువాఁడు. అనఁగా నారదుని వలె మొదట బ్రహ్మపుత్రుఁడగుట వలన బ్రహ్మలోకమునందుండి పిదప భూ ప్రజా పాలనమునకై రాజవంశసముద్ధరణమునకై బ్రహ్మచే భూలోకమునకు బంపఁబడినవాఁడని భావము. క్షత్రియ పుత్రులను గని వారలచే రాజ్యమును బరిపాలింపఁజేయ నవకాశముండు నని తలఁచి క్షత్రియ కన్యకను వివాహ మాడి యామె యందు నల్వుర పుత్రులను బుట్టించెనని తెలియనగును.

*ఏ తేన కుశాంబాదయః పితు రనుజ్ఞయా తత్ర తత్రావస్థాయ పృథగ్ధర్మ మాచరితవంత ఇతి గమ్యతే. నను భ్రాతౄణాం మధ్యే జ్యేష్ఠేన ధర్మేకృతే సర్వైః కృతో భవతి. తథా

*మహాతేజుం డగు కుశాంబుఁడు కౌశాంబియను పట్టణమును రాజధానిగాఁ జేసికొనెను. ధర్మాత్ముండగు కుశనాభుఁడు మహోదయ మను పట్టణమును రాజధానిగాఁ జేసికొనెను. అధూర్త రజసుఁడు ధర్మారణ్యా మను పట్టణమును రాజధానిగాఁ జేసికొనెను. వసుమహారాజు గిరివ్రజమను పట్టణమును రాజధానిగా జేసికొనెను

[1]ఏషా వసుమతీ రామవసో స్తస్య మహాత్మనః. 34½

ఓ రామచంద్రా! ఇప్పుడు మన ముందునది మహాత్ముఁడగు నా వసుమహారాజు భూమి అని యెఱుఁగుము.

కుశనాభస్తు రాజర్షిః కన్యాశత మనుత్తమమ్,
జనయామాస ధర్మాత్మా ఘృతాచ్యాం రఘునందన.
ఏక దోద్యాన విహృతిం కుర్వంతీ ర్నృపకన్యకాః,
దృష్ట్వా సర్వగతో వాయు రిదం వచన మబ్రవీత్. 35-36½

ఆశ్వమేధికే పర్వణి యుధిష్ఠిరం ప్రతి కృష్ణ వచనం "భీమ సేనార్జునౌచైవ తథా మాద్రవతీసుతౌ. ఇష్టవంతో భవిష్యంతి త్వ యీష్టవతి పార్థివ"ఇతి ఏవ మాదిషు బహువచనేషు సత్సు యుధిష్ఠి రాదీనాం మహతా మాచారేచ సతి కథం పృథగనుష్ఠాన మితిచేన్న. ఏతేషాం వచ నానా మవిభక్త విషయత్వాత్ విభక్తానాంతు పృథగేవ ధర్మాచరణమ్. తథాచ నారదః భ్రాతృ ణా మవిభ క్తానా మేకో ధర్మః ప్రవర్తతే విభాగేసతి ధర్మోఽపి భవే త్తేషా పృథక్పృథ గితి. తేషా మవిభక్తకత్వ పక్షేఽపి పితు రభ్యనుజ్ఞయా పృథగర్మాచరణం జేయమ్. తస్మా త్పితుః కుశ స్యాజ్ఞయా బహుభిః పుత్రైః పృథగ్ధర్మాచరణం యత్కృతం తద్యుక్త మేవ.

*పై వచనములచేఁగుశాంబుఁడు మొదలగు వారలు తండ్రియనుజ్ఞచే వేఱు వేఱు చోట్ల యందుండి వేఱు వేఱుగ ధర్మముల నాచరించినట్లు తెలియఁబడుచున్నది. ఇందుపై నొక యాశంక కలుగు చున్నది. ఏమనఁగా సోదరులలో జ్యేష్ఠుఁడుగా నున్నవాఁడు ధర్మము నాచరించినచో నందఱు నాచరించినట్లే యగు నని భారతమున అశ్వమేధపర్వమునఁ గన్పడుచున్నది. "ఓ ధర్మరాజా!యజ్ఞము చేసినచో భీమార్జునులు నకుల సహదేవులును యజ్ఞమును జేసిన వారగుదు"రని ధర్మరాజుతోఁగృష్ణుఁడు చెప్పెను. అట్టి వాక్యము లనేకములు కన్పడు చుండుట వలనను మహనీయులగు ధర్మరాజాదుల శిష్టాచారము వలనను నొకజ్యేష్ఠుఁడు ధర్మము నాచరించిన సరిపోవునపుడు వేఱువేఱుగా కుశాంబాదులు ధర్మముల నాచరింప పనియేమని యాశంకకు సమాధానము చెప్పఁబడుచున్నది. పై వాక్యములు అవిభక్త సోదరుల విషయములు, విభక్తులగు సోదరులు వేఱువేఱుగా ధర్మముల నాచరింప వలయునని నారదుఁడు చెప్పియుండెను.

"అవిభక్తులగువారలకు ధర్మ మొక్కటి యనియు, విభక్తులగు వారలకుఁ బృథక్కుగా ధర్మమనియుఁజెప్పఁబడినది. " కుశాంబాదు లవిభక్తులనియెడి పక్షముననను తండ్రియనుజ్ఞచే వేఱువేఱుగా ధర్మముల నాచరించిరని తెలియనగును. కాన కుశాంబాదులు నల్వురు తండ్రియనుజ్ఞచే ధర్మములను వేర్వేఱుగా నాచరించుట యుక్తమనియే తెలియనగును.

---

1. వాల్మీకి రామాయణమ్.

ఓ రామచంద్రా! ధర్మాత్ముఁడును, రాజర్షియు నగు కుశనాభుఁడు ఘృతాచి యను స్త్రీ యందు నూర్వురఁ గొమార్తెలం గనెను ఆ కన్యలందరు నొకప్పుడు పుష్పోద్యానవనమున విహరించుచుండఁగా సర్వప్రదేశములందుండు వాయుదేవుఁడు కుశనాభుని కూతులం జూచి యిట్లు పలికెను.

అహం వః కామయే సర్వా భార్యా మమ భవిష్యథ.
చలం హి యౌవనం నిత్యం మానుషేషు విశేషతః,
అక్షయ్యం యౌవనం ప్రాప్తా అమర్త్యాశ్చ భవిష్యథ. 37-38

ఓ కన్యకలారా! నేను మిమ్ముల నందఱం జూచి కామించు చున్నాను. నాకు భార్యలుగా నుండుఁడు. మనుష్యులయందుండు యౌవనము విశేషముగా జంచలమైనది. (అనఁగా వారలను గోరకుఁడని భావము) మీరలు నన్ను బెండ్లి చేసికొనినచో, నాశనము లేని యౌవనము నొంది దేవతా స్త్రీలును గాఁగలరు.

తస్య తద్వచనం శ్రుత్వా కన్యాశత మథాబ్రవీత్,
ప్రభావజ్ఞాః స్మ తే సర్వాః కి మస్మా నవమన్యసే,
*పవమానసమాఖ్య స్త్వం కి మధర్మే ప్రవర్తసే. 39½

ఆ వాయు దేవుఁడు చెప్పిన వాక్యమును విని నూర్గురు కన్యలు నిటులఁ జెప్పిరి. ఓవాయుదేవుఁడా! మేమందఱము*నీ ప్రభావము నెఱుంగుదుము ఎందుకు మమ్ముల నవమానించెదవు?

---

*పవమాన సమాఖ్య ఇత్యస్యాయ మాశయః భోసమీరణ! పరపవిత్రీకరణా త్పవమాన ఇతి భవా నేతావ త్సార్థక నామాభూత్ ఏతాదృశాదర్మే భవా నద్య ప్రవర్తతేచేత్స్వ మపవిత్రో భవిష్యసి తదా కథ మితరాన్పవిత్రీ కరిష్యసి? తదా పవమాన ఇతి నామ ఘృతకోశాతకీవ నిష్ఫలం భవేది త్యాశయః

*పవమానుఁడవని పేరు పెట్టుకొని యధర్మమున నెందుకు ప్రవర్తించుచున్నావు? (నీవధర్మమునఁబ్రవర్తింపఁగూడదని బావము) పవమానుఁడవనుదాని యభిప్రాయమిది యని తెలియనగును ఓ వాయుదేవుఁడా! నీవు పరులను బవిత్రము చేయుచుండుట వలన "పవమానుఁడవు"అను సార్థక నామము కలవాడవైతివి ఇట్టి దర్మమున నీవు ప్రవర్తించినచో అపవిత్రుఁడవుకాఁ గలవు అప్పుడు నీ వితరుల నెట్లు పవిత్రము చేయఁగలవు? (పవిత్రము చేయలేవు) అప్పుడు పవమానుఁడనను నీ నామము నేతిబీరకాయవలె నిరర్థక నామము కాఁగలదని యాశయము

*కుశనాభసుతా స్సర్వా స్సమర్థా స్త్వాం సురోత్తమ,
స్థానాచ్చ్యావయితుం దేవం రక్షామస్తు తపో వయమ్. 40½

ఓ వాయుదేవుఁడా! మేమందరము కుశనాభుని కూతుర్లము నిన్ను నీ ప్రభువగు నింద్రుని గూడ*మీ యధికారముల నుండి తొలఁగింప సమర్థులము తపస్సు తఱుగు నని తలఁచుచున్నాము

*పితా హి ప్రభు రస్మాకం దైవతం పరమం చ సః,
యస్య నో దాస్యతి పితా స నో భర్తా భవిష్యతి. 41½

మాకుఁబ్రభువు తండ్రి, తండ్రియే పరమదైవము *మా తండ్రి మమ్ముల నెవ్వని కిచ్చునో యతఁడు మాకు భర్త కాగలఁడు (అని కన్యకలు చెప్పిరి)

తాసాం తద్వచనం శ్రుత్వా వాయుః పరమకోపనః,
ప్రవిశ్య సర్వగాత్రాణి బభంజ భగవా న్ప్రభుః. 42½

ఆ కన్యకలు చెప్పిన మాటను విని పరమకోపి యగు భగవంతుఁడైన వాయు దేవుఁడు వారి సమస్తావయవములను బ్రవేశించి విఱిచెను

---

*స్థానాచ్చ్యావయితుం సమర్థా ఇత్యనేన పురా స్త్రీష్వపి శాపానుగ్రహశక్తిర్వర్తత ఇతి ద్యోత్యతే ఇదానీంతనానాం బాడబానామపి తాదృశశక్త్యభావే ముఖాద్యపవిత్రత్వమేవ కారణమ్ "పరాన్నేన ముఖం దగ్ధం హస్తౌ ప్రతిగ్రహాత్ మనో దగ్ధం పరస్త్రీభిః కుత శ్శాపః కలౌ యుగే "ఇత్యభియుక్తోక్తేరితి జ్ఞేయమ్

మీయధికారముల నుండి మిమ్ములను దొలగింప మేము సమర్థులమని చెప్పుట చేత బూర్వము స్త్రీలకు శాపానుగ్రహ సామర్థ్యములుండినట్లు తోఁచఁబడుచున్నది ఇప్పటి బ్రాహ్మణుల కైనను నట్టి శక్తి సామర్థ్యములు లేకపోవుటలో ముఖాద్యవముల యపవిత్రతయే కారణము"పరాన్నముచే ముఖము దగ్ధమైన దనియుఁబ్రతిగ్రహముచే హస్తము దగ్ధమైనదనియుఁ బరస్త్రీలచే మనస్సు దగ్ధమైనదనియు ఁగావున ఁగలియుగమున శాపానుగ్రహశక్తులు నశించిన వనియు "నభియుక్త వచనము తెలియనగును

*అనేన కన్యాయాః పితృదానపూర్వకో వివాహః ప్రశస్త ఇతి సూచితమ్ కించ స్త్రీణాం పతి వరణం స్వతంత్రతయా నాస్తీతి చ ధ్వన్యతే ఏ తేన యౌవనవత్యః ఏకాకితయా న గచ్ఛేయు రితి సూచితమ్

* పై వాక్యముచేఁ గన్యకకుఁదండ్రి కన్యాదాన పూర్వకముగాఁజేసిన వివాహమే ప్రశస్తమని సూచింపఁబడినది మఱియు స్త్రీలకు స్వతంత్రముగా భర్తను వరించుట లేదని కూడ దీని వలనఁదెలియఁబడుచున్నది ఇదియునుం గాక యౌవనవతులగు స్త్రీలు ఒంటరిగా సంచరింపఁగూడదని సూచితము

*తాః కన్యా వాయునా భగ్నా వివిశు ర్నృపతే ర్గృహమ్. 43

ఆ కన్యలు వాయువు చేత విఱువఁబడి యంతఁ గుశనాభుని గృహమునకుఁజనిరి

స చ తా దయితా దీనాః కన్యాః పరమశోభనాః,
దృష్ట్వా భగ్నాస్తదా రాజా సంభ్రాంత ఇద మబ్రవీత్. 44

అప్పుడు కుశనాభమహారాజు పరమశోభనలగు తన ప్రియపుత్రికలు భంగము నొంది దైన్యము నొంది యుండుటం జూచి కలఁత నొంది యిట్లు వారితోఁబలికెను

కి మిదం కథ్యతాం పుత్ర్యః కో ధర్మ మవమన్యతే,
కుబ్జాః కేన కృతా స్సర్వా వేష్టంత్యో నాభిభాషథ. 45

కొమార్తెలారా! ఇదేమి? చెప్పుఁడు ,ఎవ్వఁడు దర్మము నతిక్రమించిన వాఁడు, ఎవఁడు మిమ్ముల నిట్లు కుబ్జలుగాఁజేసెను?ఎందుకుఁబదులు చెప్పరు? (అని తండ్రి యడిగెను)

తస్య తద్వచనం శ్రుత్వా కన్యాశత మభాషత. 45½

ఆ కుశనాభుని మాటలను విని యా కన్యకలు నూర్వురును నమస్కరించి యిటులఁ జెప్పిరి

వాయు స్సర్వాత్మకో రాజ న్ప్రధర్షయితు మిచ్ఛతి. 46

ఓ కుశనాభుఁడా! అన్నిటం దిరుగులాడెడి వాయు దేవుఁడు మమ్ము దర్షింపఁగోరెను

పితృమత్యః స్మ భద్రం తే స్వచ్ఛందే న వయం స్థితాః,
పితరం నో వృణీష్వ త్వం యది నో దాస్యతే తవ.
తవ భార్యా భవిష్యామ ఇత్యవోచామ వాయునా. 47½

---

* యస్మిన్ప్రదేశే వాయునా కుశనాభకన్యకాః కుబ్జీకృతాః తత్ప్రదేశస్యై వాద్య కన్యాకుబ్జ మితి కనోజ్ ఇతి వ్యవహార ఇతి జ్ఞేయమ్

*కుశనాభునికన్యకలు వాయువుచే నెచ్చటఁగుబ్జలుగాఁజేయఁబడిరో యా ప్రదేశమిపుడు"కన్యా కుబ్జ" మని కనోజ్ అని వ్యవహరింపఁబడుచున్నదని తెలియనగును

మాకుఁ దండ్రియున్నాఁడు, కావున స్వాతంత్ర్యము లేదు. నీవు మాతండ్రి నడుగుము. అతఁడు మమ్ముల నీ కిచ్చినట్లయిన మేము నీకు భార్యల మయ్యెద మని చెప్పితిమి.

ఏవం బ్రువంత్య స్సర్వాస్స్మ వాయునా నిహతా భృశమ్. 48

ఈ ప్రకారము చెప్పుచున్న మమ్ముల నందరను పాపము ననుసరించి మామాట నంగీకరింపక యిటులఁగుబ్జలనుగాఁజేసెను. (కుబ్జ లనఁగా అంగవికారము కలవారని తెలియనగును)

తాసాం తద్వచనం శ్రుత్వా రాజా పరమధార్మికః,
ప్రత్యువాచ మహాతేజాః కన్యాశత మనుత్తమమ్. 49

ఆ కన్యకలు చెప్పిన మాటను విని మహా పరాక్రమశాలి యగు కుశనాభుఁడు పరమధార్మికుఁ డగుటఁజేసి వాయువుపైఁ గోపంబు వహింపక క్షమయే ముఖ్యమని తలంచి, యుత్తమలైన నూర్వురు కన్యలకు నిట్లని బదులు చెప్పెను.

క్షాంతం క్షమవతాం పుత్ర్యః కర్తవ్యం సుమహత్కృతమ్,
ఐకమత్య ముపాగమ్య కులం చావేక్షితం మమ. 50·

కూతురులారా! ఓర్పుగలవారలు తమ కెవ్వఁడైన నపరాధము చేసినపుడు చేయవలసిన కార్యమంతయు క్షమించుటయే. ఇప్పుడు మీరలు చేసిన కార్యము చాల గొప్పది. మీర లొకరితో నొకరు కలిసికొని యొద్దికనొంది నాకులంబునుఁగూడ రక్షించితిరి.

అలంకారో హి నారీణాం క్షమా తు పురుషస్య వా,
క్షమా దానం క్షమా యజ్ఞః క్షమయా విష్ఠితం జగత్. 51

ఓర్పు అనునది స్త్రీలకుఁగాని, పురుషులకుఁగాని భూషణము. శాంతమే దానము (అనఁగా దానము వలనఁగల్గు ఫలము శాంతము చేతనే సమకూరునని భావము) శాంతమే యజ్ఞము (అనఁగా యజ్ఞము వలన గలుగు ఫలము శాంతము వలననే కల్గునని భావము) శాంతము చేతనే జగత్తంతయు నిల్చియున్నది.

గ|| ఇతి కుశనాభస్తు కన్యాః ప్రశస్య సదృశవరే ప్రదానాయ మంత్రిభి స్సంమంత్ర్య సోమదా నామక గంధర్వీ ·పరిచర్యా సంతుష్టచూళినామక మహర్షి దత్తం మానసం పుత్రం బ్రహ్మదత్తనామకం కాంపిలీ నామక నగర వాసినం రాజాన మాహూయ తస్మై సమీరణ విగుణీకృతం కన్యాశతకం దత్వా తత్కర సంస్పర్శ సమనంతరమేవ సంప్రాప్త పూర్వ రూపాః భర్త్రా బ్రహ్మదత్తేన సహ సంతుష్టః కాంపిల్యాం ప్రేషయామాస, సోమదాఽపి స్వపుత్రసదృశస్నుషాశత దర్శన జనిత సంతోషభరితా బభూవ. 52

ఈ ప్రకారముగఁ గుశనాభుఁడు తన కన్యకలను బ్రశంసించి యనంతరము తన మంత్రులతోఁ గన్యకల వివాహ విషయమై యాలోచించి సోమద యను గంధర్వ స్త్రీ పరిచర్యచే సంతసించిన చూళి యను మహర్షిచే నా సోమద కనుగ్రహింపఁబడిన వాఁడను, నమ్ముని మానస పుత్రుఁడును గాంపిలీనగర నివాసియు నగు బ్రహ్మదత్తుఁడను రాజును బిలిచి వానికి వాయుదేవునిచే వికారరూపవంతులుగాఁ జేయఁబడిన తన నూర్వురు పుత్రికల నిచ్చి వివాహము చేసెను. బ్రహ్మ దత్తుని హస్తస్పర్శ చేతనే యా కన్యకలందఱు నా వికార రూపములను విడిచి పూర్వరూపములను బొందిరి. అప్పుడు కుశనాభుఁడు తన పుత్రికలను భర్తతోఁ గూడఁ గాంపిల్య నగరమునకుఁ బంపెను. బ్రహ్మదత్తుని తల్లియగు సోమద యను గంధర్వ స్త్రీయును దన పుత్రునకుఁ దగిన వారగు కోడండ్రను నూర్వురుని జూచి సంతోషభరితురా లయ్యెను.

కృతోద్వాహే గతే తస్మిన్ బ్రహ్మదత్తే చ రాఘవ,
అపుత్రః పుత్రలాభాయ పౌత్రీ మిష్టి మకల్పయత్. 53

రామచంద్రా! వివాహము చేసికొని బ్రహ్మదత్తుఁడు వెళ్ళిన పిమ్మట కుశనాభుఁడు తనకుఁ గొడుకు లేకుండుటఁ జేసి కొడుకు గల్గుటకై పుత్రప్రదం బగు పుత్రకామేష్టిని జేసెను.

ఇష్ట్యాం తు వర్తమానాయాం కుశనాభం మహీపతిమ్,
ఉవాచ పరమోదారః కుశో బ్రహ్మసుత స్తదా. 54

పుత్రకామేష్టి జరుగుచుండఁగా నప్పుడు అందరను మించియుండు బ్రహ్మపుత్రుఁడైన కుశుఁడు తనకొడుకైన కుశనాభునిం జూచి యిటులఁ బలికెను.

పుత్రస్తే సదృశః పుత్ర! భవిష్యతి సుధార్మికః,
గాధిం ప్రాప్స్యసి తేన త్వం కీర్తిం లోకే చ శాశ్వతీమ్. 55

పుత్రుఁడా! మిక్కిలి ధార్మికుఁడును, గుణములచే నీకు సరివచ్చు వాఁడు నగు పుత్రుఁడు నీకుఁగలుగును; అతని పేరు "గాధి" యనంబడును. అతనిచే నీవు శాశ్వతం బగు యశంబునుం బొందఁగలవు అని కుశుఁడు చెప్పెను.

కస్యచి త్త్వథ కాలస్య కుశనాభస్య ధీమతః,
జజ్ఞే పరమధర్మిష్ఠో గాధి రిత్యేవ నామతః. 56

అంతఁ గొంతకాలము గడిచిన పిదప బుద్ధి మంతుఁడగు కుశనాభునకు కుశుఁడు చెప్పినట్లు గాధి యనియే పేరు గల్గిన పరమధార్మికుఁడగు నొక కొడుకు పుట్టెను.

స పితా మమ కాకుత్స్థ! గాధిః పరమధార్మికః,
కుశవంశ ప్రసూతోఽస్మి కౌశికో రఘునందన. 57

రామచంద్రా! పరమ ధార్మికుఁడగు నా గాధికి నేను బుట్టితిని;ఇట్లు కుశవంశమునఁ బుట్టితిఁ గాఁబట్టి కౌశికుఁడ నైతిని.

పూర్వజా భగినీ చాపి మమ రాఘవ సువ్రతా,
నామ్నా సత్యవతీ నామ ఋచీకే ప్రతిపాదితా. 58

రామచంద్రా! మంచి వ్రతముల నాచరించి నా యక్కయగు సత్యవతియును ఋచికుఁడను ఋషిని బెండ్లియాడినది.

సా భర్తృసేవాం కృత్వాఽథ సశరీరా దివం గతా,
కౌశికీ త్యాఖ్యయా భూమ్యాం నదీరూపం సమాప సా. 59

ఆ సత్యవతి భర్తృసేవ చేసి శరీరముతో స్వర్గము నొందినది. మఱియు నావిడ పరమోత్కృష్టమైన కౌశికి యను మహానదిగా లోకోపకారమునకై ప్రవహించినది.

తతోఽహం హిమవత్పార్శ్వే వసామి నిరత స్సుఖమ్,
భగిన్యాం స్నేహసంయుక్తః కౌశిక్యాం రఘునందన. 60

రామచంద్రా! నేను భగిని యగు కౌశికీ నదియందలి స్నేహముచే మిక్కిలి యాసక్తితో సుఖముగా హిమవత్పర్వతము దగ్గఱ కౌశికీ తీరంబున నివాసము చేయుచున్నాను.

అహం హి నియమా ద్రామ! హిత్వా తాం సముపాగతః,
సిద్ధాశ్రమ మను ప్రాప్య సిద్ధో ఽస్మి తవ తేజసా. 61

రామచంద్రా! నేను యాగమును జేయుటకై యా కౌశికీ నదిని విడిచి వచ్చి సిద్ధాశ్రమము చేరి యచ్చట నీ తేజస్సుచే సిద్ధి నొందితిని

ఏష రామ మమోత్పత్తి స్స్వస్య వంశస్య కీర్తితా,
దేశస్య చ మహాబాహో యన్మాం త్వం పరిపృచ్ఛసి. 62

రామచంద్రా! నీవు నన్ను దేనిం జెప్పుమని యడిగితివో ఆ నా యుత్పత్తిని, నా వంశోత్పత్తిని, ఈ దేశము నుత్పత్తిని దానినంతయు నీకుఁజెప్పితిని.

గతో ఽర్ధరాత్రః కాకుత్స్థ! కథాః కథయతో మమ,
నిద్రా మభ్యేహి భద్రం తే మాభూ ద్విఘ్నో ఽధ్వనీ హ నః. 63

ఓ రామచంద్రా! నేనిట్లు కథలు చెప్పుచుండగా రాత్రి చాల భాగము గడచిపోయినది. ఇంక నిదురింపుము. నీకు మంగళ మగుఁగాక! మా కిచ్చో మార్గమునందు విఘ్నము కల్గకుండుఁగాక.

ఏవ ముక్త్వా మహాతేజా విరరామ మహామునిః,
రామో ఽపి సహ సౌమిత్రిః నిద్రాం సముపసేవతే. 64

ఈ ప్రకారము చెప్పి, మహా ప్రభావము కల విశ్వామిత్రమహర్షి యూరకుండెను. అనంతరము రామలక్ష్మణులు చక్కగా నిదురించిరి.

ఉపాశ్య రాత్రిశేషం తు శోణాకూలే మహర్షిభిః,
గమనం రోచయామాస ప్రాతస్సమునిసత్తమమ్. 65

విశ్వామిత్రుఁడు మిగిలిన రాత్రి భాగమంతయు శోణా నదీతీరమున మహర్షులతో బరుండి యుండి ప్రాతః కాలమందలి కృత్యములను నెరవేర్చుకొని యచ్చట నుండి మహర్షులతో బయలు దేరెను.

తే గత్వా దూర మధ్వానం గతే ఽర్ధదివసే తదా,
జాహ్నవీం సరితాం శ్రేష్ఠాం దదృశు ర్మునిసేవితామ్. 66

ఆ మునులు చాల దూరము పోయి సగము దినము గడచిన పిదప మునులచే సేవింపఁబడినదై నదులలో శ్రేష్ఠమై యుండు గంగానదిని జూచిరి.

తస్యా స్తీరే తత శ్చక్రు స్తఆవాస పరిగ్రహమ్,
తతః స్నాత్వా యథాన్యాయం *సంతర్ప్య పితృ దేవతాః.
**హుత్వా చైవాగ్ని హోత్రాణి ప్రాశ్య చానుత్తమం హవిః,
వివిశు ర్జాహ్నవీ తీరే శుచౌ ముదితమానసాః. 67-68

*ఆ మునులందఱును గంగాతీరమున నివసించిన వారలై స్నానము పితృతర్పణము మొదలగు వానిని జేసి, ** యగ్ని హోత్రములను జేసికొని, హవిస్సును మాత్రము భుజించి యా దినమున నచ్చట సంతుష్టమానసులై యుండిరి.

తాం దృష్ట్వా పుణ్యసలిలాం హంస సారసశోభితామ్,
సంప్రహృష్టమనా రామో విశ్వామిత్ర మథాబ్రవీత్. 69

పవిత్రమైన యుదకము కలదియు, హంసలు మొదలగు వానిచే నొప్పుచున్నట్టిదియు నగు గంగానదిని రామచంద్రమూర్తి చూచి విశ్వామిత్రునితో నివ్విధముగఁ బలికెను.

భగవన్! శ్రోతు మిచ్ఛామి గంగోదంత మహం మునే,
ఇతి రాఘవ సంపృష్టో వక్తు మారబ్ధవాన్మునిః. 70

ఓ పూజ్యుఁడ వగు విశ్వామిత్ర మహర్షీ! గంగయొక్క వృత్తాంతమును నాకు వినఁగుతూహలముగా నున్నదికానఁ జెప్పుమని రామచంద్రమూర్తి యడుగఁగా నమ్మహర్షియుఁ జెప్ప నారంభించెను.

---

*సంతర్ప్య పితృ దేవతా ఇత్యనేన పుణ్యతీర్థాధిగమనే తీర్థ ఉషిత్వా పిత్రాదితృప్త్యై దాన శ్రాద్ధాదిక మితరై రపి కర్తవ్యమితి సూచితమ్.

పితృ తర్పణములను జేసిరియని చెప్పుటచేఁ బుణ్యతీర్థాదులను గూర్చి వెళ్లినపుడు తీర్థమునందుండి పితృతృప్తి కొరకు దానము, తీర్థశ్రాద్ధము మొదలగు వాని నితరులును జేయవలయు ననెడి ధర్మము సూచింపఁబడినది.

** హుత్వా చైవాగ్నిహోత్రాణీత్యనేన ఆహితాగ్నీనాం యజ్ఞ దర్శనాది ధర్మార్థం గచ్ఛతా మగ్నిభి స్సహైవ ప్రవాసః, నార్థార్థ మితి సూచితమ్.

** అగ్ని హోత్రములను జేసిరి యని చెప్పుట చేత ఆహితాగ్నులుగా నుండువారు యాగదర్శనార్థమై వెళ్ళినప్పుడు తమఅగ్నిహోత్రములతోఁగూడ బ్రవాసము చేయవలయుననియు, ధనార్జనాదులకు వెళ్ళునపుడు తమ యగ్నులతో వెళ్ళక పోయినను దోషము లేదనియు ననియెడి ధర్మము సూచింపఁబడినది

ఇయం హైమవతీ గంగా జ్యేష్ఠా హిమవత స్సుతా,
లోకానా ముపకారాయ నదీరూపా దివి స్థితా. 71

ఓ రామచంద్రా! ఈ గంగ పూర్వము హిమవంతుని జ్యేష్ఠపుత్రికయై యుండెను. పిదప లోకోపకారార్థమై నదీ రూపమును ధరించి స్వర్గలోకమునం దుండెను.

భగీరథస్తు రాజర్షి స్తప స్తప్త్వా విధిం ప్రతి,
గంగా మానీయ మేదిన్యా స్సాగరా న్ప్రపితా మహాన్,
*తారయామాస కపిలదగ్ధాన్కృత్వా జలక్రియామ్. 72½

భగీరథుఁడను రాజర్షి బ్రహ్మను గూర్చి తపస్సును జేసి భూలోకమునకు గంగను దెచ్చి కపిలుని కోపాగ్నిచే దగ్ధులైన తన ప్రపితామహులగు సగరపుత్రుల భస్మరాసులను గంగచేఁదడిపి తర్పణముల నిచ్చి యాసగర పుత్రుల నందఱను దరింపఁజేసెను.

య శ్శృణోతి చ కాకుత్స్థ! గంగోదంత మిమం శుభమ్,
యేన సంస్మర్యతే గంగా యో గంగా మవగాహతే.
ప్రీయన్తే పితర స్తస్య ప్రీయన్తే దైవతాని చ,
*ఇత్యేవం గాంగ మాహాత్మ్య మవద ద్రాఘవం మునిః. 73-74½

---

*అనేన స్వవంశ్యేన కేనాపి గంగాస్నానతర్పణాదికృతం చే త్తద్వంశ్యానాం సర్వేషా ముత్తమలోక ప్రాప్తి రితి సూచితమ్.

దీనిచేఁ దన వంశీకుఁడగు నెవ్వఁడైనను గంగలో స్నానతర్పణాదులను జేసినచో నావంశీకుల కందఱకు నుత్తమలోక ప్రాప్తి కలుగు ననియెడి ధర్మము సూచింపఁబడినది.

*ఏత న్మాహాత్మ్యం మహాభారతే అనుశాసనికే విస్తరేణ శ్రూయతే. "పూర్వే వయసి కర్మాణి కృత్వా పాపాని యే నరాః, పశ్చాద్గంగాం నిషేవన్తే తే ఽపి యాన్త్యుత్తమాం గతిమ్॥ యావ దస్థి మనుష్యస్య గంగాతోయేషు తిష్ఠతి, తావ ద్వర్ష సహస్రాణి స్వర్గలోకే మహీయతే॥ ఇతి. విష్ణుపురాణేఽపి గంగాగంగేతి యన్నామ యోజనానాంశతేష్వపి, స్థితై రుచ్చారితం హంతి పాపం జన్మత్రయార్జితమ్॥ శ్రుతాఽభిలషితా దృష్టా స్పృష్టా పీతాఽవగాహితా, సా పావయతి భూతానికీర్తితా చ దినే దినే ఇతి.

ఓ రామచంద్రా!శుభప్రదమయిన యీ గంగావృత్తాంతము నెవ్వఁడు వినునో, యెవఁడు గంగను స్మరించునో, యెవఁడు గంగలో స్నానము చేయునో వాని పితృదేవతలు తృప్తిచెందెదరు.దేవతలును సంతసించెదరు. అని విశ్వామిత్రుఁడు గంగా మాహాత్మ్యమును రామచంద్రునితోఁజెప్పెను.

శ్రుతగంగావతరణో రాఘవస్సహ లక్ష్మణః,
ఉషిత్వా రజనీం తత్ర ప్రాత రుత్థాయ చాహ్నికమ్,
నిర్వర్త్య మునిభి స్సాకం మిథిలాం ప్రతి నిర్యయౌ. 75-76

రామచంద్రమూర్తి లక్ష్మణ సహితముగా గంగావతరణాది వృత్తాంతమును విని యా రాత్రియంతయు నచ్చట నుండి ప్రాతఃకాలమున లేచి యాహ్నికకృత్యములను జేసికొని మునులతోఁగూడ మిథిలా పట్టణమునకు బయలుదేరెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయభాగే ఏకాదశ స్సర్గః సమాప్తః

ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయ భాగమున
బదునొకండవ సర్గము ముగిసినది.

++++++

---

*ఈ గంగా మాహాత్మ్యము మహాభారతమున అశ్వమేధిక పర్వమున విస్తారముగఁగన్పడును. (ఏమనఁగా) పూర్వ వయస్సు నందు మనుష్యులు పాపకర్మములను జేసినను అనంతరమున గంగను సేవించినచో నుత్తమగతుల నొందెద రనియు, మఱియు మనుష్యుల యెముకలు గంగా జలములం దెంతదనుక నుండునో యన్ని వేల సంవత్సరముల పర్యంతము స్వర్గలోకమున బూజితులై యుందురనియు ఁజెప్పఁబడెను. విష్ణుపురాణమునందుఁగూడ నీ విషయము చెప్పఁబడినది. గంగ గంగ యని నూరామడల దూరములో నుండి యా నామము నుచ్చరించినను మూఁడు జన్మముల పాపమంతయు నశించిపోవుననియు మఱియు గంగావృత్తాంతమును వినినను, నభిలషించినను, గంగను జూచినను, స్పృశించినను, గంగోదకమును బానము చేసినను, నందున స్నానము చేసినను, గీర్తించినను వానిని గంగ పవిత్రము చేయు ననియుఁజెప్పఁబడినది.

ద్వాదశ సర్గః - పండ్రెండవ సర్గ

మధ్యే మార్గమలం రమ్యం నానా పుష్ప ఫలద్రుమమ్,
సంనిరీక్ష్యాఽఽశ్రమం త్వేకం మునిం పప్రచ్ఛ రాఘవః. 1

మిక్కిలి రమ్య మైనదియు ననేక విధములగు పుష్పఫలాదులతో నొప్పుచున్న వృక్షములు కలదియునగు నొకయాశ్రమమును మధ్యమార్గమున రామచంద్రమూర్తి చూచి విశ్వామిత్రుని నివ్విధముగ ప్రశ్నించెను.

అహో కౌశిక! పశ్యాయ మాశ్రమ స్సుమనోహరః,
న కోఽపి దృశ్యతే జంతుః కిం బీజం వద మే మునే. 2

ఓ విశ్వామిత్ర మహర్షీ! ఈ యాశ్రమ మెంత మనోహరముగా నున్నదో చూడుము. కాని ఇచ్చట నొక జంతువైనను గన్పడకున్నది. అశ్చర్యముగా నున్నది. ఇందుకు కారణమేదియో యనుగ్రహించి చెప్పుము.

ఇతి రామ సమాపృష్టః కౌశికోఽప్యాహ రాఘవమ్,
పురాఽయమాశ్రమో రామ! గౌతమ స్యాభవన్మునేః.
తచ్ఛాపా దేవ నిర్జంతు రభూ త్తస్యాయ మాశ్రమః. 3-3½

పై విధముగ రామచంద్రమూర్తి ప్రశ్నింపగా విశ్వామిత్రుడు రామునితో నివ్విధముగఁ బలికెను. ఓ రామచంద్రా! పూర్వమిది గౌతమాశ్రమము. కారణాంతరముచే గౌతముడే తన యాశ్రమమును జంతు సంచార రహితమునుగా శపించెను.

తచ్ఛ్రుత్వా రాఘవ స్తస్య వచనం విస్మయావహమ్,
పప్రచ్ఛ కౌశికం సద్య శ్శాపవృత్తం సమూలకమ్. 4½

రామచంద్రమూర్తి యా కౌశికుని వాక్యమును విని యాశ్చర్యమొంది గౌతముడు శపించిన కారణమును సమూలకముగాఁ జెప్పుమని విశ్వామిత్రునడిగెను.

విశ్వామిత్రో౽థ తద్వృత్త మారేభే వక్తు మాదితః. 5

విశ్వామిత్రుఁడును, గౌతముఁడు తన యాశ్రమమును శపించుటకు కారణమును సమూలకముగాఁ జెప్ప నారంభించెను.

[1] పురా బ్రహ్మా౽సృజత్కన్యాం సర్వావయవసుందరీమ్,
మనస్సంకల్పత స్తస్యా *స్త్వహల్యా౽౽ఖ్యాం చకార సః.
అహో నవనవాశ్చర్య నిర్మాణ రసికో విధిః. 6½

పూర్వము బ్రహ్మదేవుఁడు మనస్సంకల్ప మాత్రముననే సర్వాంగ సౌందర్యవతి యగు నొక కన్యను సృజించి యా కన్యకకు *అహల్య యను నామకరణము చేసెను. ఆశ్చర్యమేమి? బ్రహ్మ క్రొత్త క్రొత్త వస్తువులను నిర్మించుట యందభిరుచి కలవాఁడు గదా!

సిద్ధగంధర్వ సాధ్యానాం పతయో౽పి సమాగతాః,
బ్రహ్మలోకం తత్ర విధే రంతికే సంస్థితాం పితుః.
అహల్యాం వీక్ష్య తద్రూపమోహితాశ్చ గతత్రపాః,
దేహిమే దేహిమే కన్యామి త్యయాచ న్పితామహమ్. 7-8½

గంధర్వ రాజులు సాధ్యులు సిద్ధులు మొదలగువార లొకప్పుడు బ్రహ్మలోకమునకు వచ్చి బ్రహ్మదేవుని సమీపమునందుండిన త్రిలోకసుందరియైన యహల్యను జూచి యామె సౌందర్యముచే మోహితులై సిగ్గు విడచి, నీ కొమరితను నాకిమ్ము అని బ్రహ్మదేవుని బ్రార్థించిరి.

---

*అహల్యాఖ్యామితి. హల్యం నామ వికారరూపం. న విద్యతే హల్యం యస్యాం సా అహల్యా సర్వాంగ సౌందర్యవతీ త్యర్థః. అథవా వేదాస్తు సర్వవస్తుషు సారం పరిగృహ్యైతాం నిర్మమే. హలా దేకస్మా దేవ సారం న జగ్రాహ. తస్మాద ప్యహల్యానా మేతి గ్రాహ్యమ్.

* అహల్య యను పదమునకు వ్యుత్పత్త్యర్థము వ్రాయఁబడుచున్నది. హల్య మనఁగా వికార రూపమని యర్థము. న+హల్య=వికార రూపము లేనిది. కాన అహల్య యని చెప్పఁబడినది. (అనఁగా నేయవయవమును జూచినను వంకరటింకర లేక సర్వాంగ సౌందర్యము కలిగి యుండెనని భావము) లేక బ్రహ్మ దేవుఁడు అహల్యను సృష్టించునపుఁడు సమస్త వస్తువుల యందలి సౌందర్యమును గ్రహించి యా సౌందర్య రాశిచే నహల్యను సృజించెను. కాని ఒక నాగలి యను వస్తువులోని సౌందర్యమును మాత్రము గ్రహింపని కారణముచే అహల్యయను నామము కలిగె ననియుఁదెలియఁనగును.

తతో మహేంద్రో ఽపి పితామహం తమ్
ద్రష్టుం సమాగత్య తదంతికస్థాం,
ప్రధాన జాంబూనద శుద్ధవర్ణాం
కన్యామహల్యాం తు దదర్శ ముగ్ధామ్. 9½

పిమ్మట దేవేంద్రుఁడు బ్రహ్మదేవుని జూచుటకు వచ్చి యా పితామహుని సమీపమునం దున్నదియు, మేలిమిబంగారముతో సమానమగు శరీర కాంతి కలదియుఁ ద్రిలోక సుందరి యగు నహల్యను జూచెను.

అనంగ రాజన్య మహారథస్య
పతాక భూతాం ప్రసమీక్ష్య కన్యామ్,
స్వకీయ నేత్రా నిమిషత్వయోస్తు
ఫలం తదా ప్రాప సుపర్వరాజః. 10½

మన్మథ మహారాజు రథమునకుఁ గట్టిడి ధ్వజమో యనునట్లుండిన యా బ్రహ్మపుత్రిక యగు నహల్యను దేవేంద్రుఁడు చూచి తనకు రెండు నేత్రము లుండుటకును, రెప్పపాటు లేకుండ నుండుటకును ఫలము నేటికిఁ గలిగెనని తలఁచెను. దేవతలకు అనిమిషులు అని పేరున్నది. (అనఁగా రెప్పపాటు లేనివారని దాని యర్థము)

ఇంద్ర స్తదా ఽభూ ద్విషమస్వభావో
రాజ్యేషు భోగేష్వపి తాం సమీక్ష్య,
ధ్రువం విరాగీకృతమానసానాం
స్వర్గస్య రాజ్యం భవితాల్పమేవ. 11½

దేవేంద్రుఁడు అహల్యను జూచి తన స్వర్గరాజ్యభోగములయందుఁగూడ విరక్తి కలవాఁడయ్యెన్. నిశ్చయముగ మనస్సునందు విరక్తి కలిగిన వారికి స్వర్గ రాజ్యము కూడ స్వల్పమే యగును.

స్వాత్మ న్యేవం మహేంద్రస్తు చింతయామాస నైకధా. 12

దేవేంద్రుఁడు తన మనస్సునందు బహు విధములుగ నప్పుఁడాలోచింపఁ దొడఁగెను.

భాగ్యం స్త్రియో జన్మ మహాకులే హి
తతో హి భాగ్యం సుమనోజ్ఞ రూపమ్,
తతో హి సాద్గుణ్య మతీవభాగ్య
మేతత్త్రయం చాస్తి సుపుణ్యతో ఽస్యామ్. 13

గొప్పవంశమునందు స్త్రీ జన్మించుటయే భాగ్యము. అందునను సౌందర్యము కలిగియుండుట యంతకంటె భాగ్యము. సద్గుణ సంపత్తి కలుగుట యంతకంటె మహాభాగ్యము. ఈ యహల్యయందుఁబూర్వ పుణ్యముచే నీ మూఁడుగుణములు నున్నవి. ఏమి యహల్య భాగ్యము!

స్వర్గాధిపత్యంచ మయా ప్రలబ్ధమ్
వృథా భవిష్యత్యనయా వినా తత్,
కృత్వాఽపి యాచ్ఞా మజకన్యకాయాః
పాణిగ్రహార్థం నితరాం యతిష్యే. 14

నేను స్వర్గ రాజ్యాధిపత్యము నొందితిని.కాని యీ యహల్య నాకు సమకూడనిచో నా స్వర్గ రాజ్యము వ్యర్థమేయని తలఁచెదను. బ్రహ్మను యాచించియైనను నీ యహల్యను వివాహము చేసికొనుటకుఁ బ్రయత్నించెదను.

ఇతి సంచింతయ న్నేవ మఘవాఽనంగ పీడితః,
నతచ్చిత్ర మనంగేన పీడితోఽయ మితీతి యత్.
యేనానంగేన రుద్రోఽపి బభూ వార్ధశరీరధృత్,
తదనంగశరాఘాతం సోఢుం కః ప్రభవే దలమ్. 15-16

ఈ ప్రకారముగా నాలోచించుచునే దేవేంద్రుఁడు కామపీడితుఁడయ్యెను. ఇతఁడు కామపీడితుఁడయ్యె నను విషయములో నాశ్చర్యము లేదు. ఏ కాముని బారికి తాళఁజాలక రుద్రుఁడును సగము శరీరమును దన భార్య వశము చేసి యర్ధ శరీర ధారి అయ్యెనో యా యనంగుని బాణముల దెబ్బలను నెవ్వఁడు సహింపఁగలఁడు? (ఎవ్వఁడును సహింపఁలేఁడని భావము.)

అథాబ్రవీదాత్మభువం మరుత్వాన్
దేయాహి కన్యా భవతా పరస్మై,
తస్మా దహల్యాం భగవ న్ప్రసన్నో
మదంగసంగైక రసాం విధేహి. 17

ఇవ్విధముగఁ దన మనమునందాలోచించి యనంతరము దేవేంద్రుఁడు బ్రహ్మను గూర్చి యిటుల ఁబలికెను. ఓ పితామహా! నీవు కన్యకను నెవనికైన నితరునకు నీయవలసినదేకదా! అందువలన నాయందనుగ్రహించి నీ కొమరిత యగు నహల్యను నా దేహసంబంధికురాలనుగాఁజేయుము. (అనఁగా నా కిచ్చి వివాహము చేయు మని భావము)

ఏతస్మిన్నేవ సమయే కేచి ద్దిక్పాలకా అపి,
ద్రష్టుం విధి సమాగ త్యాహల్యాం తత్ర సమీక్ష్యతామ్.
మహ్యం దేహీతి తేసర్వే సురజ్యేష్ఠం యయాచిరే 18½

ఈ సమయముననే కొందరు దిక్పాలకులును బ్రహ్మదేవుని జూడవచ్చి యచ్చట నహల్యను జూచి తత్సౌందర్యమోహితులై నాకిచ్చి వివాహము చేయుము, నాకిచ్చి వివాహము చేయుము అని వారలు బ్రహ్మదేవుని బ్రార్థించిరి.

తదాఽఽత్మభూ స్స్వమనపి విచారం గతవా నితి.
తూష్ణీ మతిష్ఠ న్నహ మద్య కన్యా
మిమాం కిమర్థం త్వ సృజం సురూపాం
కస్మైచి దేషా యది దీయతే చే
ద్భవేయ మన్యస్య తు దుఃఖదోఽహమ్. 19-20

అప్పుడు బ్రహ్మదేవుఁడు తన మనమున నిటుల విచారింపఁదొడఁగెను. (ఏమనఁగా) నే నూరకుండక యిట్టి త్రిలోక సుందరియగు కన్యక నెందుకు సృష్టించితిని. ఈ దేవతలలో నెవనికైన నొక్కనికి నీకన్య నిచ్చినచో రెండవ వానికిఁగష్టమును గలుగఁజేసినవాఁడ నగుదును.

ఏతే సమాశ్శక్రపురోగమా మే
కుర్యాం కి మస్మిన్విషయేఽహ మద్య,
ఇతి స్వచిత్తే పరిచింతయానే
ప్రజాపతౌ దేవ ముని స్సమాగాత్. 21

ఇంద్రుఁడు మొదలగు వారలందఱును నాకు సమానులే.ఈ విషయము లో నేనిప్పుడేమి చేయుదును? ఈ విధముగ బ్రహ్మదేవుఁ డాలోచించుచుండగా, నారద మహర్షి యచ్చటికి వచ్చెను.

విచారయంతం తం దృష్ట్వా బ్రహ్మాణం ప్రాహ నారదః,
విచార కారణం దేవ! మహ్యం బ్రూహి యథాతథమ్. 22

ఆ నారదుఁడు దీర్ఘాలోచనము చేయుచున్న బ్రహ్మను జూచి, తండ్రీ! నీవింత దీర్ఘాలోచనములో నున్న కారణమును యథార్థముగ నాకుఁజెప్పుమని బ్రహ్మదేవు నడిగెను.

ఇతి దేవర్షి సంపృష్ట స్సురజ్యేష్ఠో ఽవద త్తదా,
అహల్యాసర్జనా దేవ విచారో మే సమాగతః,
ఇత్యాత్మని స్థితం సర్వం మునయే ప్రావద ద్విధిః. 23½

ఈ ప్రకారము నారదునిచే నడుగఁబడి బ్రహ్మదేవుఁడిటులఁ జెప్పెను. నారదా! నే నూరకుండక యహల్యను సృష్టించియుంటిని. అందువలననే యీ విచారమంతయు నాకుఁగలిగినది. (దేవత లందఱును"నా కిమ్ము నాకిమ్ము"అని యడుగు చుండిరి. ఒకని కిచ్చిన రెండవ వానికిఁగష్టము గలుగును. నే నేల సృజించితి నని విచారించుచుంటి) నని బ్రహ్మ నారదునితోఁదన మనోగత మగు విచారకారణమును జెప్పెను.

ఉపాయ మథ దేవర్షి ర్విచింత్యాహ పితామహమ్,
భూప్రదక్షిణ మాధాయ ప్రథమం య స్సమాపతేత్,
తస్మై దద్యా మిమాం కన్యా మితి త్వం వద దేవతాః. 24-25

అనంతరము నారదుఁడొకయుపాయము నాలోచించి బ్రహ్మదేవునితో నిటుల ఁబలికెను. ఓ తండ్రీ! ఎవఁడైతే ముందుగ భూ ప్రదక్షిణము చేసి వచ్చునో వానికి నాకన్యక నిచ్చెదనని దేవతలతోఁజెప్పుము. నీ బాధ తొలఁగు ననెను.

ఇతి నారద వాక్యం తు శ్రుత్వా ఽజో ఽపి ముదం గతః,
తథైవ ప్రాహ శక్రాదీ న్పరమేష్ఠీ దివౌకసః. 26

ఈ ప్రకారముగ నారదుఁడు చెప్పఁగా విని బ్రహ్మదేవుఁడు సంతసించి తన సమీపమునకు వచ్చిన యింద్రాదులతో నివ్విధముగనే చెప్పెను.

అథ దిక్పాలకాశ్చాపి నిర్యయు ర్భూప్రదక్షిణమ్,
అనాహూ యాపరం చైక స్త్వజ్ఞాత్వా చ పరస్పరమ్. 27

అనంతరము మహేంద్రుఁడు మొదలగు దిక్పాలకులు ఒకని నొకఁడు పిలువ కుండఁగను నొకరి కొకరు పరస్పరము తెలియకుండఁగను భూప్రదక్షిణమునకు బయలు దేరిరి.

అత్రాంతరే నారదోఽపి స్వచిత్తే పర్యచింతయత్,
త్రిదశానాం వశం నేయా దహ ల్యేయం గుణాధికా,
కింతు బ్రహ్మర్షయే త్వేషా దాపనీయా విధే స్మృతా. 28½

ఈ లోపల నారదుఁడు తన మనమునందిటుల నాలోచించెను. రూపశీల విద్యావినయములు కల యీ కన్యకను దేవతల వశము కానీయ కుండఁ జేసి బ్రహ్మర్షులలో నెవనికైన నిప్పించవలయును.

అస్మిన్కాలే గౌతమస్తు దృశ్యతే తపసాఽధికః,
కించ వ్రతీ మహావిద్వాన్ యోగినా మగ్రణీశ్చ సః.
ఇతి సంచిత్య దేవర్షి ర్గౌతమాశ్రమ మాగతః,
తదాశయం స్వయం జ్ఞాత్వాఽహల్యాం దాపయితుం తతః 29-30½

ఈ కాలమున గౌతముఁడు మహాతపస్సంపన్నుఁడుగా నున్నాడు. అతఁడు బ్రహ్మచారియు, మహావిద్వాంసుఁడును యోగులలో నగ్రేసరుఁడుగా యున్నాడు. అతని కిప్పించుట మంచిదని యాలోచించి యనంతరము గౌతముని యభిప్రాయమును దెలిసి కొని యమ్మహార్షి కిప్పించఁ గుతూహలముతో గౌతమాశ్రమమునకు నారదుఁడు వచ్చెను.

గౌతమ స్యాశ్రమం జంతు విరోధ పరివర్జితమ్,
ప్రశాంతం నారదోఽవేక్ష్య విస్మయం గతవా నభూత్. 31½

ఆ గౌతమాశ్రమము జంతువిరోధము లేక బహు శాంతముగా నుండుటఁ జూచి నారదుఁడు మిక్కలి యాశ్చర్యము నొందెను.

క్రీడ న్మాణవ కాంఘ్రీణాం తాడనై రతిజాగ్రతః,
వ్యాఘ్రస్య తు నఖైః కండూ వినోదం కురుతే మృగః. 32½

గౌతమాశ్రమమునందుఁబెద్ద పులులు నిద్రించు చుండఁగా నచ్చటఁగ్రీడించుచున్న బాలురు తమ పాద తాడనములచే నా పులులను లేపుచుండిరి. ఆ పులులు లేచి తిరుగు చుండఁగా వాని గోళ్ళకుఁదమ శరీరమును రాచుకొని లేళ్లు తమ శరీర గత మగు దురదను బోఁగొట్టుకొను చున్నవి.

ప్రసుప్త నకులశ్వాసవాత మత్తి సరీసృపః,
బిడాల డింభకై స్సాకం తత్ర ఖేలంతి మూషికాః. 33½

మఱియు నా గౌతమాశ్రమమునందు ముంగిసలు నిద్రించుచు విడుచుచున్న నిట్టూర్పు వాయువులను సర్పములు భక్షించుచుండెను. ఎలుకలు పిల్లిపిల్లలతోఁ గూడ నచ్చట నాడుకొనుచుండెను.

ఏవ మన్యోన్య మిత్రత్వ యుతజంతుం మహామునిః,
గౌతమ స్యాశ్రమం గత్వా తేన సంపూజితో ఽవదత్. 34½

ఈ ప్రకారము పరస్పరమైత్రితోఁగూడిన జంతువులు కల గౌతమాశ్రమమునకు నారదుఁడు వెళ్లి యమ్మునిచేఁబూజింపఁబడి యిటుల నమ్మునితోఁ బలికెను.

బ్రహ్మచర్యేణ తపసా మునే! జీర్ణం వయ స్తవ,
అద్య వా భజ గార్హస్థ్యం త్వద్వంశ స్యాభివృద్ధయే. 35½

ఓ గౌతమ మహామునీ! నీ వయస్సంతయు బ్రహ్మచర్యము చేతను తపస్సు చేతను జీర్ణమయినది (అనఁగా నెంతకాల మింక బ్రహ్మచర్యమని భావము) ఇప్పుడైనను వంశాభివృద్ధి కొఱకు గృహస్థాశ్రమమున బ్రవేశింపుము (అని తాను వచ్చిన కార్యమున కనుకూలముగా నారదుఁడు పలికెను.)

గౌతమ :

నైష్ఠిక బ్రహ్మచర్యాణాం త్యాజ్యం విషయజం సుఖమ్,
తత్రాపి కాంతా విషయం సుతరాం త్యాజ్యమేవ హి. 36½

గౌతముఁడపు డిటులఁజెప్ప నారంభించెను. ఓ నారదా! నైష్ఠిక బ్రహ్మచారులకు విషయ సుఖము కూడదుగదా! అందునను స్త్రీ విషయిక మగు సౌఖ్యము బొత్తిగఁగూడదు గదా! యనెను.

తపస్వినో ఽతిజీర్ణాంగ సంయుతస్య మ మాద్య తు,
కింవా గార్హస్థ్యసౌఖ్యం స్యా ద్వద నారద! తత్త్వతః. 37½

మఱియు గౌతముఁడిటులఁ జెప్పెను. ఓ నారదా! నీవు గృహస్థాశ్రమములో నన్ను ప్రవేశపెట్టుట కాలోచించుచున్నావు. కాని శరీర మంతయు ముడుతలు పడి వార్ధక దశలో నున్న నాకు గృహస్థాశ్రమములో నేమి సౌఖ్యము గలుగునో నీవే యాలోచింపుము.

గృహస్థాశ్రమనిష్ఠానాం క్లేశా న్దృష్ట్వాప్యహం మునే,
కథం ప్రీతిం వహేయ తద్గార్హస్థ్యే వద నారద. 38½

ఓ నారదా! గృహస్థాశ్రమములోఁ బ్రవేశించి యున్న వారలు పడు కష్టములను కనులారఁజూచుచు నట్టి గార్హస్థ్యమునం దెటులఁ బ్రీతిని నేను వహించెదను? వహింపనని భావము.

ద్యూతం మద్యం తథా కండూ శ్చాహారః కలహ స్తథా,
నిద్రా నారీ సేవనాత్తు వర్ధతే నాన్యథా మునే! 39½

కొలఁది దినములు గార్హస్థ్యములో నుండి పిదప తపస్సునకు దిరిగి వెళ్ళవచ్చు నని నారదుఁ డనునేమో యని దానికిఁగూడ ముందుగనే సమాధానము చెప్పుచుండెను. ఓ నారదా! జూదము, మద్యము, దురదయు, ఆహారము, కలహము, నిద్ర, స్త్రీ - వీని జోలికిఁబోఁగూడదు, వాని జోలికి బోయినచో నవి క్రమముగా నభివృద్ధి యగును. వానిని సేవింపకుండిన నవి యభివృద్ధి చెందవు. (కాన స్త్రీ జోలికిఁబోయినచో జీడివలె నంటుకొని వదల దని భావము)

గృహస్థకష్టదృష్టేశ్చ సంసృతౌ నాస్తి మే రతిః,
మా ప్రావేశయ దేవర్షే గార్హ స్థ్యేమాం నమోఽస్తు తే. 40½

ఓ నారదా! గృహస్థులు పడుపాట్లు చూచుచుండుట వలనఁగూడ నాకు సంసారమందిచ్చ లేదు. నన్ను గృహస్థాశ్రమములోఁ బ్రవేశ పెట్టు నాలోచనము మాత్రము చేయకుము. నీకు నమస్కార మనియెను.

ఇతి సంసారవిరతి సంసూచివచనం మునేః,
నిశమ్య నారదోఽహల్యాం వర్ణయామాస నైకధా. 41½

ఈ ప్రకారముగా సంసారములో విరక్తిని సూచించుచు గౌతముఁడు పలుకఁగా నారదుఁడు విని యప్పుడు తాను వచ్చిన కార్యము చెడిపోవుచున్నదని విచారించుచు నహల్య సౌందర్యాది గుణములను వర్ణింప నారంభించెను.

బ్రహ్మణా నిర్మితాం సాక్షా దష్టదిక్పాలకై ర్వృతామ్,
త్రిజగన్మోహినీం కన్యా మహల్యాం లోక సుందరీమ్,
తే దాపయితు కామోఽహం గౌత మాద్య సమాగతః.
భోక్తుం తాం నాస్తి యోగస్తే కిం కుర్యామద్య గౌతమ,
సంచింత్య చ పున స్తం మే వద కృత్వా వినిర్ణయమ్. 42-44

ఓ గౌతముఁడా! బ్రహ్మదేవుఁడు మనస్సంకల్పముచే నొక కన్యను సృజించెను.ఆ కన్యక త్రిలోకసుందరియై యున్నది. ఆ కన్యనే యహల్య యనెదరు. ఆ యహల్యను దేవేంద్రుఁడు మొదలగు దిక్పాలురుగూడఁ బ్రేమించుచున్నారు. అట్టి బ్రహ్మమానసపుత్రిక యగు నహల్యను నీకిప్పించి వివాహము చేయింపఁగోరికతో నేనిప్పుడు నీ యొద్దకు వచ్చితిని. ఆ యహల్య ననుభవించు యోగము నీకు లేదు. నేనేమి చేయుదును? నీవు బాగుగ మఱియొక పర్యాయ మాలోచించుకొని నాకుఁజెప్పుమని నారదుఁడు గౌతమునితోఁజెప్పెను.

ఇతి దేవర్షిణా సమ్యక్సంస్తుతాయాస్తు గౌతమః,
అహల్యాయాః కులం రూపం శ్రుత్వా కామాంకురాంచితః,
అర్ధాంగీకార భావం తు మునయేఽసూచయ త్తదా. 45½

ఈ ప్రకారము నారదునిచే వర్ణింపఁబడిన యహల్య శీల రూపాదులను గౌతముఁడు విని కామాంకురము కలవాఁడై యర్ధాంగీకారభావమును సూచించెను. (అనఁగా నీ యిష్టము వచ్చిన విధముగఁ జేయుమనెను.)

హృది సంచింతయామాస నారదశ్చ తతఃపరమ్,
భూ ప్రదక్షిణ మాధాయ ప్రథమం య స్సమాపతేత్,
తస్మై దేహీ త్యతః పూర్వం బ్రహ్మాణ మహ మబ్రువమ్. 46-47

గౌతముఁడంగీకరించిన యనంతరము నారద మహర్షి తనమనము నందిటుల నాలోచింపఁదొడఁగెను. (ఏమన) భూ ప్రదక్షిణము చేసి ముందుగ నెవఁడు నీ యొద్దకు వచ్చునో వానికి నీ కొమరిత నిచ్చి వివాహము చేయుమని బ్రహ్మదేవునితో నే నిది వరలోఁజెప్పి యుంటిని.

భూ ప్రదక్షిణ హీనాయ గౌతమాయ మహర్షయే,
దాపయేయం కథం న్వద్య సుతా మాత్మభువ స్త్వహమ్.
ఇత్యాలోచయతా తేన గౌతమ స్యాశ్రమే తదా,
నవప్రసవభారార్తా ద్విముఖీ గౌ రదృశ్యత. 48-49

భూ ప్రదక్షిణము చేయని గౌతమునకు నేనెటుల నహల్యనిప్పింపఁగలనని నారదుఁడాలోచించుచుండిన సమయమున గౌతమాశ్రమమునఁగ్రొత్తగ నీనుచున్న యొక ద్విముఖి యగు గోవు నారదునకుఁ గన్పడెను. (ద్విముఖి యనఁగా శిశువు యొక్క శిరస్సు వెనుక వైపున నుండెను. ముందొక ముఖముండెను. కాన నాగోవు ద్విముఖిగోవని చెప్పఁబడును.)

తదా గౌతమహస్తం తు స్వహస్తే నాదదన్మునిః,
నీ త్వోభయముఖీ గోస్తు మునినా కారయ న్నతిమ్. 50

అప్పుడు నారదుఁడు గౌతముని హస్తమును బుచ్చుకొని యీనుచున్న గోవునొద్దకుఁ దీసికొని వెళ్ళి గౌతమునిచే నా గోవునకు నమస్కరింపఁజేసెను.

ద్విముఖీ గోర్నమస్కర్తా భూప్రదక్షిణ కృత్ఫలమ్,
సమాప్నోతీతి శాస్త్రాణి ఘుష్యంతీ త్యకరో త్తథా. 51

నారదుఁడటులఁజేయ ఁగారణ మేమనఁగా రెండు ప్రక్కల ముఖములు గల యీనుచున్న గోవునకుఁబ్రదక్షిణము చేసిన వాడు భూప్రదక్షిణము చేసిన ఫలము నొందఁగలఁడని శాస్త్రములుఘోషించుచున్నవి. (కాన నటులఁజేసెను.)

తతస్తం గౌతమం నీత్వా నారదో బ్రహ్మ ణో ఽంతికమ్,
కస్మై ప్రదేయేతి తదా* చింతయంతం విధిం ప్రతి.
ప్రాహేదం వచనం కన్యా మస్మై దేహి పితామహ,
ద్విముఖీ గోర్వినత్యాఽభూద్భూప్రదక్షిణవా నయమ్. 52-53

అనంతరము నారదుఁడు గౌతముని వెంట నిడుకొని బ్రహ్మ సమీపమునకుఁ దీసికొనివెళ్లి"నే నీకన్యను నెవని కిచ్చి వివాహము చేయుదునా" యని *విచారించుచున్న బ్రహ్మతో నిటులఁబలికెను. ఓ పితామహా! అహల్యను గౌతమున కిచ్చి వివాహము చేయుము. ఈ గౌతముఁడు ద్విముఖీ గోవునకు బ్రదక్షిణము చేసిన కారణమున భూ ప్రదక్షిణము చేసిన వాఁడయ్యెను.

---

*చింతయంత మితి కన్యాంప్రతి సర్వదాఽపితు ర్విచార ఏవే త్యభియుక్తై రుక్తం తథాహి జాతేతి కన్యామహతీ విచింత్యా కస్మై ప్రదేయేతి మహాన్వితర్కః దత్తాసుఖం యాస్యతి వా నవేతి కన్యా పితృత్వం ఖలు నామ కష్టమ్ ఇతి.

*బ్రహ్మ విచారించుచుండె ననుటచేఁగన్యకను గూర్చి తండ్రికి నెల్లప్పుడును విచారమే యని ప్రాచీనులు కూడఁజెప్పియుండిరి. (ఏమనఁగా) ఆడపిల్ల పుట్టుట తోడనే మగపిల్లవాఁడు కాకపోయె ననియెడి విచారమును, ఆ పిల్ల పెరుగుచుండఁగా నెవని కిచ్చి వివాహము చేయుదునా యనెడి విచారమును, ఒకని కిచ్చి యా పిల్లను వివాహము చేసిన పిదపఁ గూడఁజక్కగాఁ దన కొమరిత సుఖపడునో లేదో యను నాలోచనమును దండ్రికిఁగలుగుచునే యుండునని. కాన నాడపిల్లలకుఁదండ్రి యగుటకంటె కష్టతరము మఱియొకటి యుండదు.

తదా స్వయంభూః పరిచింత్య తస్మై
నిజాత్మజాం గౌతమ తాపసాయ,
దత్త్వా వివాహం విధినా విధాయమ్
సంప్రేష్య కన్యాం *విగతజ్వరోఽభూత్. 54

ఇప్పుడు బ్రహ్మదేవుఁడు ఆలోచించి తపోధనుండగు [illegible] నిజాత్మజను గౌతమమహర్షి(ముని కిచ్చి) యథావిధిగా వివాహము చేసి కన్యను పంపి *విగతజ్వరుఁడు [illegible] వాఁడయ్యెను.

తౌ నవ్యదంపతీ దృష్ట్వా సంబభాషే ద్విజో జనాః,
బ్రహ్మణా సుకృతం లోకే దాంపత్యం న హి దృశ్యతే. 55

అప్పుడు నూతన దంపతులగు అహల్యా గౌతములను జూచిన జనులెల్లరును పరస్పరము మాటాడు కొనుచుండిరి. బ్రహ్మదేవుడు లోకమున సమానమైన దాంపత్యము నేర్పాటు చేసినట్లు కన్పడదు.

యస్సుందర స్తద్వనితా కురూపా దృశ్యతే క్షితౌ,
యా సుందరీ తత్పతిస్తు కురూపో దృశ్యతేఽథవా.
యత్రోభయం తత్ర భవే ద్దారిద్ర్యంచ విశేషతః,
చేష్టితాని విధే ర్నూనం విచిత్రాణి భవంతి హి. 56-57

వరుఁడు చక్కని వాఁడుగా నుండిన వధువైనా ననాకారిగా నుండును. వధువు చక్కనిది యైనచో వరుఁడైనను రూపవిహీనుఁడుగా నుండును. ఒకానొక చోట దంపతు లిద్దఱును జక్కని వారలై యనుకూల దాంపత్యముచే నొప్పుచున్నచో నచ్చట దారిద్ర్యము విశేషముగా నుండును. (ఈ యహల్యా గౌతముల దాంపత్యము సరిగా లేదని తలంచిరని భావము)

*విగతజ్వరోఽభూదితి - ఇత్థమేవ కాళిదాసోఽపి వర్ణితవాన్. తథాహి శకుంతలాం దుష్యంతనికటం ప్రతి ప్రేషయన్కణ్వ మహర్షిరపి అర్థోహి కన్యా పరకీయ ఏవ తా మద్య సంప్రేష్య పరిగ్రహీతుః జాతో మమాయం విశదః ప్రకామం ప్రత్యర్పితన్యాస ఇవాంతరాత్మా ఇతి మన్యే ఇతి.

*బ్రహ్మదేవుఁడు తన కొమరితకు వివాహము చేసి పంపిన పిదప ఁబూర్వము తన కుండిన పరితాపమును విడిచెనని వర్ణించిన విధముననే కాళిదాసకవి వర్ణించెను. శకుంతలను దుష్యంతుని యొద్దకుఁగణ్వ మహర్షి పంపునపుడు ఇటులనే తలఁచెను. కన్యక పరుని సొమ్ము కాని మన సొత్తుకాదు. ఇప్పుడు శకుంతల నత్తవారింటికిఁ బంపుటవలన, నొక నింట నెరువు సొత్తును దెచ్చుకొని తిరిగి జాగ్రత్తగా నప్పగించినపుడు మనస్సు నిర్మలముగా నుండునటుల నాయంతరాత్మ కూడఁ గడు నిర్మలముగా నున్నది. (అని తలఁచెను.)

దంతా విశీర్ణాః కేశాస్తు కాశసూనసమా మునేః,
గౌతమస్య వయో జీర్ణ మద్యాస్యాహో రతి స్త్రియామ్. 58

ఈ గౌతమునకుఁ బండ్లూడిపోయినవి. తలవెంట్రుకలు తెల్లుపూవు వలెఁదెల్లఁగా నున్నవి. గౌతముని వయస్సంతయు జీర్ణమయ్యెను. (అనఁగా వార్ధక్యము వచ్చెను.) ఇట్టిస్థితిలో నీ గౌతమునకు వివాహాపేక్ష కలుగుటయే యాశ్చర్యముగా నున్నది.

సా సర్వమంగళాఽహల్యా సౌఖ్యం కిం లభతేఽమునా,
ఇతి కేచి త్సంజజల్పు స్తద్దాంపత్య దృశో జనాః. 59

సర్వమంగళాస్పదురాలగు నహల్య గౌతముని వలన నేమి సౌఖ్యమునొందఁగలదు? పొందలేదని భావము అని యి వ్విధముగ వారి దాంపత్యము జూచిన కొందఱు పరస్పరము సంభాషించుకొనుచుండిరి.

పాణౌ గృహీతా స్నేహేన వర్ధితా కరదీపికా,
యథా న స్వోపకారాయ వృద్ధస్య తరుణీ తథా.
ఇతి కేచి ద్దురాత్మాన శ్చింతయంతస్మి తద్దృశః. 60½

మఱికొందఱు దురాత్ములు క్రిందివిధముగఁదలచుఁచుండిరి. కరదీపిక (చేతి కాగడ) చేతితోఁబట్టుకొనఁబడిన దయ్యును, స్నేహముచేఁ(నూనెచే) బెంపు చేయంబడుచున్న దయ్యును, నితరున కుపకరించిన విధముగ వృద్ధుని భార్యయును నెంతగ భర్తచేఁ జేతిలోఁబెట్టుకొనఁబడిన దైనను, స్నేహముచేఁ(ప్రేమచే)బెంపఁబడు చున్నను, నితరున కుపకరించునటుల భర్త కుపకరించదు. (అని తలంచుచుంటిరి.)

అథ తాం గౌతమోఽహల్యాం నీత్వా నిజనికేతనమ్,
స్వాశ్రమం సర్వ శోభాఢ్యం చకార స్వతపోబలాత్. 61½

అనంతరము గౌతముఁడు తన భార్యయైన యహల్యను దన యాశ్రమమునకుఁ దీసికొని వెళ్లి తన తపోబలముచే దన యాశ్రమమును మిక్కిలి శోభాయమానముగాఁ జేసెను.

నవమన్మథరూప స్స న్స్వీయ మాసీ త్తపోబలాత్,
యోగశక్త్యా యువా భూత్వాఽహల్యయా సౌఖ్యమాప సః. 62½

ఆ గౌతమ మహర్షి తన తపోబలముచే నవమన్మథుఁనివలె దివ్య సుందర విగ్రహుఁడై యువకుఁడునై, యహల్యా దేవితోఁగూడ గృహస్థసౌఖ్యముల ననుభవించుచుండెను.

గౌతమాహల్యయో శ్శీఘ్రకాలే పుత్రోద్భవో ఉప్యభూత్,
శతానంద సమాఖ్యంచ చకార స్వాత్మజస్య సః. 63½

ఆ యహల్యా గౌతములకు శీఘ్రకాలములోఁబుత్రోత్పత్తి కూడ నయ్యెను. గౌతముఁడు తన పుత్రునకు శతానందుఁడని నామకరణము చేసెను.

భూ ప్రదక్షిణ మాధాయ మహేంద్రో ఉథ సమాగతః,
అహల్యాం సత్వరం ధాత ర్మహ్యాం దేహీతి పృష్టవాన్. 64½

అనంతరము దేవేంద్రుఁడు భూప్రదక్షిణము చేసి బ్రహ్మ దేవునొద్దకు వచ్చి నీ పుత్రిక నిచ్చి శీఘ్రముగ వివాహము చేయు మని బ్రహ్మదేవు నడిగెను.

గౌతమాయ త్వదాం పూర్వం భూప్రదక్షిణకారిణే.
అహల్యా మితి కేనోక్త శ్శక్రో వక్రమనా స్తదా,
పితామహ మిదం ప్రాహ క్రోధేన మహతావృతః. 65-66

అప్పుడు బ్రహ్మదేవుఁడు దేవేంద్రునితో నివ్విధముఁగ జెప్పెను. గౌతముఁడు నీ కంటె ముందుగ భూప్రదక్షిణము చేసి వచ్చిన కతమున నతనికి నేనహల్య నిచ్చి యింతకు పూర్వమే వివాహము చేసి యుంటిని. (పిల్లవాఁడు కూడఁబుట్టెను.) ఇప్పుడు వచ్చిన నేనేమి చేయుదు నన నప్పుడు దేవేంద్రుఁడు కుటిల మనస్సు కలవాఁడై కోపముతో బ్రహ్మదేవుని గూర్చి యిటులఁబలికెను.

యేన కేనా ప్యుపాయేన యస్మి న్కస్మిన్దినే ఉపి వా,
భోక్ష్యామి కన్యకాం తే ఉహ మిత్యుక్త్వా ఉగాత్సురేశ్వరః,
అవకాశం విచిన్వాన శ్చిరం తూష్ణీంస్మ తిష్ఠతి. 67½

ఓ పితామహుఁడా! (నన్ను నీ వింత మోసము చేసెదవని యెఱుఁగనైతి.) నన్ను నీవు వంచించినటులనే నేను కూడ నేయుపాయముచే నైనను నహల్యను నొక దినమునైనను మోసగించెదను జూడుమని చెప్పి తన స్వర్గమున కింద్రుఁడు వెళ్లెనుకాని యవకాశము దొరకనందునఁజిరకాలము దేవేంద్రుఁ డూరకయే యుండెను.

కదాచన నిశిథేతు గౌతమాశ్రమ మాగతః,
చరణాయుధవ త్తత్ర చుకూజ మఘవా పునః. 68½

ఒకప్పుడు అర్ధరాత్రి యందు దేవేంద్రుఁడు గౌతమాశ్రమమునకు వచ్చి యాశ్రమ సమీపమునందుండి కోడికూసినట్లు కూసెను.

ఉషఃకాలో ఽభవ దితి గౌతమో ఽపి నదీం గతః,
స్నాత్వా తపః కరోతిస్మ నదీ తీరే శుభావహే. 69½

ఉషఃకాలము కావచ్చెనని గౌతముఁడు తలంచి నది కేఁగి స్నానము చేసి నదీతీరముననే తపమును జేసికొనుచుండెను.

అథ గౌతమ వేషేణ వివే శేంద్రో మునే ర్గృహమ్. 70

ఆ యవకాశమును జూచి దేవేంద్రుఁడు గౌతముని గృహమును నమ్ముని వేషముతోఁ బ్రవేశించెను.

పతివ్రతా పతిం దృష్ట్వా శ్రద్ధయా పరయా సతీ,
దేవస్థానే చ వస్తూనాం సంచయం కర్తు ముద్యతా. 71

గౌతమ వేషముతో వచ్చిన దేవేంద్రుని జూచి భర్త యనుకొని పతివ్రతయగు నా యహల్య మిక్కిలి శ్రద్ధాభక్తులతో దేవతాగృహములోఁ బూజకు గావలసిన వస్తువులను సిద్ధము చేయ నారంభించెను.

తతస్తా మబ్రవీ దార్తో మునివేషధరో హరిః,
ప్రద్యుమ్నవశగో వామే! దేహి మే చుంబనాదికమ్. 72

ముని వేషమును ధరించిన యింద్రుఁడు కామ పీడితుఁడై యహల్యతో నివ్విధముగఁ బలికెను. ఓ ప్రేయసీ! నేను కామపీడితుఁడనై యుంటిని. నా కొక మాఱు ముద్దిడుము. (అని పలికెను)

ఏ తస్మి న్నంతరే సాఽపి త్రపాయుక్తా ఽబ్రవీ దిదమ్,
దేవకార్యాదికం త్యక్త్వా వక్తుం నార్హసిమే ప్రభో,
సర్వం జానాసి ధర్మజ్ఞ! పుణ్యాం నిశ్చయం విభో!
శుభకర్మార్హ వేళాయా మధునైవ న యుజ్యతే. 73-74

ఈ సమయమున నా యహల్యయును లజ్జపడి యిట్లు పలికెను. ఓ నాథా! దేవ పూజాదులు విడిచి యిటులఁ జెప్పఁదగదు. నీవు సర్వధర్మముల నెఱింగిన వాఁడవు. పుణ్యపాపముల నిశ్చయము నెఱుఁగుదువు. శుభకర్మలను జేసికొను నుషఃకాలమున నిటులఁగామ భోగములం గోరుట యుక్తము కాదనెను.

తతస్తాం సంనిరీక్ష్యాహ మఘవా కామపీడితః,
అలం ప్రియేన వక్తవ్యం హృత్సంమోహో౽ద్య జాయతే.
కర్తవ్యం చా ప్యకర్తవ్యం పత్యుర్వచన సంమతమ్,
కరోతి సతతం యా చ సా చ నారీ పతివ్రతా. 75-76

ఆ యహల్యను జూచిన కొలఁది కామ మెక్కుడు కాఁగా దేవేంద్రుఁడిటుల బలికెను. ఓ ప్రేయసీ! చాలుచాలు. నీ విటులఁ జెప్పఁగూడదు. ఇప్పుడు నా హృదయము పరితపించుచున్నది. చేయఁదగిన కార్యమైనను జేయఁదగని కార్యమైనను భర్త చెప్పినటుల నే స్త్రీ చేయునో యా స్త్రీయే పతివ్రత యని చెప్పనగును.

లంఘయే ద్యాచ తస్యాజ్ఞాం సురతే చ విశేషతః,
పుణ్యం తస్యా భవేన్నష్టం దుర్గతిం చాపి గచ్ఛతి.
ఇత్యుక్త్వా తాం పరిష్వజ్య కృతస్తేన మనోరథః. 77½

ఎవ్వతె కామోపభోగవిషయమై భర్త్రాజ్ఞ నతిక్రమించునో యామె పుణ్యమంతయు నష్టమగుటయే కాక దుర్గతులను గూడ నామె పొందునని శాస్త్రము చెప్పుచున్నది. నీకు ధర్మము తెలియదు. అని చెప్పుచు దేవేంద్రుఁ డాయహల్యను గౌగిలించుకొని తన మనోరథమును సఫలము చేసికొనెను.

ఏ తస్మి న్నంతరే తత్ర సమాధౌ సంస్థితో మునిః.
శచీపతేస్తు దుర్వృత్తం జ్ఞాత్వా తూర్ణం వినిర్గతః,
స్వనికేతన మాగత్య ద్వారదేశే స్థితో౽భవత్. 79½

ఈ సమయమున గౌతముఁడు నదీతీరమున సమాధిలో నుండి తన గృహము నందలి దేవేంద్రుని దుర్వృత్తినిదెలిసికొని తొందరగ బయలు దేరి తనగృహమునకు వచ్చి తద్ద్వార ప్రదేశమున నిల్చుఁబడి యుండెను.

శక్రోఽపి లబ్ధకామ స్స న్మున్యాగమన శంకయా,
నిర్గత్య బహి రాగత్య మునిం వీక్ష్య భయాన్వితః,
పృషదంశకరూపంతు ప్రాప్య చాపససార హ. 80-81

దేవేంద్రుఁడును దనయభీష్టమును నెఱవేర్చుకొని గౌతముఁడు వచ్చునను సందేహముతో బయలు దేరి బయటికి వచ్చి యచ్చట నున్న గౌతముని జూచి భయపడి పిల్లిరూపముతోఁదొలఁగెను.

ముని స్త త్రావద త్తం వైక స్త్వం మార్జాలరూపధృత్,
భయా త్తస్య మునే రగ్రే శక్రః ప్రాంజలి రాస్థితః. 82

గౌతముఁడు పిల్లివేషముతోఁ దొలఁగిపోవుచున్న యింద్రునిఁజూచి యదలించి యోరి దుర్మార్గుఁడా! మార్జాల వేషమును ధరించిన నీ వెవ్వఁడవని యడుగఁగా గౌతముఁడు తనను జూచెననియు, నింక బ్రయోజనము లేదనియు, ముని శపించుననియు భయపడి నిజరూపము ధరించి చేతులు జోడించి గౌతముని యెదుట నిలువఁబడెను.

మఘవంతం పురో దృష్ట్వా చుకోప మునిపుంగవః.
యత్త్వయా చేదృశం కర్మ భగార్థం ఛలసాహసమ్,
కృతం తస్మా త్తవాంగంతు సహస్రభగ ముత్తమమ్,
*భవ త్విహ తు పాపిష్ఠ! లింగం తే నిపతిష్యతి. 83-84

*గౌతముఁడు తన ముందున్న యింద్రునిఁజూచి కోపగించి యిటుల శపించెను. ఓరి నీచుఁడా! నీవు ఏ భాగము (యోనిని) నపేక్షించి యిట్టి దుష్ట సాహసకృత్యము నాచరించితివో యా భాగములు (యోనులు) సహస్రము నీ శరీరమునందుండుగాక ! మఱియు నో పాపిష్ఠా! నీకు లింగము కూడ బతన మగుఁగాక!

గచ్ఛ మే పురతో మూఢ! సురస్థానం శచీపతే,
ఇతి గౌతమసంశప్త స్సురజ్యేష్ఠోఽపి నిర్గతః,

---

*అనేన పరదా రాభిమర్శనం కృతవతః ప్రాణాత్యయో వా మహా న్క్లేశో వా భవతీతి సూచితమ్.

*పరస్త్రీ నపేక్షించువానికిఁ బ్రాణాపాయముకాని, గొప్ప కష్టము కాని సంభవించు ననియెడి నీతి యీ కథవలనఁదెలియఁదగినది

మధ్యేమార్గం నిరీ క్ష్యైకం సర స్తత్ర జలే స్థితః.
ఇంద్రాక్షి సంజ్ఞికాం దేవీం తుష్టావ బహుధా తదా,
త్వత్ప్రసాదాత్తు మే దేవి! వైరూప్యం నాశ మే త్వరమ్. 84-86

ఓరిమూఢుఁడా నాముందఱనే నీ స్వర్గలోకమునకుఁబొమ్ము - ఇవ్విధముగ గౌతమునిచే శపింపఁబడి యింద్రుఁడును బయలు దేరి మధ్యమార్గమున నొక సరస్సును జూచి వికార రూపముతో స్వర్గమునకు వెళ్లుట కిష్టము లేక యా సరోవరమునందలి జలములో నుండి తన యిష్టదేవత యగు నింద్రాక్షి యను దేవతను ననేక విధములుగ స్తుతించెను. 'ఓ దేవీ! గౌతమునిచే నాకు సంభవించిన వికారరూపము నీయనుగ్రహముచేఁదొలఁగి పోవుఁగాక!'యని మనమునఁదలఁచుచుండెను.

త ముదాచ తతో దేవీ పాపం తు ముని శాపజమ్,
హంతుం బ్రహ్మాదయో దేవా శ్శక్తా నాహం సురేశ్వర.
కింతు బుద్ధిం సృజా మ్యద్య యేన లోకై ర్న లక్ష్యతే,
యోనిమధ్యగతం దృష్టిసహస్రం తే భవిష్యతి.
సహస్రాక్ష ఇతి ఖ్యాత స్సురరాజ్యం కరిష్యసి,
ఇత్యుక్త్వా సా జగన్మాతా తత్రై వాంతరధీయత. 87-89½

అనంతరము, ఇంద్రాక్షీదేవి ప్రత్యక్షమై దేవేంద్రునితో నిటులజెప్పెను. ఓ యింద్రుడా! గౌతమ మహర్షి శాపము వలన నీకుఁ గలిగిన వికారరూపమును బోఁగొట్టుటకు బ్రహ్మాదులకుఁగూడ శక్తి చాలదన నేనెంతదానను. కాన నాకు శక్తి చాలదు. కాని కొంత యుపకారము చేసెదను. లోకులు నిన్నుఁజూచునపుడు వారికి నీశరీరము నందు సహస్ర యోనులున్నట్లు కన్పడకుండ సహస్రనేత్రములు నీ శరీరమందున్నట్లువారికి గోచర మగునటుల జేసెదను. నీవుసహస్రాక్షుఁడవని ప్రసిద్ధి నొందుదువు కాని సహస్ర యోనివని ప్రసిద్ధి నొందవు. నీవు వెళ్లి స్వర్గరాజ్యమును బరిపాలించుకొనుము అని లోక మాత యగు నింద్రాక్షీ దేవి చెప్పి యచ్చటనే యంతర్ధానము నొందెను. దేవేంద్రుఁడు స్వర్గమునకు వెళ్లెను.

ఇంద్రస్య తాదృశావస్థా కామాద్వై సంబభూవ హ. 90

ఇంద్రునకు గలిగిన యీ దురవస్థయంతయుఁ గామము వలననే కలిగి నదికాన కామము కడు దుష్టమయినది

గౌతమోఽపి గృహం గత్వా రుదంతీం తాం పతివ్రతామ్,
పప్రచ్ఛ కిమిదానీం తే కర్మ దారుణ మాగతమ్. 91

గౌతముఁడు ప ఎన గృహమునకు వెళ్ళి తనను జూచి రోదనము చేయుచున్న పతివ్రతయగు నహల్యను జూచి నిటుల బలికెను ఓసి! దుష్టురాలా! ఇప్పుడు నీ కిట్టి దారుణకృత్యము సంభవించిన దేమి? (అని గౌతముఁడు ప్రశ్నించెను

ఇత్యుక్త్వా వేపమానా సా భీతా పతి మువాచ హ,
తవ రూపం సమాస్థాయ దుర్మతి ర్మఘవా పునః.
నాథ! మాం మోహయామాస స్వబుద్ధ్యా న కృతం మయా,
అజ్ఞానా ద్యత్కృతం కర్మ క్షంతు మర్హసి వై విభో. 92-93

ఇటులఁదన భర్త యడుగఁగా నహల్యయు వణఁకుచు భయపడుచు నిటుల సమాధానము చెప్పెను 'ఓ నాథా! దేవేంద్రుఁడు నీ రూపముతో వచ్చి నన్ను మోసగించెను కాని నేను బుద్ధి పూర్వకముగా నాచరించిన పనికాదు నాథా! తెలియక చేసిన యీ నా దుష్కృత్యము సహింపుము

ఇత్యుక్త్వా పాదయో స్తస్య పతిత్వా రుదతీం సతీమ్,
శశాప గౌతమ స్తీవ్రం కరుణా రహితో మునిః. 94

ఇవ్విధముగ భర్తతోఁజెప్పి యహల్యా తన భర్తృపాదముల యందుఁబడి రోదనము చేయుచుండెను కాని గౌతముఁడు దయాగుణము లేనివాఁడై తీవ్రముగ నహల్యా నిటుల శపించెను.

పరే ణాభిగతాఽసి త్వ మమేధ్యా పాపచారిణీ,
అంత శ్చైతన్యసంయుక్తా శిలారూపం సమాశ్రితా,
చిరం స్థాస్యసి చాత్ర త్వాం పశ్యంతు చ జనాః స్త్రియః. 95½

ఓసి పాపాత్మురాలా! నీవు పరునితో గలిసిన దానవు కాన నపవిత్రురాల వైతివి. కాన నీవు లోపల చైతన్యము మాత్రము కలిగి చిరకాల మిచ్చటనే శిలారూపముతో నుండెదవు గాక! స్త్రీ పురుషాదు లందఱును శిలారూపము నొందిన నిన్నుఁజూచెదరు గాక

ఏతస్మి న్నంతరే తత్ర శతానంద స్సమాగతః,
జ్ఞాత్వా సర్వం పితు స్సద్యః పాదయోః పతితో உవదత్.
అజ్ఞానా త్కృతపత్యాగః మమ మాతా న బుద్ధితః,
పితా స్త్వం సర్వశాస్త్రాణి పరిశీల్య యథావిధి,
ప్రాయశ్చిత్తం కారయిత్వా పునీతాం కురు మాతరమ్. 96-98

ఈ సమయములో గౌతమ పుత్రుడైన శతానందుఁ డచ్చటికి వచ్చి వృత్తాంతము నంతయుఁ దెలిసికొని తండ్రిపాదముల యందుఁబడి యిట్లు ప్రార్థించెను. ఓ తండ్రీ! నా తల్లియగు నహల్య తెలియక యీ యపరాధము జేసినది కాని బుద్ధిపూర్వకముగఁ జేసినది కాదు కాన నీవు సమస్త ధర్మశాస్త్రములను బరిశీలించి ప్రాయశ్చిత్తమును జేయించి నా తల్లిని బవిత్రురాలినిగాఁ జేయుము.

ఇత్యాత్మజ ప్రార్థిత స్స త్వ త్రాపి గౌతమ స్సుతమ్,
పరాభిగత నార్యాశ్చ పితృవాక్య మశృణ్వతః,
ప్రాయశ్చిత్తం తు శాస్త్రేషు దృశ్యతే న హి పుత్రక! 99½

ఈ ప్రకారము పుత్రునిచేఁ బ్రార్థింపఁబడి గౌతముఁడు కుమారునితో నిటులఁబలికెను ఓ పుత్రుఁడా! పరపురుషుని గలిసిన స్త్రీకిని తండ్రిచెప్పిన మాటను వినని కుమారునకును బ్రాయశ్చిత్తము శాస్త్రములందుఁ గన్పడదు. వా రాదుష్ట ఫలము ననుభవించియే తీఱవలయు ననెను.

ఇత్యుక్తో జనకే నాథ శతానందో మహాతపాః,
దుఃఖిత స్తమువా చేదం శాప స్యాంతో విధీయతామ్. 100½

ఇవ్విధముగఁ తండ్రి యగు గౌతముఁడు చెప్పఁగా మహాతపస్సంపన్నుఁడగు శతానందుఁడు చేయునది లేక దుఃఖపడి, శాపవిముక్తినైన ననుగ్రహింపు మని తండ్రిని బ్రార్థించెను.

ఇత్యుక్తః కరుణావిష్టో గౌతమో వాక్య మబ్రవీత్. 101

పై ప్రకారము పుత్రుఁడగు శతానందుఁడు చెప్పఁగా గౌతముఁడు దయాగుణము కలవాఁడై యిటులఁ జెప్పెను.

భూమే ర్భారాపనోదాయ విష్ణు ర్దాశరథి ర్భవేత్.
రామచంద్రో దాశరథి ర్లక్ష్మణేన సమన్వితః,
కదాచి దాపతే న్మార్గవశా దత్ర సుత! ధ్రువమ్.

తత్పాదకంజసంస్పర్శా త్పూతా స్యా జ్జననీ తవ,
తావ త్ప్రతీక్ష పుత్ర! త్వం నిర్బంధం త్వద్య మా కురు.
తదా మయా సంగతా స్యా జ్జననీ తవ పుత్రక,
ఇత్యుక్త్వా గౌతమ స్సద్య స్స్వాశ్రమంచ శశాప సః,
మమాయ మాశ్రమో రమ్యః నిర్జంతు ర్భవతా దితిః 102-105

ఓ పుత్రుఁడా! వైకుంఠవాసి యగు విష్ణుమూర్తి భూభారమును బోఁగొట్టుటకు భూమిపై దశరథపుత్త్రుఁడుగా నవతరించును. ఆ దశరథ పుత్త్రుఁడైన రామచంద్రమూర్తి లక్ష్మణ సమేతుఁడై యొకప్పుడు మార్గవశాత్తుగా నిచ్చటికి వచ్చును. ఆ రామచంద్రుని పాదారవిందస్పర్శచే నీ తల్లియగు నహల్య పవిత్రురాలగును. ఇప్పుడు నీవు నన్ను నిర్బంధింపకుము. ఓ పుత్రా! నీ తల్లి రామచంద్ర మూర్తి యిచ్చటకు వచ్చిన కాలమునఁదిరిగి నన్నుఁగలిసి కొనును. ఈ ప్రకారము కొమరునితోఁజెప్పి గౌతముఁడు వెంటనే తనయాశ్రమమును గూడా శపించెను. నాయీ యాశ్రమము రమ్యమైనదై జంతురహితమై యుండుగాక! (యని శపించెను.)

ఇతి శప్త్వా స్వాశ్రమం చ తప స్తప్తుం హిమాచలమ్,
జగామ గౌతమ స్సద్య స్తత్రైవ న్యవస త్సుఖమ్. 106

పై విధముగ గౌతముఁడు తన యాశ్రమమును శపించి తపస్సు చేసికొనుటకు హిమవత్పర్వతమునకు వెళ్లి యచ్చటనే సుఖముగ నుండెను.

రామచంద్ర! మునే శ్శాపా దాశ్రమో உయం తదాదితః,
జంతు సంచారరహితో బభూవ రఘుసత్తమ. 107

ఓ రామచంద్రా! గౌతమ శాపము వలనఁ దదాదిగా నీ యాశ్రమము జంతుసంచార రహిత మయ్యెను.

అహల్యా உపి శిలారూప మాశ్రిత్య మునిశాపతః,
అంతశ్చైతన్య సంయుక్తా ధ్యాయంతీ త్వత్పదాంబుజమ్.
రామచంద్ర! భవత్పాదసంస్పర్శం కాంక్షతే చిరాత్. 108½

రామచంద్రా! అహల్యయును గౌతమ శాపముచే శిలారూపము నొంది లోపల చైతన్యము కలదియై నీపదాంబుజములను ధ్యానించుచు నీపాదారవింద స్పర్శను జిరకాలమునుండి కోరుచున్నది.

తదా ఽ ఽగచ్ఛ మహాతేజ! ఆశ్రమం పుణ్యకర్మణః,
తార యైనాం మహాభాగా మహల్యాం దేవరూపిణీమ్. 109½

మహాప్రభావము కల రామచంద్రా! నీవే యహల్యాశాపమును బోఁగొట్టఁదగినవాఁడవు కావున, పుణ్యకర్ముండగు గౌతముని యాశ్రమమునకు రమ్ము, మహాభాగ్యురాలును దేవతవంటి రూపము కలదియు నగు నీ యహల్యకు శాపవిముక్తిని జేయుము అని విశ్వామిత్రుఁడు రామునకుఁజెప్పెను.

ఇత్యుక్త్వా రామహస్తంతు స్వహస్తే నాదద న్మునిః,
అహల్యాఖ్య శిలోపాంత మానినాయ రఘూత్తమమ్. 110½

ఈ ప్రకారము విశ్వామిత్రుఁడు చెప్పి రామచంద్రమూర్తిహస్తమును దనహస్తముతోఁ బుచ్చుకొని యహల్య యను పేరుతో నున్న శిల యొద్దకు రాముని దీసికొని వెళ్ళెను.

రామచంద్రో ఽపి పస్పర్శ శిలాం తాం స్వపదేన సః,
తచ్ఛిలా కంపితా పశ్చా ద్వియుక్తా కఠినత్వతః.
నారీచ్ఛాయా తత స్తత్ర స్త్రీ రూపం ప్రాప సా తతః,
హసన్ముఖీ సా త్రపయా నమితాస్యా స్థితా భవత్. 111-112½

రామచంద్రమూర్తి తనపాదముచే నా శిలను స్పృశించినంతనే యాశిల కదల నారంభించెను. దానికి రాముఁడు విస్మయము నొందఁబిదప రాముని కాలిక్రింద నున్న యాశిల కాఠిన్యము వదలి దూది పింజవలె మృదుత్వము కలదయ్యెను. పిదప నా శిలయందు స్త్రీ ప్రతిబింబ మేర్పడెను. దాని కాశ్చర్యము నొందుచుండ వెంటనే యా శిల స్త్రీ రూపమును బొంది హసన్ముఖియై సిగ్గుచేతఁ దలవంచుకొని నిల్వఁబడియుండెను.

లజమానా మహల్యాం తాం జ్ఞాత్వా రామ స్తతః పరమ్,
నమశ్చకా రాహల్యాయై రాఘవో ఽ హ మితి బ్రువన్. 113½

రామచంద్ర మూర్తి యా యహల్యా దేవి సిగ్గు పడుచున్నదని తెలిసి కొని, అమ్మా! నేను రాఘవుఁడ నని తన నామోచ్చారణము చేయుచు నామెకు ఁదానే నమస్కరించెను.

చిరా దాత్మ పదధ్యాన కృతవత్యై రఘూత్తమః,
అహల్యాయై దదౌ దివ్యాం దృష్టిం చ కరుణానిధిః. 114½

కరుణా నిధియగు రామచంద్రమూర్తి చిరకాలమునుండి తన పాదారవిందధ్యానము చేయుచున్న యా యహల్యా కోరికను గ్రహించి దివ్య దృష్టి నిచ్చెను.

తతో ఽహల్యా రాఘవం త మపశ్య త్సూర్యతేజసమ్,
శంఖచక్ర గదాపాణిం సర్వాభరణ భూషితమ్.
శ్యామవర్ణం చతుర్బాహుం పీతాంబరధరం శుభమ్,
తేజసా ద్యోతయంతంచ దిశ స్సర్వా స్సనాతనమ్. 115-116½

అనంతరము అహల్యాదేవి దివ్యదృష్టితో రాముని జూడఁగా నంతకుఁ బూర్వము చూచిన రాముఁడుగాఁ గన్పడక కోటిసూర్య ప్రకాశమైన తేజస్సు కలిగి శంఖచక్రగదాపాణియై దివ్యాభరణ భూషితుఁడై నీలమేఘనిభుఁడై చతుర్బాహువులు కలిగి పీతాంబరధారియై తన తేజస్సుచే సకల దిక్కులను బ్రకాశింప ఁజేయువాఁడై సనాతనుఁడైన విష్ణు మూర్తియే యా యహల్యకు గోచరుడయ్యెను.

తం దృష్ట్వా సహసా భూమౌ చిరప్రార్థిత దర్శనమ్,
నిపత్యోత్పత్య చాహల్యా బద్ధాంజలిపుటాసతీ,
స్మరంతీచ పతే ర్వాక్యం స్తోతుం సముపచక్రమే. 117-118

చిరకాలమునుండి యెవనిదర్శనము నహల్య కోరియుండెనో యా భగవానుఁడగు రాముని జూచి పూర్వము గౌతముని వాక్యము స్మృతికి వచ్చి భూమిపై సాష్టాంగముగఁ బడుచు లేచుచుఁ జేతులు జోడించి రామచంద్రమూర్తిని గ్రింది విధముగ స్తోత్రము చేయనారంభించెను.

కృతకృత్యా ఽస్మి దేవేశ! సాంప్రతం తవ దర్శనాత్,
నమామి శిరసా రామ! సదా త్వాం భక్తవత్సల! 119

రామచంద్రా! నీ సందర్శనమువలన నేను కృతార్థురాల నైతిని, ఓ భక్తవత్సలా!నీకు సాష్టాంగ నమస్కారము చేయుచున్నాను.

జయ విశ్వపతే! రామ! జయ రాఘవ! తే నమః,
జయ పాపాపహానంత! జయ జన్మ జరాపహ. 120

ఓ లోకనాయకా! రామచంద్రా! నీకు జయము గాక! ఓరాఘువా! నీకు నమస్కారము. ఓ సకల పాపసంహారకా! నీకు జయమగు గాక ! ఓ జన్మ జరాపహా! నీకు జయమంగళ మగు గాక!

ప్రసీద భగవ న్విష్ణో ప్రసీద పురుషోత్తమ,
ప్రసీదదేవ దేవేశ! ప్రసీద రఘునందన. 121

ఓ షడ్గుణైశ్వర్య సంపన్నుడా! ఓసర్వవ్యాపకా! ఓ పురాణ పురుషా! ఓ దేవ దేవా! ఓ రఘునందన! ప్రసన్నుఁడవు కమ్ము.

యోషి న్మూఢా ఽహ మజ్ఞా తే తత్త్వం జానే కథం విభో,
తస్మా త్తే శతశో రామ! నమస్కుర్యా మనన్యధీః. 122

ఓ మహాప్రభో! రామచంద్రా! నేను స్త్రీ స్వభావము కలదానను. మూఢురాలను. ఏమియు నెఱుఁగని దానను. నీ తత్త్వము నేనెట్లు తెలిసి కొనఁగలను? రామచంద్రా! నీవు చేసిన యుపకారమునకుఁ బ్రత్యుపకార మేమియుఁ జేయఁజాలను. అనన్య మనస్సుతో నీకు ననేక వందనముల నర్పించెదను.

నమస్తే పుండరీకాక్ష నమస్తే భక్తవత్సల,
త్రాహి మాం కృపయా రామ శరణాగతి కారిణీమ్. 123

ఓ పుండరీకాక్షా! నీకు నమస్కారము; ఓ భక్త వత్సలా! నీకు వందనము; రామచంద్రా! శరణాగతురాల నగు నన్నుఁ గృపతోఁ గాపాడుము.

శ్రుత్వా ఽహల్యాస్తుతిం ప్రాహ రాఘవ స్తాం ప్రసన్నధీః,
తుష్టో ఽస్మ్యహ మహల్యే! త్వం నష్టపాపా ఽసి సాంప్రతమ్.
వరం వరయ చాహల్యే! వరదో ఽహం తవాగ్రతః,
నాతప్త తపసా ఽహల్యే! ద్రష్టుం సాధ్యో ఽహమంజసా. 124-125

ఇట్లు గౌతమ పత్ని తనను స్తోత్రము చేయఁగా రామచంద్ర మూర్తి విని యామెతో నిటులఁ బలికెను. ఓ దేవీ! నీ స్తోత్రముచే నేను సంతసించితిని; నీవు పాపవిముక్తు రాలవైతివి; నీకు నేను వర మీయఁదలచితిని. వరమును గోరుకొనుము; ఓదేవీ! తపస్సు చేయని వారలకు నేను చూడ సాధ్యపడనని యెఱుంగుము.

అహల్యా :

దేవ! మే యత్ర కుత్రాపి స్థితాయా అపి సర్వదా,
త్వత్పాదకమలే భక్తి మేకాం దేహి జగత్పతే. 126

అప్పుడహల్యా దేవి రామచంద్ర మూర్తితో నిటులఁబలికెను;ఓ దేవా! నే నెచ్చట నుండినను నీ పాదారవిందముల యందు నిశ్చలమైన భక్తి భావము నాకుఁగలుగునటుల వర మొసంగుము. (అని యహల్య కోరెను)

రామచంద్రో ఒప్యహల్యాయై తథైవ ప్రదదౌ వరమ్,
భక్తి రస్త్వచలా తే మే వైష్ణవీ ముక్తి దాయినీ. 127

రామచంద్ర మూర్తి యహల్యతో నిటులఁబలికెను. ఓ దేవీ! మోక్ష ప్రదమును నిశ్చలము నగు వైష్ణవ భక్తి నీకుఁగలుగుఁగాక! (యని వర మొసఁగెను)

సంప్రాప్యైవం వరం పశ్చాత్సా ఒనుజ్ఞాతా యయౌ పతిమ్. 127½

ఈ ప్రకారము రాముని వలన వరము నొంది యనుజ్ఞ నొంది యహల్య భర్తసమీపమున కేగెను.

ఏత స్మిన్నంతరే జ్ఞాత్వా గౌతమ స్సముపాగతః,
నీత్వా ఒఒ శ్రమం చ తాన్సర్వా న్పూజయామాస భక్తితః.
రాత్రౌ తత్రావస న్సర్వే విశ్వామిత్ర పురోగమాః. 128-129

ఈ సమయమున గౌతమ మహామునియును దన యాశ్రమమునకు రామచంద్ర మూర్తి వచ్చి యహల్యను బునీతురాలనుగాఁ జేసిన వృత్తాంతమునుఁదెలిసికొని యోగ బలముచేఁ దత్క్షణ మచ్చటకు వచ్చి విశ్వామిత్రుఁడు మొదలగు వారిని దన యాశ్రమమునకుఁ దీసికొని వెళ్ళి వారినందఱిని భక్తితోఁ బూజించెను. విశ్వామిత్రుఁడు మొదలగు వారందఱు నా రాత్రియందచ్చటనే నివసించిరి.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయభాగే
ద్వాదశ సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున బాలకాండ ద్వితీయ భాగమున
బండ్రెడవ సర్గము సమాప్తము.

✦✦✦✦✦✦

ఇతి రామ సమాపృష్టో నావికోఽ ప్యాహ రాఘవమ్. 3-4

అనంతరము రామచంద్రమూర్తి మందహాసము చేయుచు నా నావికునితో నిటులఁ బలికెను. ఓ గుహుఁడా! నీ వితరుల నందఱను నావ మీఁద కెక్కనిచ్చి న న్నొకనిని నీవేల అడ్డగించుచుంటి వని యడుఁగగా రామచంద్రమూర్తితోఁ బడవ నడుపు గుహుఁడివ్విధముగఁ జెప్పెను.

నారోహయేయం రామ! త్వాం త్వత్పాదక్షాళనం వినా,
న దారుదృషదో రస్తి భిదా కాచి ద్రఘూ త్తమ!
చూర్ణం త్వత్పాదయో రస్తి మానుషీకరణం త్వితి,
లోకే ప్రథాస్థితేః కుర్వే త్వత్పాదక్షాళనం విభో. 5-6

ఓ రామచంద్రా! నీ పాదారవిందముల ప్రక్షాళనము చేయనిదే నిన్ను నాపడవమీఁద నెక్కనీయను; (పలనన్గా) ఓ రామచంద్రా! రాతికిని కొయ్యకును భేద మేమియు లేదు; నీ పాదములయందు మనుష్యులను జేయఁగలిగిన యొక చూర్ణ మున్నట్లు లోకమునఁ బ్రసిద్ధి బయలుదేరుట వలన నీ పాదములను జక్కఁగఁగడిగి యెక్క నిచ్చెదను.

త్వత్పాదక్షాళనే రామా కృతేసతి తదా పునః,
అహల్యాఖ్యశిలే వాద్య దారుభూతా తరీ మమ
నారీ భవేద్యది తదా భవే న్మే జీవికాక్షతిః. 7½

ఓ రామచంద్రా! నీ పాదములను గడుగకుండ నిన్ను నానావమీఁద నెక్క నిచ్చినచో నీవు అహల్యబండమీఁదను బాదముంచినతోడనే యాశిల స్త్రీరూపమును ధరించిన విధముగనే నీ పాద రేణుస్పర్శ చేత నా పడవ కొయ్యకూడ స్త్రీ రూపమును ధరించినచో నాజీవనమునకు భంగము కలుగును. నాకు జీవనసాధనమే యిదియై యున్నది.

తన్నావికవచ శ్శ్రుత్వా ప్రహస న్రాఘవోఽబ్రవీత్.
అహల్యాఖ్యశిలాయాశ్చ నౌకాయాశ్చాస్తి వై భిదా,
సా పురా మునిపత్న్యేవ మద్ధ్యే శాపవశా చ్ఛిలా.
మత్పాద రేణుసంస్పర్శా త్పూర్వరూప మవాప సా
ఇతి రామవచ శ్శ్రుత్వా నావికో ప్యాహ రాఘవమ్. 8-10

ఇట్లు నావికుఁడు పలుకగా రామచంద్రమూర్తి విని నవ్వుచు నిటుల బలికెను. ఓ గుహుడా! అహల్యయను శిలకును నీ పడవకును భేదమున్నది.

ఆ శిల పూర్వము గౌతమముని భార్యయై యుండినది; స్పర్శచే బూర్వరూపమును (స్త్రీ రూపమును) బొందినది. కాన నీ పడవకొయ్యకును నా శిలకును సంబంధము లేదని రామచంద్రమూర్తి చెప్పఁగా నావికుఁడు తిరిగి రామచంద్రమూర్తితో నిటుల బలికెను.

ఇయం తరీ పురా క్వాపి మునిపత్నీ భవే న్న కిమ్,
శాపితా సా స్వపతినా తరీరూపం భజే న్న కిమ్?
యథాऽహల్యాశిలా తేऽద్య పాదస్పర్శం తు కాంక్షతే,
తథేయం తే తరీ పాదస్పర్శం కిం న ప్రతీక్షతే. 11-12

ఓ రామచంద్రా! ఈ నాపడవకొయ్యయు నహల్యవలెఁబూర్వము మునిపత్నియై యుండ గూడదా? ఆ యహల్యను గౌతముఁడు శిలనుగా శపించినటుల నే యొక మునియైనను దన భార్యను బడవకొయ్యనుగా శపించకూడదా? ఆ యహల్యాశిల నీ పాదారవిందస్పర్శను గోరుచున్నటుల నా పడవకొయ్యయును నీ పాదారవింద స్పర్శను గోరఁగూడదా? చెప్పుము.

తస్మా త్త్వత్పాద మమలం కృత్వా తీరం నయా మ్యహమ్,
నోచే న్మమ తరీ నారీ స్యాచ్చే త్స్యా జ్జీవికాక్షతిః. 13

రామచంద్రా! అందువలన నీ పాదారవిందములను బరిశుభ్రముగాఁగడిగి పిమ్మట నాపడవమీఁద నిన్ను నెక్కించి యవతలి యొడ్డునకుఁ జేర్చెదను; లేకపోయిన నీ పాద ధూళిచే నాపడవ కొయ్య కూడ స్త్రీ రూపమును ధరించినచో నా జీవనభంగ మగు ననియె.

ఏకా గృహేऽస్తి గృహిణీ కిం కుర్యా మపరాం స్త్రియమ్,
ఇతి నైషాదవచనం శ్రుత్వా రామోऽబ్రవీ త్తతః. 14

ఓ రామచంద్రా! నాకొక స్త్రీ గృహమునం దున్నది. ఈ పడవకొయ్యకూడ స్త్రీరూపమును ధరించినచో రెండవ స్త్రీని గూడ నే నేమిచేయుదును? ఇట్లు గుహుఁడు చెప్పిన వాక్యమును విని రామచంద్రమూర్తి యిటులంఁ బలికెను.

నిషాద! త్వం పరం భక్త మహం వేద్మి గుణోత్తరమ్,
యథేష్ట మాచర క్షిప్ర మానయ త్వం సుపాద్యకమ్. 15

ఓ గుహుఁడా! నీవు పరమ భక్తుఁడవనియు గుణాధికుఁడ వనియు నెరిగితిని; నీయభీష్టము చొప్పునఁ జేయుము; శీఘ్రముగఁగాళ్ళు కడుగుటకు నుదకమును దెమ్ము.

రాఘవస్య వచ శ్శ్రుత్వా ప్రహృష్టవదనో గుహః,
గంగాజలం సమానీయ ప్రక్షాళ్య విమలే పదే.
రామ పాదోదకం మూర్ధ్ని స్వస్యావోక్ష్య నిపీయ చ,
స్వయంకృతార్థం చ మన్వాన స్తుస్టావ రఘునందనమ్. 16-17

రామచంద్రుని వాక్యము విని గుహుఁడు మందహాసముచే నొప్పుచున్న ముఖము కలవాఁడై శీఘ్రముగా వెళ్ళి గంగోదకమును దెచ్చి రామచంద్రుని పాదములను మాలిన్యము లేకుండ గడిగి యారామ పాదోదకమును దన శిరమునందుఁ గొంచెము చల్లుకొని మిగిలిన పాదోదకమును లోనికిఁ బుచ్చుకొని తాను కృతార్థుఁడనైతి నని తలచుచు రామచంద్రమూర్తి నివ్విధముగ స్తుతించెను.

కరుణారస సంపూర్ణం శ్రితచాతక నందదమ్,
రామాంబుదం త్వాం భజత స్తాపశాంతి రభూ న్మమ. 18

ఓ రామచంద్రా! గ్రీష్మముచేఁ దపింపఁబడినవానికి వర్షాకాల మేఘదర్శన మగుటతోడనే తాపశాంతి యైనటుల నీ దర్శనమువలన నాకు సంసారతాపశాంతి కలిగినది. నీవు వర్షాకాల మేఘునితో సమానుఁడవు. ఆ మేఘునియందు జల ముండును. నీ యందుఁ గరుణయనెడి రసము (ఉదకము) ఉన్నది. వర్షాకాల మేఘ దర్శనమువలన చాతక పక్షు లానందించును, నీదర్శనము వలన నావంటి యాశ్రితులు సంతోషించుచున్నారు.

పాదాంబుజం భవతు మే తరణాయ రామ
చంద్రాబ్జ శూల ముఖ చిహ్నయుతం త్వదీయమ్,
యస్యానిశం దివిషదశ్చరణారవింద
ముత్తంసయం త్యమితభక్తి పరావనమ్రాః. 19

ఓ రామచంద్రా! పద్మరేఖలు, త్రిశూల రేఖలు మొదలగు శుభచిహ్నములతోఁ గూడుకొనిన నీ పాదారవిందము నన్నుఁ దరింపఁ జేయుఁగాక! నీ పాదారవిందమును భక్తిపరులై, వినమ్రులై దేవతలు కూడ శిరోభూషణమునుగా జేసికొనుచుందురు. (అనఁగా శిరసా ధరించెదరు.)

హృత్పంకజాని భజతాం ప్రతిబోధయన్తీ
సంసారసాగరమపి ప్రవిశోషయన్తీ,
జోత్స్నా త్వదంఘ్రినఖ చంద్రసముద్గ తేయం
శ్రీరామచంద్ర! విలస త్యపరా విచిత్రా. 20

ఓ రామచంద్రా! నీ పాదమునందలి గోరనెడి చంద్రునిలో నుండి పుట్టిన కాంతి మిక్కిలి యాశ్చర్యముగా నున్నది. (ఏలన) లోకములోని చంద్రకాంతి పద్మములను ముకుళింపఁజేయును. నీగో రనెడి చంద్రునిలోని కాంతి నీ యాశ్రితులహృదయము లనెడి పద్మములను వికసింపఁజేయుచున్నది. మఱియు లోకములోని చంద్రకాంతి సముద్రమును వృద్ధిని బొందించును. నీ గోరనెడి చంద్రునిలోని చంద్రకాంతి సంసారమనెడి సముద్రమును నెండింపఁజేయుచున్నది. కాన నిది విలక్షణమై యొప్పుచున్నది.

రామచంద్ర మహీపాల కీర్తి త్రిపథగా తవ,
న కస్య భవతి శ్లాఘ్యా పునానా భువనత్రయమ్. 21

ఓ రామచంద్రా! నీ కీర్తియనెడి గంగానది త్రిలోకములను బవిత్రము చేయుచున్నందున నెవనికిఁ గొనియాడఁదగినదై యుండదు? సర్వత్ర కొనియాడఁదగియున్నది.

నిస్సారే భక్తిదూరేఽస్మి న్సంసారాబ్ధా వహం భ్రమన్,
నిమజ్జనోన్మజ్జనాభ్యాం ఖి న్నోఽహం మాం సముద్ధర. 22

ఓ రామచంద్రా! సారహీన మైనదియు, భక్తికి దూర మైనదియు నగు సంసార మనెడి సముద్రమునఁబడి మునుఁగుచుఁ దేలుచు మిక్కిలి కష్టము నొందుచుంటిని. నన్ను సంసార సముద్రమునుండి యుద్ధరింపుము.

సర్వలోక శరణ్య స్త్వం ధీనబంధు రనావిలః,
దీనోఽహ మావయో రస్తి బంధుతాఽ వతు మాం భవాన్. 23

ఓ రామచంద్రా! సర్వలోకములను రక్షించువాఁడవును, నిష్కల్మషుఁడవును నగు నీవు దీనబంధుఁడవు, నేను దీనుఁడను. కాన నీకును నాకును బంధుత్వముకూడఁ గలదు. కాన నన్ను రక్షింపుము.

పురాఽస్తి యది దోషో మే క్షమస్వ రఘునాయక,
స్వీయాపరాధసహనం బంధుభావఫలం ఖలు. 24

ఓ రఘునాయకా! లోగడ నేను చేసిన తప్పు లున్నను వాని నన్నిటిని నీవు క్షమింపవలయును. మన మిద్దరము బంధుగుల మని కూడఁ జెప్పి యుంటిని; స్వకీయులు చేసిన తప్పులను మన్నించుటయే కదా బంధుత్వఫలము.

ఇతి వాక్యం నిశ మ్యాహ రామచంద్రో గుహం ప్రతి,
తుష్టో ఽ స్మ్యహం గుహ! స్తుత్యా వరదో ఽ హం వరం వృణు.
ఇత్యుక్త స్స గ్గుహః ప్రాహ రాఘవం ప్రాంజలి స్తదా. 25½

ఇవ్విధముగ గుహుఁడు స్తుతించు చుండఁగా రామచంద్రమూర్తి విని సంతసించి గుహునితో నిటులఁ బలికెను. ఓ గుహుఁడా! నీ స్తోత్రముచే నేను సంతోషించితిని. నేను నీకు వర మిచ్చెదను. కోరుకొనుము. అని రామచంద్రమూర్తి చెప్పఁగా గుహుఁడు చేతులు జోడించి రామునితో నిటుల విన్నవించెను.

రామచంద్ర! భవత్పాదతీర్థసేవా వశా న్మమ,
భవితా న పునర్జన్మ ధన్యో ఽహం త్వత్ప్రసాదతః. 26½

ఓ రామచంద్రా! నీ పాదోదకమును సేవించుటవలన నాకు జన్మరాహిత్యమయ్యెను. నీ యనుగ్రహముచే నేను ధన్యుఁడనైతిని.

దేవానాం పున రావృత్తి ర్భవే దమృతపాయినామ్,
భవత్పాదామృతాస్వాదకృతాం తు న పునర్భవః. 27½

ఓ రామచంద్రా! అమృత పానము చేయుచున్న దేవతలకును దిరిగి జన్మ యుండవచ్చును; కాని నీ పాదామృతమును సేవించిన వారలకుఁ దిరిగి జన్మ ముండనేరదు.

రామచంద్ర! భవత్పాదసేవా భాగ్య మభూన్మమ,
ఏతస్మా దపరం చాప్యం భాగ్యం నాస్తి క్షితౌ మమ. 28

ఓ రామచంద్రా! నీ పాదాబ్జములను సేవించు మహాభాగ్యము నాకు లభించెను. ఇంతకంటె వేఱు భాగ్యము నాకు భూమిపై బొందఁదగినది లేదు.

రామచంద్ర! భవా న్లోకే చికిత్సక ఇతి ప్రథా,
ప్రసూతిమరణవ్యాధి రేకో ఽస్తి మమ వై చిరాత్.
చికిత్సాం తస్య కురుషే యదిచే త్తదలం మమ,
కించ త్వ త్పాదకమలే భక్తి రేవ సదా ఽస్తు మే. 29-30½

ఓ రామచంద్రా! నీవు భవరోగమును నివారించుటలో గొప్ప వైద్యుఁడవని ప్రసిద్ధి కలదు. నాకు జనన మరణవ్యాధి యొకటి కలదు. అది చిరకాలమునుండి నన్ను బాధించుచున్నది. దానికి నీవు చికిత్స చేసినచో నదియే నాకుఁజాలును. ఇదియునుంగాక నీ పాదకమలములయందు నిశ్చలమైన భక్తిభావము నాకు నెల్లప్పు డుండునటుల ననుగ్రహింపుము.

ఇత్యుక్త్వా తం ప్రణమ్యాథ తర్యాం త ముపవేశ్య సః,
గంగాయాస్తు పరం పారం నినాయ రఘునందనమ్. 31½

ఈ ప్రకారము గాఁ జెప్పి రామచంద్రమూర్తికి నమస్కరించి యనంతరము రామునిఁ దన పడవమీఁద గూర్చుండఁబెట్టి పాటలు పాడుచు సంతోషముతోఁ దాను స్వయముగాఁ బడవను నడుపుచు గంగ యవతలియొడ్డునకు రామచంద్రమూర్తిని జేర్చెను.

తతో ఽవరుహ్య తర్యాస్తు రాఘవే శ్రితవత్సలే,
నావికాయ ధనం కించి ద్దాతు కామే ఽబ్రవీ ద్గుహః. 32½

అనంతరము రామచంద్రమూర్తి పడవనుండి దిగి యాశ్రితవత్సలు డగు తాను నావికుఁడగు గుహునకుఁ బడవ దాటించినందుకుఁ గొంచెము ధనము నీయఁబోఁగా నప్పుడు గుహుఁడు చేతులు జోడించి యిివ్విధముగఁ బలికెను.

రామచంద్ర! భవాం శ్చాహ మేకవృత్త్యా సమన్వితౌ,
అహం నదీం తారయితా భవాబ్ధే స్తారకో భవాన్. 33½

ఓ రామచంద్రా! నేనును నీవును నిద్దరము ఒక వృత్తి కలవారమే; నేను నదిని దాఁటించుచుందును; నీవు సంసార సముద్రమును దాఁటించుచుందువు. కాన నిద్దరము దాఁటించువారమే.

నావికాన్నావికో లోకే ధన మాదాయ తం నదీమ్.
తారయేచ్చే దద్యమూల్యం గృహ్ణీయాం భవతో ఽప్యహమ్,
న హి సందృశ్యతే తాదృగాచారో భువి రాఘవ! 34-35

రామచంద్రా! లోకములో నొకనావికుఁడు (పడవదాఁటించు వాఁడు) మఱియొక నావికుఁడు నదిని దాఁటుటకు వచ్చినపుడు వానియొద్ద డబ్బుతీసికొని

వానిని దాఁటించుట యనునది లేదు. అట్లుండిన నేనును నీ యొద్దను గీసికొనియెదను. ఇంతదనుక భూమియం దట్టి యాచార మెచ్చటను గన్పడదు.

యథా ఽద్య భవతో ఽ గృహ్ణ న్నదీం తారితవా నహమ్,
తథా మత్తో ఽనపేక్ష్యత్వం మాం తారయ భవార్ణవాత్. 36

ఓ రామచంద్రా! ఇప్పుడు నీ యొద్ద నేనెటుల నేమియుఁదీసికొనకుండ నిన్ను దాఁటించితినో యటులనే నీవును నన్నేమియుఁగోరకుండగ సంసారసముద్రమును దాటించుము.

వ్యవస్థా త్వావయో రేషా మా విస్మర మహాప్రభో,
సమయే తిష్ఠ రామ! త్వం దాసో ఽ హం తవ సర్వదా. 37

ఓ రామచంద్రా! మన యిద్దరికి నిదియే యేర్పాటు. ఈ విషయమును మాత్రము నీవు మఱువకుము. ప్రతినలో నిల్చియుండుము. రామచంద్రా! నేను సదా నీదాసుఁడను.

ఇత్యుక్తవంతం తం రామ స్సమాశ్లి ష్యాబ్రవీ దిదమ్,
మిత్రభూతో ఽసి మే నూనం సుఖీ భవ గుహ క్షితౌ. 38

ఈ ప్రకారముగాఁ జెప్పుచున్న గుహుని రామచంద్రమూర్తి కౌఁగిలించుకొని యిటుల ఁబలికెను. ఓ గుహుఁడా! నీవు నాకుఁ బరమమిత్రుఁడవు. నీవు సర్వవిధముల సౌఖ్యవంతుఁడవై యుండెదవు గాక!

న విస్మరేయం త్వాం నూనం గచ్ఛ మిత్ర! నికేతనమ్,
ఇత్యుక్త్వా తం చ సంశ్లాఘ్య ప్రేషయామాస రాఘవః. 39

ఓ మిత్రుడగు గుహుఁడా! నిన్ను నే నెప్పుడును మఱువను. నీ నివాసమునకు ఁబొమ్ము అని చెప్పి గుహునిఁ గొనియాడి వానికి రామచంద్రమూర్తి యనుజ్ఞ నిచ్చి పంపెను.

తదా మహర్షయ స్తత్ర గుహస్య నియతిం ప్రతి,
నైకధా శ్లాఘయామాసుః కృతార్థో ఽ భూ దయం త్వితి. 40

అప్పుడు మహర్షు లందఱును గుహుఁడు కృతార్థుడని గుహుని భాగ్యము ననేక విధములుగఁగొనియాడిరి.

గుహ స్యాచరణం కింను కావా జాతి ర్ధనం కిము,
తథాఽపి రామకారుణ్య పాత్రభూతోఽభవ ద్గుహః. 41

గుహుని యాచారమును జూచి రామచంద్రమూర్తి యనుగ్రహించె నందుమా, గుహుని యాచారము ఏమిగొప్పయాచారము? గుహుని యాచారమును బట్టి రాముఁడనుగ్రహించె ననుటకును గుహుఁడు ఏమి గొప్పజాతివాఁడు? గుహుని యైశ్వర్యమునుబట్టి రాముఁడనుగ్రహించె ననుటకు, గుహుఁడేమి ధనవంతుఁడు? గుహుఁడు సదాచార హీనుఁడైనను, జాతిహీనుఁడైనను ధనహీనుఁడైనను రామచంద్రుని కరుణకుఁ బాత్రుఁడయ్యెను.

భక్త్యైవ తుష్య తీశస్తు న గుణై ర్న ధనేన చ,
భక్తిప్రియో మాధవ స్స్యా దిత్యూచు ర్మునయో మిథః. 42

భక్తిచేతను భగవంతుఁడు సంతసించును కాని ధనముచేతను, గుణముచేతను, జాతిచేతను, భగవంతుఁడు సంతోషించఁడు. భగవంతుఁడు భక్తి ప్రియుఁడని వినుచుంటిమి. గుహునకు భక్తి యుండుట వలన భగవంతుఁడు సంతోషించె నని మహర్షు లందఱును పరస్పరము చెప్పుకొనిరి.

ఇతి సూతముఖే నోక్తాం కథాం శ్రుత్వా మహర్షయః,
కించి త్సందిగ్ధచిత్తా స్తే పప్రచ్ఛు రోమహర్షణమ్. 43

ఈ ప్రకారము సూతుఁడు చెప్పిన కథావృత్తాంతమును శౌనకాది మహర్షులు విని కొంచెము సంధిగ్దమనస్కులై తిరిగి సూతుని నిటులఁ బ్రశ్నించిరి.

రామచంద్రకృపాం సూత! యోగినా మపి దుర్లభామ్,
ప్రాప్తుం గుహః పూర్వ భవే కిం తప స్తప్తవా న్వద. 44

ఓ సూతుఁడా! యోగీశ్వరులకును లభ్యముకాని రామచంద్రుని యనుగ్రహమును సంపాదించుకొనుటకు గుహుఁడు పూర్వజన్మమున నేమి తపము చేసినో వాని పూర్వజన్మ వృత్తాంతమును జెప్పుము.

ఇతి పృష్టోఽవద త్సూత స్తత్పూర్వచరితం మునీన్. 44½

ఈ ప్రకారముగ మహర్షులచేఁ బ్రశ్నింపఁబడినవాఁడై సూతుఁడు మహర్షులకు గుహుని పూర్వజన్మ వృత్తాంతమునుఁ జెప్ప నారంభించెను.

రాజా త్వేకో బ్రహ్మహత్యాం కృత్వా తద్దోషమూలతః,
ఉన్మత్త ఇవ కాంతారే భ్రమతిస్మ పురా ద్విజాః. 45

ఓ మహర్షులారా! పూర్వము ఒక రాజు బ్రహ్మహత్య చేసి తద్దోష మూలకముగఁ బిచ్చివానివలె నరణ్యమునందుఁ దిరుగుచుండెను.

కదాచి దేకవిపినే చరమాణో నృపాలకః,
తపశ్చరంతా వేకత్ర ద్వౌ మునీ సందదర్శ సః.
తద్దర్శనా జ్జాతమతి స్తయో రేకం సమాగతః,
ప్రణిపత్య మహర్షిం తం రాజా వచన మబ్రవీత్. 46-47½

ఆ రాజు ఒక వనమునందు సంచరించుచుండఁగాఁ దపస్సు చేసి కొనుచున్న యిద్దరు మహర్షు లచ్చటఁ గన్పడగా జ్ఞానోదయమైన మ్మహర్షులలో నొక మహర్షి యొద్దకు వెళ్ళి నమస్కరించి యిటులఁ బలికెను.

మహర్షే! మమ పాపఘ్న ముపాయం సుకరం వద,
ఇతి రాజ్ఞా సమాపృష్టో మహర్షి ర్నృప మబ్రవీత్. 48½

ఓ మహాముని! నేను బహుపాపములను జేసియుంటిని. నా పాపములు పోవుటకు సులభోపాయమును నాకుఁజెప్పుమని రాజు మహర్షి నడుగగా నమ్మహర్షి రాజుతో నిట్లు పలికెను.

త్రివారం భవతా రామనామ భక్త్యా కృతం యది,
పాపక్షయ స్తవ భవేద్విచారం మాఽగమో నృప! 49½

ఓ రాజా! నీవు మూఁడు పర్యాయములు. భక్తితో రామనామము నుచ్చరించినచో నీ పాపము లన్నియు భస్మమైపోవును. కావున నీవు విచారమును బొంద వల దనియెను.

తచ్ఛ్రుత్వా తం మునిం ప్రాహ నికటస్థో ఽపరోమునిః 50

ఆ మహర్షి రాజుతోఁ జెప్పుచుండఁగా నా సమీపమున తపస్సు చేసికొనుచున్న రెండవ మహర్షి వినిరాజుతోఁ జెప్పిన మహర్షితో నిట్టుల బలికెను.

ఏక వారోచ్చారణేన సర్వ పాపక్షయే సతి,
త్రివారం భవతా కార్యం రామనామేతి తం నృపమ్.
శాస్త్రజ్ఞోఽసి భవా నద్య మునేఽనృత వచోఽవదత్
తస్మాన్నిషాదో భవతు భవా నిత్యాహ తం మునిః. 51-52

ఓ మహర్షీ! ఒక పర్యాయము రామనామము నుచ్చరించినందుననే సమస్తపాపములు నశించునే, మూఁడు పర్యాయములు రామనామ ముచ్చరించు మని రాజునకు నీవు శాస్త్రజ్ఞుఁడవై యుండియు ననృతవచనమును, శాస్త్ర విరుద్ధమైన దానినిఁ జెప్పితివి, కాన నీవు నిషాదుడ వవుదువు కాక యని మొదటి మునిని రెండవ ముని శపించెను.

(నిషాదుఁడనఁగా నడవిలో సంచరించు బోయజాతి వాఁడని యర్థము)

ఇతి శప్తో ముని స్తేన నిషాదత్వం గత స్తతః,
గుహ ఇత్యాఖ్యయాఽటవ్యాం చరతిస్మ చిరం పునః. 53

ఈ ప్రకారము రెండవమహర్షిచే మొదటి ముని శపింపఁబడి యనంతరము వనములో సంచరించు బోయవాఁడుగాఁ బుట్టి గుహుఁడను పేరుతో నడవులయందు చిరకాలము తిరుగుచుండెను.

ఏకదా నారదం దృష్ట్వా పూర్వస్మృతిగతో గుహః,
ప్రణిపత్య తు దేవర్షిం ప్రా హేదం వచనం తదా. 54

ఇట్లుండ నొకప్పుడు నారదుఁడు కన్పడగా, తద్దర్శనముచే గుహుఁడు పూర్వస్మృతి కలవాఁడై దేవర్షి యగు నారదునకు నమస్కరించి యిట్లు ప్రార్థించెను.

మంత్ర మేకంతు దేవర్షే! సంతర్తుం భవసాగరమ్,
మ మోపదిశ విన్యస్య కృపాదృష్టిం మ మోపరి. 55

ఓ నారదా! నేను భవసాగరమును తరించునట్లు నాయందనుగ్రహముంచి నీవు నాకొక మంత్రము నుపదేశింపుము.

ఇతి పృష్టో నిషాదేన విచార్య ప్రాహ తం మునిః,
కాంచి న్నావం కల్పయిత్వా గంగాతీరే వసే ధ్రువాన్.
గతాగతా న్జనా న్నిత్యం తారయన్ ధర్మతత్పరః,
ఏవం స్థితే భావికాలే రామ స్సాక్షా జ్జనార్దనః.
సమాగచ్ఛే దిమం దేశ మహల్యాం చాపి పావయేత్,
తదా రాఘవపాదాబ్జక్షాళనం కృతవా న్యది.
తరిష్యసి నిషాద! త్వ మిత్యుక్త్వాఽగా ద్దివం మునిః. 56-58½

ఈ ప్రకారము గుహునిచే నడుగఁబడి నారదుఁడు గుహునితో నిటుల బలికెను. ఓ గుహుఁడా! నీ వొక నావను గల్పించుకొని గంగాతీరమునందుండి వచ్చుపోవువారలను దాఁటించుచు ధర్మబుద్ధితో గంగాతీరమునందుండుము. ఇట్లుండఁ గొంతకాలమునకు సాక్షాద్విష్ణ్వంశసంభూతుఁడగు రామచంద్రమూర్తి నీ వున్న ప్రదేశమునకు వచ్చును. నీకు గుర్తుకూడ చెప్పెదను వినుము. గంగాతీరమున నుండిన గౌతమాశ్రమమునం దున్న యహల్యాశిలను నే మహనీయుఁడు పవిత్రము చేయునో యతఁడే రామచంద్రమూర్తియని యెఱుంగుము. ఆ రామచంద్రమూర్తి వచ్చినపుడు నీ వా మహాత్ముని పాదములను బ్రక్షాళనము చేసి త్రివేని తరింపగలవు. నీకు మంత్రములతో బని లేదు. నేను చెప్పినట్లు చేసికొను మని గుహునితో చెప్పి నారదుఁడు స్వర్గలోకమున కేగెను.

తదాద్యహల్యాఖ్యశిలాం ప్రత్యహం పశ్య తామునా,
స్థీయతే నావ మేకాం తు కల్పయిత్వా నదీతటే. 59½

అది మొదలుకొని గుహుఁడు గంగా తీరమునందుండి యొక నావను గల్పించుకొని వచ్చుపోవువారలను దాటించుచు జీవనము చేయుచుఁ బ్రతి నిత్యము నారదుఁడు చెప్పిన గుర్తును అనఁగా అహల్య బండనుఁ జూచుచు నచట నుండెను.

యదా రామ స్సమాగ త్యాహల్యాం తారితవాం స్తదా.
నారదస్య వచ స్స్మృత్వా సంనిరుధ్య రఘూత్తమమ్,
తత్పాదక్షాళనం కృత్వా ధన్య ఏవాభవ ద్గుహః. 60-61

ఎప్పుడు రామచంద్రమూర్తి యహల్యను బవిత్రము చేసెనో నారదుఁడు చెప్పిన వాక్యము స్మృతికి వచ్చి భగవాను డితఁడే యని రామచంద్రమూర్తిని గుహుఁడు నిరోధించి యా రాముని పాదములను గడిగి పాదోదకమును శిరస్సునందు ధరించి ధన్యుఁడయ్యెను.

గుహస్య జన్మ కర్మాదికథితం పూర్వకాలికమ్,
అనంతరీం కథాం వక్ష్యే రామస్య శ్రుణుత ద్విజాః. 62

ఓ మహర్షులారా! మీర లడిగిన విధమ్ముగ గుహుని పూర్వజన్మ వృత్తాంతమును జెప్పితిని. అనంతర రామకథను జెప్పెదను వినుఁడని సూతుఁడు శౌనకాదిమహర్షులకుఁ జెప్పెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయభాగే
త్రయోదశ సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున బాలకాండ ద్వితీయభాగమున
బదుమూఁడవ సర్గము సమాప్తము

విశ్వామిత్రాదయ స్సర్వే రాఘవాభ్యాం వినిర్గతాః,
మిథిలో పాంత మాగత్య తత్ర చూతవనే శుభే.
నివాసం మునయ శ్చక్రు *ర్వివిక్తే సలిలాన్వితే. 1½

విశ్వామిత్రుఁడు మొదలుగా గల సమస్తమునులు రామలక్ష్మణులతోఁగూడ మిథిలా సమీపమునకు వచ్చి యచ్చట మనోహర మయినదియు, స్వచ్ఛమైన జలముతో కూడినదియు * జనసమ్మర్దము లేనిదియు నగునొక మామిడితోట యందు నివాసము కావించుకొనిరి.

ప్రాప్తం కౌశిక మాకర్ణ్య జనకోఽపి ముదాన్వితః,
సమానీయ ద్విజా న్పూజాద్రవ్యాణ్యపి వినిర్గతః.
కౌశికాంతిక మాగత్య ప్రాహ తం ముని పుంగవమ్. 2-3

విశ్వామిత్రుని రాకను విని జనకమహారాజు సంతోషమును చెందినవాఁడై పూజాద్రవ్యములతో పురమునుండి బయలు దేరి కౌశికుని సమీపమునకు వచ్చి యా మునివరునితో నిట్లనెను.

విశ్వామిత్రమహర్షేఽభివందనం తేఽస్తు మామకమ్,
ఇత్యుక్తః కౌశికోఽప్యాహ మిథిలాధిపతిం ప్రతి. 4

ఓ విశ్వామిత్రమహర్షీ! నీకు నా వందనములు, ఇట్లు వచించిన జనకునితో కౌశికు డిట్లనెను.

శుభం స్యాత్తవ గేహేఽపి కల్యాణం చాస్తు సత్వరమ్,
త్వదుద్యమశ్చ సఫలో భవతా న్నృపసత్తమ! 5

*వివిక్తే సలిలాన్విత ఇత్యనేన ద్విజావాసః వివిక్తసలిలాన్వితే దేశ ఏవ కర్తవ్య ఇతి సూచితమ్. తథా చ గౌతమః ఏధోదక యవకుశాదిసమేత మార్యజనభూయిష్ఠం నికేతన మావసితుం యతేతేతి.

*జనరహితము జలసహితము నగు ప్రదేశమునందు విశ్వామిత్రాదులు నివసించి రని చెప్పుటచే నట్టి ప్రదేశముననే బ్రాహ్మణులు నివసింపవలయుననెడి ధర్మము సూచింపఁబడినది. అవ్విధముననే గౌతముఁడును చెప్పెను. "ఉదకము కుశలు మొదలగువానిచే నొప్పునట్టియు నార్యజనులచే సేవింపఁబడుచున్నదియు నగు స్థానమునందు బ్రాహ్మణులు నివసింపవలయును."

ఓ రాజశ్రేష్ఠుఁడా! నీయింట శుభ మగుఁగాక! శీఘ్రముగా కళ్యాణమగుఁగాక! నీ ప్రయత్నము సఫలమగుఁగాక

రాజా :

అపి తే చాశ్రమస్థానాం కుశలం మునిసత్తమ!
అప్యాశ్రమాశ్చ వర్ధంతే విశ్వామిత్రమహామునే! 6

జనకుడు:- ఓ మునిశ్రేష్ఠుఁడా! నీకును ఆశ్రమవాసులకును కుశలమేనా? ఓ మహామునీ! మీ యాశ్రమములు వర్ధిల్లుచున్నవా?

కౌశికః :

సర్వేషాం కుశలం చాస్తి త్వయి తిష్ఠతి రక్షకే!
ఇత్యుక్తో జనకోఽప్యాహ విశ్వామిత్ర మిదం వచః. 7

కౌశికుఁడు:- నీవు రక్షకుఁడ వయి యుండఁగా మాకు, సమస్త మయిన వారికి కుశలమే యగును ఇట్లు వచింపఁబడిన జనకుఁడు విశ్వామిత్రునితో నీ విధముగాఁ బలికెను.

కౌశికాగమనా త్తే ఽహం ధన్యో పూజ్యం చ మద్గృహమ్,
భవా న్నిష్యం కరుణయాఽనుగ్రహీతుం సమాగతః. 8

ఓ విశ్వామిత్రా! నీరాకచే నేను ధన్యుఁడను. నాగృహము పూజింపఁ బడినదయినది. కరుణతో మీ శిష్యుఁడ నయిన నన్ను ననుగ్రహించుటకు వచ్చితిరి.

తచ్ఛ్రుత్వా వచనం సద్యః విశ్వామిత్రో ఽవద న్నృపమ్,
వినయ స్త్వత్ప్రభుత్వస్య శోభాం జనయతి ధ్రువమ్.
తయో రేవం భాషయతో స్సంచార్య చ వనాంతరే,
మునే ర్నికట మాయాతౌ రాఘవౌ వీక్ష్య మైథిలః.
స్వాత్మ న్యేవం తయోర్మధ్యే చింతయామాస రాఘవమ్. 9-10½

ఆ వాక్యమును విని వెంటనే విశ్వామిత్రుఁడు రాజుతో నిట్లనెను నీ వినయము నీ రాచరికమునకు శోభను కలుగఁ జేయు చున్నది. నిజము. ఈ విధముగా మాట్లాడుచుండఁగా వనమునందు సంచరించి రామలక్ష్మణులు మునిసమీపమునకు వచ్చిరి వారిని జనకుఁడు చూచి తన మనస్సునందిట్లు రామునిగూర్చి తలంచెను.

మమ భాగ్యం సుఫలితం ప్రోన్నమయ్య ధను స్త్వయమ్,
మాం కృతార్థయితుం చాగా దితి స్ఫురతి మే ధ్రువమ్. 11½

నా భాగ్యము ఫలించినది. ఇతఁడు ధనువును వంచి నన్ను కృతార్థుని చేయుటకు వచ్చె నని నాకుఁదోచుచున్నది. ఇది నిశ్చయము.

ఈదృక్సద్గుణ సంపన్నః ఈదృశో రఘుభూషణః,
మమ స్యా ద్యది జామాతా మా దృగ్ధన్యో న హి క్షితౌ. 12½

ఇటువంటి మంచిగుణములచే శోభ గలిగిన వాఁడును, ఇటువంటి రఘువంశమున కలంకార మైన వాఁడును నా కల్లుఁడయినచో నా వంటి ధన్యు డీజగతియందుండఁడు.

నీలమేఘనిభ స్యాస్య దర్శనేన మనో మమ.
నిమగ్నమానందవార్ధౌ కారణం నైవ దృశ్యతే,
ఇతి సంచిత్య వైదేహః విశ్వామిత్ర మథాబ్రవీత్. 13-14

నీలమేఘముతో సమాన మయిన దేహకాంతి గల యితని దర్శనముచే నా మనస్సు ఆనందవార్ధియందు మునుఁగుచున్నది. దానికి కారణము నాకు కన్పించదు. ఈ విధముగా జనకుఁ డాలోచించుకొని విశ్వామిత్రునితో నిట్లనెను.

మందహాసయుతౌ బాలౌ నవమన్మథసన్నిభౌ,
విచారితే క్షాత్రతేజో రాజితా వివ సంస్థితౌ.
కస్యైతౌ నరశార్దూలౌ పుత్రౌ కౌశిక! మే వద. 15½

చిఱునవ్వుతో కూడుకొనినట్టియు, మన్మథునితో సమానులినట్టియు, క్షత్రియసంబంధమగు, తేజముచే ప్రకాశించుచున్నటుల నున్నట్టియు, పురుషశ్రేష్ఠులయినట్టియు ఈ బాలకులిరువురు నెవరి పుత్రులో కౌశికా! నాకు వచింపుము.

కింస్వి దేతౌ మునిసుతా వాహోస్వి ద్రాజపుత్రకౌ.
అథవా నేతి శ్రుత్యుక్త బ్రహ్మైవ ద్వివిధా వితి,
సంస్ఫుర త్యద్య మే నూనం మునే! తత్త్వం వద ధ్రువమ్. 16-17

వీరిరువురు మునికుమారులా? లేక రాజపుత్రు? అట్లు కాదేని "నేతి, నేతి"యను వేదవాక్కునందుఁ జెప్పఁబడిన బ్రహ్మయే యిట్లు ఈ యిద్దరు

నయ్యేనా యని నాకు తోఁచుచున్నది. ఓ మునీ! నీవు ఈ విషయమున సత్యమును దెల్పుము.

చంద్రం వీక్ష్య చకోరస్తు యథా తుష్యతి కౌశిక!
నీలమేఘనిభం బాలం దృష్ట్వా తుష్యతి మే మనః. 18

ఓ కౌశికా! చంద్రునిఁ గాంచి చకోర మెట్లు సంతుష్టిని బొందునో యట్లే నీలమేఘముతో సమాన మయిన దేహకాంతి గల యీ బాలకులను జూచిన నా మనస్సు సంతుష్టినిఁ బొందుచున్నది.

ఇతి తద్వచనం శ్రుత్వా ప్రహస్య ముని రాహ తమ్,
పుత్రౌ దశరథ స్యేతౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ.
మఖసంరక్షణార్థాయ మయాఽఽనీతౌ పితుః పురాత్. 19½

ఆ మాటలను విని విశ్వామిత్రుఁడు చిఱునవ్వు నవ్వి యిట్లనెను. వీరు దశరథుని పుత్రులు, అన్నదమ్ములు, రామలక్ష్మణులు. తండ్రి దగ్గరనుండి యజ్ఞసంరక్షణముకొఱకు నాచేఁ దీసికొని రాఁబడిరి.

అగచ్ఛ ద్రాఘవో మార్గే తాటకాం విశ్వఘాతినీమ్,
శరేణైకేన హతవా న్నోదనా న్మేఽతివిక్రమః. 20½

మార్గమునందు వచ్చుచు రాముఁడు అందరిని చంపునదైన తాటకయను రాక్షసిని నాచే ప్రేరేపింప బడ్డవాఁడై యొక్క బాణముచేతఁ గూలనేసెను.

తతో మ మాశ్రమం గత్వా మమయజ్ఞ విహింసకాన్,
సుబాహు ప్రముఖాన్హత్వా రరక్ష క్రతు మవ్యయమ్. 21½

అటుపిమ్మట నా యాశ్రమమునకు వచ్చి నాయొక్క యజ్ఞమును పాడుచేయునట్టి వారైన సుబాహువు మొదలుగాఁగల రాక్షసులను జంపి నా యాగ సంరక్షణమును జేసెను.

తతో గంగాతటేఽహల్యాం శిలారూపా మతారయత్. 22

అటుపిమ్మట గంగాతీరమునందు చట్రాయియై యున్న అహల్యను శాపమునుండి తరింపఁజేసెను.

ఇదానీం ద్రష్టుకామ స్తే గృహే మాహేశ్వరం ధనుః,
సమాగతో ఽభవ ద్రామో మైథిలాద్య శుభాకృతిః. 23

ఓ జనకరాజా! శుభాకారుఁడైన యీ రాముఁడిప్పుడు నీ గృహమునందున్న శివసంబంధ మగు విల్లును జూడవలయు నను కోరిక కలవాఁడై వచ్చినాఁడు.

జనకః :

యది బాలా విమౌ రాజ్యం పాలయంతా విహ స్థితౌ,
మహానందో మమ భవే ద్విశ్వామిత్ర మహామునే! 24

జనక మహారాజు- ఓ విశ్వామిత్రమునీ! ఈ బాలుఁడు నా రాజ్యమును బాలించుచు నిక్కడున్నచో నాకు మిక్కిలి సంతోషము కలుగఁగలదు.

ఇత్యుక్తః కౌశికో ఽవ్యాహ వచనం మైథిలం ప్రతి,
త్వత్పుత్రికాద్వయం రాజన్ ద్వయోర్దత్వా ఽ త్ర తావిహ.
సంస్థాపయ తవాభీష్టః సేత్స్య త్యేవ న సంశయః. 25½

ఈ ప్రకారముగ జనకుఁడు చెప్ప న మ్మునియును జనకునితో నిటులఁబలికెను:- ఓ రాజా! నీకుండిన పుత్రికల నిర్వురను రామలక్ష్మణుల కిర్వురకు నిచ్చి వివాహము చేసి వారల నిచ్చట నే నిలుపుకొనుము. నీ యభీష్టము సిద్ధించును. సంశయము లే దనియె.

జనకః :

భవద్వచ స్సత్యమేవ పణీకృత మిదం ధనుః,
తస్మా ద్విచారయా మ్యద్యావిచారితకృతం మునే! 26½

జనకుఁడా వాక్యము విని యిటుల కౌశికునితోఁ జెప్పెను. ఓ కౌశికా! నీవు చెప్పిన వాక్యము నిజమే. కాని యింతకు బూర్వమే శివధనువు నెక్కిడిన వానికి సీత నిచ్చెద నని పణము పెట్టి యుంటిని. అందువలననే యిప్పుడు నేను విచారింపకచేసిన పనిని గూర్చి యాలోచించుచుంటిని.

తచ్ఛ్రుత్వా మైథిలం నీత్వా రహః ప్రోవాచ కౌశికః.
ఏష రామో మహారాజ! సాక్షా ద్విష్ణ్వంశ సంభవః,
రక్షార్థం విష్టపానాం తు జాతో దశరథాత్మజః. 27-28

ఆ జనకుని వాక్యమును విశ్వామిత్రుఁడు విని యా రాజును రహస్యముగాఁ దీసికొని వెళ్ళి యిటులఁజెప్పెను. ఓ జనకమహారాజా! ఈ రాముఁడు సాక్షా ద్విష్ణ్వంశ సంభూతుఁడు. లోకరక్షణార్థమై దశరథపుత్రుఁడు గా నవతరించెను.

అస్మై సీతాం ప్రయచ్ఛ త్వం దేవకన్యా మివ స్థితామ్,
పణీకృతం త్వయా చాప మిత్యశ్రౌష మహం పురా. 29

దేవకన్యయో యనునట్లున్న నీ కొమరిత సీతను ఈ రామున కిచ్చి వివాహము సేయుము. నీవు సీతావివాహ విషయమున శివధనువును బణముగాఁ బెట్టినట్లు నేనిదివరకే విని యుంటిని.

త దాకర్షయితా రామ స్సంశయం మాకృథా నృప,
త వౌరసీ మూర్మిళాం చ దేహి సౌమిత్రయే నృప. 30

ఓ రాజా! రాముఁ డాశివధనువు నెక్కు పెట్టఁగలడు. నీవు సంశయింపకుము. నీ యౌరసపుత్రికయైన ఊర్మిళను లక్ష్మణున కిమ్ము.

వరపూజా విధానేన తౌ పురీం నయ మైథిల,
ఆధనుర్భంగ పర్యంత మేత త్త్వం మాస్ఫుటం కురు. 31

ఓ రాజా! వీరల నిర్వురను వరపూజా విధానముగఁ బురములోనికిఁ దీసికొని పొమ్ము. ధనుర్భంగ పర్యంతము నేను చెప్పిన విషయమును వెల్లడింపకుము.

ఇత్యుక్తో మైథిల స్సద్య శ్శోభయిత్వా నిజాం పురీమ్,
వస్త్రాలంకార భూషాద్యై స్సంపూజ్య చ నృపాత్మజౌ.
గజయో స్తౌ సమారోప్య మహోత్సవ పురస్సరమ్,
నీతవా న్హట్టమార్గేణ మహర్షిజన సంయుతః. 32-33

ఇవ్విధముగ విశ్వామిత్రునిచేఁ జెప్పఁబడినవాఁడై జనకమహారాజు తన పట్టణమును ముత్యాలతోరణములచే నలకరింపఁజేసి, రామలక్ష్మణులను వస్త్రాలంకారాదులచేఁ బూజించి, వారలను గజారూఢులనుఁగాఁజేసి, వాద్య ఘోషములు మొదలగు మహోత్సవములతో మహర్షిసహితుఁడై, పురవీథుల వెంట నూరేగింపుతో రామలక్ష్మణులను దీసికొని పోవుచుండెను.

తచ్ఛ్రుత్వా పుర నార్యస్తు ప్రాసాదోపరి సంస్థితాః,
వవర్షుః పుష్పవర్షం తు రామలక్ష్మణయో స్తదా. 34

ఆ వృత్తాంతమును పుర స్త్రీలు విని మేడల మీఁద నెక్కి రామలక్ష్మణుల మీద బుష్పవర్షమును గురిపించుచుండిరి.

సమాచార మిమం శ్రుత్వా ద్రష్టుకామా పురస్త్రియః,
త్వరితా నిర్ధనాః కోశ మి వాగచ్ఛంతి కాశ్చన. 35

మఱికొందఱు పురస్త్రీలు ఈ సమాచారమును విని, దరిద్రులు ధనము కొఱకుఁబరుగిడు విధముగఁ ద్వరితముగ రామలక్ష్మణులను జూడ వచ్చుచుండిరి.

దృష్ట్వా తౌ సుందరౌ బాలా వక్షిసాఫల్యకారకౌ,
పరస్పరం మిళిత్వా తాస్సంజజల్పుశ్చ కాశ్చన. 36

మఱికొందఱు స్త్రీలు కన్నులపండువుగ నున్న సుందరు లగు రామలక్ష్మణులను జూచి పరస్పరము వారలు కలిసి యివ్విధముగ మాట్లాడుకొనుచుండిరి.

ఏకాఽవద త్పశ్యసఖి! కామకోటిసమా విమౌ,
ఏతాదృశం తు సౌందర్యం దేవే ష్వపి న దృశ్యతే.
చతుర్భుజో మహావిష్ణు శ్చతురాస్యో పితామహః,
శివః పంచముఖ శ్చాయ ముపమేయో న తై స్సఖి! 37-38

వారలలో నొకస్త్రీ యొకచెలికత్తెతో నిటుఁల జెప్పుచుండెను. ఓ సఖి! కోటి మన్మథులతో సమానులగు నీ బాలురను జూడుము. ఇట్టి సౌందర్యము మనుష్యులయం దుండక పోవుటయే కాక దేవతల యందును గాన్పించదు. దేవతలలోఁ ద్రిమూర్తులే గొప్పవారని చెప్పఁదగియుండిరి. ఆ ముప్పురిలో విష్ణుమూర్తి సుందరుఁడనుటకు వలను పడదు. ఆ విష్ణువునకు నాల్గుచేతు లుండుటవలన నతఁడు సుందరుఁడు కాఁడు. బ్రహ్మను సుందరునిగాఁ జెప్పుద మన్నను నతఁడు నాల్గుముఖములు గలవాఁడైనందున నతఁడును నందగాఁడు కాఁడు. శివుఁడు పంచముఖములు గలవాఁడై నందున నతఁడును నందగాఁడు కాఁడు. కాన నోచెలి! ఈ యందమైన నల్లపిల్లవానిని వారలతో బోల్పఁగూడ దనియె

అపరా కాచ నోవాచ నీలమేఘనిభాకృతిమ్,
దృష్ట్వా కా మోహితా న స్యాత్ వద సత్యం వరాననే. 39

మఱియొకతె తన చెలియతో నిటుల(బలికెను. ఓ చెలీ! మబ్బురంగు గల యా బాలుని జూచి యెవతె కామమోహితురాలు కాదో నిజము చెప్పుమనియె.

ఏకాఽవద చ్ఛృణుత భో సఖ్యోమే వచనం త్విదమ్,
ఇమౌ కుమారౌ సాకేతనాథ పుత్రా వితి శ్రుతమ్.
విశ్వామిత్ర మహర్షే స్తౌ యాగరక్షార్థ మాగతౌ,
యజ్ఞ విఘ్నకరా న్హత్వా క్రతురక్షాం చ చక్రతుః.
కౌసల్యాతనయ శ్శ్యామః పీతో మగధజాసుతః,
జ్యేష్ఠో రామసమాఖ్యోఽన్యో లక్ష్మణాఖ్యో మ్మహాబలః.
సానుజో రాఘవ స్త్వద్య ధనుర్యజ్ఞం చ వీక్షితుమ్,
సమాయాతీ త్యశ్రుణ్వం హి తయో ర్వృత్త మహం పునః. 40-43

ఇంకొకతె తన సఖురాండ్రతో నిటుల(బలికెను. ఓ చెలియలారా! ఈ బాలురు అయోధ్యాపురాధిపతి యగు దశరథుని పుత్రు లనియు, విశ్వామిత్రుని యాగ రక్షణార్థమై వచ్చి యాగ విఘాతకులగు రాక్షసులను జంపి యాగరక్షణమును జేసి రనియు, ఆ నల్లపిల్లవా(డు కౌసల్యాపుత్రు(డనియు, పచ్చని బాలు(డు సుమిత్రాపుత్రు(డనియు, పెద్దవా(డు రాము(డనియు, చిన్నవా(డు లక్ష్మణు(డనియు, రాము(డు తమ్మునితో(గూడ నిచ్చటకు ధనుర్యాగమును జూచుటకు వచ్చుచున్నా(డనియు వారల వృత్తాంతమును నేను వినియుంటిని (యొకతె వారలతో(జెప్పెను.)

పరం త్వద్వైవ వా రాజా పణం త్యజతిచే చ్ఛుభమ్,
సీతా యోగ్యోఽప్యయం రామః కథ మారోపయే ద్ధనుః. 44

ఇంకొకతె యిటుల(జెప్పెను :- ఓ చెలియలారా! మన జనక మహారాజు తాను చేసిన పణమునిప్పుడైనను విడిచినచో మంచిగా నుండును. మన సీతకును ఈ రామునకును దాంపత్యము తగియున్నను నెటుల రాము(డు ధనువు నెక్కు పెట్ట(గల(డు? (ఎక్కు పెట్టలే(డని భావము).

శైవం ధనుః కఠోరం హి బాలకః కోమల స్త్వయమ్,
సీతారామవివాహస్తు సమ్మతోఽపి కథం భవేత్. 45

శివధనువా కఠినమైనది. ఈ బాలుఁడా కోమల మైనవాఁడు. మన సీతకును రామునకును వివాహము సమ్మతమైనను నెటుల సమకూరును.

నవ్యా కాచన చోవాచ స్యాచ్చే న్న శ్శుభచింతకః,
విధాతా సీతయా సాకం ఘటయే ద్రాఘవం ధ్రువమ్. 46

మఱియొకతె యిటులఁ బలికెను :- ఓ చెలియలారా! బ్రహ్మదేవుఁడు మనమేలు నాలోచించినవాఁడే యైనచోఁదప్పక సీతారాములకు దాంపత్యమును సంఘటింపఁజేయును.

ప్రౌఢా కాచన చోవాచ దాంపత్యఘటనే విధేః,
ఏతావ దాగతాఽకీర్తి రద్యాపి చతురాననః.
వ్యపోహనాయ స్వాకీ ర్తే స్సీతారాఘవయో శ్శుభమ్,
కరోతు దంపతీభావం సరూపకులశీలయోః. 47-48

ఇంకొక ప్రౌఢాంగన యిటుల సఖులతోఁబలికెను:- ఓ సఖులారా! ఇంతదనుక బ్రహ్మకు దాంపత్యములను గూర్చుటలో నపకీర్తియే వచ్చెను. (అనఁగాఁ దగినదాంపత్యము నొనఁగూర్పఁడని యపకీర్తియని భావము) ఇప్పుడైనను తన యపకీర్తిని బోఁగొట్టుకొనుటకు సమాన రూప కులశీలములు కల సీతారాములకు దాంపత్యము నొనఁగూర్చుఁగాత యనెను.

అన్యాఽబ్రవీ దయం బాలోఽప్యధిక స్తేజసా సఖి!
నోచే ద్రాక్షస సంహారం కథ మాచరితుం క్షమః.
తస్మా చ్ఛివధను ర్భంక్తుం క్షమ ఏవ న సంశయః. 49

మఱియొకతె యిటులఁ బలికెను. ఓ చెలియలారా! ఇతఁడు వయస్సునందు బాలుఁడైనను, తేజస్సులోఁబెద్దవాఁడే యనీ చెప్పనొప్పు. లేనిచో రాక్షససంహారము నెటులఁజేయఁగలడు? కావున శివధనువును భంగపఱచుటకు సమర్థుఁడే. సందియము లేదు.

అపరా కాచ నోవాచ స్వసఖీభి రిదం వచః,
దైవా త్తయో ర్మేళనంచే త్కృతకృత్యా వయం ఖలు. 50½

మఱి యొకతె తన చెలియలతో నిటులఁ బలికెను. దైవవశముచే సీతారాములకు సంమేళనమే యైనచో మన మందరము కూడ కృతార్థుల మగుదుము.

ఏవం తత్పురనారీణాం చక్షుఃప్రీతికరా వుభౌ.
ధనుర్బాణలసద్ధస్తౌ చందనాంచితవక్షసౌ,
పీతాంబరలసద్దేహౌ గజారూఢౌ మహోత్సవైః.
విశ్రాంతిగేహం ప్రావేశ్య హట్టమార్గా న్మహర్షిభిః
కారయామాస జనక స్తేషాం భోజనసత్క్రియాః. 51-53

ఈ ప్రకారము పురస్త్రీలకు నేత్రానందమును జేయుచు రామలక్ష్మణులు ధనుర్బాణములచే నొప్పు చేతులును, మంచి గంధముచే నొప్పు వక్షఃస్థలములును, పీతాంబరములచే నొప్పు దేహములును గలవారలై, గజారూఢులై మహోత్సవముతో బురవీథుల వెంట నూరేగింపుతో విడిదిగృహమును మహర్షులతో బ్రవేశించిరి. జనకుఁడు వారలందరకును దగిన భోజనాదిసత్కారములను గావించెను.

తతస్తౌ రాఘవౌ తత్ర కౌశికోక్తకథా శ్శుభాః,
శృణ్వంతౌ నిన్యతు శ్శేష మహ్నా శ్చాంతం మహర్షిభిః. 54

అనంతరము రామలక్ష్మణులు మహర్షులతోఁగూడ విశ్వామిత్రుఁడు చెప్పు సత్కథలను వినుచుఁ బగటిశేషమును గడపిరి.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే
చతుర్దశ సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున బాలకాండ ద్వితీయభాగమున
బదునాల్గవసర్గము సమాప్తము

పంచదశ స్సర్గః - పదునైదవసర్గ

పరేద్యుః ప్రాత రుత్థాయ కాలకృత్యం విధాయ సః,
కౌశికం రాఘవః ప్రాప్య నత్వా ప్రాహ సలక్ష్మణః. 1

మఱుదినము ప్రాతఃకాలమున రామచంద్రమూర్తి కాలకృత్యములను నిర్వర్తించుకొని లక్ష్మణసమేతుఁడై విశ్వామిత్రమహర్షి సమీపమునకు వచ్చి య మ్మునికి నమస్కరించి యిటులఁ బలికెను.

[1]విశ్వామిత్ర మహర్షేఽయం సౌమిత్రి స్సర్వతః పురీమ్,
నిరీక్షితుం స్వమనసి సమీహత ఇవ స్థితః.
ఆజ్ఞా త్వయా దీయతేచే ద్దృష్ట్వాఽగచ్ఛేవ సత్వరమ్. 2½

ఓ విశ్వామిత్రమహామునీ! ఈ లక్ష్మణుఁడు పురము నంతయుఁజూచి వచ్చుటకు మనమునందుఁ గోరిక కలవాడువలె నున్నాడు. మీయానతి యైనచోఁ జూచి శీఘ్రముగా వచ్చెదము (అని రాముఁడడిగెను.)

ద్వౌ యువాం సర్వతో దృష్ట్వాశీఘ్ర మాగచ్ఛతం త్వితి,
ముని ర్య దాజ్ఞాపితవా న్నిర్గతౌ కిశోరకౌ. 3½

రామచంద్రా! మీర లిరువురును బట్టణము నంతయును జూచి శీఘ్రముగ రండు అని విశ్వామిత్రుఁడు చెప్పుటతోడనే రామలక్ష్మణు లిర్వురును బయలుదేరిరి.

నిర్గత్య తౌ హట్టమార్గా న్మిథిలారామణీయకమ్,
పశ్యంతౌ రాఘవౌ బాలౌ విస్మయం ప్రాపతు స్తదా. 4½

ఆ రామలక్ష్మణులు బయలు వెడలి పురవీథుల నడచుచు పుర సౌందర్యమును జూచుచు మిక్కిలి యాశ్చర్యము నొందిరి.

నగరే బాడబా స్సర్వే సర్వశాస్త్ర విశారదాః,
రాజాన శ్శస్త్ర కుశలాః వైశ్యా ధనదసన్నిభాః. 5½

1.కవిః

పుర వైభవము వర్ణింపఁబడుచున్నది. మిథిలాపురమునందలి బ్రాహ్మణు లందఱును సర్వశాస్త్ర పారంగతులై యుండిరి. రాజులు శస్త్రాస్త్రపారంగతులై యుండిరి. వైశ్యులు కుబేరునితో సమానులగు ధనికులై యుండిరి.

సర్వేజనా స్సుశీలాశ్చ పవిత్రహృదయాశ్చ తే,
జ్ఞానినో భగవద్భక్తా స్సత్కర్మనిరతా స్తథా. 6½

ఇదియునుంగాక జను లందరును సత్స్వభావము కలవారలును, పవిత్రహృదయులును, జ్ఞానులును, భగవద్భక్తులును, సత్కర్మనిరతులునై యుండిరి.

నగరే తు స్త్రియ స్సర్వాః దేవతా స్త్రీనిభాస్థితాః,
పురుషాః కామవత్సర్వే సుందరాకృతయో உవసన్. 7½

పురమునందలి స్త్రీలందఱును దేవతాస్త్రీలతో సమానలుగానుండిరి. నగరమునందలి పురుషు లందఱును మన్మథునితో సమానమగు నాకారము గలవారలై యుండిరి.

మహోన్నతాని గేహాని మణిభి ర్నిర్మితాని చ,
సర్వగేహాని రాజన్యసద్మతుల్యాని సంతి చ. 8½

పురమునందలి గృహము లన్నియు మిక్కిలి యెత్తుగా నుండెను. మణులచే నిర్మింపఁబడి యుండెను. సమస్త గృహములును రాజగృహములతో సమానముగా నుండెను.

సర్వరత్న సమృద్ధ్యా చ శోభంతే చాపణాః పురే,
వేశ్మాన్యపి చ సర్వాణి వర్తంతే உలంకృతాని చ. 9½

పురమునందలి బజారులు సర్వరత్న సమృద్ధిచే నొప్పుచుండెను. పురమునందలి గృహము లన్నియు నలంకరింపఁబడి యుండెను.

సరాంసి తత్ర వర్తంతే సోపానాని చ సర్వతః,
మణిబద్ధాని శోభంతే జలం తత్ర సుధాసమమ్,
సహస్రపత్ర కంజాని వర్తంతే తత్ర నైకశః,
సరో உంతికే పుష్పవాట్యస్త న్మధ్యేరత్న వేదికాః. 10-11½

మఱియు నాపురమునం దనేకములగు సరస్సు లుండెను. అందలి సోపానములు మణులచేఁ గట్టబడి ప్రకాశించుచుండెను. ఆ సరస్సులయందలి యుదకము లమృతతుల్యములుగా నుండెను. మఱియు నచ్చట సహస్రపత్రకమలము లుండెను. ఆ సరోవరముల తీరమునఁ బుష్పోద్యానవనములును, వాని మధ్యను రత్న వేదికలు నొప్పుచుండెను.

నిబద్ధా ద్విరదా స్తత్ర రాజద్వారేషు పార్శ్వయోః,
సర్వత్ర పరిశోభంతే చతురంగబలాని చ. 12½

ఆ పురమునందలి రాజద్వారములయం దిరుప్రక్కల మదపుటేనుగులు బంధింపబడి యుండెను. ఆ పురమునం దంతటను చతురంగ బలములు ఒప్పుచుండెను.

బహిర్ద్వారే పంజరస్థా శ్శుకా వేదాంత చర్చకాః,
వివాదం కుర్వతే ప్రాజ్ఞై శ్శాస్త్రేషు కుశలై స్సదా. 13½

బహిర్ద్వారములయందుఁ బంజరములయందున్న చిలుకలు వేదాంతచర్చలను జేయుచు శాస్త్రములయందుఁ గుశలులగు పండితులు వచ్చినపుడు ముందుగ తామే వారలతో శాస్త్ర వివాదముల జేయుచుండెను.

పురా ద్బహి ర్నృపాలాస్తు నానాదేశాగతా స్తదా,
ఉద్యానేషు వసంతి స్మ పటగేహే ష్వలంకృతాః. 14½

అనేక దేశములనుండి వచ్చిన రాజ పుత్రు లందఱును నగరమునకు వెలుపల నున్న యుద్యానవనములందు పటకుటీరములం దలంకృతులై యుండిరి.

క్రమా దేతాదృశపురే పశ్యంతౌ రామణీయకమ్,
రాఘవౌ జగ్మతు ర్ద్రష్టుం బాహ్యోద్యానవనం చ తత్
జగామ యత్ర వైదేహీ దుర్గా దేవీం తు సేవితుమ్. 15-16

ఇట్టి పురమునందలి రామణీయకమును జూచుచు రామలక్ష్మణులు క్రమముగా నొక యుద్యానవనమునకుఁ జేరిరి. అచ్చటికే సీతయును దుర్గాపూజార్థమై వెళ్ళియుండెను. (ఆ యుద్యానవనముననే దుర్గాలయమొకటి యుండెనని యెఱుఁగునది.)

పూర్వరాత్రౌ స్వప్నగతం రామం భూమిసుతా తదా,
సంలిఖ్య చిత్రఫలకే గృహీత్వా తత్పటం శయే.
బాహ్యోద్యానం గతా తత్ర స్థితే దురాలయే తదా,
భక్త్యాఽర్చతిస్మ దుర్గాం తాం స్వర్ణపుష్పై స్సఖీయుతా. 17-18

పూర్వరాత్రియందు సీతకు రామచంద్రమూర్తి స్వప్నములో గోచరించగా వెంటనే సీతాదేవి యా వ్యక్తి రూపమును జిత్రఫలకమున లిఖించి యా పటమును జేతిలో నుంచుకొని తనకు స్వప్నములో గోచరించిన పురుషునే భర్తగాఁ జేయు మని దేవిని బ్రార్థింపఁగోరి పురమునకు వెలుపల నున్న యుద్యానవనమున కేగి యచ్చటనున్న దుర్గాలయమునఁ బ్రవేశించి సువర్ణపుష్పములతోన ద్దేవిని పూజించుచుండెను.

షోడశై రుపచారై స్తాం సంపూజ్య జనకాత్మజా,
ప్రార్థయామాస తాం దుర్గాం భక్తాభీష్టవరప్రదామ్. 19

సీతాదేవి దుర్గను షోడశోపచారములతో బూజించి భక్తాభీష్టప్రదురాలగు నద్దేవిని నిటుల బ్రార్థించెను.

నగజాతే! నమ స్తుభ్యం త్వం వేత్సి మదభీప్సితమ్,
అహం త్వద్భక్తియుక్తా చే త్స్వప్నదృష్టం పతిం కురు. 20

ఓ దుర్గాదేవి! నీకు నమస్కారము. నా యభీష్టమును నీ వెఱుఁగుదువు. నేను నీయందు భక్తికలదాననే యైనచో నాకు స్వప్నములో గోచరించిన పురుషుని భర్తనుగాఁ జేయుము.

తదా దేవీ సుప్రసన్నా భూమిజా మవద ద్వచః,
మాబిభీహి తవ స్వప్నగోచరో భవితా పతిః. 21

సీతాప్రార్థనను విని దేవి ప్రసన్నురాలై సీతతో నిటుల బలికెను. ఓ జానకి! నీవు భయపడకుము. నీకు స్వప్నములో గోచరించిన పురుషుఁడే భర్త కాగలఁడు.

ఏతస్మి న్నంతరే తత్ర సంచరంతౌ తు రాఘవౌ,
భూమిజాయా స్సఖీ దృష్ట్వా సీతాం ప్రత్యాగతా వదత్. 22

ఈ సమయమున పుష్పోద్యానవనములో సంచరించుచున్న రామలక్ష్మణులను సీత చెలికత్తె చూచి తొందరగా సీత యొద్దకు వచ్చి యా జానకితో నిటులఁ బలికెను.

అదృష్ట్వా పంజరస్థం తు శుకం తన్మార్గణం యథా,
త్వదంతికస్థం వైదేహి! స్వాభీష్ట మనిరీక్ష్య తమ్,
పురుషం చిత్రఫలకే లిఖితం మార్గయ స్యలమ్. 23½

ఓ జానకి! పంజరములోని చిలుకను గానక యా చిలుకను వెదకి నటుల నీ చిత్రపటమునందలి యభీష్టపురుషుని సమీపములో సంచరించుచుండినను జూడక వెదకుచుంటివి.

ఏహ్యేహి సత్వరం దేవి!సో௨యమత్ర సమాగతః,
పుష్పవాట్యాం చరంతం త మభీష్టం పశ్య భూమిజే! 24½

ఓ సఖీ! శీఘ్రముగా రమ్ము, శీఘ్రముగా రమ్ము, నీయభీష్ట పురుషుఁడు ఈ యుద్యానవనమునందే విహరించుచున్నాను.

సమాప్య పూజాం సీతా௨పి సమాగత్య బహిర్ద్రుతమ్,
పుష్పాపచయకర్తీవ లతాకుంజాంతరే స్థితా,
వచ స్త్విదం సఖీం ప్రాహ భూమిజా భావగర్భితమ్. 25-26

సీతయును పూజాసమాప్తి చేసి తొందరగా వెలుపలికి వచ్చి పుష్పములను గోయునట్లు నటించుచు లతాగృహమునఁ దిరుగుచుఁ దనచెలికత్తెతో నిటుల భావగర్భితమగు వాక్యమును బలికెను.

సుశీలే సఖి! పశ్యేమాం వల్లీ తాంబూలనామికా,
యథా తరుం తు సంయోక్తుం ప్రయత్నం కురు తే దృఢమ్. 27

ఓ సఖి! సుశీలా! ఈ తాంబూలపు తీగ యెవ్విధముగఁ జెట్టునెగ బ్రాకుచున్నదో చూడుము (అని సీత పలికెను)

సఖీః :

అనుకూలో నాయకస్తు సంభవేచ్చే త్తదా పునః,
సర్వా అపి స్త్రియో వ్యగ్రాః భవేయు ర్భూమిజే ధ్రువమ్.
దృష్టాంత మత్ర భవతీ భవ త్యేవాత్ర భూమిజే. 28½

సుశీల యను సఖురాలు సీతతో నిటులఁబలికెను. ఓ జానకి! అనుకూలుడైన నాయకుఁడు దొరకినపుడు స్త్రీలందరును తొందర పడువారలే. ఇందునకు దృష్టాంతము నీవే యనెను.

తచ్ఛ్రుత్వా వచనం సీతా సుశీలా మాహ వై సఖీమ్,
తథా త్వమేవ భవసి త్వరమాణా సఖి! ధ్రువమ్. 29½

ఆ వాక్యమును విని సీత తన సఖితో నిటులఁ బలికెను. ఓ సఖి! అట్లు తొందర పాటు కలదానవు నీవే కాని నేను కానెను.

పశ్యేమం సఖి! మే తాత స్సాకేతా ద్దాడిమం త్విమమ్,
ఆనయామాస తం చేమం పశ్యేయ మసుసన్నిభమ్. 30½

ఓ చెలి! మా తండ్రియగు జనకుఁడు ఈ తియ్యదానిమ్మ చెట్టును సాకేతపురమునుండి తెప్పించి యిచట స్థాపించెను. దీనిని నేను ప్రాణతుల్యముగాఁ జూచుచుందును.

తచ్ఛ్రుత్వా భూమిజావాక్యం సుశీలాప్రాహ మైథిలీమ్
తృణం వా ప్రియసే త్వంతు సాకేతా ద్ధాగతం సఖి!
తత్కారణ మహం వేద్మి సీతే! త్వత్కథనం వినా. 31-32

ఆ వాక్యమును సుశీల విని సీతతో నిటులఁబలికెను. ఓ జానకి! సాకేతపురమునుండి వచ్చిన తృణమునైనను నీవు ఆదరించెదవు. నీవు చెప్పకుండగనే యా కారణమును నెఱుఁగుదును.

ఏతస్మిన్నంతరే తత్ర విచరంతం రఘూత్తమమ్,
లోకాభిరామం వైదేహీ దృష్ట్వా మోహవశంగతా.
సంస్మృత్యచ పణం పిత్ర్యం మనస్సంక్షోభవత్యభూత్. 33½

సీతయు నా సఖురాలును నిటుల సంభాషించుచుండఁగనే లోకాభిరాముఁడైన యా రాముఁడు ఆ పుష్పవనమున సంచరించుచు సమీపమునకు రాఁగా నా రాముని సీత చూచి మోహితురాలై తన తండ్రి పెట్టిన పణమును గూర్చి చాల విచారపడెను. (పణ మనఁగా నెవ్వఁడు ధనువునెక్కు పెట్టునో వానికి సీత నిచ్చెద నని ప్రతిన చేయుటయని యెఱుఁగనగును.)

లజ్జితా పరిహాసాచ్చ సఖీనా మంతరేఽంతరే,
స్వప్నదృష్టాద్వితీయం తం జ్ఞాత్వా భూమిసుతా తదా,
సా కింకర్తవ్యతా మూఢా ధ్యాయంతీ తం హృది స్థితా. 34-35

ఆ సీతాదేవి మధ్య మధ్య యందు సఖురాండ్ర పరిహాసమువలన సిగ్గుపడుచు, నపుడు కనబడు పురుషుడు తనకు స్వప్నములో సాక్షాత్కరించిన పురుషుఁడే యని తెలిసికొని యేమి చేయుటకుఁ దోఁచక యా రాముని రూపమును తన మనమున ధ్యానించుచు నిల్వఁబడెను.

రామో ఽపి తత్ర విచరన్ లతాకుంజాంతరే సితామ్,
నిరీక్ష్య రాజపుత్రీం తాం చింతయామాస మానసే. 36

రామచంద్రమూర్తియును నచ్చట సంచరించుచుఁ బొదరింటిచాటున నున్న రాజపుత్రిని జూచి తనమనమునం దిటుల జింతించెను.

ఏషా త్వంఘ్రియుగేన సారసరుచిం శైవాలశోభాం శయ
ద్వంద్వే నాధరతో ప్రవాళసురుచిం హాసేన సచ్చంద్రికామ్.
దృష్ట్యాళిప్రథమానకాంతి మతులాం ధిక్కుర్వతీ దృశ్యతే
ఏతస్యాస్సదృశీ జగత్త్రయతలే ఽన్వేష్టా ఽపి నో దృశ్యతే. 37

ఓహో! ఈ రాజపుత్రి తనపాదయుగముచేఁబద్మకాంతిని, బాణిద్వంద్వముచే జిగురుటాకుల యందమును, తన యధరోష్ఠముచేఁబగడపుకాంతిని, తన లేనగవుచే వెన్నెలను, దృష్టిచేఁ దుమ్మెదల కాంతిని ధిక్కరించుచున్నది. ఈ కన్యకతో సమానురాలు ముల్లోకములయందు వెదకి చూచినను గన్పడదు.

ధాతా స్వరచనాయాంతు చాతుర్యం దర్శయన్నివ,
త్రిలోకసుందరీ మేనాం నిర్మమే రాజపుత్రికామ్. 38

బ్రహ్మదేవుఁడు తన సృష్టియందలి చాతుర్యమును లోకమునకు జూపఁదలచియో యనునటులఁ ద్రిలోకసుందరి యగు నీ రాజపుత్రికను సృష్టించెను.

ఇతి సంచింతయ న్రామ స్సీతాసంలగ్నమానసః,
స్వమానసం భూమిజాయాః నివర్తయితు మక్షమః.
హృదయే తా మభిధ్యాయ న్సౌమిత్రిం ప్రాహ వై తదా. 39½

ఈ ప్రకారము రామచంద్రమూర్తి తనమనమున నాలోచించుచు సీతయందు లగ్నమయిన చిత్తము కలవాఁడై తనమనమును సీతనుండి మరలింపలేక హృదయమున నామెను ధ్యానించుచు లక్ష్మణునితో నిటులఁబలికెను.

రాఘవాణాం మనః క్వాపి నాధర్మం ప్రావిశ త్పురా.
లక్ష్మణాద్యమనస్సక్తం రాజపుత్ర్యా మహో మమ,
నివర్తయితు మప్యస్యాః న శక్నోమి మనస్త్వహమ్. 40-41

సోదరా! మనరఘువంశపురాజుల మనస్సు లింతదనుక నెచ్చటను నధర్మమునఁ బ్రవేశించియుండలేదు. ఏ కారణముచేతనో నా మనస్సు రాజపుత్రిక యందు లగ్నమైనది. ఆశ్చర్యము! ఈ రాజపుత్రికనుండి మనస్సును మరలించుటకు నేను సమర్థుండును గాకుండనున్నాను.

ఏవ ముక్త్వాఽతిరాగేణ రామే పశ్యతి తాం దృఢమ్,
దక్షిణాక్ష్యస్ఫురత్తస్య సీతాయా వామ మక్షి చ. 42

ఈ ప్రకారముగ లక్ష్మణునితోఁజెప్పుచు నా రామచంద్రమూర్తి సీతను జూచుచుండఁగా నా రామునకుఁగుడికన్ను అదరెను. అసమయముననే సీత కెడమనేత్ర మదరెను.

తదా విస్మయ మాపన్న సౌమిత్రిః ప్రాహ రాఘవమ్,
ఏషైవ రాజ పుత్రీతి ధనురాకర్షణం ధ్రువమ్.
కరిష్యసి త్వమేవేతి త్వా మేషా వృణుయా దితి,
ధ్రువం మే స్ఫురతి భ్రాత ర్నోచే దిత్థం మతి ర్నతే. 43-44

అప్పుడు లక్ష్మణుఁడు విస్మయము నొంది రామునితో నిటులఁబలికెను. అన్నా!పరస్త్రీ విముఖుఁడ వగు నీకిట్టి యనురాగ మీమెయందుఁగలుగుట వలన నీ కన్యకయే జానకి యనియు, నీవు తప్పక ధనువు నెక్కు పెట్టెద వనియు, నిన్ను నీమె వరించు ననియుఁ దోఁచుచున్నది.

దృష్ట్వా పరస్త్రియం ద్రష్టుం విముఖస్య తు తే మనః,
యతస్తస్యా మభూల్లగ్నం తతస్సా స్యాన్నృపాత్మజా. 45

కంటితోఁబరస్త్రీని జూచుటకు విముఖుఁడవగు నీ మనము ఆ కన్యక యందు లగ్నమైన కతమునఁ దప్పక యా కన్యక రాజపుత్రికయే యైయుండవలయును.

కించ తత్పాదసేవాయాం జాయతే మమ వై మతి,
నోదేతి మే మతి స్తస్యాః ముఖచంద్రం నిరీక్షితుమ్. 46

ఇదియునుం గాక ఆమెయొక్క పాదసేవ చేయుటయందు నాకు బుద్ధి పొడముచున్నది. కాని యామె ముఖచంద్రుని జూచుటకు నాకు బుద్ధి పొడముట లేదు. కాన నామె జనకాత్మజయే యని తెలియుచున్నది.

గురోర్నికట మావాం తు న గచ్ఛేవ యది ద్రుతమ్,
ముని ర్నో కుప్యతి భ్రాతః ఏహీత్యుక్త్వా రఘూత్తమమ్.
సౌమిత్రి ర్నీతవా న్సద్యో విశ్వామిత్రాంతికం పునః. 47½

అన్నా! మన మిర్వురము శీఘ్రముగ గురువగు కౌశికుని సమీపమునకు బోనిచో నమ్ముని కోపగించును కాన రమ్మని చెప్పి లక్ష్మణుఁడు రాముని గౌశికుని సమీపమునకుఁ దీసికొని వచ్చెను.

హృదయే జానకీ రూపం స్మరం స్తత్ర రఘూద్వహః.
కౌశిక స్యాంతికే భ్రాంత ఇవ సంస్థితవా నభూత్. 48½

అచ్చటను గూడ రాముఁడు తన మనమున సీతారూపమును స్మరించుచుఁ గౌశికుని సమీపమున చిత్తవిభ్రమము గలవాఁడు వలె నుండెను. (అనఁగా బరధ్యానముతో నుండెను.)

తత్ర సీతాఽపి రామం తం ధ్యాయంతీ స్వసఖీయుతా.
స్వగృహం గంతు ముద్యుక్తా కించి ద్దూరం గతాఽభవత్. 49½

అచ్చట సీతాదేవియును రామునిఁ దనమనమున స్మరించుచుఁ తన సఖురాండ్రతోఁగూడి స్వగృహమునకు పోవనెంచి కొంచెముదూరము వెళ్ళెను.

ఏతస్మి న్నేవ సమయే దశాస్యో నారదాస్యతః.
సీతాస్వయంవరశుభం శ్రుత్వా పరిజనాన్వితః,
శూర్పణాఖ్యా విరాధేన సహితో మిథిలాం గతః.
సీతా యత్ర వనేఽతిష్ఠ త్తద్వనం సముపాగతః,
స్వమాయయాఽదృశ్యరూప శ్చరతిస్మ చ తద్వనే. 50-52

ఈ సమయమున రావణుఁడు నారదునివలన సీతాస్వయంవర శుభ వృత్తాంతమును విని విరాధునితోడను శూర్పణఖతోడను బయలు వెడలి మిథిలాపురమునకు వచ్చి సీతయున్న యుద్యానవనమును బ్రవేశించి తన పరిజనసమేతముగ రాక్షసమాయచేఁదాను అదృశ్యుఁడై యవ్వనమున సంచరించుచుండెను.

రాజపుత్రీవచోమాత్రం శ్రూయతే సా న దృశ్యతే
కి మేత దితి సందిహ్యా సంస్థితే రావణే తదా.
పప్రచ్ఛ భూమిజాం తత్ర తత్సఖీ ప్రియభాషిణీమ్. 53½

అవ్వనమునందు రాజపుత్రిక యగు సీతమాటలు విన్పడగా రావణుఁడు విని తన మనమునం దిట్లు సందేహపడెను. రాజపుత్రిక మాట్లాడినటుల నున్నదికాని యా కన్యక నాకుఁ గన్పడుట లేదు. ఇది యేమి యాశ్చర్యము, అని రావణుఁడు సందేహపడుచుండగా సీతయొక్క యొక సఖురాలు సీతను నివ్విధముగఁ బ్రశ్నించెను.

హస్తాభరణయుగ్మం తు నూతనం దృశ్యతే సఖి!
కదా నిర్మాపితం చైత దితి పృష్టాఽఽహ సా సఖీమ్. 54½

ఓ జానకి! సి చేతులయందు నేఁడు నూతనమగు హస్తాభరణ యుగ్మము గన్పడుచున్నది. ఈ యలంకారము లెపుడు చేయింపఁబడినవి యని సఖురాలడుగగా సీత యాసఖితో నిట్లు చెప్పెను.

ప్రేషితం పరితోషేణ మ మేద మనసూయయా,
హస్తాభరణయుగ్మం తు రక్షోఽగోచరతాకరమ్. 55½

ఓ సఖీ! ఈ హస్తాభరణద్వంద్వమును సంతోషపూర్వకముగా అనసూయామహాదేవి నాకు స్వయంవరశుభము జరుగునని పంపినది. ఈ యలంకారములను ధరించినవారలు రాక్షసులకు గోచరము గూడఁగారట. అట్టి శక్తి యీ యలంకారములందుఁగల దనెను.

తచ్ఛ్రుత్వా వచనం సద్య స్సహజాం ప్రాహ రావణః,
ద్విజస్త్రీవేష మాశ్రిత్య సహజే! త్వం గతా ద్రుతమ్,
రాజపుత్రీం మిళిత్యాఽఽశీర్వచనంతు విధాయ తాం,
సంప్రార్థ్య హస్తాభరణయుగ్మ మానీయ దేహి మే. 56-57½

ఆ వాక్యమును అదృశ్యుఁడుగా సంచరించుచున్న రావణుఁడు విని తన చెల్లెలయిన శూర్పణఖతో నిట్లు చెప్పెను. ఓ సోదరీ! నీవు పేద బ్రాహ్మణముత్తైదువ వేషముతో శీఘ్రముగా సమీపములో నున్న రాజపుత్రినిఁ గలిసికొని యాకన్య నాశీర్వదించి యాకన్యక చేతుల నున్న

నూతనహస్తాభరణములను యాచించి తీసికొని వచ్చి నాకిమ్ము. (హస్తాభరణము లామె చేత నున్నంత పర్యంతము నాకామె కన్పడదు. కాన హస్తాలంకారములను దెమ్మని చెప్పెను.)

ఇత్యుక్త్వా సా శూర్పణఖా ద్విజస్త్రీరూప మాశ్రితా,
జానకీనికటం గత్వా త్వాశిషం కృతవ త్యభూత్.
చక్రవర్తీ పతి స్తే స్యా త్త్వదభీష్టోఽపి లభ్యతే,
హస్తాభరణయుగ్మంతు దరిద్రాయై ప్రదేహి మే. 58-59½

ఈ ప్రకారముగా రావణునిచేఁ గోరఁబడిన యాశూర్పణఖ, పేదబ్రాహ్మణముత్తైదువ రూపముతో సీతయొద్దకు వచ్చి సీత నిటుల నాశీర్వదించెను. ఓ రాజపుత్రీ! నీకు సార్వభౌముఁడైన భర్త రాగలఁడు. మఱియు నీవు మనస్సులోఁగోరుచున్న నీ యభీష్ట పురుషుఁడే నీకు లభ్యమగును. నేను పేదముత్తైదువను. దరిద్రురాలను. కాన నీచేతికున్న క్రొత్తహస్తాభరణములను నాకిమ్ము - అని సీతను బ్రాహ్మణ ముత్తైదువ వేషముతో వచ్చిన శూర్పణఖ యాచించెను.

ఇతి ప్రార్థయమానాయాః వలయే జానకీ దదౌ.
స్వహస్తస్థం చిత్రపటం నిక్షిప్య చ మహీతలే ,
తత్రోపవిశ్య వైదేహీ సంబభాషే తయా యదా.
తదా శూర్పణఖా సాఽపి స్వాంతికే సంస్థితం తదా,
దశాననపటం తత్ర నిక్షి ప్యావని సంస్థితమ్.
సీతాసంబంధి తచ్చిత్రపటం రామస్య సా మిథః,
గృహీత్వా నిర్గతా తూర్ణం జగామ విజనస్థలమ్. 60-63

ఈ ప్రకారముగాఁదనను బ్రార్థించుచున్న యా పేద ముత్తైదువకుఁదన నూతనహస్తాభరణయుగళము నిచ్చెను. మఱియు సీత యచటఁగూర్చుండి యా బ్రాహ్మణముత్తైదువతో మాట్లాడుచున్నపుడు తనచేతిలోని రామచిత్రపటమును భూమియందుంచి మాట్లాడుచుండెను. ఆ సమయములో రహస్యముగాఁ దన యొద్దనుంచుకొనిన రావణచిత్రపటమును సీత చూడకుండ నచటఁబెట్టి సీతసంబంధమైన యారామచిత్రపటమును రహస్యముగాఁ దీసికొని శీఘ్రముగా యాబ్రాహ్మణ ముత్తైదువ వేషముతో నున్న శూర్పణఖ యొకవిజన స్థలమునకు వెళ్ళెను.

అథ సీతా వినిర్గత్య గృహీత్వా తత్పటం శయే,
మధ్యే మార్గం స్వపాణిస్థం దశాననపటం తదా.
జ్ఞాత్వా స్వబుద్ధిజాడ్యాయ విచార్యచ పునః పునః,
తత్పటం పాతయామాస దూరత శ్చావనీతలే. 64-65

అనంతరము సీతయును భూమియందున్న చిత్రపటమునుఁ జేతిలో నుంచుకొని బయలుదేరి కొంతదూరము వెళ్ళిన తర్వాతనుఁ దనచేతిలోని పటమును బరిశీలించిచూడగా నది రావణునిపటమయ్యెను. తన బుద్ధి మాంద్యమునకుఁ గడు విచారమొంది యాపాడుపటమును దూరముగాఁ జెలికత్తెచేఁ బాఱవేయించెను.

తత స్సా మైథిలీ తూర్ణం గత్వా చ స్వ పితుర్గృహమ్,
రామ మేవ హృదా తత్ర ధ్యాయంతీ సంస్థితాఽవసత్. 66

అనంతరము సీతయును దండ్రిగృహమునకు వెళ్ళి యచ్చట రామునే తనమనమున ధ్యానించుచుండెను.

స్వ సా దశాననస్యాపి రామచిత్రపటం కరే,
గృహీత్వా విజనే దేశే వనే తస్మిన్ స్థితా ముహుః. 67
తద్రాఘవపటం మోహా త్పశ్యంతీ రాఘవం హృది,
భర్తార మభివాంఛంతీ సీతావేషధరా స్వయమ్.
తత్పటం పూజయంతీ సా స్థితా చైకత్ర తద్వనే. 68½

రావణుని చెల్లెలైన శూర్పణఖయును రామునిపటమును జేతి యందుంచుకొని యాయుద్యాన వనములో నొకమూలను గూర్చుండి యా రాముని పటమును బలుమారు చూచుచు నాసౌందర్యమునకు మెచ్చుకొనుచు రాముని భర్తగాఁగోరి తాను సీతావేషమును ధరించి యా రామపటమును బూచించుచు నొకచోట నుండెను.

దశాననో విరాధం త మువా చేదం వచ స్తతః,
నాగతా మే స్వసా గత్వా తాం సమానయ సత్వరమ్. 69½

అప్పుడు రావణుఁడు విరాధునితో నిటులఁజెప్పెను. ఓ విరాధుఁడా! నా చెల్లెలు వెళ్ళి యింతపర్యంతము రాలేదు. కారణము తెలియదు. నీవు వెళ్ళి శీఘ్రముగ నా చెల్లెలిని దీసికొని రమ్ము.

ఇత్యుక్త స్స న్విరాధోఽపి విచరం స్తద్వనేతు తామ్,
ఏకత్ర భూమిజావేష మాశ్రితాం తాం నిరీక్ష్య సః,
స్వయం రాఘవవేషేణ తస్యానికట మాయయౌ. 70-71

ఇవ్విధముగ రావణునిచేఁ జెప్పఁబడి విరాధుఁడు బయలుదేరి యా వనమునందు శూర్పణఖను వెదకుచుఁ దిరుగుచుండగా నొకచోట సీతావేషముతో నున్న యా శూర్పణఖను నిజమైన సీత యనుకొని సీతకు రామునియందు మక్కువ యున్నట్లు వినియున్నందునఁ దాను రాముని వేషముతో నబద్ధపు సీతయొద్దకు వచ్చెను.

సా తం దృష్ట్వా ధ్రువం రామం మత్వా తం వృతవత్యభూత్,
సోఽపి తాంచ ధ్రువం సీతాం మత్వా తాం వృతవా నభూత్. 72

సీతావేషముతో నున్న యాశూర్పణఖ రామవేషముతోఁదన సమీపమునకు వచ్చిన యావిరాధుని నిజమైన రాముఁడని భావించి వరించెను. అతఁడును సీతావేషముతో నున్న యా స్త్రీని నిజమైన సీతనుగా భావించి యామెను తాను వరించెను.

ఏవం పరస్పర ప్రేమ్ణా సంయుతౌ తౌ వినిర్గతౌ,
గత్వా చ దూరత స్తత్ర విజనే గిరికందరే.
సంగతౌ స్పర్శనాలింగ నాలాపై స్స్వస్వ సంగతిమ్,
జ్ఞాత్వాఽన్యోన్యం దూషయంతౌ స్వరూపౌ రావణం గతౌ. 73-74

ఈ ప్రకారము వారలు పరస్పర ప్రేమకలవారలై యచ్చటనుండి బయలుదేరి దూరముగా వెళ్ళి యొకపర్వతగుహలోఁబ్రవేశించి తమ మనోఽభీష్టములు నెఱవేఱిన వని యుభయులు సంతసించుచు నొకరినొకరు కలిసి యాలింగనము సల్లాపము మొదలగునవి చేయుటలో రాక్షసకృత్యములు బయటపడి పరస్పరము నొకరి సంగతిని మఱియొకరు నిజమడిగి తెలిసికొని

పరస్పరము నొకరి నొకరు తిట్టుకొని నిజరూపములను ధరించి రావణుని యొద్దకుఁ జేరిరి.

సీతా ఽదర్శనజ క్లేశసంయుత స్స దశాననః,
తద్వనే పటగేహంతు నిర్మాప్య స్థితవా నహో. 75

రావణుఁడును సీత తనకుఁ గన్పడని విచారముతో న వ్వనముననే యొక పటగృహమును (డేరాను) నేర్పఱచుకొని యచ్చట నుండెను.

రామో మమ పతి స్స్యాద్వా నవే త్యాత్మని భూమిజామ్,
విచారయంతం కైరాత స్త్రీ వేషేణ సమాగతః.
రాఘవో భావివృత్తాంత ముక్త్వా సీతా మతోషయత్. 76½

అచ్చట సీతయును నాకు రాముఁడు భర్తగా లభించునో లేదో యని మనమున విచారపడుచుండ సర్వాంతర్యామి యగు రాముఁడు సీత విచారమునుఁ బోగొట్టుటకు ఎరుకల వేషము వేసికొని వచ్చి సీతకు సోది చెప్పి సీతను సంతోష పెట్టెను.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే,
పంచదశస్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్యరామాయణమున బాలకాండమున
ద్వితీయభాగమున఩దునైదవ సర్గము ముగిసెను.

++++++

షోడశ సర్గః - పదునాఱవ సర్గ

పరేద్యు రపరాహ్ణేతు సర్వే నృపకుమారకాః,
స్వయంవర సభాస్థానం సమలంచక్రు రద్భుతమ్. 1

మఱుదినమున మధ్యాహ్నానంతరము రాజపుత్రు లందరును నాశ్చర్యకరమగు స్వయంవర సభాస్థానము నలంకరించిరి.

రాఘవౌ చ గజారూఢౌ విశ్వామిత్రాదిభి ర్యుతౌ,
సభాస్థలం వివిశతు ర్వాద్యఘోషపురస్సరమ్. 2

రామలక్ష్మణులును గజారూఢులై విశ్వామిత్రాది మహర్షులతోఁగూడ వాద్యఘోషపూర్వకముగ సభాస్థలమును బ్రవేశించిరి.

తయో ర్బాలకయో స్తత్ర మునయ శ్చక్రు రాశిషమ్,
సభాస్థ లస్థితా స్సర్వే రాఘవాభ్యాం నమస్కృతాః. 3

ఆ సభాస్థలమునందలి మహర్షు లందఱకు రామలక్ష్మణులు నమస్కరింపగా నా బాలకులను న మ్మును లాశీర్వదించిరి.

తదా తత్రత్య భూపాలా స్సంజజల్పుః పరస్పరమ్,
మహోత్సవై రిమౌ రాజా బాలకౌ తా విహానయత్.
తథాఽస్మాక మకృత్వాఽయం పరాభూతిం సమాచరత్
వయమ ప్యస్య రాజ్ఞోఽద్య కరవామ పరాభవమ్. 4-5

అప్పు డక్కడున్న రాజులందరును పరస్పరము సంభాషింపఁజొచ్చిరి. ఏమన- జనకమహారా జీబాలకు లిర్వురను మహోత్సవములతో నీ సభకుఁదీసికొని వచ్చెను. అవ్విధముగ మనకుఁ జేయకుండగఁ బరాభవమునుఁ జేసెను. కాన మనమును జనకునకుఁబరాభవమును జేయవలెనని మాట్లాడుకొనుచుండిరి.

ఇత్యేవం రాజపుత్రేషు సంజల్పత్సు పరస్పరమ్,
స్వదూతాన్ప్రాహ వైదేహ శ్చాపమానయత త్వరమ్. 6

ఈ ప్రకారముగ రాజపుత్రులు పరస్పరము మాట్లాడుకొనుచుండగా శివధనువును సభాస్థలమునకుఁదెమ్మని జనకుఁడు తన దూతలతోఁజెప్పెను.

మంజూషా మానయామాసు రాజ్ఞప్తా జనకేన తే,
అష్టచక్ర విరాజంతీం దూతాః పంచశతాని వై. 7

పిమ్మట జనకునిచే నాజ్ఞాపింపఁబడినవారలై యైదువందలమంది దూతలు వెళ్ళి యెనిమిదిచక్రములచే నొప్పు ధనుష్పేటికను (ధనువుండెడి పెట్టెను) సభాస్థానమునకుఁ దీసికొని వచ్చిరి.

చాపే సభాం సమానీతే సదస్యా న్నాహ మైథిలః,
నృపా శ్శృణుత మద్వాక్యం సురాసుర నరేషువై.
య శ్చాప మేత న్నమయే త్తం వృణోతు మదాత్మజా. 8½

శివధనువును సభాస్థలమునకు దూతలు తీసికొని వచ్చినపిమ్మట జనకమహారాజు సభలోని రాజులతో నిటులఁ బలికెను. ఏమనగా- ఓ రాజపుత్రులారా! నా వాక్యమును మీరలు సావధానులరై వినుఁడు. దేవతలలోఁగాని, రాక్షసులలోఁగాని, మానవులలోఁగాని ఎవఁడు ధనువు నెక్కు పెట్టునో వానిని నా కొమరిత యగు సీత వరించుగాత యని జనకుఁడు రాజులతోఁ జెప్పెను.

తదా దూరా చ్ఛివధను ర్వీక్ష్యైవచ కేచన.
కియ దేత దితి భ్రాంత్యా గత్వాఽఽలింగ్య తు కేచన,
చాపం సంస్పృశ్య కేచి చ్చ గాఢ మాబధ్య కేచన.
సర్వం భుజబలం చాపే సమారోప్య చ కేచన,
తర్కయిత్వా గిరిం శైవం చాపం భూపా నమంతి తే. 9-11

అప్పుడు కొందఱురాజులు శివధనువును జూచి దూరమునుండియే నమస్కరించిరి. మఱికొందఱు ఇది యెంత యని భ్రాంతిపడి గాఢముగఁ గౌగిటజేర్చి యిది కొండవలె నున్నదని నమస్కరించిరి. మరికొందఱు ధనువును స్పృశించియు, మరికొందఱు గాఢముగ ధనువును బట్టుకొనియు, మరికొందఱు తమ భుజబలము నంతయు నాధనువునందుఁ జూపియు విఫలులై యొక నమస్కారము చేసి వెళ్లిరి.

కశ్చి త్పరికరం బధ్వా ధనుషో నికటం యయౌ,
సర్పాకారంతు తద్దృష్ట్వా పరావృత్తో ఽవద న్నృపాన్,
ధనుర్మిషేణ సర్పో ఽయ మస్మా న్వంచయతే నృపః. 12½

ఒకడు ధనువు నెక్కు పెట్టవలయు నని పరికరములను బాగుగ బంధించుకొని ధనువునొద్దకు వచ్చి చూడగా వానికి సర్పముగా నా ధనువు కన్పడఁగా దిరిగి వెనుకకు వెళ్ళి సభ్యులతోనీవిధముగఁ జెప్పెను ఓ రాజపుత్రులారా! ధను వనెడి మిషతో నొక సర్పమును మనలను వంచించుటకు నిచటఁ బెట్టెను.

పున రన్యో ఽపి భూపాలో జగామ ధనుషో ఽంతికమ్.
అంధీబభూవ స స్తత్ర చాపం నైవతు దృశ్యతే,
హస్తౌ ప్రసార్య పప్రచ్ఛ క్వాస్తి చాపంహి భో జనాః! 13-14

మఱియొకఁడు ధనుస్సు సమీపమునకు రాగా ధనువు వానికిఁగన్పడక పోయెను అప్పుడు చేతులు చాచి ధను వెక్కడ నున్నదని యచ్చటి వారల నడిగెను.

జనాః :

ధనుషో దర్శనం నాస్తి భంజనే తోలనే కిము,
ఇత్యేవం జహసు స్తంతు సదస్యాస్తు నృపాలకాః. 15

అచ్చటి జనులివ్విధముగఁ బలికిరి. నీకు ధనువే కన్పడకపోయినపుడు నీవు ధనువు నేమి యెక్కు పెట్టెదవు? అని యచ్చటి సభ్యులందరును నా రాజును బరిహసించిరి.

అన్యః కశ్చన భూపాల శ్చచాలచ నిజాసనాత్,
సింహగత్యా మహాగర్వా చ్ఛ్మశ్రూణి స్వకరే దధత్.
తమేవ దర్శయామాస చాప స్సైంహీం తనుం నిజామ్.
సింహం దృష్ట్వా పతిత్వా ఽసౌ వుత్థాయ తు పలాయితః.
సింహో ఽయం చాపరూపేణ జనకేన నివేశితః,
ధూర్తో ఽయం జనకో రాజా ఘాతయిష్యతి భూపతీన్. 16-18

మఱియొక రాజపుత్రుఁడు తన యాసనమునుండి బయలు వెడలి సింహమువలె మహాగర్వముతో మీసమునుదనచేతితో మెలియవేయుచు ధనువునొద్దకు వెళ్ళెను. ఆ ధనువు వానికి సింహమువలెఁ గన్పడగా నా సింహమును జూచి యా రాజపుత్రుఁడు క్రిందఁబడి లేచి పరుగిడుచు వచ్చి రాజులతో నివ్విధముగఁ జెప్పెను. ఓ రాజపుత్రులారా! ఇది సింహముకాని ధనువు కాదు. ఈ ధూర్తుడగు జనకుఁడు మనలను ఘాతచేయవలయు నని యిట్లు చేసెను అని చెప్పెను.

పున రన్య స్సముత్థాయ ధనుషో నికటం యయౌ,
శివరూపం తు దదృశే చాపం చండీపతే స్తదా.
నమస్కారం విధాయాసౌ వివేశ చ నిజాసనే. 19½

మఱియొకఁడు నిలిచి ధనువునొద్దకు వచ్చి చూడఁగా శివధనుస్సు శివరూపముగాఁ గన్పడగా నమస్కారము సేసి తన యాసనమునకు వచ్చి కూర్చుండెను.

ఏకధాతు సముత్థాయ నృపాణాం శత ముత్తమమ్.
ఉత్థాపయామాస తదా తథాపి నచచాల తత్.
ప్రోచు స్తదానీం తే సర్వే మేరుః కిం చాపరూపధృత్. 20-21

నూర్గురు రాజులు గుంపుగా నొక పర్యాయము లేచి వచ్చి ధనువు నెత్తఁజూచిరి. కాని యా ధనువు లేవకపోయెను. అప్పుడు వారలందఱును నిది మేరువుకాని ధనువు కాదని రాజులతోఁజెప్పిరి.

బలేః పుత్ర స్తదా బాణ శ్చచాల చ నిజాసనాత్,
దదర్శ శివరూపం చ ననామ చ పునః పునః.
ఉవాచ చ సభామధ్యే శివరూపం ధను స్త్విదమ్,
గమ్యతే చ మయా గేహం నాస్తి మే యోగ్యతా త్విహ.
ఇత్యుక్త్వా బలిపుత్రస్తు గతవా న్స్వపురీం తతః. 22-23½

బలిపుత్రుఁడగు బాణాసురుఁడు తన యాసనమునుండి లేచి ధనువు నొద్దకు రాగా నా ధనువు శివరూపముగాఁ గన్పడెను. అప్పుడు బాణాసురుఁ

డాధనువునకు నమస్కరించి సభలో, నిది శివరూపము కాని, ధనువు కాదు. కాన నాకు నిచ్చటనుండఁ బనిలేదు గృహమునకు వెళ్ళుచున్నానని చెప్పి బలిపుత్రుఁడు తన పురమునకు వెళ్ళెను.

దశాననస్య సచివ స్సమాగ త్యాహ మైథిలమ్.
వైదేహ! శ్రుణు మే వాక్యం హితార్థం తే వదా మ్యహమ్,
రావణోనామ పౌలస్త్యో రాక్షసేంద్రో మహాబలః.
స లంకాధిపతి శ్శ్రీమా న్సా క్షా ద్వైశ్రవణానుజః.
తస్మైదేహి నిజాం కన్యాం శ్రేయస్తే ఽతివిధాస్యతి,
కస్మైచి త్కన్యకావశ్యం దేయా ఖలు నృప! త్వయా,
లంకేశ్వరాయ కన్యాయాః దానం క్షేమకరం భవేత్.
తుభ్యం దాస్యతి జిత్వా ఽయం పృథ్వీం సాగర మేఖలామ్. 24-27½

అనంతరము రావణుని మంత్రి వచ్చి జనకుని గూర్చి యిటులఁ జెప్పెను. ఓ జనకమహారాజా! నేను చెప్పెడి వాక్యమును వినుము. నీ హితమునకై చెప్పెదను. పులస్త్యబ్రహ్మ మనుమడును, రాక్షస రాజును, కుబేరునితమ్ముడును, లంకాధిపతియును, శ్రీమంతుడు నగు రావణుఁడను వాఁడొకఁడు కలఁడు. అతనికి నీ కొమరిత నిచ్చినచో నీకు శ్రేయస్సును నతఁడు చేయఁగలఁడు. ఎవనికైన నొకనికి నీకన్యక నీయవలసినదే కాన నా రావణున కిచ్చుట నీకు క్షేమకరమగును. అతఁడు చతుస్సముద్రపర్యంతమగు భూమిని జయించి నీ కీయఁగలఁడు అని చెప్పెను.

జనకః :

యది సో ఽపి సమాగత్య ధనుష స్తోలనం బలాత్,
కుర్యాత్తస్మై ప్రదాస్యామి నాన్యథా ప్రదదా మ్యహమ్. 28½

ఆ వాక్యమును విని జనకుఁడు రావణమంత్రితో నిటులఁజెప్పెను. ఓ మంత్రీ! ఆ రావణుఁడు వచ్చి ధనువు నెక్కు పెట్టినచో వాని కపుడు నాకొమరిత నిచ్చెదను గాని మఱియొక విధముగ నీయ ననియె.

తద్వాక్యం సచివ శ్శ్రుత్వా ప్రాహ తం మైథిలం పునః.
చంద్రమౌళే రయం చాప స్తస్మా న్నేచ్ఛతి రావణః,
యది తచ్చాన్యదేవస్య తత్క్షణం చూర్ణతాం నయేత్. 29-30

ఆ జనకుని వాక్యమును రావణమంత్రి విని తిరిగి యాజనకునితో నిటులఁ జెప్పెను. ఓ రాజా! ఇది శివధనువు కాన నెత్తుటకుఁగాని, విరుచుటకుఁగాని శివభక్తుఁడగు మా రావణుఁ డిష్టపడఁడు. ఇదియే యితర ధనువైన పక్షమునఁ జూర్ణముచేసివేయును అని చెప్పెను.

నిశమ్య వచనం తస్య జనకః ప్రాహ తం నృపః,
శంభో రావాస మచల ముత్క్షేప్తుం భుజకౌతుకీ.
మాహేశ్వరం ధనుః క్రష్టు మర్హతే దశకంధరః. 31½

ఆ వాక్యమును విని జనకుఁడు నవ్వుచు నా మంత్రితో నిటులఁ జెప్పెను. శివుని నివాసస్థాన మగు కైలాసము నెత్తిన రావణుడు శివధనువును నెత్తుటకు నర్హుడే యనెను.

తద్వచస్తు నిశ మ్యాథ సచివో ఽప్యాహ మైథిలమ్.
వృథా*సజ్జనసంబంధ గౌరవే ణాద్య వంచితః,
పౌలస్త్యవశగా సీతా భవిష్యతి న సంశయః. 32-33

ఆమాట విని రావణుని మంత్రి జనకునితోఁ నివ్విధముగఁజెప్పెను. ఓ జనకా! నీవు సజ్జనుండగు రావణుని సంబంధబాంధవ్య గౌరవమును* వ్యర్థముగఁ బోగొట్టుకొనుచుంటివి. సీత రావణుని వశము నెట్టులైనను గాఁగలదు. సంశయము లేదు

శ్రుత్వా తద్వచనం భూపః ప్రాహ తం రజనీచరమ్.
హరణం యది కన్యాయాః రావణ స్తు కరిష్యతి,
నాశాయ దశకంఠస్య సీతా చైవ భవిష్యతి. 34½

*సజ్జనః రావణః తేన సంబధః జామాతృశ్వశుర సంబంధః తేన గౌరవాతిశయేన వంచితః నిష్కారణం త్యక్తోఽసి. అతిసజ్జన రావణశ్వశురనిబంధన మాత్మగౌరవం నిష్ప్రయోజనమేవ త్యక్తవానసి. యద్వా అసజ్జనాః ఇక్ష్వాకవః తైస్సహ సంబంధో నిరర్థకః.

*సజ్జనుఁడగు రావణుని సంబంధమనఁగా రావణుఁడల్లుడు. నీవు వానికి మామ ననే సంబంధ మని భావము. అట్టి సంబంధగౌరవమును వ్యర్థముగా వదలుకొనుచుంటి వని భావము. లేక ఆ సజ్జనులైన ఇక్ష్వాకులతోడి సంబంధ : నిరర్థక మని చెప్పునొప్పు నని యెఱుఁగునది.

ఆమాట విని జనకుఁడు రావణుని మంత్రితో నిటులఁబలికెను. నీవు చెప్పిన విధముగ రావణుఁడు సీత నెత్తికొనిపోయెనేని సీతయే రావణునకు మృత్యువు గాఁగలదు.

ఏవం బ్రువాణం జనకం భర్త్స్యయ న్రాక్షసో గతః,
రావణం ప్రావద త్సర్వం సభాం గంతు మచోదయత్. 35½

ఈ ప్రకారము చెప్పుచున్న జనకుని రావణమంత్రి భయపెట్టుచు వెళ్ళి రావణునితో వృత్తాంతము నంతయుఁజెప్పెను. మఱియు నతఁడు జనక సభకు వెళ్ళుటకు రావణుని బ్రేరేపించెను.

రావణోఽపి సభాం గత్వా వచనం ప్రాహ మైథిలమ్.

హేరంబ షణ్ముఖగిరీశ గిరీంద్రజాభి
రాకీర్ణ మత్యధికభృత్యగణైశ్చ పూర్ణమ్,
ఉద్ధృత్య సంస్థితవతో రజతాద్రి మేస్య
కేయం మమాపి పున రద్యతు దోఃపరీక్షా. 36-37

రావణుఁడు సభాస్థానమునకు వెళ్ళి జనకునితో నిటులఁ బలికెను. ఓ రాజా! విఘ్నేశ్వరుఁడు కుమారస్వామి పార్వతీపరమేశ్వరులును ప్రమథగణములు మొదలగువారలతో నిండియున్న కైలాసపర్వతము ననాయాసముగ నెత్తిన నాకును బాహుపరీక్ష కావలయునా! (అనఁగా నేనుకూడ ధనువు నెత్తవలయునా! నా సామర్థ్యము నీకుఁదెలియదా యని భావము.)

జనకః :

శాంభవం ధను రాకృష్య యస్తు మాం తోషయిష్యతి,
భూమిజా గృహిణీ తస్మై భవిష్యతి దశానన. 38

జనకుఁడు రావణుని వాక్యమును విని వానితో నిటులఁ బలికెను. ఓ రావణా! ఎవఁడు శివధనువు నెక్కుపెట్టి నన్ను సంతోషపెట్టునో వానికి నా కొమరిత యగు సీత గృహిణి కాఁగల దనెను.

ఇత్యుక్త్వా రావణం స్వాంతే చింతయామాస మైథిలః,
హా సీతే! త్వం రావణస్య హస్తే పతసి వాత్మజే.
హా మహి త్వత్సుతాయాస్తు యోగ్యం సంబంధమ ప్యహమ్,
న హి కల్పయితుం శక్తోఽభవం కా గతి రద్య మే.
విశ్వంభరేఽవిచా ర్యాహం కృతవా న్దుష్కరం పణమ్. 39-40½

ఇట్లు జనకుఁడు రావణునితోఁ జెప్పి యనంతరము తన మనమునందిటుల విచారింపసాగెను. ఓ పుత్రీ! నీవు రావణుని చేతిలోఁబడెదవా! ఓ భూదేవి! నీ కొమరితకుఁ దగిన సంబంధమునైనను నేను సమకూర్ప నసమర్థుడనైతిని. నాగతి యేమి? ఓ లోకజననీ! నే నాలోచన లేకుండగ నెవ్వరును నెరవేర్పలేని పణమునుఁజేసి యిపుడు విచారపడుచుంటిని.

ఇతి సంచింత్య జనకే ఖిద్యమానే మహీ తదా.
అశరీరేణ వచసా ప్రా హేదం మైథిలం మిథః,
మా బిభీహి నృపశ్రేష్ఠ! రావణో ఽయం పరాభవమ్,
సంప్రాప్య స్వపురీం గంతా ఫలేత్తవ మనోరథః. 41-42½

ఈ ప్రకారము విచారించి జనకుఁడు ఖేదపడుచుండగా భూదేవియును నశరీరవాక్కుతో రహస్యముగ జనకునకు మాత్రము వినఁబడునటుల ఁబలికెను. ఓ జనకా! నీవు భయపడకుము. రావణుఁడు పరాభవము నొంది తన పట్టణమున కిపుడే పోగలఁడు. నీ మనోరథము కూడ సఫలము కాగలదు.

తచ్ఛ్రుత్వా జనకో ఽరాజా మోదమానో వసద్ధృది. 43

జనకుఁడావాక్యమును విని తనమనమునందు సంతోషించుచుండెను.

దశానన స్తద్ధనుష స్త్వధీశ
మీశం త్వనత్వా బహుగర్వయుక్తః,
స్వవామహస్తేన ధనుస్తు ధర్తు
ముద్యుక్తవాం స్త న్న చచాల చాపమ్. 44

పిమ్మట రావణుఁడు ధనువున కధిపతియగు పరమేశ్వరునికి నమస్కరింపకుండగ బహుగర్వముతోఁదన యెడమచేతితో నాధనువును నెత్తుటకుఁ బ్రయత్నించెను. కాని యా ధనువు కదలకపోయెను.

ఆత్మాన మప్రణ మ్యాయ ముద్ధర్తుం యతతే జడః,
ఇతి క్రుధా శివచ్చాపే సర్వశ క్తిం వ్యనిక్షిపత్.
తస్మాత్సమభవచ్చాపం బహుభారం తు రక్షసః. 45½

ధనువున కధిపతియగు తనకు నమస్కరింపకుండగ నీమూర్ఖుఁడగు రావణుఁడు ధనువు నెత్తఁబ్రయత్నించుచుండె ననెడి కోపముచే పరమేశ్వరుఁడు తన సర్వశక్తిని నాధనువునం దుంచెను. ఆ కారణమువలన నాధనువు రావణునకుఁ జాల బరువుగా నుండెను.

అథ దక్షిణహస్తేన దశాస్యో ధర్తు ముద్యతః.
తథాఽపి న చలం చాపం కి మేత దితి విస్మితః,
ద్వాభ్యాం శయాభ్యాం ప్రోద్ధర్తుముద్యతోఽభూచ్చలం న తత్. 46-47

అనంతరము రావణుఁడు కుడిచేతితో ధనువు నెత్తుటకు బ్రయత్నించెను. కాని యప్పటికిని కదలకపోయెను. ఇది యేమి యని యాశ్చర్యపడి రెండుచేతులతో నెత్తుటకుఁ బ్రయత్నించెను. కాని యా ధనువు కదలకపోయెను.

ఏకోనవింశహస్తైశ్చ ప్రోద్ధర్తుం న క్షమః క్రమాత్,
శ్రమే ణోద్ధృతవా నంతే ధను ర్వింశతిభి శ్శయైః.
ఏతస్మి న్సమయే భూమ్యా మపత ద్ధనుషో గుణః,
ఏకోనవింశహస్తైస్తు చాపమూర్ధ్వం సముద్ధరన్.
ఏకహస్తేన భూమిస్థం గ్రహీతుం గుణ ముద్యతః,
ఏతస్మిన్నంతరే చాపం తద్వక్షసి పపాత హ. 48-50

అపుడు రావణుఁడు క్రమముగఁ బందొమ్మిదిచేతులతోఁగూడ ధనువు నెత్తలేక తుదకు నిరువదిచేతులతో బహుశ్రమచే ధనువును రావణుఁడెత్తెను. కాని యంతలో నా ధనువున కుండెడి నారిత్రాడు జారి క్రిందఁబడెను. అపుడు రావణుఁడు పందొమ్మిదిచేతులతో ధనువు నెత్తిపట్టి యొక చేతితో గ్రిందబడిన యా నారిత్రాడును వంగి తీసికొనునంతలో నాధనువు బలువై యా రావణుని రొమ్ముమీదఁ బడెను

తద్ధను ర్న హి కేనాపి శక్యం చాలయితుం తతః,
అథ సర్వే చాలయితుం మైథిలే నార్థితా నృపాః.
మ్రియతా మయ మిత్యుక్త్వా తత్ర తూష్ణీం స్థితా స్తదా,
ధనుషోఽధః పతిత్వా సః మర్తుం సిద్ధో భవత్తదా. 51-52

ఆ ధనువు నెవ్వఁడును కదల్చుటకు వీలు లేకుండెను. అనంతరము జనకుఁడు ధనువును నవతలకుఁ ద్రోయుడని సభలోని రాజులనుఁ బ్రార్థించెను.

కాని రావణుఁడు చచ్చుగాక యని యారాజు లూరకుండిరి. రావణుఁడు ధనుస్సు క్రిందఁబడి చచ్చుటకు సిద్ధమయ్యెను.

మాం సముద్ధర సర్వేశ మాం సముద్ధర శంకర
ఇతి మందం దశాస్యస్తు ప్రార్థయామాస శంకరమ్. 53

అప్పుడు రావణుఁడు మెల్లగా శంకరుని నిటులఁ బ్రార్థించుచుండెను. ఓ సర్వేశ్వరా! నన్నుద్ధరింపుము. ఓ శంకరా! నన్నుద్ధరింపుము.

అథ మైథిలభూపాల స్సమాహూయ స్వసేవకాన్,
ఆజ్ఞాపయామాస చాప మపసారయ తేతి హ. 54

అనంతరము జనకమహారాజు తన సేవకులతో రావణుని ఱొమ్ము మీఁదఁబడిన ధనువును దొలగింపుడని చెప్పెను.

రాజభృత్యా స్సమాగత్య శతశోఽథ సహస్రశః,
శ్రమే ణోచ్చాలయామాసు ర్వక్షసో రక్షసాంపతేః. 55

అనంతరము జనకదూతలు ననేకులు వచ్చి రావణుని ఱొమ్ముమీదఁ బడిన ధనువును నతికష్టముచేఁదొలఁగించిరి.

వమ న్ఫేనం శతఘటప్రమాణం స దశాననః
హసద్భూపకులాలోకే లజ్జితో నమితాననః.
శైవచాపా ద్విముక్త స్స న్నమాత్యకృతరక్షణః,
స్వవిమానం సమారుహ్య గచ్ఛతి స్మ నిజాం పురీమ్. 56-57

అప్పుడు రావణుఁడు నూరుకుండల నురుగును గ్రక్కుకొని, రాజులు తననుఁజూచి నవ్వుటకు సిగ్గుపడుచుఁ దలవంచికొని, యెట్టకేలకు నిట్లు ధనువునుండి విముక్తుఁడై మంత్రుల రక్షణముతో దన విమాన మెక్కి లంక కేగుచుండెను.

మధ్యేమార్గం దేవముని ర్దృష్ట్వా తం తు దశాననమ్.
పరిపప్రచ్ఛ కిం న్వేషా దుర్దశేతి ముహుర్ముహుః.
తదా ప్రాహ దశాస్యోఽపి నారదం నమితాననః. 58½

మధ్యమార్గమున నారదుఁడు రావణునిఁజూచి యీ దుర్దశ యేమి యని యతని నడిగెను.

కార్యాంతరవశా త్తూర్ణం గచ్ఛా మ్యద్య తు నారద!
పశ్చాత్తవ వదిష్యామీత్యుక్త్వా గంతుం సముద్యతమ్,
దశాననం తదా ప్రాహ నారదః ప్రహస న్వచః. 59-60

అపుడు రావణుండును తలఁచుకొని నేనిపుడు కార్యాంతరమువలనఁ దొందరగా వెళ్ళుచుంటిని. అనంతరము సావకాశముగా నీకుఁజెప్పెదనని చెప్పి తొందరగఁబోవ నుద్యుక్తుఁడగు రావణునితో నారదుఁడు నవ్వుచు నిటులఁబలికెను.

దశాస్య రాఘవ శ్చాప మారోపయతిచే త్తదా,
రామం తం పరమాత్మానం భవా నంగీకరోతి వా. 61

ఓ రావణుడా! రాముఁడు ధనువు నెక్కు పెట్టినచో నప్పుడు నీవు రామునిఁ బరాత్పరునిగా నంగీకరించెదవా! అని ప్రశ్నించెను.

తదా దశానన స్త్వా హ దేవర్షే శ్రుణు మద్వచః,
పురేశ్వరభుజాపీడా వీతసార మభూద్ధనుః.
మద్వక్ష స్యద్రిసంకాశే పతనా దద్య తద్ధనుః,
భగ్నప్రాయ మభూ ద్భూయ స్తద్ధను స్సర్శమాత్రతః.
భగ్నం భవే త్తత్ర న స్యా ద్రామస్య మహిమా మునే! 62-63½

ఓ నారదా! నామాట వినుమని రావణుఁడు చెప్పఁదొడఁగెను. ఈ ధనువు పూర్వమునం దీశ్వరుని భుజపీడనముచేతనే సారహీనమై యుండెను. పెద్ద పర్వతమువంటి నారొమ్ముమీద నిపు డా ధనువు పడుటవలన మరింత భగ్నప్రాయ మయ్యెను. అట్టి భగ్నప్రాయమైన ధనువును నెవడు తాకినను పుటుక్కున విరుగును. అట్టిస్థితిలో శిథిలమైన యాధనువును విరుచుటలో రాముని మహిమ యే మున్నది.

ఇత్యుక్త స్సతు దేవర్షి ర్వచనం ప్రాహ రావణమ్.
సుబాహుప్రముఖాదీనాం హననా ద్వాஉపి రాఘవమ్,
పరాత్పరం న జానాసి కి మహో మూఢతా తవ. 64-65

ఇవ్విధముగ రావణుఁడు చెప్పగా నారదుఁడు తిరిగి యా రావణునితో నీవిధముగఁ బలికెను. ఓ రావణా! సుబాహుఁడు మొదలగు రాక్షసులను

రాముఁడు సంహరించినందువలన నైన రాముఁడు పరాత్పరుఁడని యేల దెలిసికొనవు? నీ మూఢతనుఁజూచిన నాశ్చర్యముగా నున్నది

ఇత్యుక్త స్స దశాస్యోఽపి నారదం ప్రాహ వై వచ.
కౌశికేన ప్రదత్తస్య మంత్రగ్రామస్య వైబలమ్.
సుబాహు ప్రముఖాదీనాం వినాశే కారణం మునే!
న తత్ర రామమహిమా కించిద ప్యస్తి నారద! 66-67

ఇవ్విధముగ నారదునిచేఁ జెప్పఁబడి రావణుఁడు నమ్మునితో నిట్లు చెప్పెను ఓ నారదా! విశ్వామిత్రుఁ డిచ్చిన మంత్రముల బలముచేఁ దాటకాసుబాహువులు మొదలగు రాక్షసులు నశించిరి. కాని యా రాక్షసమరణమున రాముని మహిమ యేమియు లేదు.

ఇత్యుక్త స్తం దేవమునిః ప్రా హేదం వచనం పునః,
అహల్యాతారణా ద్వాఽపి రాఘవం తం పరాత్పరమ్.
కథం న మనుషే భ్రాంత ఏవ ముక్తోఽబ్రవీ త్స తమ్
అహల్యాశాపమోక్షోఽపి నిరధార్య క్షపాదతః.
ఇత్యుక్త్వా రాఘవం త్వల్పం మత్వాఽగాత్స దశాననః. 68-69½

ఈ రావణునిమాట విని నారదుఁడు తిరిగి రావణునితో నిటులఁ బలికెను. ఓ రావణా! అహల్యను బునీతురాలనుఁగాఁ జేసినందువల్లనైన ఆ రాముని బరాత్పరునిగా నెందుకుఁ దలఁచవని యడిగెను. అపుడు రావణుఁడు నారదునితో నిటుల దానికి సమాధానము చెప్పెను.

ఓ నారదా! అహల్యాదేవిని గౌతముఁడు శపించినపుడే రామచంద్రమూర్తి పాదస్పర్శ కలిగినపుడు తిరిగి శాపవిముక్తి కలుగునని కూడ నతఁడే చెప్పియుండెను. అందుచే రాముని మహిమ యేమున్నదని చెప్పి రావణుఁడు రాముని నల్పునిగాఁ దలచుచుఁ దనపురమునకు వెళ్ళెను

అథ దేవముని శ్చాపి దశాస్యస్య పరాభవః,
సమభూ దితి సంతుష్య యయౌ స్వర్గపురీం ద్రుతమ్. 70½

అనంతరము నారదుఁడు, విల్లు నెత్తుటలో రావణునకుఁగలిగిన పరాభవమునకు సంతోషించుచుఁ దొందరగా స్వర్గమున కేగెను.

జనకోఽపి స్వమనసి విచారం గతవా నితి.
దశాస్యోఽపీదృశో జాతః క్షుద్రా శ్చాన్యే మహీభుజః,
పినాకారోపణం శుల్కం హా సీతే కిం భవిష్యసి!
ఇతి సందిహ్య వైదేహ శ్శతానంద మథాబ్రవీత్. 71-72½

జనకుఁడు తన మనమునం దిటుల విచారపడెను. కైలాసము నెత్తిన రావణుఁడే యిటుల భంగమునుఁ బొందగాఁ దదితరులగు క్షుద్రపు రాజులసంగతి యేమి చెప్పవచ్చును? హా పుత్రి! విచారణ లేకుండఁగ శివధనువును శుల్కముగాఁ బెట్టియుంటిని. నీవేమి కాఁగలవో కదా యని జనకుఁడు సందేహించుచుఁదన పురోహితుఁడగు శతానందునితో నివ్విధముగఁ జెప్పెను.

సదస్యా న్ప్రేరయ మునే! ధనురారోపణాయ వై
ఇత్యుక్తో జనకే నాథ శతానందోఽబ్రవీ న్నృపాన్. 73½

ఓ శతానంద మునీ! విల్లెక్కు పెట్టుటకు సభలోనున్న రాజులను బ్రోత్సహింపు మనఁగా నపుడు శతానందుఁడు రాజులతో నివ్విధముగ లేచి చెప్పెను.

భో భో నృపాశ్శృణుత మద్వచనం తు చాప
మారోపయంతి యది పాశుపతం భవంతః,
ఆదౌ వరిష్యతి చ వో విజయాభిధా శ్రీః
పశ్చాద్వరిష్యతి చ భూమిసుతాభిధా శ్రీః. 74½

ఓ రాజపుత్రులారా! నా వచనమును మీరలు సావధాన మనస్కులరై వినుఁడు. ఈ శివధనువును మీలో నెవ్వఁడెక్కుపెట్టునో వానిని మొదట విజయలక్ష్మియునుఁ బిమ్మట సీతామహాలక్ష్మియును వరించును.

తస్మా త్తత్ర భవంతోఽద్య భవంత శ్చాపతోలనే,
కుర్వంతు యత్న మిత్యుక్త్వాస్తే వదన్గౌతమాత్మజమ్. 75½

ఆ కారణమువలనఁ బూజనీయులగు మీరలు ధనువు నెక్కు పెట్టుటలోఁ బ్రయత్నమునుఁ జేయుదురు గాత యని చెప్పఁగా నారాజులు శతానందునితో నివ్విధముగఁ జెప్పిరి.

శతానందాభవ న్నందో నాస్మాకం త్వద్వచ శ్శ్రుతేః,
త్వదుక్తవిషయో ఽస్మాభి ర్జాతపూర్వో విరమ్యతామ్,
ఇత్యుక్త్వా తే నృపాస్స ర్వే లఘుం తం మేని రే తదా. 76-77

ఓ శతానందుఁడా! నీ మాటలను వినుటవలన మాకు మహానంద మేమియు లేదు. నీవు చెప్పెడి విషయము మా కందరకుఁ దెలిసిన విషయమే కాని క్రొత్తవిషయము కాదు. కానఁజాలింపు మని యా రాజులు శతానందుని దేలికగాఁ జూచిరి.

తచ్ఛ్రుత్వా రాజపుత్రాణాం వచః ప్రేరయితుం నృపాన్,
ప్రేషయామాస సచివం మిథిలాధిపతి స్తతః 78

ఆ రాజపుత్రుల మాటలను జనకుఁడు విని యారాజులనుఁ బ్రోత్సహించుటకుఁ దన మంత్రినిఁ బంపెను.

జనకేన ప్రేషిత స్స న్సచివ స్తద్విబోధనే,
గతః ప్రత్యేకశస్తాన్వై ప్రేరయామాస తా న్నృపాన్. 79

రాజులకు బోధించుటకు జనకునిచేఁబంపఁబడిన యామంత్రి వెళ్ళి ప్రత్యేక ప్రత్యేకముగా రాజుల నీ క్రిందివిధముగఁ బ్రేరేపించెను.

వంగేశ! కిం వదసి కార్ముకతోలనే ఽస్మి
న్నిత్థం విదేహవిభు మంత్రివరేణ పృష్టః,
సో ఽప్యబ్రవీ త్పరిణయో మమ పూర్వ మాసీ
ద్వ్యర్థప్రయాస ఇహ సంభవ తీతి మన్యే. 80

ఓ వంగదేశాధిపా! ఈ ధనువు నెక్కు పెట్టు విషయమై యేమి చెప్పెదవు? అని మంత్రి వంగదేశపురాజు నడుగఁగా నతఁడు మంత్రితో నిటులఁ జెప్పెను. ఓ మంత్రీ! నాకు వివాహము పూర్వమే యయ్యెను. కాన నీవిల్లెక్కు పెట్టుట వ్యర్థ ప్రయాస మని తలంచుచుంటిని యనెను.

కాళింగ! తే భుజయుగస్య బలం విభుర్మే
విశ్వస్య శుల్కమిద మాధ్య చకార పూర్వమ్.
ఇత్యుక్తఏవ స తు లఘ్వవదత్సు మంత్రి,
న్నస్మిన్పురే జలవిభేదవశా చ్చ రుగ్ణః. 81

ఓ కళింగరాజా! నీ భుజపరాక్రమమును మారాజు నమ్మి యీ పణమును జేసెను. ఈ విషయమై నీ వేమి చెప్పెదవనఁగా నా కళింగరాజు జనకమంత్రితో నిటులఁబలికెను. ఓ మంత్రీ! నేనైతే యట్టి సమర్థుఁడనే కాని యీపురములోని నీరు క్రొత్త చేయుటవలన నాకు జబ్బుగా నున్నది.

మాగధోఽపి సమాపృష్ట స్సచివం త మథాబ్రవీత్,
గృహాన్నిర్గమనే మేఽభూన్మార్జాలస్య తు దర్శనమ్.
తస్మా ధాలోచయా మ్యద్య నాన్య త్కారణ మస్తి మే. 82½

జనకమంత్రి మగధరాజు నటులనే యడుగఁగా నారాజు జనకమంత్రితో నిటులఁబలికెను. ఓ మంత్రీ! నే నిల్లు బయలుదేరునపుడు పిల్లి యెదురుగా వచ్చినందున మంచి శకునము కాలేదని యాలోచించుచుంటిని. కాని యెత్తకపోవుటకు వేఱు కారణము లేదు.

పాంచాలోఽపి సమాపృష్ట స్సచివం ప్రాహ వై తదా,
గిరివద్వర్తతే చాపం నా స్యారోపయితుం బలమ్. 83½

అటులనే జనకమంత్రి పాంచాలరాజు నడుగఁగా నారాజు జనకమంత్రితో నిటులఁ జెప్పెను. ఓ మంత్రీ! ఈ విల్లు కొండవలె నున్నదికాన నాకెక్కు పెట్టుటకు శక్తి చాలదు.

నేపాళ! త్వ మిదం చాప మాక్రష్టుం యత్న మాచర,
ఇతి వైదేహమంత్ర్యుక్తః ప్రాహ తం త న్నృపాలకః.
నేదం ధనుః ప్రకాండం స్యాత్తదిరస్య న సంశయః,
తద్దర్శయిత్వా నమయే త్యుక్తే కోవా యతిష్యతి,
నమోఽస్తు తస్మై ధనుషే గచ్ఛామీతి జగామ సః. 84-86

పిమ్మట జనకునిమంత్రి నేపాళరాజు నడుగఁగా నారాజు నమ్మంత్రితో నిటులఁజెప్పెను. ఓ మంత్రీ! ఇది చంద్రమొద్దుకాని ధనువు కాదు. ఆ మొద్దును జూపి వంచు మన నెవఁడు యత్నించును? ఆ ధనువునకు నొక నమస్కారము నేను వెళ్ళుచుంటి నని చెప్పి యా రాజు వెళ్ళిపోయెను.

మాళవో ఽపి సమాపృష్ట స్సచివం త మథాబ్రవీత్,
కల్పయిత్వా మ మాశాంతు సమాహూయ నిజాం పురీమ్.
సముద్ధర్తు మశక్యం త దుద్ధరేత్యుక్తి ర ప్యహో. 87½

జనకమంత్రి మాళవరాజు నడుగఁగా నతఁడును మంత్రితో నిటులఁ జెప్పెను. ఓ మంత్రీ! నాకు గొప్పయాశనుఁ గల్పించి తన పురమునకు రప్పించి యెత్తుటకు శక్యముగాని యాధనువు నెత్తుమనుట కూడ నాశ్చర్యముగానే యున్నది.

విదర్భో ఽపి సమాపృష్ట స్సచివం ప్రాహ తం వచః,
ఏకపత్నీ వ్రతస్థో ఽహం వివాహ శ్చ పురా ఽభవత్,
విఫలం మమ తచ్చాపనమనం భవితే త్యహమ్.
సముపేక్షితవా నత్ర ద్రష్టు మాగా మహం ధ్రువమ్. 88-89½

పిమ్మట జనకమంత్రి విదర్భరాజు నడుగఁగా నతఁడును జనక మంత్రితో నిటులఁ జెప్పెను. ఓ మంత్రీ! నేను ఏకపత్నీ వ్రతము కలవాఁడను. వివాహము పూర్వమే నాకయ్యెను. కాన శివధనువును వంచుట నాకు వ్యర్థ ప్రయాసమగు నని యుపేక్షించితి కాని చేతఁ గాక కాదు. అయితే యిచ్చటి కెందునకు వచ్చితివి యని యడిగెద వేమో చెప్పెదను వినుము. ఈ మహోత్సవమును జూచుటకే నిశ్చయముగా వచ్చితిని.

ఇతి సర్వే నృపాః పృష్టాః ప్రతికూలం వచో ఽబ్రువన్,
తదా జనకభూపాల స్సదస్యా న్ప్రాహ భూపతీన్. 90½

ఈ ప్రకారముగ రాజులందఱును నడుగఁబడినవారలై ప్రతికూలముగ సమాధానము చెప్పిరి. అప్పుడు జనకభూపాలుఁడు సభలో రాజులతో నివ్విధముగఁ బలికెను.

నిర్వీర్యం నృపమండలం త్వితి నృపా స్స్వప్నే ఽపి నామన్యతే
త్యేవం మైథిలభాషితం తు వచనం శ్రుత్వా సుమిత్రాసుతః,

రోషావేశవశో ఽబ్రవీన్నృపమిదం మే భ్రాతరం రాఘవమ్,
దృష్ట్వా భాషయ రాఘవం మునివరం వీక్ష్యాభజం శాంతతామ్. 91½

ఓ రాజపుత్రులారా! రాజమండలమంతయు వీర్యహీనమైన దని నేను స్వప్నములో గూడఁ దలఁపనైతిని, అని జనకుఁడు పలుకఁగా లక్ష్మణుఁడు విని రోషావేశముతో జనకునితో నిటులఁ బలికెను. ఓ జనకుఁడా! నాయన్నగా రగు రాముఁడిచ్చట నుండగానే రాజలోకము నిర్వీర్య మనియెదవా? రాముని జూచి మాట్లాడుము. మాగురువగు విశ్వామిత్రుని జూచియు, రాముని జూచియు నీ మాటలను సహించితి ననియె.

సౌమిత్రిం శాంతయిత్వా తం కౌశికః ప్రాహ రాఘవమ్,
సముద్ధర్తు మిదం చాపం యత స్వాద్యైవ రాఘవ!
ఇత్యేవం ప్రేరయామాస రామచంద్రంతు కౌశికః. 92-93

అప్పుడు విశ్వామిత్రుఁడు లక్ష్మణుని శాంతింపఁజేసి "ఓ రామచంద్రా! ఇంక నాలస్యమేల? శివధనువు నెత్తుటకుఁ బ్రయత్నింపుము" అని రాముని బ్రేరేపించెను.

సింహాసనోదయాద్రేస్తు రామరూపదివాకరః,
నిర్గత స్సత్కంజగణం తదాలం ప్రవికాసయన్.
దుష్టోత్పలగణం ప్రాప మీలయంశ్చాప సన్నిధిమ్. 94½

రామచంద్రమూర్తి యను సూర్యుఁడు సింహాసనమను నుదయ పర్వతమునుండి బయలుదేరి సజ్జనులను పద్మములను వికసింపఁజేయుచు దుర్జనులను కలువలను ముకుళింపఁజేయుచు ధనుస్సమీపమునకు వచ్చెను.

తం దృష్ట్వా నాగరా స్సర్వే రామం కోమలవిగ్రహమ్,
ధనురారోపణార్థాయ స్వపుణ్యాని దదు స్తదా. 95½

కోమల శరీరము కల యాబాలునిఁజూచి పురవాసులు తాము చేసిన పుణ్యములను నారాముఁడు విల్లెక్కు పెట్టుటకు సమర్పించిరి.

బాలో ఽయం చాప ముద్ధర్తుం కథం శక్తో భవేదితి
రాజ్ఞీం విచారయంతీం తాం తదా ప్రాహు స్సుమధ్యమాః. 96½

ఈ బాలుఁడు మహత్తర మగు శివధనువు నెక్కు పెట్టగలఁడో లేదో యని విచారపడుచున్న రాణి యగు జనక పత్నితో నప్పుడు కొందఱు స్త్రీ లిటులఁ బలికిరి.

మంత్రో ఽల్పో ఽపి యథా వశ్యా న్బ్రహ్మాదీ న్కురుతే సఖి!
యథా పుష్పశరో లోకా న్విజయే ద్రాక్షి సత్తమే,
తథా బాలో ఽ ప్యయం రామ శ్చాపమారోపయే ద్ధ్రువమ్.
ఇత్యుక్త్వా రాజమహిషీ మాశ్వసంత్యః స్థితా స్త్రియః. 97-98½

ఓ దేవీ! మంత్రము చిన్నదైనను బ్రహ్మాదిదేవతల నెటుల వశముచేసికొనునో, పుష్పబాణుఁడైనను (మన్మథుఁడు) లోకముల నెటుల వశముచేసికొనునో, యటులనే యీ రాముఁడును బాలుఁడైనను ధనువును వశము చేసికొని యెక్కు పెట్టఁగలఁడు. విచారపడకుము. (అని చెలికత్తెలు రాణి నోదార్చుచుండిరి).

సీతా స్వమానసే త్వేవం దుర్గాం సస్మార వై తదా,
దుర్గే! భర్గప్రియే! దేవి! సత్యం కురు వచ స్తవ. 99½

సీతాదేవియును దనమనమునం దిటుల దుర్గాదేవిని స్మరించుచుండెను. ఓ దుర్గా! నేను నీపూజచేసి నాయభీష్టమును నెఱవేర్పుమని ప్రార్థించినపుడు నీవు నాకుఁ జెప్పిన వాక్యమును సత్యమును జేయుము. (అని ప్రార్థించుచుండెను.)

అథ సర్వా న్స్వమనసః ప్రార్థయామాస జానకీ,
నమో ఽస్తు సర్వ దేవేభ్య స్సర్వం బాహుబలంతు వః,
ప్రావేశయత రామే ఽద్య నమస్కుర్వే పునఃపునః. 100-101

దుర్గను బ్రార్థించి పిమ్మట సీతాదేవి దేవతలనందరిని నిటులఁ బ్రార్థించుచుండెను. ఓ దేవతలారా! మీ కందరకు నమస్కారమును జేయుచున్నాను. మీ బాహుబలమునంతను క్షణకాలము రామునియందుఁ బ్రవేశపెట్టుఁడు. మీరు చేసెడి యుపకారమునకుఁ బ్రత్యుపకారముగ మీకు సహస్రవందనము లర్పించెదను. (అని దేవతలను ధ్యానించుచుండెను.)

కోమలం రాఘవ స్యాంగం క్వత్ర వా కఠినం ధనుః,
ద్వయోః కథం సంఘటతే ఇ త్యమాత్యా భయం గతాః. 102

రాముని శరీరమా కోమలమైనది. ధనువా కఠినమైనది. ఈ రెండిటికి నేటుల సంఘటన మగునని మంత్రులు భయపడుచుండిరి.

తదా సుమిత్రాతనయ స్సంతోషా దాహ దిగ్గజాన్,
భినత్తి రామచంద్రో ఽయం ధను ర్జాగృత దిగ్గజాః. 103

అప్పుడు లక్ష్మణుఁడు సంతసముతో దిగ్గజముల నుద్దేశించి యిటులఁ బలికెను. ఓ దిగ్గజములారా! మారాముఁడు శివధనువు నెక్కు పెట్టబోవుచున్నాడు. విల్లు పెళ్ళుమని విరుగునేమో జాగ్రత్తగా నుండుడు (అని పలికెను.)

ఏతస్మి న్సమయే రామః ప్రణమ్య హృది శంకరమ్,
చాపాయ చ నమస్కృత్య హస్తే జగ్రాహ త ద్ధనుః. 104

ఈ సమయమున రాముఁడు మనస్సునందు ధనువున కధిపతి యగు శంకరుని ధ్యానించి నమస్కరించి ధనువునకును నమస్కరించి యా విల్లును జేతితోఁ బట్టుకొనెను.

గృహీతే హరకోదండే రామే పరిణయోన్ముఖే,
పస్పంధ నయనం వామం జానకీ జామదగ్న్యయోః. 105

రాముఁడు శివధనువును జేతితోఁబట్టుకొనుటతోడనే సీతాదేవికిని బరశురామునకును నెడమక న్నదరెను. (స్త్రీల కెడమక న్నదరుట శుభసూచకము. పురుషుల కెడమక న్నదరుట యశుభ మని భావము.)

1ఉత్క్షిప్తం సహ కౌశికస్యపులకై స్సార్ధం ముఖైర్నామితమ్,
భూపానాం జనకస్య సంశయధియాసాకం సమాస్ఫాలితమ్.
వైదేహీ మనసా సమంచ సహసా ఽ ఽకృష్టం తతో భార్గవ,
ప్రౌఢాహంకృతి దుర్మదేన సహితం తద్భగ్న మైశం ధనుః. 106

రాముఁడు శివధనువును గౌశికుని రోమాంచముతోఁగూడ నెత్తెను(అనఁగా ధనువు నెత్తుటతోడనే కౌశికునకు గగుర్పాటు కలిగెను.) రాజుల ముఖములతోఁగూడ ధనువును వంచెను. (అనఁగా రాముఁడు ధనువును

1.హనుమద్రామాయణమ్ 2.కవిః.

వంచుటతోడనే రాజులుకూడ తలలను వంచుకొనిరి.) జనకుని సంశయముతో గూడ రాముఁడు ధనువును ఫెళ్ళు మనిపించెను. (జనకున కుండిన సంశయము భంగ మయ్యెను). సీతాదేవి మనస్సుతోఁబాటు ధనువు నాకర్షించెను. పిమ్మట బరశురాముని గర్వముతోఁగూడ ధనువును విరిచెను.(అనగా బరశురాముని గర్వభంగ మయ్యెనని భావము.)

[2]తస్య శబ్దో మహానాసీత్త్రిన్లోకా నప్యపూరయత్,
భూకంపం జనయామాస దళయామాస ఖం తథా.
వార్ధీ న్సంక్షోభయామాస రాక్షసాం శ్చాప్యమర్దయత్,
గిరీ న్సంభేదయామాస పూరయామాస వై దిశః.
ఏవం చండప్రచండోఽభూ త్కోదండధ్వని రద్భుతః. 107-108½

ఆ విల్లును విరుచుటవలనఁగలిగిన గొప్పధ్వని ముల్లోకములందున వ్యాపించెను. భూకంపము కలిగెను. ఆకాశము బ్రద్దలయ్యెను. ఆ ధ్వనివలన సముద్రము లల్లకల్లోల మయ్యెను. రాక్షసుల గుండె లవిసెను. మఱియు నా ధ్వని పర్వతములను భేదించెను. సర్వదిక్కులను బూరించెను. ఇవ్విధముగఁ జండప్రచండమగు నా వింటి ధ్వని యాశ్చర్యకరముగ నప్పుడుండెను.

ద్విధా భగ్నం ధనుస్త త్రాపాతయ ద్రాఘవస్తతః. 109

అనంతరము రామచంద్రమూర్తి రెండువిధములుగ విరిగిన తన చేతిలోని యావింటిని భూమిపైఁ బాఱవేసెను.

గగనే దుందుభిముఖా వాదితాశ్చ సురై స్తదా,
గంధర్వాశ్చ ప్రగాయంతి ననృతు శ్చాప్సరోగణాః.
బ్రహ్మాది దేవతా స్సర్వాః ప్రశశంసు శ్చ రాఘవమ్. 110½

అప్పుడు దేవతలు గగనభాగమున దుందుభులు మొదలగు వాద్యములను వాదింపఁజేసిరి. గంధర్వులు గానములు చేయుచుండిరి. అప్సర స్త్రీలు నృత్యములు చేయుచుండిరి. బ్రహ్మాదిదేవతలందఱు రామచంద్రమూర్తి ననేక విధములుగఁబ్రశంసించుచుండిరి.

మునయ శ్చాశిషం తస్మై ప్రకుర్వంతి ముదాఽన్వితాః,
సర్వత్ర చ తదాఽభూచ్చ జయశబ్దో మహోన్నతః. 111½.

మహర్షులును సంతోషముతో రాముని కాశీర్వాదములఁ జేయుచుండిరి. అంతటను మహోన్నత మగు జయశబ్దము బయలు దేరెను.

వందిమాగధసంఘానాం సూతానాం విజయధ్వనిః,
భేరీమృదంగ సంరావః యువతీ మంగళధ్వనిః,
ఏకవారమభూత్తస్మిన్కాలే రామస్సమంతతః. 112-113

ఆ సమయమున వందిమాగధుల విజయధ్వనులును భేరీమృదంగ ధ్వనులును స్త్రీలమంగళధ్వనులును నొకేపర్యాయము బయలుదేరెను.

విశ్వామిత్రమహర్షే శ్చ జనకస్య చ భూపతేః,
రాజ్ఞ్యా శ్చ భూమిజాయా శ్చ ముదం కో భువి వర్ణయేత్.
సీతాయా ముఖశోభాం తు వర్ణితుం కోఽపి న క్షమః. 114½

విశ్వామిత్ర మహర్షికిని జనకునకును రాణికిని సీతకును గలిగిన సంతోషమును నెవఁడు వర్ణింపగలడు? సీత యొక్క ముఖ శోభను వర్ణించుటకును నెవ్వడును సమర్థుఁడు కాడు.

కోదండధ్వనినా మూర్ఛాం గతా నృపకుమారకాః,
పశ్చా త్స్మృతి మవాప్తా స్తే దనుర్భంగం మృషా వదన్. 115½

ధనువు విరిగినపుడు బయలుదేరిన ధ్వనిచే మూర్ఛితులగు రాజపుత్త్రులు పిమ్మట స్మృతికలిగి లేచి ధనువును రాముఁడు విరుచుట యబద్ధమని కోలాహలము చేయుచుండిరి.

కోలాహలో నృపాణాం తు శ్రుత్వా సౌమిత్రి రాగతః,
ధనుష్ఖండౌ స్వపాణిభ్యా ముద్ధృ త్యాదర్శయ న్నృపాన్. 116½

ఆ రాజపుత్రుల కోలాహలమును లక్ష్మణుఁడు విని వచ్చి విరిగియున్న దనుష్ఖండముల రెండిటిని దన చేతులతో నెత్తి యారాజపుత్రులకుఁజూపించెను. (దీనివలన లక్ష్మణుని బలపరాక్రమములు కూడ వెల్లడి యయ్యెను.)

శతానందానుమత్యా సా భూమిజాఽపి సఖీయుతా,
జయమాలాం సమాదాయ నిర్యయౌ రాఘవాంతికమ్. 117½

పిమ్మటఁబురోహితుఁడగు శతానందుని యానతిచే సీతాదేవియును దన చెలికత్తెలతోఁ గూడి జయమాలికను దీసికొని రాముని సమీపమునకు బయలుదేరెను.

విలసత్కాశసీకాశసూక్ష్మచేలధరా సతీ,
అష్టమీ చంద్రతులితకల్యాణ తిలకాంచితా,
రత్నస్థగితసౌవర్ణ భూషాభూషితకాయయుక్.
వామహస్తం సఖీబాహౌ విన్య స్యాపరహస్తతః,
పుష్పమాలాం దధానా సా లజ్జయా కర్షితా తదా.
పశ్చా ద్రాఘవసంప్రీత్యా చాగ్రతో కర్షితా బలాత్,
మత్తమాతంగగమనా స్వయంవర సుమంటపమ్.
సమాగతా గుణోపేతా ఽ వనిజాతా ముదా ఽన్వితా. 118-121½

గుణవతియగు సీతాదేవి తెల్లుపుష్పమువలె శుభ్రమైన సన్నని పట్టువస్త్రమును ధరించినదై, అష్టమీదినమునందలి చంద్రునివంటి కల్యాణపుబొట్టుచే నొప్పుచున్నదై, రత్నములచేఁగూర్పబడిన సువర్ణాభరణములచే నలంకరింపఁబడిన శరీరము కలదియై, యెడమచేతినిఁజెలికత్తెయొక్క భుజము మీద నుంచి కుడిచేతితోఁపుష్పమాలికను ధరించి సిగ్గు వెనుకకు లాగ రామునియందలి యనురాగము ముందుకు లాగ బలాత్కారముగ మందగమనముతో స్వయంవర మండపమునకు వచ్చెను.

లోకాభిరామం తం రామం సమీక్ష్య జనకాత్మజా,
పశ్యంతీ తచ్ఛవిం చిత్ర ప్రతిమే వావసత్క్షణమ్. 122½

ఆ సీత లోకాభిరాముడగు రామునిఁజూచియు, రాముని దివ్యకాంతిని జూచియు క్షణకాలము చిత్తరువులోని బొమ్మవలె నిశ్చేష్టురాలై నిల్వబడెను.

సఖీ జ్ఞాత్వా తదా సీతాం బోధయామాస విస్మృతామ్,
రామచంద్రగళే మాలాం నిక్షి ప్యాస్మై నమస్కురు. 123½

సీతయొక్క చెలికత్తె యాసంగతినిఁ దెలిసికొని మైమఱచి యున్న సీతను నిటుల బోధించెను. ఓ చెలీ! రామచంద్రుని కంఠము నందు బుష్పమాలిక నుంచి నమస్కరింపుము (అని బోధించెను.).

తత్సఖీబోధితా సీతా లజ్జితా పుష్పమాలికామ్,
జయసంసూచికాం సద్యో రాఘవ స్యాక్షిపద్గళే. 124½

చెలికత్తెచే బోధింపఁబడిన సీత సిగ్గుపడుచు జయసూచకమగు పుష్పమాలికను వెంటనే రామునికంఠమునం దుంచెను.

తదా సుమనసస్తస్మి న్వవృషుః కుసుమావళిమ్,
నిరీక్ష్య సీతారామౌద్వౌ తుతుషుర్మునయ స్తదా. 125½

అప్పుడు దేవతలు పుష్పవర్షమును కురిపించిరి. ఆ సీతా రాములనుఁజూచి మునులు సంతోషించిరి.

సఖీభి శ్శిక్షితా సీతా నానమ ద్రాఘవం భియా,
గౌతమస్య వధూం స్మృత్వా శిరసా రత్నభూషిణా. 126½

సఖురాండ్రచే సీత బోధింపఁబడియు నహల్య జ్ఞప్తికి వచ్చి మణిభూషణములచే నొప్పు శిరముచే రామునకు నమస్కరింపకపోయెను(అనఁగా రాముని పాదస్పర్శచే అహల్యాశిల స్త్రీ యైనటులఁదాను నమస్కరించినపుడు తన శిరోరత్నభూషణమునందలి రాళ్లు రాముని పాదములకుఁదగిలి స్త్రీలయినచోఁదనకు సవతిపోరాటము సంభవించునేమోయని సీత భయపడి రామునకు నమస్కరింపలేదని భావము).

లజ్జా కీర్తి ర్జానకీ చ రాఘవం భేజిరే తదా,
అంత్యాపరిగ్రహా దాద్యాభూపాన్సర్వాం స్తదా వృణోత్,
మధ్యమా సా దిగంతాం శ్చ జగా మా త్మాపరిగ్రహాత్.
అథ సీతా మోదమానా ప్రవివేశ పితు ర్గృహమ్. 127-128½

ఆ సమయమున లజ్జ, కీర్తి, జానకి యను మువ్వురు కన్యలు తనను వరించుటకు రాగాఁ జివరవచ్చిన సీతను రాముఁడు గ్రహించి నందునఁ గోపమువచ్చి మొదటిది యగు లజ్జయను కన్యక రాజుల నందరను వరించెను. రెండవది యగు కీర్తి యను కన్య రాముఁడు తనను వరించలేదని యంతట చాటించుటకో యన నన్నిదిక్కులకు వెళ్ళెను. (అనఁగా సీత రాముని మెడలోఁ బుష్పమాలిక వేయగా రాజులు సిగ్గుపడి రనియు, రాముని కీర్తి దిగంతములవరకు వ్యాపించ ననియు భావము). అనంతరము సీత తన పితృగృహమును బ్రవేశించెను.

యః కరోతి ధను స్సజ్యం స నరపాలో జనకజామాతా,
య స్సజ్యం న కురుతే తస్యా ప్యాసీ చ్ఛ జనకజా మాతా. 129½

ఎవఁడు ధనువు నెక్కు పెట్టెనో వానికి జనకజామాతృత్వము (జనకుని యల్లుడగుట)సంభవించెను. కాని ధనువు నెక్కు పెట్టని వానికిఁగూడ జనక

జామాతృత్వము సంభవించుట యాశ్చర్యము. (విల్లెక్కు పెట్టలేనివారలు జనకజను(సీతను) మాతృభావముతోఁ జూచిరని భావము.)

అథ దుష్టనృపాలా స్తు మంత్రం చక్రుః పరస్పరమ్,
అద్య యుద్ధ్వా విజేతవ్య శ్శ్రీరామోఽయం రణాంగణే,
యదా రామం బాణభిన్నం పశ్యామః పతితం రణే.
కృతకృత్యా భవిష్యామ స్తదా సర్వే వయం నృపాః,
తదాఽస్మ దవమానస్య విముక్తి రపి సంభవేత్. 130-132

అనంతరము దుర్బుద్ధి కల రాజపుత్రులు పరస్పర మిట్లాలోచించిరి. ఇప్పుడు శ్రీరామునితో మనము యుద్ధముచేసి జయింప వలయును. ఎప్పుడు రాముఁడు బాణభిన్నుఁడై రణాంగణమునందుఁ బతితుఁడగునో యప్పుడు మన మందరము కృతకృత్యుల మగుదుము. అప్పుడు మన యవమానమునకు విముక్తియును సంభవించును.

తేషాం మధ్యే కేచి దూచు ర్నృపా స్తాన్ దుష్టమానసాః
నిరుంధంతు త్వరం సీతాం రాఘవౌ బంధయంతు తౌ,
జనకస్తు సహాయ శ్చేద్బంధయంతు చ మైథిలమ్. 133½

వారిలోఁగడు దుష్టాత్ములగు కొందఱు రాజు లిటులఁ బలికిరి. సీతను శీఘ్రముఁగా నడ్డగింపుఁడు. రామలక్ష్మణులను వెంటనే బంధింపవలయును. జనకుఁడు రామలక్ష్మణులకు సహాయముగా వచ్చు నెడ నా జనకునిఁగూడ బంధింపుడు.

తదా సుమతయో భూపాస్త్వాహు ర్దుర్మంత్రిణో నృపాన్,
దుర్ముహూర్తే భవంత స్తు సదనేభ్యో వినిర్గతా.
యుష్మాక మస్మి న్సమయే విజయో న భవే ద్ధ్రువమ్. 134-135

అప్పుడు మంచిబుద్ధి కల రాజులు కొందఱు దురాలోచన చేయుచున్న రాజులతో నిటులఁ జెప్పిరి. మీర లందఱును దుర్ముహూర్తములో గృహములనుండి బయలుదేరితిరి. లేనిచో నిట్లు పరాభవము కలుగదు. కాన నీ సమయములో మీకు జయము కలుగుట దుర్లభము.

అస్మాకం తు బలం వీర్యం మర్యాదా పౌరుషం తథా,
ధనుర్భంగేన సహితం భగ్నమే వేతి మన్యతామ్. 136

ఇదియునుగాక మన బలము వీర్యము మర్యాదయు పౌరుషము నివన్నియు ధనుర్భంగముతోగూడ భగ్నములయ్యె ననియే తలంపవలయును.

మద మీర్ష్యాం క్రుధం త్యక్త్వా ముదాఽ పశ్యత రాఘవమ్,
లక్ష్మణక్రోధదావాగ్నౌ భవంతో మాపతంతు చ. 137

ఓ రాజపుత్త్రులారా! మనము ఈర్ష్య, కోపము అను వీనిని విడిచిపెట్టి నేత్రోత్సవ మగునటుల రామునిఁ జూడుడు. మీరలు లేనిపోని విరోధభావమును వహించి లక్ష్మణుని కోపమను కార్చిచ్చులో బడకుండ నుందురుగాక!

గరుత్మతా యథా సర్పాః పంచాస్యేన యథా గజాః,
తథా సౌమిత్రిణా యూయం నిహతా స్స్యు ర్న సంశయః. 138

గరుత్మంతునితో విరోధము పెట్టికొని సర్పములు హతమయినట్లును, సింహముతో విరోధించి యేనుగులు హతమయినట్లును, మీరలు లక్ష్మణునితో విరోధించిన హతు లగుటకు సందియము లేదని సజ్జనులు చెప్పిరి.

సౌమిత్రి రరుణే నేత్రే కృత్వా సంఘూర్ణయం స్తతః,
అనుజ్ఞాం దేహి మే భ్రాత ర్నిహంతుం దుష్టభూపతీన్.
భ్రాతరం పృష్టవా నేవం రుద్ధ స్తూష్ణీ మువాస సః. 139½

అనంతరము లక్ష్మణుఁడు నేత్రముల నెఱ్ఱచేసి త్రిప్పుచు రామునితో అన్నా! ఈ రాజులు దురాలోచనాపరులై యున్నారు. వీరిని హతము చేయుటకు నా కనుజ్ఞనిమ్ము అని యన్న నడుగఁగా నా రామచంద్రమూర్తి లక్ష్మణునిఁ దొందర పడకుము అని యడ్డగింపఁగా నూరకుండెను.

తదా దుర్మతయో భూపా బోధితా స్స న్నృపాలకైః,
సాకేతగమనే రామం నిరుంధ్మ ఇతి మంత్రణం,
కృత్వా పునస్తతో జగ్ము ర్యథా స్థానం యథాగతమ్. 140-141

అప్పుడు దుర్బుద్ధి కలరాజులు సద్బుద్ధి కలరాజులచే బోధింపఁబడి, 'రాముఁడయోధ్యకు వెళ్ళు సమయమున మధ్యమార్గమున నిరోధించుదము' అని యాలోచించి తమతమ తావులకు వెళ్ళిపోయిరి.

అథాఽగత్య మునిం నత్వా ప్రా హేదం వచనం నృపః,
రాఘవ స్తు బభంజేదం భవదాశీర్బలా న్మునే!

ఇతఃపరం తు కర్తవ్య మాజ్ఞాపయ మహామునే! 142½

అనంతరము జనకభూపాలుఁడు విశ్వామిత్రునియొద్దకు వచ్చి యిటులఁ బలికెను. ఓ విశ్వామిత్రమహామునీ! నీ యాశీర్వాదబలముచే రాముఁడు ధనువును విరిచెను. ఇటుపిమ్మటఁ జేయఁదగిన పని నాజ్ఞాపింపుము.

తచ్ఛ్రుత్వా వచనం ప్రాహ మైథిలం కౌశికోఽపి సః,
మైథిల! శ్రుణు మే వాక్యం వివాహ స్తు ధనుర్వశః,
యదాఽభవ ద్ధనుర్భంగ స్తదా పరిణయోఽప్యభూత్. 143-144

ఆ వాక్యమును విని విశ్వామిత్రుఁడు జనకునితో నివ్విధముగఁ జెప్పెను. ఓ రాజా! వివాహము ధనుర్వశ మయినది. ఎప్పుడు రాముఁడు విల్లు నెక్కుపెట్టెనో యపుడు వివాహ మయినట్లే భావింపవలయును.

తథాఽపి త్వత్కులాచారో యథా వర్తత మైథిల!
శతానందం గురుం పృష్ట్వా తథా త్వం కురు సత్వరమ్.
దూతం ప్రేషయ సాకేతం వితీర్య శుభపత్రికామ్,
యథా ద్రుతం సమాగచ్ఛేత్పురా ద్దశరథో నృపః. 145-146

అయినప్పటికి నీ కులాచార మెట్లున్నదో యావిధముగ నీ పురోహితు నడిగి వివాహమహోత్సవమును జరుపుము. దశరథుఁడు సపరివారముగ శీఘ్రముగ వచ్చునటుల శుభపత్రిక నిచ్చి యయోధ్యకు దూతనుఁ బంపుము.

ఇతి కౌశికసందిష్ట స్తథే త్యుక్త్వా నృపోత్తమః,
ప్రేషయామాసచ తదా దూతాన్ దశరథాంతికమ్. 147

ఈ విధముగఁ గౌశికునిచే నాజ్ఞాపింపఁబడి జనకుఁడు నవ్విధముగనే పంపెద నని చెప్పి దశరథుని సమీపమునకు శుభపత్రిక నిచ్చి దూతలను బంపెను.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే
షోడశ స్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్యరామాయణమున బాలకాండమున ద్వితీయభాగమునఁ
బదునాఱవసరము ముగిసెను.

✦ ✦ ✦ ✦ ✦ ✦

అథ దూతా ద్రుతం గత్వా శ్రీరామశుభసూచికామ్,
పత్రికాం పుత్రమోహాయ దదు ర్దశరథాయ తే. 1

అనంతరము జనకుని దూతలు సాకేతపురమున కేగి పుత్రమోహము కల దశరథమహారాజునకు సీతాకల్యాణసూచక మగు శుభలేఖ నందఁజేసిరి.

స్వయం జనకదూతాశ్చ సందేశం చ న్యవేదయన్,
సంధేశం జనక స్యేమం మహారాజ! నిశామయ. 2

ఆ జనకదూతలు శుభలేఖ నిచ్చుటయేకాక స్వయముగఁగూడ జనక సందేశమును దశరథున కిటుల వినిపించిరి.

పూర్వం ప్రతిజ్ఞా విదితా వీర్యశుల్కా మ మాఽఽత్మజా,
గృహీతా తవ పుత్రేణ రామే ణామిత తేజసా.
ధనుష స్తోటనా త్తస్మా ద్భవా నాగత్య సేనయా,
పుత్రాభ్యా మృషిభిస్సార్ధం వివాహం కారయ ప్రభో! 3-4

ఓ రాజా! నాకొమరితయగు సీతయొక్క వివాహవిషయమై పూర్వము నేను చేసిన శివధనురారోపణరూపమగు పణము నీకుఁ దెలిసియే యుండును. అమిత తేజస్సుకల నీ కొమరుఁడగు రాముఁడు శివధనువు నెక్కు పెట్టినందున సీతను జేపట్ట నర్హత కలవాఁడయ్యెను. కాన నీవు పుత్రమిత్ర పరివారముతోఁగూడ వచ్చి యీ సీతారామ వివాహమహోత్సవమును నెఱవేర్పఁబ్రార్థించుచున్నాఁడ నని జనకుఁడు మీకుఁ జెప్పుమనెను. (అని దూతలు చెప్పిరి.)

తేషాం త ద్వచనం శ్రుత్వా దృష్ట్వా చ శుభపత్రికామ్,
తదాఽఽవద ద్దశరథః పురోహితముఖా న్ప్రతి. 5

దశరథమహారాజు జనకదూతల వాక్యమును విని శుభపత్రికనుఁ జూచియు, వసిష్ఠుఁడు మొదలగువారలను గూర్చి యివ్విధముగఁ బలికెను.

జానక్యా రామచంద్రస్య వివాహం ప్రవదం త్యమీ,
రోచతే భవతా మేత ద్యది యోగ్యం భవే దిహ. 6

ఓ వసిష్ఠాది పురోహితులారా! మంత్రులారా! ఈ జనకదూతలు సీతారాముల వివాహవిషయమై యిట్లు ప్రశంసించుచుండిరి. మీ కందరకు నిష్టమైనచో మఱియు జనకుని సంబంధము యోగ్యమని తోచినచోఁ జెప్పుఁడనియెను.

ఊచుశ్చ మంత్రిణ స్సర్వే వసిష్ఠశ్చ మహామనాః,
వివాహః క్రియతాం రాజన్! జనకేషు న సంశయః. 7

వసిష్ఠుఁడును మంత్రులు నైక కంఠ్యముతో జనకుని సంబంధము యోగ్య మనియు వివాహము చేయు మనియు దశరథునితోఁజెప్పిరి.

ఆనందాశ్రూణి తత్యాజ నేత్రాభ్యా మజపుత్రకః,
శ్రుత్వా సర్వే శుభాం వార్తాం మహానంద యుజోఽభవన్. 8

అప్పుడు దశరథుఁడు బ్రహ్మానందము నొంది యానందబాష్పములనుఁ గన్నులవెంట విడుచుచుండెను. ఈ శుభవార్త నందరును వినినవారై మహానందము నొందిరి.

భరతోఽపి నిశ మ్యాప్తవాక్యా ద్భ్రాతృశుభం తదా,
పులకాంచితగాత్రోఽభూ ద్బ్రహ్మానందగతో యథా. 9

భరతుఁడును తన యన్నయగు రాముని కల్యాణమహోత్సవమును నాప్తులవలన విని బ్రహ్మానందమునుఁబొందినవాడువలె రోమాంచితమగు దేహము కలవాఁడయ్యెను.

స్వపుత్రశుభవార్తాం తాం శ్రుత్వానందమహోదధౌ,
నిమగ్నా కోసలసుతా తన్ముదం వర్ణయే త్తు కః. 10

తన పుత్త్రుని శుభవార్తను విని కౌసల్య యానందసముద్రమున మునిగిపోయెను. ఆ కౌసల్యయొక్క సంతోషము నెవఁడు వర్ణింపఁగలడు?

తతో దశరథ స్సర్వా న్ప్రేరయామాస నాగరాన్,
నిర్గంతుం మిథిలాం బంధుమిత్రభృత్యపురోహితాన్. 11

అనంతరము దశరథుఁడు, బంధుమిత్రపురోహితభృత్య జనులను పురవాసులను నందరిని మిథిలాపురమునకు బయలుదేరఁ బ్రోత్సహించెను.

దివసే శుభ నక్షత్రే ప్రస్థాన మకరోన్నృపః,
గజానా మయుతం చైవ వాజినాం నియుతం తథా,
రథా షష్టిసహస్రాణి దశలక్షం చ పత్తయః,
నర్తకా వారముఖ్యాశ్చ గాయకాశ్చ సహస్రశః.
కోశాధ్యక్షాః ప్రయాతా వై ధనైః పుష్కలరాశిభిః,
నిర్గతా నగరా త్సర్వే జనా మంగళపాణయః.
పురంధ్ర్య శ్శుభవస్త్రా శ్చ కలశై ర్మూర్ధ్ని చాస్థితైః
గాయం త్యశ్చ వివాహస్య మంగళాని వినిర్గతాః. 12-15

అనంతరము దశరథుఁడు శుభనక్షత్రయుక్త మగు దినము నందుఁ బ్రయాణముచేసెను. పదివేల యేనుగులు, లక్ష గుఱ్ఱములు, నరువదివేల రథములును, బదిలక్షల కాల్బలమును మిథిలకు బయలుదేరిరి. మఱియు నర్తకులును, వేశ్యలును, గాయకులును వేలకొలఁది బయలుదేరిరి పుష్కలమైన ధనరాసులతో ధనాధ్యక్షులు పయనమైరి. స్త్రీలు శుభ్రమైన చీనాంబరములను ధరించి పూర్ణ కలశములను శిరములయం దుంచుకొని మంగళగీతములనుఁ బాడుచు బయలుదేరిరి.

ఏవం దశరథో రాజా సబంధు స్ససుహృజ్జనః,
సోపాధ్యాయ స్ససైన్య శ్చ రథారూఢో సపుత్రకః,
సదారో నిర్గతో మార్గే నీత్వాదినచతుష్టయమ్,
పంచమేఽహని వైదేహపురీం ప్రతి సమాయయౌ. 16-17

ఈ ప్రకారము దశరథమహారాజు బంధుమిత్రపరివారములతోఁడను, బురోహితులతోడను, బుత్రులతోడను, భార్యలతోడను రథారూఢుడై బయలుదేరి మధ్యమార్గమున నాలుగుదినములుఁ గడపి యైదవదినమున మిథిలాపురమునకు వచ్చెను

సమాగతం దశరథం శ్రుత్వా రాజా ముదాన్వితః,
ప్రత్యుజ్జగామ జనక శ్శతానందపురోధసా.
నేతుం గజం పురస్కృత్య సమస్తైర్బాంధవాదిభిః. 18½

జనకమహారాజు దశరథుఁడు తన పురసమీపమునకు వచ్చుచున్న సంగతి దెలిసికొని యా రాజును దీసికొని వచ్చుటకు సంతసముతో శతానందుఁడను పురోహితునిఁదన బంధుమిత్రాదులను వెంటనిడుకొని యొక మదపుటేనుగును ముందుంచుకొని దశరదుని కెదురుగా వచ్చెను

రథా దుత్తీర్య రాజాఽపి వసిష్ఠాదిభి రన్వితః,
జనకాభిముఖ శ్చాగా న్మహానందనిమగ్నహృత్. 19½

దశరథుఁడును తనకభిముఖముగా వచ్చుచున్న జనకునిఁజూచి రథమునుండి దిగి వసిష్ఠాదులతోఁగలిసి జనకున కభిముఖముగా మహాసంతోషముతో వచ్చెను.

ననామ జనకో రాజా వృద్ధం దశరథం నృపమ్,
స తం దోర్భ్యాం పరిష్వజ్య క్షేమం పప్రచ్ఛ మైథిలమ్. 20½

జనకుడును వృద్ధుడైన దశరథమహారాజునకు నమస్కరింపగా నా దశరదుఁడును జనకుని జేతులతో గౌగిలించుకొని క్షేమము నడిగెను.

సారథ్యం చ స్వయం కుర్వ న్సంస్థా ప్యాజసుతం రథే.
గృహే తం వేశయామాస జనకోఽత్యంత శోభితే,
సేనాం నివేశయామాస పురస్య నికటే నృపః. 21-22

పిమ్మట జనకుఁడు దశరథుని రథమునందుఁ గూర్చుండబెట్టి తాను స్వయముగ రథసారథ్యమునుఁ జేయుచు దీసికొని వెళ్ళి మిక్కిలి శోభాయమానమైన యొక భవనమునందు బంధుమిత్రాది సమేతముగ నద్దశరథుని బ్రవేశపెట్టెను. దశరథుని సైన్యమునంతనుఁ దన పుర సమీపములోఁ బ్రవేశపెట్టెను.

రాఘవో లక్ష్మణ శ్చాథ పితురంతిక మాగతౌ,
భ్రాతరౌ రాజరాజ స్యాగ్రహిష్టాం చరణౌ పితుః.
పుత్రౌ సంకృష్య రాజాఽపి దోర్భ్యాం కృత్వా తు వక్షసి
స్నాపయామాస తౌ ప్రేమ్ణా నేత్రాభ్యాం వారిబిందుభిః. 23-24

అనంతరము రామలక్ష్మణులు తండ్రి సమీపమునకు వచ్చినవారలై తండ్రిపాదములకు నమస్కరించిరి. దశరథుఁడును పుత్రులను గౌగిలించుకొని ప్రేమచే నానందబాష్పములచే వారిని స్నానము చేయించెను.

ఏతస్మి న్సమయే త త్రాయాంతం వీక్ష్య చ కౌశికమ్,
ఉత్థాయ పాదౌ జగ్రాహ విశ్వామిత్రస్య రాజరాట్. 25

ఈ సమయమున నచ్చటకు వచ్చుచున్న విశ్వామిత్రునిఁజూచి దశరథుఁడు తొందరగ లేచి యెదురుగ వెళ్ళి యా మునిపాదములకు నమస్కరించెను.

కౌశికో ఉవాచ తం భూపం తదా దశరథం వచః,
పుత్రౌ గృహ్ణీష్వ రాజేంద్ర! న్యాసభూతౌ సమర్పితౌ. 26

విశ్వామిత్రుఁడును దశరథుని గూర్చి యివ్విధముగఁ బలికెను. ఓ దశరథా! నాకు నీవప్పగించిన నీ పుత్రులను దిరిగి నీకప్పగించుచున్నాను. గ్రహింపుము.

తథా దశరథః ప్రాహ విశ్వామిత్ర మిదం వచః,
కృపయా తవ విప్రేంద్ర! సంబంధో హీదృశో ఉభవత్.
పరోపకారిణ స్సర్వే సాధన స్సమదర్శినః. 27½

అప్పుడు దశరథుఁడు విశ్వామిత్రునితో నివ్విధముగఁ బలికెను. ఓ బ్రహ్మర్షి! విశ్వామిత్రా! నీకృపచేతనే నాకు జనకుని సంబంధ బాంధవ్యము లభించెను. మీవంటి సత్పురుష లందరు సదా పరోపకార స్వభావము కలవారును సమదర్శులును కదా!

ఇతి సంభాషమాణౌ తౌ పరస్పర మలం ముదా,
కౌశికాజసుతౌ తస్మి న్విశ్రాంతి భవనే స్థితౌ. 28½

ఈ ప్రకారముగ దశరథ విశ్వామిత్రులు పరస్పరము సంతోషముతో నిష్టాగోష్ఠిమాటలు మాట్లాడుకొనుచు నా విడిదిగృహమున నుండిరి.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే,
సప్తదశస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయభాగమునఁ
బదునేడవ సర్గము సమాప్తము.

✦✦✦✦✦✦

అష్టాదశ సర్గః - పదునెనిమిదవ సర్గ

[1]ఆజ్ఞాపయామాస చైవం మైథిలోఽథ స్వసేవకాన్,
పురాలంకరణం తూర్ణం భవంతః కారయం త్వితి. 1

అనంతరము జనకమహారాజు ఈ క్రిందివిధముగఁ బురము నలంకరించునటులఁ దన సేవకుల నాజ్ఞాపించెను.

ఉచ్ఛ్రీయంతాం పతాకాః ప్రతినృపతిపథం సౌధవీథీషు చిత్రా
స్సిచ్యంతాం రాజమార్గాః కుసుమచయయుతై రంబుభి శ్చందనాఢ్యైః
ధూప్యంతాం ధూపసారైర్మణిరుచిర గృహ ప్రాంగణాని ప్రకామం
లింపంతాం ద్వారవేద్యో మృగమదకలితై స్సాంకవై ర్గంధపంకైః.

సన్నహ్యంతాం తోరణానాం శ్రేణయః ప్రతిమందిరమ్,
కల్ప్యతాం రంగవల్ల్యశ్చ ద్వారదేశేషు మౌక్తికైః. 2-3

ప్రతి రాజమార్గమునందును, మేడలయందును, విచిత్రములైన జెండాలు కట్టఁబడునట్లును, రాజమార్గము లన్నియు మంచిగంధపు నీటితోఁదడిపి పుష్పములు చల్లబడునట్లును, మణులచే నిర్మింపఁబడిన భవనముల ముందు నగరుధూపములు వేయఁబడునట్లును, ద్వారములకుఁ గస్తూరిఁ బూయునట్లును, ప్రతిమందిరమున ముత్యాలతోరణములు కట్టునట్లును, ద్వారభాగములయందు ముత్యములతో రంగవల్లులు పెట్టునట్లును. (ఆజ్ఞాపించెను).

తచ్ఛ్రుత్వా సేవకా స్సద్య స్త థేత్యుక్త్వా గతాస్తథా,
కారయంతి స్మ భృత్యై స్తత్పురాలంకరణం ద్రుతమ్. 4

ఆ జనకుని వాక్యమును సేవకులు విని యా విధముగనే చేయించెదమని చెప్పి వెంటనే వెళ్ళి యవ్విధముగనే నౌకరులచేఁ బురమును నలంకరింపఁ జేయుచుండిరి.

అథ కాంశ్చి త్సమాహూయ చిత్రకర్మవిశారదాన్,
నియుక్తవా న్స్వభవన మలంకర్తుం చ మైథిలః. 5

1. కవిః

అనంతరము జనకమహారాజు రంగుపనులను జేయువారలనుఁ గొందఱనుఁ బిలిచి దనభవనము నలంకరింప నాజ్ఞాపించెను.

కిం చ కర్తు మలంకర్తుం కల్యాణం మణ్డపం చ తాన్,
తదా నియుయుజే రాజా జనక శ్చిత్రకారకాన్. 6

మఱియు జనకుఁడు, కల్యాణమండపమును నేర్పరచి దాని నలంకరించుటకును నాచిత్రకారులనే నియమించెను.

తే ద్రుతం సమలంకృత్య భవనం జనకస్య వై,
కల్యాణమండపం చక్రు శ్చలంచక్రు శ్చ నైకధా. 7

ఆ చిత్రకారులు జనకుని భవనమును బాగుగ నలంకరించి కల్యాణమండపము నేర్పరచి యా మండపమును ననేక విధములుగా నలంకరించిరి.

తద్బ్రహ్మణ స్సభాస్థానం ధిక్కృత్యాఽసీచ్ఛ మణ్డపః,
దేవతామునయ స్తస్మి న్మణ్డపే పక్షిణ స్తథా.
కృత్రిమా శ్చిత్రకారై స్తు నిర్మితా బహుశోఽవసన్
ఇంద్రనీలమణీనాం చ ముక్తానాం చ సుతోరణైః.
పద్మరాగాదిగుచ్ఛైశ్చ మణ్డప స్సమలంకృతః,
మంగళార్థై స్స్వర్ణకుంభైః రత్న స్తంభై ర్ధ్వజై స్తథా.
రత్నదీపై శ్చాందినీభి ర్మణ్డప స్సమలంకృతః. 8-10½

ఆ కల్యాణమండపము బ్రహ్మదేవుని సభాస్థానమును ధిక్కరించి యుండెను. ఆ మండపమునందుఁ గృత్రిమములగు దేవతలను మునులను బక్షులను విచిత్రముగఁ జిత్రకారులు నిర్మించిరి. మఱియు నామండపము ముత్యాల తోరణములచేతను, నింద్ర నీలమణి తోరణములచేతను, బద్మరాగమణుల గుత్తులచేతను నలంకరింపఁ జేయఁబడెను.

మఱియు నమ్మండపము మంగళార్థకమయిన సువర్ణకలశములచేతను, రత్న స్తంభములచేతను, ధ్వజములచేతను, రత్నదీపములచేతను, చాందినీలచేత నలంకరింపఁబడెను.

జనకస్య గృహే యాదృ గలంకార స్తు దృశ్యతే,
ప్రతి గేహం తథా పుర్యామలంకారస్తు దృశ్యతే. 11½

జనకుని గృహమునం దెట్టి యలంకారము కన్పడుచుండెనో పురమున ప్రతిగృహమునం దట్టి యలంకారము కన్పడుచుండెను.

తస్మి న్పురే మహాలక్ష్మీ ర్మాయికం రూప మాశ్రితా,
ప్రతిగేహం సంచరంతీ మోదమానా ఉవసత్తదా. 12½

ఆ మిథిలాపురమునందు లక్ష్మీదేవి మాఋరూపముతో ప్రతి గృహమున సంచరించుచు సంతోషించుచుండెను.

రాజభృత్యై రలంకార స్తత్పురే కారితో ఽ ధికః,
న కో ఽ పి క్షమతే భూమ్యాం వర్ణితుం తత్పుర శ్రియమ్. 13½

రాజభృత్యులు మిథిలాపురమునంతను బాగుగ నలంకరింపఁజేసిరి. ఆ పుర వైభవమును వర్ణించుటకు భూమిపై సమర్థుడెవ్వడును లేడని చెప్పవచ్చును.

గ॥ మిథిలా నానాపతాకోపశోభితా, వివిధ ప్రాసాద గోపుర దేవతాయతనోపశోభితా, పరస్పర కేళిచతురయువతి జనానుకీర్ణాచోశీరవిరచితమహాప్రపా, వివిధ పణ్యోపశోభితరథ్యా, తత్ర బ్రహ్మఘోషోపశోభితమఠా, ప్రతిమందిరం మీమాంసాది వ్యాఖ్యాన సంపాదసీమాధ్యయనా, సుపుణ్యాహవిగ్రంథ సామాది స్వర పద క్రమ శ్రుతి బ్రాహ్మణవాటికా, మృదులవసనతాంబూల రక్తదంతచ్ఛదకామినీ సంజ్ఞానివారిత కఠినవచనకరజనా, వివిధోపాయనాహరణ కరజనోపశోభితామాలాకార సహస్రోపశోభితా, పుణ్యాసవసముల్లస న్మందిరా, తత్రతత్ర విచిత్ర తోరణా, విశుద్ధవీథికాశోభతే స్మ. 14½

(పురవైభవము వర్ణింపఁబడుచున్నది) ఆ మిథిలాపురము జెండాలచేతను, ననేకములగు పురప్రాసాద దేవాలయములచేతనుఁ బ్రకాశించు చున్నదియును, బరస్పరక్రీడలయందుఁ జతురత కల స్త్రీ పురుషులచే వ్యాప్త మైనదియును, వట్టివేళ్ళచే నిర్మింపబడిన పందిళ్ళు కలదియును, అనేక వస్తుసమృద్ధిచే నొప్పుచుండిన బజారులు కలదియును, వేద ఘోషములచే శోభించు మఠములు

కలదియును. మీమాంసాది వ్యాఖ్యాన మవధిగాఁ గల యధ్యయనము కల మందిరములు కలదియును, పుణ్యప్రదమగు హోమద్రవ్యములు, సుగంధము, సామగానము, పదక్రమములు మొదలగువానిచే నొప్పుచుండిన బ్రాహ్మణవాటికలు కలదియును, మృదువస్త్రములు ధరించినట్టియు, తాంబూలచర్వణముచే నెఱ్ఱనైన యధరోష్ఠము కలిగి నట్టియు స్త్రీలచే నొప్పుచున్నదియు, బిగ్గరగా మాట్లాడువారిని సంజ్ఞలచే నివారించు భృత్యజనముచే రాజిల్లుచున్నదియు, కానుకలను దీసికొనివచ్చిన యితరజనులచే శోభించునదియును, ననేకులగు మాలాకారులచే (పూలదండలను జేయువారలచే) నొప్పుచుండు నదియు, ననేకములగు మద్యవస్తువులచే నొప్పు గృహములు కలదియును, నచ్చటచ్చట విచిత్ర తోరణములు కలదియు, పరిశుద్ధవీథులు కలదియు నై ప్రకాశించుచుండెను.

కిం చ చూతప్రవాళై శ్చ రచితా మాలికా శ్శుభాః,
భవనద్వారభాగేషు రంభాస్తంభాః పరిష్కృతాః,
సుగంధిభిర్జలైస్సిక్తా రాజమార్గాస్స్వలంకృతాః. 15-16

ఇదియునుంగాక పురమునందలి గృహద్వారములయందు లేత మామిడి చిగుళ్లచేఁ దోరణములు కట్టఁబడెను. అరటి స్తంభములు ద్వారములయొద్ద నలంకరింపఁబడెను. రాజమార్గములు సుగంధ జలముచేఁ దడుపఁబడి యలంకరింపఁబడెను.

క్వణంతి మురజాః పుర్యా మామంద్రధ్వనయో బహు,
తంత్రీవరా శ్చ సర్వత్ర మూర్ఛంతి నృపవేశ్మసు.
సింజానరత్న భూషాభి ర్నృత్యంతి గణికాస్తథా. 17½

ఆ పురమునం దంతటను మృదంగధ్వనులు గొప్పగ వినఁబడుచుండెను. రాజగృహములయందు వీణాధ్వనులు వ్యాపించుచుండెను. వేశ్యలు రత్నాభరణములు ధ్వనించునటుల నృత్యములఁ జేయుచుండిరి.

ధూపై రాగరవై రాసీ దబ్దభ్రాంతి ర్నభ స్యలమ్,
సమున్నద్ధస్ఫుర ద్రత్నతోరణ ప్రభయా పునః,
తత్ర సంజాయతే భ్రాంతిర్మ హేంద్ర ధనుషస్స్వలమ్. 18-19

ఆ పురమునందలి యగరుధూపములచే నాకసమున మబ్బుపట్టెనా యనెడి భ్రాంతి కలుగుచుండెను. మేడల పైభాగమునఁ గట్టఁబడిన

రత్నతోరణముల కాంతిచే నాకాశమున నింద్రధనుస్సు బయలు దేరినదేమో యను భ్రాంతి కలుగుచుండెను.

అథ మైథిలభూపాల శ్శతానందపురస్సరః,
నృపం దశరథం ప్రాప్య ప్రా హేదం వచనం మహత్. 20

ఇవ్విధముగఁ బురము నలంకరించిన పిదప జనకుఁడు తన పురోహితుఁడగు శతానందునితోఁగూడ బయలుదేరి దశరథుని సమీపమునకు వచ్చి యిటుల నారాజుతోఁ బలికెను.

సీతాం రామాయ భద్రం తే ఊర్మిళాం లక్ష్మణాయ చ
దదామి పరమప్రీతో వధ్వౌ తే నృపపుంగవ! 21

ఓ రాజా ! రామునకు సీతను, లక్ష్మణునకు నాయౌరసకన్య యగు నూర్మిళను నీకుఁ గోడండ్రనుగా నిచ్చెదను.

మఖా హ్యద్య మహాబాహో! పరశ్వః ఫల్గునీ భవేత్,
ఫల్గున్యా ముత్తరే రాజన్! తస్మిన్వైవాహికం కురు. 22

ఓ రాజోత్తమా! నేఁడు మఖానక్షత్రము. ఎల్లుండి యుత్తరా నక్షత్రము. కాన నాయుత్తరానక్షత్రయుక్త దినముననే వివాహము చేయ నంగీకరింపు మనియెను.

త ముక్తవంతం వైదేహం విశ్వామిత్రమహామునిః,
ఉవాచ వచనం వీరం వసిష్ఠసహితో నృపమ్. 23

ఆ ప్రకారము చెప్పుచున్న జనకునితో నచ్చటనున్న విశ్వామిత్రుఁడు వసిష్ఠునితో సంప్రతించి యిటులఁబలికెను.

భరతస్య కుమారస్య శత్రుఘ్నస్య చ ధీమతః,
కుశధ్వజస్య రాజర్షే! రూపేణాప్రతిమం భువి,
సుతాద్వయం నరశ్రేష్ఠ! పత్న్యర్థం వరయామహే. 24½

ఓ రాజోత్తమా! కుశధ్వజుని పుత్రికల నిర్వురను భరతున కొకతెను, శత్రుఘ్నునకు రెండవదాని నిచ్చి యా వివాహములు కూడఁ జేయుమని

మేము కోరుచుంటిమి. (అని విశ్వామిత్రుఁడు పలికెను). (ఇటులఁ గోరుటకు కారణ మేమనగాఁ బెద్దవా డగు భరతునకు వివాహము కాకుండగఁజిన్న వాఁడగు లక్ష్మణునకు వివాహము కూడదు కాన నట్లు కోరిరి).

జనక స్తద్వచ శ్శ్రుత్వా ప్రాహ తౌ మునిపుంగవౌ,
ఏవం భవతు భద్రం వః కుశధ్వజసుతే ఇమే,
పత్న్యౌ భజేతాం సహితౌ శత్రుఘ్న భరతా వుభౌ. 25-26

జనకుఁడా వాక్యమును విని నాతమ్ముఁడగు కుశధ్వజునిఁగూతులగు మాండవీ శ్రుతకీర్తులను భరతశత్రుఘ్నులకు నిచ్చుటకు నాకు సమ్మతమే.

ఏకాహ్నా రాజపుత్రీణాం చతస్రూణాం మహామునే,
పాణీ న్గృహ్ణంతు చత్వారో రాజపుత్రా మహాబలాః. 27

ఓ మహామునీ! దశరథపుత్రులకు నల్వురకును నొకదినముననే పాణిగ్రహణములు జరుగవలయు ననెను.

జనకస్య వచ శ్శ్రుత్వా విశ్వామిత్రో ఽ వద న్నృపమ్,
*సదృశో ధర్మసంబంధ స్సదృశో రూపసంపదా.
ఇత్యేవం తత్కులద్వంద్వం శ్లాఘయామాస కౌశికః. 28½

జనకుని వాక్యమును విని విశ్వామిత్రుఁడు సంతసించి యా రాజుతో నిటులఁబలికెను. వధూవరులకు *కులశీల వయోరూపాదులు సర్వవిధములఁ

---

*సదృశ ఇతి విశ్వామిత్ర వచనేన కులశీలపరీక్షాపూర్వకం వధూవరయోః కులశీల వయో రూపసంపన్నయో రేవ వివాహః కర్తవ్య ఇతి సూచితమ్. తథాచ యమః-'కులం చ శీలం చ వపుర్వయ శ్చ విద్యాం చ విత్తం చ సనాథతాంచ, ఏతా న్గుణా న్సప్తపరీక్ష్య దేయా కన్యా బుద్ధై శ్శేష మచింతనీయం' ఇతి.

*కులశీల రూపాదులు సమానముగా నున్నవని చెప్పుటచే కులశీలపరీక్షా పూర్వకముగా కులశీల వయోరూపసంపన్నులగు వధూవరులకే వివాహము చేయవలయునని సూచితమగు చున్నది. స్మృతి యందు నట్లే చెప్పబడినది కులము శీలము వయస్సు ఆకారము విద్య ధనము దక్షత యను నీయేడు గుణములనుఁ బరీక్షించి కన్య నీయవలయును మిగిలినవి అచింత్యములు.

దగియున్నవి. మీర లిర్వురును వియ్యమునుఁ బొందుట తగియున్నదని కౌశికుఁడు ఉభయుల వంశములను కొనియాడెను.

తదా దశరథః ప్రాహ మైథిలం నృపసత్తమమ్. 29

అప్పుడు దశరథుఁడు జనకమహారాజుతో నిటులఁబలికెను.

అనుగ్రహో మ య్యధునా భవద్భ్యాం
సహోదరాభ్యాం సమదర్శి రాజన్,
ఇతి స్తువ న్మైథిల రాజవర్యం
సన్మానయామాస తదాఽజపుత్రః. 30

ఓ రాజా! నా యందిపుడు మీ సోదరు లిర్వురును మిక్కిలి యనుగ్రహమునుఁ జూపితిరి - అని జనకుని స్తుతించుచు దశరథుఁడు విశేషముగా నమ్మైథిలుని సన్మానించెను.

వసిష్ఠకౌశికానుజ్ఞాం లబ్ధ్వా దశరథాదేశమ్,
సంప్రాప నిలయం స్వీయం మిథిలాధిపతి స్తతః. 31

జనక మహారాజు వశిష్ఠ కౌశికుల యనుమతిని దశరథుని యానతి నొంది తన గృహమునకు వెళ్ళెను.

---

*అభ్యుదయికం కర్మేతి-అనేవ మంగళకర్మసు అనా వాభ్యుదయికం శ్రాద్ధం కర్తవ్య మితి సూచితమ్. తథా చ విష్ణు పురాణే- 'కన్యాపుత్రవివాహేషు ప్రవేశేషు చ వేశ్మనః, శ్రాద్ధ మాభ్యుదయం కుర్యా' దితి. గోదానవిషయేఽపి ఖాదిరగృహ్యే-' గోదానే చౌలవత్కల్పః సలోమం వాపయేత్. గో అశ్వాది మిథునాని దక్షిణా' ఇతి.

*అభ్యుదయకర్మనుఁజేసెనని చెప్పుటచే శుభకర్మలయందు అభ్యుదయ శ్రాద్ధమునుఁ జేయవలయునని సూచిత మగుచున్నది. అవ్విధముననే విష్ణుపురాణమునందునఁ జెప్పఁబడుచున్నది. కన్యావివాహమునందున బుత్రవివాహమునందున, గృహప్రవేశములయందును అభ్యుదయ శ్రాద్ధము చేయవలయునని. గోదానవిషయమై ఖాదిరగృహ్యసూత్రమున నిటులఁజెప్పఁబడినది-గోదానమునందు, చౌలమువలెఁగల్పము జెప్పఁబడినది. గోదానమనగా (గోశబ్దమునకు రోమములర్థము. దాన మనగా ఖండనము కేశఖండనము అని యర్థము.) వపనము చేయించవలయుననియు, గోమిథునము లేక అశ్వమిథునము లేక మేకలజంట దక్షిణగా నీయవలయుననియుఁజెప్పబడినది.

*అ థాభ్యుదయికం కర్మ కృత్వా దశరథ స్తతః,
గోదాన ముత్తమం ప్రాత శ్చకార విధినా నృపః. 32

అనంతరము దశరథుఁడు *అభ్యుదయకర్మను అనగా నాందిని జేసి పిమ్మట గోదానవ్రతమును గూడఁ జేసెను.

సుముహూర్తే తు సంప్రాప్తే శతానందం స మైథిలః,
సమానేతుం దశరథం ప్రేషయామాస సాత్మజ. 33

సుముహూర్తసమయము సమీపించుచుండ జనకమహారాజు దశరథుని బుత్రసమేతముగాఁదీసికొని వచ్చుటకు శతానందునిఁ బంపెను.

స గత్వాఽజసుతం భూపం ప్రా హేదం గౌతమాత్మజః,
నిర్గచ్ఛ రాఘవేంద్ర! త్వ మగ్రే కృత్వా కుమారకాన్.
జనకస్య గృహం శీఘ్రం లగ్నార్థం సకలై స్సమమ్,
త థే త్యుక్త శ్శతానందః ప్రత్యగా జ్జనకాలయమ్. 34-35

ఆ శతానందుఁడు దశరథునియొద్ద కేగి కుమారులతోడను సమస్త బంధు పరివారముతోడను లగ్నమునకు బయలుదేరి రావలసినదిగా దశరథునితోఁ జెప్పెను. దశరథుఁడు నవ్విధముననే బయలుదేరుచుంటినని చెప్పగా శతానందుఁడు తిరిగి జనకుని గృహమున కేగెను.

భూషయిత్వా స్వయం స్వీయా న్కుమారా నజపుత్రకః,
రథారూఢా న్సుతా న్కృత్వా సదార స్సపురోహితః,
సమిత్రజ్ఞాతిపౌర శ్చ వాద్యఘోషపురస్సరమ్,
నిర్జగామ స్వపుత్రాణాం లగ్నార్థం బంధుభి స్సహ. 36-37

అనంతరము దశరథుఁడు తన పుత్రులకుఁదాను స్వయముగ నలంకారముల నలంకరించి కుమారులను రథము నెక్కించి తన భార్యలతోడను, బందుగులతోడను, పురోహితులతోడను, మిత్రులతోడను, పరివారముతోడను బురవీథుల నూరేగింపుతో సమస్త వాద్యఘోషములతో లగ్నమునకు వచ్చుచుండెను.

ఆలోకనాయ రామస్య కాచి త్పురమసుందరీ,
ధమ్మిల్ల మ ప్యబధ్నంతీ వాతాయన మథాఽఽయయౌ. 38

రాముఁడు పురవీథివెంట నూరేగింపుతో వచ్చుచున్నట్లు విని పురస్త్రీయొకతె రామచంద్రమూర్తినిఁ జూచుటకుఁ దలదువ్వుకొనిన దయ్యును కొప్పు పెట్టుకొనకుండగనే పరుగిడుచు కిటికీయొద్దకు వచ్చి రామునిఁ జూచుచుండెను.

కాచి చ్చేలం ధరంతీ సా్శ్రుత్వాఽఽయాంతం రఘూత్తమమ్,
నీవీం కరేణ ధృత్వాఽఽశు ద్రష్టుం వాతాయనంగతా. 39

ఇంకొక పురస్త్రీ చీరనుఁ గట్టుకొనుచు రాముఁడు వచ్చుచున్నట్లు విని కోకముడినిఁ జేతితోఁ బుచ్చుకొని తొందరగాఁ గిటికీయొద్దకు వచ్చెను.

ఏవం పురజనాఽఽనందకర శ్శ్రీరాఘవ స్తతః,
స్వభ్రాతృభి స్స్వపిత్రా చ మాతృభి ర్బంధుభి స్సమమ్.
జనకస్య గృహం ప్రాప మహోత్సవపురస్సరమ్. 40½

ఈ ప్రకారముగఁ బురజనుల కానందమునుఁ గొల్పుచు రామచంద్రమూర్తి తన సోదరులతోడను పితృమాతృబంధుజనులతోడను జనకుని గృహమును మహోత్సవముతో బ్రవేశించెను.

స్వర్ణపీఠేషు రామాదీ నుపవేశ్య తు మాతరః,
సత్వరం మంగళస్నానం స్వపుత్త్రాణా మకారయన్,
అథ తా న్భూషయామాసు ర్భూషణై ర్మాతర స్స్వయమ్. 41-42

అచ్చటఁ గౌసల్య మొదలగు తల్లులు రామలక్ష్మణభరతశత్రుఘ్నులను బంగారపు పీటలపైఁ గూర్చుండఁబెట్టి తన పుత్త్రులకు శీఘ్రముగ మంగళస్నానములనుఁ జేయించి యనంతరము స్వయముగ వారలు తమ పుత్త్రుల కలంకారములనుఁ జేసిరి.

మణిభూషణవస్త్రాద్యై రలంకృతవతీ సుతమ్,
కౌసల్యా రాఘవ స్యాంగే లిప్త్వా చందన మప్యథ.
ఫాలే బద్ధ్వా భాషికంచ విధాయ తిలకం శుభమ్,

విన్యస్య స్వర్ణ ముష్ణీషం రామచంద్రస్య మూర్ధని.
విన్యస్య పాదయో ర్లాక్షాం పరమానంద మాప సా. 43-44½

అనంతరము కౌసల్యాదేవి పుత్త్రుని మణిభూషణములచేతను, దివ్య వస్త్రములచేతను నలంకరించి రాముని శరీరమందు చందనము పూసి, కల్యాణపు బొట్టుపెట్టి, ఫాలమునందు భాషికమునుఁ గట్టి, సువర్ణవికారమగు టోపీని రాముని నెత్తిమీదఁబెట్టి, పాదములకుఁబారాణి పెట్టి - యివ్విధముగ నలంకరించి మహాసంతోషముతో నుండెను.

సౌవర్ణ పీఠే ఽథ నివేశ్య సీతాం
ముదా తదా ఽంతఃపురయోషితస్తు,
అకారయ న్మంగళమజ్జనం తామ్
దత్వా ఽ ఽరతీ ర్మాంగళికా స్సుగీతైః. 45½

అనంతరము అంతఃపురస్త్రీలు సీతను సువర్ణపీఠముపైఁ గూర్చుండఁబెట్టి పాటలుపాడుచు మంగళారతుల నిచ్చి మంగళస్నానము జేయించిరి.

కాచి త్సఖీ భూమిజా ఽంగస్థితార్ద్రత్వం ప్రమృజ్యతు,
జాంబూనదాంచలం చేలం బబంధ చ కటీతలే. 46½

అనంతరము ఒక చెలికత్తె సీత శరీరమునందలి తడి తుడిచి బంగారపు సరిగతో నొప్పుచున్న పట్టుచీరను గటిప్రదేశమునఁ గట్టెను.

ఏకా సఖీపదో ర్లాక్షామలంకృతవతీ తతః,
అన్యా సఖీ భూమిజాయా మధ్యం కాంచ్యా త్వభూషయత్. 47½

మఱియొక సఖురాలు సీత పాదములకుఁ బారాణి పెట్టెను. ఇంకొక సఖురాలు సీత నడుమునకు బంగరపు టొడ్డాణము నలంకరింపఁజేసెను.

జానక్యా రామపత్నీత్వే లిఖితాం వేధసో లిపిమ్,
ద్రష్టుకామేవ సీమంత మహరా వ్యభజ త్సఖీ. 48½

వేఱొక సఖురాలు సీత రాముని భార్య యగునని బ్రహ్మవ్రాసిన వ్రాతనుఁ జూచుటకో యనునట్లు సీతకుఁ బాపిట తీయుచుండెను.

కాచిత్సఖీ మృగమదేన చకార సద్య
స్సీతాముఖే తు తిలకం హరితేందుబింబే,
అన్యాకరో న్నపి సఖీ నవమౌక్తికం చ
వక్త్రాంబుజాంతర చరస్మితహంసికాండమ్. 49½

ఒక సఖురాలు చంద్రబింబమువంటి సీత ముఖమునందు కస్తూరీతిలకము పెట్టెను. ఇంకొక సఖురాలు ముక్కునఁ గ్రొత్తముత్తెము నలంకరించెను. ఆ ముత్తెము సీత ముఖమను పద్మమందు సంచరించుచున్న చిఱునగవను నాడుహంసయొక్క గ్రుడ్డో యనునట్లుండెను.

కాచిత్సఖీ మౌక్తికకర్ణపత్రే
తథా ఽపరా ఽప్యంజన మక్షియుగ్మే
అన్యా చ జాంబూనదహస్తభూషాః
కాచి ద్వపుస్సర్వ మలంచకార. 50½

ఒక సఖురాలు మంచిముత్తెములతో నమర్చఁబడిన సువర్ణ కర్ణభూషణములనుఁ జెవుల కలంకరించెను. మఱియొక సఖురాలు సీతకన్నులకు గాటుక పెట్టెను. ఇంకొక సఖురాలు బంగరు కంకణములనుఁ జేతులకుఁ దొడిగెను. మఱియొకతె శరీరమునంత నలంకరించెను.

కాచి త్సఖీ కుంతలాంత ర్బబంధ కుసుమావళిమ్,
కాచి ద్వక్షసి సీతాయా స్సిందూరం చా ప్యకల్పయత్,
సీతాలలాటే రాజ్ఞ్యా ఽపి కల్యాణతిలకం కృతమ్. 51-52

ఇంకొక సఖురాలు సీత తలలో ఁబూలను ముడుచుచుండెను. మఱియొక సఖురాలు సీతా వక్షఃస్థలమునందు సిందూరము నలంకరించెను. జనకుని భార్య, సీతాలలాటమున కల్యాణపు బొట్టు పెట్టెను. ఇవ్విధముగ సఖురాండ్రు తమ సంతసమును వెలిబుచ్చిరి.

భూషణాని స్త్రియో ఽంగాని భూషయం తీ త్యభూత్తథా,
సీతా ఽంగా న్యేవ భూషాణాం జనయామాస సచ్ఛవిమ్. 53

అలంకారములు స్త్రీల యవయవముల నలంకరింపఁ జేయునని ప్రసిద్ధి కలదు. కాని సీత యవయవములే యలంకారములకు నలంకారమునుఁ గలుగజేసెను. ఆశ్చర్యము (దీనివలనఁదెలిసికొనవలసిన దేమన సహజసౌందర్యము లేనివారలకు అలంకారములు అలంకారమునుఁ జేయునుగాని సహజ సౌందర్యము కలవారికి భూషణములవలన నలంకారము లే దని భావము.)

అ థోర్మిళాది కన్యానాం కారయిత్వా సుమజ్జనమ్,
అలంకృతిం తథా చక్రు స్సఖ్యో ముదితమానసాః. 54

అనంతరము ఊర్మిళ మొదలగు నూతన వధువులకు సఖురాండ్రు మంగళస్నానమునుఁ జేయించి యవ్విధముగనే యలంకరించిరి.

ఏవం పరిష్కృతాం సీతా మూర్మిళాద్యా వధూ ర్నృపః,
నీత్వా దేవగృహం తత్ర తాభి ర్గౌరీ మపూజయత్. 55

ఈ ప్రకారముగ నలంకరింపఁబడిన సీత మొదలగు నూతన వధువులను జనకమహారాజు దేవతాగృహమునకుఁ దీసికొని వెళ్ళి గౌరీ పూజను వారలచేఁ జేయించెను.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే
అష్టాదశసర్గ స్సమాప్తః.
ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయభాగమునఁ
బదునెనిమిదవ సర్గము ముగిసెను.

++++++

అథా వాద్యంతవాదిత్రా ణ్యనేకాని పునః పునః,
తథైవ గాయకా స్సర్వే జగుః పరమమంగళమ్.
నర్తక్యో ననృతు స్సర్వాః కల్యాణే మణ్డపే తదా. 1½

అనంతరము వాద్యము లన్నియు వాయింపఁబడుచుండెను. గాయకులు మంగళప్రదముగ గానములు చేయుచుండిరి. వారకాంతలు కల్యాణమండపమున నృత్యము చేయుచుండిరి.

వసిష్ఠో ఉథ సమాగత్య రాఘవాదీ న్వరా న్పునః,
వేదవిద్భి స్సుసంబాధం రత్నస్తంభపరిష్కృతమ్,
కల్యాణమండపం నీత్వా వాద్యఘోషపురస్సరమ్,
ఉపవేశితవాం స్తత్ర సౌవర్ణే ష్వాసనేషు వై. 2-3½

అనంతరము వసిష్ఠుఁడు వచ్చి వేదవేత్తలతోఁ గిక్కిరిసి యున్నట్టిదియు, రత్నస్తంభములచే నలంకరింపఁ బడినట్టిదియు నగు కల్యాణమండపమునకు రామలక్ష్మణభరతశత్రుఘ్నులను సమస్తవాద్య ఘోషపూర్వకముగఁదీసికొని వెళ్ళి యచ్చట సువర్ణకల్యాణ పీఠములపై నూతనవరులనుఁ గూర్చుండఁ బెట్టెను.

వసిష్ఠో ఉథ శతానందం పురస్కృత్య చ కౌశికమ్
గణాధిపతిపూజాం చ స్వస్తివాచనకం తథా,
కారయామాస విధివ ద్రాఘవై ర్ముదిత స్తదా. 4-5

అనంతరము వసిష్ఠుఁడు శతానందుని విశ్వామిత్రునిఁ దన సమీపమందుంచుకొని రాముదులచే గణాధిపతి పూజనుఁ పుణ్యాహవ చనమునుఁ జేయించెను.

[1]కిం బ్రూమహే చిత్ర మభూతపూర్వ
మన్యోన్యసక్తా వపి, దంపతీ తౌ,

1. శ్రీ. రా. చం.

పరస్పరం ప్రాహిణుతాం ద్విజేంద్రా
న్స్వయంవరార్థం చతురః ప్రయోక్త్రాన్. 6

పరస్పరము నిరంతరసంసక్తులయిన సీతారాముల విషయమై కన్యావరణార్థము నల్వురుబ్రాహ్మణులు బయలుదేరిరి.

గ॥ అథ తత్తవృత్తైస్సుహృద్భి ర్విప్రవరై ర్వధూజనకనికటే
త్రిజగత్కల్యాణమహోత్సుకాయాచింత్యాద్భుతయౌవన లావణ్య
రత్నాకరా యాఖిలలోకపవిత్రగోత్రోద్భవాయ శ్రీమహావిష్ణు
స్వరూపాయ సూర్యవంశపావనాయ తత్త్వాతీతాయ
శ్రీరామచంద్రాయ వరాయ సాక్షా ల్లక్ష్మీరూపిణీమ్
సీతానామ్నీం కన్యాం వృణీమహి, ఇత్యుచ్చైర్నిగదద్భి
స్సత్యసం కల్పానాం భవతాం సంకల్ప స్తథా స్త్వితి ప్రత్యు
క్తై స్తై రేవ కృతార్థా వయ మిత్యావేదితమ్. 7

కన్యావరణార్థము బయలుదేరిన బ్రాహ్మణోత్తములు నల్వురును జనకుని యొద్దకు వచ్చి యిటులఁ బలికిరి. ముల్లోకములకుఁ గల్యాణములను సమకూర్చువాఁడును, సూర్యవంశమునుఁ బవిత్రము చేయువాఁడును మహావిష్ణు స్వరూపుఁడును, తత్త్వాతీతుఁడు నగు శ్రీరామచంద్రమూర్తి కొఱకు సాక్షాల్లక్ష్మీరూపిణియగు సీతయను నీకన్యకనుఁ గోరుచుంటిమని యుచ్చైస్స్వరముతోఁబలుకగా, జనకుఁడును సత్యసంకల్పులగు మీ సంకల్పప్రకారమగుఁ గాక యని తిరిగి బదులు చెప్పగా నాబ్రాహ్మణోత్తములు నల్వురు కృతార్థులమై మేము వచ్చితిమని తిరిగి పెండ్లికొమరుని వారితోఁజెప్పిరి.

[1]జితంత ఇతి మంత్రేణ రాఘవస్య కరే తదా,
బబంధ కంకణం సద్యః వసిష్ఠో భగవా న్మునిః. 8

అనంతరము వసిష్ఠుఁడు "జితంతే" అను మంత్రముచేతను రాముని హస్తమునందుఁ గంకణమునుఁ గట్టెను.

జగత్కుటుంబినే౽నంత బ్రహ్మాండేశాయ మైథిలః,
ప్రదదౌ రామచంద్రాయ స్వర్ణయజ్ఞోపవీతకమ్. 9

అనంతరము జనకమహారాజు లోకకుటుంబియును, ననంతబ్రహ్మాండ నాయకుడునగు శ్రీరామచంద్రునకు సువర్ణయజ్ఞోపవీతము నిచ్చెను.

---

1 కవిః

ఆబ్రహ్మాస్తంబకీటేషు సూత్రభూతో బభూవ యః,
సోఽపి త్రివృత మాపేదే చిత్రం యజ్ఞోపవీతకమ్. 10

ఏ మహనీయుఁడు బ్రహ్మాది స్తంబపర్యంతమగు జగత్తునకు సూత్రప్రాయుడై యుండెనో యతడుకూడ యజ్ఞసూత్రమును (యజ్ఞోపవీతమును) బొందెను.

తతః ప్రతద్విష్ణు రితీరయ న్మనుం
ప్రక్షాళ్య పాదౌ తు రఘూత్తమస్య,
వితీర్య తస్మై మధుపర్క మార్ఘ్యోఽ
హతం తు పశ్చా త్తదదౌ సుచేలమ్. 11

పిమ్మట జనకుఁడు "ప్రతద్విష్ణు" అను మంత్రముచే రాముని పాద ప్రక్షాళనము చేసి మధుపర్క ప్రాశనము చేయించి యనంతరము చింపని సువర్ణ వస్త్రయుగ్మమును రామునకు సమర్పించెను.

మాయాజవనికామధ్యగతా న్సర్వా న్కరోతి యః,
తస్యాఽపి కల్పితా చిత్రం తదా యవనికా విభోః. 12

ఎవఁడు ప్రజలనందఱను దనమాయ యను తెరలో నుండునట్లు చేయునో యతనికిఁగూడఁ దెర కల్పింపఁబడినది ఆశ్చర్యము (అనగాఁదెరపట్టిరి).

అథోపయామోచితభూషణాఢ్యా
మానీయ సీతా ముపవేశ్య రాజా,
జగాద రామం మిథిలాధిప స్తు
కల్యాణపీఠే వర సమ్ముఖే సః. 13

అనంతరము వివాహమునకుఁ దగిన యలంకారములచే నొప్పుచున్న సీతాదేవిని జనకుఁడు లోపలనుండి తీసికొనివచ్చి కల్యాణపీఠముపై రామున కెదురుగాఁ గూర్చుండఁబెట్టి జనకుడు రామచంద్రమూర్తితోనిటులఁ బలికెను.

కన్యాం సుశీలసంపన్నాం కనకాభరణోజ్జ్వలామ్,
దాస్యామి విష్ణవే తుభ్యం బ్రహ్మలోకజిగీషయా. 14

ఓ రామచంద్రా! సత్స్వభావము కలదియు, స్వర్ణాభరణములచే నొప్పుచున్నదియు నగు సీతను బ్రహ్మలోకప్రాప్తిరూప పరమ పురుషార్థలాభమునకై శ్రీమహావిష్ణుస్వరూపుడవగు నీకు నే నిచ్చుచున్నాను. గ్రహింపుము.

కన్యాం సాలంకృతాం సాధ్వీం సుశీలాయ సుధీమతే,
ప్రయతో ఽహం ప్రయచ్ఛామి ధర్మకామార్థసిద్ధయే. 15

పాతివ్రత్యాది గుణములచే నొప్పుచున్నదియును నలంకృతురాలు నగు సీతయను కన్యను నీకిచ్చుచున్నాను, గ్రహింపుము. 'నా కేమి లాభ' మని యనెదవేమో, నీకును నీమెవలన ధర్మ కామార్థములు సిద్ధించును.

*ఇయం సీతా మమసుతా సహధర్మచరీ తవ
ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా. 16

నా కొమరిత సీత ఇదిగో! నీకు సహధర్మచారిణిగా నుండును. ఈ కన్యక నిచ్ఛయింపుము. నీకు శుభము కలుగుగాక! నీ హస్తముచే నీమె హస్తమును పరిగ్రహింపుము.

పతివ్రతా మహాభాగా ఛాయే వానుగతా సదా,
ధర్మప్రజాసంపదర్థ మేనా ముద్వహ రాఘవ.
ఇత్యుక్త్వా సహిరణ్యం తు కన్యాహస్తం విభోశ్శయే,
సాక్షతోదకపూర్వం చ ప్రాక్షిపన్మైథిల స్తదా. 17-18

ఈ కన్యక పాతివ్రత్యాది గుణశాలినియును, నదృష్టవతియును, నీడవలె నిన్ను నెల్లప్పుడు ననుసరించునదియు నగును. ధర్మప్రజాసంపత్తు కొఱకీమెను వివాహము చేసికొనుము. ఇవ్విధముగ జనకుఁడు రామునితోఁజెప్పి హిరణ్యాక్షతోదకపూర్వకముగా సీతహస్తమును రాముని హస్తమునందుంచెను.

తతో గోభూమిముఖ్యాని మహాదానాని షోడశ,
ప్రాదా ద్ద్విజేభ్యో జనకః ప్రీతయే పరమాత్మనః. 19

అనంతరము జనకమహారాజు గోదానము, భూదానము, సువర్ణదానము మొదలగు షోడశమహాదానములనుఁజేసెను.

---

*ఏతస్మి న్ల్శోకే విశేషార్థబాహుళ్యా త్ప్రత్యేక గ్రంథ స్సంముద్ర్యత ఇ త్య త్రోపేక్షితం విశేషార్థ ప్రకటనమ్.

* ఈ శ్లోకమున విశేషార్థము లనంతములుగా నుండుటవలన ప్రత్యేక సంపుటముగా ముద్రింపఁబడునుగాన నిచ్చట విశేషార్థవివరణ ముపేక్షింపఁబడినది

అథోచ్చైర్జగదు ర్విప్రాః మంగళాష్టక మద్భుతమ్. 19½

అనంతరము బ్రాహ్మణులు సుముహూర్తసమయము సంప్రాప్త మగుటతోడనే మంగళాష్టకమునుఁ బఠించుచుండిరి

శబ్దార్థావివ సంగతౌ తదపి తా వన్యోన్యసంవీక్షణే,
సోత్కంఠౌ ప్రతిసీరికాంతరగతౌ శ్రీరాఘవౌ సస్మితమ్,
తత్తన్మంత్ర మిషా త్త్వరం ధ్రువ మితి న్యస్తే సజీరే గుడే,
తా వానంద మవాపతా మవికలం వీక్షాభి రన్యోన్యతః. 20½

సుముహూర్తము ప్రాప్తించుటతోడనే శబ్దార్థములవలె నెడతెగని సంబంధము కలవారలైనను బరస్పరము నొకరినొకరు చూచుకొనుటకుఁ దొందరపడుచు తెరచాటున నున్న సీతారాములు చిఱునగవుతో"అరంధ్రువం" అను మంత్రమును బురోహితులు పఠించుట తోడనే జీలకర్ర బెల్లమును నొకరిశిరమునందొక రుంచుకొని యొకరినొకరు చూచుకొని పరమానందము నొందిరి. పిదపఁ దెరను గూడఁదీసివేసిరి.

శ్రీరామచంద్రస్య తు దివ్యవిగ్రహమ్
నిరీక్ష్య యాదృ ఙ్ముద మాప భూమిజా,
తత్తన్ముదం వర్ణయితుం తు కల్ప
శతావధౌ నాల మహీశ్వరో ఽపి. 21½

అప్పుడు శ్రీరామచంద్రుని దివ్యమంగళ విగ్రహమునుఁ జూచి సీత యెట్టిసంతోషము నొందెనో యామె సంతోషమును వర్ణించుటకు నూఱు కల్పముల వఱకు నాదిశేషునకు గడువిచ్చినను వర్ణింపలేడని చెప్పుట యతిశయము కానేరదు.

శ్రీరామేణ సమో వర స్త్వవనిజా తుల్యా వధూ ర్భూతలే
వైదేహాజసుతౌ యథా ఽవనితలే సంబంధినౌ కుత్ర నః,
లభ్యేర న్నితి వై ముదా సుమనసో భూదేవ రూపాశ్రితాః,
కల్యాణోత్సవ మీక్షితుం లఘు స మే త్యావేక్ష్య మోదం గతాః. 22½

శ్రీరామచంద్రమూర్తితో సమానుడగు వరుఁడును, సీతాదేవితో సమానురాలగు వధువును, జనకదశరథులతో సమానులగు వియ్యంకులును

భూమిపై మన కెచ్చటఁ గన్పడుదురని దేవతలు వారలనుఁజూచుటకు బ్రాహ్మణవేషముతో వచ్చి కల్యాణమండపమునందుఁగూర్చుండి యా యుత్సవమునుఁజూచి యానందించుచుండిరి.

బ్రహ్మ తదుత్సవం దృష్ట్వా త్వష్టాఽక్షీణ్యేవ మేఽవసన్,
ఇతి చింతాం గత శ్శక్రం స్మృత్వా తత్ర ద్విజాకృతిః. 23½

బ్రాహ్మణవేషముతో వచ్చి యచ్చటనున్న బ్రహ్మదేవుఁడా యుత్సవమును, జూచి చూచుటకు నా కెనిమిదికన్నులే యుండెనే, దేవేంద్రునకు వెయ్యి నేత్రములుండుట వలన నతనికిఁ గన్నుల పండువైనట్లు నాకు లేకపోయెఁగదా యని విచారపడెను.

తతోఽపి చతురాధిక్యా త్తుతోష చ షడాననః,
శివ స్తు దశనేత్రైస్తు న తృప్తి మగమ త్తదా,
విషమాక్షీణి సౌమ్యాని కృత్వాఽపశ్యత్తదీక్షణైః. 24-25

బ్రహ్మకంటెఁదనకు నాలుగునేత్రము లధికముగా నుండుటవలన నాఱుముఖములు కల కుమారస్వామి యాయుత్సవమునుఁజూచి సంతోషించెను. పంచముఖుఁడగు శివుఁడు తన పదినేత్రములతోఁ జూచినందునకుఁ దృప్తినొందక విషమ నేత్రముల నైదింటినిఁగూడ సౌమ్యములుగా జేసి యా నేత్రములతోఁ గల్యాణమును జూచుచుండెను.

ఇంద్ర స్తదుత్సవం దృష్ట్వా శాపం వై గౌతమస్య తు
సమీచీనం తు మన్వాన స్తుతోష బహుధా హృది. 26

ఇంద్రుఁడా యుత్సవమునుఁజూచి గౌతమశాపమును సమీచీనమునుఁగా దలచుచు మనస్సునం దనేకవిధములుగ సంతోషించుచుండెను. (గౌతమశాపమువలననే ఇంద్రునకు వెయ్యికన్నులు ప్రాప్తించినవని యెఱుగునది).

దేవస్త్రియ స్సమాగత్య ద్విజస్త్రీవేషసంయుతాః,
గౌరీకల్యాణగీతాని జగుః కల్యాణమండపే. 27

దేవతాస్త్రీలు బ్రాహ్మణ ముత్తైదువవేషములను ధరించి కల్యాణమండపము నందు గౌరీకల్యాణపు పాటలనుఁ బాడుచుండిరి.

బ్రహ్మసృష్ట్యాదితో నూన మేతావ జ్జగతీతలే,
ఏతాదృగనుకూలం తు దాంపత్యం న హి వీక్షితమ్,
ఇతి భూదేవరూపాస్తే సంజజల్పు ర్మిథ స్సురాః. 28½

బ్రహ్మసృష్టి మొదలుకొని ఇంతవరకు భూమియం దిట్టియనుకూల దాంపత్యమును జూచి యుండలేదని బ్రాహ్మణవేషములతో వచ్చి యచ్చటనున్న దేవతలు పరస్పరము మాట్లాడుకొనుచుండిరి.

తతో గళే మంగళదేవతాయా బబంధ మాంగళ్యగుణమ్ రమేశః,
స ఏవ లోకత్రితయస్య తావ దనంతకల్యాణగుణాయ రేజే. 29½

అనంతరము మంగళ దేవతయగు సీతయొక్క కంఠమునందు రామచంద్రమూర్తి మంగళసూత్రమును గట్టెను. ఆమాంగళ్యమే ముల్లోకముల కనంత కల్యాణములను గలుగఁజేయు సమర్థమై యొప్పుచుండెను.

సమృద్ధ్యతా ప్రజాకామో మమే త్యుక్త్వా స రాఘవః,
మౌక్తి కారోపణం సద్య శ్చకారావనిజోపరి. 30½

పిమ్మట "ప్రజాకామో మే సమృద్ధ్యతాం" అను మంత్రమును రామచంద్రమూర్తి చెప్పుచు సీత శరీరమునందు ముత్తెములను తలఁబ్రాలనుగా బోయుచుండెను.

దేవ్యాః పాణి పయోజసంపుటగతా యే గుంజపుంజ ప్రభాః
ప్రక్షిప్తా హరిమస్తకే సముచితే కుంద ప్రసూనత్విషః,
ప్రస్రస్తా ఘనదేహకాంతికలితా స్స్ఫురేంద్రనీలోజ్జ్వలా
భూయాంసు ర్జగతాం శుభాయ మణయ శ్శ్రీరామవైవాహికాః. 31½

తలఁబ్రాలుగాఁ బోయుచున్న యా ముత్తెములు మొదట సీత దోసిలిలో నున్నప్పుడు గురివిందగింజల కాంతితో నొప్పుచుఁబిమ్మట రామచంద్రమూర్తి శిరమునం దుంచఁబడినప్పుడు మల్లెపూల శోభ కలిగి రాముని శరీరమునందు జారిపడినప్పుడు నల్లని శరీరచ్ఛాయతోఁగలిసినందున నింద్రనీలమణులవలె నొప్పుచుండిన సీతారాముల వివాహమహోత్సవమునందలి తలబ్రాలయిన యా ముత్తెములు లోక కల్యాణము నొనగూర్చుగాత!

'యో వై తా' మితి మంత్రేణ బ్రహ్మగ్రంథిం విధే స్సుతః,
సీతారాఘవయో స్సద్య శ్చకార సహిరణ్యకమ్. 32½

పిమ్మట బ్రహ్మపుత్రుఁడగు వసిష్ఠుఁడు "యో వై తాం" అను మంత్రముచే సీతారాములకు సహిరణ్యకముగ బ్రహ్మముడులను వేసెను.

ఊర్మిళాం చౌరసీం రాజా లక్ష్మణాయ దదా వథ,
త థైవ మాండవీ దేవీం శ్రుతకీర్తిం గుణోత్తరామ్,
భరతాయ దదావేకాం శత్రుఘ్నా యాపరాం దదౌ. 33-34

అనంతరము జనకమహారాజు తన యౌరసపుత్రికయగు నూర్మిళను లక్ష్మణునకును, మాండవీ శ్రుతకీర్తులను దన సోదరపుత్రికలను భరత శత్రుఘ్నులకు నిచ్చి యథావిధిగాఁ గన్యాదానములను జేసెను.

వసిష్ఠస్య మతే స్థిత్వా చత్వార స్తే నృపాత్మజాః,
అగ్నిం ప్రదక్షిణం చక్రుర్గృహీత్వా కన్యకాశయాన్. 35

పిమ్మట వసిష్ఠుని యనుమతిచే నల్వురు రాజపుత్రులు తమ తమ నూతనవధువుల జేతులనుఁ బట్టుకొని యగ్నులకుఁ బ్రదక్షిణము చేసిరి.

ఏవం విశ్వజనీనవిభ్రమపదే సీతోపయామాభిధే,
కల్యాణే వితతే నభ స్యపి ముదా జాతో మహా నుత్సవః,
నేదు ర్దుందుభయో ననర్తు రభితో దివ్యాస్తు వారాంగనా
గంధర్వాః ప్రజగుః కలం సుమచయాసారస్సమంతా దభూత్. 36

ఈ ప్రకారముగ సీతాకల్యాణమహోత్సవ మిచ్చట జరుగుచుండగా నా కాశమునందును గొప్ప మహోత్సవము జరిగెను. దుందుభులను దేవతలు మ్రోయించుచుండిరి. అప్సరస్త్రీలు నృత్యములఁ జేయుచుండిరి. గంధర్వులు మధురముగ గానములఁ జేయుచుండిరి. పుష్పవర్షమునుఁ బైనుండి గురియించుచుండిరి.

మార్తాండో రురుచే హవి ర్హుతవహో ధత్తే విధూమ ప్రభః
పాటీరాచలకందరా త్పరివహౌ మందానిల శ్శీతలః,
భూమి స్సస్యవతీ నిరీతి రభవ త్కాష్ఠా స్తథా నిర్మలాః
పుష్పిణ్యో లలితాలతాశ్చ తరవ స్సద్యః ఫలైస్సన్నతాః. 37

సీతారాముల కల్యాణమహోత్సవ సమయమున సూర్యుఁడు మిక్కిలి ప్రకాశించెను. అగ్నులు ధూమరహితములై ప్రజ్వరిల్లుచు నాజ్యాదిహవిస్సులను గ్రహించుచుండెను. మలయమారుతము చక్కగ వీచుచుండెను. భూమి సస్యసమృద్ధి కలిగి యీతిబాధలు లేనిదయ్యెను. దిక్కులన్నియు నిర్మలములై యుండెను. లతలు పుష్పించెను. వృక్షములు ఫలించెను.

సీతాకల్యాణ మాధ్వీం నయనమధుకరై
స్స్వాక మాపీయ పౌరా
స్తత్రత్యాః పార్థివేంద్రా వివశితహృదయా
విస్మృతాత్మీయకృత్యాః,
భూషా రత్నోజ్జ్వల శ్రీవిరచిత సురరా
ట్చాపభారా స్సభాయాం
తత్ర న్యస్తా బభూవుః కనకమణికృతాః
పుత్రికావ త్త్రశస్తాః. 38

పురజనులును, నింద్రధనుస్సులవలె ప్రకాశించుచున్న నానా రత్నభూషణములచే నొప్పుచున్న రాజోత్తములును, సీతాకల్యాణమహోత్సవ మను మకరందమును తమ నేత్రములనెడి తుమ్మెదల చేతను నాశకొలది త్రాగి దేహస్మృతి తెలియనివారలై బంగరపు బొమ్మలవలె నిశ్చేష్టులై యచ్చట నుండిరి.

నా కుండలీ నామణికంకణో వా
నా ప్రస్ఫుర న్మౌక్తికరమ్య హారః,
సౌవర్ణచీనాంబరవర్జితో వా
బభూవ తత్రత్య జనేషు కశ్చిత్. 39

ఆ సభలోనున్న వారిలో నొక్కడుకూడా కుండలములు లేనివాడును, మణికంకణములు లేనివాఁడును, ప్రకాశించుచున్న ముత్యాలహారము లేనివాఁడును, సువర్ణాంచలములు కల చీనాంబరములను ధరించని వాడును లేఁడని చెప్పవచ్చును.

అన్యోన్యదృష్టా వన్యోన్య శయసంగ్రహణే తథా,
మిథ శ్శరీర పులకే ముక్తారోపణకర్మణి,
ఊహాపోహే చ వలయోద్ధరణే పాణిపీడనే,
త్యక్త్వా లజ్జాంకృతాన్యోన్యవధూవరకృతి స్తదా.
ముదితాభిర్వృతా చాసీ త్తత్పాణి గ్రహణోత్సవే. 40-41½

పరస్పరము నొకరినొకరు చూచుటలోఁగాని, యొకరిచేతినొకరు పట్టుకొనుటలోఁగాని , పరస్పరము శరీరము గగుర్పాటు చెందుటలోఁగాని, తలంబ్రాలనుఁ బోసికొనుటలోఁగాని, యూహా పోహలలోఁగాని, కమ్మకడియములనుఁ

బైకి ఎత్తుటలోఁగాని, చెయ్యి పట్టుకొన్నట్టు పట్టుకొని చేతులను నలుపుటలోఁగాని, సిగ్గు విడిచి యొకరికొకరు తీసిపోని సీతారాముల కృత్యములను నచ్చుట స్త్రీలందఱును నా వివాహోత్సవమునఁ గొనియాడు చుండిరి.

రత్నాని దివ్యాని బహూని దత్వా
రామాయ వస్త్రాణ్యతిశోభనాని,
హస్త్యశ్వదాసా నపి మైథిల స్తు
దాసీజనాఀ శ్చ ప్రదదౌ ధనం చ. 42½

అప్పుడు జనకమహారాజు రామచంద్రమూర్తికి ననేకములగు దివ్యమైన రత్నములను, గొప్పవిలువకల చీనాంబరములను, ఏనుగులను, గుఱ్ఱములను, దాసదాసీజనులను, ధనమును విశేషముగా నిచ్చెను.

అథ రాజా దశరథ స్సదస్యా న్బ్రాహ్మణా న్నృహా,
మానయామాస బహుధా స్వర్ణ రత్నాంబరాదిభిః. 43½

అనంతరము దశరథమహారాజు సభలోని బ్రాహ్మణుల నందఱను సువర్ణరత్నాంబరాదులచే ననేక విధములుగా సన్మానించెను.

జటాఘనక్రమపదై స్సామభి శ్చ ద్విజా స్తతః,
నవ్యా న్వధూవరా నుచ్చై రాశీర్భి స్త్వభ్యనందయన్. 44½

పిమ్మట బ్రాహ్మణోత్తములు పదక్రమజటాఘనలచేతను, సామములచేతను నూతన వధూవరులను నాశీర్వదించిరి.

అథ సర్వా న్నృపా న్విప్రా న్బంధూ న్సంబంధిన స్తతః,
మానయామాస బహుధా వైదేహ శ్చాంబరాదిభిః. 45½

అనంతరము జనకుఁడు బ్రాహ్మణులను రాజులను బంధువులను సంబంధికులను దివ్యవస్త్రములచేఁ దగురీతి సన్మానించెను.

వధూవరా న్మైథిలభూపతి స్తు
రథం సమారోప్య సువాద్య ఘోషైః,
విశ్రాంతిగేహం బహుమంగళై శ్చ
ప్రవేశయా మాస ముదా తదానీమ్. 46½

జనకమహారాజు వాద్యఘోష పూర్వకముగ వధూవరులను రథారూఢులనుగాఁ జేసి యూరేగింపుతో మంగళద్రవ్యములతో విడిది గృహములలో బ్రవేశ పెట్టెను.

తత స్సర్వే సుమనస స్సీతాకల్యాణ వైభవమ్,
స్మరంత స్సంస్మరంత స్తౌ సీతారామా వగు ర్ముదా. 47½

అనంతరము దేవతలందఱు సీతారాముల కల్యాణవైభవమును స్మరించుచు సీతారాములను తమ హృదయములయందు సంస్మరించుచు దమతమ తావుల కేగిరి.

ఇతి సూతముఖే నోక్తరామకల్యాణవైభవమ్,
శ్రుత్వా ద్విజా శ్శౌనకాద్యా ముధితా స్సూత మబ్రువన్. 48½

ఈ ప్రకారము సీతారాముల కల్యాణమహోత్సవమును సూతుఁడు చెప్పగా శౌనకాదిమునులు విని తిరిగి సూతునితో నివ్విధముగఁ బలికిరి.

పౌరాణి కోర్మిళాదేవీమాండవిశ్రుతకీర్తయః,
కా వా వద పురా సూత! తత్పూర్వచరితం శుభమ్,
శ్రోతుకామా వయం సర్వే కృపయా వద న స్త్వరమ్. 49-50

ఓ పౌరాణికోత్తమా! సీతాజన్మవృత్తాంతమును నీవు పూర్వము చెప్పియుంటివి కాని యూర్మిళా మాండవీ శ్రుతకీర్తులు ఎవరో, వారి పూర్వ చరిత్రము లెట్టివో, విన కుతూహలముగా నుండుటవలన మాకు వారల పూర్వజన్మవృత్తాంతమును వినిపింపు మని యడిగిరి.

ఇతి ద్విజై స్సమాపృష్టః ప్రాహ తా న్రోమహర్షణః,
పు రైకదా భార్గవీ యత్ర్పాహ వాసంతికాం సఖీమ్.
తద్వచ్మి విప్రాశ్శృణుత సావధానా స్తు తద్వచః. 51½

ఇవ్విధముగ శౌనకాదులచే నడుగఁబడినవాడై సూతుఁడు వారలతో నివ్విధముగఁ బలికెను. ఓ మునులారా! పూర్వ మొకప్పుడు లక్ష్మీదేవి తన సఖురాలగు వాసంతికతోఁ జెప్పిన విషయమును మీకుఁ జెప్పెదను, సావధానులరై విను డనియెను.

అయం మమ పతి శ్శ్రీమా న్స్నేహేన చ దరేణ చ,
సుదర్శనే నోద్భవితా గృహే దశరథస్య చ

రామలక్ష్మణ శత్రుఘ్న భరతా ఇతి సంజ్ఞయా,
అహం కన్యా భవిష్యామి జనకస్య మహీతలే
శేషశక్తి స్తూర్మిళా చ ఔరసీ జనకస్య చ,
పత్నీ తు పాంచజన్యస్య మాండ వీతి ప్రకీర్తితా,
శ్రుతకీర్తి స్తు చక్రస్య.కుశధ్వజసుతే ఇమే.
ఉత్పత్స్యేతే మహాభాగే విమలే ప్రస్తుతే జనైః. 52-55½

(లక్ష్మీదేవి వాసంతిక యను సఖురాలికిఁ జెప్పిన విషయమే చెప్పబడుచున్నది.) ఓ వాసంతికా! ఓ సఖి! నాభర్తయగు విష్ణుమూర్తి తన పాన్పయిన యాదిశేషునితోఁడను, పాంచజన్యమను శంఖముతోఁడను, సుదర్శనమను చక్రముతోడను నయోధ్యయందు దశరథుని గృహమునందు రామలక్ష్మణ భరతశత్రుఘ్నులను సంజ్ఞతో నుద్భవింపఁగలడు. నేనును భూమిపై జనకుని గృహమునందు సీతయను పేరుతో నొప్పుచుండెదను. శేషుని భార్య జనకుని యౌరస పుత్రికయై యూర్మిళ యనుపేరుతో నొప్పుచుండును. శంఖము యొక్క భార్యయును జనకుని సోదరుడగు కుశధ్వజునకుఁ బుత్రికగాఁబుట్టి మాండవియను బేరుతో నొప్పుచుండును. చక్రము యొక్క భార్యయు కుశధ్వజునకే పుత్రికగా జనించి శ్రుతకీర్తియను పేర బరుగును. ఈ మాండవీశ్రుతకీర్తులు జనులచేఁ గొనియాడఁదగిన నిమివంశమునఁ గుశధ్వజుని కొమరిత లై పుట్టఁగలరు. (శంఖచక్రములకు భార్య లనగాఁ దదధిదేవతల భార్య లని యర్థము).

ఇతి సూతముఖే నోక్తం తత్పూర్వచరితం శుభమ్,
ద్విజా శ్రుత్వా ముముదిరే బ్రహ్మానందగతా యథా. 56½

ఈ ప్రకారముగ సూతుఁడు చెప్పిన వారల పూర్వజన్మచరిత్రను శౌనకాదులు విని బ్రహ్మానందమునుఁ బొందినవారివలె సంతోషించిరి.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే
ఏకోనవింశస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమున ద్వితీయభాగమునఁ
బందొమ్మిదవసర్గము సమాప్తము.

++++++

వింశస్సర్గః - ఇరువదియవసర్గ

[1]అథ రాజా విదేహానాం దదౌ కన్యాధనం బహు
గవాం శతసహస్రాణి బహూని మిథిలేశ్వరః.
కంబళాని చ ముఖ్యాని క్షౌమకోట్యంబరాణి చ,
హస్త్యశ్వరథపాదాతం దివ్యరూపం స్వలంకృతమ్.
దదౌ కన్యాపితా తాసాం దాసీదాస మనుత్తమమ్.
హిరణ్యస్య సువర్ణస్య ముక్తానాం విద్రుమస్య చ.
*దదౌ పరమసంహృష్టః కన్యాధన మనుత్తమమ్. 1-3½

అనంతరము జనకమహారాజు తన పుత్రికలకు ధనమును విశేషముగ నిచ్చెను. మఱియు ననేకలక్షల గోవులను, ముఖ్యమైన రత్నకంబళములను, పట్టుచీరలను, గజతురగరథపదాతులను, సుందరులను, శ్రేష్ఠులునైన దాసదాసీజనులను, హిరణ్యమును, మంచిముత్తెములను, బగడములను, సంతోషముతో *కన్యాధనమునుగాఁ దన పుత్రికల కిచ్చెను.

తతో దశరథః ప్రాహ వచనం కౌశికం ప్రతి,
[1]మృదు కేశతతి ర్గంథే ర్నాగచ్ఛ త్సుతయో ర్యదా,
తదాత్మజౌ మే నీత్వా త్వం సర్వశిక్షా స్స్వశిక్షయః,
తాటకాదీ న్మారయిత్వా వైదేహేన సమం మమ,
బాంధవం కల్పయం శ్చాసి త్వత్కృతేః కిం కరో మ్యహమ్.
సహస్రవందనేభ్యోఽహం పరం కర్తుం నహి క్షమః. 4-6½

*అనేన వివాహానంతరం కన్యాపితా కన్యాయై గవాశ్వాది బహుధనం దేయ మిత్యుక్తం. తథా చాదిపర్వణి ద్రౌపదీ వివాహే యౌతకం-కృతే వివాహే ద్రుపదో ధనం దదౌ మహారథేభ్యో బహురూప ముత్తమ మితి. సుభద్రావివాహే- తేషాం దదౌ హృషీకేశః కన్యార్థే ధనముత్తమ మితి.

*కన్యాధనము నిచ్చెనని చెప్పుటచేత కన్యాదాత కన్యకకు గవాశ్వాది రూపమగు బహుధనము నీయవలయునని సూచింపఁబడుచున్నది. ఆ ప్రకారమే భారతములో నాదిపర్వమున ద్రౌపదీవివాహమునఁ జెప్పఁబడినది. ద్రుపదరాజు వివాహముచేసి మహారథికులగు ధర్మజాదులకు బహువిధముగా ధనము నిచ్చెనని(యున్నది). సుభద్రావివాహసందర్భమునఁగూడ నిటులనే చెప్పఁబడియున్నది. ``కృష్ణుడు శ్రేష్ఠమయిన కన్యాధనము నిచ్చె"నని.

1. కవిః.

అనంతరము దశరథుఁడు విశ్వామిత్రునిగూర్చి యిటులఁ బలికెను. ఓ విశ్వామిత్రమహామునీ! నాకుమారులగు రామలక్ష్మణులకు మృదువైన వెంట్రుకలు ముడికి రాని కాలమునందు (అనగా నతి బాల్యమున) నీవు వారలను దీసికొని వెళ్ళి సమస్తమంత్రరహస్యములను నేర్పితివి. ఇంతియేకాక తాటకా సుబాహువులు మొదలగు రాక్షసులను వధింప జేసితివి. ఇదియునుంగాక జనకచక్రవర్తితో సంబంధబాంధవ్యములను నాకుఁ గలుగఁజేసితివి. నీవు చేసినదానికి నేను ప్రత్యుపకారము నేమి చేయఁగలను? నీకు సహస్రవందనముల నర్పించుటకంటె నేను వేఱొండు చేయ నసమర్థుడను.

అయోధ్యా మపి చాగత్య ప్రవేశం కారయే త్యహమ్,
ప్రార్థయే త్వాం మునే గాధిపుత్రరత్న! నమో ఽస్తు తే. 7½

ఓ విశ్వామిత్రమహర్షీ! నీ వయోధ్యకుఁ గూడ వచ్చి గృహప్రవేశమునుఁ గూడఁజేయించి వెళ్ళుమని ప్రార్థించుచున్నాను. నీకు నమస్కారము(అని దశరథుఁడు పలికెను.)

ఇత్యర్థితః కౌశికో ఽపి తథే త్యంగీచకార సః. 8

విశ్వామిత్రుఁడును దశరథునిచే నిట్లు ప్రార్థింపఁబడి యటులనే వచ్చెద నని యంగీకరించెను.

తతో దశరథ శ్చాపి స్నుషాజాయాత్మజాదిభిః,
ప్రయాణం కృతవా న్రాజా సాకేతం బంధుభి స్సహ. 9

అనంతరము దశరథుఁడు తన భార్యాపుత్రులతోఁ డను నూతన వధువులతోను, బంధుపరివారముతోడను నయోధ్యకు బయలువెడలెను.

సీతాద్యా నిర్గతా ముగ్ధా స్స్రశ్రునేత్రా స్సువిహ్వలాః,
సాంత్వయిత్వా సుమేధాద్యా రాజపత్న్య స్తదా పునః.
శిక్షయిత్వార్పయామాసు స్సుతాశ్శ్వశ్రూజనస్యతు. 10½

కన్నులవెంట నీరు విడుచుచు మిక్కిలి కష్టముతో బయలుదేరిన తమ పుత్రికలను సుమేధ మొదలగు జనకపత్నులు లాలన చేయుచు నీతులను జెప్పి కౌసల్య మొదలగు దశరథపత్నుల కప్పగించిరి.

1. కవిః

తదా దశరథం ప్రాహ జనక స్సాశ్రులోచనః,
శ్వస న్కవోష్ణమానాస్యో విరహో ద్గద్గదాక్షరః,
ఏతావత్కాలపర్యంతం సీతాద్యా లాలితా మయా.
అధునా త్వ మిమా స్త్వగ్రే లాలయస్వ కృపేక్షణైః.
ఇత్యుక్త్వా నృపతిం నత్వా స్వగేహం జనకో యయౌ. 13

అప్పుడు జనకుఁడు కన్నీటితోఁ గూడిన నేత్రములు కలవాఁడై నిట్టూర్పు విడుచుచుఁ బుత్రికావియోగమువలనఁ గలిగిన గద్గద స్వరముతో దశరథునితో నిటుల బలికెను. ఓ రాజా! ఇంతపర్యంతము సీత మొదలగు బాలికలను నేను గారాబముగాఁ బెంచితిని. ఇప్పటినుండి నీ కప్పగించితిని. నీవుకూడఁ గృపారసముతో నా బాలికలను లాలన చేయుచుండవలయును - అని చెప్పి దశరథునకు నమస్కరించి తదాజ్ఞచేఁ దన గృహమున కేగెను.

అథ గచ్ఛతి శ్రీరామే మైథిలా ద్యోజనత్రయమ్,
నిమిత్తా న్యతిఘోరాణి దదర్శన్ నృపసత్తమః.
తదా దశరథః ప్రాహ వసిష్ఠం తు భయాన్వితః,
కి మిదం హృదయోత్కంపి మనో మమ విషీదతి.
ఇతి రాజ్ఞా సమాపృష్టః కౌశికో వ్యాహ తం నృపమ్. 14-15½

అనంతరము శ్రీరామచంద్రమూర్తి సకుటుంబ సపరివారముగ మిథిలనుండి బయలుదేరి యయోధ్యకు వెళ్ళుచుండగా మూడామడల దూరము వెళ్ళిన పిదప మిక్కిలి ఘోరమైన దుశ్శకునములు గలుగగా దశరథుడు ఆదుశ్శకునములనుఁజూచి భయపడి వసిష్ఠునితో నిటులఁ బలికెను. ఓ గురువర్యా! నాహృదయమునుఁ గంపింపఁజేయునట్లు దుశ్శకునములు కలుగుచున్న వేమి? నా మనస్సు కడు విషాదము నొందుచున్నది. కారణమేమి? అని దశరథుఁడడుగఁగా వసిష్ఠు డివ్విధముగ దశరథునితోఁ జెప్పెను.

ఉపస్థితం భయం ఘోరం మృగాః ప్రశమయన్తి తే,
సంతాప స్త్యజ్యతాం రాజ న్విజయ స్సంభవిష్యతి. 16½

ఓ రాజా! భయము కలుగనున్నది, కాని మృగములు ప్రదక్షిణముగా సంచరించుటవలన శుభమే కలుగును. సంతాపమును విడువుము. విజయము సంభవించును. (అని వసిష్ఠుఁడు చెప్పెను.)

తేషాం సంవదతాం తత్ర వాయుః ప్రాదుర్బభూవ హ,
కంపయ న్మేదినీం సర్వాం పాతయం శ్చ ద్రుమా న్మహాన్. 17½

వసిష్ఠ దశరథులు పైవిధముగ మాట్లాడుచున్నంతలో భూమి యంతయు కంపించునట్లును వృక్షములన్నియు పడునట్లును గొప్ప సుడిగాలి బయలుదేరెను

తమసా సంవృత స్సూర్యః సర్వా నప్రబభు ర్దిశః,
భస్మనా చాఽవృతం సర్వం సంమూఢమివ తద్బలమ్. 18½

మఱియు సూర్యుఁడు తమస్సుచే నావరింపఁబడెను. దిక్కులన్నియు ప్రకాశహీనము లయ్యెను. సమస్తసైన్యము ధూళిచేఁ గప్పఁబడి జ్ఞానహీనమై యుండెను.

వసిష్ఠో మునయ శ్చాన్యే రాజా చ ససుత స్తదా,
ససంజ్ఞా ఇవ తత్రాఽస న్సర్వ మన్య ద్విచేతనమ్. 19½

వసిష్ఠుఁడును, నితరమునులును, దశరథుఁడును, దశరథపుత్రులును నా సుడిగాలిలోఁ దెలివితో నుండిరికాని యితరు లందఱును చైతన్యహీనులై యుండిరి.

జ్వలన్తమివ తేజోభి ర్జటామండలధారిణమ్,
స్కంధే చాసజ్య పరశుం ధను ర్విద్యుద్గణోపమమ్,
ప్రగృహ్యా శరముఖ్యం చ త్రిపురఘ్నం యథా హరమ్,
సమాయాంతం జామదగ్న్యం నిరీక్ష్యాహు ర్మిథో జనాః. 20-21½

తేజస్సుచేఁ బ్రజ్వరిల్లుచున్నట్టియు, జడలను ధరించినట్టియు, భుజముమీదను గండ్రగొడ్డలినిఁ జేతులయందు మెరుపువలెఁ బ్రకాశించుచున్న ధనువును శ్రేష్ఠమైన బాణమునుఁ బెట్టుకొని వచ్చుచున్నట్టియు, త్రిపురసంహారకుడగు శివునివలె నున్నట్టి పరశురామునిఁ జూచి యచ్చటిజనులు పరస్పరముగ నిట్లు చెప్పుకొనిరి.

కార్తవీర్యస్య బాహూనాం వనం చిచ్ఛేద యో మునిః,
త్రిస్సప్తకృత్వో భూమ్యాం వై పార్థివా న్నిజఘాన యః,
క్షత్రియాణాం వధాద్యేన భూమే ర్భారో ఽవతారితః.

భూమి ర్యే నాఖిలా దత్తా కశ్యపాయ మహాత్మనే,
స ఏవ జామదగ్న్యాఖ్యః ప్రాదుర్భూతో ఽద్య కిం భవేత్,
ఇతి సర్వేజనా భీతా వినా చేష్టా స్థితా స్తదా. 22-24½

ఏ మహాత్ముఁడు కార్తవీర్యార్జునుని సహస్రబాహువులను నరణ్యమును ఛేదించెనో, ఏ మహనీయుడు ఇరువదియొకమాఱు భూమినంతను దిరిగి వెదకి వెదక దుష్టక్షత్రియులను సంహరించెనో, ఏ మహాత్ముఁడు దుష్టసంహారమును జేసి భూభారమునుఁ దొలగించెనో, ఏ మహామహుడు భూమినంతనుఁ గశ్యపునకు దానము చేసెనో - యమ్మహనీయుఁడైన పరశురాముఁడు వచ్చుచుండెను. ఇప్పుడిక నేమి జరుగనున్నదో యని జనులందఱును భయపడుచుఁ జేష్టల నుడిగి యుండిరి.

కుర్వ న్కోపా దుదంచద్రవికిరణసటా పాటలై ర్దృష్టిపాతై
రద్యా ఽపి క్షత్రకంఠచ్యుతరుధిర సరిత్సి క్తధారం కుఠారమ్,
తీవ్రై ర్ని శ్వాసవాతైః పునరపిభువనో త్పాతమాసూచయద్భి
ర్గర్జ న్మౌర్వీకచాప స్త్రిభువనవిజయీ జామదగ్న్యస్సమేతి.

ఇత్యుక్త్వా భయసంత్రస్తో రాజా దశరథ స్తదా,
అర్ఘ్యాదిపూజాం విస్మృత్య త్రాహిత్రాహీతి చాబ్రవీత్. 25-26½

పరశురాముఁడు కోపముచేత సూర్యకిరణములవలె నెఱ్ఱనైన దృష్టిప్రసారములచేతను తన గండ్రగొడ్డలిని నిప్పటికిని క్షత్రియ కంఠములఁ దెగనరుకుటవలన స్రవించుచున్న రక్తధారలచేఁ దడుపఁబడిన యంచులు కలదియో యనునట్లు చేయుచుఁ దిరిగి లోకోపద్రవమును సూచించు తీవ్రమైన నిట్టూర్పుల విడుచుచు ధనుష్టంకారమునుఁ జేయుచు వచ్చుచుండెను - అని చెప్పుచు దశరథుఁడు భయపడి యర్ఘ్యాదిపూజనుఁగూడ మరచి రక్షింపు రక్షింపు మని పరశురామునితోఁ బలికెను.

స్త్రీషు ప్రవీరజననీ జననీ తవైవ
దేవీ స్వయం భగవతీ గిరిజా ఽపి యస్యై,
త్వద్దోర్వ శీకృత విశాఖముఖావలోక,
వ్రీడావిదీర్ణ హృదయా స్పృహయాం చకార. 27½

మఱియు దశరథుఁడు పరశురాముని నిటుల స్తుతించెను. ఓ భార్గవా! పూర్వము నీవును కుమారస్వామియును శివునియొద్ద ధనుర్విద్యాభ్యాసము చేయునపుడు మీ యిర్వురకుఁ దగవు వచ్చి ఎవరు గొప్పవారో తేల్చుకొనుటకు మీర లిర్వురును కొట్లాడగాఁ గుమారస్వామి యోడిపోయినపుడు తన పుత్త్రుని ముఖమునుఁజూచి సిగ్గుపడి పార్వతీ దేవి నీతల్లిని స్త్రీలలో వీరమాతనుగా గొనియాడెను. (కుమారస్వామి వంటివానిని నీవు జయించినవాడవని భావము.)

దండవ త్పణిప త్యాహ పుత్త్రప్రాణా న్నయచ్ఛ మే,
ఇతి బ్రువన్తం రాజాన మనాదృత్య రఘూత్తమమ్,
రాఘవాభిముఖో రామ స్సమాయాత్క్రోధమూర్ఛితః. 28-29

పిమ్మట సాష్టాంగనమస్కారము చేసి పుత్రభిక్షనుఁ బెట్టుమని చెప్పుచున్న దశరథుని లక్ష్యముచేయక పరశురాముఁడు రామాభిముఖుడై కోపముతో వచ్చుచుండెను.

తదా దశరథం భీతం నిశ్చేష్టం బ్రహ్మణ స్సుతః,
మిథః ప్రోవాచ భగవా న్వసిష్ఠ స్తపతాంవరః. 30

ఆ సమయమున భయపడి నిశ్చేష్టుఁడైయున్న దశరథునితో రహస్యముగ బ్రహ్మపుత్త్రుడైన వసిష్ఠుడి వ్విధముగఁ బలికెను.

భవతా నృప! రామార్థే న కార్యం దుఃఖ మ ణ్వపి!
పిత్రా వా మాతృభి ర్వాఽపి అన్యై ర్భృత్యజనైరపి. 31

ఓ రాజా! తండ్రియైన నీవుగాని తల్లులుకాని యితరులుకాని రాముని విషయమై యణుమాత్రమయినను దుఃఖింప నవసరము లేదు.

అయం వా నృప! తే రామ స్సాక్షా ద్విష్ణు స్తుతే గృహే,
జగతః పాలనార్థాయ జన్మ ప్రాప్తో ఽన సంశయః. 32

ఓ రాజా! సాక్షా ద్విష్ణుమూర్తియే జగత్పరిపాలనార్థమై నీ గృహమునందు రాముఁడుగా నవతరించెను. సందియములేదు.

యత్ర సంకీర్త్య నామా ఽపి భవభీతిః ప్రశామ్యతి,
స్వయంమూర్తం బ్రహ్మ నృప! భయాదే స్తత్ర కా కథా. 33

ఓ రాజా! ఎవని నామమునుఁ గీర్తించిన మాత్రమున భవభీతి (సంసారభయము) శాంతించునో, ఎవఁడు సాకారమైన బ్రహ్మయో - యట్టివానికి భయము కలుగునని నీవు తలచుట వెఱ్ఱితనము సుమా!

యస్య సంకీర్త్యతే రామకథామాత్ర మపి ప్రభో!
నోపసర్గభయం తత్ర నాకాలమరణం నృణామ్. 34

ఓ రాజా! ఎచ్చట రామకథ కీర్తింపఁబడునో, యచ్చట నరిష్టభయముకాని, యకాలమరణభయముకాని యుండనేరదు. (ఇట్లు వసిష్ఠుఁడు దశరథునితోఁ జెప్పెను.)

తచ్ఛ్రుత్వా వచనం రాజా ప్రా హేదం వచనం శనైః,
ధైర్యాయ మే వసిష్ఠ! త్వ మర్థవాదా న్బ్రవీ ష్యహో,
బాలస్య స్తవనే నాలం ఛాత్రభూతస్య తే గురో! 35½

దశరథుఁడు వసిష్ఠుని వాక్యములను విని మెల్లగ నిటులఁ బలికెను. ఓ గురువర్యా! నాకు ధైర్యమునుఁ గలుగఁజేయుటకు నీ విటుల నర్థవాదములను (స్తుతివాక్యములను) బలుకుచుంటివి. నీ శిష్యుడగు బాలుని నింతగా స్తవము చేయుట చాలుననియె.

ఇత్యుచ్యమానే గురుణా భార్గవో ఽ ప్యాగతో ఽంతికమ్,
రాఘవం ప్రాహ వచనం భీషయన్నివ తం ముహుః. 36½

ఈ ప్రకారము వసిష్ఠుఁడు దశరథునితోఁ జెప్పుచుండగాఁ బరశురాముడును రాముని సమీపమునకు వచ్చి భయపెట్టుచు నిటుల సంభాషించెను.

పరశురామః :

రేరే క్షత్రకులాధమ! ప్రకటితం బ్రాహ్మణ్య మస్త్రేణ తే
నన్వేకాం రజనీచరీం త్వ మవధీః మాతా న మే తాటకా.
నిఃక్షత్రా పృథివీకృతా ఖలు మయా కో ఽహం భవా న్సత్యవా
గిత్థం భార్గవరోషపోషణపటుః పాయా త్స నో రాఘవః. 37½

పరశురాముడు : ఓ క్షత్రియకులాధముడా! (అని పరశురాముఁడు రాముని బిలిచెను). రాముఁడు: నీచేతిలోని యస్త్రమే నీ బ్రహ్మణ్యమునుఁ

బ్రకటన చేయుచున్నది. (అనగా క్షత్రియులకుఁ జేతిలో నుండవలసిన యస్త్రము నీవు బ్రాహ్మణుడవై యుండియుఁ జేతబట్టితివి. కాన నీవు బ్రాహ్మణ కులములో నధముడవు కాని నేను క్షత్రియకులములో నధముడను కానని భావము).

పర: నీవేనా స్త్రీహత్య చేసినవాడవు. (అనగా తాటకయను నాడుదానినిఁ జంపితివని పరిహసించెను).

రామ: తాటక నాతల్లి కాదు. (అనగా నీవు తల్లినే జంపినవాఁడవు. నేనట్లు చేయలేదు. లోకోపద్రవముచేయు రాక్షసినిఁ జంపితి నని భావము).

పర: నే నెవడనో యెఱుఁగుదువా! భూమిలో క్షత్రియుఁడను వానిని లేకుండ జేసినవాడను.

రామ: భూమియందు క్షత్రియులు లేకుండఁ జేసితినంటివే, నేను క్షత్రియుఁడనేకదా! ఎంత సత్యవాదివి (ఇట్లు రాముఁడు పరశురామునకుఁ గోప మభివృద్ధి యగునట్లు మాట్లాడెను).

త్వం రామ ఇతి నామ్నా తు చరసి క్షత్రియాధమ!
త్యజ త్వం రామసంజ్ఞాం వా మయా వా సంగరం కురు. 38½.

పరశురాముఁడు తిరిగి రామునితో నిటులఁబలికెను. క్షత్రియాధమా! నీవు రాముఁడను పేరుతోఁ దిరుగుచుంటివి. నా కుండఁదగిన రామయను పేరును నీవు వదలిపెట్టెదవా? లేక నాతో యుద్ధము చేసెదవా?

రాఘవ స్త్వంజలిం బద్ధ్వా ప్రణనామ చ భార్గవమ్,
సమరే విజయీ భూయాది త్యాశిష మయం దదౌ. 39½

రాముఁడు దోసిలి జోడించి పరశురామునకు నమస్కరించెను. పరశురాముఁడును "విజయీ భవ" అని రాము నాశీర్వదించెను.

భార్గవో ఽపి విచా ర్యాథ చింతయామాస చాత్మని. 40

పిదప పరశురాముఁడు తా నట్లాశీర్వదించుటకు విచారించి తన మనమునం దిట్లాలోచించెను.

రామే చంద్రాభిరామే వినయవతి శిశౌ కిం ప్రకుప్యాతిమాత్రమ్
హుం చాపం చంద్రమౌళే శ్చపలమతిరసా విక్షుఖండం బభంజ,
బాలా వైధవ్య దీక్షాం జనకనృపసుతా నార్హ తీయం మదస్త్రాత్
ఆశ్మాంతో మే కుఠారః కథమయ మధునా రేణుకాకంఠశత్రుః. 41

చంద్రబింబమువలె సుందరుడును, వినయముకలవాడును, బాలుఁడు నగు రామునిజూచి యీ రామునిమీదఁ గోపమేల యని తలచెను. కాని ధనుర్భంగము జ్ఞప్తికివచ్చి తిరిగి తనమనమున నిట్లాలోచించెను. నా గురువగు శివుని ధనువును జెరకుగడ విరిచినట్లు విరిచివేసెను. కాన నుపేక్షింపగూడ దనుకొనెను. సీతను జూచి తిరిగి తనమనమున నిట్లనుకొనెను. జనకపుత్త్రియగు సీత నాయస్త్రముచే వైధవ్యమునుఁ బొందఁదగినది కాదనుకొనెను. గండ్రగొడ్డలిని జూచి తిరిగి కోపముతో ని ట్లాలోచించెను. నా తల్లియగు రేణుకయొక్క కంఠమునుఁ దెగనరికిన నిర్దయమగు నా గండ్రగొడ్డలి యిప్పుడు దయతో నెట్లు శాంతించు ననుకొనెను.

తతః ప్రాహ రఘూత్తంసం భార్గవః క్రోధమూర్ఛితః. 41½

అనంతరము పరశురాముఁడు కోపముతో రాముని గూర్చి యిటులఁ బలికెను.

చండీశకార్ముక విమర్దవివర్ధమాన
దర్పావలేపసవిశేషవికాసభాజోః,
బాహ్వోస్త్ర వాహ మధునా మధునాసమానై
రారాధయామి రుధిరైః కఠినైః కుఠారమ్. 42½

శివధనువును విరుచుటవలన వృద్ధినొందిన గర్వముగల నీ బాహువులను ఛేదించి మధురమైన యారక్తముచే నా గండ్రగొడ్డలినిఁ దృప్తి పరచెదను.

రామ :

భగవం స్తే ఽనుగ్రహస్య నిగ్రహ స్యా ప్యహం వశః,
పరం తు కోపబీజం తే జ్ఞాతు మిచ్ఛామి భార్గవ! 43½

రాముడు : ఓ భార్గవా! నీ నిగ్రహానుగ్రహములకు నేను వశుడనై యుంటిని కాని నీకు నామీద గోపము వచ్చుటకుఁ గారణమేదియో తెలిసికొనఁ గోరుచున్నాడను.

పర :

శాఖా మాం కంప్య పతనే కారణం పృష్టవా నసి,
య త్త్వయా రామ! భగ్నం త జ్జగద్గురుశరాసనమ్. 44½

పరశురాముఁడు : ఓ రామా! లోకగురువగు శివుని వింటిని విఱిచి కోపకారణ మేమి యని నన్ను నీవడుగుట, చెట్టుకొమ్మనూపి యాకొమ్మమీద నున్నవాడు క్రిందబడుటకుఁగారణ మేమి యని యడిగినట్లున్నది.

రామ :

అళీకలోకవార్త్తయా నిరాగసి మయి ప్రభో!
ముధా కోపకలంకోఽ సి భృగువంశవిభూషణ! 45½

రాముడు : ఓ భృగువంశమున కలంకారమైనవాడా! అబద్ధపులోకవార్తను నాధారము చేసికొని నిరపరాధుఁడ నగు నాయందు వ్యర్థముగ నాగ్రహమునుఁ బూనితివి.

పర :

తత్కిం గిరిశచాపస్య స్వస్తి నేత్యాహ రాఘవః,
తత్కథం త్వం నిరాగాస్త్ర భవ సీ త్యాహ భార్గవః. 46½

పర : అట్లైతే శివధనువు మంచిగానే యున్నదా యని భార్గవుఁడు ప్రశ్నింపగా రాముఁడు విరిగిపోయిన దనెను. అటులైతే నీవు నిరపరాధివి యెట్లు కాగలవు?

రామ :

మయాస్పృష్టం న వాస్పృష్టం కార్ముకం పురవైరిణః,
భగవ న్నాత్మనై వేద మభజ్యత కరోమి కిమ్,
భో భార్గవ! నమ స్తుభ్యం క్షమస్వ మమ చాపలమ్,
డింభస్య దుర్విలాసాస్తు గురూణాం హి ముదే ద్విజ! 47-48½

రాముడు : ఓ పూజ్యుడా! నేను శివధనువును దిన్నగా ముట్టుకొంటినో లేదో దానియంతటి కదియే విరిగెను. నేనేమి చేయుదును? ఓ భార్గవా! నీకు

నమస్కారము. నా చాపల్యమును సహింపుము. పిల్లవాని దుశ్చేష్టలు పెద్దవారికి సంతోషకరమే యై యుండును. కాని కోపకారణములు కావుగదా.

పర :

కథం రే చందనాదిగ్ధం నారాచం హృది నిక్షిపన్
హృదయం శీతలయసి తదలం తిష్ఠ దుర్మతే!

హేరామ కామరిపుకార్ముక కర్మఘాత
సంజాతపాతక తవైవ కఠోరధారః,
సీతాకరవ్యతికరప్రతికూలబంధుః
కంఠం పురా విశతు నిష్కరుణః కుఠారః. 49-50½

పర : ఓరి దుష్టుడా! పైనఁజందనముచేఁ బూయబడిన శల్యమును హృదయమున నాటింపఁజేసి హృదయమును జల్లని దానినిగాఁజేయుటకటులఁ జేసితి నని చెప్పినట్లు నీమాటలున్నవి. శివధనువును విరుచుటవలనఁ గలిగిన పాతకముగల రామా! తీక్ష్ణమైన యంచులు కలదియును సీతకుఁ బ్రతికూలబంధువును దయారసము లేనిదియు నగు నా గండ్రగొడ్డలి నీకంఠమునుఁ బ్రవేశించుచున్నది. చూడుము.

రామ :

నిహంతుం హంతగో విప్రాన్న శూరా రాఘవా వయమ్
అయం కంఠః కుఠార స్తే కురు రామ యథోచితమ్.
హారః కంఠం విశతు వా కుఠారో వా విశ త్వలమ్
యద్వా తద్వా భవతు మే న శూరో ఽహం త్వయి ద్విజే. 51-52½

రాముడు : ఓ పరశురామా! రఘువంశమునఁ బుట్టినవారలందరము మేము గోవులను బ్రాహ్మణులను జంపుటకుమాత్రము శూరులము కాము.(మా శౌర్యమును గో బ్రాహ్మణుల విషయమై యుపయోగింపమని భావము).ఇదిగో నా కంఠము. గండ్రగొడ్డలి నీయొద్దనే యున్నది. నీ యిష్టము వచ్చినట్లు చేయుము. ఓ భార్గవా! నాదు నిశ్చయమును దెల్పెదను వినుము. నాకంఠమున హారము ప్రవేశించినను, కుఠారము (గండ్ర గొడ్డలి) ప్రవేశించినను

ప్రవేశించనిమ్ము. ఎట్లు జరిగినను నిష్టమే. కాని బ్రాహ్మణుడవగు నీ విషయమై నా శౌర్యమును వినియోగింపను.

పర :

రామ మాం మనుషే వాల్ప ద్విజవ త్ప్రణతి క్షమమ్,
న జానీషే రణే స్కందం జితవంత మముం జనమ్,
కి మాత్థ రే బ్రాహ్మణేషు న ప్రవీరా వయం త్వితి,
తృణాయ మనుషే బ్రహ్మజాతిం క్షాత్రమదేన కిమ్,
ఇదానీ మావయోర్జాతిః కా ప్రగు ర్వీతి రాఘవ!
విజ్ఞాపయే ద్రణతులా ప్రవీణో భవతా ద్భవాన్. 53-55½

పర : ఓ రామా! యుద్ధమునందుఁ గుమారస్వామి వంటివానిని జయించిన నన్నుఁగూడ నమస్కార పాత్రుడగు సామాన్య బ్రాహ్మణునిగానే తలచుచుంటివా? ఏమంటివి? బ్రాహ్మణుల విషయమై మేము శూరులము కామని యనియెదవా? క్షాత్రమదముచే బ్రహ్మజాతినిఁ దృణప్రాయముగాఁ దలచుచుంటివా? ఇప్పుడు బ్రహ్మక్షత్రియ జాతులలో నేజాతి గొప్పదియో యుద్ధమనెడి త్రాసే తెలియఁజేయును. కాన నీవు వీర్యవంతుడ వగుము.

రామ :

భో బ్రహ్మన్భవతా సాకం యుద్ధవార్తాఽపి నో హి నః,
సర్వే వయం హీనబలాః యూయం బలవతాం వరాః. 56½

రామ : బ్రాహ్మణుడా! నీతో మాకు యుద్ధవార్తయే కూడదుగదా! మేము మీకంటె బలహీనులము. మీరలు కడు బలవంతులు.

లక్ష్మణః :

శరాసన మిదం త్వేకగుణం భార్గవ! నో బలమ్,
యజ్ఞోపవీతం భవతాం బలం నవగుణం ఖలు. 57½

లక్ష్మణుఁడు : ఓ భార్గవా! ఒక గుణముకల (ఒక నారిత్రాడుగల) యీ ధనువు మాకు బలము. మీ బ్రాహ్మణులకుఁ దొమ్మిది గుణములు కల (తొమ్మిది పోగులు కల యజ్ఞోపవీతము బలమైనది.) మాకంటె మీరలే

బలవంతులు. (మీ బ్రాహ్మణు లేమి యుద్ధము చేసెదరని పరిహాసముగా మాట్లాడె నని భావము).

రామ :

వ త్సాల మిహ మాన్యేఽస్మి న్మనౌ దుర్వినయేన తే. 58

రాముఁడు : తమ్ముడా! పూజనీయుఁడైన యీ పరశురాముని విషయమై దుర్వినయము పనికి రాదనియెను.

పర :

తదాఽఽహ భార్గవో రామం న దోషోఽస్య మమైవ సః,
దారై ర్నక్తకుచాంశుకైః పరివృతం ప్రాచీన మేషామ్ నృపమ్,
నాహింసీ ద్య దసౌ కుఠారహతక స్త స్యైత దుజ్జృంభితమ్.
యన్నారీకవచాన్వయ ప్రణయినామ్ క్షత్రాధమానా మిమా,
దుర్వాచః ప్రవిశంతి మే శ్రవణయోర్ధిక్షత్రగోత్రే కృపామ్. 59-60½

పర : అప్పుడు పరశురాముఁడు రామునితో నిటులఁ బలికెను. ఓ రామా! నీతమ్ముని తప్పుదన మేమియు లేదు. నాదియే తప్పు. చెప్పెదను వినుము. ఓ రామా! స్త్రీలచేఁ జుట్టు నావరింపబడి చీరను రవికను ధరించి స్త్రీలమధ్య దాగియుండిన నీ పూర్వీకుఁడగు నారీకవచుఁడను రాజును నాగండ్రగొడ్డలి తెగనరుకకుండగ వదలిన కారణముచే నీతమ్ము డిప్పుడిట్లు విజృంభించి మాట్లాడఁగలిగెను. అట్లు మీ మూలపురుషునిఁ జంపకపోవుట వలన క్షత్రియాధములగు మీయొక్క దుర్వాక్యములు వినవలసివచ్చెను. మీ క్షత్రియ వంశములపైఁ గృపనుంచుట చాలును. (అనగా మీ మూలపురుషునిఁ జంపియున్న మీ వంశమే యంతరించెడిది. మీరలే యుండకపోదురని భావము).

రామ :

భార్గ వాల మిహ క్షీరకంఠే కఠినకోపతః,
తత్షంతవ్యం స తు ప్రాహ విషకంఠ స్త్వయం ఖలు. 60

రాముఁడు : (సామవాక్యములతోఁ బరశురామునితో నిటులఁ బల్కెను). ఓ భార్గవా! క్షీరకంఠుడగు (బాలుడైన) లక్ష్మణునియందుఁ గఠినమైన కోపము చాలును. క్షమింపవలయును - అని చెప్పగా విని పరశురాముడిట్లు పలికెను. నీ తమ్ముడు విషకంఠుడుకాని క్షీరకంఠుడు కాడనియెను.

లక్ష్మణః :

శితికంఠస్య శిష్యేణ క్షంతవ్యం చ విశేషతః. 62½

లక్ష్మణుఁడు : నీవు విషకంఠునకు (శివునకు) శిష్యుడవు కాన తప్పక క్షమించవలయును.

పర :

విషకంఠాభిధా సామ్యా త్కిం భవా నపి మే గురుః. 63

పర : విషకంఠుని నామ సామ్యముచే నీవుకూడ నాకు గురువేనా?

లక్ష్మణః :

కిరీట మధిరూఢేఽపి బాలే ప్రాలేయరోచిషి,
శితికంఠస్య కిం చిత్తే ధత్తే కోపాంకురః పదమ్. 64

లక్ష్మణుఁడు : ఓ భార్గవా! బాలుడైన చంద్రుఁడు తన నెత్తిమీద నెక్కి త్రొక్కుచుండినను నీ గురువైన శివుఁడు కోపగించెనా? అట్లే పిల్లవాని చేష్టలకు నీవు కోపగింపఁ జన దని భావము.

పర :

కృత్వా త్రిస్సప్తకృత్వ స్సమితి విశసనం
పూర్వముర్వీపతీనామ్,
కృత్వాఽన్యత్సప్తకృత్వః పున రపి కదనమ్,
దుర్మదానాం నృపాణామ్,
నిర్మాయక్ష్మాపతీనాం ప్రతిసమర తలా
దాహృతై రుత్తమాంగైః
కాపాలీ మక్షమాలాం ఝడితి
భగవతో భైరవ స్యార్పయామి. 65

పర : ఓ రామా! పూర్వము నే నిరువదియొక్క మార్లు భూమినంతయు వెదకి రాజులనందరిని వధించి తద్రక్తముచేఁ బితృతర్పణము చేసితిని. కాని యంతమాత్రమునఁ జాలదు. తిరిగి నేనిపుడు ఇంకొక యేడు పర్యాయములు భూమినంతయుఁ దిరిగి దుష్టక్షత్రియులను వధించి యారాజుల కపాలములచే నొకమాలనుఁ జేసి భగవంతుడగు భైరవున కర్పించెదను.

రామ :

తప శ్శాంతం చేత స్స్ఫటికమణిమాలాపరికరః
కుశాః కుండీ దండ స్సతత ముటజావాసనిరతిః,
మునీనా మేత ద్వస్సముచిత ముదగ్రం న వచనం
నవక్రభ్రూభంగో న శర ధనుషీ నాపి పరశుః. 66

రామ : ఓ పరశురామా! మీవంటి మునీశ్వరులకు తపస్సు, శాంతము, స్ఫటికమాలయును, కుశలు దండకమండలములు, పర్ణశాలావాసము తగినవి, కాని భయంకరమైన యిట్టి కఠినవచనములు కాని, బొమముడి ధరించుటకాని, గండ్రగొడ్డలి ధనుర్బాణములు కాని తగవు.

పవిత్రగాత్రం తే కుత్ర కుత్ర తే కఠినం ధనుః,
కుత్ర నారాచహేలా తే పర్ణశాలా క్వ తే ద్విజ. 67

ఓ భార్గవమునీ! పవిత్రమైన నీ శరీర మెక్కడ? కఠినమైన యీధను వెక్కడ? నీ పర్ణశాల యెక్కడ? బాణములతోఁ గ్రీడయెక్కడ? (అనగా పర్ణశాలలో తపము చేసికొనుచుండెడి పవిత్రమైన శరీరము కల నీకు ధనుర్బాణములను ధరించుట తగదని భావము.)

ప్రసీద రోషా ద్విరమ కురు చేతసి మే గిరమ్,
బహువారై ర్జిత మభూత్త్వయాసై ర్భవతా జగత్. 68

ఓ భార్గవా ! నీ వనుగ్రహించి కోపమును విడువుము. నా మాటలను మనస్సునఁజొరనిమ్ము. నీ విదివరకు ననేక పర్యాయములు బహుప్రయాసములచే రాజులను జయించి విజయములనుఁ బొందితివి.

పర :

నాద్యాహ మాడంబరపండితేషు
యుష్మాసు వాణీః ప్రచురాః ప్రయుంజే,
బాణాన్ రిపుప్రాణ హరా న్మదీయా
న్సర్వేఽపి యూయం సహితా స్సహధ్వమ్. 69

పర : ఓ రామా ! నే నిపుడు వాగాడంబరపండితులగు మీమీదను విశేషముగ వాక్కులనుఁ బ్రయోగింపను (అనగా మీతో నెక్కువగా మాట్లాడదలచలేదు). శత్రుసంహారకములగు నాదుబాణములను మీమీదనుఁ బ్రయోగింపఁ దలచితిని. మీరలందరును కలిసికూడ నాబాణములను సహింపుడు.

ఈషత్త్యక్త పురాణచాపదళన ప్రోద్భూతగర్వోద్ధతి వ్యగ్ర
స్త్వం కతర స్సమే తవ గురు స్సోఢుం న శక్త శ్శరాన్,
తుష్టా దిష్టవరప్రదా ద్భగవతః పద్మాసనా త్సాదరమ్,
మన్నారాచభయా దయాచత కిల బ్రాహ్మీం తనుం కౌశికః. 70

ఓ రామా! నీ గురువగు విశ్వామిత్రుడును క్షత్రియుడుగా నున్నచో నాబాణముల దెబ్బల ననుభవించవలసి వచ్చునని భయపడి నా బాణములను సహింపకలేకయే తపస్సు చేసికొని యా తపస్సుచే బ్రహ్మదేవుని సంతోషపెట్టి యా చతుర్ముఖునివలన బ్రాహ్మణశరీరమును (బ్రాహ్మణ్యమును) సంపాదించుకొనెను కదా! అట్టిస్థితిలోఁ ద్రుప్పుపట్టియున్న శివధనువును విరిచితివని గర్వించు నీ వెంతవాడవు.

రామ :

కరోషి త్వ మధిక్షేపం గురో ర్మే కౌశికస్య తు,
నాతఃపర మహం త్వాం తు సోఢుం శక్నోమి భార్గవ. 71

రాముడు : ఓ భార్గవా! నీ వింత దనుక నన్నుఁ దూలనాడినను సహించితిని. నీవిపుడు నాగురువగు గౌశికుని దూషించుచుంటివి. ఇటుపిమ్మట నిన్ను సహించను.

పర :

జామదగ్న్యస్య పురతో చండధామ్నో భవా న్నృనః,
విరాజసే వా ఖద్యోత శ్శక్తో౽సి యది యుధ్యతాత్. 72

పర : ఓ రామా! పరశురాముడను సూర్యునిముందు నీవు మిణుగురు పురుగువంటివాడవు. నీకు సమర్థత యున్న యుద్ధము చేయుము.

యచ్చాపం వీతసారం తద్భగ్న మత్యల్పతైవ తే,
శక్తో౽సి యది మే చాప మాకర్ష మురవైరిణః. 73

సారహీనమైన శివధనువును విరిచితి ననుటలో నీకు గొప్పతనము లేదు. నీవు సమర్థుడవైనచో నా వైష్ణవధనువు నాకర్షింపుము.

తచ్ఛ్రుత్వా ధను రాచ్ఛిద్య రామ స్త త్తేజసా సహ,
తూణీరా ద్బాణ మాదాయ సంధా యాకృష్య వీర్యవాన్,
లక్ష్యం దర్శయ బాణస్య హ్యమోఘో మమ సాయకః,
బ్రాహ్మణో౽సీతి పూజ్యో మే విశ్వామిత్రకృతేన చ. 74-75

అనంతరము రామచంద్రమూర్తి యాగ్రహముతోఁ బరశురాముని చేతినుండి వైష్ణవధనువును పరశురామునిలో నుండిన వైష్ణవ శక్తితోఁగూడ లాగుకొని తన యమ్ములపొది నుండి బాణమునుఁ దీసి ధనువునందు సంధించి యెక్కుపెట్టి నా బాణము అమోఘ మగుటవలన నా బాణమునకు లక్ష్యమునుఁ జూపింపుము. బ్రాహ్మణుఁడవగుటవలనను; విశ్వామిత్రునకు నీవు బంధువగుటవలనను నిన్నింతగా గౌరవింపవలసి వచ్చెను.

ఏవం రామే తు వదతి భార్గవో వికృతాననః,
సంస్మర న్పూర్వవృత్తాంత మిదం వచన మబ్రవీత్. 76

ఈ ప్రకారము రాముఁడు చెప్పుచుండగాఁ బరశురాముఁడు వికారరూపము నొందిన ముఖము కలవాఁడై పూర్వవృత్తాంతమును జ్ఞప్తికిఁ దెచ్చుకొని రామునితో నిటులఁ బలికెను.

రామ రామ మహాబాహో జానే త్వాం పరమేశ్వరమ్,
పురాణపురుషం విష్ణుం జగత్సర్గలయోద్భవమ్. 77

ఓ మహాపరాక్రమశాలి వగు నో రామచంద్రా! నీవు జగత్సృష్టిస్థితి లయములకుఁ గారణమైనవాఁడవును, పురాణ పురుషుడవును, విష్ణుమూర్తివియు నని యిప్పుడు తెలిసికొంటిని.

పూర్వవృత్తం శృణు విభో! రామచంద్ర మహాప్రభో!
బాల్యేఽహం తపసా విష్ణు మారాధయితు మంజసా.
చక్రతీర్థం తతో గత్వాఽతోషయం తపసా హరిమ్. 78½

ఓ రామచంద్రప్రభూ! నా పూర్వవృత్తాంతమును జెప్పెదను వినుము. నేను బాల్యమునఁ దపస్సుచే విష్ణుమూర్తి నారాధింపఁ దలచి చక్రతీర్థ మనునొక క్షేత్రమునకు వెళ్ళియచ్చట గొప్ప తపమును జేసి విష్ణుమూర్తిని సంతోషపెట్టితిని.

మయా సంపూజితో దేవః ప్రసన్నః ప్రాహ కేశవః,
ప్రీతోఽపి తపసా విప్ర! భవతో నియతాత్మనః,
సంప్రదాస్యామి తే విప్ర! మచ్ఛక్తిం పరమాం శుభామ్.
ఆవేశితోఽథ మచ్ఛక్త్యా జహి దుష్టా న్నృపోత్తమాన్,
భూభారకవినాశాయ దేవానాం చ హితాయ చ. 77-79

అట్లు నాచేఁ బూజింపఁ బడిన భగవానుడగు శ్రీహరి ప్రసన్నుడై నాతో నిటులఁ జెప్పెను. ఓ భార్గవా! నీ తపస్సునకు నేను సంతసించితిని. గొప్ప నా వైష్ణవతేజమును నీయందుఁబ్రవేశపెట్టెదను. నా తేజముచే నావేశింపఁబడిన వాడవై భూభారము తొలగుటకును, దేవతాహితమునకును దుష్టులగు రాజులను సంహరింపుము.

ఇత్యుక్త్వా ప్రదదౌ దేవః పరమం శత్రుధర్షిణమ్,
వైష్ణవం చ మహాచాపం దివ్యాస్త్రాణ్యప్యనేకశః.
దత్వా ప్రోవాచ భగవా న్మామదగ్న్యం తు మాం పునః,
మదోత్కటా న్నృపా న్హత్వా కార్తవీర్యం నిహత్య చ.

కృత్స్నాం భూమిం కశ్యపాయ దత్త్వా శాంతి మవాప్స్యసి,
త్రేతాయుగే దాశరథి ర్భూత్వా రామో௨హ మవ్యయః.
ఉత్పత్స్యే పరయా శక్త్యా తదా ద్రక్ష్యసి మాం తతః,
మత్తేజః పున రాదాస్యే త్వయి దత్తం మయా పునః.
ఇత్యుక్త్వా௨ంతర్హితో దేవః వరం మహ్యం వితీర్య సః. 80-85

ఈ ప్రకారము చెప్పి శ్రీహరి శత్రుసంహారక మగు తన వైష్ణవ ధనువును దివ్యాస్త్రములను నాకిచ్చి తిరిగి నాతో నిట్లు బలికెను. మదించి యున్న రాజులను, గార్తవీర్యార్జునుని సంహరించి భూమినంతయును గశ్యపప్రజాపతి కిచ్చి శాంతిని బొందుము. త్రేతాయుగమున నేను దశరథునకు బుత్త్రుఁడనుగా నవతరించి రాముఁడను పేరుతో నొప్పెదను. అప్పుఁడు నన్నుఁ దిరిగి చూడఁగలవు. నీయందు నేనిపుడు ప్రవేశపెట్టిన నా వైష్ణవతేజమును దిరిగి నే నపుడు నీనుండి తీసికొనెదనని భగవానుఁడు నాకు వరమిచ్చి యంతర్ధానము నొందెను.

తత స్సహస్రబాహుం తం హత్వా௨హం పృథివీ మిమామ్,
నిఃక్షత్రాం కృతవా నస్మి మాతామహకులం వినా. 86

అనంతరము నాతండ్రిని జంపిన కార్తవీర్యార్జునుని నేను జంపి నా మాతామహవంశమును మాత్రము వదలి పిమ్మట భూమియందలి దుష్టక్షత్రియుల నందరిని సంహరించితిని.

*మాతామహాన్వయత్వా చ్చ రేణుకావచనా త్తథా.
రక్షితం చ మయా దేవ ఇక్ష్వాకోస్తు మహత్కులమ్. 87

---

*మాతామహ ఇతి వైవస్వతమనోః పుత్రః శర్యాతిః. తస్య కన్యాం సుకన్యానామ్నీం చ్యవనః పరిణీతవాన్. చ్యవనస్య సుతః ఋచీకః. తస్య పుత్రః జమదగ్నిః. తత్సుతః పరశురామ ఇతి సంబంధః.

మాతామహవంశము- వైవస్వతమనువుయొక్క పుత్త్రుఁడు శర్యాతి మహారాజు. ఆ శర్యాతిమహారాజుయొక్క పుత్త్రికయగు సుకన్యయను నామెను చ్యవనమహర్షి వివాహము చేసికొనెను. చ్యవనుని యొక్క కుమారుఁడు ఋచీకమహర్షి యై యుండెను. ఆ ఋచీకుని పుత్త్రుఁడు జమదగ్ని మహర్షి యై యుండెను. జమదగ్ని యొక్క పుత్త్రుడు పరశురాముఁడు కాన నిక్ష్వాకువంశము మాతామహవంశమయ్యెను.

నా తల్లియగు రేణుకాదేవి చెప్పుటవలనను,* మాతామహవంశము కావునను నిక్ష్వాకువంశమును మాత్రము నేను కాపాడితిని.

విష్ణు రేవ భవా న్జాతో జ్ఞాతోఽ స్యద్య మయా విభో!
నిక్షిప్తం మయి తే తేజ స్త్వయైవ పున రాహృతమ్. 88

ఓ రామచంద్రా! నీవు సాక్షాద్విష్ణుమూర్తివని యిప్పుడు నేను తెలిసికొంటిని. నాయందు నీవు పూర్వము ప్రవేశపెట్టిన వైష్ణవతేజమును నీవే తిరిగి తీసికొంటివి.

అద్య మే సఫలం జన్మ ప్రతీతోఽ సి మహాప్రభో!
బ్రహ్మాదిభి రలభ్యస్త్వం ప్రకృతేః పారగో మతః. 89

ఓ రామచంద్రప్రభూ! నీదర్శనముచే నాజన్మము సఫల మయ్యెను. ప్రకృతిబద్ధుఁడవు కానివాఁడవును, బ్రహ్మాదులకు నగోచరుఁడవగు నీయొక్క సాక్షాత్కార మయ్యెను.

నమః కారుణి కానంత! నమస్తే భక్తిభావన!
నమోఽస్తు జగతాం నాథ! రామచంద్ర! నమోఽస్తు తే. 90

ఓ కరుణాసముద్రా! ఓ యనంతా! ఓ జగన్నాథా! ఓ రామచంద్రా! నీకు నమస్కారము.

దేవ! యద్యత్కృతం పుణ్యం మయా లోకజిగీషయా,
తత్సర్వం తవ బాణాయ భూయా ద్రామ! నమోఽస్తు తే. 91

ఓ రామచంద్రా! నేను చేసిన పుణ్యమును నీ బాణమునకు లక్ష్యమునుగా నిచ్చుచుంటిని. ఆ నా పుణ్యమంతయు నీ బాణమునకు లక్ష్యమగుగాక! నీకు నమస్కారము.

యది తేఽనుగ్రహో రామ! మ య్యస్తి మధుసూదన!
త్వద్భక్తసంగ స్త్వత్పాదే దృఢా భక్తి స్సదాఽస్తు మే. 92

ఓ రామచంద్రా! నీకు నాయందనుగ్ర ముండినచో నీ భక్తుల సంబంధమును, నీపాదారవిందములయం దెడతెగని భక్తియును నాకుఁ గలుగునటుల ననుగ్రహింపుము.

గచ్ఛ దేవ! యథా కామం దేవకార్యం చ వై కురు,
దుష్టానాం నిధనం కృత్వా శిష్టాంశ్చ పరిపాలయ. 93

ఓ రామచంద్రా! యథేష్టముగ వెళ్ళుము. దేవకార్యమును జేయుము. దుష్టసంహారమును జేసి శిష్టులను బరిపాలింపుము.

తథా కృత్వా రాఘవో௨ పి జామదగ్న్య మథాబ్రవీత్,
పశ్య మాం స్వేన రూపేణ చక్షుస్తే వితరా మ్యహమ్. 94

ఆ పరశురాముఁడు చెప్పినట్లు రామచంద్రమూర్తియును బరశురాముని బుణ్యమును దన బాణమునకు లక్ష్యమునుగాఁ జేసి పరశురామునితో నిటులఁబలికెను. ఓ భార్గవా! నా నిజరూపమును జూడు మని రాముఁడు దివ్యదృష్టి నిచ్చెను.

తతో రామశరీరే వై రామో௨పశ్యత్స భార్గవః,
అదిత్యా న్సవసూ న్రుద్రా న్సాధ్యాం శ్చ సమరుద్గణాన్,
దేవర్షీం శ్చైవ కార్త్స్న్యేన సముద్రా న్పర్వతాం స్తథా.
స తు విహ్వలతాం గత్వా ప్రతిలభ్య చ చేతనామ్,
రామః ప్ర త్యాగతప్రాణః నమస్కృత్వా పురాతనమ్,
విష్ణునా సో௨భ్యనుజ్ఞాతో మహేంద్ర మగమ త్పునః. 95-97

అనంతరము పరశురాముఁడు రాముని శరీరమునందు ద్వాదశాదిత్యులను, అష్టవసువులను, ఏకాదశరుద్రులను, సాధ్యులను, మరుద్గణమును, దేవర్షులను, సముద్రములను, పర్వతములను, దివ్యదృష్టితోఁ

జూచి పరవశత నొంది కొంతసేపటికిఁ జైతన్యము నొంది పురాణ పురుషుఁడగు రామచంద్రమూర్తికి నమస్కరించి యారాముని యనుజ్ఞ నొంది మహేంద్రపర్వతమునకుఁదపము చేసికొనుట కేగెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ద్వితీయభాగే,
వింశతితమస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున బాలకాండమున ద్వితీయభాగమున,
నిరువదియవసర్గము సమాప్తము.

ఏకవింశస్సర్గః - ఇరువదియొకటవసర్గ

అథ రాజా దశరథో రామం మృత మి వాగతమ్,
దృఢ మాలింగ్య హర్షేణ నేత్రాభ్యాం జల మత్యజత్. 1

అనంతరము దశరథుఁడు భార్గవుని నుండి విముక్తుఁడై తన సమీపమునకు వచ్చిన రామచంద్రమూర్తిని, మృతినొంది తిరిగి జీవించివచ్చిన వానివలెఁ దలఁచి గాఢముగఁ బుత్త్రుని నాలింగనము చేసికొని యానందబాష్పములను విడిచెను.

తతో రాజా స్వసైన్యేన స్వపుత్రజ్ఞాతిబంధుభిః,
నిర్జగామ పురీం రమ్యా మయోధ్యాం తుష్టమానసః. 2

అనంతరము దశరథుఁడు తన పుత్రమిత్ర జ్ఞాతిబంధు పరివారములతో గూడినవాఁడై యయోధ్యాపురికి వచ్చెను.

ఆగచ్ఛంతం నృపం జ్ఞాత్వా మంత్రిణః పురవాసినః,
పతాకతోరణాద్యైశ్చ దివ్యచందనసేచనైః.
నగరీం భూషయిత్వా తే నృత్యగీతాదిమంగళైః,
నిన్యుః కుటుంబసహితం రాజానం నగరీం ప్రతి 3-4

దశరథుఁడు పురమునకు వచ్చుచున్నట్లు మంత్రులును, పురజనులును దెలిసికొని పతాకములచేతను, ముత్యాలతోరణములచేతను, మంచి గంధపుజలములచేఁ దడుపుటచేతను బురము నలంకరింపఁజేసి నృత్యగీత వాద్యఘోషములతో దశరథమహారాజును సకుటుంబముగాఁ బురమునకుఁ దీసికొని వచ్చిరి.

రామ మాగత మాజ్ఞాయ గోపురాట్టాలపంక్తిషు,
అంకే నిధాయ బాలా న్స్వాన్ స్త్రియః స్థిత్వా నిజైఃకరైః,
సువర్ణకుసుమాద్యై శ్చ వవర్షుః పుష్పవృష్టిభిః. 5½

రామచంద్రమూర్తి యూరేగింపుమహోత్సవముతోఁ బురవీథుల వెంట వచ్చునప్పుడు స్త్రీలు మేడల పై భాగములయం దుండి తమ పిల్లలను దొడలమీఁద నుంచుకొని చేతులతో సువర్ణపుష్పములను రాముని మీఁదఁ జల్లుచుండిరి.

కాశ్చి న్మార్గోపరి స్థిత్వా కుంభదీపాది మంగళైః,
ఆర్తిక్యాద్యై శ్చ రాజానం సరామం శాంతికార్యకైః,
పూతయంతి స్మ తాన్స ర్వా న్రాజమార్గే పృథక్పృథక్. 6-7

మఱికొందరు స్త్రీలు రాజమార్గములయం దుండి మంగళప్రదములగు కుంభదీపాదులచేతను, మంగళారతులచేతను వేఱ్వేఱు నారతుల నిచ్చుచుండిరి.

ఏవం నానా సముత్సాహై ర్నర్తనై ర్వారయోషితామ్,
దుందుభీనాం నినాదై శ్చ గాయకానాం చ గాయనైః.
సౌధోపరి గవాక్షేషు స్త్రీముక్త సుమవృష్టిభిః,
యయౌ స్వభవనం రాజా వీజ్యమాన స్సుచామరైః. 8-9

ఈ ప్రకారము గొప్ప యుత్సాహములతోడను, వేశ్యల నృత్యగీతముల తోడను, దుందుభిధ్వనులతోడను, గాయకుల గానముల తోడను, మేడలమీఁదనుండి స్త్రీలచేఁ జల్లఁబడుచున్న పుష్పవర్షములతోడను, దశరథమహారాజు సకుటుంబముగాఁ దనగృహమును బ్రవేశించెను.

యత్ర రత్నోపలాభిత్తి హేమ్నః పంకో ఽస్తి యత్ర వై,
యత్ర స్తంభా స్స్ఫాటికాశ్చ యత్ర మారకతోద్భవాః,
రత్నదీపాః ప్రకాశంతే సదై వాగ్నిశిఖోపమాః. 10½

దశరథుఁడు ప్రవేశించిన గృహము రత్నములచేఁ గట్టఁబడిన గోడలు కలిగియుండెను. మఱియు బంగారపురేకులతోఁ బ్రకాశించుచున్న భూభాగము కలదియు నై యుండెను. మఱియు నాభవనమున స్ఫటికపురాళ్ళచేఁ గట్టఁబడిన స్తంభములు ప్రకాశించు చుండెను. రత్నదీపములు ఎల్లప్పుడు ప్రకాశించుచుండెను.

వధూగృహప్రవేశం చ కారయిత్వా చ బాలకైః,
రమాపూజాం కారయిత్వా దదౌ దానాని భూపతిః. 11½

దశరథమహారాజు నూతన వధూవరులచే గృహప్రవేశమును లక్ష్మీపూజను జేయించి యాసమయమున ననేకములగు దానములను జేసెను.

తదా ఽలంకారవస్త్రాద్యై స్సుహృదః పార్థివాదయః,
రామాదీ న్పూజయామాసుస్తథా దశరథం నృపమ్. 12½

అప్పుడు సామంతరాజులును, మిత్రులును, రాముఁడు మొదలుగాఁగల నూతనవధూవరులకును, దశరథునకును వస్త్రాలంకారములను గానుకలనుగా సమర్పించిరి.

సర్వా న్దశరథ స్తాం శ్చ పూజయామాస వైభవైః,
తత స్తే సుహృద స్సర్వే నృపా శ్చ స్వస్థలం యయుః. 13½

దశరథమహారాజును వారలందఱను దన వైభవము కొలఁది సన్మానించెను. పిదప వారలందఱును దమతమస్వస్థలముల కేగిరి.

[1]కోసలో భానుమంతో ఽథ మగధ శ్చిత్రభూషణః,
యుధాజి త్కేకయాధీశో కాశీనాథః ప్రతర్దనః,
పృథ క్షోడశసంఖ్యాకాః దుహిత్రూః పుణ్యలక్షణాః,
భూనీలా విమలాఖ్యానా శ్చాష్టావింశాధికమ్ శతమ్,
గృహీత్వా ఽఽగత్య సాకేతమ్ ప్రాహు ర్దశరథం నృపమ్. 14-16

అనంతరము కోసలుఁడు, భానుమంతుఁడు మగధుఁడు, చిత్ర భూషణుఁడు, యుధాజిత్తు, కేకయరాజు, కాశీరాజు, ప్రతంబనుఁడు - ఈ యెనమండ్రుగురు రాజులును శుభలక్షణములు కలవారును భూదేవి, నీలాదేవి, విమలాదేవి మొదలగు నామములు కలవారు నగు నూటఇరువది యెనమండ్రుగురు పుత్రికలను దీసికొని యయోధ్యకు వచ్చి దశరథమహారాజుతో నివ్విధముగఁ బలికిరి.

1. దుర్వాసరామాయణమ్

(పైరాజులలో నొక్కొకరాజునకుఁ బదునారుగురు కొమరితల చొప్పున యెనమండ్రుగురురాజుల కొమరితలును గలిసి నూటయిరువది యెనమండ్రుగురని తెలియ నగును.)

కన్యా స్త్విమా జన్మకాలే రాఘవార్థే నిమంత్రితాః,
తస్మాత్త్వ మేతత్కన్యాస్తు స్నుషాత్వేన గృహాణ వై. 17

ఓ రాజా! ఈ మాకన్యకలు పుట్టినపుడే రామున కిచ్చుట కుద్దేశించితిమి. కాన మాపిల్లలను నీవు కోడండ్రనుఁగా బరిగ్రహింపుము, అని కోరిరి.

ఇత్యుక్తిం నృపతీనాం తు శ్రుత్వా దశరథ స్తదా
ప్రా హేదం వచనం భూపా న్కోసలాద్యా న్విచార్య తాన్. 18

ఆ రాజులవాక్యమును దశరథుఁడు విని యాలోచించి యాకోసలుఁడు మొదలగు రాజులతో నివ్విధముగఁ బలికెను.

భర్తా రామ స్తత స్తం తు పృష్ట్వాఽంగీకృతి మేత్య చ
దత్తే మాః కన్యకా స్తస్మై భూపా యూయం ముదస్తు మే. 19

ఓ రాజోత్తములారా! ఈ కన్యకలను భరించువాఁడు రాముఁడు కాననతని నడిగి యతఁ డంగీకరించినచో నతనికి భార్యలనుగా నిండు. నాకును సంతోషమే యనెను.

ఇత్యుక్తా స్తే నృపా స్సర్వే మిళి త్వాఽఽహు శ్చ రాఘవమ్,
రామచంద్ర! త్వదర్థేఽస్మత్కన్యా నియమితా జనౌ.
అన్యస్మై తు న దాస్యామో వృణ్వతే నేతరం త్విమాః. 20½

దశరథుఁడు పైవిధముగాఁ జెప్పుటతోడనే కోసలుఁడు మొదలగు రాజులందఱును గలిసి రామునితో నిటులఁ బలికిరి. ఓ రామచంద్రా! మా కన్యకలు నీ కొఱకు నిదివఱకే యుద్దేశింపఁబడిరి (అనగాఁ బుట్టుటతోడనే). కాన మే మీకన్యకలను నితరుల కిచ్చునది లేదు. మే మితరుల కీయఁదలఁచినను నీ కన్యక లితరుని వరింపఁ దలచుట లేదు.

భవా నిమా నవృణుతే చే త్తదా త్వద్గృహే స్థితాః,
దాసీత్వ మపి తే కర్తు మిచ్ఛం త్యేతా న చాపరమ్. 21½

నీవు వీరలను వరింపనిచో నప్పుడు నీ గృహమునం దుండి దాసీతనమునైనను జేయఁదలచిరి. కాని యితరులను వరించుటకు నిచ్చగింపరు. (అని రాజులు రామునితోఁ జెప్పిరి.)

తదా రామ స్స్వజనకం సర్వ మ ప్యవద ద్రహః,
తదా ప్రా హాఽఽత్మజం రాజా విచా ర్యాజసుతః పునః,
సీతా త్వనుమతిం దద్యా ద్యది గృహ్ణాతు వైభవాన్. 22-23

అప్పుడు రామచంద్రమూర్తి తన తండ్రియగు దశరథునితో రహస్యముగా రాజులు చెప్పినదంతయుఁ జెప్పఁగా నాదశరథుఁడు విచారించి కుమారునితో నిటుల జెప్పెను. ఓ పుత్రా! నీవు సీత నడిగి సీత యనుమతి యిచ్చినచో గ్రహింపు మనియెను.

తత స్సీతానుమత్యా తు రాఘవ స్తన్నృపాత్మజాః,
ఏకపత్నీ వ్రతం స్వీయం సంశ్రుత్య నియమాన్వితః.
*జగ్రాహ పాణినా పాణీ న్సేవార్థం కేవలం పునః,
న ధర్మాయ న భోగాయ నాదదే రాఘవస్తు తాః. 24-25

---

*నను దాసీత్వే పరిగృహీతానాం పాణిగ్రహణ మదృష్టచర మితిచే న్న. మైత్రీదార్ఢ్యార్థ మేవేతి జ్ఞేయమ్. న చ పాణిగృహీతానాం న దాసీత్వం. కిం తు భార్యాత్వ మేవేతి వాచ్యం. తర్హి యది పాణినా గ్రహణ మేవ భార్యాత్వే ప్రయోజకం. తదా శ్రీరామసుగ్రీవయోః పాణి గ్రహణ స్యాగ్ని సాక్షికం కృతత్వాత్ సుగ్రీవస్య శ్రీరామ భార్యా త్వాపత్తేః. ఏవ మేవ రాజకన్యానాం పాణిగ్రహణం స్వదాసీత్వదార్ఢ్యార్థ మేవేతి నిశ్చితమ్. రామస్య బహుపత్నీక త్వోక్తౌ బహుగ్రంథవిరోధాపత్తేః.

న చైవం సతి పుత్రీప్రదానం కుర్వతా మష్టరాజ్ఞా మపి సంతోషావహం న భవ తీతి వాచ్యం. యోగినా మ ప్యగోచరే రామచంద్రే స్వపుత్రీణా మనురాగాతిశయం విభావ్య అస్మత్పుత్రీణాం శ్రీరామదాసీభావేన ప్రదాన మస్మాకం పరమపురుషార్థనిధాన మిత్యష్ట రాజ్ఞా మ ప్యతి శయమోదావహత్వేన న్యూనతా నవకాశాత్. కిం చ దేవతాస్త్రీణా మపి శ్రీరామసేవోత్కంఠాతిశయేన పట్టణావరణాది పాలకత్వాపేక్షాయాం మనుష్యసాధారణ రాజస్త్రీణాం శ్రీరామసేవోత్సుకతాయాం కిము వక్తవ్య మితి సర్వం సుస్థమ్.

అనంతరము రామచంద్రమూర్తి సీత నడిగి సీత యనుమతి యిచ్చినను, నే నేకపత్నీవ్రతుఁడను కాన ధర్మార్థము కాని, భోగార్థము కాని మీ పుత్రికలను నేను బరిగ్రహింపను. సేవార్థమై మాత్రము నేను మీ కొమరితలను బరిగ్రహించెద నని రాజులతోఁ బ్రతినఁజేసి చెప్పి సేవార్థమై నూటయిరువదియేనమండ్రుగురు రాజపుత్రికల పాణిగ్రహణము చేసెను. (ధర్మభోగముల నిమిత్తము మాత్రము వారలను బరిగ్రహింప లేదని యెఱుఁగునది.)

పున స్త్రిరాత్రనిద్రార్థం రామాద్యానయనాయ చ,
సాకేతం ప్రేషితా స్సద్యో జనకేన స్వమంత్రిణః. 26

తిరిగి మూఁడు నిద్రలకు రాముఁడు మొదలగు వారలను దీసికొనిరాఁ గలందులకు జనకుఁడు తనమంత్రుల నయోధ్యాపురమునకుఁ బంపెను.

తా నాగతా న్దశరథ శ్శీఘ్రం సత్కృత్య సాదరమ్,
పప్రచ్ఛాగమనే హేతుం తేఽపి నత్వా తమబ్రువన్. 27

దాసీలనుగా గ్రహింపఁబడిన వారలను బాణిగ్రహణ ము చేసికొనుట యనునది లోకములో నెచ్చటను జూడఁబడియుండలేదని యాశంక కలుగవచ్చును. కాని పాణిగ్రహణముచేయుట (తనచేతితో వారల చేతులను బట్టుకొనుట) మైత్రతయొక్క దృఢతకొఱకే యని తెలియనగు. పాణిగ్రహణము చేయఁబడిన వారలు భార్యలగుదురు కాని దాసీలు కారని యాశంక కలుగును. కాని యంతమాత్రముననే పాణిగ్రహణమే భార్యలగుటకుఁ బ్రయోజకమైనచో శ్రీరామ సుగ్రీవులు మిత్రత్వముయొక్క దార్ఢ్యమునకై అగ్నిసాక్షికముగాఁ బాణిగ్రహణము (ఒకరి చేతి నొకరు పట్టుకొనుట) చేసినట్లు కనఁబడుచుండుటవలన సుగ్రీవుఁడుకూడ శ్రీరామునకు భార్య కావలసియుండును. కాన నచ్చట మైత్రీదార్ఢ్యమునకు శ్రీరాముఁడు సుగ్రీవుని పాణిగ్రహణము చేసినట్లు, ఇచ్చటను స్వదాసీత్వదృఢత కొఱకే రాజకన్యలను బాణితో(చేతితో) గ్రహించుట యని నిశ్చితము. రామునకు వారలందఱును భార్యలని చెప్పినచో రాముఁడేక పత్నీవ్రతము కలవాఁడని చెప్పు బహుగ్రంథములతో విరోధము కలుగును. ఇట్లైనచోఁ(అనఁగా రాముఁడు రాజపుత్రికలను దాసీలనుగా గ్రహించినచో) దమ పుత్రికలను సమర్పించిన యేనమండ్రుగురు రాజులకును సంతోష ముండదుగదా! యని యాశంక కలుగును. కాని యోగులకుఁ గూడా గోచరముకాని రామునియందుఁ దమ పుత్రికలయొక్క అనురాగాతిశయములఁ జూచి మన పుత్రికలను శ్రీరామునకు దాసీలనుగా నిచ్చుటకూడ మనకుఁ బరమపురుషార్థ సాధనమే యని యారాజులకు సంతోషమే యుండుటవలన న్యూనత కవకాశము లేదనియే చెప్పవలయును. ఇంతియే కాదు. దేవతా స్త్రీలకును శ్రీరాముని సేవించవలయు నని వేడుక కలిగి యయోధ్యాపురిలో నుద్యానవననాదులను పరిపాలించు స్త్రీలుగా నుండ మనుష్యసాధారణులైన రాజస్త్రీలకు శ్రీరాముని సేవింపవలయు నను వేడుక కలుగుట విషయమై చెప్పున దేమి?

ఆ వచ్చిన జనకదూతలను దశరథుఁడు సత్కరించి యాదరముతో వారలరాకను గూర్చి యడుగఁగా వారలు దశరథునితో నిటులఁ బలికిరి.

పున స్త్రిరాత్రనిద్రార్థం భవన్తం సకుటుంబకం,
ఆహ్వయామాస వైదేహ స్సపుత్రం ససుహృజ్జనమ్. 28

ఓ రాజా! మా ప్రభువగు జనకమహారాజు తిరిగి మూఁడు నిద్రలకు మిమ్ములను బుత్రమిత్రపరివారయుతముగాఁ దీసికొని వచ్చుటకు మమ్ములను బంపె ననిరి.

తత్తేషాం వచనం శ్రుత్వా తథే త్యుక్త్వా నృపాలకః,
ప్రయాణం కారయామాస నిర్గంతుం మిథిలాం నిజామ్. 29

ఆ జనకదూతల వాక్యములను విని దశరథుఁడు నావిధముగనే బయలు దేరుదు నని చెప్పి తనబంధుమిత్ర పరివారమును మిథిలాపురమునకు బయలుదేరుటకుఁ బ్రయాణము చేయించెను.

సుముహూర్తే తతో రాజా హస్త్యశ్వరథపత్తిభిః,
స్వబంధుమిత్రైస్సహితో నిర్యయౌ మిథిలాం ప్రతి. 30

అనంతరము ధశరథమహారాజు మంచిముహూర్తమునఁ దన చతురంగబలముతోడను బంధుమిత్రులతోడను మిథిలాపురమునకు బయలుదేరెను.

రాజ్ఞః పృష్ఠే సమాజగ్ము ర్గజోపరి విరాజితాః,
రామాదయో బాలకాస్తే సర్వభూషణభూషితాః. 31

రాముఁడు మొదలగు బాలురును సర్వాభరణ భూషితులై గజారూఢులై దశరథుని ననుసరించి బయలుదేరిరి.

ఆగతం నృపతిం శ్రుత్వా జనకః పౌరవాసిభిః,
ప్రత్యుజ్జగామ హర్షేణ నినాయ నగరీం ప్రతి. 32

దశరథుఁడు సపరివారముగ దనపురమునకు వచ్చుచున్నట్లు జనకుఁడు తెలిసి పురజనులతోఁగూడ దశరథున కెదురుగ వెళ్ళి బట్టణములోనికిఁ దీసికొని వచ్చెను.

అభ్యంగోద్వర్తనాద్యై శ్చ పరిపక్వాన్నభోజనైః,
గోదాసదాసీదానై శ్చ హస్త్యశ్వరథపత్తిభిః.
చకార తుష్టా న్మహాత్మాన్ జనకో నృపతి స్తథా. 33½

జనకమహారాజు అభ్యంగనము మొదలగువానిచేతను, పక్వాన్న భోజనములచేతను, గోవులను దాసదాసీలను చతురంగసైన్యముల నిచ్చుటచేతను నల్లుండ్రను సంతోషపరచెను.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే,
ఏకవింశతితమస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమున ద్వితీయభాగమున
నిరువదియొకటవసర్గము సమాప్తము

ద్వావింశతితమస్సర్గః - ఇరువదిరెండవ సర్గ

తతో రాజా దశరథో నిర్గత్య మిథిలాపురాత్,
యయౌ శనైశ్శనై ర్మార్గైః పుత్రమిత్రాదిభి ర్యుతః. 1

అనంతరము దశరథమహారాజు పుత్రమిత్రపరివారముతో మిథిలాపురము నుండి బయలుదేరి మెల్లమెల్లగా నయోధ్యకు వెళ్ళుచుండెను.

ఏతస్మి న్నంతరే మార్గే సీతార్థం ధనుషా పురా
భగ్నమాన నృపతయః పూర్వవైర మనుస్మృతాః.
అసంఖ్యాతా స్ససైన్యాస్తే రురుధు ర్నృపతిం పథి. 2½

ఈ సమయమునఁ బూర్వము (అనగా ధనుర్భంగసమయమున) పరాభవమునొందిన రాజులందఱును బూర్వ వైరము ననుసరించి యసంఖ్యాకములగు సైన్యములతో మధ్యమార్గమున దశరథమహారాజు నడ్డగించిరి.

తా న్దృష్ట్వా నృపతీం శ్చాపి కి మేత దితి విహ్వలః,
తదా దశరథో రాజా మంత్రయామాస మంత్రిభిః. 3½

ఆ దశరథమహారాజు రాజుల నందఱనుఁ జూచి "ఇదేమి" యని పరవశుఁడై మంత్రులతో నాలోచించెను.

ఏతస్మి న్నంతరే రామ శ్శ్రుత్వా చింతార్ణవే నిజమ్,
నిమగ్నం పితరం శీఘ్రం యయౌ లక్ష్మణ సంయుతః. 4½

ఈ సమయమున రామచంద్రమూర్తి తనతండ్రియగు దశరథుఁడు విచార సముద్రమున మునిగియున్నట్లు తెలిసికొని లక్ష్మణునితోఁ గూడఁ దండ్రి సమీపమునకు వచ్చెను.

నత్వా దశరథం రామః కించిన్నమ్రో ఽ బ్రవీ దిదమ్,
తాత! రాజ న్న కర్తవ్యా చింతా మయి సతి త్వయా,
క్షణా దేతా న్వధిష్యామి పశ్య త్వం కౌశలం మమ. 5-6

అనంతరము రాముఁడు తండ్రికి నమస్కరించి వినయవిధేయతలతో నిటులఁబలికెను. ఓ తండ్రీ! నే నుండగా నీవు రాజులందఱు నిరోధించిరి యనెడి విచారమునుఁ బొంద నక్కరలేదనియెను.

ఇత్యుక్త్వా పితరం నత్వా సజ్జీకృత్య శరాసనమ్,
జగామ రథ మారూఢో లక్ష్మణో ఽపి త మన్వగాత్. 7

ఈ ప్రకారముగ రాముఁడు తండ్రితోఁజెప్పి తండ్రికి నమస్కరించి ధనువు నాయత్తపరచి రథము నెక్కి రాజులతో యుద్ధమును జేయఁబోవుచుండ లక్ష్మణుఁడును రాముని వెంబడించెను.

తౌ దృష్ట్వా భరత శ్చాథ శత్రుఘ్నో ఽపి జగామ సః,
తతో ఽభవ న్మహద్యుద్ధం ఘోరం తచ్చ పరస్పరమ్. 8

ఆ రామలక్ష్మణులను జూచి భరతుఁడును నాభరతుని వెంట శత్రుఘ్నుఁడును వెడలెను. పిమ్మట రాజులకును రామాదులకును బరస్పరము గొప్ప యుద్ధము జరిగెను.

తతో నృపతయ స్సర్వే శస్త్రౌఘై ర్భరతం తదా,
తే విధ్వా మూర్ఛితం చక్రు స్స్యందనా త్పతితో భువి. 9

అనంతరము రాజులందఱును గలిసి శస్త్ర పరంపరలచే భరతుని గొట్టి మూర్ఛితునిగాఁ జేయ నా భరతుఁడు రథమునుండి పడిపోయెను.

భరతం పతితం దృష్ట్వా శత్రుఘ్నం వివ్యధు శ్శరైః,
తం చాపి విరథం కృత్వా దుద్రువు ర్లక్ష్మణం నృపాః. 10

భరతుఁడు పడిన సంగతిని జూచి రాజులందఱును శత్రుఘ్నుని బాణములచే వ్యథ పెట్టి విరథునిగాఁజేసి లక్ష్మణునిమీఁదికిఁ బరుగిడిరి.

వవర్షు ర్నిశితై ర్బాణై శ్చక్రు స్తే వ్యాకులం రణే,
తథైవ రాఘవం చాపి శరై రాచ్ఛాదయ న్నృపాః. 11

ఆ రాజులు లక్ష్మణుని గూడ వాడి గలబాణములచే యుద్ధమునందు వ్యాకులమైన వానినిగాఁ జేసిరి. ఆ విధముననే రామునిగూడ బాణములచేఁ గప్పివేసిరి.

తత శ్శ్రీరామచంద్రో ఽపి లీలయా సమరాంగణే,
టణత్కృత్య మహచ్చాపం వాయవ్యాస్త్రేణ తాన్నృపాన్.
శుష్క పర్ణవ దుద్ధృత్య ప్రాక్షిప త్సింధురోదసి,
మోహనాస్త్రేణ శేషాం శ్చ మోహయామాస రాఘవః. 12-13

అనంతరము శ్రీరామచంద్రమూర్తి యుద్ధభూమియందు ధనుష్టంకారమును జేసి వాయవ్యాస్త్రముచే నారాజులనందఱను నెండిన యాకులను నెగురవేసినట్లు సముద్రపుటొడ్డున బడున ట్లెగురవేసెను. అనంతరము రామచంద్రమూర్తి మిగిలియున్న రాజులను సంమోహనాస్త్రముచేతను మూర్ఛిల్లునట్లు చేసెను.

తతో మూర్ఛిత మాలోక్య భరతం కైకయీ రణే,
తతో దశరథ శ్చాపి రురుదు శ్చ నృపస్త్రియః. 14

అనంతరము మూర్ఛనొంది యుద్ధభూమియందుఁ బడియున్న భరతుని జూచి కైకేయియును, దశరథుఁడును నితరరాజపత్నులును రోదనము చేయుచుండిరి.

సాంత్వయిత్వా ఽ థ తాన్రామ స్సౌమిత్రిం ప్రాహ వేగతః,
ఇతో విదూరే సౌమిత్రే! ముద్గలస్య తపోనిధేః.
ఆశ్రమో ఽస్తి హి తత్ర త్వం గత్వా వల్లీ శ్శుభావహాః,
సంజీవిన్యాదికా స్సర్వా శ్శీఘ్ర మానయ్య లక్ష్మణ!
మునే స్తపః ప్రభావేణ బహవ స్తత్ర సంతి వై. 15-16½

అనంతరము రామచంద్రమూర్తి వారలనందఱ నోదార్చి లక్ష్మణునితో నిటులఁ జెప్పెను. ఓ లక్ష్మణా! ఇక్కడకు సమీపములోఁ దపోనిధి యగు ముద్గలమహర్షి యాశ్రమ మున్నది. అచ్చటకు నీవు వెళ్ళి యాయాశ్రమము నందున్న సంజీవని మొదలగు నోషధులను శీఘ్రముగఁ దీసికొని రమ్ము:

ముద్గలమహాముని తపఃప్రభావముచే నచ్చట ననేకములగు నోషధులు కలవు (అని రాముఁడు చెప్పెను.).

త థేతి లక్ష్మణో గత్వా స్యందనేన త్వరాన్వితః,
అవరుహ్య రథా ద్వీర స్సంవివే శాశ్రమం మునేః. 17½

ఆ విధముగనే తెచ్చెద నని లక్ష్మణుఁడు చెప్పి త్వరగా రథారూఢుఁడై యచ్చటకు వెళ్ళి రథమునుండి దిగి ముద్గలమహాముని యాశ్రమమును బ్రవేశించెను.

నివారిత స్సవటుభి స్సమాధివిరమే మునేః,
యాచ్ఞాం కృత్వా శుభావల్లీః ప్రాప్స్యసి త్వం న చాన్యథా. 18½

లక్ష్మణుఁడు సంజీవని మొదలగు నోషధులను దీసికొని వచ్చుటకుఁ దమయాశ్రమమునకు వచ్చినట్లు తెలిసికొని ముద్గలమహాముని శిష్యులు తమ గురువుగారు సమాధియం దున్నట్లును, సమాధినుండి లేచిన పిదప వారి నడిగి తీసికొని పొమ్మనియు, నంతదనుక తీసి కొనిపోవుటకు వీలు లేదనియుఁ జెప్పి లక్ష్మణుని నివారించిరి.

కాలాతిక్రమభీత్యా స లక్ష్మణో ఒథ సమాగతః,
వృత్తం నివేదయామాస భ్రాత్రే తం రాఘవో ఒబ్రవీత్. 19½

అనంతరము లక్ష్మణుఁడు ముద్గలముని సమాధినుండ లేచువరకుండినచోఁ గాలాతిక్రమ మగునని తలఁచి తిరిగి రాముని యొద్దకు వచ్చి యచ్చటివృత్తాంతమును రామునకుఁ జెప్పగా నారామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ జెప్పెను.

నివారయిత్వా వటుకాన్ వినా శస్త్రై స్త్వరాన్వితః,
ఆనయ త్వం శుభావల్లీ ర్మా శంకాం చ మునేః కురు. 20½

ఓ లక్ష్మణా! నీవు తిరిగి త్వరగా ముద్గలాశ్రమమున కేగి యచ్చటనున్న ముద్గలమహాముని శిష్యులు నీ కడ్డము వచ్చినచో వారలను శస్త్రాస్త్రములతోఁ గాకుండగ నేవిధముగ నైనను భయపెట్టి తరిమివేసి యచ్చట నున్న సంజీవిని

మొదలగు నోషధులను శీఘ్రముగఁ దెమ్ము. ముద్గలమహామునివలన నేమి సంభవించునో యని సందేహింపకుము(అని చెప్పి రాముఁడు లక్ష్మణుని బంపెను).

సోఽపి రామాజ్ఞయా గత్వా నివార్య వటుకా న్రణాత్,
రామాజ్ఞయా త్వహం నేష్యే ఇ త్యుక్త్వా చ లతా స్తదా,
బలా త్సంజీవనీముఖ్యాః గృహీత్వా రామ మాగతః. 21-22

ఆ లక్ష్మణుఁడు రామాజ్ఞచే ముద్గలాశ్రమమున కేగి రాముని యానతిచే నోషధులను నేను తీసికొని వెళ్ళెదనని చెప్పి యడ్డము వచ్చిన ముద్గల శిష్యులను భయపెట్టి తరిమివేసి బలాత్కారముగ సంజీవని సంధానకరణి విశల్యకరణి మొదలగు నోషధులను దీసికొని వెంటనే రాముని సమీపమునకుఁ దిరిగి వచ్చెను.

భరతం జీవయామాస విశల్యీకృత్య సోఽనుజమ్,
తతో రాజాతిసంహృష్ట స్సమాలింగ్య రఘూత్తమమ్,
హర్షా న్మానోత్సవం స్తత్ర చకార గురుణా ద్విజైః. 23½

రాముఁడు సంజీవిని మొదలగు నోషధులచేఁ దమ్ముఁడగు భరతుని విశల్యునిగాఁ(లోపల బాణముల ములుకులు లేనివానిగా) జేసి బ్రతికించెను. అనంతరము దశరథుఁడు సంతోషించి రాముని ఆలింగనము చేసికొని కొనియాడి సంతోషముతో వసిష్ఠుఁడు మొదలుగాఁ గల బ్రాహ్మణులకు ననేక దానము లిచ్చి యుత్సవములఁ జేసెను.

తత స్తే వటవ స్సర్వే హాహాకృత్య మునీశ్వరమ్,
వృత్తం నివేదయామాసు స్సమాధివిరమే మునేః. 24½

పిదప ముద్గలాశ్రమములో ముద్గలుని శిష్యులందఱును హాహాకారముచేయుచుఁ దమ గురువగు ముద్గలమహర్షి సమాధినుండి లేచుటతోడనే యోషధులను లక్ష్మణుఁడు బలాత్కారముగాఁదీసికొని వెళ్ళిన వృత్తాంతమును జెప్పిరి.

స ముద్గలోఽపి తచ్ఛ్రుత్వా విస్మయే నాబ్రవీ ద్వటూన్,
లక్ష్మణః కో భవే త్కస్య హృతవా నాజ్ఞయా చ సః,
రామాజ్ఞ యేతి సౌమిత్రిః ప్రోక్త్వాఽగా దితి తేఽవదన్. 25-26

ఆ ముద్గలుఁడు తన శిష్యులవాక్యము విని యాశ్చర్యపడి వారలతో నిటులఁ బలికెను. ఓ శిష్యులారా! లక్ష్మణుఁడెవ్వఁడు? ఎవనియాజ్ఞచే నోషధులను దీసికొని వెళ్ళెను? చెప్పుఁడనఁగా శిష్యులు ముద్గలమహామునితో నిట్టులఁజెప్పిరి. గురువర్యా! రాముని యానతిచే నేను తీసికొని పోవుచున్నా నని చెప్పి యోషధులను బలాత్కారముగా లక్ష్మణుఁడు దీసికొని పోయె నని చెప్పిరి.

విదిత్వా సకలం వృత్త మాగచ్ఛధ్వం త్వరాన్వితాః,
ఇత్యుక్త్వా శిష్యసహితో ముద్గల స్త్వర యాన్వితః,
శ్రీరామం ద్రష్టుకామ స్స న్నాయాతి స్మ ముదా పథః. 27½

ముద్గలమహర్షియు సమస్తవృత్తాంతమును యోగదృష్టిచేఁ దెలిసి కొని శిష్యులను దొందరగ రండని చెప్పి శిష్యసమేతుఁడై శ్రీరాముని జూడగలందులకు సంతోషముతోమార్గమునుండి వచ్చుచుండెను.

ఏతస్మిన్నంతరే తత్ర రామం దశరథో నృపః,
పప్రచ్ఛ శుభవల్లీనాం సంగతిం జ్ఞాతుకాముకః. 28½

ఈ సమయమున నచ్చట దశరథమహారాజు సందేహపడి సంజీవిని మొదలగు నోషధుల సమాచారమును రామచంద్రమూర్తి నడిగెను.

ముద్గల స్యాశ్రమా దేతా స్సమానీతా నృపోత్తమ!
ఇతి రామే వదతి తం పునః పప్రచ్ఛ పార్థివః,
ముద్గలస్య మునే రుక్త్వాఽఽనీతవా నోషధీ ర్న వా. 29-30

ముద్గలాశ్రమమునుండి యీ యోషధులను లక్ష్మణునిచేఁ దెప్పించితి నని రాముఁడు దశరథునితోఁ జెప్పఁగా దశరథుఁడు రాముని దిరిగి యిటులఁ బ్రశ్నించెను. పుత్రా! ముద్గలమహర్షితోఁ జెప్పి యాముని యానతిమీఁదనే

లక్ష్మణుఁడు సంజీవినిమొదలగు నోషధులను దెచ్చెనా? చెప్పకుండగఁ దెచ్చెనా?అని ప్రశ్నింపఁగా రాముఁడిటులఁ జెప్పెను.

రామః :

సమాధౌ సంస్థితే తస్మిన్ననుక్త్వాఽఽ నీతవాన్లతాః,
ఇత్యాత్మజస్య వచనం శ్రుత్వా దశరథః పునః,
భియా చ కంపే శాపాద్వై ముద్గలస్యమునే స్తదా. 31½

ఓ తండ్రీ! ముద్గలమహర్షి సమాధిలో నుండుటవలన నమ్మునికిఁ జెప్పకుండఁగనే లక్ష్మణుఁడు సంజీవని మొదలగు నోషధులను దీసికొని వచ్చెనని రాముఁడు చెప్పఁగా విని దశరథుఁడు ముద్గల మహర్షి శాపమువలన భయముచే వణకుచుండెను.

తతో దశరథః పుత్రా న్సమానీయ భయాన్వితః,
పాదచారీ ముద్గలస్య నిర్గగా మాశ్రమం శుభమ్. 32½

అనంతరము దశరథుఁడు భయపడి తనపుత్త్రులను దీసికొని పాదచారియై ముద్గలమహర్షి యాశ్రమమునకు బయలుదేరెను.

కియ ద్దూరే గతే రాజ్ఞి స పుత్రే ముద్గలోఽపి సః,
సశిష్యోఽభిముఖ స్త్వాసీ ద్రామదర్శనకాముకః. 33½

దశరథమహారాజు పుత్రసహితుఁడై కొంతదూరము వెళ్ళఁగా ముద్గలమహర్షియును శిష్యసహితుఁడై రాముని దర్శించుటకు నెదురుగా వచ్చుచుండెను.

తదా దశరథ స్తస్మై ముద్గలాయ సపుత్రకః,
నమస్కృ త్యాహ వచనం ప్రాంజలి ర్భయవిహ్వలః. 34½

అప్పుడు దశరథుఁడు పుత్రసమేతముగా నా ముద్గలమహర్షికి నమస్కరించి భయపడుచుఁ జేతులు జోడించి యమ్మునితో నిటులఁ బలికెను.

మదాత్మజాపరాధం తు క్షమస్వ మునిసత్తమ!
ఇత్యర్థితో ముద్గలోఽపి ప్రాహ తం వచనం త్విదమ్. 35½

ఓ మునిశ్రేష్ఠుఁడా! నా కుమారుల యపరాధమును క్షమింపుము అని దశరథుఁడు ప్రార్థింపఁగా ముద్గలుఁడును నా దశరథునితో నిటులఁ బలికెను.

మా బిభేహి నృప శ్రేష్ఠ! త్వత్పుత్రా న్మమ వై ధ్రువమ్
ఉపకారో మహా న్జాతో నాపకారో ఽభవన్మమ. 36½

ఓ రాజోత్తమా! నీవు భయపడకుము. నీ పుత్రునివలన నాకు గొప్పయుపకారము జరిగెను కాని యపకారము లేదని యెఱుఁగుము.

నోచే త్కథం దర్శనం మే ధ్యానస్థస్య సుతస్య తే,
ఇ త్యుక్త్వా రాఘవమ్ స్వాంకే చోపవేశ్య పునః పునః,
సమాలిం గ్యానందబాష్పకణాం శ్చ ముముచే మునిః. 37-38

నీకుమారుఁడు వచ్చి యోషధులను దీసికొని వెళ్ళకపోయినచో సమాధిలోనున్న నాకు నీకుమారుని దర్శనమెట్లు లభించును? అని ముద్గలుఁడు చెప్పుచు రామచంద్రమూర్తిని దన తొడమీఁదను గూర్చుండ బెట్టుకొని యాలింగనము చేసికొని యానందబాష్పములను విడుచుచుండెను.

తత స్తాన్స్వాశ్రమం నీత్వా ముద్గలః పర్యపూజయత్. 38½

అనంతరము ముద్గలమహర్షి దశరథుఁడు మొదలగువారల నందఱను తనయాశ్రమమునకుఁ దీసికొని వెళ్ళి యర్ఘ్యపాద్యాదులచేఁ బూజించెను.

రామస్య భావికాలీనం ఫలం దశరథ స్తతః,
రహః సప్రచ్ఛ తం మౌనిం ముద్గలం వినయాన్వితః. 39½

అనంతరము దశరథుఁడు రామునకు ముందుజరుగఁబోవు శుభాశుభఫలములను (అనఁగా జాతకఫలములను) జెప్పవలసినదిగా ముద్గల మహర్షిని రహస్యముగ నడిగెను.

తదా దశరథం ప్రాహ ముద్గల స్తు రహః స్థలే,
తవ పుణ్యావశా జ్జాత స్తవ పుత్రో రఘూత్తమః,
వినాశనం చ దుష్టానాం సజ్జనానాం చ పాలనమ్,
కరిష్యతి మహా నేష న్స ప్తద్వీపపతి ర్భవేత్. 40-41½

అప్పుడు ముద్గలమహర్షియును రహస్యస్థలముననే దశరథునితో నిటులఁ బలికెను. ఓ రాజా! ఈ రాముఁడు నీవు చేసిన పుణ్యావశమున నీకుఁ బుత్త్రుఁడుగాఁ బుట్టెను. ఇతఁడు దుష్టులను సంహరించి శిష్టులను బరిపాలించును. మఱియు సప్తద్వీపములకుఁ ప్రభువు కాఁగలఁడు.

ద్వౌ తౌ భవిష్యతః పుత్రౌ చతస్ర శ్చ స్నుషా స్తథా,
చతుర్వింశతిపౌత్రా శ్చ పౌత్ర్య స్తు ద్వాదశైవ హి,
అసంఖ్యాతాః ప్రపౌత్రాద్యాః భవిష్యంతి సుతస్య తే. 42-43

ఓ రాజా! నీ కుమారుఁడగు రామునకు నిద్దరుకుమారులును, నలుగురు కోడండ్రును, నిరువదినలుగురు మనుమలును, బండ్రెండుగురు మనుమరాండ్రును, నసంఖ్యాకు లగు ప్రపౌత్రులును గలుగఁ గలరు.

దశవర్ష సహస్రాణి దశవర్ష శతాని సః,
పాలయిష్యతి రాజ్యం చ సర్వసౌఖ్యాని భోక్ష్యతి. 44

మఱియు నతఁడు పదునొకండు వేలసంవత్సరములు రాజ్యమును బాలించఁగలఁడు. సర్వసౌఖ్యముల ననుభవింపఁగలఁడు.

అల్పకాలే భవాం శ్చాపి దివ మేష్యతి పార్థివ!
ఇతఃపరం న వక్తవ్యం వక్తవ్యం ప్రతిపాదితమ్. 45

ఓ రాజా! కొద్దికాలములో నీవు స్వర్గమున కేగఁగలవు. ఇంతకంటె నెక్కువగఁజెప్పఁగూడదు. చెప్పఁదగినదంతయుఁ జెప్పితిని (అని ముద్గలుఁడు దశరథునితోఁ జెప్పెను.)

ఇత్యుక్త స్సోఽపి రాజా చ మునిం నత్వా తదాజ్ఞప్తిమ్,
గృహీత్వా సాత్మజ శ్శీఘ్రం సైన్యం ప్రతి సమాగతః. 46

ఇవ్విధముగ ముద్గలుఁడు చెప్పఁగా దశరథుఁడు విని సంతసించి ముద్గలమహర్షికి నమస్కరించి యాముని యానతిని బొంది తన పుత్త్రులతోడ శీఘ్రముగ సైన్యమున్న స్థలమునకు వచ్చెను.

సర్వే నిర్గత్య సాకేతం ప్రాప్య రామాదయ స్తతః,
స్వపిత్రా మాతృభి స్సాకం సుఖ మూషు స్స్వవేశ్మసు. 47

అనంతరము రాముఁడు మొదలగు దశరథపుత్త్రులందఱును దమ తల్లి దండ్రులతో బయలుదేరి యయోధ్యకు వెళ్ళి తమ తమ గృహముల యందు సుఖముగ నుండిరి.

తతో రాజా దశరథ స్స్వపుత్రాధిక్యతోషితః,
బ్రహ్మానందం యథా ప్రాప్త స్తిష్ఠతిస్మ ముదాన్వితః. 48

దశరథుఁడు తన పుత్రోత్కర్షను జూచి బ్రహ్మానందమును బొందినవానివలె మహానందమును బొందుచుండెను.

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే ద్వితీయభాగే,
ద్వావింశతితమస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమున ద్వితీయభాగమున
నిరువదిరెండవసర్గము ముగిసెను.

త్రయోవింశతితమస్సర్గః - ఇరువదిమూఁడవసర్గ

తత స్సర్వే షూత్సవేషు జనకో వార్షికేషు చ,
నినాయ మిథిలాం రామం మాతృభిః పార్థివేన చ. 1

అనంతరము పండుగల కన్నిటికిని జనకమహారాజు రామలక్ష్మణ భరతశత్రుఘ్నులను దల్లిదండ్రులతోఁగూడదన మిథిలాపురమునకుఁ దీసికొని పోవుచు గౌరవించుచుండెను.

మాసై ష్షడ్భి ర్జనకజా లఘ్వీ శ్రీరాఘవా చ్ఛుభా
లగ్నే హ్యేకాదశే వర్షే రజోయుక్తా బభూవ హ. 2

శ్రీరామచంద్రమూర్తి కంటె సీతాదేవి యారుమాసములు చిన్నదిగా నుండెను. పదునొకండవ సంవత్సరమున సీతాదేవి రజస్వల య్యెను.

తతో వసిష్ఠో మునిభి ర్గర్భాధానవిధిం సమమ్,
కారయామాస రామేణ సీతాయా శ్చాతిహర్షితః. 3

అనంతరము వసిష్ఠుఁడు మునులతోఁగూడి సంతోషముతో సీతారాములకు నిషేకశుభమును జేయించెను.

రామం వస్త్రైరలంకారై ర్జనకో ఽపూజయ త్తదా,
మాస మేకం వ్యతిక్రమ్య యయౌ స్వనగరీం శుభామ్. 4

జనకమహారాజు వస్త్రాలంకారాదులచే రాముని బూజించి యొక మాసమువరకు నచ్చటనే యుండి యనంతరము తన పట్టణమునకు వెళ్ళెను.

రామో ఽపి సీతయా సార్థం నానాభోగా న్సుపుష్కలాన్,
బుభుజే హేమరత్నాదినిర్మితేషు గృహేషు సః,
రుక్మమండనయుక్తాభి ర్దాసీభి ర్వీజిత స్సుఖమ్. 5½

రాముఁడును స్వర్ణరత్న నిర్మితములగు భవనములయం దుండి దాసీలచేఁ బరిచర్య చేయఁబడుచు సీతతోఁగూడ ననేక భోగములను బుష్కలముగ ననుభవించెను.

ఏవం తాసాం నృపసుతపత్నీనాం చ పృథ క్పృథక్.
యథాకాలే విధానేషు గర్భాధానాదికేషు చ,
ఆగత్య జనక శ్చక్రే నానోత్సాహా న్ముదాన్వితః. 6-7

ఈ ప్రకారముగ రాజపుత్రులకు నాయా కాలములయందు గర్భాధానాది శుభములు జరిగినపుడు జనకుఁడు వచ్చి సంతోషముతో ననేకములగు నుత్సాహకరమైన పనులనుఁ జేయుచుండెను.

అయోధ్యానగరీమధ్యే వాద్యఘోషో గృహేగృహే,
మంగళాని చ సర్వత్ర న కుత్రా ప్యస్త్యమంగళమ్,
న దరిద్రో ఋణీ నాసీ న్నాధివ్యాధి ప్రపీడితః. 8½

అయోధ్యా పట్టణమునఁ బ్రతిగృహమునందును నెల్లప్పుడు శుభములును వాద్యఘోషములును జరుగుచుండును గాని యెచ్చటను నమంగళ మనునది లేదు. మఱియు నాపురమునందు దరిద్రుఁడు కాని, ఋణగ్రస్తుఁడు కాని, యాధివ్యాధులచేఁ బీడింపఁబడువాఁడు కాని యొక్కఁడైనను లేకుండెను.

రామాదిభి శ్చతుర్భిస్తై ర్భ్రాతృభి స్తదనంతరమ్,
పృథగ్గేహేషు భార్యాభి ర్గా ర్హస్థ్యం చాధ్యనుష్ఠితమ్. 9½

పిమ్మట రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు నల్వురు సోదరులు వేఱ్వేఱు గృహముల యందుఁ దమతమ భార్యలతో గృహస్థసౌఖ్యముల ననుభవించుచుండిరి.

రామః ప్రాతః సముత్థాయ కృతశౌచాది సత్క్రియః,
ఆరుహ్య శిబికాం దివ్యాం స్నానార్థం సరయూం నదీమ్,
గత్వా కూలే వాహనం తు విసృజ్య రఘునందనః.
స్నాత్వా నిత్యవిధిం కృత్వా బ్రాహ్మణానాం యథావిధి,
దత్వా దానా న్యనేకాని గోభూ ధాన్యధనాదిభిః,
సంపూజ్య సరయూం గేహం నిర్యయౌ సద్విజైర్వృతః. 10-12½

రాముఁడు ప్రాతఃకాలముననే లేచి శౌచాదిక్రియల నాచరించి మేనా యెక్కి స్నానార్థమై సరయూనదియొద్దనకు వెళ్లి వాహనము నుండి దిగి నదిలో స్నానము చేసి నిత్యకృత్యములను నెఱవేర్చుకొని బ్రాహ్మణులకు

గోభూధాన్యాది దానముల ననేకముగాఁ జేసి సరయూనదిని బూజించి బ్రాహ్మణులచే నావరింపఁబడి తన గృహమునకు బయలుదేరుచుండును.

నిజవేశ్మ సమాగత్య కృత్వా చాగ్నిక్రియా స్తతః,
శివపూజాం తతః కృత్వా పురాణశ్రవణం తతః.
వసిష్ఠముఖత శ్శ్రుత్వా సంపూజ్య చ గురుం తతః,
ఉపాహారం విధాయాథ స్వర్ణచేలాంబరాదికమ్.,
ధృత్వా రథం సమారుహ్య గత్వా వై మాతృమందిరమ్,
కౌసల్యాయై నతిం కృత్వా తదాశిష మవాప్య చ
సాపత్న్య మాతృగేహాని గత్వా తాసాం ప్రణమ్య చ.
లబ్ధ్వా తదాశీర్వాదాం శ్చ సభాస్థలముపాగతః. 13-16½

తన గృహమునకు రామచంద్రమూర్తి వచ్చి యగ్నిహోత్రములను జేసి పిమ్మట శివపూజఁజేసి యనంతరము వసిష్ఠుని ముఖమునుండి పురాణశ్రవణము చేసి గురువును బూజించి యుపాహారమును (ఫలహారమును) జేసి బంగారుసరిగ గల వస్త్రములను ధరించి రథము నెక్కి తల్లిగృహమున కేగి కౌసల్యకు నమస్కరించి యామె యాశీర్వాదము నొంది సవతితల్లుల గృహముల కేగి వారలకు నమస్కరించి వారల యాశీర్వాదములఁ గైకొని సభాస్థలమునకు వచ్చుచుండెను.

ప్రణమ్య పితరం తస్మా దాశిషం ప్రాప్య రాఘవః,
తదాదేశాత్తన్నికటే చోపవిష్ట శ్శుభాసనే,
రాజకార్యాణి సర్వాణి పరిశీల్య పున స్తతః.
పిత్రానత్యా రథారూఢో నిజవేశ్మ సమాగతః,
నిజాగమనపశ్యంత్యా సీతాయా ప్రీతిపూర్వకమ్.
ప్రక్షాళితపదశ్చాంత ర్గీత స్స్నాత్వా పునస్తతః,
మాధ్యాహ్నికం సంవిధాయ భుక్త్వా శేతేస్మ సోఽచిరమ్. 17

పిమ్మట రామచంద్రమూర్తి తండ్రికి నమస్కరించి తదాశీర్వాదము నొంది తండ్రియానతిచేఁ దత్సమీపముననే యొక సింహాసనము నందుఁ

గూర్చుండి రాజకీయములగు పనుల నన్నిటిని క్షణకాలములో బరిశీలించి చక్కఁబెట్టి తండ్రియానతి నొంది తిరిగి రథారూఢుఁడై తన గృహమునకు వచ్చి తనరాక కెదురుచూచుచున్న సీతాదేవిచేఁ బ్రేమపూర్వకముగ లోపలికిఁ దీసికొని పోఁబడి ప్రక్షాళనము చేయఁబడిన పాదములు గలవాఁడై లోనికి వెళ్ళి తిరిగి స్నానముచేసి మాధ్యాహ్నిక కృత్యములఁ జేసి భుజించి కొలఁది కాలము నిద్రించు చుండును.

విశ్రమ్య రామ స్సాయాహ్నే సహజై స్సఖిభిస్సహ,
రథారూఢః పుష్పవాటీం గత్వా త త్రోపవిశ్య చ.
తత్రతత్ర చ సంచార్య సాయ మాగత్య వేశ్మనః,
సాయంకృత్యాని కృత్వాఽగ్నికర్మ చాపి విధాయ సః,
భుక్త్వాఽథ కించి త్సంచార్య నిద్రాస్థానం మనోహరమ్
హేమరత్నమయం దివ్యం గేహం వైకుంఠసన్నిభమ్,
గత్వాసౌవర్ణమంచే తు సీతయాశయితోఽ భవత్. 23½

అనంతరము రామచంద్రమూర్తి సాయంకాలమునఁ దన సోదరులతో రథారూఢుఁడై యుద్యానవనమున కేగియచ్చట గూర్చుండి పిమ్మట నచ్చటచ్చట సంచరించి గృహమునకు సంధ్యాసమయమునకు వచ్చి సంధ్యావందనమును నగ్నిహోత్రమును జేసికొని యనంతరము భుజించి సువర్ణరత్నఖచితమును, మనోహరమును, వైకుంఠసదృశము నగు పడకటింటిలోని సువర్ణమయ మగు మంచమున బ్రవేశించి సీతతోఁగూడ శయనించుచుండును.

ఉషఃకాలే సముత్థాయ ప్రాతః స్మరణకృత్తతః,
ప్రాతఃకృత్యాని సర్వాణికరోతిస్మ యథావిధి. 24½

ఉషఃకాలముననే లేచి ప్రాతఃస్మరణమును జేయుచుఁ బ్రాతఃకృత్యముల నన్నిటిని జేయుచుండెను.

ఏవం రామ స్త్వనుదినం కుర్వ న్లోకహితాయ వై,
విజహార బహూన్వర్షాన్ సీతయా సహ వేశ్మని. 25½

ఈ ప్రకారము రాముఁడు ప్రతిదినము లోకసంగ్రహార్థము కృత్యములను జేయుచు సీతాదేవితోఁగూడ స్వగృహమునందు బహు సంవత్సరములు (అనగా బండ్రెండు సంవత్సరములు) విహరించెను.

భద్రాచలరామచంద్రార్పణ మస్తు.

ఆశ్చర్యరామాయణమునందు బాలకాండమున

ద్వితీయభాగమున నిరువదిమూఁడవ స్సర్గము సమాప్తము.

బాలకాండ సమాప్తము.

ఆశ్చర్యరామాయణే బాలకాండే,

త్రయోవింశతితమ స్సర్గః

బాలకాండ స్సమాప్తః.

శ్రీ భద్రాచలరామచంద్రార్పణ మగుగాక!

బాలకాండ ఫలశ్రుతిః

రామాదీనాం చతుర్ణాం తు ప్రసూతిం య శ్శృణోతి హి
సపుత్త్రపౌత్త్రై స్సంయుక్తః స్థిత్వా రామపదం వ్రజేత్. 1

ఋషేః పూజాం సమాకర్ణ్య ఋణా న్ముక్తో భవేన్నరః,
తాటకావధ మాకర్ణ్య వ్యావిద్యానాశ మాప్నుయాత్. 2

గంగాయా వైభవం శ్రుత్వా గంగాసాయుజ్యమాప్నుయాత్,
శాపముక్తి శ్చ భార్యాయా శ్శ్రుతాచే ద్గౌతమస్య హి,
నరః పాపా ద్విముచ్యేత నారీ వా వ్యభిచారజాత్. 3

య శ్శృణోతి నరో భక్త్యా జానక్యా మంగళోత్సవమ్,
సర్వసౌఖ్యాని లభతే రామచంద్ర ప్రసాదతః. 4½

బాలకాండకథాం సర్వాం యే శ్రుణ్వంతి నరోత్తమాః,
విధూతపాపా స్తే యాంతి బ్రహ్మలోకం సనాతనమ్. 5

మంగళ శ్లోకాః

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
విశ్వామిత్రాంతరంగాయ రక్షోఘ్నాయ శుభాంగినే,
జానకీదేహభూషాయ రఘువీరాయ మంగళమ్.
భద్రాచల నివాసాయ భక్తాభీష్ట ప్రదాయ చ,
చారుకోదండహస్తాయ సీతారామాయ మంగళమ్.
శ్రీరామార్పణమస్తు.

T.T.D. Religious Publications Series No. **676** Price : **Rs. 30/-**

"జయంతి తే సుకృతినో ...."

శ్రీ లక్కావఝ్ఝుల
వేంకట కృష్ణశాస్త్రి
(1887 - 1963)

కవి పండిత కుటుంబంలో జన్మించి తన సాధన, దీక్షతో సామాజిక శ్రేయస్సు కొరకు కావ్యాన్ని రచించి కీర్తిని గడించిన **శ్రీ లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రిగారు** ధన్యులు. వీరు చిన్నతనంలోనే పంచ కావ్యలు, చంపువులు, వేదం, తర్కం, వాస్తు, జ్యోతిషశాస్త్రాలను అధ్యయనంచేసి గురువుల ఆశీస్సులను పొందినారు. భారత దేశమంతటా తీర్థయాత్రలు గావించి జనజీవన నాడిని గ్రహించినారు. సంస్కృత భాషవ్యాప్తికి, వేద పరిరక్షణకొరకు తన శక్తిమేరకు ప్రయత్నాలు గావించి సఫలీకృతులైనారు. 'రామాయణకేసరి', 'రామాయణతీర్థ' అనే బిరుదులతో ఖ్యాతి గడించారు. కేవలం సంస్కృతంలో కావ్యాన్ని రచించిన, సామాన్యజనానికి అందుబాటులో ఉండదని గ్రహించి, చక్కటి తెలుగు వచనంలో కూడ విషయాలను సమగ్రంగా వివరించారు.

రామాయణకథకు మూల రచయిత మహర్షి వాల్మీకియే. శ్రీ శాస్త్రిగారు సుమారు నలభైరామాయణాలను అధ్యయనంచేసి, వీటన్నిటిసారాన్ని ఈ 'ఆశ్చర్య రామాయణము'గా పొందుపరిచారు. ధర్మసూక్ష్మాలను పాఠకులకు బోధించారు. తిరుమల తిరుపతి దేవస్థానము ఈ కావ్యాన్ని ధార్మిక ప్రచురణగా స్వీకరించి ప్రస్తుతం ఏడు కాండాలను మొత్తం తొమ్మిది సంపుటాలుగా ప్రచురిస్తున్నది. రామాయణజిజ్ఞాసువులు కవులు, పండితులు, విద్వజ్జనులు సహృదయతతో ఆదరిస్తారని ఆకాంక్ష.

Published by **Sri A.P.V.N. Sharma**, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams and
Printed at Vijayavani Printers, Chowdepalle - 517 257
on behalf of T.T. Devasthanams, Tirupati.